


నవంబర్ విడుదల!

ఓ అమ్మాయి కథ

(ద్వితీయ ముద్రణ)

వెల : రు. 30-00

OOHA - URVASHI

# ఊహో ఊర్వశి

అమూల్య నవ్వింది.

వెన్నెల జలపాతంలో రాలిపడుతున్న కలువ నక్షత్రంలా-

తొలి పొద్దు కిరణం సోకిన కమలంలా-

అమృత కలశాన్ని చేబూని దేవతల్ని చూసి నవ్విన విశ్వమోహినిలా-

ముగ్ధమోహనంగా - మనోహరంగా నవ్వింది.

ఆమెను రెప్పవేయకుండా చూస్తున్న సామంత్ మరోసారి అనుకున్నాడు-

"అవును...నిజంగా నేను అదృష్టవంతుణ్ని" అని!

అంతమందిలో తనను ఆరాధనగా చూస్తున్న భర్తను చూపులతోనే మందలించింది అమూల్య.

అది గమనించిన సామంత్ చెల్లెలు దీపిక అంది.

"మా అన్నయ్య చాలా అమాయకుడు వదినా! అలా చూపులతో భయపెట్టకు" అని.

అక్కడే నిలబడివున్న అమూల్య తండ్రి రమణారావు-త శారదమ్మ-సామంత్ తండ్రి చక్రవర్తి దీపిక మాటలకు పెదవులచాటున నవ్వు దాచుకున్నారు.

అమూల్య వదనం ముద్దమందారమే అయింది.

సంజెకెంజాయిలు పులుముకున్న మలిసంజె ఆకాశాన్ని మరిపిస్తున్న ఆమె ముఖాన్ని-

పడమటి కొండల అంచుల్లావున్న ఆమె కనుబొమలమధ్య ఇంకి పోతున్న సూరీడులా వున్న తిలకాన్ని-

పగటికి వీడ్కోలు చెబుతూ రాత్రిని ఆహ్వానించే ఆకాశంలో ఒంటరి నక్షత్రంలా మెరుస్తున్న ఆమె ముక్కుమీది ముత్యాన్ని-

చంద్రకిరణం తాకి వికసించబోయే కలువ మొగ్గల్లా వున్న ఆమె అధరాల్ని-

తన్మయంగా చూస్తూ-

సామంత్ మరోసారి తన అదృష్టానికి పొంగిపోయాడు.

"అన్నయ్యా! వదిన్ని చూసుకోవడానికి బోలెంత టైముంది. అవ తల ఫ్లయిట్‌కి టైం అవుతోంది" అంది దీపిక.

నవ్వుతూ చూశాడు చెల్లెల్ని.

"నీ అల్లరి ఎక్కువైపోతోంది దీపూ!"

"తొరగా పెళ్ళిచేసేయండి. నోటికి తాళం పడుతుంది" నవ్వుతూ అంది శారదమ్మ.

"ఇంకేం? అమెరికా వెళుతున్నావ్‌గా? అక్కణ్ణుంచే ఓ ఇన్ స్టెంట్ అమెరికన్ మొగుడ్ని పట్టుకొచ్చేసెయ్...నీ సెలక్షన్‌మీద నాకు నమ్మకముందిలే. అయినా వదిన ప్రేమలోపడ్డ నీకు నేను గుర్తుంటానా?" అంది దీపిక.

అంతా నవ్వారు.

"పదండిబాబూ టైమవుతోంది" అన్నాడు రమణారావు అల్లుడి భుజంమీద చెయ్యేసి.

సామంత్, అమూల్య కదిలారు.



ఎదురుగా కనిపిస్తున్న ఎయిర్‌బస్ అతనికి-తననూ, అమూల్యనూ ఆనందలోకపు అంచులకు తీసుకెళ్ళే పూలరథంలా అనిపించింది.

రెండడుగులు వేశారిద్దరూ.

"అమ్మా అమూల్యా!"

అమూల్య వెనక్కితిరిగి చూసింది.

తల్లి కళ్ళలో మెరుస్తున్న నీటితెరనుచూసి-

"అమ్మా!" అంటూ వెళ్ళి ఆమెను కౌగలించుకుంది. ఆమె ఆర్తితో కూతుర్ని తన హృదయానికి హత్తుకుంది.

స్త్రీ జీవితంలో అత్యంత విషాదభరితమయిన సన్నివేశం ఇది. తన ప్రాణాన్ని పణంగాపెట్టి బిడ్డకు జన్మనిచ్చి, తన రక్తాన్ని పాలగా మార్చి, బిడ్డను పెంచి పెద్దచేసి, పరాయి ఇంటికి ఆమెను పంపిస్తున్నప్పుడు తన శరీరంలో ఓ భాగాన్ని బలవంతంగా తననుంచి విడదీసి వేరుచేస్తున్నట్టు బాధపడే ఆ తల్లిహృదయంలోని వేడిసెగల నిట్టూర్పుల్ని ఏ కవి అర్థంచేసుకోగలడు?

ఏ దేవుడు ఉపశమింపచేయగలడు?

విషాదంలో ఆనందం-ఆనందంలో విషాదం.

ఇంతకన్నా దానికి నిర్వచనం ఏముంది?

"శారదా! అమ్మాయిని వెళ్ళనీ-టైమవుతోంది."

రమణారావు మాటలకు కూతుర్ని వదిలి ఆమె నుదుటిని ముద్దాడి కళ్ళు తుడుచుకుంది శారదమ్మ.

"వెళ్ళొస్తాం నాన్నా!" తండ్రిని చూస్తూ అంది అమూల్య.

ఇరవైమూడు సంవత్సరాలు తనతో విడదీయరాని బంధంగా పెనవేసుకుపోయిన ఈ అనుబంధం-ఈ రోజుతో శాశ్వతంగా తనకు దూరమౌతుంది. తమ ఊళ్ళో అంత పెద్ద ఇంట్లో ఇప్పుడు కేవలం భార్యాభర్తలిద్దరూ కూతురు లేకుండా ఒంటరి పక్షుల్లా చైతన్యరహితంగా, నిస్తేజంగా—

"ఏమిటి బావగారూ! శుభమా అని వాళ్ళు హనీమూన్‌వెళుతుంటే... అయినా ఎంత! ఓ వారం రోజుల్లో మళ్ళీ మీ అమ్మాయి తిరిగి మీ దగ్గ

రకే వచ్చేస్తుందిగా?" అన్న వియ్యంకుడి కంఠంలోని నిష్టూరాన్ని గమనించిన రమణారావు చప్పున తేరుకుని—

"వెళ్ళిరా తల్లీ! ఢిల్లీలో సురేంద్రకు ఫోన్‌చేసి చెప్పాను. అక్కడ మిమ్మల్ని రిసీవ్ చేసుకుంటాడు" అన్నాడు.

సురేంద్ర రమణారావు అన్నకొడుకు. పదేళ్ళ క్రితమే ఢిల్లీలో ఉద్యోగరీత్యా స్థిరపడ్డాడు.

"పదినకెప్పుడు అన్నయ్య పక్కనుంటే ఢిల్లీ అయినా దిండిగల్ అయినా ఒకటే. మీరేం కంగారుపడకండి" అంది దీపిక నవ్వుతూ.

అందరూ నవ్వేశారు.

అందరికీ పేరు పేరున చెప్పి ఎయిర్‌బస్ వేపు నడిచారిద్దరూ.

మెట్లెక్కి ఫ్లయిట్‌లోకి వెళ్ళబోతూ వెనక్కి తిరిగి చూసింది అమూల్య.

ఎయిర్‌పోర్టు క్యాంటీన్ పక్కనున్న టెర్రెస్ మీద నిలబడి చేతులూపుతున్నారంతా.

"నిన్ను చూస్తుంటే నాకు చెప్పలేనంత జెలసీగావుంది" ఎంట్రెన్స్‌లోనే నిలబడి చెయ్యి ఊపుతున్న భార్యతో అన్నాడు.

"ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగింది.

"లోపలికెళ్ళక చెపుతాను" అన్నాడు.

ఎయిర్‌హోస్టెస్ అందించిన కూల్‌డ్రింక్ సిప్‌చేస్తూ—

"ఇప్పుడు చెప్పండి. జెలసీ ఎందుకు?" అంది అమూల్య.

"ఎందుకంటే నిన్ను అంతగా ప్రేమించే అమ్మా, నాన్నతోపాటు అదే స్థాయిలో ప్రేమించి, గౌరవించే మావగారూ, ఆడపడుచూ వున్నందుకు" అన్నాడు సామంత్.

అవునన్నట్టు నవ్వుతూ తలాడించింది అమూల్య.

అతనికి భార్య అందంముందు తాగుతున్న కూల్‌డ్రింక్ నిస్సారంగా అనిపించి దాన్ని కింద పెట్టేసి ఆమె చేతిని అందుకున్నాడు. సన్నగా, నాజూగ్గా వున్న వేళ్ళను పట్టుకుని మెల్లగా పెదవులకానించుకున్నాడు.



చిన్నగా నవ్విందామె.

ఆమెకింకా భర్తనుండు విడియం పోలేదు.

చిరుసిగ్గుతో చిరునవ్వులు చిందిస్తూ అమాయకంగా అప్పుడే వికసిస్తోన్న పూవులా వున్న ఆమెను చూస్తుంటే తన అమెరికా ప్రయాణం అర్జంట్‌గా కాన్సిల్ చేసుకోవాలనిపించిందతనికి.

"నాదో చిన్నకోరిక తీరుస్తావ్‌కదూ!" అన్నాడు.

అతని కళ్ళలోకి సూటిగా చూడలేక రెప్పలువాల్చి "చెప్పండి..." అంది.

నక్షత్రాల మెరుపుతో ప్రకాశిస్తున్న ఆమె నీలాల కళ్ళలోని సిగ్గుపొరను తన్మయంగా చూస్తూ—

"తప్పకుండా తీరుస్తావ్‌కదూ!" అన్నాడు సామంత్.

"తప్పకుండా...చెప్పండి..." అందామె రవ్వంత ఆశ్చర్యంగా.

"ఎంత కష్టమయినాసరే తీరుస్తావా?"

ఆమె చేతిగాజుల్ని సవరిస్తూ అన్నాడు.

"మీకోసం ఎంత కష్టమయినా పడతాను"

"అఫ్‌కోర్స్. అందుకు నా సహకారంకూడా వుంటుందనుకో" అన్నాడు నవ్వుతూ.

"మీ సహకారం ఉంటే ఎంతటి కష్టమయినా ఎదుర్కొంటాను" అంది భర్తను ఆప్యాయంగా చూస్తూ.

"ఆ నమ్మకం నాకుందిగనుకనే అడుగుతున్నాను" అన్నాడతను.

"అడగండి."

"మరేంలేదు డియర్. నాకు నీలాంటి పాటకు కావాలి" అన్నాడు అల్లరిగా ఆమెనే చూస్తూ.

ఒకేఒక్క క్షణం.

అతనికోరిక అర్థమై...

తాను కష్టపడుతుంటే అతని సహకారం—

ఛీ!

ఆమె ముఖం సిగ్గుతో ఎర్రబడింది.

కెంపులయిన చెంపలమీద మునివేంగా వేలితో రాస్తూ—

"చెప్పు...తీరుస్తావా?" అడిగాడతను.

"తీర్చను" పెదవులు బిగబట్టింది.

"అన్యాయం. మాటిచ్చావ్."

"నేను కష్టపడుతుంటే మీరు సుఖపడ్డం అన్యాయం కాదూ" భర్త కళ్ళలోకి చూడలేక కిటికీలోంచి బయటికి చూస్తూ అంది.

"పాయింటే సుమా! అయితే ఓ పని చేద్దాం. పోనీ నేను కష్టపడతాను. నువ్వు సహకరించు" అన్నాడు నవ్వుతూ.

"ఛీ!"

"అన్నిటికీ సిగ్గేనా? చూడమ్మాయ్! భర్త కోర్కను మన్నించకపోతే పంచమహాపాతకాలు చుట్టుకుంటాయని చెప్పాడు మా ఫ్రెండ్."

"ఎవరతను?"

"వాత్స్యాయనుడు."

నవ్వును తలదించుకుని "మీ అల్లరి ఎక్కువవుతోంది బాబూ!"

తక్కువ పెట్టుబడితో ప్రారంభించిన ప్లాస్టిక్ ఇండస్ట్రీని చాలా కొద్దికాలంలోనే అభివృద్ధిచేసి రాష్ట్రంలో ఓ పెద్ద ఇండస్ట్రియలిస్ట్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు సామంత్. తండ్రి చక్రవర్తి కృష్ణాజిల్లాలో ఓ పల్లెటూళ్ళో వ్యవసాయం చూసుకుంటుంటే, చెల్లెలు దీపికను తనతో పాటు వుంచుకుని ఆమెని చదివిస్తూ తాను జీవితంలో ఒక్కో మెట్టూ అధిరోహిస్తూ స్వయంకృషితో మనిషి సాధించలేనిది ఏదీ లేదనే సత్యానికి ప్రతీకగా నిలబడ్డాడు.

సామంత్ భార్యను చూస్తూ ఆలోచిస్తున్నాడు.

ఇరవైనాలుగ్గంటలూ బిజినెస్, అడ్మినిస్ట్రేషన్, లాభాలూ, నష్టాలూ, కూడికలూ, తీసివేతల్తో కాలంతో పోటీపడి పరుగులు తీసే తను జీవితంలో ఇలాంటి అమూల్యమైన క్షణాలుకూడా వస్తాయని ఏనాడూ ఊహించలేదు.

"పెళ్ళి!"

అప్పను...తన ఉద్దేశంలో కేవలం అది బయలాజికల్ నీడ్‌ను తీర్చుకోవడానికి సాంప్రదాయం కల్పించిన శాస్త్రీయమైన అవకాశం. కానీ



ఓ స్త్రీ మగాడి జీవితంలో ఇంతటి ఆనందాన్నీ, అమృతాన్నీ పంచిపెట్టగలదని తానేనాడూ ఊహించలేదు. ఎక్కువ చదువుకున్న అమ్మాయిలకు సిగ్గూ, బిడియంలాంటి సెన్సేషన్స్ వుండవన్నది తన సిద్ధాంతమైతే, ఆమె సన్నిధిలో తానెంత హాయిగా, ఆనందంగా ఫీలవుతున్నాడు? జీవితంలో ఇంతటి మాధుర్యం, ఇన్ని అనుభూతులు, ఇంతటి స్పందన వుంటాయని తనకు తెలీదు. వస్తున్న లాభాల్ని లెక్కవేస్తూ కరెన్సీ నోట్లలో ఆనందం వుందని భ్రమించాడు యింతకాలం.

కరెన్సీనోట్ల ఫెళఫెళల్లో వీణానాదం విన్నాడు. కొత్త నోట్ల వాసనతో అద్భుతమైన పరిమళాన్ని ఆస్వాదించాడు. డబ్బే సర్వస్వం, డబ్బే మనిషి జీవితానికి పరమార్థమని తలచాడు.

కానీ—

అమూల్య!

ఆమె ముందు తాను అనుభవించిన ఆనందమంతా మల్లెపూవు ముందు కాగితం పువ్వులా వెలవెలపోతోంది. మనిషి తన పరిధిలో తను న్నంత కాలం అదే జీవిత మనుకుంటాడు. ఆ జీవితానికే కొన్ని నిర్వచనాలు, సిద్ధాంతాలు, ఆశయాలు ఏర్పరచుకొని, వాటికోసం పోరాడుతూ సాధించడమే జీవితం అనుకుంటాడు. కానీ—

ఒక్కసారి—

ఆ పరిధి దాటి ఒక్కక్షణం బయటికొస్తే—

జీవితపు పరిపూర్ణతను, వైశాల్యాన్నీ, అంతంలేని జీవన పరిధిని చూసి ఆశ్చర్యపోతాడు.

"ఏమిటంత దీర్ఘంగా ఆలోచిస్తున్నారు?" నవ్వుతూ అడిగింది అమూల్య.

"ఏంలేదు. ఈ పసిడిబొమ్మ నా స్వంతం కావడానికి నేనే జన్మలో చేసుకున్న పుణ్యమో అని ఫ్లాష్‌బాక్‌లో కెళ్ళాను."

ఫక్కున నవ్విందామె.

అతని సమక్షంలో ఆమె అలా నవ్వడం అదే ప్రథమం.

"ఫ్లాష్‌బ్యాక్‌లో ఏదైనా క్లూ దొరికిందా?" అడిగింది.

"దొరికింది. ఈ జన్మకు పదిహేను జన్మల పూర్వం నేను దుష్యంతుణ్ణి, నువ్వు శకుంతలవట" అన్నాడు.

"అలాగా! అయితే ఉంగరం జాగ్రత్తగా చూసుకుంటాను బాబూ" అందామె భయంగా.

ఫకాల్న నవ్వాడు సామంత్.

"మరి భరతుణ్ణి ప్రసాదిస్తావో, భారతిని ప్రజెంట్ చేస్తావో నీ దయ. అఫ్‌కోర్స్! నా సహకారం కూడా వుంటుందనుకో."

"అదుగో మళ్ళీ..." కోపంతో తల తిప్పుకుంది.

"చచ్చాం. భార్యకు కోపంవస్తే ఏంచేయాలో నా ఫ్రెండ్ చెప్పలేదు. ఎలా?" కంగారుగా అన్నాడు.

ఆమె పెదవులు బిగబట్టింది.

"ఐడియా—ఓ పని చేస్తాను. విమానపతిని అడుగుతాను" అన్నాడు.

"విమానపతా?" ఆశ్చర్యంగా అడిగింది.

"అదే ఎయిర్‌హోస్టెస్."

ఫక్కున నవ్వింది తల తిప్పకుండానే.

"ఏయ్! కాస్త ఇటు చూడవోయ్! నా చేతిలో కెమెరా లేదు.ముఖం చాటెయ్యకు" అన్నాడు నవ్వుతూ.

ఉలిక్కిపడి చూసిందతన్ని.

అతని చేతిలో తమ పెళ్ళినాటి ఆల్బం చూసి అతని భావం అర్థం చేసుకుని చిన్నగా నవ్వింది.

"అవును అమూల్యా! ప్రతీ ఫోటోలో నువ్వు ముఖం కనిపించకుండా ముఖానికి పూలచెండో, చెయ్యో, పుస్తకమో ఏదో ఒకటి అడ్డు పెట్టుకున్నావెందుకు?" నవ్వుతూ అడిగాడతను.

ఆమె మాట్లాడలేదు.

ఓ క్షణం ఆగి చెప్పసాగింది.

"ఎందుకో...ఫోటో అంటే చిన్నప్పట్నుంచీ అదోరకమయిన భయం నాకు. ఓ వ్యక్తి నా ఎదురుగా నిలబడి కెమెరాలో బంధిస్తున్నాడని



తెలిస్తే నేనెందుకో టెన్షన్ ఫీలవుతాను. చీకటిగా వున్న గదిలో నన్ను ఒంటరిగా బంధించి హింసిస్తున్నట్టు, ఊపిరాడకుండా చేసినట్టు, అది భయమో, మరేదో తెలీదు. చెప్పలేని ఫీలింగ్ కలుగుతుంది నాకు" ఆమె ఫాలభాగాన—

వెన్నెల రజనులా మెరుస్తున్న చిరుచెమటను గమనించి ప్రేమగా ఆమె చేయి పట్టుకున్నాడు. ఆ ఊహకే ఆమె అంతలా కంపించడం అతని ఆశ్చర్యాన్ని కలుగజేసింది. హ్యాండ్ కర్చీఫ్‌తో ఆమె నుదుటన పట్టిన స్వేదాన్ని తుడుస్తూ—

"అయాం సారీ! నిన్ను బాధపెట్టాను" అన్నాడు.

"మీరెందుకు? నేనే చెప్పాలి సారీ!" అందామె చిన్నగా నవ్వుతూ.

"అవునవును. నా కోరిక తీర్చకపోతే చెప్పక తప్పదు" అన్నాడతను.

"ఏమిటా కోరిక? అదేనా?" చిరుకోపంతో అడిగింది.

"అది కాదు..." అంటూ అతను ఏదో చెప్పబోయేంతలో—

పైలట్ క్యాబిన్ నుంచి విమానం ల్యాండ్ కాబోతోందని, సీట్ బెల్ట్ కట్టుకోమని ఎనౌన్స్‌మెంట్ వినిపించడంతో చిరాగ్గా అన్నాడు.

"ఛీ! ఇండియన్ పైలట్స్‌కు బొత్తిగా రొమాన్స్ తెలీదు."

ఫక్కున నవ్వింది అమూల్య.

* * * *

"వెల్‌కం టు ద కాపిటల్ సిటీ ఆఫ్ ఇండియా" చేయందిస్తూ అన్నాడు సురేంద్ర.

చిన్నగా నవ్వుతూ చేయందించాడు సామంత్.

"అదేవిటి బావగారూ! అప్పుడే కర్ఫ్యూ మొదలైందా?" ఆశ్చర్యంగా అడిగాడు సురేంద్ర.

"కర్ఫ్యూ ఏవిటి?" అంతకన్నా ఆశ్చర్యంగా అన్నాడు సామంత్.

"పెళ్ళాం పక్కనుంటే ప్రతీ మగాడికీ కర్ఫ్యూనే బావగారూ! కాక

పోతే కొత్తగా పెళ్ళయింది గదా! అప్పుడే మొదలయి వుండదను కున్నాను."

అన్నాడు సురేంద్ర నవ్వుతూ.

"మొదలైందా మీ బోర్? ఆయన మాటలు పట్టించుకోకండి అన్నయ్యగారూ!" అంది సునీత భర్తను కోపంగా చూస్తూ.

"చూశారా! అప్పుడే 144వ సెక్షన్ అమలుజరిగిపోయింది" అన్నాడు భయంగా చూస్తూ సురేంద్ర.

పెద్దగా నవ్వాడు సామంత్.

వాళ్ళిద్దర్నీ ఆనందంగా చూస్తోంది అమూల్య.

"మీరు నోరుమూస్తారా లేదా? చూసేవాళ్ళంతా నేనేదో రాక్షసి ననుకుంటారు" అంది కోపంగా సునీత.

"తప్పు నీతా! రాక్షసి కాదు. గయ్యాళి అనుకుంటారంతే!"

"మిమ్మల్నీ..." అంటూ ముందుకొచ్చిందామె.

గభాల్న సామంత్ వెనక్కి వెళ్ళి—

"బావగారూ! మీరే రక్షించాలి. ఫైరింగ్ ఆర్డర్స్ వచ్చేశాయ్" అన్నాడు సురేంద్ర.

"అమ్మా సునీతా! శరణుజొచ్చిన వారిని వేటాడడం యుద్ధధర్మం కాదు-వదిలెయ్" అన్నాడు.

అంత త్వరగా తమలో కలిసిపోయిన అతన్ని ఆనందంగా చూసింది సునీత.

"రండి అన్నయ్యగారూ! రామ్మా అమూల్యా! మీరెళ్ళి ఆ సామాన్లేవో పట్టుకరండి" అంది సురేంద్రని చూస్తూ.

"చూశారా. ఐదేళ్ళు పోయాక మొగుడు పోర్టర్ వేషంకూడా వేయాలి" అన్నాడు సురేంద్ర సామంత్ చెవిలో చిన్నగా.

ఫకాల్న నవ్వాడు సామంత్.

"ఏవిటి-ఏమిటంటున్నారు?" అనుమానంగా అంది సునీత.

"ఏంలేదు నీతా! ప్రయాణం బాగా జరిగిందా అని అడుగుతున్నా నంతే. ఏం బావగారూ?" అన్నాడు అమాయకంగా.



"అవునవును" వంతపాడాడు సామంత్.

ఆ రాత్రి సురేంద్ర వాళ్ళింట్లో డిన్నర్ పూర్తిచేసుకుని ముందు గానే తమకోసం హోటల్ అశోకాలో రిజర్వ్ చేసిన రూంకి బయల్దేరారు సామంత్, అమూల్యలు.

వాళ్ళని డ్రాప్ చేయడానికి సురేంద్ర, సునీతకూడా హోటల్ కొచ్చారు. పదినిముషాలు రూంలో కూర్చుని, మాట్లాడుకున్న తర్వాత యింకేదో ఆవేశంగా చెబుతున్న సురేంద్ర భుజం గిల్లి చెవిలో ఏదో చెప్పింది సునీత.

సురేంద్ర ఉలిక్కిపడి లేచినిల్చుని—

"అరెరె...సారీ బావగారూ! ప్రతి క్షణం యిప్పుడు మీకు విలువైందని...సారీ! 'అమూల్య'మైందని మర్చిపోయి బోర్ కొట్టేశాను. ఇక మేం వెళ్ళొస్తాం."

"అబ్బె అదేం లేదు. కూర్చోండి. వెళ్దురుగాని" అన్నాడు సామంత్ నవ్వుతూ.

"ప్రపంచంలో ప్రతి మగాడూ అబద్ధం చెప్పేది ఎక్కడో తెలుసా బావగారూ! ఇలాంటి సన్నివేశంలోనే"

"అంటే?" అర్థంకాక అడిగాడు సామంత్.

"హనీమూన్‌కొచ్చినప్పుడు నాలా బోర్ కొట్టేస్తున్న గురుణ్ణి కాసేపు కూర్చోమని రిక్వెస్ట్ చేయడం..."

పెద్దగా నవ్వాడు సామంత్.

"ఇక బయల్దేరతారా?" తీవ్రంగా అంది సునీత.

"వస్తాం బావగారూ! కర్ఫ్యూ మొదలైతే ఇబ్బంది. అమ్మా అమూల్యా వెళ్ళొస్తాం" గుమ్మందాకా వెళ్ళాక చటుక్కున వెనక్కి తిరిగి చేయి అందిస్తూ అన్నాడు సురేంద్ర.

"బై దిబై... విష్ యూ..." అన్నాడు ఆ తర్వాత ఏమనాలో ఆలోచిస్తూ.

"విష్ యూ..." అన్నాడు మళ్ళీ.

అతనింకేమంటాడోనన్న కంగారుతో వెంటనే అందించింది సునీత "గుడ్‌లక్!"

"యస్స్యాన్... విష్‌యూ గుడ్‌లక్!" అన్నాడు సురేంద్ర.

"థాంక్యూ! గుడ్‌నైట్" అన్నాడు సామంత్. వాళ్ళు వెళ్ళిపోయారు.

ఏడు రోజులూ ఏడు క్షణాల్లా గడిచిపోయాయా జంటకి. భూగ్రహంమీద తామిద్దరే వున్నట్టు కాలగమనాన్ని మర్చిపోయి పగటికీ రాత్రికీ తేడా తెలీకుండా జీవితంలో ప్రతిక్షణం రసోద్దీపన కావించుకుంటూ రసైక జీవన స్రవంతిలో — శృంగారమే ఊపిరిగా ప్రేమైక జీవులుగా ఆనందసాగరంలో ఓలలాడి — అలుపులేని పోరాటంలో గెలుపుకోసం తపించే సైనికుల్లా మిగిలారు.

ఆరోజు—

బాల్కనీలో నిలబడి

తలస్నానం చేసిన జుట్టు భుజాలమీద నల్ల సముద్రపు తరంగాల్లా ఎగిసిపడుతుంటే — రోడ్‌మీద చిన్నగా కనిపిస్తున్న ట్రాఫిక్‌ని చూస్తూ నిలబడి వుంది అమూల్య.

రెండు బలమైన చేతులు వెనకనుంచి తన నడుముమీదుగా ముందుకొచ్చి తనను దగ్గరకు తీసుకుంటున్నప్పుడు—

వెనక్కి తిరిగి చూసిందామె.

ఆమె భుజంమీద తన గడ్డంమోపి — ఆమె శిరోజాల్నుంచి వస్తోన్న పరిమళాన్ని మత్తుగా ఆస్వాదిస్తూ — కళ్ళు మూసుకుని ఆమె చెవిలో నెమ్మదిగా అన్నాడతను.

"ఏవిటాలోచిస్తున్నావ్ ప్రియతమా!"

ఆమె కుడిచేత్తో అతని ముఖాన్ని తన చెంపలకేసి హత్తుకుంది.

మత్తుగా కళ్ళు మూసుకున్న అతను.

నుదుటిమీద తడి తగలగానే ఆశ్చర్యంగా తలతిప్పి చూశాడు.

అమూల్య కళ్ళల్లో నీళ్ళు!

చివాలున ఆమెను తనకేసి తిప్పుకుని—



"ఏమైంది అమూల్యా! ఏం జరిగింది?" అన్నాడు ఆశ్చర్యంగా.

ఆమె అతని గుండెలమీద తలవాల్చి—

"మీరు... మీరు... అమెరికా వెళ్ళకండి. ప్లీజ్..." అంది.

అతనికర్థమైంది.

కొన్ని క్షణాలు మాట్లాడలేదు. ఆ తర్వాత నెమ్మదిగా ఆమె తల నిమురుతూ అన్నాడతను.

"నువ్వు కూడా బాగా ఆలోచించు అమూల్యా! భారతదేశంలో ఎవరికీ లభించని అవకాశం నాకు లభించింది. జీవితంలో పైకెదగడానికి ఇంతకన్నా అపూర్వమైన అవకాశం మరొకటిలేదు. నిన్ను వదిలి వెళ్ళడం నాకు మాత్రం ఇష్టమా చెప్పు? కానీ ఒక్క నెలరోజులు — ముప్పైరోజులు కళ్ళు మూసుకుంటే — ఇక ఆ తర్వాత జీవితాంతం ఇద్దరం కలిసే వుంటాం గదా?"

"రేపే వెళ్ళాలా?" దిగులుగా అడిగింది.

అతను చిన్నగా నవ్వి—

"అవును. నెలరోజులక్రితమే టికెట్ రిజర్వ్ అయిపోయింది. బ్యాడ్‌లక్! అప్పటికి మనపెళ్ళి నిశ్చయం కాలేదు. లేకపోతే నిన్నుకూడా వెంట తీసుకెళ్ళగలిగేవాణ్ని."

ఆమె మాట్లాడలేదు.

అతను మౌనంగా ఆమె తల నిమరసాగాడు. బాధాతప్త హృదయానికి ఆత్మీయుల సమక్షంలో నిశ్శబ్దాన్ని మించిన ఓదార్పు మరేముంది?

ఆమెనలాగే పొదివిపట్టుకుని లోనికి తీసుకొచ్చాడు.

క్షణం గడుస్తుంటే—

అతని సన్నిధికి తాను దూరమవుతున్నానన్న బాధతో, భయంతో అతనిని హత్తుకుపోతోంది అమూల్య.

ఆమె పెదవులని సున్నితంగా ముద్దాడి—

"అమెరికానుంచి నీకేం తేవాలి?" అన్నాడు.

ఆమె కళ్ళుతెరిచి అతన్ని చూస్తూ—

"నవ్వరుగా?" అంది.

"ఊహూ..."

"మీ ప్రేమ" అంది తన్మయంగా కనురెప్పలు వాల్చి.

ఫకాల్న నవ్వాడతను.

చిరుకోపంతో చూసిందామె.

"పిచ్చిపిల్లా! ఎవరయినా ఏవైనా వస్తువులుగానీ, ప్రజంటేషన్స్‌గానీ అడుగుతారుగానీ ఇదేంకోరిక? భలే వింతగావుంది."

ఆమె నవ్వలేదు. సీరియస్‌గా చూసింది.

"అయినా ఇప్పుడునీమీదనాకు ప్రేమలేదనా?అమెరికానుంచి తెప్పుంటావ్?"

ఆమె ఓ క్షణం ఆగి—

"ఎడబాటులో ప్రేమ ద్విగుణీకృతం అవుతుందంటారు. కానీ కొందరికి ఆ ఎడబాటే హృదయాన్ని శూన్యంచేసి ఏ అనుభూతినీ మిగల్చక ఎడారిలా మార్చేస్తుంది. అందుకే మీరలా కాకూడదని, ఇప్పటి మీ అనురాగంలో ఏ మాత్రం మార్పూ లేకుండా తిరిగిరావాలని నా కోరిక"

ఏ ఆవేశమూ లేకుండా ఎంతో శోధించి తెలుసుకున్న సత్యంలా చాలా స్పష్టంగా చెప్పింది.

భార్యలోని భావోద్వేగాన్ని గమనించిన సామంత్ ఆశ్చర్య పోయాడు. ఆమెని గాఢంగా తన గుండెలకు హత్తుకుని—

"యూ... సెంటిమెంటల్‌ఫూల్! అలా ఎప్పటికీ జరగదు. ఇప్పటి కన్నా రెట్టింపు ప్రేమతో నీ దగ్గరకొస్తాడు నీ సామంత్."

ఆమె కళ్ళు మూసుకుని తపస్సులో వున్నదానిలా అంది.

"చాలు...నాకీ అదృష్టంచాలు."

*     *     *     *

పాలం ఎయిర్‌పోర్టు.

దూరంగా కనిపిస్తోన్న విమానం తన జీవితంలోని మాధుర్యాన్ని అనంత శూన్యంలోకి తీసుకెళ్ళే విధి రాకాసిలా అనిపించింది అమూల్యకు.



సురేంద్ర, సునీతలు ఆమెను నవ్వించాలని ఎంత ప్రయత్నించినా అమూల్యలోని దిగులుని పోగొట్టలేకపోయారు. ఆ విషయం సామంత్ కూడా గ్రహించాడు.

వాళ్ళిద్దరికీ ఏకాంతం కల్పించాలని సురేంద్ర భార్యని తీసుకుని క్యాంటీన్‌వేపు వెళ్ళాడు.

"అలా దిగులుగా వుండకు అమూల్యా! నాకేదోలావుంది" అన్నాడు సామంత్ ఆమె చేయిపట్టుకుని.

ఆమె నవ్వింది.

"నెలరోజులంటే ఎంతలో గడిచిపోతాయి చెప్పు? నేను రెండు ఉత్తరాలు రాస్తే దానికి నీ రిప్లై నాకు అందేసరికి నెలయిపోతుంది" అన్నాడు.

"ఉత్తరాలు రాస్తుంటారుగా?" దిగుల్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో నవ్వుతూ అంది.

"తప్పకుండా...కాని నీదే డౌట్! మీ ప్రియాతి ప్రియమయిన ఊళ్ళో అమితంగా ప్రేమించే అమ్మానాన్నలమధ్య ఈ దాసుడు గుర్తుండొద్దూ."

"మీ తర్వాతే ఏదైనా, ఎవరైనా" కంపిస్తున్న కంఠంతో అంది.

ఆమె భుజాలమీద చేతులువేసి—

"సరిగ్గా నెల! నెలరోజుల తర్వాత యిదే ఎయిర్‌పోర్ట్‌లో నాకు స్వాగతం చెప్పడానికి నువ్వు రావాలి. అందరికంటే ముందు నిన్నే చూడాలి నేను" అన్నాడు.

అతని కళ్ళల్లోకి ఆరాధనగా చూసింది.

"ఎక్స్‌క్యూజ్‌మీ! కొంచెం ఈ లోకంలోకి వస్తారా బావగారూ?" సురేంద్ర కంఠం విని చప్పున తన చేతుల్ని తీసేశాడు సామంత్.

"ఫ్లైట్ బయల్దేరబోతోందని యిప్పటికి మూడుసార్లు ఎనౌన్స్ చేశారు. అఫ్‌కోర్స్, మీ ప్రేమబంధంతో కాలగమనాన్ని బంధించగల రేమోగానీ విమానాన్ని ఆపలేరుగా పాపం?" అన్నాడు సురేంద్ర నవ్వుతూ.

సామంత్ ఉలిక్కిపడి చూశాడు.

సెక్యూరిటీ చెక్ పూర్తిచేసుకుని పాసింజర్స్ అంతా వెళ్ళిపోయారు. తనొక్కడే మిగిలాడు.

మెరుపులా ఆమె చేతిని తన పెదవుల కద్దుకుని—

"వస్తాను అమూల్యా!" అంటూ వేగంగా వెళ్ళబోతుండగా—సరిగ్గా అప్పుడు జరిగిందా సంఘటన.

హఠాత్తుగా వచ్చి అతని షర్టు కాలర్ పట్టుకుని అరవసాగింది ఓ యువతి,

"స్కౌండ్రల్! ఇంకెందరి జీవితాల్ని నాశనం చేస్తావురా? నిన్ను నమ్మి నా జీవన సర్వస్వాన్ని నీ చేతుల్లో పెడితే- నేలరాసి నా బ్రతుకును నాశనం చేశావ్. ఇంకెందరి స్త్రీలతో ఆడుకుంటావ్? నిన్నూ...నిన్ను చంపి..."

"ఆవేశంతో అతని కంఠంపట్టూ తన వేళ్ళనుబిగిస్తోందామె. ఆమె వాడి గోళ్ళు అతని కంఠాన్ని గుచ్చుతున్నాయ్.

అతికష్టంమీద గొంతుపెగల్చుకుని అన్నాడతను—

"ఎ...వ...రు...ను...వ్వు...?"

ఆమె నవ్వుతోంది,

వికృతంగా—క్రూరంగా—పైశాచికంగా.

"ఎవర్నా? నన్ను గుర్తుపట్టలేదా నువ్వు? అవున్నా. నాలాంటి ఎందరో ఆడపిల్లల జీవితాల్తో ఆడుకున్న దుర్మార్గుడివి. నేనెలా గుర్తుంటాను నీకు? అందుకే నిన్ను చంపి..."

ఎయిర్‌పోర్ట్‌లో జనమంతా ఆ సన్నివేశాన్ని వింతగా చూస్తున్నారు.

సురేంద్ర, సునీత, అమూల్య నిశ్చేష్టులై నిలబడిపోయాడు.

అతికష్టంమీద ఆమె చేతుల్ని తప్పించుకుని అమూల్యవైపు చూశాడు.

ఆమె ముఖంలో ఏ భావమూ లేదు.

గాజుఫలకంలా—



పూర్తికాని చిత్రకారుడి చిత్తరువులా—

నిలబడి చూస్తోంది.

సామంత్ ఏదో చెప్పాలని ప్రయత్నించాడు.

ఆఖరి ఎనౌన్స్‌మెంట్ వినిపించింది.

అంతే! ఆమెవేపు ఓసారి చూసి వేగంగా పరుగెత్తుకుంటూ వెళ్ళిపోయాడు.

అమూల్య అలానే చూస్తోంది.

విమానం ఆకాశంలోకి లేచింది.

ఆ స్త్రీ విషాదంగా నవ్వుతూ ఏడుస్తోంది.

అమూల్య ఆమెను చూడ్డంలేదు.

ఆకాశంలో చిన్నగా మారిపోతూ వేగంగా వెళ్తోన్న విమానాన్ని చూస్తోంది.

అప్పుడు—

చీకటిలో—

రాలిపడుతున్న నక్షత్రంలా—

ఆమె కళ్ళనుంచి—

ఓ కన్నీటి బిందువు రాలి—

చెంపలమీద నిలిచి-ఆ ఉషోదయపు సూర్యకాంతిలో తళుక్కున మెరిసింది.

"అమ్మా...అమూల్యా! వెళ్దాంరా."

సురేంద్ర మాటలకు వెనక్కి తిరిగింది అమూల్య.

సర్వ సామ్రాజ్యాన్నీ అప్పుడే కోల్పోయిన మహారాజ్ఞిలా వుందామె.

ఆమె ముఖంలో ఏ భావమూ చదవలేక—

ఏ అనుభూతినీ చూడలేక—

చేయిపట్టుకుని నడిపించసాగాడు సురేంద్ర.

వెనక్కి తిరిగి చూసింది అమూల్య.

తన హృదయం వినీలాకాశంలో లీనమైనట్టు-ఆకాశంలో చిన్నగా వెళ్తోంది విమానం. హృదయాన్ని కోల్పోయి ఏ భవబంధాలూ లేని యోగినిలా అతన్ని అనుసరించిందామె.

సానుభూతిగా ఆమె భుజం తట్టింది సునీత.

కారెక్కబోతుండగా—.

"క్షమించండి" తనకు దగ్గరగా వినిపించిన ఆ మాటకు వెనక్కి తిరిగి చూసింది.

అరవైయేళ్ళ వృద్ధుడు—

తెల్లగా పండిపోయిన జుట్టుతో జీవితంలో అలసిపోయినట్టుగా నిల బడున్నాడు.

ఆయన పక్కనే సామంత్ కాలర్ పట్టుకున్న యువతి—

ఆమె యింకా ఏడుస్తూనే వుంది.

"ఇది నా కూతురు తల్లీ. అందరిలాంటి ఆడకూతురే! సుఖపడు తుందని లక్షలుపోసి మొగుణ్ణి కొంటే పై చదువులకని అమెరికా వెళ్ళి అక్కడే ఓ అమ్మాయిని పెళ్ళి చేసుకుని దీనికి పోస్టులో విడాకులపత్రం పంపాడు. అప్పట్నుంచి ఇలా విదేశాలకెళ్ళే వాళ్ళందర్ని తన భర్తే అను కుని పిచ్చిగా ప్రవర్తిస్తుంటుంది. ప్రతిరోజూ ఎయిర్‌పోర్ట్‌కి తీసుకెళ్ళమని లేకపోతే చచ్చిపోతానని గొడవచేస్తుంది. తీసుకొస్తే ఇదీవరస. పాపంషాక్ అయినట్టున్నావ్ ఏమీ అనుకోకు తల్లీ... అంతా నా ఖర్మ..." అని కూతుర్ని పొదివి పట్టుకుని చిన్నపిల్లలా నెమ్మదిగా నడిపించుకుంటూ వెళ్తున్నాడాయన.

ఆమె ఆకాశంవేపు చూపించి ఏడుస్తూ ఏదో అడుగుతోంది.

అమూల్య గుండె పిండినట్టనిపించి తల తిప్పుకుంది.

సురేంద్ర కారు స్టార్టుచేశాడు.

వెనక సీట్లో సర్దుకుని కూర్చుంటూ పక్కకి చూసింది. సీటుఖాళీగా వుంది. ఇంతకుముందు కొద్దినిముషాల క్రితం అక్కడ సామంత్ కూర్చు న్నాడు.... తనకు దగ్గరగా—

ఇప్పుడు—



కొన్ని వందల మైళ్ళదూరంలో ఆకాశమార్గాన వెళుతున్నాడు. తన కత్యంత ప్రియమైన వ్యక్తిని తీసుకెళుతున్న ఆకాశం చాలా ఆత్మీయంగా అనిపించిందామెకు.

* * * *

"హలో గుడ్‌మార్నింగ్..."

తలెత్తిచూసింది దీపిక.

సన్నగా ఎత్తుగా జీన్‌ఫ్యాంట్‌మీద నీలిరంగు షర్ట్ టక్‌చేసి పవర్ గ్లాసెస్‌తో నవ్వుతూనిలబడి వున్నాడు సతీష్‌చంద్ర.

"మళ్ళీ ఎందుకొచ్చారు?" చిరాగ్గా అడిగిందామె.

అతను నవ్వుతూవచ్చి ఆమెకెదురుగాకూర్చుని-

"మీకో రహస్యం చెప్పనా? ముక్కుమీద పుట్టు మచ్చున్న ఆడ పిల్లలకు కోపం ఎక్కువట" అన్నాడు.

"నాకేం ముక్కుమీద పుట్టుమచ్చలేదు" ముక్కు ఎగబీల్చి అందామె.

"అదే నాకూ అర్థంకావటంలేదు మేడం. మీకు మరి అంత కోపం ఎందుకు?"

"అసలెందుకొచ్చారు?"

చదువుతున్న సిడ్నీ షెల్డన్ నవల్ని పేజీలుతిప్పుతూ అంది.

"సిడ్నీ షెల్డన్ అదృష్టాన్ని చూసిపోదామని"

"వాడూాయూ మీన్?"

"అదే మేడం! మీలాంటి అందమైన అమ్మాయిచేతిలో అలా సున్నితంగా నలిగిపోయే సిడ్నీ షెల్డన్ అదృష్టాన్ని చూసిపోదామని""

తక్కున చేతిలోని పుస్తకాన్ని టేబుల్‌మీద పెట్టింది.

"నేనూ రచయితనై మీలాంటి అమ్మాయిచేతిలో అలా నలిగిపోవా లని ఎంతో ప్రయత్నించాను. బ్యాడ్‌లక్. నాకా అదృష్టం కలగలేదు" అన్నాడు.

"ఓపని చేయండి" అందామె నవ్వుతూ.

"మీరేపని చేయమన్నా నేను సిద్ధమే" గబుక్కున లేచి ఆమె ముఖానికి సరిగ్గా అరంగుళాల దూరంలో తన ముఖాన్ని పెట్టాడు.

ఆమె వెనక్కి వాలి—

"ప్లీజ్ సరిగ్గా కూర్చుంటారా?" అంది.

"అలాగే! ఆ పనేమిటో చెప్పండి త్వరగా" అన్నాడు బుద్ధిగా కూర్చుంటూ.

"ఈ నవల్ని యథాతథంగా తెలుగులోకి ట్రాన్స్‌లేట్ చేసి పే పేపమీద సీరియల్‌గా వేయించండి. గొప్ప రచయితైపోతారు" అంది.

అతను దిగులుగానవ్వి అన్నాడు "బ్యాడ్‌లక్ మేడం. మీకో రహస్యం తెలుసా? సైన్స్ చాలా డెవలప్ అయింది."

"సైన్స్‌కూ, సిడ్నీ షెల్డన్‌కూ ఏమిటి సంబంధం?" ఆశ్చర్యంగా అంది.

"ఉంది మేడం! అక్కడ అమెరికాలో సిడ్నీ షెల్డన్ తన సెక్రటరీకి కొత్తనవల్ని డిక్టేట్‌చేస్తుంటే ఆ సెక్రటరీ టైప్‌చేసే మేటర్ ఇక్కడ ఇండియాలో కొంతమంది రచయితల ఇళ్ళలో ట్రాన్స్‌మిషన్‌ద్వారా యథాతథంగా టైప్ అయిపోతుంది. అక్కడ ఆయన తన నవల్ని పబ్లిషర్‌కి ఇచ్చేలోపల ఇక్కడ అదే నవల తెలుగులో సీరియల్‌గావచ్చేస్తుంది."

పక్కున తెరలు తెరలుగా నవ్వింది దీపిక.

"హమ్మయ్య! ఈ రోజుకూడా మీ నవ్వు చూశాను" అన్నాడు.

"అంటే కేవలం నా నవ్వు చూడ్డానికే మీరిక్కడికొస్తున్నారా?" కోపంగా అడిగింది.

"అవును మేడం! ఈరోజు సాయంత్రం మీరూ, మీ ఫ్రెండ్ రమ్య కలసి 'లోన్లీ లేడీ' సినిమాకెళుతున్నారు. అందుచేత సాయంత్రం మీ నవ్వు చూసే అదృష్టం వుండదని ఇప్పుడేవచ్చాను" నవ్వుతూఅన్నాడు.

ఆమె అతన్నే చూస్తోంది.

కోఠీ జ్ఞానమందిర్‌లో బుక్ ఎగ్జిబిషన్ జరుగుతున్నప్పుడు చాలా తమాషాగా పరిచయమయ్యాడు సతీష్‌చంద్ర.



హెరాల్డ్ రాబిన్స్ నవల తీసుకుందామని ఆమె వచ్చేంతలోఆనవల అతను తీసుకున్నాడు.

"మీకా నవల కావాలా?" ఖంగారుగా అడిగింది.

"అవును మేడం. ఎందుకు? మీరు తీసుకుంటారా?" అడిగాడు అతను.

"మీరు తీసుకున్నారుగా"

"పర్లేదు. అసలు నాకీ నవలలంటే చెడ్డచిరాకు" అన్నాడు.

"చిరాకయితే ఎందుకు తీసుకున్నారు?"

"ఈ అట్టమీద బొమ్మని చూశారా? ఈ అమ్మాయికి చెవికింద చిన్న పుట్టుమచ్చ వుంది. అలాంటి అమ్మాయి మనింట్లో ఉన్నా సరే- లేదా ఫోటోఅయినా పరవాలేదు- ఇంట్లోవుంటే అదృష్టం కలసివస్తుందట అందుకని తీసుకున్నాను" అన్నాడు నవ్వుతూ.

"చాలా గమ్మత్తుగా మాట్లాడుతారేమీరు", అంది దీపిక నవ్వుతూ.

"యస్‌మేడం. పుట్టుమచ్చల సైన్స్ ట్రాష్ అని కొట్టిపారేయకండి. నా అంచనా కరెక్టయితే మీరు సైన్స్‌స్టూడెంటయివుంటారని నా నమ్మకం. ఏమంటారు?" అన్నాడతను నవ్వుతూ.

ఆమె ఆశ్చర్యపోయింది.

"చూశారా? కుడి ముంజేతిమీద పుట్టుమచ్చుంటే సైన్స్ స్టూడెంట్ అయివుంటారని సైన్స్ చెపుతోంది."

"బ్యాగ్‌లో కనిపిస్తున్న బోటనీ బుక్‌చూసి సైన్స్ స్టూడెంట్ అని చెప్పడానికి పెద్ద ఎనలైజేషన్ అక్కరలేదనుకుంటాను."

ఉలిక్కిపడి వెనక్కి తిరిగాడతను.

అతన్ని తీవ్రంగా చూస్తూ నిలబడివుంది రమ్య.

పకాల్న నవ్వి అన్నాడతను. "కరక్టేమేడం. కానీ మీకోరహస్యం చెప్పనా? మీరుమాత్రం బి.కాం. స్టూడెంట్‌కాదు."

"ఓడిపోయావ్ మిస్టర్. నేను బి.కాం. స్టూడెంట్‌నే!"

విజయగర్వంతో నవ్వుతూ బ్యాగ్‌లోంచి కామర్స్ బుక్‌తీసి చూపించింది.

అతను చిన్నగా నవ్వుతూ—

"ఓడిపోయింది నేనుకాదుమేడం. మీరే! మీరు బి.కాం. స్టూడెం కాదు అన్నాను నేను. అంటే మీరు 'బి.కాం.' బిజినెస్ నెమ్మదిగా వుం వారు కాదని నా అర్థం. మీరు మీ ఫ్రెండ్‌లా కాకుండా ఎప్పుడూ ఏ ఒకటి వాగుతూ...సారీ! మాట్లాడుతూ వుంటారని నా అభిప్రాయం అన్నాడు నవ్వుతూ.

"యూ...హౌ డేర్‌యు ఆర్. దీపూ వెళదాంపద" కోపంగా అ చేయిపట్టుకుని లాగింది రమ్య.

"అలాగే వెళ్ళండిగానీ ప్రేమ ఎక్కడికి పోయిందో మర్చి యారు" అన్నాడు నవ్వుతూ.

"వాడ్డూయూ మీన్?" భగ్గుమంది రమ్య.

అతనేమాత్రం తొట్రుపడకుండా తాపీగా అన్నాడు.

"అవునుమేడం. ప్రేమ ఎక్కడికిపోయిందో మర్చిపోయారు."

"షటప్. నోటికొచ్చినట్లు వాగకు. పోలీసుల్ని పిలుస్తాను" భ కాళిలా అంది.

"పిలవండి. నేనేం తప్పుచేయలేదు. నాకెందుకు భయం?"

"దీపికా! కమాన్! ఇదేదో పిచ్చాసుపత్రి కేసులావుంది."

"పెదవిపైన పుట్టుమచ్చుంటే కోపం ఎక్కువట. పాపం త మీదికాదు. మీ పుట్టుమచ్చది" అన్నాడు నవ్వుతూ.

"యూ—ఎంత ధైర్యం నీకు? దీపికా ఇంకా నిలబడతావేం? రా.. ఇలాంటి పిచ్చివాళ్ళకు దూరంగా వుండడం మంచిది."

"కానీ మేడం. ప్రేమ ఎక్కడికి పోయిందో మర్చిపోయారు"

"షిట్!"

కోపంతో తలెగరేసి దీపిక చేయిపట్టుకుని వెళుతున్న ఆమెనుచూ "మేడం...మీ నవల మర్చిపోయారు" అంటూ దీపిక చేతికి హెరా రాబిన్స్ నవలందించాడు.

దానిమీద పేరు చూసింది రమ్య.

గోల్డ్‌కలర్ అక్షరాలతో అందంగా ముద్రించబడివుంది.



"వేర్ లవ్ హేజ్ గాన్!"

"టీ తీసుకోండి."

ఆలోచనల్లోంచి తేరుకుని తలెత్తి చూసింది దీపిక.

టీ కప్పుతో నిలబడివున్నాడు సతీష్‌చంద్ర.

"అఫ్‌కోర్స్ ఇంటికొచ్చిన అతిథికి మీరు మర్యాద చేయకపోయినా ఇంటి యజమానికి నేను మర్యాద చేసుకోవాలిగా!" అంటూ టీ కప్పు అందించాడు.

"ఇది ఇల్లుకాదు. రూం" అంది నవ్వుతూ.

"రూం ఇల్లుగా మారేదెప్పుడు?"

"తెలీదు" ఠక్కున అంది.

"అమ్మాయికయితే మొగుడొచ్చినప్పుడు—అబ్బాయికయితే పెళ్ళాం వచ్చినప్పుడు."

కిలకిలా నవ్విందామె.

గాంధీ జ్ఞానమందిర్‌లో పరిచయమయిన దగ్గర్నుంచీ అతను పరిచయాన్ని పెంచుకుంటూ వస్తున్నాడు. ఇరవైనాలుగుగంటలూ బిజినెస్ అంటూ ఇంటిపట్టున వుండని సామంత్‌తో కలిసి వుండేకన్నా ఇలా ఫ్రెండ్ రూంలో వుండడం మంచిదని దీపిక రమ్యదగ్గర వుంటోంది.

సతీష్‌చంద్ర రావడం రమ్యకు మొదట్లో ఇష్టం వుండేదికాదు. అయినా అతని మంచితనం, సరదా అయినతత్వం నచ్చడంతో రమ్యకి కూడా ఒక్కరోజు అతను రాకపోతే తోచదు.

అలాగని—

అతనేనాడూ హద్దులుమీరి ప్రవర్తించలేదు.

"ఇక వెళ్ళొస్తాను శెలవ్!" అన్నాడు లేచి నిలబడి.

"మంచిది వెళ్ళిరండి!" అందామె.

"మీకో రహస్యం చెప్పనా?" అన్నాడతను.

"ఇలా రహస్యాలు చెప్పడం మీ హాబీనా?"

"అవును. దానికి మీకేమయినా అభ్యంతరమా?"

"లేదు చెప్పండి"

"నుదుటిమీద పుట్టుమచ్చున్న అమ్మాయిలు మనసులోని మాట
పైకి చెప్పుకోలేరట"

"అలాగా. మీకో రహస్యం చెప్పనా?" అందామె.

"వాట్? మీకూ రహస్యాలు చెప్పడం వచ్చా?"

"సహవాస దోషం!"

"వెరీగుడ్! కీపిట్ అప్. చెప్పండి"

"గడ్డంమీద పుట్టుమచ్చున్నవాళ్ళు వాగుడుకాయలౌతారట."

అతను చప్పున గడ్డాన్ని తడుముకుని—

"పొరబడ్డారు. గడ్డంమీద పుట్టుమచ్చున్న అబ్బాయిలంటే ఎడ
చేతి మణికట్టుమీద పుట్టుమచ్చవున్న అమ్మాయిలకు చాలా యి
మట!"

"వ్వాట్?" కోపంగా ముందుకు వంగిందామె.

ఆమె వేసుకున్న చునీ జారి ఒళ్ళోపడింది.

"అవునుమేడం. అంతెందుకు? మీకు మెడకింద సరిగ్గా ఐదంగుళా
కింద చిన్న పుట్టుమచ్చుంది. కాదంటారా?"

ఒక్కసారిగా ఉలిక్కిపడి చునీతీసి మెడచుట్టూ చుట్టుకుంటూ
కోపంగా చూసిందతన్ని.

"ఓకే మేడం. నే వెళ్ళొస్తాను" అన్నాడతను.

"సంతోషం!" అంది.

"మీ జాతికి చెందినవాళ్ళ మనసులోనిమాట ధైర్యంగా పైకి చె
లేక కుమిలిపోతుంటారు" అన్నాడతను.

"అంటే"

"నేనింకా కాసేపుండి మీతో మాట్లాడాలని మీకుందికానీ పై
మాత్రం వెళ్ళమంటున్నారు" అన్నాడు నవ్వుతూ.

"ఓహో... అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలరు?"

"ఎలాగంటే మీకు గుండెమీద సరిగ్గా రెండంగుళాల్కింద పెన
బద్దంత పుట్టుమచ్చ వుందిగనుక."

"షటప్ అండ్ గెటవుట్" అరిచిందామె.



"థాంక్స్! చూశారా ఇప్పుడు మనసులోనిమాట ఎంత నిర్భయంగా చెప్పగలిగారో...వస్తాను...బై" వెళ్ళిపోయాడతను.

ఆ రాత్రి ఫస్టుషోకి వెళ్ళొచ్చి—

బాత్రూంలో షవర్కింద స్నానంచేస్తోంది దీపిక. ముత్యాలజల్లులా నీళ్ళు మీదపడుతుంటే నీళ్ళలో తడిసే చిన్న పిల్లలా ఎక్సయిటింగ్గా స్నానంచేస్తూ—

ఎదురుగా అద్దంలో తన శరీరంమీద పడుతున్న నీటిబిందువుల్ని చూస్తూ ఓచోట ఆమెచూపు ఆగిపోయి ఓ క్షణం గుండె లయతప్పి—

నిశ్చేష్టురాలయి అక్కడే చూస్తూ నిలబడిపోయింది.

అక్కడ—

ఆమె గుండెకి సరిగ్గా రెండంగుళాలకింద—

పచ్చగా నీళ్ళకు తడిసి మెరుస్తోంది ఓ పుట్టుమచ్చ.

* * * *

"ఈ గది స్వప్నాలతో నిండిపోయింది.
నా మది స్వగతాలతో కుంగిపోయింది.
ఇంకా రావెందుకు ప్రభూ!
శంకాకులమై ఈ రాత్రి సడలిపోతున్నది.
ఎన్ని సరదాల అగరవత్తులు వెలిగించుకున్నాను.
ఎంత కాంతా శ్రీగంధమ్ము మైనలదికొన్నాను.
సవ్వడైతే చాలు ప్రభూ!
తీవ్రన స్మరశరం హృదయాన్ని దూసుకుపోతున్నది."

మేడమీద తన గదిలో కిటికీ దగ్గర నిలబడి—

దూరంగా కనిపిస్తోన్న కృష్ణానదిని—

నదిపైన ఆకాశంలో బారులుతీరి ఎగురుతున్న పక్షుల్ని చూస్తూ నిలబడ్డ అమూల్యకు తిలక్ కవిత్వం గుర్తొచ్చి నవ్వుకుంది. సామంత్ వచ్చాక—

ఇద్దరం కలిసి కృష్ణానదిమీద పడవలో వెళ్ళాలి. ఆ ఒడ్డున

ఇసుకలో కూర్చుని పిచ్చుకగూళ్ళు కట్టుకోవాలి. అవును...అమెరికానుం
వచ్చిన తను ఈ పల్లెటూళ్ళో కృష్ణ ఒడ్డున పిచ్చుకగూళ్ళు కడతాడా?

చిన్నగా నవ్వుకుంది.

ఏం చేస్తున్నావ్ సామంత్?

ఈ ఏకాంతాన్ని, ఈ నిశ్శబ్దాన్ని భరించడం నావల్ల కావడం లేదు. వెయిమందిలో సైతం ఏకాంతాన్ననుభవిస్తూ—

రణగొణ ధ్వనులమధ్య నిశ్శబ్దాన్ని అనుభవించేలా చేయగల శక్తి ఒక్క ప్రేమకే ఉందేమో?

కన్నీటి కెరటాల వెన్నెలేలా?

నిట్టూర్పు గాడ్పులో నెత్తావియేలా?

కృష్ణశాస్త్రి గుర్తొచ్చాడామెకు.

కృష్ణాతీరాన చిన్నపిల్లలు ఆడుకుంటున్నారు.

గాఢంగా నిట్టూర్చి వెనక్కి తిరిగిందామె.

ఆ నాలుగ్గోడల మధ్యనుంచి బయటికొస్తే ఊపిరాడనట్టుండి మళ్ళీ గదిలో కొస్తుంది. గదిలో నిశ్శబ్దాన్ని భరించలేక బయటి కెళ్ళాలని పిస్తుంది.

అనుక్షణం ... ప్రతిక్షణం ... ఆమె మనసు పదే పదే పలవరిస్తోంది.

సామంత్—

సామంత్—

వారంరోజులు గడిచిపోయాయి.

ఇంకా ఇరవైమూడు రోజులు కాదు...యుగాలు.

ఒక్కో క్షణం యింత బరువుగా గడుస్తుంటే అన్ని వేలక్షణాలు ఎలా గడపాలి?

కాలచక్రాన్ని వేగంగా దొర్లించే శక్తి తనకుంటే-

"అమ్మాయిగోరూ!"

తలతిప్పి చూసింది అమూల్య.

పనిమనిషి లక్ష్మి టీ కప్పుతో నిలబడి వుంది.



"ఇవాళ పోస్ట్‌మన్ వచ్చాడా?"

"ఇంకా రాలేదమ్మా!" టీ ఇచ్చి వెళ్ళిపోయింది లక్ష్మి.

అతను అమెరికా వెళ్ళిన మరునటి రోజునుంచే ఆమె పోస్ట్‌మెన్ కోసం ఎదురుచూడసాగింది.

కూతురు దిగులుగా వుండటం గమనించిన రమణారావు ఆమెను శతవిధాలా సంతోషంగా వుండేలా చేయడానికి ప్రయత్నించసాగాడు.

రమణారావు ప్రముఖ టుబాకో ఎక్స్‌పోర్టర్. అతనికి గుంటూర్లో ఓ పొగాకు కంపెనీ వుంది. సాధారణంగా ఉదయం పదిగంటలకెళ్ళి రాత్రి పదిగంటలకొచ్చే రమణారావు, అమూల్య వచ్చిన దగ్గర్నుంచి సాయంత్రమే ఇంటికొచ్చి కూతుర్ని కృష్ణ ఒడ్డుకు తీసుకెళ్ళి ఆమె దిగుల్ని దూరం చేయడానికి ప్రయత్నిస్తున్నాడు. అమూల్య ఎమ్మే పాసవగానే ఆయన చూసిన మొదటి సంబంధం సామంత్!

అతనిలోని పట్టుదలా, కార్యదీక్ష ఆయనకు బాగా నచ్చాయ్.

సెల్ఫ్ మేడ్‌మాన్‌గా అభివృద్ధిచెందిన సామంత్ అంటే ఆయనకు నమ్మకం. గౌరవం ఏర్పడ్డాయి.

అమూల్య తొలిసారిగా పెళ్ళిచూపులకు కూర్చుంది సామంత్ ముందే! చూడగానే-

అతన్నితప్ప వేరే ఎవర్నీ చేసుకోకూడదని నిర్ణయించుకుంది.తమ హోదాకి తగ్గట్టు అత్యంత వైభవంగా పెళ్ళి జరిపించాడు రమణారావు.

టీ తాగుతున్న అమూల్యకు-

"రోజు కెన్నిసార్లు టీ తాగుతావ్?" అన్న సామంత్ మాటలు గుర్తొచ్చాయి.

"మూడుసార్లు."

అది పెళ్ళయిన నాలుగోరోజు. సిగ్గుతెర పూర్తిగా తొలగిపోలేదు.

"నిజంగా ఆ కప్పుదేం అదృష్టం?" అన్నాడు.

"అదేవిటి?"

"ఓ కప్పు టీ తాగడానికి అరుసార్లు నీ పెదవుల్ని ఆ కప్పుకు తాకిస్తావ్. అంటే రోజుకు పద్దెనిమిదిసార్లు ఆ కప్పుని ముద్దాడతావన్న

మాట. కట్టుకున్న వాడికి ముష్టి మూడుసార్లు ముద్దివ్వడానికే అంత కష్టపడిపోతావ్."

అతని మాటలు గుర్తొచ్చి పకాల్న నవ్వింది అమూల్య.

ఆమెలోని ప్రతి అణువూ అతని పేరే కలవరిస్తోంది...పలవరిస్తోంది. కిటికీలోంచి వస్తోన్న ఏటిగాలికి ఆమె ముంగురులు అల్లరిగా కదులుతున్నాయ్.

రా నేస్తం! త్వరగా వచ్చెయ్.
ఎన్ని క్షణాలు, ఎన్ని నిముషాలు, ఎన్ని రోజులు–
వ్యర్థంగా, నిస్సారంగా గడిచిపోతున్నాయ్?
ఎంత వెన్నెల వృథా అయిపోతోంది?
ఎన్ని కోయిలల పాటలు గాలిలో కలిసిపోతున్నాయి?
ఎన్ని మల్లెలు, ఎన్ని జాజులు
ఎన్ని రాత్రులు ఎన్ని రాగాలు
ఇవన్నీ నీకోసం. నీవొచ్చాక మనకోసం–
ఆశతో జాలిగా, బేలగా చూస్తున్నాయి నేస్తం
రా! ఉన్నపళంగా కాలంకంటే వేగంగా
వచ్చెయ్ రా సామంత్...ప్లీజ్...రావూ...
సరిగ్గా అప్పుడు మోగింది ఫోన్.
రిసీవరెత్తి "హలో" అంది.
"హలో అమూల్యేనా?"
"అవును. మీరెవరు?"
"అమూల్యా! నేను."
సామంత్!
గడ్డకట్టుకున్న చైతన్యం ఒక్కసారిగా కరిగి–
గూడుకట్టుకున్న స్తబ్ధత విస్ఫోటంలా బద్దలయి–

నరాల తీగలమీద చైతన్యం సరిగమలు సవరిస్తుంటే భరించలేని ఉద్వేగంతో–

ఆనందం గొంతు కడ్డుపడి–



అతి కష్టంమీద గొంతు పెగల్చుకుని అంది.

"మీ...రా..."

"అవును నేనే! ఎలా వున్నావ్?"

ఉద్వేగం ఉప్పెనలా ఉవ్వెత్తున లేచిపడుతుంటే ఆనందం కన్నీరై స్రవిస్తుండగా వణుకుతున్న స్వరంతో, అదురుతున్న అధరాలతో–

"మీరు...మీరెలా వున్నారు?" అంది.

"ఏం బాలేదు. నువ్వు లేకుండా ఎలా వుంటాను? లెటర్రాశాను అందిందా?"

"లేదు. ఇంకా అందలేదు."

"వచ్చేస్తుందిలే. అప్పటివరకు ఆగలేక ఫోన్ చేశాను."

"ఎప్పుడొస్తున్నారు?"

"ఇంకా ఇరవైమూడు రోజులు. ఎప్పుడు గడుస్తాయో, ఎలా గడుస్తాయో అర్థంకావడంలేదు. అన్నట్టు అమూల్యా...ఆరోజు ఎయిర్‌పోర్ట్‌లో..."

ఆమె మనసు వరద గోదారే అయింది.

అతని కంఠంలో వినిపిస్తున్న సంజాయిషీని భరించలేక—

"వద్దు... నాకేం చెప్పకండి" అంది.

"సారీ డియర్. అసలామె ఎవరో, ఎందుకలా ప్రవర్తించిందో నాకర్థం కావడంలేదు."

"నాకు—నాకంతా తెలుసు. ఆ విషయం మర్చిపోండి."

చిగురుటాకులా కంపిస్తూ అందామె.

"తెలుసా? థాంక్యూ... నిజంగా నువ్వు నన్నెంత అపార్థం చేసుకున్నావోనని భయపడ్డాను."

"మీ ఆరోగ్యం ఎలా వుంది?"

"నువ్వు లేవుకదా... వైరాగ్యంతో ఆరోగ్యం దెబ్బతింది."

"వైరాగ్యం ఎందుకు?"

"విరహం ఎక్కువై..."

నవ్వింది అమూల్య.

"అమూల్యా డియర్. ఓ చిన్న రిక్వెస్ట్."
"ఏమిటి? నేను కష్టపడుతుంటే సహకరిస్తారా?"
పక్కున నవ్వి అన్నాడు.
"అది కాదు. ఆ అవకాశం ఇప్పుడు లేదుగా?"
"మరేవిటి?"
"ఓ చిన్న ముద్దు..."
ఆమె చెంపలు కెంపులై కెంజాయ వర్ణమై...
"ప్లీజ్ ఇవ్వవూ–"
"ఊహూ..."

"ప్లీజ్... మా బుజ్జికదూ... నువ్ ముద్దివ్వకపోతే ఈ రోజు భోం చెయ్యను. మొగుణ్ణి పస్తులుంచడం దారుణం" ఆమె సమ్మంవేపు చూసింది. ఎవరూ లేరు.

"ఏయ్... ఇస్తున్నావా లేదా? ఎవరయినా వున్నారా అక్కడ?"
"ఊహూ..."
"మరైతే కానియ్... రెడీ..."
"ప్చ్!"
"థాంక్యూ... మరి రెండవ చెంపమీద?"
"అన్నిటికీ ఒకటే!"
"అదేం కుదరదు. అయితే నేను అన్నం ఒక ముద్దే తింటాను."
"అబ్బా... మొండి...ప్చ్!"
"థ్యాంక్యూ వెరీమచ్! ఆఖరిది... పెదవుల మీద..."
"ఊహూ... నాకు సిగ్గేస్తోంది!"
"పోనీ కళ్ళు మూసుకుంటాలే... పెట్టు... ఊ... రెడీ..."
"ప్చ్!"
"ప్చ్!"
సాక్షాత్తూ అతనే తన పెదవుల్ని ముద్దాడినట్టు అతని స్పర్శని ఆ క్షణం అనుభవించిందామె.
"థాంక్యూ డియర్... ఇక వుండనా?"



"భోజనం చేస్తావుగా?"
"నీ ముద్దులతో కడుపు నిండిపోయింది. చేయను"
"ముద్దుల్తో కడుపు నిండదు. మనసు నిండుతుంది."
"తెలుగు స్టూడెంట్ వనిపించావ్. సరేనా? పెట్టేస్తున్నాను?"
"ఇప్పుడేగా పెట్టావు?"
"యూ నాటీ! ప్చ్! బై..."
ఫోన్ క్లిక్‌మన్న చప్పుడు.
మరుక్షణం.
భయంకరమైన నిశ్శబ్దం. ఫోన్ని అలాగే పట్టుకుని చూసిందామె.
అప్పటివరకూ అన్ని వేల మైళ్ళ దూరంనుంచి అతను గొంతును మోసి తనకందించిన ఆ ఎర్రటి ఫోన్ ఆమెకు అత్యంత ప్రియమైన వస్తువులా అనిపించింది.

నెమ్మదిగా రిసీవర్‌ని చెంపకు ఆన్చుకుని క్రెడిల్ చేసి ఓసారి గదంతా చూసింది.

అతని స్వరం ఆ గది వాతావరణంలో వ్యాపించి తన చుట్టూ నెమ్మదిగా తిరుగుతున్నట్టు...ఆ గదిలోని ప్రతి వస్తువూ చైతన్యవంతమై ఆనందంగా తననే చూస్తున్నట్టూ...
"పోస్ట్!"
అన్న కేక విని ఒక్క ఉదుటున బాల్కనీలోకెళ్ళి చూసింది.ఏదో పార్సిల్ లక్ష్మి చేతికిచ్చి వెళ్ళిపోయాడు పోస్ట్‌మన్.
నిరాశతో నిట్టూర్చి తన గదిలోకి వచ్చింది అమూల్య.
లెటర్ రాస్తే ఇంకా ఎందుకు రాలేదు?
ఎక్కడయినా మిస్ అయిందేమో! తాను పొరపాటు చేసింది. ఇందాక ఫోన్‌లో మరో లెటర్ రాయమని చెప్పాల్సింది.
ఛీ!
అతను మాట్లాడినంత సేపూ మాటలే కరువయ్యాయ్.
ఏం మాట్లాడాలో అర్థం కాలేదు. ఫోన్ పెట్టేశాక అన్నీ గుర్తొస్తున్నాయ్—

"అమ్మాయిగోరూ!"
తలెత్తి చూసింది.
"పోస్టు మీకేనమ్మా" అంటూ పార్సిల్ ఇచ్చింది.
పార్సిల్ అందుకుని చూసింది.
తనకే!!
సామంత్ పంపించిన పార్సిల్ అది.

ఆతృతగా విప్పి చూసింది. నీలి రంగు కాయితం మడత కనిపించింది.

"నా అమూల్యా—

నా జీవితాన్ని ఈ విధంగా శాసించే నియంతవవుతావని నేనేనాడూ ఊహించలేదు. అనుక్షణం నీ ఆలోచనలతో సతమతమవుతూ నా ఉనికిని నేనే మర్చిపోయేలా చేసే అధికారం ఎవరిచ్చారోయ్ నీకు? మొన్నటి వరకూ- నే నెవరో- నీ వెవరో- కానీ ఈ రోజు ఒకరి కొకరమై— ప్రాణంలో ప్రాణంగా మారిపోయాం.

నా జీవితంలో ఓ అమూల్యమైన వరంలా ప్రవేశించి—జీవితానికి ఓ అర్థం, లక్ష్యం ఏర్పరచి— ఆనంద సాగరపు లోతుల్లో నన్ను విహరింపచేసిన దేవతవు నువ్వు...

చూశావా...

ఎప్పుడూ బిజినెస్ లెటర్స్ తప్ప వేరే ఎవరికీ ఏనాడూ ఉత్తరం రాయని నేను ఈరోజు నీకు కవిత్వం రాస్తున్నాను— నీ దయవల్ల మరి భవిష్యత్‌లో ఇంకేం రాస్తానో— ఏం కాబోతున్నానో— నీ చేతుల్లోనే వుంది.

అన్నట్టు డియర్—

ఇలా కాయితంమీద పెన్‌తో నాలుగు గీతలు గీస్తే నీతోమాట్లాడిన అనుభూతి వుండదు.

అందుకే—

క్యాసెట్ పంపిస్తున్నాను. దాదాపు గంట మాట్లాడాను నీతో—
అది విన్న వెంటనే—



తప్పకుండా నువ్వూ ఓ గంట మాట్లాడి క్యాసెట్ పంపించు. అలా అయితే మనం పరస్పరం ముఖాముఖి మాట్లాడుకున్నట్లుంటుంది.
నిన్ను చూడకపోయినా—
నీ సన్నిధి దూరమైనా—
కనీసం— నీ స్వరమైనా వినే అదృష్టం కోసం—
అమూల్య స్వరమనే జాబిల్లి కోసం— చకోరంలా చూసే—
నీ
సామంత్—

ఆనందం—
ఉద్విగ్నత—

ఒక్కసారే విజృంభించి— ఆమె మనస్సును అల్లకల్లోలం చేస్తున్నాయ్. నిగ్రహించుకోలేక... స్రవిస్తున్న ఆనంద బాష్పాల్ని తుడుచుకుంటూ— ఆ నీలిరంగు కాయితాన్ని— తన ఎర్రటి పెదవులతో ముద్దాడి— మరోసారి ఆ వుత్తరం చదివి పక్కనపెట్టి ప్యాకెట్ విప్పింది. కేస్‌లోంచి క్యాసెట్ బయటికి తీసింది.

చుట్టచుట్టి వున్న ఆ టేప్‌మీద తన సామంత్ గొంతు అంతర్లీనమై నిక్షిప్తమై వుంది.

ఆ ఊహే ఆమె మనస్సును రంజింపచేసి శరీరాన్ని జలదరింపచేసింది.

ఓహ్...

ప్రపంచం ఎంత అందంగా వుంది?

ఈ గది-కుర్చీ - గోడలు - బెడ్-టేబుల్- సోఫా-ఒక్కటేమిటి అన్నీ—సర్వం— చాలా మనోహరంగా, అందంగా కనిపిస్తున్నాయామెకు.

ఫోన్ మోగింది.

ఒక్క ఉదుటున వెళ్ళి రిసీవరెత్తింది.

"హలో బేబీ హౌఆర్యూ" తండ్రి రమణారావు గొంతు.

"క్వయిట్‌వెల్" ఉత్సాహంగా అంది అమూల్య.

కూతురి స్వరంలో ధ్వనించిన ఆనందాన్ని గమనించాడు ఆయన.

"సాయంత్రం రెడీగా వుండు. సినిమా కెళదాం."

సినిమా ఎవరిక్కావాలి?

అసలు ఇంట్లోంచి-ముఖ్యంగా గదిలోంచి బయటికెళ్ళడానికే తన మనస్సు అంగీకరించడంలేదు. ఇంపాజిబుల్.

"ఏమ్మా...మాట్లాడవేం? వెళదామా?" అడిగాడు.

"వద్దునాన్నా. వెధవసినిమా బోర్!"

"ఈజిట్? ఆర్యూ రియల్లీ హాపీ?" ఆశ్చర్యంగా అన్నాడు.

"అవున్నాన్నా! అయాం హేపీ. థాంక్యూ!" అంది.

ఫోన్ పెట్టేసి లేడిపిల్లలా బెడ్‌మీదకు చెంగున ఎగిరి రాక్‌లోవున్న టేప్‌రికార్డర్ అందుకుని క్యాసెట్ పెట్టి ఆన్ చేయబోతూ ఓ క్షణం ఆగి-వెంటనే లేచి టేబుల్ డ్రాయర్‌లోంచి సామంత్ ఫోటోతీసి చేతితో పట్టుకుని అతని కళ్ళలోకి చూసింది.

అల్లరిగా-కొద్దిక్షణాల్లో మాట్లాడబోయేవాడిలా నవ్వుతున్నాడు.

ఆమె ప్లే బటన్‌నొక్కి టేప్‌రికార్డర్‌వేపే చూడసాగింది.

కాసెట్ తిరుగుతోంది.

"హిస్....స్..." అన్న చప్పుడు ఆగిపోయింది.

ఆమె అణువణువూ ఆ స్వరంకోసం నిరీక్షిస్తూ-

అప్పుడు-అప్పుడు వినిపించిందా కంఠం.

ఆత్మీయంగా, తీయగా, ఆప్యాయంగా, అనురాగంగా, ప్రపంచంలోని ప్రేమనంతా కంఠంలో నింపుకుని-కాదు.

కర్కశంగా, కఠినంగా, భయంకరంగా వినిపించింది.

"అమూల్యా! జీవితంలో సుఖపడుతున్నానని మిడిసిపడకు. ఏది సత్యమని విర్రవీగుతున్నావో అది అసత్యమని తెలుసుకుని ప్రతిక్షణం కుమిలి కుమిలి నీ కన్నీళ్ళే నీ ఆహారంగామారి, చివరకు ఆ కన్నీళ్ళుకూడా కరువై అభాగినిలా బ్రతికేరోజు త్వరలోనే వస్తుంది జాగ్రత్త!"



తుఫానులో చిక్కుకున్న చిగురుటాకులా వణికిపోతూ అప్రయత్నంగా టేప్ ఆఫ్ చేసింది.

తాను విన్నది నిజమో, కలో అర్థంకాని అయోమయంలో అనుభవించిన ఆనందం నిముషంలో హరించుకుపోగా-శక్తి లేనిదానిలా అలసిపోయి కళ్ళు మూతలు పడుతుండగా అమూల్య స్పృహతప్పింది.

నెమ్మదిగా కళ్ళుతెరిచింది అమూల్య. అంతా చీకటి-

తానెక్కడుందీ, ఏమయిందీ ఆమెకోక్షణం అర్థంకాలేదు. లేచి కూర్చుంది. కిటికీలోంచి వెన్నెల గదిలో పరుచుకుంది.ఒక్కసారి ఆమెకు జరిగింది గుర్తొచ్చింది.

తాను క్యాసెట్‌లో విన్నదంతా కలేమోనని ఓ క్షణం ఆశగా చూసింది. బెడ్‌మీదున్న టేప్‌రికార్డర్, క్యాసెట్ అది కలకాదన్న చేదు నిజాన్ని చెపుతున్నాయి.

కిటికీ దగ్గరకొచ్చి బయటకు చూసింది.

వెన్నెల్లో కృష్ణవేణి మిలమిలా మెరిసిపోతోంది.

అమరలింగేశ్వరస్వామి ఆలయం మెట్లమీద ఎవరో కూర్చుని మాట్లాడుకుంటున్నారు.

ఎవరు? ఎవరు?

టేప్‌లో తనని అంత కర్కశంగా హెచ్చరించిందెవరు? తనకు స్నేహితులుకూడా ఎక్కువలేరు. అసలు అందరితో కలిసిపోయే మనస్తత్వంకూడా కాదు తనది. అలాంటిది సామంత్ అమెరికానుంచి పంపించిన క్యాసెట్‌ను మధ్యలో స్టాప్‌చేసి ఆ స్థానంలో ఈ క్యాసెట్‌పెట్టి తనను హెచ్చరించారంటే—

తన విషయం—సామంత్ విషయం ఆ ఆగంతకునికి పూర్తిగా తెలుసన్నమాట.

ఆమెకు ఒక్కసారిగా దుఃఖం ముంచుకొచ్చింది.

పూలబాట అనుకున్న జీవితం ఒక్క క్షణంలో ముళ్ళబాటగా మారి తన జీవన గమనాన్ని పూర్తిగా మార్చివేసింది.

భగవంతుడా! ఎందుకు నాకీ శిక్ష?

కన్నీటిని తుడుచుకోవడం మర్చిపోయి అలాగే నిలబడిపోయిం
ఆలయంలో గంటలు వినిపిస్తున్నాయి.

అప్పుడొచ్చిందామెకా ఆలోచన.

అవును.

అతనెవరో, అతనికేం కావాలో, ఏమాశించి తనసలా హెచ్చ చాడో తెలుసుకోవాలి.

తాను పూర్తిగా వినలేదు. వింటే అతని వివరాలు తెలుసు వచ్చు.

లైట్ వేసి బెడ్ మీద కూర్చుని టేప్‌రికార్డర్ ఆన్ చేయబోతూ పక్క చూసింది. సామంత్ ఫోటో బెడ్ మీద పడిపోయివుంది. ఆమె నిర్వేదంగ నవ్వుకుని టేప్ రికార్డర్ ఆన్ చేసింది.

ఆ తర్వాత—

పెద్దగా నవ్వు వినిపించింది.

"భయపడ్డావా అమూల్యా!"

ఉలిక్కిపడి చూసిందామె.

అది సామంత్ కంఠం.

"ఆనందాన్ని అనుభవించేముందు కొంత విషాదాన్ని కూడా భరిస్తే అనుభవించబోయే ఆనందం రెట్టింపవుతుంది. అందుకే ముందుగా నిన్ను భయపెట్టాలని అలా మాట్లాడాను. నిజంగా భయపడ్డావ్ కదూ! సారీ అలా టీజ్ చేయడం నాకలవాటు. ఏమీ అనుకోకు."

ఆనందాతిశయంతో ఆమెకళ్ళు వర్షిస్తున్నాయి.

నిజంగా ఎంత భయపడింది తను?

ఎంత భయపెట్టాడు తనను?

బెడ్ మీద పడున్న అతని ఫోటోని చేతిలోకి తీసుకుంది.

"ఇప్పుడు టైం ఎంతయిందో తెలుసా? తొమ్మిదిగంటలు. డిన్నర్ పూర్తిచేసుకుని ఈ రోజు నీతో మాట్లాడాలని కూర్చున్నాను. గమ్మత్తేవిటో తెలుసా?

అమెరికా చంద్రుడుకూడా అందంగానే వున్నాడు.



చీకట్లో కురుస్తున్న మంచు నీ తలలోంచి రాలిపడుతున్న మల్లెపూల్లా వుంది.

అమూల్యా!

కాలం ఎంత బరువుగా, భారంగా గడుస్తోందో తెలుసా? ఒక్కోసారి అనిపిస్తుంది. ఉన్నపళంగా అమెరికా వదిలి నా అమూల్య వడిలో వాలిపోవాలని... ఇక్కడ ఏ ప్రదేశం చూసినా నువ్వే గుర్తొస్తున్నావ్! ఈసారి తప్పకుండా మనిద్దరం కలిసి అమెరికా వద్దాం. ఇక్కడ 'డోరతి' అని ఓ అమ్మాయి పరిచయమయింది. ఫ్రూట్‌జ్యూస్ తయారుచేసే ఫ్యాక్టరీ వుందామెకు. కాన్ఫరెన్స్ కొచ్చిన మాతో చాలా సరదాగా, స్నేహంగా వుంటోంది.

ఆమె అంటోంది. నన్నుచూస్తే ఇండియా చూసినట్టుగా వుందట. మరి నిన్నుచూస్తే ఏమంటుందో. ఆమెకు ఇండియన్స్ అన్నా, మన సాంప్రదాయాలన్నా పిచ్చి అభిమానం. మీ ఇండియన్స్ ఒకేసారి పెళ్ళి చేసుకుంటారటగదా? ఒక్కర్నే ప్రేమిస్తారటగదా? హౌ గ్రేట్? అంటుంది.

ఇక్కడ అమెరికన్స్‌లో నేను గమనించిన విషయం ఏవిటో తెలుసా? వాళ్ళు జీవించడంకోసం బ్రతకరు. జీవితంలో ప్రతిక్షణం ఆనందభరితం చేసుకోవాలన్న తపన ఎక్కువగా కనిపిస్తుంది. మనలో చాలామందికి ఓ దురభిప్రాయం వుంది. అమెరికన్స్‌కి సెంటిమెంట్స్ తక్కువ. అనుభూతులు – అనుబంధాలనేవి ట్రాష్ అనుకుంటారని! కానీ ఇక్కడ వీరి జీవనశైలిని గమనిస్తే అది చాలా పొరపాటనిపిస్తుంది.

అవును—

సెంటిమెంట్స్ పేరుతో, అనుబంధాల పేరుతో తమ జీవితాన్ని నాశనం చేసుకోవడం వీరికి గిట్టదు. భర్తలో తమకు నచ్చని అంశం ఏ ఒక్కటున్నా – మార్చుకొమ్మని ప్రేమగా శాసిస్తారు. అతను మారకపోతే విడాకులు తీసుకుంటారు. అలాగే భర్తలు కూడా. అంతేగానీ రాజీపడి తమ బ్రతుకులింతేనని జీవచ్ఛవాలుగా బ్రతకడం వీరికి నచ్చదు.

మనలో చాలా మందిలో ఈ రాణీ మనస్తత్వాన్ని చూశాన్నే తాగబోతు భర్తతో భార్య అంటుంది—

"మీరిలా తాగి తాగి మీకేమైనా అయితే రేపు నా పసుపు కు మలు ఏమవుతాయి?"

ఎంత స్వార్థం.

అతనికేమన్నా అవుతుందన్న భయంకన్నా—

తన పసుపు-కుంకుమ-గాజులు-పువ్వులు వగైరాల ముచ్చట పోతుందన్న స్వార్థంతో ఆ మగాణ్ణి శాసిస్తే అతను మారగలడా? స్వార్థం అతని వ్యక్తిత్వాన్ని డామినేట్ చేయడం లేదూ? నీకో రహ చెప్పనా?

స్త్రీ ప్రేమగా శాసిస్తే మగాడు ఆమెకు దాసానుదాసుడౌతాడు.

అసలు అలాంటి ప్రేమపూరితమైన అధికారాన్ని స్త్రీ న మగాడు కోరుకుంటాడు కూడా.

బట్ ట్రాజిడీ-

మన దేశంలో 'స్త్రీ' శారీరకంగా, నైతికంగా. ఆర్థికంగా అ విధాలా మగాణ్ణి శాసిస్తుంది.

ఒక్క ప్రేమలో తప్ప!

బోర్ కొట్టేస్తున్నాను కదూ..."

"లేదు. లేదు... పరోక్షంగా మన దాంపత్యం ఎలా వుండా చెపుతున్న నీ మాటలు నాకు అమృత వాక్యాలు. చెప్పు సామంత్. చెప్పు" ఆమె శ్రద్ధగా ప్రతి అక్షరం వింటోంది.

"ఈసారి మనిద్దరం వచ్చినప్పుడు 'డోరతి' అతిథ్యం ఇస్తుంద నువ్వామెకు చీర కట్టుకోవడం నేర్పాలంట. అప్పుడనుకున్నాను నేను.

చీరె కాదు. మా అమూల్య దగ్గరనుంచి నేర్చుకోవాల్సింది వుంది అని...

అవునూ- ఏవిటోయ్ నీలో ఆ ప్రత్యేకత—

నీ నవ్వు- నీ చూపు- నీ పలుకు- నీ స్వరం—

అన్నీ దేనికదే ఓ ప్రత్యేకత సంతరించుకుంది.



అందమైన అమ్మాయి ఎవరైనా నవ్వితే—

అమూల్య ఇంకా అందంగా నవ్వుతుంది అనిపిస్తుందేగానీ- ఆ నవ్వును ఎంజాయ్ చేయలేకపోతున్నాను.

అసలా పెదవుల వంపుని బ్రహ్మ చాలా ప్రత్యేకశ్రద్ధ తీసుకుని తయారు చేశాడనిపిస్తుంది. ఆ పెదవులమీద నా పెదవులు అద్ది అందంగా వంపు తిరిగి మధ్యలో చిన్న నొక్కుతో వున్న నీ కింది పెదవిని నా రెండు పెదవులతో బంధించి..."

"అమ్మాయ్ అమూల్యా!"

ఠక్కున ఆఫ్ చేసి వెళ్ళి తలుపు తీసింది అమూల్య.

ఎదురుగా తల్లి!

"ఏమ్మా... ఒంట్లో బాలేదా? రెండుసార్లొచ్చి తలుపు తట్టాను. నిద్రపోతున్నావేమోననుకుని వెళ్ళిపోయాను. ఏమైంది?"

ఆదుర్దాగా అడుగుతున్న తల్లినిచూసి హాయిగానవ్వింది అమూల్య.

* * * *

"వెల్కం... న...మ...స్తే..." రెండు చేతులూ జోడించి అందంగా నవ్వుతూ అంది డోరతి.

ఆశ్చర్యపోయాడు సామంత్.

"ఆశ్చర్యపోకండి. తెలుగులో అదొక్కటే పదం వచ్చు నాకు. రండి లోపలికి" అంది డోరతి నవ్వుతూ.

ఆ రోజు కెన్నడీ ఆడిటోరియంలో... డోరతి అన్న రిచర్డ్స్ ఆర్ట్ కలెక్షన్ ఎగ్జిబిషన్ జరుగుతోంది. కాన్ఫరెన్స్ కొచ్చిన డెలిగేట్స్అందర్నీ ఆ రోజు సాయంత్రం ఆహ్వానించింది డోరతి.

ఆడిటోరియం నిండా జనం కిటకిటలాడుతున్నారు.

ఏదో సరదాగా— ఊబుసుపోక వచ్చిన వాళ్ళు ఎవరూ లేరు. అందరూ ప్రతి చిత్రాన్నీ శ్రద్ధగా పరిశీలిస్తూ— వివరాలు కనుక్కుం టున్నారు.

"మీట్ మై బ్రదర్ రిచర్డ్స్... రిచీ హి ఈజ్ సేమంత్ ఫ్రం ఇండియా"

సామంత్ పేరుని ఆమె అలా ఉచ్ఛరిస్తోంది.

ఆరడుగులపైన ఎత్తులో– తెల్లగా, హుందాగా వున్న రిచర్డ్స్ అతని చేతిని పట్టుకుని ఆప్యాయంగా నొక్కి– "వెరీ గ్లాడ్ టూ మీట్ యూ మిస్టర్ సేమంత్?" అన్నాడు.

సామంత్ అతని చేతిని ఎక్సయిటింగ్‌గా నొక్కుతూ

"మిస్టర్ రిచర్డ్స్... యు ఆర్ రియల్లీ గ్రేట్! ఇంత గొప్ప కళాఖండాల్ని సేకరించిన మీ కళా హృదయాన్ని నిజంగా అభినందిస్తున్నాను. ఫెంటాస్టిక్ కలెక్షన్. ఓహ్...మైఖేల్ ఏంజెలో మొదలుకుని నిన్నటి పికాసోనుంచి నేటి మోడ్రన్ ఆర్టిస్ట్స్ వరకూ ఇంత గొప్పగా కలెక్ట్ చేసి భద్రపరచి ఇలా ఎగ్జిబిట్ చేయడం నిజంగా మనస్ఫూర్తిగా చెబుతున్నాను. నాకు చాలా చాలా ఆనందంగా వుంది. ఈ రోజు నా జీవితంలో నిజంగా మర్చిపోలేని రోజు. రియల్లీ ఐ మీటిట్!"

అతని కంఠంలో వినిపించిన నిజాయితీనీ, రసోద్రేకాన్నీ, కళాతృష్ణనీ గమనించిన రిచర్డ్స్‌కి సామంత్ మీద ప్రత్యేకమైన గౌరవం, అభిమానం కలిగాయి.

"థాంక్యూ మిస్టర్ సేమంత్. థాంక్యూ వెరీమచ్..." అన్నాడు.

సామంత్‌కు ఆ ఎగ్జిబిషన్ చాలా థ్రిల్లింగ్‌గా వుంది. తాను పుస్తకాల్లో చదివి కేవలం ఫోటోల్లో మాత్రమే చూసిన గొప్ప కళాఖండాలను సృష్టించిన చిత్రకారుల చిత్రాల్ని చూస్తుంటే అతనికి పట్టరాని సంతోషంగా వుంది.

అతని ఉత్సాహాన్నీ, ఇంటరెస్ట్‌నీ గమనించిన రిచర్డ్స్ "మిస్టర్ సేమంత్— ఈ రోజురాత్రి మా ఇంటికి డిన్నర్‌కు రండి. అక్కడ మీకు అద్భుతమైన చిత్రాన్ని చూపిస్తాను...ఓ.కే" అన్నాడు.

"ఈజిట్? అయితే తప్పకుండా వస్తాను. ఇంతకీ ఏవిటా పెయింటింగ్?" ఉత్సాహంగా అడిగాడు సామంత్.

"ఇప్పుడు చెప్తే థ్రిల్ వుండదు. రాత్రికి మీరే చూస్తారుగా? కానీ ఒక్కటి మాత్రం చెప్పగలను. ఆ చిత్రం చూసిన తర్వాత మీరు జీవితంలో దాన్ని మర్చిపోలేరు. మరువలేని ఓ అద్భుతమైన స్మృతిగా మీ



మనస్సులో చిరకాలం గుర్తుండిపోతుంది" అన్నాడు నవ్వుతూ.

"అలా అయితే మీరు పిలవకపోయినా వస్తాను" అన్నాడు నవ్వుతూ సామంత్.

డోరతీ, రిచర్డ్స్ పక్కన నవ్వారు.

ఇంతలో ఎవరో వచ్చి రిచర్డ్స్‌ను పిలవడంతో అతను మరోసారి డిన్నర్ విషయం గుర్తుచేసి వెళ్ళిపోయాడు.

"హలో సామంత్—"

వెనక్కి తిరిగాడు సామంత్. ఆస్ట్రేలియా నుంచి వచ్చిన డెలిగేట్ స్మిత్ దగ్గరకొచ్చి అతని భుజంమీద కొట్టి—

"నీ ఫ్లయిట్ టికెట్స్ నీ రూంలో పెట్టుకున్నావా?" అన్నాడు.

"ఏ ఫ్లయిట్?" ఆశ్చర్యంగా అడిగాడు సామంత్.

పకాల్న నవ్వి మళ్ళీ భుజంమీద కొట్టాడు! అతనికలా భుజంమీద కొట్టడం అలవాటు.

"ఆర్ట్ ఎగ్జిబిషన్ కొచ్చేసరికి అసలు నీ ఉనికినే మర్చిపోయినట్టున్నావ్. కాన్ఫరెన్స్ ఈ రోజుతో అయిపోయింది గదా! మరో నాలుగు రోజుల్లో మనం ఎవరి గూటికివాళ్ళం ఎగిరిపోవాలి. అందుకు ఫ్లయిట్ టికెట్స్ ముందే రిజర్వ్‌చేసి పంపించారు– అర్థమైందా?"

పెద్దగా నవ్వాడు సామంత్.

"అర్థమయింది. సో...ఇంకో నాలుగు రోజుల్లో ఎగిరిపోతున్నామన్నమాట!"

"యస్. అన్నట్టు సాయంత్రం కాసినోవా క్లబ్‌కెళదాం. అక్కడ న్యూడ్ షో ఫెంటాస్టిక్‌గా వుంటుందట" అన్నాడు స్మిత్.

చిన్నగా నవ్వి అతని భుజంతట్టి అన్నాడు సామంత్.

"సారీ ఫ్రెండ్, ఈవెనింగ్ డోరతీ డిన్నర్‌కి పిలిచింది"

సరిగ్గా ఆ క్షణంలో–

అక్కడికి కొన్ని వేల మైళ్ళ దూరంలో...

గాఢనిద్రలో వున్న అమూల్య ఎందుకో ఉలిక్కిపడింది.

* * * *

సామంత్ పేరుని ఆమె అలా ఉచ్ఛరిస్తోంది.

ఆరడుగులపైన ఎత్తులో- తెల్లగా, హుందాగా వున్న రిచర్డ్స్ అతని చేతిని పట్టుకుని ఆప్యాయంగా నొక్కి "వెరీ గ్లాడ్ టూ మీట్ యూ మిస్టర్ సేమంత్?" అన్నాడు.

సామంత్ అతని చేతిని ఎక్సయిటింగ్‌గా నొక్కుతూ

"మిస్టర్ రిచర్డ్స్... యు ఆర్ రియల్లీ గ్రేట్! ఇంత గొప్ప కళాఖండాల్ని సేకరించిన మీ కళా హృదయాన్ని నిజంగా అభినందిస్తున్నాను. ఫెంటాస్టిక్ కలెక్షన్. ఓహ్...మైఖేల్ ఏంజిలో మొదలుకుని నిన్నటి పికాసోనుంచి నేటి మోడర్న్ ఆర్టిస్ట్స్ వరకూ ఇంత గొప్పగా కలెక్ట్ చేసి భద్రపరచి ఇలా ఎగ్జిబిట్ చేయడం నిజంగా మనస్ఫూర్తిగా చెబుతున్నాను. నాకు చాలా చాలా ఆనందంగా వుంది. ఈ రోజు నా జీవితంలో నిజంగా మర్చిపోలేని రోజు రియల్లీ ఐ మీటిట్!"

అతని కంఠంలో వినిపించిన నిజాయితీనీ, రసోద్రేకాన్నీ, కళాతృష్ణనీ గమనించిన రిచర్డ్స్‌కి సామంత్‌మీద ప్రత్యేకమైన గౌరవం, అభిమానం కలిగాయ్.

"థాంక్యూ మిస్టర్ సేమంత్. థాంక్యూ వెరీమచ్..." అన్నాడు.

సామంత్‌కు ఆ ఎగ్జిబిషన్ చాలా థ్రిల్లింగ్‌గా వుంది. తాను పుస్తకాల్లో చదివి కేవలం ఫోటోల్లో మాత్రమే చూసిన గొప్ప కళాఖండాలను సృష్టించిన చిత్రకారుల చిత్రాల్ని చూస్తుంటే అతనికి పట్టరాని సంతోషంగా వుంది.

అతని ఉత్సాహాన్నీ, ఇంటరెస్ట్‌నీ గమనించిన రిచర్డ్స్ "మిస్టర్ సేమంత్— ఈ రోజురాత్రి మా ఇంటికి డిన్నర్‌కు రండి. అక్కడ మీకు అద్భుతమైన చిత్రాన్ని చూపిస్తాను...ఓ.కే" అన్నాడు.

"ఈజిట్? అయితే తప్పకుండా వస్తాను. ఇంతకీ ఏవిటా పెయింటింగ్?" ఉత్సాహంగా అడిగాడు సామంత్.

"ఇప్పుడు చెప్తే థ్రిల్ వుండదు. రాత్రికి మీరే చూస్తారుగా? కానీ ఒక్కటి మాత్రం చెప్పగలను. ఆ చిత్రం చూసిన తర్వాత మీరు జీవితంలో దాన్ని మర్చిపోలేరు. మరువలేని ఓ అద్భుతమైన స్మృతిగా మీ



మనస్సులో చిరకాలం నిలిచిపోతుంది" అన్నాడు నవ్వుతూ.

"అలా అయితే మీరు పిలవకపోయినా వస్తాను" అన్నాడు నవ్వుతూ సామంత్.

డోరతీ, రిచర్డ్స్ పక్కన నవ్వారు.

ఇంతలో ఎవరో వచ్చి రిచర్డ్స్‌ను పిలవడంతో అతను మరోసారి డిన్నర్ విషయం గుర్తుచేసి వెళ్ళిపోయాడు.

"హలో సామంత్—"

వెనక్కి తిరిగాడు సామంత్. ఆస్ట్రేలియా నుంచి వచ్చిన డెలిగేట్ స్మిత్ దగ్గరకొచ్చి అతని భుజంమీద కొట్టి—

"నీ ఫ్లయిట్ టికెట్స్ నీ రూంలో పెట్టుకున్నావా?" అన్నాడు.

"ఏ ఫ్లయిట్?" ఆశ్చర్యంగా అడిగాడు సామంత్.

పకాల్న నవ్వి మళ్ళీ భుజంమీద కొట్టాడు! అతనికలా భుజంమీద కొట్టడం అలవాటు.

"ఆర్ట్ ఎగ్జిబిషన్ కొచ్చేసరికి అసలు నీ ఉనికినే మర్చిపోయినట్టున్నావ్. కాన్ఫరెన్స్ ఈ రోజుతో అయిపోయింది గదా! మరో నాలుగు రోజుల్లో మనం ఎవరి గూటికివాళ్ళం ఎగిరిపోవాలి. అందుకు ఫ్లయిట్ టికెట్స్ ముందే రిజర్వ్‌చేసి పంపించారు- అర్థమైందా?"

పెద్దగా నవ్వాడు సామంత్.

"అర్థమయింది. సో...ఇంకో నాలుగు రోజుల్లో ఎగిరిపోతున్నామన్నమాట!"

"యస్. అన్నట్టు సాయంత్రం కాసినోవా క్లబ్‌కెళదాం. అక్కడ న్యూడ్ షో ఫెంటాస్టిక్‌గా వుంటుందట" అన్నాడు స్మిత్.

చిన్నగా నవ్వి అతని భుజంతట్టి అన్నాడు సామంత్.

"సారీ ఫ్రెండ్, ఈవెనింగ్ డోరతీ డిన్నర్‌కి పిలిచింది"

సరిగ్గా ఆ క్షణంలో-

అక్కడికి కొన్ని వేల మైళ్ళ దూరంలో...

గాఢనిద్రలో వున్న అమూల్య ఎందుకో ఉలిక్కిపడింది.

* * * *

ఇండియా–బొంబే సిటీ–

సరిగ్గా ఉదయం తొమ్మిదిగంటల యాభై ఆరు నిమిషాలకు
మేకర్స్ కాంప్లెక్స్ ముందాగింది నీలిరంగు మెర్సిడస్ బెంజ్ కారు.
కారుని చూసి అక్కడున్నవారంతా తమ వాచీలు సరిచేసుకున్నా
తెల్లటి యూనిఫాంలో వున్న డ్రైవర్ దిగి వెనక డోర్‌తీసి తలవంచుకు
నిలబడ్డాడు.

ఇరవైఏడు సంవత్సరాల యువకుడు కారుదిగి తలెత్తి ఫోర్త్‌ఫ్లో
వేపు చూశాడోక్షణం. 'బొమ్మా ఎడ్వర్టయిజింగ్ ఏజెన్సీ' ప్రతిరో
కారు దిగగానే ఆ బోర్డువేపు అలా చూడడం అలవాటతనికి.

గ్రే కలర్ సూట్‌లో నీలిరంగు టై కట్టుకుని అరడుగుల ఎత్తు
నిర్లక్ష్యంగా వదిలేసిన ఉంగరాల జుట్టు గాలికి అల్లరిగా ఎగురుతుం
ట్రిమ్ చేసినగడ్డం అతనికి మరింత అందాన్నీ, ఠీవినీ ఇస్తుంటే రెం
జేబుల్లో రెండుచేతులు పెట్టుకుని హుందాగా నడుస్తున్నాడతను.

కాంప్లెక్స్‌లో ప్రవేశించి లిఫ్టువేపు నడిచాడతను. తల దించుకు
నడుస్తున్నా అతని కనుకొసలు పరిసరాల్ని గమనిస్తూనే వున్నాయి. లి
పైకెళుతుండగా వాచీ చూసుకున్నాడు.

తొమ్మిది యాభై ఏడు!

పెదవుల మధ్యనున్న పైప్ చేతితో పట్టుకుని చిన్నగా నవ్వు
కున్నాడతను. సంవత్సరాల తరబడి కృషిచేసి సాధించిన క్రమశిక్ష
కాలంతో పోటీపడి క్షణాల్ని సైతం లెక్కవేసుకుని ప్రవర్తించే డిసిప్లి
వున్న వ్యక్తి తృప్తిగా నవ్వే నవ్వది.

ఫోర్త్‌ఫ్లోర్‌లో ఆగింది లిఫ్ట్.

అతను లిఫ్టులోంచి బయటికి రాగానే స్టిఫ్‌గా ఐరన్ చేయబడ్డ ఖా
యూనిఫాంలో వున్న బాయ్ అటెన్షన్‌లో నిలబడి సెల్యూట్‌చేశా
హుందాగా తల పంకించి నడుస్తున్నాడతను. నాలుగువేల అడుగు
విశాలమయిన తన సామ్రాజ్యంలో విహరించే యువరాజులా నెమ్మది
మొరాకో లెదర్‌తో చేయబడ్డ షూస్‌తో, ఆకుపచ్చని కార్పెట్‌మీద మెత్త
నడుస్తూ మోడలింగ్ డిపార్ట్‌మెంట్ దాటి ఫోటోగ్రఫీ డిపార్ట్‌మెం



మీదుగా ఆర్ట్ డిపార్ట్‌మెంట్ దాటి కాపీరైట్ డిపార్ట్‌మెంట్ దగ్గరకొచ్చి అక్కడ ఆగాడు.

అక్కడున్న స్టాఫంతా ఊపిరి బిగబట్టారు.

అతనిదృష్టి ఆకుపచ్చ కార్పెట్‌మీద ఓ పక్కగా నలిగి పడివున్న ఓ నీలిరంగు కాయితం మీద పడింది.

నెమ్మదిగా వంగి ఆ పేపర్ తీసుకుని కోటుజేబులో వేసుకున్నాడు. అక్కడున్న అటెండర్‌కు చెమటతో షర్టంతా తడిసి పోయింది. అతను గంభీరంగా నడుచుకుంటూ తన చాంబర్స్‌వేపు వెళ్ళాడు. అక్కడ నలుపు రంగు జీన్ ఫ్యాంటుమీద నేవీ బ్లూషర్ట్ టక్‌చేసుకుని తెల్లగా, అందంగా బాబ్డ్ చేయబడిన తలతో వున్న ఓ పాతికేళ్ళ యువతి లేచి నిలబడి–

"గుడ్‌మార్నింగ్‌సర్!" అంది నవ్వుతూ.

"గుడ్‌మార్నింగ్" అని చిన్నగా నవ్వుతూ తన ఛాంబర్‌లోకి వెళ్ళి సీట్లో కూర్చుని జేబులో వున్న ఆ నీలిరంగు కాయితాన్నితీసి కొన్ని క్షణాలు పరిశీలించాడు.

తర్వాత ఫోనెత్తి–

"మిస్ సోఫియా వర్మను ఓసారి రమ్మను" అన్నాడు.

రెండు క్షణాల్లో వర్మ వచ్చి అతనెదురుగా నిలబడ్డాడు.

"మిష్టర్ వర్మా. వాటీజ్ దిస్!" అన్నాడు నీలిరంగు కాయితాన్ని టేబుల్‌మీద పెడుతూ.

భయంతో వణికిపోతున్నాడతను.

కాపీరైట్ డిపార్ట్‌మెంట్ ఇన్‌చార్జ్ అతను.

"సారీసర్. వేస్ట్‌బాస్కెట్‌లో వేయబోయిన కాయితం పొరపాటున కిందపడి గాలికి కొట్టుకొచ్చి అక్కడ పడింది."

గొంతు తడారిపోతుండగా అన్నాడతను.

"టు హెల్ విత్ యువర్ బ్లడీ అపాలజీస్" అరవలేదతను.

నెమ్మదిగా, షార్పుగా వర్మను చూస్తూ అన్నాడు.

వర్మకు వెన్నులో చలి మొదలయింది.

అసలక్కడికి ఆ పేపర్ ఎలా వచ్చిందో అర్థంకావడంలేదు.

దీసెన్సీ అంటే బాస్‌కి ప్రాణం అనికూడా తెలుసు. పొరపాటు జరిగిపోయింది. అందులో ఏముంది? ఆఫ్టరాల్ ఎ పీస్ ఆఫ్ పేపర్.

"మాట్లాడరేం?" తీవ్రంగా చూస్తూ అడిగాడతను.

"సారీ సర్...మీకు దీసెన్సీ అంటే ప్రాణమని తెలుసు... అయినా..."

"నేనడుగుతోంది దీసెన్సీ విషయంకాదు మిష్టర్ వర్మా! మీరు కేర్ లెస్‌గా పడేసిన ఈ పేపర్‌మీద కల్పనా కాస్మటిక్స్ కంపెనీకి మనం తయారుచేసిన కాప్షన్‌వుంది."

"కానీ సర్...అది..."

"యస్-యాక్సెప్ట్ కాలేదు. అంతమాత్రాన నలుగురూ నడిచేచోట దీన్ని అంత నిర్లక్ష్యంగా పడేస్తే-నాకుకాకుండా వేళ్ళే ఎవరికయినా ఆ పేపర్ దొరికితే-ఆ ఒక్కరూ విక్రమ్ అయితే..."

అతని ఎనలైజేషన్‌కి వర్మ ఆశ్చర్యపోయాడు.

కాజువల్‌గా కార్పెట్‌మీద పడున్న ఓ చెత్త కాయితంతో జరిగే నష్టాన్ని చక్కగా విపులీకరించి చెపుతున్న ఆ యువకుడిమీద గౌరవ భావం రెట్టింపయింది యాభయ్ ఏళ్ళ వర్మకు.

"విక్రమ్ ఎవరో తెలుసా మిష్టర్ వర్మా?" అనడిగాడు.

"తె...తెలుసుసర్. మన బొమ్మా యాడ్స్‌కు ప్రథమశత్రువు" వినయంగా అన్నాడు వర్మ.

"అలాంటప్పుడు ప్రతి చిన్న విషయంలోనూ జాగ్రత్తగా వుండడం మనధర్మం మిష్టర్ వర్మా! దారిలో పడున్న చెత్తకాయితం తీయడం మీ డ్యూటీకాదు. దాన్ని అలా చూస్తూ వదిలేసిన ఆఫీస్‌బాయ్‌ది. సస్పెండ్ హిమ్."

కాయితాన్ని నలిపి వేస్ట్‌బాస్కెట్‌లో వేస్తూ అన్నాడతను.

వర్మ వెళ్ళిపోయాడు.

ఫోన్ మోగింది. రిసీవరెత్తి-

"హలో" అన్నాడు.

"నమస్తేసర్. నేను అనిల్ ఛటర్జీని" నవ్వుతూ అన్నాడు.



"చెప్పండి"

"నేనుకాదుసర్ మీరేచెప్పాలి. ఇంకా మామీద దయరాలేదా మీకు?"

"అయాంసారీ మిష్టర్ అనిల్. ఈ సంవత్సరం మీ ప్రొడక్టును మేం అండర్‌టేక్ చేయడం ఇంపాజిబుల్. వియ్ ఆర్ బిజీ" అన్నాడతను. అనిల్‌చటర్జీ రిఫ్రిజిరేటర్సు తయారుచేసే కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్.

"అలా అంటే ఎలాసార్. వచ్చే సంవత్సరం వరకూ ఆగితే మా ప్రొడక్షనంతా అరేబియా సముద్రంలో పారెయ్యాలి." అన్నాడు అనిల్ చటర్జీ.

"వెల్! దానికి నేనేం చేయలేను. అయాంసారీ—" అని ఫోన్ పెట్టి—

ఎదురుగా వున్న ప్లాస్టిక్ హోల్డర్ తీసి చూశాడు.

అతని భ్రుకుటి ముడిపడింది.

ఫోనెత్తి "మిస్ సోఫియా విల్సన్‌ను రమ్మను" అన్నాడు.

విల్సన్ వచ్చాడు.

"సీ మిష్టర్ విల్సన్! వాటీజ్‌దిస్" ఫోల్డర్ అతనివేపు విసిరి అడిగాడు.

విల్సన్ అందుకుని చూశాడు.

అది ఒమేగా ఫిలిం ప్రొడక్ట్సుకు సంబంధించిన ఫైల్.

"ఒమేగా ఫిలిం ప్రొడక్ట్స్ అంటే ఫోటో ఫిలిం తయారుచేసే కంపెనీ కదూ."

"యస్సర్" అన్నాడు విల్సన్.

"ఒక్కసారి మీరుతీసిన ఫోటోచూడండి. నేను లైట్ అండ్ షేడ్ ఎఫెక్టు రావాలని చెప్పాను. నా ఉద్దేశం షేడ్ అంటే కారునలుపని కాదు. ఫిలిం ప్రొడక్ట్సుకు సంబంధించిన యాడ్‌గనుక మీరు ప్రత్యేకమైనశ్రద్ధతో ఫోటో రిజల్ట్సుకోసం కష్టపడాల్సింది"

"సారీ సార్"

బాస్ ఎటూ అప్రూవ్‌చేస్తాడని మొత్తం యాడ్ పూర్తిచేసుకుని ఫైల్ పంపాడు.

ఇప్పుడు ఫోటోనే బాలేదంటున్నాడు.

"దీన్ని మర్చిపోండి. మరోటి నేను చెప్పిన పద్ధతిలో తయారు చేయండి" అన్నాడతను నెమ్మదిగా.

అదిరిపడ్డాడు విల్సన్.

మరోటి తయారుచేయాలంటే మరో పదివేలు ఖర్చు అవేఅన్నాడు విల్సన్.

అతను చిన్నగా నవ్వాడు.

"పది వేలుకాదు మిస్టర్ విల్సన్. పది లక్షలయినా ఫరవాలేదు. క్వాలిటీ... క్వాలిటీ ముఖ్యం మనకు. ప్లీజ్... వెంటనే పని ప్రారంభించండి..."

విల్సన్ ఆశ్చర్యంగా అన్నాడు "యస్ సర్!"

డోర్ దగ్గరకు వెళ్ళాక పిల్చాడతను.

"మిస్టర్ విల్సన్– ఈసారి ఫోటో నేను ఫైనలైజ్ చేశాకనే యాడ్ కంప్లీట్ చేయండి"

"యస్ సర్" అని వెళ్ళిపోయాడు విల్సన్.

మళ్ళీ ఫోన్ మోగింది.

అందుకున్నాడు.

"మిస్టర్ గుప్తా సర్" సోఫియా కంఠం మృదువుగా వినిపించింది.

"కనెక్టు హిమ్" అన్నాడతను.

"సీ మిస్టర్ గుప్తా మీ యాడ్ ఈరోజుతో పూర్తవుతుంది. యస్ ఈరోజుతో డబ్బింగ్ అయిపోయి రేపటికల్లా మీకు పంపిస్తాం. ఓకే— టి.వి.లో ఎప్పుడొచ్చేది ఇట్స్ యువర్ చాయిస్ అలాగే థాంక్యూ" ఫోన్ పెట్టి ఫైల్ తెరుస్తుండగా వినిపించిందతనికి.

"హాయ్"

తలతిప్పి చూశాడు.

చకిత!!



తెల్లటి బాగీ ప్యాంట్‌మీద ఎర్రటి టీషర్ట్ వేసుకుని భుజాలమీద పడుతున్న జుట్టును సవరించుకుంటూ నిలబడివుంది.

అతని ముఖంలో క్షణకాలం కనిపించిన విసుగును గమనించిందామె.

"గుడ్ మార్నింగ్ బాస్."

అతనికెదురుగా టేబుల్‌మీద కూర్చుని అతని భుజాలమీద చేతులు వేసి అందంగా నవ్వుతూ అందామె.

"ప్లీజ్ చకితా ఇలా ఆఫీస్ అవర్స్‌లోవచ్చి డిస్టర్బ్ చెయ్యవద్దని నీకు చాలాసార్లు చెప్పాను" అన్నాడతను.

"ఏంచేయను గురూ. ఆఫీస్‌కొస్తే ఇక్కడికి రావొద్దంటావ్. ఇంటికొస్తే ఇంటిదగ్గర దొరకవు. నిన్నెక్కడ చూడాలి? ఎక్కడ మాట్లాడాలి" అతని ఉంగరాల జుట్టులో వేళ్ళుపెట్టి దువ్వుతూ అంది.

ఓ క్షణం ఆమెమీద అతనికి జాలికలిగింది.

నిజమే—

ఒకప్పుడు మోడలింగ్ ప్రపంచంలో ఆమె తిరుగులేని మహారాణి. ఆమె ఒక్క చిరునవ్వుతో లక్షలు ఆర్జించారు ఇండస్ట్రియలిస్టులు.

కానీ...

చూసిన ముఖాన్నే పదేపదే చూడరు జనం—

ముఖ్యంగా మోడల్ని.

అందుకే తను ఆమెను కొంతకాలంగా మోడలింగ్‌నుంచి దూరంగా వుంచాడు.

"మాట్లాడవేం? సాయంత్రం నాతో డిన్నర్‌కి రావాలి"

గోముగా అతని చెంపను ముద్దాడుతూ అందామె.

"సారీ చకితా! సాయంత్రం నాకు వేరే అపాయింట్‌మెంట్ వుంది"

"నువ్వెప్పుడూ ఇంతే! అసలు మనిద్దరం కలిసి బయటకెళ్ళి ఎంత కాలమయిందో ఒక్కసారి ఆలోచించు. ఎప్పుడూ బిజినెస్ బిజినెస్. నా

విషయం వదిలెయ్. అసలు నీ విషయమైనా ఆలోచించావా? ఇంతకీ నువ్వు మనిషివా యంత్రానివా?" కోపంగా అంది.

"సారీ అన్నానుగా. ఈసారెప్పుడైనా ఓరోజు పూర్తిగా నీకోసం స్పేర్ చేస్తాను ఓకే!"

"ఈ మాట ఇప్పటికి లక్షసార్లు చెప్పుంటావ్" దిగులుగా అంది ఆమె.

"నో చకితా...అతిత్వరలో వెళ్దాం"

ఇంతలో ఫోన్ మోగింది.

రిసీవరందుకుంటూ ఆమెనుచూసి నవ్వాడతను.

ఆ నవ్వుకర్థం ఆమెకు తెలుసు.

అతని దగ్గర ఆమెకెంత చనువున్నా ఆమె హద్దుల్ని గుర్తుచేసే నవ్వది. సరిహద్దు రేఖలుగీసే నవ్వది.

"ఓకే డార్లింగ్ సీయూ..." సున్నితంగా అతని చెంపను ముద్దాడి వెళ్ళిపోయింది చకిత.

ఫోనందుకుని అన్నాడతను.

"యస్, శ్రీహర్ష స్పీకింగ్!"

* * * *

అమెరికాలోని డెట్రాయిట్ నగరం—

"వెల్‌కం మిస్టర్ సేమంత్!" డోరతి నవ్వుతూ ఆహ్వానించిందతన్ని.

హాల్లో సోఫాలో కూర్చున్న రిచర్డ్స్ లేచి ఆప్యాయంగా రిసీవ్‌చేసుకున్నాడు సామంత్‌ని.

డోరతి వెళ్ళి మూడుగ్లాసుల్లో మూడుపెగ్గులు షాంపెయిన్ పోసి ఐస్‌క్యూబ్స్ వేసి ఇచ్చింది.

"మా సిస్టర్ వచ్చే సంవత్సరం ఇండియా రావాలనుకుంటోంది" నవ్వుతూ అన్నాడు రిచర్డ్స్.

"అలాగా! అయితే! అక్కడ తప్పకుండా నా ఆతిథ్యాన్ని స్వీకరించాలి" చెప్పాడు సామంత్.



డోరతి ఇండియా గురించి చాలావిషయాలు అడిగి తెలుసుకుంది. ఓ గంట గడిచాక రిచర్డ్స్ అన్నాడు. "డిన్నర్ చేద్దాం కమాన్ మిస్టర్ సేమంత్..."

సామంత్ నిలబడి—

"ఒక్క రిక్వెస్టు మిస్టర్ రిచర్డ్స్ డిన్నర్‌కు ముందు ఆ పెయింటింగ్‌ను ఓసారి చూస్తాను" అన్నాడు.

అతను పెద్దగా నవ్వి "యు ఆర్ క్రేజీ" అన్నాడు.

"సీ మిస్టర్ సేమంత్! ఓ అద్భుతమైన, అనిర్వచనీయమైన సరికొత్త అనుభూతిని మీరు పొందబోతున్నారు. ఓ కొత్త ప్రపంచంలోకి అడుగుపెట్టబోతున్నారు బి. రెడీ." అన్నాడు.

సామంత్ మాట్లాడలేదు.

అతనికి టెన్షన్‌గా వుంది.

మెల్లగా తలుపులు తీశాడు రిచర్డ్స్.

నీలిరంగు జీరోకాండిల్ వెలుగు ఆ గదంతా పరుచుకుని వుంది.

పురాతనమైన శిల్పాలూ, చిత్రాలూ, వస్తువులతో అదో మ్యూజియంలా—

కొన్ని దశాబ్దాల శతాబ్దాల చరిత్రను తనలో ఇముడ్చుకుని తనను నిశ్శబ్దంగా గమనిస్తున్నట్టు అనిపించిందతనికి.

ఏదో ట్రాన్స్‌లోకి వెళ్ళినవాడిలా ఆ గదిని చూస్తున్నాడతను.

రిచర్డ్స్ స్విచ్ వేశాడు.

షాండ్లియర్ నుంచి నీలిరంగు కాంతి పుంజాలు ఆ గదంతా పరుచుకున్నాయ్.

ఓ అద్భుతమైన స్వప్నంలా—

తనకు తెలియని ఓ గ్రహంమీద దిగిన అపరిచితుడిలా ఆ గదిని పరిశీలిస్తున్నాడు.

ఆ గదిలో ఎదురుగా గోడమీద ఎర్రటి వెల్వెట్ కర్టెన్ వేసున్న పెయింటింగ్ దగ్గరకెళ్ళి చిన్నగా నవ్వి అన్నాడు రిచర్డ్స్.

"సీ మిస్టర్ సేమంత్! నేను చెప్పిన పెయింటింగ్ ఇదే చూడండి" అతను కర్టెన్ లాగాడు నెమ్మదిగా.

నిశ్శబ్దంగా పక్కకు తొలగిపోయిందా కర్టెన్.

సామంత్ చూస్తున్నాడు.

గుండ్రంగా వున్న భూగోళం మీద—

తన కుడి కాలి మునివేళ్ళ మోపి- ఎడంకాలును ఓ పక్కగావంచి నగ్నంగా నిలబడి—

ఆకాశంవైపు కుడిచేతిని చాచి- మరో చేతిని భూమివేపు చూపిస్తూ-

ఆమె వెనుక- చీకటి- వెలుగు కాక

సృష్టి ప్రారంభానికి పూర్వం వెలుగునీడల కలయికలో—

కెంజాయపు కాంతుల్లో—

సృష్టి ఉనికినే ప్రశ్నిస్తున్నట్టు- విశ్వ రహస్యాన్ని ఛేదిస్తున్నట్టు ఆకాశాన్ని చూస్తూ నిలబడ్డ ఆ నగ్నసుందరి చిత్రాన్ని తదేకంగా చూస్తూ—

ఆమె మోకాలు పై భాగాన కటి ప్రదేశానికి నాలుగంగుళాల దూరంలో మెరుస్తున్న చిన్న పుట్టుమచ్చను చూస్తూ—

నిశ్చేష్టుడై—

సమాధిలో వున్న యోగిలా—

హిప్నటైజ్ చేయబడ్డవాడిలా

ఆమెనే చూస్తున్నాడు సామంత్.

ఆ నగ్న సుందరి.

"అమూల్య!"

సామంత్ చూస్తున్నాడు.

సర్వ సృష్టిలో తానూ- ఆ చిత్రం తప్ప అంతా శూన్యమై- స్వప్నంలో స్వప్నంలా—

కలలో జారిన కన్నీరు ఘనీభవించినట్టు- వాస్తవం కలగా మారి మనస్సు అట్టడుగు పొరల్లో నిక్షిప్తమైన ఓ వెలుగు బిందువు అతన్ని కేంద్రంగా తీసుకొని అతని చుట్టూ వలయాలు సృష్టిస్తున్నట్టూ—



అచేతనంగా, స్వాప్నికుడిలా నిలబడ్డ అతన్ని చూసి "హేయ్... మిస్టర్ సేమంత్" అని భుజం తట్టాడు రిచర్డ్స్.

తపోభంగమైన మహర్షిలా చూశాడతన్ని.

రిచర్డ్స్ నవ్వుతున్నాడు. "నేను ముందే చెప్పాను మై ఫ్రెండ్! ఈ చిత్రాన్ని చూసిన ప్రతిఒక్కరూ నీలాగే స్పందిస్తారు" అన్నాడు రిచర్డ్స్ అతని భుజం మీద తట్టుతూ—

వాస్తవంలోకి అడుగు పెట్టి—

నవ్వాలని విఫల ప్రయత్నం చేసి హీన స్వరంతో అడిగాడు సామంత్. "ఈ పెయింటింగ్ నీ కెక్కడిది?"

"సిడ్నీలో ఓ డీలర్ ద్వారా కొన్నాను."

"ఎవరతను. అతని అడ్రెస్ చెప్తావా?"

"సారీ! సంవత్సరం క్రితమే ప్లేన్ క్రాష్‌లో చనిపోయాడతను."

సామంత్ మాట్లాడలేదు.

ఆ చిత్రం పైభాగాన తెలుగులో రాసిన అక్షరాల్ని చూపిస్తూ—

"అదేమిటి సేమంత్? ఈ చిత్రం పేరా?"

"అవును... 'ఊహా ఊర్వశి!' "

"అంటే..."

"అంటే జస్ట్ లైక్ యాన్ ఏంజెల్. డ్రీమ్ గర్ల్!"

"ఫెంటాస్టిక్. అవును మరి. అలాంటి అందగత్తెలు దేవతల్లోతప్ప మనుషుల్లో వుండరు. ఏమంటావ్?"

"అవునవును..." గొణిగాడు సామంత్.

చిత్రం వేసిన ఆర్టిస్ట్ పేరు కూడా లేదక్కడ.

"మిస్టర్ రిచర్డ్స్!"

"యస్..."

"ఇఫ్ యు డోంట్ మైండ్! ఈ చిత్రాన్ని ఓ స్నాప్ తీసుకుంటాను" అన్నాడు.

"నో మిస్టర్ సేమంత్! అయాంసారీ... నాకూ కొన్ని ఎథిక్స్ వున్నాయి. ఈ చిత్రాన్ని నా కమ్మిన డీలర్ ప్రపంచంలో ఇదొక్కటే

కాపీ వుంది గనుక దీన్ని ఫోటో గానీ మరే విధమయిన ప్రింట్స్ గ
తీయకూడదని నా చేత ప్రామిస్ చేయించుకున్నాడు" అన్నాడు విక్ట

"పోనీ ఈ పెయింటింగ్ ఖరీదెంతో చెప్పు. నేను కొంటాను

"మిస్టర్ సేమంత్" తీవ్రంగా వుందతని కంఠం.

"నాకున్న అభిరుచి మీకు తెలుసు. ఇలా అమ్ముకుంటూ పో
ఈ గదిలోని మాస్టర్ పీసెస్ అమ్మి నేను కొన్ని కోట్ల డాలర్లు సం
దించగలను. ప్లీజ్ డోంట్ టాక్ లైక్ దట్!"

సామంత్ మాట్లాడలేదు.

ఆ చిత్రాన్నే దీక్షగా చూస్తున్నాడు.

అతని మనోనేత్రం ముందు ఓ దృశ్యం నిలిచింది.

చిన్న గది—

ఓ మూలగా డయాస్ మీద నిలబడుంది అమూల్య.

ఆమె కెదురుగా—

కాన్వాస్ ముందు నిలబడి ఆమెనే చూస్తున్నాడో వ్యక్తి.

ఆమె చిన్నగా నవ్వుతూ చీరె విప్పింది. ఆ తర్వాత జాకెట్—
అలా నెమ్మదిగా ఒక్కొక్కటి విడిచేసి— పూర్తి నగ్నంగా

సరిగ్గా ఈ చిత్రంలోలా నిలబడి—

ఆ చిత్రకారుడు నెమ్మదిగా లేచి ఆమె శరీరాన్ని చాలా చనువుగ
తాకుతూ—

తనక్కావలసిన భంగిమలో ఆమెను నిల్చోబెడుతున్నాడు.

ఆమె చిరునవ్వుతో అతను చెప్పినట్టు నిల్చోడానికి ప్రయత్ని
స్తోంది.

ఇలా ఒకటి కాదు—

రెండు కాదు—

కొన్ని రోజులు— కాకపోతే కొన్ని నెలలు—

అదీ కాకపోతే— కొన్ని సంవత్సరాలు—

అవును మరి— ఇంత అద్భుతంగా ప్రతి చిన్న పర్టిక్యులర్ని—



పెన్ కాకుండా చిత్రం వేయాలంటే సంవత్సరమేమిటి— సంవత్స
రాలు పట్టినా ఆశ్చర్యం లేదు.

ఆకలిగా వున్నవాడు అపురూపంగా తెచ్చుకున్న భోజనాన్ని తిన
బోయేసరికి అందులో పురుగులున్నట్టు—

పూవు అందంగా వుందని పట్టుకోబోయేంతలో అది కాలనాగై
కాటేసినట్టు—

ఆ క్షణంలో అతని మనస్సులో—

ఎక్కడో— ఏ మూలో ప్రారంభమైంది.

కసి, పగ, ద్వేషం కలిసి ఓ నిప్పురవ్వలా రాజుకోవడం—

ద్వేషం అనురాగంగా మారడానికి కొన్ని యుగాలు పట్టవచ్చు
కానీ అనురాగం ద్వేషంగా పరిణమించడానికి కొన్ని క్షణాలు చాలు.
గాలికి కొట్టుకుపోయే దూదిపింజల్లా అతని మనసులో అప్పటి వరకూ
వున్న అనురాగం. ఆత్మీయత, భావుకత, అంతా కొట్టుకుపోసాగాయి.

అతను నమ్ముకున్న మానవత, మంచితనం—

అతన్ని కసితీరా కాటేసినట్టు—

అంతా ఈ ప్రపంచమంతా కలిసి తనను ఏకాకిగా చేసి దగా చేసి
నవ్వుతున్నట్టూ—

అమరావతిలో పుట్టి పెరిగిన తన భార్య నగ్నచిత్రం అమెరికాలో
కనిపించింది.

ఆడదాని వంచనకు హద్దుల్లేవు.

కసిగా పళ్ళు బిగించాడు.

ఆ కింద పెదవి వంపుమీద ఆ అజ్ఞాత చిత్రకారుడు తన పెదవు
లలో అద్దిన తడిన తాను ఎంతో అపురూపంగా, అదృష్టంగా, అమృ
తంలా భావించి తాగి...

ఆ చెంపల కెంపులమీద ఆ వ్యక్తి వేసిన ముద్దుముద్రల్ని తాను
మురిపెంగా, ముచ్చటగా తన పెదవులతో తాకి.

అగ్నిలో తన పెదవుల్ని కాల్చుకోవాలనిపించిందతనికి. కసిగా

ప్రపంచంలోని అసహ్యాన్నీ, జుగుప్సనంతా మనసులో నింపుకుని గొ
డతను.

"చిచ్!"

"మిస్టర్ సేమంత్" రిచర్డ్స్ అతన్ని ఆశ్చర్యంగా చూస్తూ-

"మైగాడ్! మీరింత సెంటిమెంటల్ అనుకోలేదు" అన్నాడు.

"యస్ మై ఫ్రెండ్. నేను సెంటిమెంటల్ ఫూల్నే.. కా
పరాయి మగాడిముందు రోజులతరబడి పోజులిచ్చిన ఆడదాన్ని దేవ
అదృష్టంగా ఆరాధించి నా ఉనికిని, నా జీవితాన్ని సైతం అ
ధారపోయడానికి ఎందుకు సిద్ధపడతాను?" అతని మనస్సు ఘో
తోంది.

ఒక్కసారిగా సర్వంకోల్పోయినవాడిలా ఎందుకు మారిపోయ
అర్థంకాలేదు రిచర్డ్స్‌కి.

"కమాన్ మిష్టర్ సేమంత్. బయటికెళదాం పదండి"

సామంత్ మాట్లాడలేదు.

అతనిలో విచక్షణా జ్ఞానం నశించిపోయింది.

రిచర్డ్స్‌ని చూసి అన్నాడు. "ప్లీజ్ మిష్టర్ రిచర్డ్స్! ఒక
స్నాప్ తీసుకుంటాను" బతిమాలుతూ అన్నాడు.

విసురుగా కర్టెన్ పెయింటింగ్ మీదకు లాగి—

"అయాం సారీ!" అన్నాడు రిచర్డ్స్ కోపంగా.

ఇంతలో డోరతి వచ్చి—

"రిచీ! డిన్నర్ ఈజ్ రెడీ!" అంది.

ఇద్దరూ ఆ గదిలోంచి బయటికొచ్చారు.

రిచర్డ్స్ తలుపు వేస్తుండగా లోపలికి చూశాడు సామంత్.

నీలిరంగు వెలుగులో ఎర్రక వెల్వెట్ క్లాత్ నెత్తురు గడ్డకట్ట
అతను తల విదిలించి-

అక్కడున్న ఫోన్ అందుకుని ట్రావెల్ ఏజెంట్‌కి దయచే
తన ప్రయాణం ప్రీపోన్ చేసుకుంటున్నాననీ, రేపు ఉదయం ఫ్లయి
ఢిల్లీకి టికెట్ రిజర్వ్ చేయమని చెప్పాడు.



అన్నా చెల్లెళ్ళిద్దరూ ఆశ్చర్యంగా చూశారతన్ని.

"వాట్ మిష్టర్ సేమంత్. మన ప్రోగ్రాం ఇంకా నాలుగురోజు లుందిగా?" డోరతి అడిగింది విస్తుపోతూ.

"నో మిస్ డోరతీ! చాలా అర్జెంట్‌గా వెళ్ళాలి" నుదుటిమీద పట్టిన చెమటను తుడుచుకుంటూ అన్నాడు.

"జస్ట్ ఫోర్ డేస్ వుండకూడదూ?" అంది డోరతి.

"నో...చాలా అర్జంట్ పనున్నది నాకు. ఓకే మిస్టర్ రిచర్డ్స్... థాంక్యూ వెరీమచ్ ఫర్ యువర్ కైండ్ రిసెప్షన్..." అన్నాడు సామంత్.

రిచర్డ్స్, డోరతీ ఇద్దరూ ఒకేసారి షాక్ తిన్నారు.

"అదేమిటి? డిన్నర్ చేయవా?" అంది డోరతి.

"సారీ మిస్ డోరతీ...సారీ ఫర్ ద ట్రబుల్! చెప్పానుగా చాలా అర్జెంట్ పనిమీద వెళుతున్నానని. మిష్టర్ రిచర్డ్స్ అయాం ఎక్స్ట్రీమ్‌లీ సారీ...బైబై...థాంక్యూ వెరీమచ్..." విసురుగా బయటి కొచ్చాడు.

"మిష్టర్ సేమంత్" డోరతి పిలిచింది.

ఆగాడు సామంత్.

ఆమె హడావుడిగా వచ్చి "మీరు రేపే వెళుతున్నారా?" అంది.

"అవును."

"అయితే మీరు నాకో చిన్న సహాయం చేసిపెట్టాలి."

"విత్ ప్లెజర్!"

"నేను వచ్చే సంవత్సరం ఇండియా రావాలనుకుంటున్నానుగదా. ఆ కార్యక్రమంలో భాగం ఇది. దయచేసి ఈ కవర్ ఢిల్లీలో పార్కర్ అనే వ్యక్తికి ఇవ్వగలరా?" అతనికో పసుపుపచ్చరంగు కవరిస్తూ అంది.

అతనది అందుకుంటూ—

"బట్...నేనతన్ని ఎలా గుర్తుపట్టగలను?" అన్నాడు.

"పెద్ద కష్టమేమీకాదు మిస్టర్ సేమంత్. మీరు ఢిల్లీ ఎయిర్

పోర్టులో దిగినవెంటనే అదే ఎయిర్‌పోర్ట్‌లో బ్లాక్ ప్యాంటుమీద పింక్ కలర్ టీషర్ట్ టక్ చేసుకుని అయిదడుగుల ఆరంగుళాల ఎత్తులో, లావుగా, బట్టతలతో సిగార్ కాలుస్తూ వుంటాడతను. అతని జేబుమీద 'సి' అనే అక్షరం ఎంబ్రాయిడరీ చేసి వుంటుంది. పైగా అతని..."

"స్టాప్ మిస్ దోరతీ! మీరింతవరకూ చెప్పిన వివరాల్తో అతన్ని నేను కనుక్కోగలను" అన్నాడు.

"మరోలా అనుకోకండి"

"నాటెలాట్! బై మిస్ దోరతీ!"

అతను రోడ్డుమీదకొచ్చి టాక్సీ ఎక్కి చేతిలోని కవర్ని ఓసారి చూశాడు. కొంచెం బరువుగా వుందది. అతను చాలా కాజువల్‌గా దాన్ని కోటుజేబులో పెట్టుకుంటున్నప్పుడు అతనికి తెలీదు. తన చుట్టూ అల్లబడిన అందమయిన పంజరంలోకి తనకు తెలీకుండానే అడుగు పెట్టానని.

* * * *

అమరలింగేశ్వరస్వామి ఆలయం నుంచి సుప్రభాతం వినిపిస్తోంది.

మెలకువ వచ్చింది అమూల్యకు.

కళ్ళు తెరవకుండా చేయిచాచి టేబుల్‌మీదున్న ఫోటో అందుకుని ముఖానికి దగ్గరగా పెట్టుకుని అప్పుడు తెరిచింది కళ్ళు.

సామంత్ నవ్వుతున్నాడు.

"శుభోదయం ప్రియతమా!"

అతని పెదవులమీద తన పెదవులు అద్దుతూ అంది.

పక్కనేవున్న టేప్‌రికార్డర్ ఆన్‌చేసింది.

"ప్రియురాలికి ప్రియుడు మేఘాలతో సందేశాన్ని పంపినట్టు ఎవరో కవి రాశాడు. బాల్కనీ మీదనుంచి చూస్తుంటే ఎన్నో మేఘాలు గాలిలో తేలిపోతూ కనిపిస్తున్నాయి. ఒక్క మేఘమయినా నీ కబురు నాకు చెప్పకూడదా అనిపిస్తుంది. పొద్దునే లేచిన వెంటనే నేను ఏంచేస్తానో చెప్పనా?



ముందుగా నీ ఫోటో చూస్తాను.

ఎంత గొప్ప అనుభూతి!

ఏ దేవుడు వరమిచ్చాడోగానీ ఈ ఫోటోలో మాత్రం ముఖాని కేదీ అడ్డుపెట్టుకోకుండా కేవలం నాకోసమే ఫోటో దిగినట్టు...నన్నే చూస్తూ...

నాదో చిన్న కోరిక డియర్.

నేను ఢిల్లీ ఎయిర్‌పోర్టులో విమానం దిగగానే అందరికన్నా ముందు నువ్వే కనిపించాలి.

నీ నవ్వే నేను చూడాలి.

అన్నివేల మైళ్ళ దూరంనుంచి కేవలం నీకోసంవస్తోన్న ఈభక్తుడి చిన్న కోరికను తీరుస్తావ్‌కదూ.

ఆ తర్వాత—

ఏ హోటల్లో అయితే ఆ వారంరోజులూ మనం ఆనందపుఅంచులు చూశామో—అదే హోటల్లో, అదే రూంలో మళ్ళీ ఓ వారంరోజులు బయటి ప్రపంచంతో, మనుషులతో ప్రమేయం లేకుండా ఒకరికొకరంగా—

క్షణంకూడా ఎడబాటు లేకుండా.

ఈ ప్రపంచాన్ని, సృష్టినీ మర్చిపోయి గడపాలని నా కోరిక.

నీకు తెలుసుగా? నా కోరికల్ని నేనెలా సాధించుకుంటానో-

మా డెలిగేట్స్ అంతా నన్ను మూడీ అంటున్నారు. ఎందుకలా హఠాత్తుగా పరధ్యానంలోకి వెళ్ళిపోతావ్ అంటారు.

వాళ్ళకేం తెలుసు.

నా భౌతిక శరీరంతప్ప నా ఆత్మ, మనస్సు, హృదయం, అన్నీ అజయముఖ్రూ ఇండియాలో ఓ అమ్మాయికి అంకితమిచ్చి ఖాళీగా ఆత్మ లేని శరీరంతో ఇక్కడ బ్రతుకుతున్నానని—

నవ్వుకుంటున్నావ్ కదూ...

నవ్వేటప్పుడు నీ బుగ్గలమీద పడే అందమైన పంపులు చూడ

దానికి ఈ జన్మ సరిపోదు. అలా నీ శరీరంలోని ప్రతి అద్భుత తనివితీరా చూడాలంటే—

ఎన్ని జన్మలు కావాలో?

అందుకే ఎన్ని జన్మలయినా నీ వాడిగా వుండాలని, నీ ప న్నత సౌందర్యాన్ని ఆస్వాదించే అదృష్టం కలగాలనీ, ఎప్పుడూ దే ప్రార్థించని నేను ఇప్పుడు ప్రతిరోజూ కోరుకుంటున్నాను. అయిపో అమూల్యమైన నా అమూల్యా!

ఇంకెంత? దగ్గరకొచ్చేసింది.

యుగాలు సంవత్సరాలై, సంవత్సరాలు నెలలై, నెలలు రో రోజులు నిమిషాలై, నిమిషాలు క్షణాలై—

మళ్ళీ క్షణమొక యుగమై...

నిరీక్షణ ఎంత విషాదమయం?

ఆ విషాదంలో ఎంత మాధుర్యం?

ఎడబాటులోని ఆనందం నిలవవున్న ద్రాక్షరసం లాంటిదట.

పాకిస్తాన్ నుంచి వచ్చిన డెలిగేట్ షాయిరీలు చెప్తూ చెప్పాడు.

అదే నిజమైతే!

ఆ ద్రాక్షరసాన్ని సేవించి నీ సౌందర్యాన్ని గ్రోలుతు సృష్టిలో నాకన్నా అదృష్టవంతుడు లేడనిపిస్తుంది.

ఏ దేవతల అందాన్ని పుణికిపుచ్చుకున్నావ్?

ఏ గంధర్వ కన్యల సోయగాన్ని అడిగి తెచ్చుకున్నావ్?

నీ కళ్ళు రెండు చాలు నాకు. వేరే మధుపాత్ర లెందుకు?

కోపం వస్తోందా?

కళ్ళుతెరిచి ఒక్కసారి చూడు. ఆచూపుల తూపులతో నా శ జల్లెడై నీ ముందే ఆఖరిశ్వాస విడుస్తాను.

కవిత్వం చెప్పాలంటే జీవితంలో ఒక్కసారయినా ప్రేమ భగ్నప్రేమికుడు కావాలని నా చిన్ననాటి స్నేహితుడు చెప్పేవాడు. ఈ విచిత్రమేమిటంటే?

పెళ్ళయి పెళ్ళాంమీద కవిత్వం చెపుతున్నానేను."



పక్కున నవ్వి టేప్‌రికార్డర్ ఆఫ్ చేసింది అమూల్య.

ఎదురుగా కనిపిస్తున్న కేలండర్ చూసింది.

చివాలున లేచి కూర్చుంది.

ఇంకా నాలుగురోజులు!

నాలుగురోజుల్లో వచ్చేస్తున్నారు. అయితే తన కింతవరకూ ఏ ఫ్లయిట్‌లో ఏం టైంకి వచ్చేదీ తెలియపర్చలేదు.

ఒకవేళ ప్రయాణం వాయిదా పడిందేమో?

పోనీ అదయినా రాయొచ్చుగా!

స్నానంచేసి కిందికెళ్ళి పేపర్ చదువుకుంటున్న తండ్రి నడిగింది. "ఆయన దగ్గర్నుంచి ఉత్తరమేమయినా వచ్చిందా?" అని.

"లేదమ్మా! ఈ రెండ్రోజుల్లో రెండొందలసార్లు అడిగావ్. ఏమిటమ్మా, ఏమైంది?" అన్నాడు.

అమూల్య విషయం చెప్పింది.

ఆయన పెద్దగా నవ్వి, "దానికింత కంగారుపడతావేం బేబీ! ఈరోజు ఫోన్ చేస్తాడేమో! లేదా రేపు కేబుల్ రావొచ్చు. అదీ రాకపోతే డైరెక్టుగా తనే యిక్కడికి రావొచ్చు. అంచేత దిగులుపడకు. అమ్మ ఇడ్లీ చేసింది. టిఫిన్ చేద్దాం" అన్నాడు నవ్వుతూ. పైకలా అన్నాడేగానీ కూతురు కంగారుపడటంలో అర్థం కనిపించింది రమణారావుకి. కానీ— అతని బిజీ షెడ్యూల్లో లెటర్రాయడానికి వీలై యుండదు. లేదా రాసిన లెటర్ పోస్ట్ చెయ్యడం మర్చిపోయుండొచ్చు అని సరిపెట్టుకున్నాడు.

కాఫీ తాగి తిరిగి తన గదికి వచ్చిన అమూల్య రాజీపడాలని ఎంత ప్రయత్నించినా ఆమె మనస్సు అంగీకరించడంలేదు. ఢిల్లీ ఎయిర్‌పోర్టులో దిగగానే తననే చూడాలని అంతగా కోరుకున్నవాడు తనకి ఎప్పుడొచ్చేదీ చెప్పకుండా అక్కడినుంచి బయల్దేరడం అసంభవమని తన అంతరాత్మ చెపుతోంది.

ఏంచేయాలో అర్థంకాలేదామెకు.

నిస్సత్తువగా బెడ్‌మీద కూర్చుంది.

అంతులేని ఆలోచనలు ఆమెను చుట్టుముడుతున్నాయ్.

కొంతకాలం విషాదం—

మరికొంత కాలం ఆనందం—

తన జీవితం ఇక ఇంతేనేమో!

హఠాత్తుగా ఆమెకు ప్రపంచమంతా శూన్యమై, విషాదమై తనని చూస్తున్నట్టు—

తనమీద సానుభూతిలో సర్వసృష్టి తదేకంగా తననే గమనిస్తున్నట్టు అనిపించింది.

ఓ ఉద్వేగపు కెరటం ఆమె హృదయాన్ని బలంగా తాకిపోయింది.

నిశ్చలంగా వున్న ఆమె మానససరోవరం—

అల్లకల్లోలమై, అంతంలేని ఆలోచనలతో, అంతులేని సమస్యలతో పరిష్కారం దొరకని పజిల్లా అనిపించింది. ఓ పదినిమిషాలలాగే నిస్సారంగా గడిచాక—

మెరుపులా వచ్చిందో ఆలోచన.

వెంటనే—

ఫోన్ దగ్గరకెళ్ళి అమెరికాలో సామంత్ దిగిన హోటల్కి ఫోన్ చేసింది. నంబర్ కలవలేదు.

అరగంట గడిచాక అరుదయిన అదృష్టంలా నంబర్ దొరికింది.

"హలో! కెన్ ఐ స్పీక్ టు మిస్టర్ సామంత్ ఫ్రమ్ ఇండియా. రూమ్ నెంబర్ వన్ వన్ త్రీ?" అడిగింది.

"సారీ మేడం! హి లెఫ్ట్ అమెరికా. జస్టు వన్ అవర్ బిఫోర్."

"పార్డన్?"

"ఈరోజు ఉదయమే ఆయన ఇండియా బయల్దేరారు."

"ఆర్యూ ష్యూర్?"

"ష్యూర్ మేడం!"

"ఇక్కడ వెకేట్‌వేసి మరో హోటల్లోకి షిఫ్టయారా?"

"నో మేడం! ఆయన్ని ఎయిర్‌పోర్ట్‌లో మా హోటల్ కారే దించింది. ఆయన ఢిల్లీలో ల్యాండ్ అవుతారు."

ఆమె చేతిలోని రిసీవర్ అప్రయత్నంగా జారి కిందపడింది.



శిలాప్రతిమలా నిలబడిపోయింది.

ఆమె కళ్ళల్లో శూన్యంతప్ప మరేమీ లేదు.

*   *   *   *

బొంబే—

మెరైన్ లైన్స్‌లోవున్న ఓ అపార్టుమెంట్‌లో—

సైలెన్సర్ బిగించి నల్లగా మెరుస్తున్న రివాల్వర్‌ని ఆప్యాయంగా ముద్దుపెట్టుకుని ఎదురుగా చూశాడు పార్కర్.

తలుపుమీద నెమ్మదిగా తట్టిన శబ్దం.

"యస్! కమిన్!" అన్నాడతను వెనక్కితిరిగి చూడకుండానే.

రెండుక్షణాల్లో అతని మెడచుట్టూ చేతులువేసి రఫ్‌గావున్న అతని చెంపలమీద తన పెదవులు అద్ది "గుడ్‌ఆఫ్టర్‌నూన్ బాస్" అంది ఓ పాతికేళ్ళ యువతి.

అతను వెనక్కి తిరగలేదు. రివాల్వర్ వేళ్ళమధ్య తిప్పుతూ—

"పనయిందా?" అన్నాడు.

ఆమె ముఖంలో కొత్త కాంతి, ఉత్సాహం ప్రవేశించాయి.

"నీ దగ్గర ఓడిపోయినా బయట నాకు ఓటమిలేదు గురూ" అంది అతని ఒడిలో కూర్చుని అతని మెడచుట్టూ రెండు చేతులూవేసి బంధిస్తూ.

"వెరీగుడ్! వాడికేం అనుమానం రాలేదుగా?" అన్నాడతను నవ్వుతూ.

"అనుమానమా?" అని—

విరగబడి నవ్విందామె. నవ్వి నవ్వి అలసిపోయి—

"నీకు తెలీదు గురూ! శ్రీహర్ష నాకు తెలీకుండా ఏ పనీ చేయడు. అతను ఎవరితో మాట్లాడేది, ఏం మాట్లాడేది, అతని మిత్రులెవరు, అఫ్‌కోర్స్! శత్రువులు ఎవరో నాకు బాగా తెలుసు. అలాంటిది నామీద అనుమానమా సిల్లీ..." అంది.

అతను లేచి మరో పెగ్‌పోసి ఆమెకిస్తూ అన్నాడు.

"ఎలా పంపించావ్?"

"సింపుల్. న్యూయార్క్‌లోని డాంటర్ ఏజన్సీకి ఈ రోజు

శ్రీహర్ష పబ్లిసిటీ మెటీరియల్ పంపిస్తున్నాడు. ఆ ప్యాకెట్ బరువు అరొం దల గ్రాములు. అందులో మన స్టఫ్...అంటే కిలో బరువున్న విగ్రహా న్నేమాత్రం అనుమానం రానివిధంగా ప్యాక్‌చేసి ఆ ప్యాకెట్ బరువు ఒక కిలో ఆరొందల గ్రాములుగామార్చి ఎయిర్‌పోర్టుకెళ్ళి విమానం న్యూయా ర్క్‌కి ఎగిరిపోయేంతవరకూ వుండి వస్తున్నాను. నూటికి నూరుపాళ్ళూ న్యూయార్క్ కస్టమ్స్‌వాళ్ళకి అనుమానంరాదు. ఒకవేళ వచ్చినా శ్రీహర్ష చిక్కుకుంటాడు... అంతా మన అదృష్టం...విష్ యు గుడ్‌లక్!" అంది.

ఆ వెంచర్ సక్సెస్ అయితే ఆమెకు ప్రమోషనిస్తానన్నాడు బాస్.

"నీకు మరో శుభవార్త బేబీ!" ఆమెను వదలకుండానే అన్నాడు.

"ఏమిటది?"

"సామంత్ అని ఓ కొత్తపిట్ట మన వలలో పడింది"

"ఈజిట్? ఎవరతను?"

"హైదరాబాద్‌లో ప్లాస్టిక్ ఇండస్ట్రీ వుందతనికి. సరిగ్గా ఈరోజు సాయంత్రం 5-45 నిమిషాలకి అమెరికానుంచి వస్తున్నాడు."

"అయితే?"

"అక్కడ మన ఏజంట్స్ డోరతీ-రిచర్డ్సులు వాళ్ళకి కావలసిన శిల్పాలూ, విగ్రహాల ఫోటోలు సామంత్‌ద్వారా ఈరోజు మనకి పంపిస్తున్నారు"

"ఫెంటాస్టిక్. అయితే మనకు కొత్త డీల్ దొరికిందన్నమాట!" అందామె అతన్ని అల్లుకుపోతూ.

"అవును. ఈరోజు 1-45 ఫ్లయిట్‌కి నేను ఢిల్లీ వెళ్ళి సామంత్‌ను కలవాలి" అన్నాడతను.

"అయితే ఈ వెంచర్‌తో బాస్ కోటీశ్వరుడవుతాడన్నమాట!"

"బాస్‌తో పాటు మనంకూడా బేబీ!"

"ఈ వెంచర్‌లో నా డ్యూటీ ఏముంటుంది?"

"ఎందుకులేదు? ఓ పెద్దభక్తురాలిగా మారి దేవాలయాల్నుంచి విగ్రహాలు సంగ్రహించి తేవాలి"



"ఐ...సీ..."

"వన్ మినిట్ బేబీ!" అంటూ ఆమెనుంచి తొలగి రెండు గ్లాసుల్లో మరో పెగ్‌నింపి గ్లాసు పైకెత్తి "అమెరికా నుంచి వస్తున్న మన కొత్త మిత్రుడి ఆరోగ్యం కోసం ఛీర్స్!" అన్నాడు.

సరిగ్గా అప్పుడే—

ఫ్లైట్‌లో వెనక్కివాలి కళ్ళు మూసుకుని అనుకున్నాడు సామంత్ "అమూల్యా యూ డర్టీ బిచ్!!"

వాస్తవం అని తాను నమ్మినది అసత్యమై సుందరస్వప్నం హఠాత్తుగా పీడకలగా పరిణతి చెందుతున్న సమయంలో మనిషికి కావల్సింది నిగ్రహం!

అది కోల్పోయినప్పుడు విచక్షణాజ్ఞానం నశించి ఆవేశంలో ఎంతటి దారుణానికయినా తనకు తెలీకుండానే ఒడిగడతాడు. ఐదు నిమిషాల్ క్రితం వరకూ ఆమె తన జీవితాన్ని పసిడిబాటమీద రత్నాల రథంగా ఊహించు కుంది.

ఐదు క్షణాల్లో—

ఎంతటి హాలాహలాన్ని విధి తనమీద కుమ్మరించిందో ఆలోచించు కున్న అమూల్య నిగ్రహం కోల్పోలేదు.

ఆమె మనస్సు ఏమూలనో కీడు శంకిస్తున్నా అంతరాత్మ రాజీ పడలేకపోతోంది. అందుకే ఆలోచిస్తోంది తీవ్రంగా.

చాలా తీవ్రంగా ఆలోచిస్తోంది.

సామంత్ తనకు సడెన్‌సర్‌ప్రైజ్ ఇవ్వడానికి అలా చేశాడేమో.

తాను తన ఊహల్లో తేలిపోతుంటే ఊహలునిజంచేస్తూ తనముందు సాక్షాత్కరించాలన్న చిలిపి ఊహేమో

విషాదం తర్వాత వచ్చే ఆనందం...అవును...అతని మనస్తత్వం అలాంటిదే! ముందు భయపెట్టి ఆ తర్వాత స్వర్గం చూపించడం...

కానీ ఎయిర్‌పోర్టులో ముందు తననే చూడాలని, తాము హనీ మూన్‌కెళ్ళిన ఆ హోటల్లోనే మరో వారంరోజులు ప్రపంచంతో సంబంధం లేకుండా గడపాలనీ రాశాడే!

ఇది అబద్ధమనుకోవడానికి అవకాశంలేదే!
ఆమె మనస్సు ఎటూ తేల్చుకోలేకపోతోంది.

గుప్పెడంత గుండెలో ఆకాశమంత ఆశల్ని నింపుకుని అభి
అయిన ఆమె నెగిటివ్‌గా ఆలోచించడానికి చాలా కష్టపడుతోంది.

చిరాగ్గా, బాధగాలేచి బాల్కనీలోకి వెళ్ళబోతుండగా అప్పుడు
చ్చాడు ఆమెకు.

ఢిల్లీలోవుంటున్న తన అన్నయ్య సురేంద్ర!

అంతే వెంటనే ఫోన్‌దగ్గరికెళ్ళి అతని ఆఫీసుకి డయల్ చేసి
సురేంద్ర లైన్‌లోకొచ్చాడు.

"హలో సిస్టర్. వన్‌మినిట్! హమ్మయ్య కుతుబ్‌మినార్ ప
లేదు"

"కుతుబ్‌మినార్ పడిపోవడమేమిటి?" ఆశ్చర్యంగా అంది అమూ

"అవును సిస్టర్! ఇంతవరకూ నీచేత్తో ఓ ఉత్తరంగానీ, నో
ఓ ఫోన్‌గాని చేయని నువ్వు హఠాత్తుగా నేను గుర్తొచ్చానంటే ఏదో
ద్రవం జరిగితీరుతుందన్న అనుమానంతో కుతుబ్‌మినార్‌ను చూశాను
పకాలున నవ్వుతూ అన్నాడతను.

ఆ జోక్‌ను ఎంజాయ్‌చేసే స్థితిలోలేని అమూల్య సీరియస్
అంది.

"అన్నయ్యా! నాకో హెల్ప్‌చేసి పెట్టాలి"

"చెప్పు సిస్టర్. కుతుబ్‌మినార్‌ని హైదరాబాదులో పెట్టమంటావా

"కాదు నువ్వు అర్జంటుగా ఎయిర్‌పోర్టుకెళ్ళాలి."

"ఎందుకు. కుతుబ్ మినార్ ఎయిర్‌పోర్ట్‌లో పెట్టాలా?"

"నువ్వా కుతుబ్‌మినార్ గొడవ మాట్లాడితే నేను ఫోన్ పెట్టే
నంతే!" కోపంగా అందామె.

"అంత పనిచేయకు. ఇదేదో కర్ఫ్యూకేసులా వుంది. చెప్పు సిస్ట
ఎయిర్‌పోర్టుకెళ్ళి ఏంచేయమంటావ్?"

"మీ బావగారు ఈరోజు ఉదయం అమెరికా నుంచి బయలుదే
రట"



"ఈజిట్ కంగ్రాచ్యులేషన్స్‌సిస్టర్. ఇంకేం బావగారున్యూయార్క్
నుంచి లిబర్టీ స్టాట్యూనే తెస్తానంటారు. అందుకే కుతుబ్‌మినార్ వద్దం
టున్నావ్?" ఆనందంగా అన్నాడతను.

"అదుగో మళ్ళీ..." చిరుకోపంతో అంది అమూల్య.

"సారీ! అవునూ ఇంతకీ నువు మాట్లాడుతూంది అమరావతినుంచా
ఢిల్లీనుంచా?" అనుమానంగా అడిగాడతను.

"అమరావతినుంచే ఎందుకు?"

"అదేవిటి? ఇన్ని యుగాలతర్వాత అమెరికానుంచి వస్తున్న భర్తను
రిసీవ్ చేసుకోడానికి రాకుండా అక్కడేం చేస్తున్నావ్ సిస్టర్?"

ఓ బాధాపీచిక ఆమె హృదయాన్ని మెలిపెట్టి వెళ్ళింది.

"అదంతా తర్వాత చెప్తాను ముందు నువ్వెళ్ళి ఆయన్ని రిసీవ్
చేసుకో. ఆయనొస్తే ఏవిషయం నాతోచెప్పు సరేనా?"

"అదికాదు సిస్టర్ ఏవిటిదంతా? ఇంగ్లీష్ డైరెక్టర్ హిచ్‌కాక్ సస్పె
న్స్‌లా వుంది. అసలు బావగారు వస్తుంటే నాకు నువ్వు ఫోన్ చేయడ
మేమిటి?"

"అదంతా తర్వాత చెప్తానన్నానుగదా? ముందు నేను చెప్పిన పని
చెయ్?"

"అలాగే ఇప్పుడే వెళతాను"

"నాకు ఫోన్‌చేయడం మర్చిపోవుగా?"

"కుతుబ్‌మినార్‌ని సైతం మర్చిపోతాగానీ నిన్నెలా మర్చిపోతాను
సిస్టర్" ఫక్కున నవ్వి ఫోన్ పెట్టేసింది అమూల్య.

ఆమెకిప్పుడు కొంచెం రిలీఫ్‌గావుంది. అలసటగా బెడ్‌మీద వాలి
పోయింది.

"పోస్ట్" అన్న కేకతో ఉలిక్కిపడి బాల్కనీలోకి ఒక్క పరుగున
వచ్చి చూసింది.

ఏదో ఇన్‌లాండ్ లెటర్ పనిమనిషికిచ్చి వెళ్ళిపోయాడతను.

నీరసంగా వచ్చి సోఫాలో కూర్చుని తలెత్తి చూసింది.

ఎదురుగా టేబుల్ మీద గోల్డ్ కలర్ ఫ్రేంలో బిగించబడ్డ ఫోటో సామంత్ నవ్వుతున్నాడు.

అప్పుడు దుఃఖం వెల్లువలా ఆమెను చుట్టేసినప్పుడు చేతుల్లో ము దాచుకుని వెక్కిపడుతూ అందామె-

"తెలియక నీ మనస్సును నొప్పిస్తే నన్ను క్షమించవూ!"

* * * *

పాలం ఎయిర్‌పోర్ట్ ముందు కారుదిగి లోపలికి వెళ్ళారు సురేంద్ర సునీత. సురేంద్ర ఎంక్వయిరీ కెళ్ళి కనుక్కున్నాడు. మరో పది ని షాల్లో ఫ్లయిట్ ల్యాండ్ అవుతోందని చెప్పారు.

క్యాంటిన్‌లో కాఫీ తాగుతూ-

"పాపం... సామంత్. నెలరోజులు హాయిగా అమెరికాలో వు ఇక కర్ఫ్యూలూ వన్ పార్టీ ఫోర్లూ అనుభవించడానికి అమాయక ఇండియా వచ్చేస్తున్నాడు. అతని భవిష్యత్తు తల్చుకుంటే జాలేస్తోంది. ప్చ్..." అన్నాడు.

"మరీ వెధవ్వాగుడు మానకపోతే నేను విడాకులిచ్చేస్తానుజాగ్ర సీరియస్‌గా అంది సునీత.

గభాల్న ఆమె చేయి పట్టుకుని ఆనందంగా అన్నాడు సురేంద్ర

"అబ్బ! నీ విడాకుల రహస్యం ఇంత కాలానికి చెప్పావ్ సునీ ఇక చూడు. నేను మామూలు వాగుడు వాగను. ఎప్పుడూ వెధవ్వా ట్రింగ్, ట్రింగ్."

"షటప్" కోపంగా కసిరింది.

"త్వరగా విడాకులకు అప్లయి చేసి నాకు దాస విమోచన ప్ర దించు దేవీ" విషాదంగా అన్నాడు.

"అలాగయితే చచ్చినా విడాకులు తీసుకోను" ఆవేశంగా అం

"ఏం? అంత పాపం నేనేం చేశానని?" తానూ ఆవేశపడిపో అన్నాడు.

"ఎక్స్‌క్యూజ్ మీ..."

తల తిప్పి చూశాడు సురేంద్ర.



మాసిన గడ్డం, పెరిగిన జుట్టు, దిగులు కళ్ళతో నిలబడి నీరసంగా, విషాదంగా వున్న ఓ నలభై ఏళ్ళ వ్యక్తి చిన్నగా నవ్వి సురేంద్ర భుజం మీద చెయ్యేసి అన్నాడు.

"ఈ దేశంలో మొగుళ్ళ బ్రతుకులింతే గురూ. విడాకులనే అపూర్వమైన వరం అందరికీ అందుబాటులో వుండదు. హూ! అందుకే మగాడిగా పుట్టేకన్నా అడవిలో మాన్లా పుట్టడం బెటర్ బ్రదర్... నీకు నా హృదయపూర్వక సానుభూతి వస్తాను బాస్."

అతన్ని కౌగిలించుకుని భోరున ఏడుద్దామనుకున్న సురేంద్ర కోరిక ఫ్లయిట్ వస్తోందన్న ఎనౌన్స్‌మెంట్‌తో తీరక- హడావుడిగా లేచి నిలబడ్డాడు.

ఇద్దరూ క్యాంటిన్ నుంచి బయటికొస్తుండగా అన్నాడు సురేంద్ర.

"నీ దగ్గర నల్ల రిబ్బన్ ముక్కేదైనా వుందా భార్యామణీ?"

"ఎందుకు?" ముఖం చిట్లించి అంది సునీత.

"ఏం లేదు, నా చొక్కాకది తగిలించుకుని సామంత్‌కి నా సానుభూతి తెలియజేద్దామని..."

"ప్లీజ్ షటప్!" కోపాన్ని నిగ్రహించుకుంటూ అందామె.

ఫ్లయిట్ పెద్ద శబ్దంతో ల్యాండ్ అయింది.

ఒక్కొక్కరే దిగుతూ, తమ కోసం వచ్చిన బంధువుల్ని, మిత్రుల్ని చూసి ఆనందంగా చేతులూపుతున్నారు.

అప్పుడు దిగాడు——

స్నఫ్ కలర్ సూట్‌లో, నల్లటి టై కట్టుకుని, హుందాగా సామంత్ దగ్గరకొచ్చిన తర్వాత-

ఎయిర్ ఇండియా మహారాజులా తలవంచి అన్నాడు సురేంద్ర.

"వెల్‌కం టు ఇండియా బావగారూ."

సామంత్ పెదవులు నవ్వాయి.

అతని ముఖం సీరియస్‌గా వుంది.

"బావున్నారా అన్నయ్యా?" సునీత అడిగింది.

జవాబుగా చిన్నగా నవ్వాడు సామంత్.

"ఫర్వాలేదు బావగారూ, మా చెల్లాయి లేదుగా- పెద్దగా నష్ట
ప్రమాదమేం లేదు" అన్నాడు సురేంద్ర.

అతని మాటలు పట్టించుకోకుండా ముభావంగా అడిగా
సామంత్.

"నేనొస్తున్నట్టు మీకెలా తెలిసింది?

అతని సీరియస్‌నెస్‌ని పట్టించుకోకుండా పకాల్న నవ్వి-

"భలేవారే బావగారూ... సి.బి.ఐ. సి.ఐ.ఎ.— కె.జి.బి.ల
మించిన గూఢచారి వ్యవస్థ ఈ దేశంలో భార్యలకుంది. మొగుడెక్క
డున్నా, ఏం చేస్తున్నా వాడికి తెలిసిపోతుంది. అందుకే మా అమూ
ఫోన్ చేసి, ఈ రోజు మీరొస్తున్నారు... రిసీవ్ చేసుకోమని చెప్పింది"

అమూల్య!

ఆ పేరు వినగానే ఉప్పొంగిన ఆవేశాన్ని నిగ్రహించుకుంటూ,
ఎవరికోసమో వెదుకుతున్నట్టు దిక్కులు చూడసాగాడు.

అప్పుడనుకున్నాడు సురేంద్ర.

"సమ్‌థింగ్ రాంగ్ విత్ హిమ్."

"రండి వెళ్దాం" అని సామంత్‌తో అని- సురేంద్రవేపు తిరిగి-

"మీరెళ్ళి లగేజ్ తీసుకురండి" అంది సునీత.

"అక్కర్లేదు!" సీరియస్‌గా అన్నాడు సామంత్.

భార్యాభర్తలిద్దరూ ఆశ్చర్యపోయారతన్ని చూసి.

వెంటనే తనను తాను నిగ్రహించుకుని ముభావంగా నవ్వుతూ
అన్నాడు సామంత్.

"ఏం లేదు. నేను అర్జంటుగా బొంబే వెళ్ళాలి. అందుకే వీలు
పడదు. సారీ!"

"పోనీ... ఓ గంటసేపు రెస్ట్ తీసుకుని వెళుదురుగాని రండి"
అన్నాడు సురేంద్ర.

"నో. బలవంత పెట్టకండి ప్లీజ్. ఇంకోసారి తప్పకుండా వస్తాను"

"వస్తానంటున్నారు. మా సిస్టర్‌ని తీసుకురారా ఏమిటి కర్మ!"
నవ్వుతూ అన్నాడు సురేంద్ర. అతని మాటల్ని విననట్టే-



"బొంబే ఫ్లయిట్ ఎన్ని గంటలకో కనుక్కుంటాను" అంటూ ఎంక్వయిరీ వేపు వెళుతున్న అతన్ని చూస్తూ నిలబడ్డారు సురేంద్ర, సునీత.

ఎంక్వయిరీ పక్కనే ఓ స్తంభానికానుకుని రెండు చేతులూ కట్టుకుని సిగార్ కాలుస్తూ- పింక్ కలర్ షర్ట్‌ని బ్లాక్ ప్యాంట్‌లో టక్ చేసి జనాన్ని చూస్తున్న అతన్ని చూసి సామంత్ అతని దగ్గరకెళ్ళాడు.

అతని జేబుమీద 'పి' అన్న అక్షరం ఎంబ్రాయిడరీ చేసివుండటం చూసి "మిస్టర్ పార్కర్?" అన్నాడు.

చిన్నగా నవ్వుతూ చేయి కలిపాడు పార్కర్.

సామంత్ కోటు జేబులోంచి కవర్ తీసి అతనికిస్తూ-

"మిస్ డోరతి మీకివ్వమంది!" అన్నాడు.

"థాంక్యూ మిస్టర్ సామంత్! థాంక్సెలాట్"

నిర్లక్ష్యంగా ఆ కవర్ని ప్యాంట్ జేబులో పెట్టుకుని సామంత్‌ని చూసి నవ్వి—

"సీయూ... జంటిల్మన్... థాంక్స్ ఎగైన్" చేయి మరోసారి కలిపి జనంలో కలిసిపోయాడు పార్కర్.

ఎంక్వయిరీలో ఫ్లయిట్ విషయం కనుక్కుని వెనక్కి తిరిగి చూశాడు సామంత్. సునీత, సురేంద్రలు తననే చూస్తుండడంతో నెమ్మదిగా వెనక్కొచ్చి సురేంద్ర భుజంమీద చెయ్యేసి—

"సారీ సురేంద్రా! ఈసారి తప్పకుండా వస్తాను. ప్లీజ్ డోంట్ థింక్ అదర్‌వైజ్" అన్నాడు సామంత్.

"ఇట్సాల్ రైట్. మీ బొంబే ఫ్లయిట్ ఎప్పుడు?" అడిగాడు సురేంద్ర.

"ఇంకా రెండుగంటలు టైముంది. ఇక్కడే ఏదయినా హోటల్లో రిలాక్సవుతాను. మళ్ళీ మీ యింటికి రావడమంటే వెళ్ళడానికీ, రావడానికీ టైం సరిపోదు. ఈ కొంచెంసేపటి కోసం మిమ్మల్ని ఇబ్బంది పెట్టటం నాకిష్టంలేదు" అన్నాడు సామంత్.

సురేంద్ర నవ్వుతూ—

"ఇబ్బంది, కష్టంలాంటి మాటలు చెప్పి తప్పించుకోవాలనుకు న్నారు. వెళ్ళండి బావగారూ! మీరు బాంబే పేరుతో హైదరాబాద్ వె అక్కడ్నుంచి అమూల్య దగ్గరికి వెళుతున్నారని ఊహించలేని వె వెధవను కాదు నేను. అందుకే బలవంతం చేయడంలేదు. తెలుసా?"

చిన్నగా నవ్వి అతని భుజంమీద తట్టి సునీతవేపు చూసి స లగేజ్ కోసం వెళ్ళిపోయాడు సామంత్.

కారెక్కి స్టార్ట్‌చేస్తూ అనుకున్నాడు సురేంద్ర.

"మే గాడ్ బ్లెస్ యు మై సిస్టర్!"

* * * *

సాయంత్రం ఐదుగంటలు...

బాంబే జాలీమేకర్స్ కాంప్లెక్స్‌లో—

అయిదుగంటలకే బయటి కెళ్ళిపోతున్న 'బాస్'ని ఆశ్చర్యంగా చూస్తుండిపోయారు స్టాఫంతా.

సెల్ఫ్ డ్రయివింగ్‌తో బయల్దేరిన శ్రీహర్ష గమ్యం లేకుండా బాంబే వీధులన్నీ తిరిగాడు.

ఆఫీసులనుంచి ఉద్యోగస్తులు, ఫ్యాక్టరీలనుంచి కార్మికులు అంతా హడావుడిగా తమ యిళ్ళకు వెళ్ళిపోతున్నారు.

కొందరి చేతుల్లో పూలు, స్వీట్స్.

తమవాళ్ళను చూసుకోవాలన్న తపనతో హడావుడిగా వెళుతు అతని హృదయం బాధగా మూలిగింది.

తన యిల్లు-తనవాళ్ళు!

రెండూ లేవు తనకి.

మెషిన్‌లా పనిచేస్తూ కేవలం రోబోట్‌లా బ్రతుకుతున్నాడు, సంపాదిస్తున్నాడు.

ఎవరికోసం?

జవాబులేని ప్రశ్న. ఇలాంటి ప్రశ్నలు అప్పుడప్పుడూ అతని మనస్సులో ప్రవేశించి అతన్ని బాధిస్తుంటాయి. కేవలం తనకోసం బ్రతు



కుతూ, తనకోసం సంపాదిస్తూ, తనకోసమే ఊపిరి పీలుస్తూ, చివరకు తనకోసమే చస్తూ...

సృష్టిలోని ప్రతి జీవీ—

తనకంటూ కొంతమందిని ఏర్పరచుకొని, తనవాళ్ళను చేసుకుని, వారికోసం బ్రతుకుతూ తమ ఉనికికో అర్థం ఏర్పరుచుకుంటుంది. జుహూ ఏరియాలోకి ప్రవేశించింది అతని మెర్సిడెస్ బెంజ్. అక్కడ అత్యంత ఆధునికంగా, ఆకర్షణీయంగా వున్న ఓ భవనం ముందు కారాపాడు శ్రీహర్ష.

వాచ్‌మెన్ గేటు తీశాడు.

కారు పోర్టికోలో ఆపి-వెళ్ళి డోర్ బెల్ నొక్కాడు.

తలుపులు తెరుచుకున్నాయి.

రోజూలా యాభైయేళ్ళ నాయర్‌కి బదులు చకిత!

నెత్తురులా ఎర్రగా వుండి బంగారుతీగెలతో ఎంబ్రాయిడరీ చేసిన చీరమీద ఎర్రటి స్లీవ్‌లెస్ బ్లౌజ్‌తో—

గ్రీకు శిల్పంలా వున్న ఆమెని చూసి షాక్ అయ్యాడు.

"హలో! గుడీవినింగ్!" అందామె.

జీన్స్, స్కర్ట్స్, మాక్సీలతో ఎప్పుడూ ఆధునికంగా వుండే చకిత చీరలో కొత్తగా ఆకర్షణీయంగా కనిపించిందతనికి.

"నువ్వెప్పుడొచ్చావ్?" అడిగాడతను లోపలికొస్తూ.

"నా సిక్స్త్ సెన్స్ నన్నెప్పుడూ మోసం చేయలేదు హర్షా. ఈరోజు ఎందుకో యింటిదగ్గర నీ దర్శనభాగ్యం కలుగుతుందనిపించింది. అందుకే నాలుగు గంటలుగా తపస్సు చేస్తుంటే యిప్పటికి సాక్షాత్కరించావ్."

ఎప్పటిలా ఆమె మాటలు అతనికి విసుగనిపించలేదు. చుక్క నీరు కూడా దొరక్క ఎడారిలో దాహంతో చావుబతుకుల మధ్య పోరాడుతున్న బాటసారికి మురికి నీళ్ళయినా అమృతంలా కనిపిస్తాయి, అనిపిస్తాయి.

"నాయర్ లేడా?" సోఫాలో కూర్చుంటూ.

"లేదు. సినిమాకి పంపించాను" అంటూ అతనికి అతి దగ్గర దాదాపు మీద కూర్చున్నట్టు కూర్చుంది చకిత.

"నాయర్ లేకపోతే నాకేం కావాలో ఎవరు చూస్తారు?" నవ్వుతూ అన్నాడు.

"ఇప్పుడు నీకేం కావాలో నాకు తెలీదనుకున్నావా?"

అని కిచెన్‌లోకెళ్ళి యాపిల్ జ్యూస్ తెచ్చి యిచ్చింది.

గ్లాసందుకుంటూ—

"మరి నీకు?" అన్నాడు.

పకాలున నవ్వింది చకిత. ఆశ్చర్యంగా చూశాడతను.

"గమ్మత్తేమిటో తెలుసా గురూ? ఇంతకాలం నేనిస్తే తీసుకు వాళ్ళేగానీ నాకేం కావాలో అడిగినవాళ్ళు లేరు. అలా అడిగిన మొదటి మగాడివి నువ్వు. అందుకే...అందుకే గురూ...నువ్వంటే నాకు ప్రాణం" ఆమె కళ్ళలో మెరుస్తున్న నీటితెర.

అతిగా నవ్వడంవల్ల ఏర్పడిందో, లేక గుండెల్లో గూడుకట్టుకున్న బాధ మాటలుగా మారడంవల్ల ఏర్పడిందో అర్థంగాలేదతనికి.

జ్యూస్ తాగి గ్లాస్ టీపాయ్‌మీద పెట్టి పైప్ వెలిగించాడు.

"ఈరోజు డిన్నర్‌లోకి ఏం చేయమంటావ్?"

అతని పక్కనే కూర్చుని అతని జుట్టు నిమురుతూ అడిగింది చకిత.

"వాట్! నీకు వంట చేయడం వచ్చా?" ఆశ్చర్యంగా అడిగాడు శ్రీహర్ష.

"వంటేకాదు గురూ! అంట్లు తోమగలను. బట్టలుతకగలను. మొగుడికి కాళ్ళుపట్టి శయనేషు రంభనుకూడా కాగలను. యునో!"

"అంత పనిమాత్రం చేయకు" నవ్వుతూ అన్నాడతను.

"ఏం చేయకూడదా హర్షా? ఎందుకు? ఎందుకు నాసుంచి దూరంగా పారిపోవాలని ప్రయత్నిస్తావ్? విధిచేత విసిరివేయబడి ఎవరికీ ఏమీ కాకుండా, ఏకాంతంలో ధ్యేయం లేకుండా తపస్సు చేస్తున్న నిర్భాగ్యులం



బాస్ మనిద్దరం. ఒక్కసారి ఆలోచించు. ఎవరికోసం బ్రతుకుతున్నావ్ హర్షా నువ్వు?"

ఉలిక్కిపడ్డాడతను.

సూటిగా అతని గుండెల్ని తాకింది ఆమె ప్రశ్న.

మెత్తగా నవ్వింది చకిత.

ఒకప్పుడు ఆ నవ్వు కోటానుకోట్ల వినియోగదారుల్ని వెర్రెత్తించి వ్యాపారస్తులకి కోట్ల లాభాల్ని గడించి పెట్టింది.

బాధగా నవ్వుకున్నాడు శ్రీహర్ష.

"చెప్పలేవు కదూ! సమాధానం నీ దగ్గర లేదని నాకు తెలుసు. వద్దు గురూ! ఇంకెంతకాలం గమ్యం లేకుండా పరుగెత్తుతావ్? నా మాట విని..."

ఏమిటి చకితా నువ్వనేది?"

"డబ్బున్నవాడు జీవితమనుకుంటే, లేనివాడు బ్రతుకనుకుంటాడు. అలాంటప్పుడు నీ జీవితాన్ని గురించి ఒక్క క్షణంకూడా ఆలోచించవేం నువ్వు?"

"పాఠాలు చెప్పడానికొచ్చావా?" అన్నాడు పైప్‌లోంచి యాష్‌ని యాష్‌ట్రేలో విదుల్చుతూ.

"అవును. తప్పా?"

అతని పెదవుల్ని తన పెదవులతో మూసి అడిగింది.

ఓ విచిత్రమైన అనుభూతికి గురయ్యాడతను.

ఆకాశం నుంచి రాలిపడుతున్న వానచినుకును నోటితో అందుకోవాలని ప్రయత్నిస్తోన్న చిన్నపిల్లవాడు అనుభవించే థ్రిల్‌లాంటిది అది.

"ఇలా చూడు."

తలెత్తి చూశాడు. చకిత చేతిలో పాతికేళ్ళ అందమైన యువతి ఫోటో.

"ఎవరు? మోడలా?"

"మోడలేగానీ అందరికీగాదు. నీ ఒక్కడికే! అదీ స్టూడియోలో

కాదు. నీ ఇంట్లో, నీ గదిలో నీకు మోడల్‌గా వుంటుంది" నవ్వుతూ అం
చకిత.

"వాడూయూ మీన్?"

"అవును గురూ! ఈ అమ్మాయి పేరు మాయా చటర్జీ! అని
చటర్జీ ఇండస్ట్రీలో పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్. అతని కంపెనీ ప్రోడ
నువ్వు తీసుకుంటే ఈమె నీకు మోడల్ అవుతుంది. ప్యూర్‌లీ పర్స
మోడల్"

కన్నుకొట్టి చిలిపిగా నవ్వి అంది.

"చకితా!" విసుగ్గా అన్నాడు శ్రీహర్ష.

ఆమె మనసు చివుక్కుమంది.

అలాంటి వ్యవహారాలు అతనికిష్టంలేదని ఆమెకు తెలుసు.
తప్పదు. ప్రేమ భిక్ష ఆర్థించడానికొచ్చి 'సింప్'లా ప్రవర్తించాల్సి
న్నందుకు తనమీద తనకే అసహ్యంవేసిందామెకు.

"నీకుతెలుసు నాకిలాంటివి నచ్చవని" లేచినిల్చుని అన్నాడు.

"నాకు తెలుసు నేస్తం. బాగాతెలుసు. నీ సన్నిధే స్వర్గంగా
స్రవంతిగా వుంది. తెల్లని సూర్యకాంతి పడిన పాలరాతి గచ్చులా
హృదయం ప్రతిఫలించాలని భిక్షపాత్ర పట్టుకుని ప్రేమార్థినై నీ ద
కొస్తే ఏంచేయను? కాలం కసితో నన్నీపనికి పురికొల్పింది" ఆమె గుం
లోని మాటలు గొంతుదాటి రాలేదు.

తలవంచుకుని నెమ్మదిగా అంది.

"క్షమించు గురూ!"

అతను మాట్లాడలేదు.

నెమ్మదిగా నడుచుకుంటూ బాల్కనీలోకి వెళ్ళాడు.

నీలిసముద్రం అందంగా గంభీరంగా కనిపిస్తోంది.

భుజంమీద చేయిపడితే తల తిప్పిచూశాడు. చకిత నవ్వులో

"ఏ నేల పగుళ్ళలో ఏ గుండె లోయలలో
ఏ కారడవులలో ఎండుకీ బెంగ నీలో నాలో
దేనికోసమో తెలీని అన్వేషణ



అదృశ్య జీవిత శాఖలపైన పువ్వులవలేని మొగ్గల సంభాషణ-
అయినా నడుస్తున్నాను
దట్టమయిన మంచుపడిన చీకట్లో అలాగే వెదుక్కుంటున్నాను
నన్ను నేను నాలో నీలో గతంలో
మనని మనం పోగొట్టుకున్న మహాలయ అమావాస్య
ప్రతి ఉగాదికి మెరుస్తూ పిలుస్తోంది ఆశావేశ్య"

అతను ఆశ్చర్యంగా చూస్తున్నాడామెను.

కళ్ళలో తిరుగుతున్న నీటిబుడుల్ని చప్పున తుడిచేసుకునిపక్కున
నవ్విందామె.

"చకితా! అది తిలక్ కవిత్వంకదూ" ఆశ్చర్యానందాలతో ఆమె
భుజాలు పట్టుకుని కుదుపుతూ అడిగాడు.

"అవును గురూ! మనసు బాలేనప్పుడు తిలక్, కృష్ణశాస్త్రి నా
మనోవైద్యులు" అంది నవ్వుతూ.

"మై గుడ్‌నెస్? నాకెప్పుడూ చెప్పలేదే ఈ విషయం?"

ఆమెలో కొత్త చకితను చూస్తున్నాడతను.

"కొన్ని విషయాలు చెప్పకపోతేనే అందంగావుంటాయి హర్షా!"
అతని భుజంమీద తలవాల్చి కళ్ళు మూసుకుందామె.

ఆ సాయంత్రం—

సముద్రం మీదనుంచి వస్తున్న చల్లనిగాలిలో సముద్రంలోకి ఇంకి
పోతున్న సూరీణ్ని చూస్తూ-

ఆమెతో అలా నిల్చోవడం అతనికి చాలా హాయిగావుంది.

ఐదు నిమిషాలపాటు ఎవరూ మాట్లాడలేదు.

నిశ్శబ్దాన్ని మించిన అద్భుతమైన సంభాషణ ఏముంది?

"చకితా!" మెల్లగా పిలిచాడతను.

కళ్ళు మూసుకుని ఏవో స్వప్నలోకాల్లో విహరిస్తున్న చకిత—

"ఊఁ..." అంది.

"లోపలికెళ్దాం పద..."

అతని భుజంమీదనుంచి తలతీసి అతన్నిచూసి నవ్వి—

"ఓ విషయం అడుగుతాను చెప్పుగురూ" అంది.

"అడుగు"

"పసిపిల్లలకు ఉచితంగా లభించేది యువతీ యువకులు దొంగి… చేదీ వృద్ధులు కొనుక్కొనేదీ ఏవిటది?"

"డబ్బు!" ఠక్కున చెప్పాడు హర్ష.

పకాలున నవ్వి —"మొత్తానికి డబ్బు మనిషివని పించుకున్నావ్" అంది.

"మరి?"

అతని పెదవుల మీద తన పెదవులు అద్ది—

"ఇది!" అందామె.

చిన్నగా నవ్వాడతను.

"చెప్పుగురూ! డిన్నర్కేం చేయమంటావ్?" అంది.

"నీకెందుకు శ్రమ? నాయర్ వస్తాడు" అన్నాడతను.

ఆమె పక్కుననవ్వి అంది "నీలాంటివాడే ఒకడు పెళ్ళాంమీద ప్రేమెక్కువై "నువ్వెందుకు బాధపడతావ్ ప్రియా! నీకు బదులు నీ చెల్లెల్ని పిల్లల్ని కనమను" అన్నాడట.

పకాల్న నవ్వాడతను.

"చెప్పుగురూ! వంట ఏం చేయమంటావ్?"

"కవిత్వం వండు చకేతా!"

"కవిత్వం వడ్డించడమేగానీ వండడం మనవల్ల కాదు బాస్" అతని ముక్కు పిండుతూ అంది.

"అలాగే వంట ఏంచేయాలో చెప్పడం కూడా మనవల్లకాదు" అన్నాడతను ఆమె చెవి పిండుతూ.

"అంటే నీకేంకావాలో నీకేది ఇష్టమో...నీకేతెలీదా"

"మనకు తెలియాల్సిన అవసరం ఏముంది? అయినా నాయర్కి తెలుసుగా?"

"హర్షా!" చెప్పలేనంత ఆశ్చర్యంతో అందామె.

"నాయర్ ఏది వండిపెడితే అది తింటావా?"



"అవును. అందులో అంత ఆశ్చర్యపడాల్సిందేముంది?" అన్నాడతను. కోట్ల ఆస్తికి అధిపతై—

నూట యాభైమంది ఉద్యోగుల జీవితాలకు ఆలంబనమై—ఎడ్వర్టయిజింగ్ ప్రపంచంలో మకుటంలేని మహారాజుగా తిరుగులేని శక్తిగా—మహోన్నతమైన వ్యక్తిగా సమాజంలో పేరు ప్రతిష్ఠలున్న అతను... ఆమెకు ఆ క్షణంలో—

ఆకలితో అలమటించిపోతూ ఎండిపోయిన కడుపుతో, చిరిగిన నిక్కరేసుకుని చేతిలో చిల్లులుపడిన గిన్నె పట్టుకుని—

"అమ్మా!" అని జాలిగా, ఆర్తిగా అరుస్తున్న పదేళ్ళ పిల్లవాడిలా కనిపించాడు. ఆమె మనస్సులో ఏదో చిన్న కదలిక—

ఆమె అంతరంగంలో చిన్నకుదుపు—

క్షణాల్లో అది ఉప్పెనై, భూకంపమై, ప్రళయమై, భరించలేని ఓ భావోద్వేగంతో మెల్లగా వెళ్ళి అతని శిరస్సును తన హృదయానికి హత్తుకుని ఘోషిస్తున్న అంతరంగం పలికినట్టు పరికించినట్టు

ఆర్తిగా—

జాలిగా—

జన్మజన్మల అనుబంధమే తానై—

యుగయుగాల ప్రియబాంధవే తానై

కలవరిస్తున్నట్టు— పలవరిస్తున్నట్టు అంది.

"హ..ర్షా.."

అతనికి ఆమె స్పర్శలో సేదతీరుతున్నట్టుగా హాయిగావుంది.

నిండు వేసవిలో నీడలేక తిరుగుతున్న పాంథుడికి వటవృక్షపు ఛాయలో నిలబడినట్టు—

అమృతంతో గొంతు తడిసి, హృదయంనిండి, మనస్సు పలకరిస్తున్నట్టు గొప్ప రిలీఫ్ ఫీలవసాగాడు.

ఆమె అతన్ని ఆప్యాయంగా కౌగలించుకుంది. అతనిచేతులు జారిపోతున్న పెన్నిధిని పట్టుకున్నట్టు ఆర్తిగా ఆమెను చుట్టేస్తున్నాయ్.

ఆమె పెదవులు అతని పెదవులతో ముడిపడి విడిపోయాయి. ఆమె చేతులు అతని తల నిమురుతూ.

అతనిచేతులు ఆమెను తనివితీరా స్పర్శిస్తూ.

ఒకరికోసం ఒకరయినట్టు-

జీవితంలో తాము కోల్పోయిన దేవిటో తెలుసుకున్న జ్ఞానుల్లా

తపస్సునుంచి ఉషస్సుకు పయనించే పథికుల్లా

ఒకరిలో ఒకరు లీనమయి-ఒక్క ఆత్మగా-ఒక్క శరీరంగా మారాలన్న తపనతో-తాదాత్మ్యం చెందాలని ప్రయత్నిస్తున్నప్పుడు అప్పుడు మోగింది ఫోన్.

ఉలిక్కిపడి చూశాడు శ్రీహర్ష.

ఒక్కక్షణం తానెక్కడుందీ, ఏమయిందీ అర్థంకాలేదతనికి.

స్పందింపజేసిన అనుభూతి ఖరీదు ఒక్క క్షణమయితే-

అది కోల్పోయినప్పుడు—మనిషి చెల్లించే మూల్యం ఓ జీవితకాలం కావొచ్చు.

ఫోన్‌వేపు నడుస్తున్న అతన్ని విభ్రాంతిగా చూసిందామె.

చేతికందబోయిన మధుపాత్ర జారి ముక్కలయినట్టు బాధగా అంది. "హర్షా!"

అతను ఆమెవేపుచూసి నవ్వాడు.

తన లిమిట్స్‌ని గుర్తుచేసే ఆ నవ్వుని వెంటనే గుర్తుపట్టిందామె. మరుక్షణం ఆమె ఆ ఇంటిని దాటి రోడ్డుమీదికొచ్చింది.

"హలో" అన్నాడు శ్రీహర్ష.

"ఈజిట్ బొమ్మ యాడ్స్ శ్రీహర్ష?"

"యస్...మీరెవరు?"

"క్షమించండి. నాకు మీరో సహాయం చేయాలి."

"చెప్పండి"

"మనిషి జీవితంలో బ్రహ్మాండమయిన షాక్ తినేదెప్పుడు?"

"సారీ-రాంగ్‌నంబర్. పిచ్చాసుపత్రికి ఫోన్ చేయండి"

"ఆగండిసార్ ప్లీజ్."



"వాట్స్ ద హెల్ యు ఆర్ టాకింగ్" కోపంగా అడిగాడు శ్రీహర్ష.

"లేదుసార్—చెప్పండి. ఎప్పుడు షాక్ తింటారు?"

"సీ మిష్టర్. నీకు పని లేకపోతే ఇలాంటి ప్రశ్నలకు జవాబులిచ్చే చాలామంది అడ్రెస్‌లు టెలిఫోన్ డిపార్ట్‌మెంట్‌ను అడుగు చెపుతారు. ప్లీజ్ డోంట్ వేస్టు మై టైం" చిరాగ్గా అన్నాడతను.

"సారీసర్. ఢిల్లీ నుంచి ఫోన్ చేసేవాళ్ళకు బాంబేవాళ్ళ అడ్రెస్‌లు ఇస్తారంటారా?"

"వ్వాట్? మీరు ఢిల్లీనుంచి ఫోన్‌చేస్తున్నారా?" ఆశ్చర్యంగా అడిగాడు.

"అవున్సార్. నా పేరు సామంత్..."

ఒకే ఒక్కక్షణం నిశ్శబ్దం తర్వాత-

"సామంత్-వాటె ప్లెజెంట్ సర్‌ప్రైజ్. నిజంగా నువ్వేరా ఇడియట్?" అరిచాడు శ్రీహర్ష.

"యస్ మై ఫ్రెండ్...నేనే"

"అమెరికానుంచి ఎప్పుడొచ్చావ్? ఒక్కడివే వెళ్ళావా? ఫామిలీతోనా? ఢిల్లీనుంచి ఫోన్ చేయడమేవిట్రా...అసలు..."

"అన్ని ప్రశ్నలూ ఒక్కసారి వేస్తే జవాబివ్వడం నా వల్ల కాదు. అన్ని విషయాలూ రేపు చెపుతాను. రేపు నువ్వు ఫ్రీగా వుంటావా?"

"నువ్వొస్తానంటే-రేపేంటి మై ఫ్రెండ్ —లైఫంతా ఖాళీగానే వుంటాను."

"అక్కర్లేదు. రేపొక్కరోజు నాకు స్పేర్‌చెయ్ చాలు. నీతో ఓ ముఖ్యమయిన విషయం మాట్లాడాలి."

"ఏవిట్రా అది?"

"రేపు చెపుతాను. నా జీవిత సమస్యది. అంచేత తప్పకుండా నాతో గడపాలి."

"ష్యూర్. ఎన్నిగంటలకొస్తున్నావ్? ఢిల్లీ మార్నింగ్ ఫ్లయిట్

ఎనిమిదిన్నరకనుకుంటా. అయితే నేనేవచ్చి రిసీవ్ చేసుకుంటాను. అ
మయినా ఓ పదినిమిషాలు వెయిట్ చెయ్యి."

"థాంక్యూ. మర్చిపోకు."

"నో...నో...నువ్వే మర్చిపోకు" అన్నాడు శ్రీహర్ష.

సామంత్ నవ్వి—

"ఉంటారా...థాంక్యూ" అన్నాడు.

ఫోన్ పెట్టేసి పైప్ వెలిగించుకుని బాల్కనీలోకొచ్చి చీకట్లోనల్ల
గర్జిస్తున్న సముద్రాన్ని చూస్తూ అనుకున్నాడు శ్రీహర్ష.

"శ్రీమంతుడివి! నీకు సమస్యలేమిటిరా సామంత్!"

రాత్రి తొమ్మిదయింది.

డ్రాయింగ్ రూమ్‌లో కూర్చుని తల్లిదండ్రుల బలవంతంమీద టీ
యోలో శాంతారాం 'స్త్రీ' చూస్తోంది అమూల్య. తల్లి ఎప్పట్నుం
ఆ సినిమా చూడాలని పట్టుపడితే ఆ రోజు క్యాసెట్ తెచ్చాడు తండ్రి
తనకి ఇంటరెస్టు లేదని చెప్పినా కాస్త రిలీఫ్‌గా వుంటుంది చూడమని బ
వంతం చేశాడు తండ్రి.

అన్యమనస్కంగా చూస్తోంది అమూల్య.

దుష్యంతుడు శకుంతలకు ఉంగరం తొడిగి ప్రమాణం చేస్తు
న్నాడు. చప్పున ఆ రోజు ఫ్లయిట్‌లో సామంత్ అన్నమాటలు గుర్తొచ్చా
యామెకు.

"పూర్వజన్మలో నేను దుష్యంతుడిని—నువ్వు శకుంతలవట!"

"అయితే ఉంగరం జాగ్రత్తగా చూసుకుంటాను.

ఆమె హృదయం బాధగా మూలిగింది.

ఎన్ని ఆశలు, ఎన్ని భాష్యాలు, ఎన్ని భావాలు?

ఏవీ ఏమయిపోయాయి?

ఏ పెనుగాలి సవ్వడికి భయపడి పారిపోయాయి?

ఏ విధి రాకాసి ఆ తీయని స్వప్నాల్ని శకలాలుగా మిగుల్చు
తోంది.

ఏమయిపోయాయి నేస్తం.



ఇది నీ అల్లరి అనుకోవటానికి నా మనస్సు అంగీకరించడంలేదు. నీ ఉపేక్ష అని ఊహించడానికి నా అంతరంగం సిద్ధంగా లేదు. నా హృదయాన్ని నీ ముందు పరిచాను. నా అంతరంగాన్ని నిష్కల్మషంగా నీకంకితమిచ్చాను.

అయినా—నేను చేసిన తప్పేవిటో.

ఎక్కడ తప్పటడుగువేశానో నాకర్థం కావడంలేదు.

నీ అమూల్యనే నేస్తం. ఎందుకిలా నిశ్శబ్దంగా శిక్ష విధించావ్.

నీ మౌనంకన్నా నాకు ఉరికంబం హాయి అని తెలీదా నీకు?

ఆమె మనస్సు మూగగా రోదిస్తోంది.

ఆమె గుండె ఆక్రోశిస్తోంది.

హృదయం శతకోటి ఆర్తనాదాలు చేస్తోంది.

అణువణువూ ఆర్తిగా, భీతిగా ఏదో ప్రళయాన్ని ఊహిస్తున్నట్టు—

ఉత్కంఠంతో నిరీక్షిస్తోంది.

సరిగ్గా అప్పుడే మోగింది ఫోన్.

రిసీవరెత్తి "హలో" అంది అమూల్య.

"నేనమ్మా. సురేంద్రను!"

ఆమె గొంతుకేదో అడ్డుపడినట్టు—

ఎదురుచూసిన క్షణాలు ఎదురై విషాదానికీ, ఆనందానికీ మధ్యగల సరిహద్దు రేఖను నిర్ణయించే గడియలు ఆసన్నమై.

"అమూల్యా..."

"చెప్పన్నయ్యా" నెమ్మదిగా అందామె.

"సామంత్ అమెరికానుంచి వచ్చారు."

ఎవరో తన గుండెను పదునైన చురకత్తితో రెండుగా చీల్చినట్టని పించి—

"ఏ...వి...టి?"

"అవునమ్మా... సాయంత్రం నేనూ, మీ వదినా వెళ్ళి రిసీవ్ చేసుకున్నాం. కానీ ఆయనెందుకో చాలా ముభావంగా వున్నారమ్మా.

మాతో సరిగా మాట్లాడలేదు. అర్జంట్‌గా బొంబే వెళతానన్నారు. ఆయన పరిస్థితి చూస్తుంటే అసలు ఎక్కడికెళతారో కూడా అ అయేలా లేదు. సారీ... అమూల్యా."

"చె...చె...ప్పన్నయ్యా..."

శోక సముద్రం చెలియకట్ట దాటబోతోంది.

"అంచేత నువ్వు వెంటనే నాన్నను తీసుకుని హైదరాబాద్ వెళ్ళు. ఆయన ఈ రోజు కాకపోతే రెండ్రోజుల్లోనయినా అక్కడికొస్తారు. ఆయనొచ్చేసరికి నువ్వక్కడ వుండటం మంచిదని నా ఉద్దేశ్యం."

"అలాగే... అలాగే..."

"అమ్మా, నాన్నా బావున్నారా?"

"ఊ..."

"అయితే వుంటానమ్మా. నేను వచ్చేవాడినేగానీ లీవ్ లేదు."

"ఫర్వాలేదు."

"మరి వుంటానమ్మా. నువ్వు దిగులుపడకు."

ఫోన్ పెట్టేసి టీవీ వేపు చూసిందామె.

దుష్యంతుడు శకుంతలను దారుణంగా తిరస్కరిస్తున్నాడు.

* * * *

"అందుకే– ఈ బర్త్‌డే పార్టీలంటే చెడ్డ చిరాకు నాకు. చెప్పి నైంకి ఏనాడూ పూర్తవవు" చిరాగ్గా అంది రమ్య.

"జరిగిపోయిందాన్ని గురించి ఆలోచించే కన్నా జరగాల్సిన దాని గురించి ఆలోచించడం మేధావులు చేసే పని."

రోడ్డుమీద సహజంగా వెలగని దీపాల్ని చూస్తూ అంది దీపిక.

"నువ్వు మేధావివి కదా! ఆలోచించుమరి" కోపంగా అంది రమ్య.

"దీనికూ్కడా ఆలోచన దేనికి? ప్రతిరోజూ బర్త్‌డే పార్టీ చేసుకో లేదు గదా పాపం? అది సంవత్సరానికో రోజు. దానికి అటెండ్ అయి కూడా ఎందుకంత చిరాకుపడతావ్?" అంది దీపిక.

"ఆల్ రైట్ మేధావివి... పరిష్కారం ఆలోచించు."



"ఆటోలో వెళ్ళడమే" అంటూ అటుగా వస్తున్న ఆటోనిచెయ్యెత్తి ఆపింది.

"బషీర్ బాగ్" అంది రమ్య.

"బీస్ రూపాయ్" అన్నాడు ఆటోవాలా పాన్ నములుతూ–

"ఏవిటి. సోమాజీగూడా నుంచి బషీర్ బాగ్‌కు ఇరవై రూపాయలా? అయినా తొమ్మిదేగా అయింది?" అంది రమ్య.

"లేడీస్‌కి ఎనిమిది గంటల్నుంచీ హాఫ్ మీటర్ ఎక్స్‌ట్రా?" అన్నాడతను పళ్ళన్నీ బయటపెట్టి నవ్వుతూ

"యూ... ఏం రాస్కెల్" రమ్య కోపాన్ని చూసి—

"వద్దు. వెళ్ళు" అని అతన్ని పంపించేసింది దీపిక.

"ఈసారి మన కాలేజ్ దగ్గర కనిపించనీ వెధవని... అప్పుడు చెబుతా వీడి పని" పళ్ళునూరింది రమ్య.

"ఊ... ఇక ఆపు నీ కోపం... నడుద్దాం పద" అంది దీపిక.

"వ్యాట్... ఇక్కడ్నుంచి బషీర్ బాగ్‌కి నడవడమా? ఇంపాజిబుల్!"

"అందుకే నిన్ను దద్దమ్మ అంది. ఓసారి వెనక్కి తిరిగి చూడు" అంది దీపిక.

వాళ్ళు నిల్చున్న స్థలానికి మూడు గజాల దూరంలో నలుగురు కుర్రాళ్ళు పిచ్చుక గూళ్ళలాంటి తలలతో జీన్స్‌ప్యాంట్ల మీద విచిత్రమైన డిజైన్ల షర్టులతో నిలబడి జోక్స్ వేసుకుంటూ వీళ్ళని చూసి నవ్వుతున్నారు.

రమ్య భయంగా అంది.

"ఇప్పుడేం చేద్దాం."

"నడవడమే! మధ్యలో ఏదైనా ఆటో దొరికితే ఎక్కి వెళదాం." ఇద్దరూ నడవసాగారు.

వాళ్ళ వెనక రెండు గజాల దూరంలో పిచ్చుక గూళ్ళు కూడా నడుస్తున్నాయ్. ఎవరో ఏదో జోక్ చేశారు.

అంతా నవ్వుతున్నారు.

పళ్ళు నూరుతూ అంది రమ్య. "బాస్టర్డ్స్! రేపు ఎప్పుడైనా [illegible] కాలేజీ దగ్గర కనబడని వెధవల్ని ఏం చేస్తానో చూడు."

జరగబోయేదాన్ని గురించి ఎందుకు? జరుగుతున్నదాన్ని గు[illegible] ఆలోచించు" అంటూ అప్పుడే ఎదురుగా వస్తున్న ఆటోను ఆ[illegible] దీపిక.

"ఏడకెళ్ళాల?" కరుగ్గా అడిగాడు ఆటోవాలా.

"బషీర్‌బాగ్" అంది రమ్య వెనక్కి చూస్తూ.

"లే-నే అక్బర్ బాగ్ పోవాల" ఆటో స్టార్ట్ చేశాడతను.

మెరుపువేగంలో ఆటోలో దూకి "ఏదో ఒక బాగ్ పోనీ ము[illegible]క్కడ్నుంచి కదులు అదే పదివేలు" అంది రమ్య.

ఆటో కదిలింది.

వెనక్కి తిరిగి చూసింది రమ్య.

పిచ్చుక గూళ్ళు చేతులూపుతున్నాయి.

"హమ్మయ్య. గండం గడిచింది" అంది దీపిక హాయిగా [illegible] పీలుస్తూ.

ఇంతలో కెవ్వుమంది రమ్య.

ఉలిక్కిపడి అడిగింది దీపిక "ఏమైంది?"

"ఏయ్ మిస్టర్! ఎటు వెళుతున్నావ్?" కంగారుగా అడిగి[illegible] రమ్య.

"అక్బర్ బాగ్" వెనక్కి తిరగకుండా అన్నాడు.

"అదేంటి? మేం బషీర్ బాగ్ అని చెప్పాంగా?" అడిగింది దీపి[illegible]

"నే ముందుగాల్నె సెప్పిన— అక్బర్‌బాగ్ పోవాలని" ఆ[illegible] వేగం పెంచుతూ అన్నాడతను.

"ఏయ్. ఏమిటీ దౌర్జన్యం. ఆటో ఆపు" అరిచింది దీపిక.

ఆటో ఆగలేదు. పైగా వేగం పెరిగింది.

"ఏయ్ నిన్నే. పోలీసు రిపోర్టిస్తాం" రమ్య అరిచింది.

పకాల్న నవ్వాడు ఆటోవాలా.



"ఈ ఏరియా సర్కిల్ నాకు మంచి దోస్త్. ఇద్దరం కలిసి కల్లు కాంపౌండ్ల గుడుంబ తాగెటోళ్ళం" అన్నాడతను.

ఆటో వేగంగా వెళుతూ ఓ చీకటి వీధిలోకి తిరిగింది.

కెవ్వుమని అరిచింది రమ్య.

అతను అదే వేగంతో పోనిస్తూ వెనక్కి తిరిగి చూసి "సూడు పోరి గట్ల కెవ్వుమని లొల్లిజేస్తే మీకే డేంజరు."

ఈ బస్తీ దాదాను నేను."

దీపిక ఏడుస్తోంది.

రమ్య ఏడ్చే ధైర్యం లేక శిలా ప్రతిమలా కూర్చుంది.

"గట్ల అరిసి లొల్లిచేస్తే పూరా బస్తీ వచ్చి మిమ్ముల లొల్లి..జేస్త సమఝయిందా?"

ఆటో స్పీడ్ బ్రేకర్‌ను అదే స్పీడ్‌తో దాటడంతో టాప్‌కు తగిలి తిరిగి సీట్లో కూలబడ్డారిద్దరూ.

రమ్య ముందుకు వంగి—

"చూడు బ్రదర్! నీకెంత డబ్బు కావాలంటే అంతిస్తా. దయచేసి బషీర్‌బాగ్ పోనీ" అంది.

"సూడు సెల్లెలా... ఎదవ పైసలెవడిగ్గావాల... పెటపెటలాడే పోరి దొరికితే... పైసలు నేనే ఇస్తా... నీకెంత కావాల్నో సెప్పు" అన్నాడు.

"ఇది అన్యాయం బ్రదర్" దీనంగా ఏడుస్తూ అంది రమ్య.

"గీ కథలు నాకు సెప్పకుండ్రి. దిల్ కుషీగా వుండాల. గప్పుడు అంతా న్యాయమే"

ఆటో ఇంకో మలుపు తిరిగింది.

'హెల్ప్... హెల్ప్' అని అరుద్దామనుకుంది రమ్య.

ఆటోవాలా హెచ్చరిక గుర్తొచ్చి మౌనంగా కూర్చుండిపోయింది.

ఓ చీకటి వీధిలోని యింటిముందు ఆపాడతను.

"దిగుండ్రి" అన్నాడు మొరటుగా.

వాళ్ళు కదల్లేదు.

"సూడు సెల్లెలా...ఎంత ఆవారాగాణ్ణయినా నాకూ
నీతుంది. గందుకే నువ్వీడ్నె ఆటోల సూసో. నీ దోస్తును తీసుక
అన్నాడతను.

దీపిక పెద్దగా వెక్కిళ్ళు పెట్టసాగింది.

"గట్ల తొర్లి సేయకున్నని మస్తుసార్లు చెప్పిన. దిగు" అ
డతను.

నెమ్మదిగా ఆటో దిగారిద్దరూ.

"రాత్రుల్ల ఆడపిల్లల్ని రేప్‌చేసి సంపే హంతకుల్ని గు
ఎప్పుడూ ఇనలే మీరు?" అన్నాడతను.

ఇద్దరికీ చెమటతో శరీరం తడిసిపోయింది.

"రా పోరీ! జల్దెల్లి జల్దొచ్చేద్దాం. మళ్ళీ కిరికిరెందుకు?" అ
డతను ఓ అడుగు ముందుకేసి.

"ఎక్కడికి?" భయంగా అడిగింది దీపిక.

"గదో...ఆ బిల్డింగ్ మస్తే...గట్టెళ్ళి గిట్టొచ్చేద్దాం రా."

"నేను రాను. ప్లీజ్! నీకెంత డబ్బు కావాలో అడుగు. మమ్మల్ని
వదిలెయ్" చేతులు జోడిస్తూ అంది దీపిక.

"పైసల్ పేరెత్తి నన్ను పరేశాన్ సెయ్యకున్ని అని. మస్తుసార్లు
సెప్పిన, రా పోరీ!"

రమ్య ఆ బిల్డింగ్‌వేపు చూసింది కొన్ని క్షణాలు.

ఆ తర్వాత కెవ్వున కేకేసింది.

"దీపూ! అది మన రూమేనే."

దీపిక సంభ్రమాశ్చర్యాలతో ఆ బిల్డింగ్‌ని చూసింది. ఆ తర్వా
ఆ పరిసరాలు చూసింది, అది తమ వీధే. కరెంట్ లేకపోవటంతో చీకటి
తాము గుర్తుపట్టలేదు.

అయితే ఈ ఆటోవాలా?

ఇద్దరూ అతనివేపు ఆశ్చర్యంగా చూశారు. కానీ చీకటిగా ఉండటం
వల్ల అతని ముఖం కనిపించడంలేదు.

అతను అగ్గిపుల్ల గీసి మీటర్ చూసి—



"ఆరురూపాయలు" అన్నాడు.

ఆ వెలుగులో అతని ముఖాన్ని చూసి ఆనందంతో కెవ్వుమన్నా
రిద్దరూ. సతీష్‌చంద్ర!

అంటే సతీష్‌చంద్ర రాత్రుళ్ళు ఆటో నడుపుతాడా?

ఆశ్చర్యంగా అతన్నే చూస్తోంది దీపిక.

"పైసలివ్వండి మేడం" నవ్వుతూ అడిగాడు.

తటాలున వెళ్ళి అతని చేయి పట్టుకుని అడిగింది దీపిక.

"నువ్వు...నువ్వు ఆటో నడుపుతావా?"

"అవును మేడం! మీరు మీ రూంకిచ్చే అద్దెతో నాలాంటివాళ్ళం
ఓ నెలరోజులు కుటుంబాన్ని పోషించుకోగలం. వచ్చే జీతం ఖర్చులకు
సరిపోకపోతే రాత్రుళ్ళు యిలా మీలాంటి అమ్మాయిలతో మజా చేసు
కుంటూ సంపాదిస్తున్నాను" అన్నాడు నవ్వుతూ.

ఆమె అతన్నే చూస్తోంది.

ఎప్పుడూ సరదాగా కాలేజీ కుర్రాడిలా నవ్వుతూ, నవ్విస్తూ వుండే
సతీష్‌చంద్ర ఈరోజు తమకంటే, చాలామందికంటే ఎంతో ఎత్తు ఎదిగి
నట్టు అనిపించిందామెకు.

అతను ఆటో ఎక్కి స్టార్టు చేశాడు.

"ఆగు" అరిచింది దీపిక.

అతని దగ్గరకెళ్ళి పదిరూపాయల నోటిచ్చింది.

అతడు నవ్వి—

"థాంక్యూ! తెలిసినవాడినని డబ్బులివ్వరనుకున్నాను" అంటూ
నాలుగురూపాయలు తిరిగిచ్చాడు.

తిరిగి ఆటో స్టార్టుచేసి అన్నాడు—

"బై దిపై! సరదాకోసం అలా చేశాను. భయపడి బాధపడితే
క్షమించండి."

ఆటో చీకట్లో కలిసిపోయింది.

* * * *

శాంతాక్రజ్ ఎయిర్‌పోర్టు.

ఉదయం ఎనిమిదిన్నర.

ఫ్లయిట్ దిగి లాంజ్‌లో కొచ్చాడు సామంత్.

అక్కడ "మిస్టర్ సామంత్" అనే ప్లేకార్డ్ పట్టుకుని నిల వ్యక్తి దగ్గరకు రాగానే అతను వినయంగా సెల్యూట్ చేసి—

"నమస్తే సాబ్! శ్రీహర్ష సాబ్‌కి అర్జెంటు పనుండి న పంపించారు. మిమ్మల్ని తీసుకెళ్ళి స్నానం వగైరా పూర్తిచేసుకున్నా ఆఫీస్‌కి తీసుకురమ్మన్నారు" అన్నాడు.

"అక్కర్లేదు. ఆఫీస్‌కే వెళ్దాం" అన్నాడు సామంత్.

కారు కదిలింది.

సామంత్ ఆలోచిస్తున్నాడు.

ఒక్కక్షణం అతనిమీద అతనికే జాలి కలిగింది. భార్య న చిత్రం వేసిన ఆర్టిస్టు కోసం ఆమెకి తెలీకుండా వెదకటం.

శ్రీహర్షయినా తనకు సహాయం చేయగలడా?

చాలాకాలం తర్వాత కలుసుకోబోతున్న స్నేహితుణ్ని ఈ వి యం అడగడం భావ్యమా?

"ఊహా ఊర్వశి" చిత్రం గురించి శ్రీహర్షకు చెప్పి ఇండియా వున్న న్యూడ్ ఆర్టిస్టుల అడ్రెస్‌లు కనుక్కుందామని వచ్చిన సామం అసలీ విషయం అతనితో చెప్పాలా వద్దా అన్న డైలమాలో పోయాడు.

కారాగింది. డ్రైవర్ డోర్ తెరిచి పట్టుకున్నాడు.

కారు దిగిన సామంత్ ఆ కాంప్లెక్స్‌నోసారి చూసి డ్రైవర్ని అ సరించాడు.

ఎవరితోనో ఫోన్‌లో మాట్లాడుతున్న శ్రీహర్ష సామంత్‌ని చూ ఆనందంగా చెయ్యెత్తి కూర్చోమని సైగచేశాడు. సామంత్ కూర్చున్నా

రెండునిమిషాల అనంతరం—

శ్రీహర్ష లేచి నిలబడి సామంత్ దగ్గరకొచ్చి—

"గెటప్" అన్నాడు.

ఆశ్చర్యంగా లేచి నిల్చున్నాడు సామంత్.



"ఎన్నాళ్ళకు కనిపించావురా ఫూల్?"

అంటూ అతన్ని ఆప్యాయంగా కౌగిలించుకున్నాడతను.

మిత్రుడి ఆదరణకు కళ్ళు చెమర్చాయి సామంత్‌కి.

"నా! ఇప్పుడు చెప్పరా అమెరికా నుంచి ఎప్పుడొచ్చావ్?"

తన సీట్లో కూర్చుంటూ పైప్ వెలిగించి అడిగాడు శ్రీహర్ష.

"అక్కడినుంచి వచ్చిన వెంటనే నీకు ఫోన్ చేశాను" అన్నాడు సామంత్ సిగరెట్ వెలిగించి.

"అన్నట్టు మిత్రమా! మీ ఆవిడెలా వుంటుంది? అందంగా వుంటుందా?"

'పడగ విప్పిన త్రాచుపాము కూడా అందంగానే వుంటుంది బ్రదర్!' మనసులో అనుకుని చిన్నగా నవ్వాడు సామంత్.

"ఏం చదివింది?"

"ఎమ్మే తెలుగు."

"వెరీగుడ్! నీలాంటి 'డ్రై' గాడికి అలాంటి అమ్మాయి భార్యగా దొరకడం నిజంగా అదృష్టం గురూ! ఇంకేం తెలుగు సాహిత్యంలోని శృంగారాన్నంతా ఈపాటికి రుచిచూసే వుంటావ్?" అన్నాడు పెద్దగా నవ్వుతూ.

సామంత్‌కి సంభాషణ రుచించలేదు.

అతనికి చాలా ఇబ్బందిగా వుంది.

అవును...అసలు తను చిత్రం చూడకపోయినట్లయితే అమూల్య గురించి శ్రీహర్ష అడిగేవరకూ తనాగేవాడా? వాణ్ణి నోరెత్తనీయకుండా తనే ఆమె గురించి ఏకరువు పెట్టేవాడు.

అంతలో ఫోన్ మోగింది. శ్రీహర్ష రిసీవరెత్తి—

"అవును నేనే! సారీ మిష్టర్ ఛటర్జీ. మీ ప్రపోజల్ నేను అంగీకరించడంలేదు. డిన్నర్‌లూ, డాన్సులతో కాలక్షేపం చేయడం అయ్‌డోంట్ లైక్. యస్ నా నిర్ణయం మారదు. మీరు వెయిట్ చేయగలిగితే మరో సంవత్సరం ఆగండి దట్సాల్. బైదిబై నో చీప్ ట్రిక్స్ ప్లీజ్" ఫోన్ పెట్టేశాడు.

సామంత్ ఆలోచిస్తున్నాడు.

ఆ పెయింటింగ్ విషయంగానీ, ఆర్టిస్టు విషయంగానీ శ్రీహ[illegible] అడగకపోవడమే మంచిది.

ఉత్సాహంగా కొత్తపెళ్ళాం కబుర్లు అడుగుతున్న అతన్ని [illegible] విషయం అడిగితే అతను షాక్ తినొచ్చు.

"చెప్పరా. కొత్తగా పెళ్ళయి అమెరికానుంచి వచ్చావ్. చెప్పదా[illegible] విశేషాలేం లేవా?" నవ్వుతూ అన్నాడు శ్రీహర్ష.

"ఏముంటాయ్? [illegible]



లోగోస్, ఎంబ్లెమ్స్—అన్నిటినీ చాలా జాగ్రత్తగా ప్రత్యేకశ్రద్ధతో తయారుచేశారు.

"ఈ ఫైల్ మొత్తం యథాతథంగా మానస ఎంటర్‌ప్రైజెస్ వారికి చేరిందిసర్! మరో రెండురోజుల్లో కల్పనా ఎంటర్‌ప్రైజెస్‌కు మనం తయారుచేసి ఈ పర్కంతా 'మానస' వాళ్ళు ఐ మీన్ 'విక్రం' వాళ్ళు రిలీజ్ చేయబోతున్నారు"

ఎయిర్ కండిషన్డ్ గదయినా ధారలు కడుతున్న చెమటను తుడుచు

సామంత్ ఆలోచిస్తున్నాడు.

ఆ పెయింటింగ్ విషయంగానీ, ఆర్టిస్టు విషయంగానీ శ్రీహ అడగకపోవడమే మంచిది.

ఉత్సాహంగా కొత్తపెళ్ళాం కబుర్లు అడుగుతున్న అతన్ని విషయం అడిగితే అతను షాక్ తినొచ్చు.

"చెప్పరా. కొత్తగా పెళ్ళయి అమెరికానుంచి వచ్చావ్. చెప్పదా విశేషాలేం లేవా?" నవ్వుతూ అన్నాడు శ్రీహర్ష.

"ఏముంటాయ్? అంతా మామూలే. నువ్వే చెప్పాలి!" అన్నాడు సామంత్.

"మే ఐ కమిన్ సర్." శ్రీహర్ష తలెత్తి చూశాడు.

సిద్ధార్థ.

బొమ్మా యాడ్స్ జనరల్ మేనేజర్.

"ప్లీజ్ కమిన్" అన్నాడు శ్రీహర్ష.

ఎంతో అత్యవసరమయిన పనుంటేతప్ప అతను తన ఛాంబర్ రాడు. తనలాగే వర్క్ మైండెడ్.

సిద్ధార్థ వచ్చి కూర్చున్నాడు.

అతని ముఖంలో కనిపిస్తున్న టెన్షన్ చూసి,

"ఎని ప్రాబ్లెం? ఎనీథింగ్ రాంగ్?" అన్నాడు.

అతను ఓసారి తలెత్తిచూసి-

"ఎవ్రీథింగ్ ఈజ్ రాంగ్ సర్" అన్నాడు సిద్ధార్థ.

శ్రీహర్ష చిన్నగా నవ్వాడు. ఏదయినా ఊహించని విషయం వినాల్సివచ్చినప్పుడు ఉత్కంఠను తగ్గించుకోవడానికి అలా నవ్వుతా డతను.

"యస్ మిస్టర్ సిద్ధార్థా. చెప్పండి"

అతను సామంత్ వేపు చూశాడు.

"నో ప్రాబ్లెం. చెప్పండి"

సిద్ధార్థ మాట్లాడకుండా ఓ ఫైల్ని అతని ముందుంచాడు.

అది కల్పనా ఎంటర్ ప్రైజెస్ కి సంబంధించింది. బడ్జెట్, కాప్షన్స్,



లోగోస్, ఎంబ్లెమ్స్—అన్నిటినీ చాలా జాగ్రత్తగా ప్రత్యేకశ్రద్ధతో తయారుచేశారు.

"ఈ ఫైల్ మొత్తం యథాతథంగా మానస ఎంటర్ ప్రైజెస్ వారికి చేరిందిసర్! మరో రెండురోజుల్లో కల్పనా ఎంటర్ ప్రైజెస్ కు మనం తయారుచేసి ఈ వర్కంతా 'మానస' వాళ్ళు ఐ మీన్ 'విక్రం' వాళ్ళు రిలీజ్ చేయబోతున్నారు"

ఎయిర్ కండిషన్డ్ గదయినా ధారలు కడుతున్న చెమటను తుడుచుకుంటూ అన్నాడు సిద్ధార్థ.

ఒక్కక్షణం శ్రీహర్ష మొహం తెల్లగా పాలిపోయింది.

చాలా నెమ్మదిగా అడిగాడు.

"ఎలా జరిగిందిది"

"అదే అర్థంకావడంలేదుసర్! బడ్జెట్ పర్టిక్యులర్స్ తో సహా వారికెలా చేరిందో ఊహించడం కష్టంగావుంది."

టేబుల్ మీదున్న అతని రెండుచేతులూ బిగిసాయి. పళ్ళునూరుతూ కసిగా అన్నాడతను.

"సన్నాఫ్ ఎ బిచ్!"

పైప్ తాగుతూ ఓ నిముషం ఆలోచించాడు. ఆ తర్వాత-

"మిస్టర్ సిద్ధార్థా...మనమిప్పుడో అడ్వెంచర్ చేయాలి..." అన్నాడు.

"చెప్పండి సర్!"

"కల్పనా ఎంటర్ ప్రైజెస్ మార్జిన్ డేట్ ఎప్పుడు?" అన్నాడు.

"ఈరోజేసర్. మూడుగంటలకి ఇవ్వాలి" భయంగా అన్నాడు సిద్ధార్థ. కుర్చీలో వెనక్కువాలి కొన్నిక్షణాలు ఆలోచించి హఠాత్తుగా ముందుకు వంగి-

"వెల్...ఈ రోజు మూడుగంటలకిమనం కల్పనాకు యాడ్ ఇస్తున్నాం."

"బట్ సర్. ఇది ఆల్ రెడీ విక్రమ్" అన్న సిద్ధార్థ మాటల్ని కట్ చేస్తూ—

"ఇదికాదు మిష్టర్ సిద్ధార్థా వేరే యాడ్..."

తల తిరిగిపోయింది సిద్ధార్థకి.

ఇది తయారు చేయడానికి తనకి వారంరోజులు పట్టింది. అలా టిది ఈ రోజు మూడు గంటల్లోగా వేరే యాడ్ ఎలా తయా తుంది?

"ఆలోచించకండి మిష్టర్ సిద్ధార్థా. ఐ నో...ఇట్స్ ఇంపాజిబుల్ కానీ అసాధ్యాల్ని సాధ్యంచేసినప్పుడు మనిషి మనుగడకు గుర్తింపు వస్తుంది. మనిషిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఇది మీ అనుభవానికి పరీక్ష అనుకోండి. మీ టాలెంట్‌ని ఈ రోజు కొద్దిగంటల్లో ప్రదర్శించి మిమ్మల్ని మీరు నిరూపించుకోండి. ఇంకా ఆరుగంటల మార్జిన్ వుంది మనకు. ప్రొసీడ్...మీ మీద నాకానమ్మకముంది. బెస్ట్ ఆఫ్ లక్"

సిద్ధార్థ కళ్ళు మెరిశాయి.

అతనిలోని ఆత్మవిశ్వాసాన్ని తట్టి లేపాడు శ్రీహర్ష. అతని కార్య దక్షతను గుర్తుచేశాడు.

అవును. ఈ రంగంలో పదేళ్ళ అనుభవంవుంది తనకు. ఆఫ్టరాల్ ఆరు గంటల్లో యాడ్ తయారుచేయలేడా?

లేచినిల్చుని స్థిరంగా అన్నాడతను.

"తప్పకుండా చేస్తాన్సార్-వస్తాను"

"బైదిబై మీరీ యాడ్‌చేస్తున్నట్టు మన స్టాఫ్‌లో ఎవరికీ తెలియనివ్వ కండి. అంతే అర్థమయిందనుకుంటాను" అన్నాడు.

"యస్. అర్థమయిందిసర్!"

"ఈ ఫైల్ విక్రంకి అందించినవారెవరో త్వరలో తెలుసుకుం టాను మిష్టర్ సిద్ధార్థా. డోంట్‌వర్రీ" అన్నాడతను నవ్వుతూ.

సిద్ధార్థ నవ్వి "థాంక్యూసర్" అని వెళ్ళిపోయాడు.

"ఎవర్రా ఆ విక్రమ్?" ఆశ్చర్యంగా అడిగాడు సామంత్.

"హి ఈజ్ ఎ పింప్. బాధ్యత, కృషి, వృత్తిపట్ల గౌరవం వున్న వారే ఈ రంగంలో పైకి రాగలరు సామంత్. ఇవేమీ లేకుండా కేవలం డబ్బు సంపాదనే ధ్యేయంగా పెట్టుకుని ఈ బిజినెస్ చేస్తున్న బాస్టర్డ్





తన చీప్ ట్రిక్స్‌తో నన్ను దెబ్బతీయాలని చూస్తున్నాడు" ఆవేశంతో అన్నాడు శ్రీహర్ష.

"చీప్ ట్రిక్స్ అంటే"

"పైకి ఆకర్షణీయంగా కనిపించే ఈ రంగం లోతుల్లోకి వెళితే చాలా దారుణాలు కనిపిస్తాయిరా. ఓ పేరున్న కంపెనీని తమ కస్టమర్‌గా చేసుకోవడానికి ఓ యాడ్ ఏజెన్సీ పబ్లిక్ రిలేషన్స్ అఫీసర్ తన అందమయిన భార్యను ఆ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ దగ్గరకు పంపించాడంటే నమ్మగలవా?"

"మైగాడ్!"

"ఇట్సాల్‌రైట్. అమెరికానుంచి వచ్చిన నీతో నా బిజినెస్ గొడవలు చెప్పి బోర్‌కొట్టిస్తున్నానుగదూ...పద అలా బయటికెళ్ళి టిఫిన్ చేసొద్దాం" అన్నాడతను.

"వద్దురా..."

"అదేవిటి? నీకో బ్రహ్మాండమయిన హోటల్ చూపిస్తాను పద. ఇంట్లో తిన్నట్టుగా వుంటుంది. టక్కర్‌క్లబ్ అని కల్బాదేవిలో వుంది. వెళదాం రా."

"సారీగురూ. నాకు అర్జంట్‌గా చూడాల్సినపనులుచాలావున్నాయ్" అన్నాడు సామంత్.

"అదేవిటి? ఈ రోజంతా నాతో గడుపుతానన్నావ్. మళ్ళీఅర్జెంట్ పనులంటున్నావ్. పైగా ఏదో జీవితసమస్య మాట్లాడాలన్నావ్?" అన్నాడు శ్రీహర్ష.

"లీవిట్ బాస్ అలాగయినా నువ్వు నాతో గడుపుతావని అలా చెప్పాను. తీరా నీతో గడపడానికి వీల్లేకుండా అనుకోని పనులొచ్చి పడ్డాయి. లేకపోతే నాకు సమస్యలేంటి? నాన్సెన్స్..."

శ్రీహర్ష పెద్దగా నవ్వేసి హఠాత్తుగా అడిగాడు.

"అదిసరే గానీ మీ ఆవిడ వంట బాగాచేస్తుందా?"

శ్రీహర్ష చూడలేదుగానీ, జాగ్రత్తగా గమనించివుంటే సామంత్ ముఖంమీద క్షణకాలం మెరిసిన అసంతృప్తిని గుర్తించేవాడు.

"ఏది? ఇంకా ఆ ముచ్చట తీరలేదు" అన్నాడు సామంత్.

"బెట్ కట్టి చెప్పగలను. మీ ఆవిడ వంట బ్రహ్మాండంగా చేస్తుంది"

"ఎలా చెప్పగలవ్?" అడిగాడు సామంత్.

"అందమైన అమ్మాయిల చేతివంట కూడా అందంగానే వుంటుంది"

"అంటే చూడటానికి మాత్రమే అందంగావుండి తినడానికి పరమ చండాలంగా వుంటుందా?" అన్న సామంత్ మాటలకు ఫక్కున నవ్వాడు శ్రీహర్ష.

"ఫర్వాలేదు బాస్...మీ ఆవిడ నిన్ను మాటకారినికూడా చేసింది" అన్నాడు.

లేచి నిలబడ్డాడు సామంత్.

"అదేమిటి? వెళుతున్నావా! ఆశ్చర్యంగా అడిగాడు శ్రీహర్ష.

"అప్రా చర్చి గేట్ దగ్గర అర్జంట్ పనుంది" చెప్పాడు సామంత్.

"చర్చి గేట్ లేదు. ఇండియా గేట్ లేదు. తిన్నగా అమరావతి వెళ్ళి మీఆవిడ వళ్ళో వాలాలని కదూ. పోనీలే. నిన్నాపితే నన్ను తిట్టుకుంటుంది మీఆవిడ వెళ్ళు...వెళ్ళు"

"అక్కడ పని త్వరగాఅయితే నీ దగ్గరకొస్తాను. అన్నట్టు మర్చిపోయాను. ఈరోజు మధ్యాహ్నం ఫ్లయిట్‌కి హైదరాబాద్‌కి టికెట్ బుక్ చేయించగలవా?" అడిగాడు సామంత్.

"ఓ యస్. టికెట్ బుక్ అయిపోయిందనుకో. నిశ్చింతంగావుండు నువ్వు పనులు చూసుకుని ఎయిర్‌పోర్టుకి వచ్చేసరికి అక్కడ నా మనిషి టికెట్‌తో రెడీగా వుంటాడు"

"థాంక్స్‌రా. మరివెళతాను..."

"అలాగే" అని ఫోనెత్తి "మిస్ సోఫియా! డ్రైవర్ని పంపు" అని చెప్పాడు.

"ఎందుకురా. నేను టాక్సీలో వెళతాను" అన్నాడు సామంత్.



"బొంబేలో నేనుండగా నువ్ టాక్సీలో తిరుగుతావా? నాన్సెన్స్" అంటుండగానే డ్రైవర్ వచ్చి వినయంగా నిలబడ్డాడు.

"సాబ్‌ని ఎయిర్‌పోర్టులో దింపేవరకూ నీదేబాధ్యత" అని డ్రైవర్‌తో చెప్పి—

"ఈసారి మాత్రం జంటగా వచ్చి నా ఆతిథ్యం స్వీకరించాలిరా" మిత్రుడ్ని గాఢంగా కౌగిలించుకున్నాడు శ్రీహర్ష.

సామంత్‌తో ఈ రెండురోజులూ సరదాగా సంతోషంగా కలిసి గడపాలనుకున్నాడు. మళ్ళీ తన ఏకాంతం బిజినెస్ సమస్యలూ...

సామంత్ వెళ్ళిపోయాడు.

భారంగా నిట్టూర్చి కుర్చీలో కూర్చున్నాడు శ్రీహర్ష.

* * * *

"ఇండియన్ ఆర్ట్స్ అండ్ కల్చర్" మేగజైన్ ఆఫీసులోకి ప్రవేశించాడు సామంత్.

"చటోపాధ్యాయ సబ్ ఎడిటర్" అన్న బోర్డున్న తలుపునెట్టి—

"మే ఐ కమిన్ సర్" అన్నాడు సామంత్.

రెండుకిలోల బరువున్న ఓ పాతగ్రంథంలో తలదూర్చి దీక్షగా చదువుతున్న అరవై సంవత్సరాల వ్యక్తి తలెత్తి నింపాదిగా అతన్ని ఓ నిముషం చూసి—

"యస్ కమిన్." అన్నాడు.

సామంత్ వచ్చి అతని ఎదురుగావున్న కుర్చీలో కూర్చున్నాడు.

"చెప్పండి. వాట్ కెన్ ఐ డూ ఫర్ యూ..."

రవీంద్రనాథ్‌టాగూర్ స్టయిల్‌లో పెంచిన తెల్లటిగడ్డాన్ని మీసాలి దువ్వుకుంటూ అడిగాడతను.

"ఐ యామ్ సామంత్ ఫ్రమ్ హైద్రాబాద్. మీరు నాకో సహాయం చేయాలి" అన్నాడు.

"నో మిస్టర్ సామంత్! అయాం ఫెడప్ ఈ గడ్డం, ఈ తల చూపండి. ఎలా పండిపోయిందో ఎందుకంటారు?"

"దాందేముందిలెండి పాపం వయస్సు." అన్నాడు సామంత్.

"నో మిస్టర్. వయసుపల్ల కాదు. ఇదిగో మీలాంటి వాళ్ళవల్ల"

"నాలాంటి వాళ్ళా?" ఆశ్చర్యంగా అన్నాతను.

"యస్. బ్రష్ పట్టుకోవడం చేతకానివాడు కూడా నాలుగురంగుల కాన్వాసుమీద చిమ్మి అద్భుత కళాఖండమని ఆర్టు ఎగ్జిబిషన్ పెట్టించమని మేగజైన్‌లో కవర్ చేయమని నా విషయం మీకుతెలీదు. ఆర్టంటే ప్రాణం నాకు. అందుకే ఎగ్జిబిషన్ పెట్టాను. చివరకు జరిగేదేమిటి? నాకు మిగిలేది చివాట్లు తిట్లు"

అతనేవిషయం మాట్లాడుతున్నాడో అర్థంకాలేదు సామంత్‌కి.

"బట్ సర్ నేను ఆర్టిస్టునికాదు..." అన్నాడు సామంత్.

"వ్వాట్?" గడ్డం నిమురుకుంటూ అరిచి — "మరి?" అన్నాడు తీవ్రంగా.

"ఇండియాలో వున్న ప్రముఖ న్యూడ్ ఆర్టిస్టుపేర్లు అడ్రస్‌లూ మీదగ్గర దొరుకుతాయేమోనని వచ్చాను"

"ఐసీ..." అంటూ తలపైకెత్తి గడ్డం నిమురుకుంటూ సీలింగ్ ఫ్యాన్ని చూస్తూ ఆలోచించాడు.

ఓ ఐదునిమిషాలు గడిచాక..

"సీ మిస్టర్. నా సంగతి నీకు తెలీదు. ఆర్టంటే ప్రాణం నాకు"

"యస్. ఇప్పుడే చెప్పారు మీరు" అన్నాడు సామంత్.

"చెప్పానా? ఎప్పుడు?" ఆశ్చర్యంగా అడిగాడు.

"జస్ట్ వన్‌మినిట్ బ్యాక్."

"ఏమని చెప్పాను?"

తల పట్టుకున్నాడు సామంత్.

"చిరాకు పడకండి. సీ మిస్టర్ నాసంగతి మీకుతెలీదు. నాకు ఆర్టు అంటే ప్రాణం"

"యస్. ఇదేవిషయం చెప్పారు నాకు" అన్నాడు సామంత్.

"ఐసీ. అందుకే మీలాంటివారొచ్చి అడిగితే కాదనలేను. కానీ ఇక్కడే ఓ చిన్నసమస్య వచ్చిపడింది"

"చెప్పండి. ఏమిటది?" ఉత్సాహంగా అడిగాడు సామంత్.



"అదే. నాసంగతి మీకు తెలీదు. నాకు"

"ఆర్టంటే ప్రాణం..." అని "సమస్యేమిటోచెప్పండి" అన్నాడు సామంత్.

"మనిషి ప్రాణం నిలబెట్టేది ఏది?" ఈసారి తల నిమురుకుంటూ అడిగాడు.

"నీ తలకాయ" విసుగ్గా అందామనుకుని

"తెలీదు" అన్నాడు కోపంగా.

పకాల్న నవ్వాడతను.

"ఫన్నీ. ఇంత చిన్నవిషయం తెలీదా మీకు? నేనుచెప్తాను వినండి. మనిషి ప్రాణం నిలబెట్టేది డబ్బు"

"అయితే నన్నేం చేయమంటారు?" అసహనంగా అరిచాడతను.

"సీ మిస్టర్ నాసంగతి మీకు తెలీదు. నాకు ఆర్టంటే ప్రాణం"

లేచి నిలబడ్డాడు సామంత్.

"అదేమిటి లేచారేం?" ఆశ్చర్యంగా అడిగాడు.

"ఒక్కక్షణం కూర్చుంటే నా ప్రాణం పోతుందేమోనని భయంగా వుంది."

"ఐసీ... మరి నా ప్రాణం నిలబెడితే మీ ప్రాణానికి డోకా వుండదు"

"ఏంరోగం?" కోపంగా అడిగాడు సామంత్.

"డబ్బురోగం" తాపీమని చెప్పాడతను.

అప్పుడర్థమయింది సామంత్‌కి. జేబులోంచి రెండొందలుతీసి అతనికిచ్చాడు.

అతను డ్రాయరు తెరిచి ఓ పేపరిచ్చాడు.

ఇండియాలోవున్న న్యూడ్ ఆర్టిస్టుల లిస్టు అది.

ఆత్రుతగా ఆ లిస్టులోని పేర్లు చదివాడు సామంత్.

కమల్‌నాథ్ తివారి—సునీల్ పహాడియా.

నీరసం ముంచుకొచ్చింది.

ఆ లిస్టులోవున్న పదకొండుమందిలోతెలుగువాళ్ళు ఎవరూలేరు. ఊర్వశి చిత్రం వేసిన ఆర్టిస్టు వారిలో ఖచ్చితంగా వుండివుండదని పోయిందతనికి.

మెల్లగాలేచి బయటికొచ్చాడు. పక్కనేవున్న పోస్టు ఆఫీ హైదరాబాద్‌లోని తన ఆఫీస్‌కి ఫోన్‌చేసి ఎయిర్‌పోర్ట్‌కి కారు పంప చెప్పాడు.

టైం చూసుకున్నాడు. పావుతక్కువ పన్నెండు.

అప్పుడు హఠాత్తుగా గుర్తొచ్చిందతనికి.

తానసలు షాపింగ్ చేయలేదని. వెంటనే కారెక్కి మంచి షాపి సెంటర్‌కు తీసుకెళ్ళమని డ్రైవర్‌తో చెప్పాడు.

షాపింగ్ పూర్తిచేసుకుని సరిగ్గా ఒకటింపావుకి ఎయిర్‌ కొచ్చాడు. కారు దిగుతుండగా ఓ వ్యక్తి వచ్చి ఎయిర్ టిక్కెట్ ఇచ్చా అతనికీ, డ్రైవర్‌కీ థాంక్స్‌చెప్పి—ఎయిర్‌పోర్టు లాంజ్‌లోకి శ్రీహర్షకు వెళుతున్నానని ఫోన్‌చేసి ఫ్లయిట్‌ఎక్కి సీట్లో వెనక్కివా అప్పుడనుకున్నాడు సామంత్.

"ఒరే ఆర్టిస్టూ-ప్రపంచంలో సువ్వెక్కడున్నా నిన్ను పట్టు తీరతాను."

హైదరాబాద్ ఎయిర్‌పోర్టు-

మధ్యాహ్నం రెండు గంటల నలభై అయిదునిముషాలు. అమూ ఆకాశంవేపు చూసింది.

అదే ఆకాశంలో తాను ఆశల రెక్కలు కట్టుకుని సుఖాల తీరా ఎగసి వెళ్ళింది. ఇప్పుడు రెక్కలు విరిగి వైతరణిలో ఈదుతోంది.

"వదినా! ఆకాశాన్నే కాదు, కాస్త భూమ్మీదున్న మమ్మల్ని కూ చూడు" అంది దీపిక.

"ఏమయింది?" అంది అమూల్య.

"కలలో రాజకుమారుడికోసం ఆకాశంలోకిచూస్తూ నాకాలు తొక్కే స్తున్నావ్"

"సారీ" అంటూ చప్పున కాలుతీసింది అమూల్య.



"అయాం సారీ వదినా! నీ ఊహల ప్రపంచంనుంచి వెధవ చెప్పు గోడవరో ఈ లోకంలో పడేశాను."

"దీపూ-కాసేపుకూడా నీ నోరు మూతపడదా?"

చక్రవర్తి ప్రేమగా మందలించాడు.

"వాళ్ళన్నయ్య అమెరికానుంచి మొగుడ్ని తెచ్చేదాకేలెండి. ఆ తర్వాత ఆటోమేటిగ్గా నోరు మూతపడుతుంది" అన్న రమణారావు మాట లకు "సారీ మావయ్యగారూ. అమెరికా మొగుడ్ని కట్టుకుని ఆకాశంలోకి పిచ్చిచూపులు చూస్తూ ఎదురుచూడ్డం నా వల్లకాదు" అంది దీపిక అమూ ల్యనుచూసి నవ్వుతూ.

అమూల్య సన్నగా నవ్వింది.

ఫ్లయిట్ వస్తున్న శబ్దం వినిపించి అంతా అటు చూశారు.

నీరెండలో తెల్లగా మెరుస్తూ వస్తోంది విమానం.

అమూల్య ఉద్విగ్నత భరించలేకపోతోంది. ఆమెలో టెన్షన్ పెరిగిపోతోంది.

నెల రోజులు!

ఇన్నిరోజుల నిరీక్షణ తర్వాత శృతితప్పిన రాగంలా అతనొస్తు న్నాడు. పెంచుకున్న ఆశలు, ఊహించుకున్న కోరికల సౌధాలు అన్నీ నేలమట్టమయినప్పుడు మనిషి ఎస్కేపిస్ట్ అవుతాడు. విషాదాన్ని పంచు కోవడానికీ, విధిని నమ్ముకోవడానికీ దేవుడ్ని ఆశ్రయిస్తాడు.

ఎవరో తెలీని, ఎవరూ చూడని ఓ అతీతశక్తి తనకు ఆలంబన అవుతుందన్న భావం మనిషికి గొప్ప రిలీఫ్‌నిస్తుంది.

అమూల్య దేవుడ్ని ప్రార్థిస్తోంది.

"భగవాన్...జరిగిందంతా ఓ పీడకలగాచేసి కనీసం జరగబోయే దాన్ని సుందర స్వప్నంగా మార్చు."

విమానం లాండ్ అయింది. ఒక్కొక్కరే దిగుతున్నారు.

అమూల్య చూస్తోంది.

తన జీవితానికి ఆనందమో, విషాదమో నిర్ణయించే విధాతకోసం.

"వదినా...కాస్త చూపు మరల్చుకో. లేకపోతే నీ చూపుంటేనే! విమానం కాలిపోగలదు."

"దీపూ-ఏవిటా అపశకునపు మాటలు?" కోపంగా అన్నాడు చక్రవర్తి.

"చూశావా కొడుకంటే ఎంత ప్రాణమో" అంటూ మోచేత్తో తను పొడుస్తున్న దీపికను పట్టించుకోలేదు అమూల్య.

ఆమె గుండె లయతప్పి ఊపిరి బిగబట్టి చూస్తోంది.

డార్క్ గ్రీన్‌కలర్ సూట్‌లో హుందాగా, ఠీవిగా నడుస్తూ వస్తున్నాడు సామంత్!

మనసు పొరలమధ్య ఎక్కడో మిణుకుమంటున్న ఆశాదీపం కొడిగట్టబోతుంటే-

దాన్ని వెలిగించడానికి శతవిధాల ప్రయత్నిస్తూ అతన్నే చూస్తోందామె.

"ఇదే భారతీరాజా సినిమా అయితే బ్యాక్‌గ్రౌండ్‌లో పది మంది అమ్మాయిల ఆలాపన వినిపించేది" అంది దీపిక నవ్వుతూ.

అతను దగ్గరకొస్తున్నాడు.

దీపిక చేయి ఊపింది.

నవ్వుతూ చేయి ఊపాడు సామంత్.

"చూశావా? నేను చేయిఊపితే నిన్ను చూసి చేయూపుతున్నాడు!" ఉక్రోషంగా అంది దీపిక.

అతను దగ్గరకొచ్చాడు.

"ఏవిటన్నయ్యా చిక్కిపోయావ్? వదినమీద దిగులా?" అన్న దీపిక మాటలకు సన్నగా నవ్వుతూ అందర్నీ చూసి—

"నేనొస్తున్నట్టు మీకెలా తెలుసు?" అన్నాడు సామంత్.

"రాత్రి వదినకి కలలో కనిపించి చెప్పావటగదా? అప్పట్నుంచీ ఒకటే గొడవ ఎయిర్‌పోర్ట్‌కెళదామని" అంది దీపిక.

అతను అమూల్యను చూశాడు.

ఒకే ఒక్క క్షణం!



ఇద్దరిచూపులూ కలిసి విడిపోయాయి.

తల దించుకుందామె.

తల తిప్పుకున్నాడతను.

"ఏం బాబూ...ప్రయాణం బాగా జరిగిందా?" ఆప్యాయంగా అడిగాడు రమణారావు.

"ఆఁ! జరిగిందండీ!" నవ్వుతూ అన్నాడు సామంత్.

"అదికాదురా! ఓ కార్డుముక్క రాసి పడేస్తే ఏమవుతుంది?" అన్న తండ్రి మాటలకు.

"వదినకు రాసివుంటాడులే నాన్నా. మనకెందుకు రాస్తాడు?" అంది దీపిక.

"పదండి వెళదాం."

కారు దగ్గరకెళుతున్న సామంత్‌నిచూసి రమణారావు రవ్వంత ఆశ్చర్యపోయాడు. కనీసం భార్యతో ఒక్కమాట మాట్లాడకుండా నవ్వకుండా వెళుతున్నాడంటే...

"ఆగొదినా!" దీపిక అరిచింది.

అంతా అటు చూసారు.

డోర్‌దగ్గర ఆ చివర కూర్చున్న సామంత్‌ని వదిలి ఫ్రంట్‌సీట్లో తండ్రి పక్కన కూర్చోబోతున్న అమూల్యనుచూసి—

"ఇకనుంచీ అన్నయ్య పక్కసీటు నీకే రిజర్వ్‌డ్. అఫ్‌కోర్స్ పక్కసీట్లో కూర్చున్నా ఒక్కసీట్లో కూర్చున్నా మాకేం అభ్యంతరం లేదు. అంచేత వెళ్ళి అక్కడకూర్చో" అంది!

రెండుక్షణాలు నిలబడిపోయింది అమూల్య.

"వెళ్ళదేవీ! వెనకసీట్లో కూర్చో" అన్నాడు రమణారావు.

మెల్లగా వెళ్ళి అతనికి పదంగుళాల దూరంలో కూర్చుంది. తాను కూర్చోగానే అతను దూరంగా జరగడం గమనించింది.

కార్లో దీపిక అల్లరికి అంతా సరదాగా ఎంజాయ్ చేశారు.

ఇద్దరు తప్ప!

కారు దిగి లోపలి కెళుతుండగా అంది దీపిక.

"అన్నయ్యా... ఆగు" ఆశ్చర్యంగా ఆగాడు సామంత్.

"అదేవిటొదినా! అమెరికానుంచివచ్చిన మొగుడికి దిష్టి తీయవూ!"

అమూల్య మాట్లాడలేదు.

"వద్దులే పక్కన దిష్టిబొమ్మలా నేనున్నానుగా? పదన్నయ్యా" అంది.

అంతా హాల్లో కూర్చున్నారు.

అతని అమెరికా ట్రిప్‌గురించి అడుగుతున్నారు చక్రవర్తి, రమణారావులు. నవ్వుతూ వివరంగా చెప్తోన్న అల్లుణ్ని చూసి రమణారావు తృప్తి పడ్డాడు. "అంతమందిలో భార్యతో మాట్లాడానికి బిడియపడి వుండొచ్చునే! అనవసరంగా అపార్థం చేసుకున్నాడు తను" అను న్నాడు.

అమూల్య తల దించుకుని ఏదో వీక్లీ తిరగేస్తోంది.

ఓ అరగంట గడిచాక తన గదిలోకి వెళ్ళాడు సామంత్.

అలాగే కూర్చున్న అమూల్యను చూసి–

"మేమేం అనుకోంలే గానీ వెళ్ళొదినా! ఎందుకు మనసును చంపుకోవడం?" అంది దీపిక.

చక్రవర్తి నవ్వుతూ. "వెళ్ళమ్మా! అబ్బాయికేం కావాలో చూడు" అన్నాడు. పుస్తకం టీపాయ్‌మీద పెట్టి నెమ్మదిగా గదిలోకి వెళ్ళిందామె.
సూట్‌కేస్ తీసి అందులోంచి తాను బొంబేనుంచి తీసుకొచ్చిన వస్తువులు, బట్టలు బయట పెడుతున్నాడతను.

గాజుల చప్పుడు వినిపించి తలెత్తి చూశాడు.

నిలబడి వున్న అమూల్యని చూసి తల తిప్పుకుని తన పనిలో నిమగ్నమయ్యాడు.

ఐదు నిమిషాలు గడిచాయి.

ఆమె అక్కడే గోడ కానుకుని అతన్నే చూస్తోంది. అతను వస్తువులు తీసి బెడ్‌మీద పెడుతున్నాడు.

అందులో తనకు పనికి వచ్చే వస్తువులేవీ లేకపోవడంతో క్షణం బాధగా నవ్వుకుందామె.



అన్నీ ఫ్యాన్సీ వస్తువులే–దీపిక కోసం.

కోటు విప్పబోతున్న అతని దగ్గరికొచ్చి వెనక నుంచి అందుకోబోయింది. అతను తలతిప్పి చిరాగ్గా అన్నాడు.

"అక్కర్లేదు"

మిణుకు మిణుకు మంటున్న ఆశాదీపం కొడిగట్టింది.

"మాట్లాడుకోవడానికి చాలా టైముంది గానీ ఒక్కసారి మా మీద దయ తలచి బయటికొస్తారా వదినగారూ?"

దీపిక స్వరం విని ఒక్క ఉదుటున బయటికొచ్చింది అమూల్య. కూతురి ముఖం మ్లానమై వుండడం గమనించలేదు రమణారావు.

భోజనాల దగ్గర–

అమెరికా విశేషాలన్నీ ఉత్సాహంగా చెబుతున్నాడు సామంత్.

చక్రవర్తి, రమణారావులు తమ సందేహాలు అడుగుతూ శ్రద్ధగా వింటున్నారు.

అతని పక్కనే కూర్చుని అన్నం కెలుకుతోంది అమూల్య.

ఆమె మనస్సు మొద్దుబారి ఓ విధమైన స్తబ్దత ఏర్పడింది.

"కొందర్ని చూడగానే కడుపు నిండుతుంది. మరి కొందర్ని చూడగానే కడుపు మండుతుంది. ఎందుకన్నయ్యా!" అంది దీపిక.

"వాళ్ళ ఖర్మ" అన్నాడు సామంత్ నవ్వుతూ.

"అలాగే వుంది వదిన్ని చూస్తే. ఇందాకట్నుంచి గమనిస్తున్నాను. ఒక్క ముద్దెత్తితే ఒట్టు. బహుశా నిన్ను చూసి కడుపు నిండిపోయుంటుంది."

"మరి నీకెవర్ని చూసి కడుపు మండుతోంది!" రమణారావు అడిగాడు.

"వదిన్ని చూసి"

"ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగాడు చక్రవర్తి.

"ఎందుకేవిటి? ఇంతమంది ఇన్ని మాటలు మాట్లాడుతున్నా—ఒక్కమాటన్నా మాట్లాడకుండా కూర్చున్నందుకు" అంది దీపిక.

ఫక్కున నవ్వారంతా.

అమూల్య ఇబ్బందిగా నవ్వింది.

"సారీ దీపూ— నీకు మొగుణ్ణి తేవడం మర్చిపోయాను" అన్నా సామంత్.

"నేనేందుకు గుర్తుంటాను నీకు? నీ భార్యామణి అసలు గురించి ఆలోచించే టైం కూడా ఇవ్వకపోతే!" అంది దీపిక.

"అవున్రా! అసలు నీ ఉద్దేశమేంటి? మాకు రాయకపోతే లేదు. కొత్తగా పెళ్ళయింది గదా... ఆ అమ్మాయికన్నా ఓ ఉత్త రాయొచ్చుగా" కోపంగా అన్నాడు చక్రవర్తి మళ్ళీ.

చిన్నగా నవ్వి అన్నాడు సామంత్.

"వ్యవసాయం ఎలా వుంది నాన్నా! వర్షాలు పడుతున్నాయా

అమూల్య మనసు వర్షించడం ప్రారంభమైంది.

* * * *

"వ్వాట్? ఇంత చిన్న సమస్యా?" ఆశ్చర్యంగా అరిచా సుబ్బారావు.

సామంత్ వింతగా చూశాడతన్ని.

ఆ బార్‌లో కూర్చున్న చుట్టుప్రక్కల టేబుల్ వాళ్ళు కూడా ఆశ్చ ర్యంగా చూశారతని వేపు.

"ఇది చిన్న సమస్యా" అడిగాడు సామంత్.

"యస్ మై ఫ్రెండ్! నిజానికిది సమస్యే కాదు— సరిగ్గా ఇలాం సమస్యే పంజాబ్‌లో హర్‌భజన్ సింగ్ కొస్తే రెండు నిమిషాల్లో తే పారేశాను" అన్నాడు సుబ్బారావు స్కాచ్ సిప్‌చేస్తూ.

"అయితే ఈ సమస్యకు పరిష్కారం కూడా చెప్పేయరాదూ!" అడిగాడు సామంత్.

"తొందరపడకు గురూ! ఎక్కడ సమస్యలుండునో అక్కడ సుబ్బారావుండును అని ఆ మధ్య టీవీలో, రేడియోలో కూడా ఎడ్వర్టయిజ్‌మెంట్స్ వచ్చాయి వినలేదా నువ్వు?" ఆశ్చర్యంగా అడిగాడు.

"వినలేదుగానీ త్వరగా చెప్పు సుబ్బారావ్!" అన్నాడు సామంత్.



"ఇలాంటి విషయాల్లో తొందర పడకూడదు గురూ! ఇలాగే కేరళలో మీనా నాయర్ తొందరపడితే ఏమయిందో తెలుసా?"

"ఏమైంది?"

"మొగుడు వదిలేశాడు"

"అందులో ఆశ్చర్యమేముంది?"

"ఖర్మ! ఆమెతోపాటు ఈ లోకాన్నే వదిలేశాడు గురూ! అంచేత నెమ్మదిగా ఆలోచించి చేద్దాం" సిగరెట్ వెలిగించి అన్నాడు సుబ్బారావు.

"కానీ ఇది అర్జెంట్! ఆలస్యం చేయకూడదు" అన్నాడు సామంత్.

"ఇలాగే అర్జెంట్ అర్జెంట్ అని చివరకు అండమాన్ పాలయ్యాడు"

"ఎవరు?"

"మధ్యప్రదేశ్‌లో మెహతా అని పాపం అతనిదో విషాద గాథ"

"కథలొద్దు... విషయానికిరా" తీవ్రంగా అన్నాడు సామంత్.

సుబ్బారావు గ్లాసు ఖాళీ చేసి కుర్చీలో వెనక్కి వాలి సిగరెట్ పొగ పైకి వదిలి—

"ఊహా ఊర్వశి"

అతన్నే ఆత్రుతగా చూస్తున్నాడు సామంత్.

సుబ్బారావ్ తన ఫ్యాక్టరీకి రెండో యూనిట్ ప్రారంభిస్తున్నప్పుడు పరిచయం అయ్యాడు. అతనిదీ తమదీ ఒకే ఊరన్నాడు. ఒకే కులమన్నాడు. వేలు విడిచిన బంధుత్వం కలిపాడు. అప్పట్నుంచీ అప్పుడప్పుడూ సామంత్‌ని కలిసి వెళుతుంటాడు.

"ఓ పని చేద్దాం బాస్!"

సామంత్‌ని చూస్తూ అన్నాడు సుబ్బారావ్.

"చెప్పు"

"ఏం లేదు. నీలాంటి అరిస్టోక్రెట్ ప్రతి అడ్డమైన వాడి దగ్గరకెళ్ళి ఫలానా చిత్రం వేసింది నువ్వేనా అని అడగడం మనకు పరువు నష్టం. ప్రెస్టేజ్ పోతుంది, అంచేత..."

"ఊ... అంచేత..." ఆత్రుతగా అన్నాడు సామంత్.

సుబ్బారావ్ గ్లాసెత్తాడు. ఖాళీగా వుంది.

సామంత్ మరో పెగ్గు తెప్పించాడు. అందులో సోడా కలుపుకుంటూ—

"అంచేత గురూ... పేపర్లో ప్రకటన ఇద్దాం"

ఆశ్చర్యంగా చూశాడు సామంత్.

"అవును బాస్. ఫలానా ఊహా ఊర్వశి అనే పెయింటింగ్ వేసిన చిత్రకారుడు వెంటనే ఫలానా అడ్రెస్‌కొచ్చి కలవవలెను. అతనికి తగిన బహుమతి కూడా ఇస్తాం అని ప్రకటించామనుకో... వాడే తన్నుకుంటూ మన దగ్గరకొస్తాడు. ఏమంటావ్!"

సామంత్ మాట్లాడలేదు. కొన్ని క్షణాల తర్వాత...

"బాగానే వుంది గానీ, మనం అడ్రసిస్తే అందరికీ..."

పకాల్న నవ్వాడు సుబ్బారావు.

"ఈ సుబ్బారావంత వెర్రి వెధవ కాదు సామంత్. ఏం చేస్తానో ఎలా చేస్తానో నీ కనవసరం. రెండ్రోజుల్లో ఆ ఆర్టిస్టులంతా ఓ హోటల్ రూం కొస్తారు. అక్కడ నువ్వు వాళ్ళని ఇంటర్వ్యూ చేసుకోవచ్చు. నీ పేరుగానీ, అడ్రెస్‌గానీ బయటికి రాదు. ఓకే? నీకు లాగానే ఆలోచించాడు నారాయణ తివారి"

"అతనెవరు?"

"గోవిందా బిహారి బ్రదర్. పాపం అతనిదో విషాద గాథ"

"కథలొద్దు... విషయానికి రా!"

ఇంతలో స్టీవార్డ్ వచ్చి సుబ్బారావుతో

"సర్! మీకు ఫోను" అన్నాడు.

సుబ్బారావు విసుగ్గా లేస్తూ—

"ఛ... ఇక్కడ కూడా వూపిరి తీసుకోనివ్వరు కదా... వుండు గురూ... ఇప్పుడే వచ్చేస్తాను" అని కౌంటర్ దగ్గరకెళ్ళి ఫోనందుకున్నాడు:

"హలో... ఎవరూ? అవున్నేనే సుబ్బారావ్‌ని... అరెరె... నువ్వా గురూ. పెద్దాడివై పోయావ్... సెంట్రల్ మినిస్టరంటే మాటలా!



అదీ కాబినెట్ రాంక్... ఏమిటి? నా కన్నా చిన్నాడివా? అదే గురూ... ఆ వినయమే నిన్ను జీవితంలో పైకి తెచ్చింది."

పకాల్న నవ్వాడు సుబ్బారావు.

రాయబారం సీన్లో మైకు లేకుండా దుర్యోధనుడు పద్యం పాడినట్టు అరుస్తున్నాడతను.

"ఊఁ ఏమిటి విశేషాలు? ఎవరు? కపాడియానా? వాడిప్పుడు మణిపూర్లో పెద్ద బిజినెస్ మాగ్నెట్ గురూ! నేనా మధ్య అస్సాం వెళ్ళినప్పుడు గౌహతి ఎయిర్‌పోర్ట్‌లో కలిసి పది నిమిషాలు మాట్లాడాడు. నిన్ను కూడా అడిగాడు... ఏమిటి? నేనా? అంత అర్జంటా గురూ... కానీ ప్రస్తుతం నేను చాలా బిజీ. ఆ... అమెరికా నుంచి మా ఫ్రెండొకరొచ్చాడీ మధ్యే వాడో సమస్యలో ఇరుక్కున్నాడు. ప్రస్తుతం అతని గొడవలో వున్నాను.

ఎప్పుడు? రెండ్రోజుల తర్వాత? అలాగే తప్పకుండా వస్తాను. ఏమిటి ఫ్లైట్ టికెట్ బుక్ చేస్తావా? నీ ప్రేమను కాదనడానికి నేనెవర్ని గురూ! అన్నట్టు బిస్మిల్లా ఖాన్ ఆ మధ్య కాశ్మీర్‌లో కనిపించి ఆ విషయం అడిగాడు. నేను వారం తర్వాత కన్యాకుమారి వెళ్ళి కనుక్కుంటానన్నాను. అబ్బెబ్బె! వద్దు గురూ... అలాంటి గొడవలొద్దు నేనున్నాను గదా? అలానే మరిక వుంటాను. ఓ యస్... తప్పకుండా వస్తాను. వుంటాను గురూ... థాంక్యూ" ఫోన్ పెట్టి సామంత్ దగ్గర కొచ్చి కూర్చున్నాడు.

"ఎవరతను?" అడిగాడు సామంత్.

"మనవాడే! సెంట్రల్ మినిస్టర్"

"అదిసరే గానీ ఎందుకలా అరిచి మాట్లాడతావ్?"

పకాల్న నవ్వి—

"వాడికి చెముడు గురూ, బ్రహ్మ చెముడు" అన్నాడు.

"చెప్పు ఏం చేద్దామంటావ్?" అడిగాడు సామంత్.

గ్లాసు ఖాళీ చేసి సిగరెట్ వెలిగించి—

"అంచేత పేపర్లో ప్రకటన ఇవ్వడం బెస్ట్ అని నా ఉద్దేశం..."

"బాగానే వుంది గానీ సక్సెస్ అవుతుందంటావా?"

"సరిగ్గా ఇలాంటి అనుమానమే వెస్ట్ బెంగాల్లో ఆశా ఛటర్జీకో జస్ట్ టు డేస్‌లో సాల్వ్ చేశాను. ఆ తర్వాత నా తెలివి తేటలు చూ ఆశ్చర్యపోయి ఆమె నన్ను బెంగాల్లోనే సెటిలవమంది. కానీ నీకు తె సుగా నాకు ఆంధ్రులున్నా, ఆంధ్రదేశమన్నా ప్రాణమని... నో అ వదిలేశాను"

"సర్లే! ఇంతకీ ఎంత ఖర్చవుతుందంటావ్?"

"నీకు తెలీనిదేముంది? సుబ్బారావు పథకాలు చాలా చీప్. అం చవకబారు పథకాలని అపార్థం చేసుకోకు. ఖరీదు చాలా చీప్ అని నా ఉద్దేశం."

"చెప్పు సుబ్బారావ్... ఎంతవుతుంది?" అసహనంగా అన్నాడు సామంత్.

సుబ్బారావ్ తనలో తాను లెక్క పెట్టుకున్నట్టుగా—

"తెలుగులో ఆరు... ఇంగ్లీషు నాలుగు...ఉర్దూ రెండు...మొత్తం కలిసి జస్ట్ ఎంత గురూ నలభైవేలు కొట్టు చాలు."

సామంత్ మాట్లాడకుండా వెంటతెచ్చిన బ్రీఫ్‌కేస్‌లోంచి నలభైవేలు తీసి సుబ్బారావ్‌కిచ్చి.

"సాధ్యమైనంత త్వరలో పనయేలా చూడు" అన్నాడు.

"జస్ట్ రెండ్రోజులు గురూ... జస్ట్ నలభై ఎనిమిది గంటలు వెయిట్ చెయ్యి చాలు. ఈ లోపల మన డెవలప్‌మెంట్ గురించి ఫోన్ చేస్తాగా?"

"ఓకే. పద వెళ్దాం" లేచాడు సామంత్.

సుబ్బారావు చిన్నగా నవ్వి-

"నాకింకా వేరే అపాయింట్‌మెంటుంది. అగర్వాల్ అని రాజస్తాన్ నుంచి వస్తున్నాడు. పాపం అతనిదో విషాద గాథ."

"సర్లే. నేను వెళుతున్నాను" అని సామంత్ రెండడుగులు వేశా



"దిగులు పడకు బాస్! రెండ్రోజుల్లో నీ ఊహా ఊర్వశి చిత్రకారుడెవరో తెలుసుకుంటావ్. బెస్టాఫ్ లక్!"

* * * *

ఆ రాత్రి

భోజనాలయ్యాక తన ఆఫీస్ రూంలో ఓ గంట కూర్చుని తన గది వేపు వెళుతున్న సామంత్‌ని చూసి చిన్నగా నవ్వుకుంది దీపిక.

గదిలోకి అడుగుపెట్టిన సామంత్. ఒక్కసారిగాఆశ్చర్యపోయాడు మంచం చుట్టూ మల్లెపూల తోరణాలు వేలాడుతున్నాయి. తెల్లటి దుప్పటి మీద మల్లెలు, సన్నజాజులు పరిచి వున్నాయి. వాటిమధ్య గులాబీలు హృదయాకారంలో పేర్చి వున్నాయి.

గదిలో ఓ మూలగా అగరొత్తులు వెలుగుతున్నాయి.

టేబుల్‌మీద స్వీట్స్, పాలు వున్నాయి.

అతనికి ఒక్కసారిగా ఆ పూలన్నీ తెంపి ముక్కలు చేసి మంచం మీద పెట్రోల్ పోసి అగ్గిపుల్ల గీయాలన్నంత ఆవేశం, ఆగ్రహం కలిగాయి. ఎవడో బొమ్మలు గీసి బతికే వాడికుందు రోజుల తరబడి నగ్నంగా నిల్చున్న ఆడదానికి

ఇలాంటి అలంకరణలు, హంగులు, ఆర్భాటాలు ఎందుకు?

వీధిలో రాయిని తీసుకెళ్ళి గుళ్ళో పెడితే అది దేవుడవ్వొచ్చునేమో గాని వీధిన పడిన ఆడది ఇల్లాలవడం అసాధ్యం.

తాను చేసిన వెధవ పని తనకు తెలియదనుకుని ఈ నాటకం ఆడుతోందన్న మాట.

మల్లెపూలు వాసన చూసి, ఆమె అందాన్ని చూసి భ్రమపడి దగ్గర అవుతానని కలలు కంటోంది కాబోలు.

అవును.

ఇంతకాలం ఆమె అందాన్ని చూసి ఆకర్షణచూసి తాను దారుణంగా మోసపోయి కళ్ళు మూసుకుని గుడ్డివాడిలా ప్రవర్తించాడు. కాయితపు పువ్వుని స్వచ్ఛమైన మల్లెపూవని భ్రమించి ఆరాధించాడు. ఆమె అడిగిన

నాటకానికి తెరపడిందనీ, ఆమె నిజ స్వరూపం తనకు తెలిసిపోయిందనీ తెలీక ఇంకా ముగ్ధలా ఏమీఎరుగని ముగ్ధలా ప్రవర్తిస్తోంది.

గాజుల చప్పుడికి వెనక్కి తిరిగాడు.

అక్కడ-

బంగారుజరీఅంచున్న తెల్లచీర, జాకెట్‌తో పాలు,పసుపూ,రక్తంత కుంకుమ కలిపి తయారుచేసిన బొమ్మలా-

రామప్పగుడి నాగిని జీవంపోసుకుని నడిచివచ్చినట్టు అజ్ఞాతశిల్పి ఊపిరితో రూపందాల్చి శతాబ్దాలుగా గుహల్లోవున్న ఎల్లోరా శిల్పకన్య ఊపిరి పోసుకుని అక్కడ ప్రత్యక్షమైనట్టు ప్రపంచకావ్యాల్లోని రమణీయత, స్నిగ్ధత్వం, లావణ్యం అంతా ఆమెలో మూర్తీభవించి-

గంధర్వకన్యలు ఆమెనే ఊపిరిబిగపట్టి అసూయతో చూస్తున్నట్టు

మణిదీపశిఖలా-

విద్యుల్లతలా-

హంపీకన్యలా

నిలబడుంది

అమూల్య!!

అతను రెప్పవేయడం మర్చిపోయినట్టు ఆమెనే చూస్తున్నాడు. వర్తమానాన్ని మరిపింపజేసే ఓ అద్భుతాన్ని చూస్తున్నట్టు ఆ మహోన్నత సౌందర్యంలో లీనమైపోయాడు.

రెండుక్షణాలు-

అంతే-

తల విదిలించాడతను. భయంకరమైన వాస్తవం అతని అంతరంగాన్ని తట్టింది. గాలిలేక స్తంభించిన ప్రకృతి ఒక్కసారి ప్రళయ ప్రభంజనానికి లోనైనట్టు

అతను వణికిపోయాడు.

"నేను వద్దంటున్నా దీపికే బలవంతంగా ఇలా"

మోహనరాగం ఆలపించాల్సిన ఆమె మానసవీణ తీగతెగి అపశృతిని సంజాయిషీగా పలుకుతోంది.



అతను మాటాడలేదు.

విసురుగావెళ్ళి కిటికీలోంచి బయటకు చూడసాగాడు.

వెన్నెల చల్లగా వుంది.

చంద్రుడు మత్తగా నవ్వుతున్నాడు.

తారలు గుసగుసలాడుకుంటున్నాయి.

అమూల్య బాధపడలేదు.

జరగబోయే సన్నివేశాన్ని ముందుగానే ఊహించిన ఆమెమనస్సు దీనికి సిద్ధపడే వుంది.

అయినా-

కొడిగట్టిన దీపాన్ని తిరిగి వెలిగించాలనే గోరంత ఆశ నెమ్మదిగా కదిలింది.

వెన్నెల బొమ్మలా నడిచి అతనిదగ్గర నిలబడింది. ఆమె శరీరం నుంచి వస్తోన్న మత్తయిన పరిమళం అతను భరించలేకపోతున్నాడు.

అసహనంగా వెనక్కి తిరిగి చూశాడామెవేపు.

వర్షించబోయే శ్రావణమేఘాల్లా వున్న ఆమె కళ్ళలోకి చూసి విసురుగా తలతిప్పాడతను.

ఆమె నెమ్మదిగా అతని భుజంమీద చేయి వేసింది.

కాల్చిన ఇనుపకమ్మి అతని భుజంమీద పడ్డట్టు విసురుగా విదిలించాడు.

"నేను నేనుచేసిన తప్పేమిటి?" వణుకుతున్న స్వరంతో అడిగింది.

అతను వెనక్కితిరిగి చూశాడామెను.

బంగారు కలశంమీద పన్నీటిబిందువుల్లా-

ఆమె చెక్కిళ్ళమీద కన్నీరు జారిపోతుంది.

"చేసిన తప్పు ఒప్పుకుంటే మనిషివవుతావు అమూల్యా! చెప్పించుకుంటే ఆ తప్పు రెట్టింపవుతుంది" అన్నాడతను.

"తెలిసి నేనే తప్పుచేయలేదు"

"హత్యలు చేయడమే వృత్తిగా పెట్టుకున్న హంతకుడుకూడా ఇదే మాటంటాడు"

"అంత దారుణం నేనేంచేశానో చెప్పి అప్పుడు శిక్షించండి"

"నువ్వు విధించిన శిక్షను అనుభవిస్తున్నవాణ్ని నేను నిన్నెలా శిక్షించను?"

"ఏమండి" ఆశ్చర్యంగా చూసిందతన్ని.

శిక్ష తాను విధిస్తే అతను అనుభవిస్తున్నాడా?

"అవును అమూల్యా నువ్వేంచేశావో నీకు తెలుసు. ఆ విషయం నాకు తెలిసిపోయిందని కూడా ఇప్పుడు నీకుతెలుసు. నీకు తెలీదేమోకాని ప్రకృతిని ఎక్కడయినా భరించగలనేమో కానీ భార్యాభర్తలమధ్య దాన్ని భరించలేను. అంతటి వైద్యం మరొకటిలేదు."

ఆమె నిశ్చల ప్రతిమలా నిలబడింది.

అతను మాట్లాడే మాటల్లో తనకెక్కడా ఏవిధమైన ఆధారంకనీసం చిన్న ఆనవాలుకూడా కనిపించడం లేదు. "నేను మళ్ళీచెబుతున్నాను తెలిసి నేనేం తప్పుచేయలేదు. నన్ను నమ్మండి ప్లీజ్"

పగిలిన గాజుబొమ్మలా అతని పాదాలముందు కూలబడిందామె.

అతను రెండడుగులు వెనక్కివేసి అన్నాడు.

"భార్యాభర్తల మధ్య సంబంధానికి నమ్మకమే ప్రధానమైతే పది రూపాయిలకు ఒళ్ళమ్ముకునే ఆడదికూడా ఆ పది నిముషాలూ ఆమగాణ్ని నమ్ముతుంది అమూల్యా"

ఆమె విభ్రాంతితో వింటోంది.

"అంచేత భార్యాభర్తలమధ్య ఉండాల్సింది నమ్మకంకాదు- పవిత్రతం అది ముఖ్యమని నా నమ్మకం"

పవిత్రత!!

తన ఊహలకు, ఆలోచనలకు, అంచనాలకు అందని పదాలు ఉప యోగిస్తున్నాడతను.

"అంచేత ఈరోజు మన బయోలాజికల్ నీడ్ తీర్చుకోడానికి ఈ రాత్రిని వేదిక చేసుకుంటే అప్పుడు పవిత్రతకు పవిత్రమైన మాంగల్యా నికి అర్థమేమిటో ఏవేదాలు చెపుతాయో నాకుతెలీదు."

"అంటే అంటే" ఆమె ఏదో అనాలని ప్రయత్నించింది.



"అవును. అవసరాలు తీర్చుకోడానికే పెళ్ళయితే దానికి మాంగల్యం సాంప్రదాయం. ఇవన్నీ అనవసరం. ఆడా మగామధ్య కేవలం ఆ అవసరమే వుండనుకుంటే దానికి మాంగల్యాన్ని అడ్డుపెట్టుకోవడం దారుణం కదూ"

ఆమెనిచూసి నవ్వుతూ అన్నాడతను.

అతన్ని వింతగా ఆశ్చర్యంగా అర్థంకాని సమస్యలా చూస్తూ—

"ఏవిటి ఏవిటి మీరనేది?

అతను సిగరెట్ వెలిగించాడు.

"అర్థంకాలేదా? అవును నిద్రనటించే వాణ్ని లేపడం చాలాకష్టం. నీకు నిజంగా అర్థంకాకపోతే అర్థమేలా నేను చెప్పను కాలమే చెప్తుంది"

"ఇంతకన్నా మీ చేతుల్తో చంపేయండి ఆనందంగా చచ్చిపోతాను" కుమిలిపోతూ అందామె.

అతను నవ్వాడు.

నవ్వుతూ ఆమె చుబుకాన్ని మునివ్రేలితో పైకెత్తి ఆమె కళ్ళలోకి చూస్తూ.

"నా చేతులు చాలాపవిత్రమైనవి అమూల్యా" అన్నాడు.

ఆమె హృదయం వేయి శకలాలుగా పగిలి ఒలికిపోయిన కన్నీటిలో ఓదార్పును వెదుక్కుంటోంది.

"అంచేత ఇంకెప్పుడూ మెలోడ్రామా ప్లేచేయకు. అసహ్యంనాకు. విధి మన జీవితాలకు విధించిన ఈ నిర్ణయం శాపమో వరమో చెప్పలేను గాని ఒక్కటిమాత్రం నిజం"

తలెత్తిచూసే ఓపిక లేదామెకు.

ఆమె శరీరంకన్నా మనస్సు ఘోరంగా అలసిపోయింది.

సిగరెట్ గది మూలకువిసిరి అన్నాడు.

"ఇకనుంచీ లోకం దృష్టిలో మాత్రమే మనం భార్యాభర్తలం. అంతకుమించిన సంబంధం మనిద్దరిమధ్యా ఏదీ లేదని మర్చిపోకు. కలలో కూడా మళ్ళీ ఇలాంటి సన్నివేశాన్ని సృష్టించకు"

అతను విసుగా వెళ్ళి సోఫాలో పడుకున్నాడు.

ఆమె విధివంచితలా, పరాజితలా–

మూర్తీభవించిన శోకంలా అలాగే కూర్చుంది.

ఆమె మనస్సులో ఏ భావమూ లేదు. ఏ ఆలోచనా లేదు. గుండెల్లో బడబానలం దాచుకున్న సాగరంలా వుంది.

గది గోడలు ఆమెవేపు జాలిగా చూస్తున్నాయి.

అగరొత్తులు ఆశలాకాలి బూడిదవుతున్నాయి.

ఎయిర్‌కండిషనర్ చేస్తున్న మృదువయిన శబ్దం సన్నగా రోదిస్తున్న ఆమె ఆత్మఘోషలావుంది. నెమ్మదిగా లేచింది.

దుప్పటిమీదున్న పూలు ఆమెను భయంగా చూస్తున్నాయి. వేలాడుతున్న తోరణాలు ఊపిరి బిగబట్టాయి.

ఆమె వంగి ఓ గులాబీని అందుకుంది. ఆ మేర దుప్పటిమీదున్న హృదయాకారంలో ఖాళీ ఏర్పడింది.

ఆమె నిర్వేదంగా చూసిందా శూన్యాన్ని.

ఆ తర్వాత మరోపూవు–అలా హృదయం ఖాళీ అయ్యేంతవరకూ తీసి ఆ పూలను బెడ్ అంతా విసిరింది.

ఆ తర్వాత ఓ దిండు తీసుకుని నేలమీదవేసి మంచానికి ఆనుకుని మోకాలుమీద గడ్డంమోపి–

పాలరాతి నేలమీద గడ్డకట్టిన స్వచ్ఛతలా మెరుస్తున్న కాంతిని చూస్తూ చిన్నగా నవ్వుకుంది. తరతరాల విషాదం–

ఆ నవ్వులో ప్రతిఫలించి ఆ గదిని భయపెట్టింది. రాలి పడబోతున్న కన్నీటి బిందువును వేలితో చిదిమి అప్పుడు చూసిందామె.

తన పక్కనే గాలికి సన్నగా వణుకుతోన్న ఓ నీలిరంగు కాయితాన్ని. తాను దిండు తీసినప్పుడు దిండుకిందున్న ఆ కాయితం నేలమీద పడిందని గ్రహించి అందుకుని మడత విప్పి చదివింది.

"వదినా!

మీ దాంపత్యం గులాబీల్లా, అందంగా, మల్లెలూ సన్నజాజుల్లా



సౌరభాన్ని వెదజల్లుతూ కలకాలం నిలిచి పోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ–

నీ
దీపిక"

ఆమె నవ్వలేదు.

యాంత్రికంగా ఆమె చేతులు ఆ కాయితాన్ని నలిపి మూలకు విసిరాయి.

అక్కడ—

సామంత్ పారేసిన సిగరెట్‌కు అంటుకుని ఆ కాయితం నెమ్మదిగా కాలిపోసాగింది.

* * * *

"నా పుట్టుమచ్చ రహస్యం చెప్పవా–ప్లీజ్!"

"చెప్పకూడదు–గురువుకోప్కం వస్తుంది."

"ఎవడా గురువు?" కోపంగా అడిగింది దీపిక.

"తప్పు. ఎవడాగురువు అనకూడదు" అన్నాడు సతీష్‌చంద్ర.

"మరి ఎవరా గురువుగాడు అనాలా?"

"తప్పు! అలా అమర్యాదగా మాట్లాడితే గురువు శపిస్తాడు."

"ఏమని?"

"మనపెళ్ళి త్వరగా జరిగిపోవాలని–"

కసుక్కున అతని జబ్బమీద గిల్లింది.

కెవ్వుమన్నాడు సతీష్ చంద్ర.

"నేను సీరియస్‌గా అడుగుతుంటే నీకు జోక్‌లావుందా?" అంది కోపంగా.

"జోకంటే గుర్తొచ్చింది. ఓ జోక్ చెప్పనా?"

"వద్దు."

"ఏం?"

"నాకిష్టంలేదు"

"అదే పెద్ద జోక్?" పెద్దగా నవ్వాడతను. వస్తున్న నవ్వును పెదవుల మధ్య బిగిస్తూ—

"ఒక్క క్షణం సీరియస్‌గా వుండలేవా?" అంది.

"ఏం చెయ్యను దీపూ! తెలుగు సీరియల్స్ చదివి చదివి సీరియల్స్ చూసిచూసి సీరియస్‌నెస్ అంటే ఏవిటో తెలీకుండాపోయింది" అన్నాడు దిగులుగా.

"నమస్తేనన్నా. ఏంది పొద్దుపొద్దుగల తోలుకొచ్చినవ్ పోరిని" తిప్పి చూశాడు సతీష్‌చంద్ర.

బారెడు ఛాతీని తవాయించి, బెల్ట్‌పాంట్ మీద అంతకన్నా టైట్‌షర్టు టక్‌చేసి మెడలో స్టీల్ చెయిన్ వేసుకుని దుబ్బులా పెరిగిన గడ్డం మీసాలు జుట్టుతో కాశ్మీరీ కిమామ్ కిళ్ళీ నములుతూ, నవ్వుతూ నిలుచున్నాడు ఓ వ్యక్తి.

"హావన్నా—నువ్వెందే పొద్దుపొద్దుగల డూటీల ఎక్కినవ్" అన్నాడు సతీష్‌చంద్ర. ఓ క్షణం ఆ వ్యక్తి ముఖంలో రంగులుమారాయి. వెంటనే తేరుకుని ఎర్రటి కళ్ళతో నవ్వుతూ అన్నాడు.

"అవ్ తమ్మీ... ఈరోజిక్కడ ఇందిర పార్క్‌ల డూటీవేసింద్రు. వస్తాతమ్మీ" అంటూ వెళ్ళిపోయాడు.

"ఎవరతను?" చిరాగ్గా అడిగింది దీపిక.

"ఈరోజు ఈ పార్క్‌కి గూండా" అన్నాడు నవ్వుతూ.

"పార్క్‌కి గూండా ఏవిటి?" ఆశ్చర్యంగా అంది.

"నీకు తెలీదా? అయితే నీకో రహస్యం చెప్పనా? పోలీసోళ్ళు హైదరాబాద్‌లో వున్న ప్రతి పార్క్‌కి రోజుకొక గూండా చొప్పున డ్యూటీ వేస్తారు."

"అదేవిటి? ఎందుకు?" మరింత ఆశ్చర్యంగా అడిగింది.

"ఎందుకంటే—ఇలా మనలా కబుర్లు చెప్పుకుంటున్న జంట దగ్గరికొచ్చి ఇందాక వాగాడే అలాంటి వాగుడు వాగుతాడు. అప్పుడు నాలాంటివాడు వాడ్ని ఏదో అంటాడు. వాడూ వీడూ కలిసి ఓ ఫైటింగ్‌సీన్ క్రియేట్ చేస్తారు. అప్పుడు దగ్గరలోవున్న చెట్టుచాటునుంచి ఆనందంగా



ఇదంతా గమనిస్తున్న పోలీసు హఠాత్తుగా ప్రత్యక్షమై నాలాంటివాడ్ని స్టేషన్‌కి తీసుకెళతారు."

"మరి వాడ్ని?"

"వాడు ఆ డిపార్ట్‌మెంట్ వాడేగా? అఫ్‌కోర్స్ డైరెక్ట్‌గా కాదనుకో."

"మరి నిన్ను స్టేషన్‌కి తీసుకెళ్ళడం దేనికి?"

"సృష్టించిన రికార్డ్ పడిపోకుండా"

"అంటే?"

"లాకప్‌డెత్‌లకు మన రాష్ట్రం ప్రపంచ ప్రఖ్యాతినార్జించిందిగదా! అలా రోజుకు నలుగురి చొప్పున లాకప్‌లో చావగొడుతూ మన దేశ ఖ్యాతిని నిలబెడుతూ సారే జహాసే అచ్ఛా అని కోరస్‌లో మనమంతా పాడుకోవాలని"

"బాప్‌రే" భయంగా అని.

"మరి నిన్ను వాడేం అనలేదే?" అంది.

"ఏది? సుందెళ్ళ అసలు పార్క్‌లో ఎంతమందున్నారో ఇన్స్పెక్టు చేసి ఆ తర్వాత డ్యూటీ మొదలు పెడతాడన్నమాట"

"అయితే వెంటనే ఇక్కడ్నించి వెళ్ళిపోదాం" లేచిందామె.

నవ్వుతూ అన్నాడు సతీష్‌చంద్ర.

"కంగారుపడకు. కూర్చో. వాడిప్పుడే రాడులే. పైగా పోలీస్‌కూడా వచ్చినట్టులేదు" అన్నాడతను.

"అసలు ఈ రహస్యాలన్నీ నీకెలా తెలుసు?" అనుమానంగా అంది.

"రహస్యాలు తెలుసుకుని చెప్పడం నా హాబీ?"

"అంతేనా లేక ఆ గూండాగాడు నీ పార్ట్‌నరా?"

"వాడు నా పార్ట్‌నర్ అయితే ఈ బాధలెందుకు దీపూ. ఏనాడో ఏ ఏమ్మెల్లేనో... ఏ.సి.పి.నో అయుండేవాణ్ణి" అన్నాడు.

పెద్దగా నవ్వి అంది దీపిక.

"నీకో శుభవార్త"

"శుభవార్త— ఏమిటది?"

"చెప్పుకో చూద్దాం"

ఓ క్షణం ఆలోచించి

"కొంపతీసి హైదరాబాద్ సిటీ బస్సుల్లో లేడీస్‌కి రిజర్వేషన్ [illegible]శారా!" ఆనందంగా అన్నాడు.

"కాదు"

"మరి సిటీబస్‌లు కరెక్టుగా స్టాప్‌దగ్గర ఆగుతాయటా?"

"కాదు" ఆమె పెదవులు బిగించింది.

"పాసింజర్స్ పట్టుకు వేలాడ్డానికి బస్ చుట్టూ బయట రాడ్స్ [illegible]తారటా?"

"కాదు" ఆమె కళ్ళలో ఎరుపు జీర.

"కండక్టర్ చిల్లర కరెక్టుగా తిరిగిస్తాడటా?"

"కాదు" కోపంగా ముక్కు ఎగబీల్చింది.

"వికలాంగులకు లాగానే, తాగుబోతులుకూడా రెండు [illegible] రిజర్వ్ చేస్తారటా?"

"ఈ బస్‌ల గొడవ తప్పితే నీకింక శుభవార్తలేమీ వుండవా[illegible]రుగా అంది.

రెండు క్షణాలు ఆలోచించి ఉత్సాహంగా అన్నాడు.

"యురేకా! దొరికింది!"

"ఏమిటది?"

"ఆటోవాళ్ళకి ప్యాసింజర్స్‌తో మర్యాదగా మాట్లాడ్డం ట్రెయిని[illegible] ఇస్తారట అవునా?"

ఆమె లేచి నిలబడింది.

"అదేవిటి?" ఆశ్చర్యంగా అడిగాడు.

"నీకు బతుకులో బస్‌లు, ఆటోలు తప్పితే వేరే సమస్యలున్న[illegible]లేదు. నీలాంటి వాడికి శుభవార్తలు చెప్పేకన్నా ఆ గుండా గాడికి [illegible]కోవడం బెస్ట్!"



"అన్యాయం దీపూ" లేచి ఆమె చేయి పట్టుకుని అన్నాడు. ఆమె చేయి విదుల్చుకుని విసురుగా వెళ్ళబోయింది.

"ఆగు దీపూ— ప్లీజ్. ఆ శుభవార్తేమిటో చెప్పడం నావల్ల కాదు, నువ్వే చెప్పు" అన్నాడు.

ఆమె ఆగింది. ఓసారి అతని ముఖంలోకి చూసి—

"మా అన్నయ్య అమెరికా నుంచి వచ్చాడు" అంది.

"అలాగా! అది మీ వదినకు శుభవార్తవుతుంది. నాకెందుకు?"

"కొంచెం కూడా సీరియస్‌గా ఆలోచించవు కదా..." కోపంగా కసిరింది.

"ఏమిటి రోజూ సీరియస్. సీరియస్ అని చంపేస్తున్నావ్, కొంపతీసి జిడ్డు కృష్ణమూర్తి ఫిలాసఫీ చదివొచ్చావా?"

ఆమె కోపంగా చూసిందతన్ని.

"ప్లీజ్! అలా చూడకు దీపూ... కలకత్తా కాళిక గుర్తొస్తోంది నాకు"

ఆమె రోషంగా నాలుగడుగులు వేసింది.

"ప్లీజ్ ఆ శుభవార్తేమిటో చెప్పవూ?"

"చెప్పను"

"ఆల్‌రైట్ దీపూ. సీరియస్‌గా చెపుతున్నాను. నువ్వు చెప్పకపోతే, ఈ రోజు నుంచే నేను గూండాల్లో కలిసిపోతాను" అన్నాడు సీరియస్‌గా.

నవ్వింది దీపిక.

"మా అన్నయ్య అమెరికానుంచి వచ్చాడంటే పెళ్ళి విషయం అడిగేయొచ్చు" అంది.

"ఎవరి పెళ్ళి"

"మా తాతా బామ్మలది!"

"ఓహో... అలాగా! ఇంకా పెళ్ళి చేసుకోలేదా పాపం?" బాధగా అడిగాడు.

"నీ జోకులకి వేళాపాళా లేదా?"

ఆకాశాన్ని చూసి ఓ క్షణం ఆలోచించి అప్పుడన్నాడు.

"అర్థమైంది దీపూ! మన పెళ్ళి విషయం. అంతేగా?"

"చాలా తొందరగా గ్రహించావ్, కంగ్రాట్స్!" అంది.

"థాంక్యూ... అయితే ఈరోజు నుంచి ఎక్సర్‌సైజ్ ఇంకా బాగా చేస్తాను."

"ఎందుకు?"

"పెళ్ళి దగ్గర పడుతోందిగా?"

"షటప్!"

పకాల్న నవ్వాడతను.

"ఎందుకు నవ్వుతావ్?"

"షటప్ అన్నావు గదా? నోరు మూసుకుని పెళ్ళయితే చేసుకుంటాను గానీ, శోభనం రోజు ఎలాగా అని ఆలోచిస్తే నవ్వొచ్చింది"

"సిగ్గులేకపోతే సరి" వస్తున్న నవ్వును దాచుకోలేక నవ్వింది.

"ఎప్పుడూ? ఈరోజే అడుగుతావా?"

"యస్. ఈరోజే మా వదినకు చెప్పి మా అన్నయ్యకు చెప్పమంటాను"

"ఏం తమ్మీ. ఏమంటుంది పోరి" గూండా పాన్ నములుతూ నిలబడి వున్నాడు. వెనక్కి తిరిగి చూశాడు సతీష్‌చంద్ర.

వాళ్ళకి పదిగజాల దూరంలో ఓ చెట్టు చాటున నిలబడి తొంగి తొంగి చూస్తున్నాడు పోలీస్.

"డూటీ అయిపోయిందా అన్నా" అన్నాడు సతీష్ చంద్ర.

"లే తమ్మీ గిదో- గిప్పుడే షురు చేసిన"అన్నాడు పాన్ ఉమ్మేస్తూ.

"గట్లనా- ఇంకో గిరాకీ చూసుకోరాదే" అన్నాడు.

"లేతమ్మీ- గియ్యాలెందుకో బాడకావ్‌గాళ్ళు శాన తక్కువ మందొచ్చిండ్రు" అన్నాడు దిగులుగా.

"నీలాంటి బాడ్‌కోవ్ గాళ్ళ బాధతో పరేశాన్ అయుంటాడు" అన్నాడు సతీష్‌చంద్ర. గుండా కళ్ళు ఇంకా ఎర్రగా మారాయి.

"ఏందిరా సాలె, ఏం కూసినవ్ బే"



విసురుగా వచ్చి అతని షర్ట్ పట్టుకున్నాడు గూండా—

అంతే-

పిడికిలి బిగించి మెరుపు వేగంతో అతని గడ్డంకింద బలంగా కొట్టాడు సతీష్‌చంద్ర.

"ఫట్"మన్న శబ్దం—

ఆ వెంటనే అతను వెనక్కి విరుచుకు పడడం క్షణంలో జరిగిపోయాయి. సతీష్‌చంద్ర వేగంగా వెళ్ళి

లేవబోతున్న అతని డొక్కలో బలంగా తన్నాడు.

బాధతో కడుపు పట్టుకుని—

"అమ్...మ్...మ్మా" అన్నాడతను.

"బాస్టర్డ్! ఎవడ్రా సాలె... నువ్వు సాలె. నీ బాబు సాలె"

కాలితో అతని ముఖంమీద తన్నాడు.

అతను నేలమీద బాధగా దొర్లుతున్నాడు.

"ఏయ్... ఏవిట్రా దొంగనా కొడకల్లారా... పబ్లిక్ పార్క్‌లో ఏంటీ న్యూసెన్స్" పోలీసు ముఖంలో ఆనందం తాండవిస్తుండగా పరుగెత్తుకొచ్చాడు.

దీపిక కొయ్యబారి చూస్తోంది.

సినిమాల్లో... నవలల్లో చదవడమేగానీ... నిజ జీవితంలో ఇలాంటి సన్నివేశం ఎదురవడం ఆమెకదే ప్రథమం.

"నడువ్‌రా పేసన్‌కి" సతీష్ చంద్ర చేయి పట్టుకు లాగాడు పోలీస్.

"నీ ఎస్సై ఎవడ్రా వెధవ నాకొడకా"

చెయి విదిలించుకుని కోపంగా అడిగాడు సతీష్‌చంద్ర.

పోలీస్ షాక్ తిన్నాడు.

ఓ క్షణం అతన్ని చూసి—

"ఏం కూశావ్‌రా బాడకోవ్" ఆవేశంతో లాఠీ ఎత్తాడు.

"నోర్ముయ్" గర్జించాడు సతీష్‌చంద్ర.

"పంది నోమ్ము తిని ఒళ్ళు బలిసి కళ్ళు కనిపించడం లే
నీకు బేవార్స్ నా కొడకా!"

పోలీస్ ఆశ్చర్యానికి అంతులేదు, ఎర్ర టోపీని చూస్తేనే గుండె
జారిపోయి బావురుమనేవాళ్ళను చూశాడుగానీ ఇలాంటికేస్ అతని స
సులో మొదటిది.

"సునీల్‌కుమార్ బిశ్వాస్ మహాపాత్ర తెలుసా నీకు?"

తెలీదన్నట్టు భయంగా తలూపాడు పోలీస్.

"వాట్! ఆయనపేరు తెలీకుండా కానిస్టేబుల్ ఉద్యోగం చే
న్నావా? ఎవ్రడా నీకు ఉద్యోగం ఇచ్చింది?"

గతుక్కుమన్నాడు పోలీస్.

ఉద్యోగం ఎవరిచ్చారని అడుగుతున్నాడంటే తన జాతకమంత
తెలిసుండాలి!

రిటైరవబోతున్న సి.ఐ. ఇంట్లో అంట్లుతోమి, బట్టలుతికి, కా
పట్టి, కూరగాయలుతెచ్చి, నాలుగు బూతులు నేర్చుకుని ఈ ఉద్యో
సంపాదించాడు. ఈ విషయం తెలిస్తే తనపని అవుట్!

"సెమించండి బాబూ. మీరెవరో తెలీక నోటికొచ్చినట్టు వాగే
నాను. నా కడుపు కొట్టబాకండి బాబో పిల్లలు గలోడ్ని"

తటాలున కాళ్ళమీద పడ్డాడు.

మూలుగుతున్న గూండా మూలుగును వాయిదావేసుకుని ఆశ్చ
ర్యంగా చూస్తున్నాడు.

"లేరా...దొంగనాయాలా! వెళ్ళి డ్యూటీచేసుకో. మీ సర్కిల్‌కి
చెప్పు. సాయంత్రం నన్నొచ్చి కలవమని. కమాన్ డార్లింగ్!"

దీపిక చేయిపట్టుకుని హుందాగా నడిచి బయటికొచ్చాడు.

ఆశ్చర్యంనుంచి కోలుకుని-

"సునీల్ కుమార్ బిశ్వాస్ మహాపాత్ర ఎవరు?" అంది దీపిక.

పకాల్న నవ్వి అన్నాడతను.

"ఏమో నాకేం తెలుసు? నీకో రహస్యం చెప్పనా? పోలీసోడు
మనమీద పెత్తనం చెలాయిస్తున్నప్పుడు వాడికి తెలీని ఎవడిదో పేరు



వాడి బాప్మర్దినని చెబితేచాలు అటెన్షన్‌లో నిలబడి సెల్యూట్‌చేసి మరీ
వెళతాడు"

"పాపం...మరీ అతన్ని అంతగా తిట్టావెందుకు?" జాలిగా
అంది.

"నీకు తెలీదు దీపూ...బూతులు తిట్టకపోతే వాళ్ళ డిపార్టుమెంట్
మనిషి కాదేమోనని డౌటొస్తుంది" అన్నాడతను నవ్వుతూ.

"ఏమోబాబూ...ఇకనుంచి నీ జాగింగ్ ఈ పార్కులో మాత్రం
వద్దు."

"అదిసరే...ఈరోజు మీ వదినతో మాట్లాడతావా?"

"తప్పకుండా! రేపు నీకు ఫలితాలు తెలుస్తాయి" అందామె
కారెక్కి.

"ఓకే దీపూ...ఆల్ ద బెస్ట్"

కారు కదిలి వేగంగా దూసుకుపోయింది.

* * * *

ఫోన్ మోగింది.

కాఫీకప్పుతో ఆ గదిలోకి అడుగుపెట్టిన అమూల్య-

కప్పు టేబుల్‌మీదపెట్టి ఫోనందుకుంది.

అప్పుడే వచ్చిన సామంత్‌నుచూసి—

"మీకే" అని అందించింది.

విసుగ్గా లాక్కుని "హలో" అన్నాడు సామంత్.

అమూల్య బయటికెళ్ళిపోయింది.

"హలో...నేనుగురూ గౌతమ్‌ని."

ఒక్కక్షణం ఢిల్లీలో ఫైనాన్స్ మినిస్ట్రీలో పనిచేస్తున్న మిత్రుడు
గుర్తొచ్చాడు.

"సువ్వా...ఏమిట్రా విశేషం?" నవ్వుతూ అడిగాడు.

"పెళ్ళి చేసుకున్నావ్ పార్టీ ఇవ్వవా బ్రదర్?"

"అది అడుగుదామని ఫోన్ చేశావా?" నవ్వుతూ అన్నాడు.

"పార్టీకోసం ఫోనెందుకు చేస్తాను? డైరెక్ట్‌గా హైదరాబాదే వస్తాను. ఊఁ ఎలావుంది కొత్తకాపురం?"

ఈ రాస్కెల్స్‌కి ఎంతసేపూ కొత్తపెళ్ళాం, సంసారం గొడవ తప్పితే వేరేదీ గుర్తురాదు కాబోలు.

"కొత్తగానే వుంది" అన్నాడు సామంత్.

"అవునుగురూ...అమెరికానుంచి ఢిల్లీవచ్చి నన్ను కలుసుకో లేదం? పెద్దాడివయిపోయావ్‌బాస్..."

"సారీ గౌతమ్. ఆ రోజు నాదంతా బిజీ షెడ్యూలయిపోయింది. అక్కడున్న మా బ్రదరిన్లా ఇంటిక్కూడా వెళ్ళలేదు తెలుసా?"

"ఇట్సాల్‌రైట్...అన్నట్టు నీకో శుభవార్త."

"నీ శుభవార్తతో రోజు ప్రారంభమయితే ఇక ఈ రోజంతా శుభమే. చెప్పు ఏమిటది?" ఉత్సాహంగా అన్నాడు.

"నీది ప్లాస్టిక్ బిజినెస్ కదూ"

"అవును. నీకు తెలీందేముంది? కొత్తగా అడుగుతావేం?"

"అయితే నీ దశ తిరగబోతోంది బాస్"

"ఏమిట్రా నువ్వనేది?"

"యల్.డి. గ్రాన్యూయల్స్ స్టాకెంతుంది నీ దగర?"

"కరెక్టుగా చెప్పలేనుగానీ పదిటన్నులు మినిమమ్ వుంటుంది."

"టన్ను ఎంత ఖరీదు?"

"నలభయ్ వేలు"

"అయితే ఓ పనిచెయ్‌బాస్! నీ దగ్గరున్న మొత్తం డబ్బుతో వెంటనే యల్.డి. గ్రామ్యూల్ కొనెయ్. ఇంకెక్కడయినా లోను తీసుకునయినా ఎంత ఎక్కువ కొనగలిగితే అంత కొనెయ్!"

"వాట్? ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగాడు.

"చెప్పాగా? నీ దశ తిరగబోతోందని, వాటిరేటు పెరగబోతోంది. దాదాపు డబులయిపోతుంది రేటు! ఇది చాలా కాన్ఫిడెన్షియల్ మ్యాటర్. అంచేత నువ్వెంత కొనగలిగితే అంత కొను. అన్నట్టు ఈరోజు శుక్రవారం కదూ!"



"అవును—"

"సరిగ్గా సోమవారానికి మొత్తం స్టాక్ అమ్మెయ్. లాభాలసీ తర్వాత ఆలోచించుకోవచ్చుగానీ ముందాపని చెయ్."

"అలాగే తప్పకుండా" ఉద్వేగంతో అన్నాడు సామంత్.

"మర్చిపోకుగురూ. సోమవారానికి ఎంత రేటుంటే అంతఅమ్మెయ్. బాగా గుర్తుపెట్టుకో. మండే ఈజ్ యువర్ మార్జిన్!"

"థాంక్స్‌రా గౌతమ్! మెనీ థాంక్స్!" ఆనందంగా అన్నాడు.

"అర్సరేరా. మరి నా షేర్ సంగతేమిటి?" నవ్వుతూ అడిగాడు.

"అది నీ ఛాయిస్ గురూ! నువ్వే చెప్పు."

"తర్వాత చెపుతాను. చెప్పింది గుర్తుందిగా. జాగ్రత్త!"

"అలాగే."

"ఇక వుంటాను. బై"

క్లిక్‌మన్న శబ్దం వినికూడా ఫోన్ని అలాగే పట్టుకుని నిలబడ్డాడు సామంత్. కొద్దిసేపు ఆలోచించి తన స్టోర్స్ మేనేజర్ ప్రమోద్‌కుమార్‌కి డయల్ చేశాడు.

అతను లైన్‌లోకి రాగానే—

"సీ మిస్టర్ ప్రమోద్‌కుమార్ మనదగ్గర యల్.డి. గ్రాన్యూల్స్ స్టాక్ ఎంతుంది?"

"ఇరవై టన్నులుసార్!"

"వెరీగుడ్—మిత్రా ఉన్నారా?" అడిగాడు.

"ఉన్నార్సార్! పిలవమంటారా?"

"ప్లీజ్—"

మరునిముషం మిత్రా లైన్లోకొచ్చాడు.

మిత్రా అతని ఫైనాన్స్ మేనేజర్. హెడ్స్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్స్ అంతా రంచనుగా తొమ్మిదింటికే ఆఫీస్‌లో వుంటారు. ఆపరేటర్ ఇంకా రాకపోవడంతో ప్రమోద్‌కుమార్ స్వయంగా వెళ్ళి మిత్రాని పిలుచుకొచ్చాడు.

"మిస్టర్ మిత్రా! మన బాంక్‌బాలెన్స్ ఎంతుంది?"

ఓ క్షణమాగి చెప్పాడు మిత్రా.

"పది లక్షల ఇరవైఆరువేల ఏడొందల యాభైరెండుసర్!"

"ఐసీ. అయితే మీరు వెంటనే ఓపని చేయండి. మనకి బ్యాంక్ శాంక్షన్‌చేసిన లిమిట్స్ నలభైలక్షలు మనమింకా వాడుకోలేదు కదూ"

"అవున్సార్"

"వెంటనే ఆ నలభైలక్షలూ తీసుకోండి."

"సర్?" అమితాశ్చర్యంతో అన్నాడు మిత్రా.

"యస్ మిస్టర్ మిత్రా బ్యాంక్ బ్యాలెన్స్‌తో కలిపితే యాభైలక్షలయింది కదా? మరో ముప్పైలక్షలు వెంటనేజమునాలాల్‌కి ఫోన్‌చేసితెప్పించండి"

"సర్?"

"ఎస్! ఎంత వడ్డీఅయినా ఫర్వాలేదు. టోటల్ ఎనభైలక్షలు పోగుచేసి రెండువందల టన్నుల యల్.డి. గ్రాన్యూల్స్ వెంటనే కొనేయండి"

"సర్...అది"

"ప్లీజ్ లిజన్ మి మిస్టర్ మిత్రా! చందన్‌లాల్ దగ్గర అంతస్టాక్ దొరక్కపోతే మరెవరి దగ్గరయినాసరే వెంటనే కొనాలి"

"సర్. రిస్క్ తీసుకుంటున్నామేమో!" వినయంగా హెచ్చరించాడు.

"నో ప్రాబ్లెం మిస్టర్ మిత్రా! ఇట్స్ వెరీ అర్జంట్. ప్లీజ్ మీరేమీ ఆలోచించకండి. వెంటనే వెళ్ళిరండి"

"కానీ సర్! మిగతా డైరెక్టర్స్‌తో కూడా ఓమాట చెపితే బావుంటుందేమో!"

"నాట్ నెసెసరీ మిస్టర్! ఐ విల్ మేనేజ్ ద థింగ్స్"

ఫోన్‌పెట్టి సిగరెట్ వెలిగించాడతను.

రెండువందల టన్నులమీద సోమవారానికి వచ్చే లాభాన్ని మనస్సులో లెక్కగట్టాడు. అతని హృదయం ఆనందంతో ఉప్పొంగింది.

ఎగ్జయిటింగ్‌గా థ్రిల్లింగ్‌గా ఫీలయ్యాడు.

ఆ లాభాన్ని చూపించి మిగతా డైరెక్టర్స్‌ను ఎలా థ్రిల్ చేయాలో



ఊహించాడు. ఆ లాభంతో తన బిజినెస్ ఎలా డెవలప్‌చేయాలో ఆలోచించాడు. అవును. రాష్ట్రంలోనే కాక మొత్తం దేశంలో బ్రాంచెస్ ఓపెన్ చేయాలి. అంతేకాదు జపాన్ కొలాబరేషన్‌తో కొత్త ప్లాంట్ ప్రారంభించాలి. అప్పుడు తన బిజినెస్‌కి తిరుగుండదు. దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్తల్లో తానూ ఒకడవుతాడు.

యస్ సామంత్!

ది గ్రేట్ ప్లాస్టిక్ ఇండస్ట్రీ టైకూన్!! ఆ ఊహతో అతని శరీరం జలదరించింది.

అవును మరి. మిత్రా అన్నట్టు తాను తీసుకునేది రిస్కే! కానీ రిస్క్ తీసుకోకుండా కష్టపడకుండా జీవితంలో పైకి ఎదగడం అసాధ్యం

ఒక్క క్షణం ఒకే ఒక్క క్షణం సరిగ్గా ఈ ఒక్కక్షణమే.

డ్రైటాయిట్‌లో అమూల్య నగ్నచిత్రం చూసిన తర్వాత అతను ఆమెగురించి ఆలోచించకుండా వున్నది.

అతనికాక్షణం జీవితం అద్భుతంగా అమోఘంగా అనిపించింది.

భవిష్యత్తు బంగారుబాటగా పసిడి సౌధాలు నిర్మించుకుంటూ పరమపద సోపానంలో ఒక్కోమెట్టు ఎక్కుతూ.

పాత సామంత్‌లా మారిపోయి తీవ్రంగా ఆలోచిస్తున్న క్షణంలో- మోగింది ఫోన్. విసుగ్గా అందుకుని "హలో" అన్నాడు.

"హలో సామంతేనా?"

"అవును మీరెవరు?"

"ఏంటి గురూ! మర్చిపోయావా? నేను సుబ్బారావ్‌ని." అంతే

అతను నిర్మించుకున్న ఊహాసౌధాలు క్షణంలో కూలి నేలమట్టాలై పసిడితోటలు బీటలువారి మరుభూమిగా మారినట్టు సైనికుల శవాల మధ్య సామ్రాజ్యాన్ని కోల్పోయి క్షతగాత్రుడైన యువరాజులా నిలబడినట్టు.

"హలో హలో" సుబ్బారావు అరుస్తున్నాడు.

"హలో..." హీనస్వరంతో పలికాడు.

"కాండిడేట్స్ రెడీగావున్నారు బాస్ నీదే ఆలస్యం"

"ఎంతమందొచ్చారు?"

"ఇప్పటికి పదిహేనుమంది వచ్చారు. మొత్తానికి మన బొమ్మ గొప్పగా క్లిక్‌అయింది బాస్ అన్నట్టు నువ్వు బయలుదేరుతున్నావా?"

"వచ్చేస్తున్నాను"

"త్వరగా వచ్చెయ్. నీ ఊహాఊర్వశి చిత్రకారుడు ఈ పదిహేనుమందిలో వుండొచ్చు. ఏమంటావ్?"

"అవునవును. వస్తున్నాను."

ఫోన్ పెట్టి వెనక్కి తిరిగాడు.

అమూల్య కాఫీకప్పుతో నిలబడుంది.

అమూల్య కాఫీకప్పుతో నిలబడుంది.

"ఈ సతీసావిత్రి వేషాలు మనదగ్గర పనిచేయవ్. గెట్ లాస్ట్"

విసురుగా బాత్రూంలోకెళ్ళి తలుపువేశాడు,

అమూల్య చేతిలోని కప్పుజారి కిందపడి ముక్కలయింది.

*　　*　　*　　*

"మీ పేరు?" అడిగాడు సుబ్బారావు.

అతను వింతగా చూసి——

"వాట్? నేనుతెలీదా మీకు?"

"తెలిస్తే ఎందుకడుగుతాం?"

"ట్రాజెడీ! తెలుగు దేశంలో కళాకారులకున్న గుర్తింపేమిటో ఇప్పుడు తెలుసుకున్నాను"

"సంతోషం! మీపేరేమిటో ఇప్పటికయినా చెప్పగలరా?"

"చెప్పగలరా అంటున్నారు. నా పేరు నేను మర్చిపోయాననుకుంటున్నారా? మీకుతెలీదు. నా పేరు నేను మర్చిపోయినా తెలుగు ప్రజలు మర్చిపోరు"

"ఏం? అంత పాపం ఏంచేశారు మీరు?" ఆశ్చర్యంగా అడిగాడు సుబ్బారావ్

ఆ వ్యక్తి బాధగా "హు!" అని నిట్టూర్చాడు.

"ఇంతకీ మీపేరు చెప్తారా?"

"నాపేరు నేను చెప్పుకోవడం నాకు దొత్తిగా అలవాటులేదు. ఎందుకంటే నా పేరు తెలీనివాళ్ళు, నన్ను గుర్తుపట్టనివాళ్ళు తెలుగుదేశంలోలేరు. అలాంటి నేను..." బాధగా తల విదిలించి "హు!" అన్నాడతను.



"అయితే చెప్పనంటారు" చిరాగ్గా అన్నాడు సుబ్బారావు.

"మీకు బొమ్మకావాలా? నా పేరు కావాలా?"

"బొమ్మేకావాలి" అన్నాడు సామంత్.

అతను చేతిలోని కాన్వాస్ మీదున్న పేపర్‌తీసి ఒక్కసారి ఆ చిత్రాన్ని చూసి గాఢంగా నిట్టూర్చి ఓసారి తల పైకెత్తి సీలింగ్‌నుచూసి మళ్ళీ 'హు' అని నిట్టూర్చి

"ఊహా ఊర్వశి" అని "దాదాపు ఐదుసంవత్సరాల కృషి ఫలితం ఈ నా ఊహాఊర్వశి" అన్నాడు.

"ఆ ఫలితాన్ని మేం చూడొచ్చా?" అన్నాడు సుబ్బారావు.

ఆ వ్యక్తి మళ్ళీ గాఢంగా "హు!" అని నిట్టూర్చి అతనికిచ్చాడా చిత్రాన్ని.

సుబ్బారావు అందుకుని "హు!" అని నిట్టూర్చి సామంత్‌కిచ్చాడు.

సామంత్ ఆ చిత్రాన్ని చూస్తున్నాడు. అతన్నే ఉత్కంఠతతో గమనిస్తున్నాడా వ్యక్తి.

"ఇదేనా బాస్?" నెమ్మదిగా అడిగాడు సుబ్బారావు.

"కాదు" అన్నాడు సామంత్.

"సారీ జంటిల్మన్! మాక్కావలసింది ఈచిత్రం కాదు" అన్నాడు ఆ చిత్రాన్ని తిరిగి ఇచ్చేస్తూ.

"మీక్కావలసిందేదో చెపితే అదేవేస్తాను" అన్నాడతను.

"మాక్కావలసిందేదో చెప్పమంటారా?" అన్నాడు సుబ్బారావు.

"చెప్పండి" ఉత్సాహంగా ముందుకు వంగాడావ్యక్తి.

"మీ పేరు" అన్నాడు సుబ్బారావు.

"హు!" అని నిట్టూర్చాడతను.

"వెల్ మిస్టర్ హు! ఇక మీరెళ్లొచ్చు."

ఆ వ్యక్తి సుబ్బారావుని మింగేసేలాచూసి "హు" అన మూసుకుని బయటికెళ్ళిపోయాడు.

సామంత్ అలసిపోయినట్టు కుర్చీలో వెనక్కివాలి కళ్ళు మూ కున్నాడు.

"మీ పేరు?"

"చిత్ర"

ఉలిక్కిపడి చూసాడు సామంత్.

సన్నగా, తెల్లగా, నాజూగ్గా, గ్లాసెస్ పెట్టుకుని స్లీవ్‌లెస్ బ్లౌ అందంగా వుందా అమ్మాయి.

సామంత్ ఆ అమ్మాయినే చూస్తున్నాడు.

అవును...ఇలా ఎందుకు కాకూడదు?

ఊహా ఊర్వశి వేసింది కేవలం పురుషుడే అని తనింతకాలం ఆ చించాడు. స్త్రీ ఎందుకు కాకూడదు?

"కూర్చోండి..." సుబ్బారావు ఆమెను చూపులతో నమి అన్నాడు.

"థాంక్స్" అంటూ కూర్చుందామె.

"పెయింటింగ్ మీ హాబీనా?" అడిగాడు సుబ్బారావు.

"కాదు. నా ప్రొఫెషన్!" అందామె నవ్వుతూ.

"వెరీగుడ్! మీలాగే మీ చిత్రాలుకూడా అందంగా వుంటాయని నమ్మకం!"

ఆమె ఓ క్షణం అతనివేపు చూసి—నవ్వి—"థాంక్స్!" అం

సామంత్‌లో సహనం చచ్చిపోతోంది.

"ఇంతవరకూ ఎన్ని ఎగ్జిబిషన్స్ పెట్టారు?" ఆమెతో మాటలు పొ గించడమే ధ్యేయంగా పెట్టుకున్నాడు సుబ్బారావు.

"దాదాపు పదిహేను"

"మైగాడ్! ఇంత చిన్నవయస్సులో ఎంత సాధించారు!"

"బైదిబై, మేడం...మీ చిత్రాన్ని మేం చూడొచ్చా" సామం అడిగాడు.



సుబ్బారావు గతుక్కుమన్నాడు. చిరాగ్గా చూశాడు సామంత్ వేపు...

"విత్ ప్లెజర్‌సర్..."

ఆమె తన పెయింటింగ్‌ని అతనికి అందించింది.

దాన్ని విప్పి చూసిన సామంత్ ముఖం మ్లానమయింది.

"ఇదేనా గురూ..."

సామంత్ మళ్ళీ చూశాడా చిత్రాన్ని.

మొత్తం రంగుల్ని ముద్దలుగాపూసి రంగులు తుడిచే గుడ్డలావుందా చిత్రం.

అతనికేమీ అర్థంకాక ఆమెవేపు చూశాడు.

"మోడరన్ ఆర్టంటే నాకు ప్రాణం" అందామె నవ్వుతూ.

"ఈజిట్? నాకూ అంతే" ఉత్సాహంగా అన్నాడు సుబ్బారావు.

ఆ చిత్రాన్ని ఆమెకిస్తూ—

"సారీ...మీరెళ్ళొచ్చు" అన్నాడు.

ఆమె వెళ్ళిపోయింది.

ఆ తర్వాత పదిమందిని ఇంటర్వ్యూ చేశాడు.

అప్పుడన్నాడు సామంత్.

"ప్లీజ్ సుబ్బారావ్. వాళ్ళకి లంచ్ అరేంజ్‌చేసి పంపించెయ్. నాకెందుకో నమ్మకం పోయింది."

విలవిల్లాడాడు సుబ్బారావ్.

"అంతమాటనకు గురూ. ఇలాగే గుజరాత్‌లో సింథియా అనీ..."

"ప్లీజ్" విసుగ్గా వారించాడు సామంత్.

మొత్తం ఇరవైమందిని ఇంటర్వ్యూ చేశారు. వాళ్ళెవరూ ఊహా ఊర్వశి చిత్రకారులు కారు.

"సుబ్బారావు పథకానికి తిరుగుండదు గురూ...ఎందుకిలా అయిందో..." దిగులుగా అన్నాడు సుబ్బారావు. సరిగ్గాఅప్పుడుమోగింది ఫోన్.

ఫోనందుకున్న సుబ్బారావు చప్పున మౌత్‌పీస్‌మూసి–

"గురూ...వీడెవడో సామంత్ లేడా అంటున్నాడు. నీకే చూడు" సామంత్ ఆశ్చర్యపోయాడు. తానిక్కడున్న విషయం ఎవరికీ తెలీదు. మరి ఎవరయివుంటారు? అనుకుంటూ–

"హలో" అన్నాడు.

"మిష్టర్ సామంత్?" గంభీరంగా వుందతని కంఠం.

"యస్! మీరెవరు?"

"ఎవరికోసమయితే పిచ్చికుక్కలా వెదుకుతున్నావో ఆ వ్యక్తి నేనే!"

"వాట్ డూ యూ మీన్..." ఆశ్చర్యంగా అన్నాడు సామంత్.

"అర్థంకాలేదా మిస్టర్ సామంత్? వూహా వూర్వశి చిత్రాన్ని వేసిన చిత్రకారుడ్ని నేనే!"

సామంత్ వేళ్ళు ఫోన్‌మీద బిగుసుకున్నాయి.

"ఎవర్నువ్వు?"

"చిత్రహార్! పూర్తిపేరు నగ్నచిత్రహార్! నగ్నచిత్రాల్ని హారంగా వేసుకోవడంవల్ల ప్రజలు నన్నా పేరుతో పిలుస్తారు. నేనునిన్ను వెదుక్కుంటూ రావాలని పేపర్‌లో ప్రకటన ఇచ్చావ్. కానీ నువ్వే నన్ను వెదుక్కుంటూ వస్తావ్!"

"ఎక్కడున్నారు మీరు?"

"సరిగ్గా నీ కింద."

"అంటే?"

"ఒబెరాయ్ హోటల్ రూం నెం. 106లో."

"ప్లీజ్ అక్కడే వుండండి. నేనిప్పుడే వస్తున్నాను."

"సారీ మరోసారి కలుసుకుందాం. అవతల వేరే అపాయింట్‌మెంట్ వుంది. మీరంటూ వస్తే ఆలస్యం అయిపోవచ్చు నాకు"

"ప్లీజ్. ఐదునిముషాలు స్పేర్‌చేస్తే చాలునాకు.ఇప్పుడే ఈ క్షణమే వచ్చేస్తున్నాను" కంగారుగా ఫోన్‌పెట్టేసి సుబ్బారావు చేయిపట్టుకుని బయటికి లాక్కొచ్చాడు.



"ఎవరుగురూ" కంగారుగా అడిగాడు సుబ్బారావు.

"ఎవరో చిత్రహార్ అట!" గబగబా మెట్లు దిగుతూ అన్నాడు సామంత్.

"కొంపదీసి నగ్న చిత్రహార్ కాదుకదా?"

"యస్...అతనే!"

"అరెరె...ఉయ్యాల్లో పిల్లాడ్ని పెట్టుకుని వూరంతా వెదికినట్టు అసలయిన ఆర్టిస్టుని మర్చిపోయి వూరుమీద పడ్డాం"

"సర్లే...త్వరగా నడు" కంగారుగా నడుస్తూ అన్నాడు సుబ్బారావు.

"లిఫ్ట్ వుండగా ఇదేంటి గురూ."

"అతనికి టైం లేదట."

రూం నెంబర్ 106 కాలింగ్‌బెల్ నొక్కుతూ అనుకున్నాడు సామంత్. అమూల్యా! నీ నాటకానికి తెరవేసే సూత్రధారుడు దొరికాడు. రెడీ...

"యస్...కమిన్" మంద్రగంభీరంగా వినిపించిన కంఠస్వరానికి సామంత్, సుబ్బారావులిద్దరూ ముఖాలు చూసుకున్నారు.

సామంత్ తలుపునెట్టాడు. అక్కడ–

బెడ్‌మీద గోడకానుకుని కూర్చుని, చేతిలో స్కాచ్‌బాటిల్‌తో, పిల్లిగడ్డం, జులపాలు తిరిగిన జుట్టుతో, సన్నగా, తెల్లగా, తెల్లటి పైజామా, లాల్చీతో మరో చేతిలో సిగరెట్ పట్టుకుని కూర్చుని వున్నాడు చిత్రహార్.

"కూర్చోండి" అన్నాడు చిత్రహార్.

ఇద్దరూ చెరో సోఫాలో కూర్చున్నారు.

స్కాచ్ ఓ పెగ్ తాగి–

"మంచినీళ్ళు తాగుతారా?" అనడిగాడు.

సామంత్ వద్దన్నాడు.

సుబ్బారావు కావాలన్నాడు.

అతను స్కాచ్‌బాటిల్ అందించాడు.

"ఆయనకి మంచినీళ్ళంటే స్కాచ్ అని అర్థం. అసలు నీళ్ళు తాగరు" సామంత్ చెవిలో గొణిగాడు సుబ్బారావు.

"వెల్ మిస్టర్ సామంత్! ఊహా ఊర్వశి చిత్రంవేసిన చిత్రకారుణ్ణి తెలుసుకుని ఏం చేయాలనుకున్నారు?" అడిగాడు చిత్రహార్.

"ముందు తెలియాలి కదా! ఆ తర్వాత ఆలోచిస్తాను."

చిత్రహార్ తీవ్రంగా చూశాడతన్ని.

"అంటే ఆ చిత్రకారుణ్ణి నేనేనని మీరు నమ్మడం లేదు కదూ"

"రుజువు లేమిటో చూపించండి" అన్నాడు సామంత్.

స్కాచ్ సిప్ చేసి శ్రీశ్రీ పోజులో సిగరెట్ పీల్చి–

"ఇట్సాల్‌రైట్ మిస్టర్ సామంత్! ఊహాఊర్వశి చిత్రం ఇప్పుడు నా దగ్గరుండి వుంటే నేను మిమ్మల్ని వెంటనే తీసుకెళ్ళి చూపించేవాణ్ణి. కానీ నా జీవితంలో అత్యంత విషాదకరమైన సంఘటన ఏంటంటే దాన్నెవరో దొంగిలించడం...ఎంతో తపస్సు చేసి వేసిన ఆ చిత్రం నాకు దూరమవడంతో నేను చచ్చిపోయాననే అనుకుంటున్నాను. నీకు తెలీదు, కళాకారుడి హృదయం ఎంత సున్నితమో"

చలించిపోయాడు సామంత్. "అయాం సారీ" అన్నాడు తల దించుకుని.

"ఇట్సాల్‌రైట్. ఆ చిత్రం పోవడం నా జీవితంలో నేనెడుప చూడని సంఘటన. నేనూహించని షాక్. మీరింతగా అడుగుతున్నారు గనుక ఆ చిత్రం తాలూకు ఫోటో నా దగ్గరుంది. అది చూపిస్తే నమ్ముతారా?" బాధగా అన్నాడతను.

"తప్పకుండా! ఏదీ చూపించండి" అడిగాడు సామంత్.

"సారీ. ఆ చిత్రం పోయిన దగ్గరనుంచీ కనీసం ఆ ఫోటోనైనా పదిలంగా దాచుకోవాలనుకున్నాను- అందుకే దాన్నెప్పుడూ నేను బయటికి తీసుకురాలేదు. ఇంతకీ ఈ రోజు డేటెంత?" అడిగాడు చిత్రహార్.

"మార్చి మూడు" అన్నాడు సుబ్బారావ్.

"అయితే సిప్ రాత్రి అంటే మార్చి నాలుగోతేదీ రాత్రి పది



కొండు గంటలకు ఆ ఫోటోని ఇదే హోటల్లో ఇదే రూంలో చూపిస్తాను. ఓకే?"

"అలాగే థాంక్యూ..." అన్నాడు మెరుస్తున్న కళ్ళతో సామంత్.

"మీకింకా ఏమైనా అనుమానాలుంటే అడగొచ్చు" స్కాచ్ బాటిల్ ఎత్తుతూ అన్నాడతను.

"అడుగ్గురూ, మొత్తం అడిగెయ్" గొణిగాడు సుబ్బారావ్.

"ఆ చిత్రాన్ని గీయడానికి మీకు మోడల్‌గా పని చేసిన అమ్మాయెవరు?"

భారంగా, బాధగా నిట్టూర్చి అన్నాడు చిత్రహార్. "సారీ మిస్టర్ సామంత్! ఆమెని గురించి నేనెవరికీ చెప్పనని ఆమె దగ్గర ప్రమాణం చేశాను. అలా చెప్పడం నా ప్రొఫెషన్‌కి వ్యతిరేకం. సారీ"

"ఎన్ని రోజుల్లో ఆ చిత్రాన్ని పూర్తి చేశారు?" అడిగాడు సామంత్.

"రోజులా?" బాధగా నవ్వి–

"సంవత్సరాలు సామంత్! దాదాపు రెండు సంవత్సరాలు పగలూ, రాత్రీ కష్టపడి ఆ చిత్రం వేశాను. నిద్రాహారాలు మాని దీక్షగా చేశాను. అందుకే అది అద్భుతమైన కళాఖండంగా తయారైంది."

సామంత్ ఆలోచిస్తున్నాడు.

రెండు సంవత్సరాలు. అంటే ఏడువందల ముప్పైరోజులు ఈ వ్యక్తి ముందు నగ్నంగా నిలబడి...

పగలూ, రాత్రీ...

ఆమె శరీరాన్ని శోధించి. పరిశీలించి, ప్రతి విషయాన్నీ జాగ్రత్తగా చదివి మరీ చిత్రం వేశాడు.

ఆ సన్నని వ్రేళ్ళతో ఆమె భుజాలు పట్టుకుని–

ఆ ఎర్రని కళ్ళతో ఆమె అందాన్ని ఆస్వాదిస్తూ—

"ఆమె ప్రస్తుతం ఎక్కడుందో తెలుసా మీకు?" అడిగాడు.

"తెలీదు. పెళ్ళయిందని విన్నానేగానీ వివరాలు తెలియవు. ఎక్క

డున్నా ఏమైనా ఆమె నిశ్వసించిన గాలిని నేను శ్వాసిస్తున్నా తృప్తితో వూపిరి పీలుస్తున్నానే తప్ప ఆమె లేని జీవితాన్ని నేను జీవి లని కాదు."

సామంత్ పిడికిళ్ళు బిగుసుకున్నాయి. అతని నరాల్లో ర వేగంగా ప్రవహిస్తోంది.

"ఆమెను మీరు ప్రేమించారా?" అడిగాడు సుబ్బారావు.

"ప్రేమ అనే కేవలం రెండక్షరాల పదంతో మా అనుబంధా నిర్వచించలేను. అంతకన్నా బలమైన అనుబంధం మాది. ఒకరికో ఒకరుగా బ్రతికాం. నా చిత్రాలకే కాదు. నా జీవితానికి కూడా ఆ వూపిరే అయింది. ఓహ్...ఎన్ని అనుభవాలు? ఎన్ని అనుభూతు ఎన్నెన్ని ఆశలు?" కళ్ళలో తిరుగుతున్న కన్నీటిని నిగ్రహించుకోవా విశ్వప్రయత్నం చేస్తూ అన్నాడతను.

సామంత్ గుండెల్లో అగ్నిపర్వతాలు బ్రద్దలవుతున్నాయి. పే బోయే బాంబులా వున్నాడతను.

"ఓ. అనుమానం" అన్నాడతను.

"ఎస్ అడగండి" అన్నాడు చిత్రహార్.

"మీరు ఆమెను కేవలం ప్రేమించారా? లేక అంతకుమించి మధ్య...ఐ మీన్..." అన్నాడు.

బాధగా నవ్వి అన్నాడతను.

"అర్థమైంది. లవ్ విథౌట్ లస్ట్‌మీద నాకు నమ్మకం లేదు. ఆ శరీరాన్ని ఆలయంగా చేసుకుని ఆమె ఆత్మని దేవతలా కొలిచాను. ఎన్ని రాత్రులు, ఎన్ని అనుభవాలు? మనుష సంచారంలేని ఎడారుల్లో, అ వుల్లో, పర్వత సానువుల్లో, ప్రకృతే ఆమై— పురుషుణ్ని నేనై— తాదాత్మ్యం చెందుతూ—ఎన్ని వెన్నెల రాత్రుల్ని కరిగించాం, ఎం అమృతాన్ని ఆస్వాదించాం. ప్రకృతిలో ఆమె నాకు తన విశ్వరూపా పదర్శించేది. ప్రకృతే ఆమెలా అనిపించేది నాకు."

నల్లటి ఆ పెదవులు...

ఎర్రటి ఆమె పెదవులమీద అద్ది...



సన్నగా వున్న ఆ చేతులతో ఆమె నగ్న దేహాన్ని ఆర్తిగా కౌగ లించుకుని...ఆ చేతులతో ఆ వేళ్ళతో—

ఆమె శరీరంలోని వంపుల్ని స్పృశిస్తూ, స్పందిస్తూ, పలవరిస్తూ, పరవశిస్తూ...

"ఇక వెళదామా సరూ..." నెమ్మదిగా అన్నాడు సుబ్బారావు.

తలూపాడు సామంత్.

సుబ్బారావు అతనికి సైగ చేశాడు.

ఆ సైగను సామంత్ అర్థంచేసుకుని జేబులోంచి ఓ నోట్లకట్టని తీసి అతనికిస్తూ అన్నాడు.

"తీసుకోండి పదివేలు."

చిత్రహార్ ఉలిక్కిపడ్డాడు. అతని కళ్ళు మరింత ఎర్రగా మారి పెదవులు అదురుతుండగా—

"వాటీజ్ దిస్?" అన్నాడు.

"అదే ఆ చిత్రం వేసిన ఆర్టిస్టుకి మేం ప్రకటించిన బహుమతి."

"నో!" కర్కశంగా వుందతని కంఠం.

"డబ్బుకోసం కక్కుర్తిపడి నిన్ను పిలిపించానా మిస్టర్? నా బాధను పంచుకోవడానికి ఓ వ్యక్తి దొరికాడన్న సంతోషంతో పిలిచా నంతే. చిత్రహార్‌కీ, డబ్బుకీ చుక్కెదురు."

"మీ సామర్థ్యానికీ, మీ టాలెంట్‌కీ మేము ఖరీదు కడుతున్నామని మాత్రం అనుకోకండి. ఏదో మా తృప్తికోసం తీసుకోండి" అన్నాడు సామంత్.

"మీ తృప్తికోసమే అయితే తీసుకుంటాను" అని అందుకుని ఆ నోట్లకట్టని నిర్లక్ష్యంగా టేబుల్‌మీదికి విసిరాడు.

"అయితే మాకు శెలవా మరి?" లేచి నిలబడ్డాడు సామంత్.

"రేపు రాత్రి పదకొండు గంటలకు యిక్కడికి రండి. ఆ ఫోటో చూపిస్తాను" అన్నాడు చిత్రహార్.

"అలాగే...థాంక్యూ వెరీమచ్" అన్నాడు సామంత్.

చిత్రహార్ స్కాచ్ బాటిల్ ఎత్తాడు.

బయటకొచ్చి కాప డోర తీస్తూ అనుకున్నాడు సామంత్.

"అంటే సరిగ్గా ముప్పైరెండు గంటల తర్వాత...అమూల్యా నీ జీవితంలో నువ్వు అత్యంత గోప్యంగా వుంచిన రహస్యాన్ని ముందుంచి నీ సంజాయిషీ అడుగుతాను."

* * * *

"అమ్మా అమూల్యా!"

బెడ్‌మీద పడుకుని ఏదో మేగజైన్ తిరగేస్తున్న అమూల్య చక్ర వర్తి స్వరం విని ఉలిక్కిపడి లేచి నిల్చుంది.

చక్రవర్తి గుమ్మంలో నిలబడున్నాడు.

"రండి మావయ్యగారూ!" అందామె ఆశ్చర్యంగా లేచి నిల బడుతూ.

ఆయన వచ్చి బెడ్ పక్కనున్న కుర్చీలో కూర్చుని "నీతో ముఖ్యమైన విషయం మాట్లాడాలి తల్లీ! అలా కూర్చో", అన్నాడు.

"ఫర్వాలేదులెండి" అంది నిల్చునే.

ఆయన ఓసారి ఆమె ముఖంలోకి చూసి—

"సామంత్ విషయం నీకు తెలీదమ్మా!"

ఆమె గుండె ఝల్లుమంది.

అయిపోయింది. ఆయనకీ విషయం తెలిసిపోయి కారణం అడగ దానికి వచ్చారు.

"వాడు ఏనాడూ ఇంటిని పట్టించుకోలేదు. అసలు ఇంట్లో మనుష లెవరెవరున్నారో, ఏం తింటున్నారో కూడా చూడడు. పట్టించుకోడు. సొంత చెల్లెలు లంకంత కొంప వదిలి స్నేహితురాలి రూంలో వుంటుంటే అర్థమవడంలేదూ వాడి తత్వం."

ఆమె మాట్లాడలేదు. నిశ్శబ్దంగా వింటోంది.

"వాడు ప్రేమిస్తే ప్రపంచంలో మరెవ్వరూ ప్రేమించనంతగా ప్రేమిస్తాడు తల్లీ. ద్వేషిస్తే ఆ ద్వేషం అంతు చూడందే నిద్రపోడు. నీకింకా వాడి మనస్తత్వం తెలీదు గనుక చెప్తున్నానమ్మా. ఒకటి మాత్రం గుర్తుంచుకో. ఎటువంటి పరిస్థితుల్లోనూ నీమీద ద్వేషం కలగ



కుండా చూసుకో. వాడి నైజం నాకు తెలుసు గనుకనే హెచ్చరిస్తున్నాను. అటువంటివాడు ప్రేమించకపోయినా బాధపడకూడదు. కానీ అసహ్యించు కునే స్థితికి రాకుండా జాగ్రత్తపడాలి తల్లీ...వాడిదో విపరీతమయిన మనస్తత్వం."

ఆమె ఆశ్చర్యంగా వింటోంది.

భవిష్యత్‌లో సామంత్ ఎలా ప్రవర్తించినా దానికి తాను బాధ్యుడు కాదని చెప్పటమా? ఛ...కాదు. కొత్తగా అతని జీవితంలోకి ప్రవేశించింది గనుక అతని మనస్తత్వం బాగా అర్థంచేసుకోవాలనీ, తమ సంసారం చల్లగా సాగాలని చెప్పివుండొచ్చుగా!

"నాకు కొడుకువైనా, కోడలివైనా నువ్వేనని నిన్ను చూసిన వెంటనే అనిపించింది. ఎందుకో తెలీదు. ఈ ఇంటిని చక్కదిద్ది యిల్లులా చేసి వాడిని మనిషిని చేయడం నీ ఒక్కదానివల్లే అవుతుందనిపించింది నాకు."

అలా, ఆత్మీయంగా, ఆప్యాయంగా అంటున్న ఆ వృద్ధుడి ఆత్మీ యతకు ఆమె మనస్సు ద్రవించింది.

"చెప్పండి మావయ్యగారూ!" అంది గొంతు పెగల్చుకుని.

ఆయన నిట్టూర్చాడు.

ఓ క్షణమాగి అన్నాడు.

"దీపిక పెళ్ళి విషయం తల్లీ?"

హాయిగా ఊపిరి పీల్చుకుందామె.

"పెళ్ళికెదిగిన చెల్లెలుందనీ, దాన్ని ఓ యింటిదాన్ని చేయాలన్న ధ్యాసే వుండదమ్మా వాడికి. అందుకే తల్లీ—అది పుట్టింది పల్లెటూళ్ళో అయినా ఎక్కువకాలం పెరిగిందీ, చదివిందీ అంతా ఇక్కడే. పల్లెటూరి సంబంధం తెచ్చి దానికి చేయలేను. అందుకే యిక్కడే ఓ మంచి సంబంధం చూసి దాని పెళ్ళికూడా జరిపిస్తే యిక నాకు బాధ్యతలుండవు తల్లీ!"

జీవితంలో ఆయన అనుభవించిన అలసట ధ్వనించిందతని

కంఠంలో. బాధ్యతల సంకెళ్ళు తెంచుకుని విశ్రాంతికోసం ఆ వృద్ధుడు పడుతున్న ఆవేదన అర్థం చేసుకుందామె.

"అలాగే మావయ్యగారూ! తప్పకుండా దీపికకు మంచి సంబంధం చూసి పెళ్ళి చేసేద్దాం" అంది.

"చాలు తల్లీ! చల్లని మాట చెప్పావ్. ఎలాగయినా వాడిని ఒప్పించి దాన్ని ఓ యింటిదాన్ని చెయ్యి తల్లీ. ఆ ఒక్క ముచ్చటా తీరిపోతే..." క్షణమాగాడతను. అలసిపోయిన ఆ వృద్ధుడి హృదయానికి నాలుగు ఓదార్పు మాటలు అలసటను పోగొడతాయి.

అందుకే తనకి అసాధ్యమైనా అంది—

"మీరు బాధపడకండి. ఆయనతో చెప్పి ఈ సంవత్సరం దీపిక పెళ్ళి జరిపించే బాధ్యత నాది. మీరు నిశ్చింతగా వుండండి."

ఆయన లేచాడు. ఉత్తరీయంతో కళ్ళొత్తుకుంటూ అన్నాడు. "చల్లని మాట చెప్పావ్ తల్లీ. కలకాలం పసుపు కుంకుమలతో వర్ధిల్లు" అంటూ వెళ్ళిపోయాడాయన.

ఆమె హృదయం బాధగా మూలిగింది.

పసుపు కుంకుమలతో కలకాలం వర్థిల్లాలి!

వర్థిల్లుతున్నట్టు నటిస్తూ, ఆ నాటకంలో జీవిస్తూ, అందరికోసం నటనే జీవితంగా భరిస్తూ-కిటికీలోంచి బయటకు చూస్తోందామె.

చెప్పలేని నైరాశ్యంతో, భరించలేని ఉద్విగ్నతతో చూస్తోందామె.
బయట...

మబ్బులు కమ్మిన ఆ మధ్యాహ్నపు నీరెండలో...

నిర్మానుష్యంగా వున్న ఆ రోడ్ మీద—

భార్యాభర్తలిద్దరూ చేతులు పట్టుకుని నడుస్తున్నారు.

భర్త చేతిని పట్టుకుని ఓ రెండేళ్ళ బాబు తప్పటడుగులేస్తున్నాడు.

భర్త ఏదో చెప్పాడు. కిలకిల నవ్విందామె.

ఆ బాబు ఆకాశంలోని మేఘాల్ని చూపిస్తూ ఏదో అడుగుతున్నాడు.

అతనేదో చెప్పాడు.



బాబు కేరింతలు కొడుతూ నడుస్తున్నాడు.

ఓ అద్భుతాన్ని చూస్తున్నట్టు—

ఓ ఫాంటసీని వీక్షిస్తున్నట్టు—

భావోద్వేగపు తరంగాల తాకిడికి ఆమె గుప్పెడు మనస్సు వణికి పోతుండగా—

ఓ అపూర్వ దృశ్యాన్ని జీవితంలో మరెన్నడూ చూడలేని ఓ మనోహర చిత్రాన్ని చూస్తున్నట్టు చూస్తుందామె.

తన అనుభూతులు, తన ఆశలు, తన స్వప్నాలు, అన్నిటికీ ప్రతి రూపమై నిలిచి కనుమరుగవుతున్న—

ఆ కమనీయ దృశ్యాన్ని

మనస్సు గోడలమీద ముద్రవేసుకునే ప్రయత్నంలో ఉండగా—

అప్పుడు వినిపించిందామెకు—

"వదినా!"

ఉలిక్కిపడి వెనక్కి తిరిగింది.

దీపిక తల దించుకుని నిలబడుంది.

"ఏమిటి దీపూ?" అంది ఆశ్చర్యంగా.

"నీతో మాట్లాడాలి" అంది.

ఎప్పుడూ నవ్వుతూ, తుళ్ళుతూ వుండే దీపిక అలా సీరియస్‌గా వుండడం చూసి రవ్వంత ఆశ్చర్యంతో ఆమె దగ్గరకొచ్చి—

"ఏమిటి దీపూ చెప్పు?" అంది.

ఆమె అమూల్య వేపోసారి చూసి తలదించుకుని—

"ఇందాక నాన్న నీతో మాట్లాడడం విన్నాను" అంది.

పక్కున నవ్వింది అమూల్య.

"అదా విషయం! అమ్మాయిగారు పెళ్ళి విషయం ఎత్తేసరికి సిగ్గుమొలకయి పోయిందన్న మాట!"

చివాల్న తలెత్తి చూసి—

"పెళ్ళంటే అంత సిగ్గు పడాల్సిన విషయమా వదినా?"

ఓ క్షణం నిర్ఘాంతపోయింది అమూల్య.

"సిగ్గు స్త్రీకి అలంకారం దీపూ" అంది.

"అదేవిటో నాకు తెలీదుగానీ నువ్వు నాకో సహాయం చేయాలి"

"చెప్పు దీపూ, ఏవిటది?"

"నేనో అబ్బాయిని ప్రేమించాను" అందామె తలవంచుకుని.

"రక్షించావ్. ఇంకా అమ్మాయిని ప్రేమించానని అనలేదు."

"వదినా! నేను చాలా సీరియస్‌గా చెప్తున్నాను" అంది రోషంగా.

"చెప్పమ్మా తల్లీ! నువ్వు కూడా సీరియస్‌గా మాట్లాడగలవని ఈ రోజే తెలుసుకున్నాను" అంది నవ్వుతూ అమూల్య.

"చెప్పానుగా! నేనతన్ని ప్రేమించాను."

"ఎవరతను?"

"సతీష్ చంద్రని..."

"అంటే ఆ రోజు మిమ్మల్ని ఆటోలో భయపెట్టాడన్నావ్ అతనా?" ఆశ్చర్యంగా అంది అమూల్య.

"అవును."

"బాగా ఆలోచించే ఈ నిర్ణయానికొచ్చావా?" ఆమె భుజంమీద చేయివేసి అంది.

"అవునొదినా! బాగా ఆలోచించే చెపుతున్నాను. ఆస్తి, అంతస్తు, హోదా ఇవేవీ మనిషి సుఖపడడానికి ఉపయోగపడవని నా ఉద్దేశం" అంది స్థిరంగా.

ఆమె గుండెకు సూటిగా తగిలిందామాట.

"అందుకే వదినా. అతను జీవితంపట్ల ఓ స్థిరమయిన అభిప్రాయం, అవగాహన కలిగి ప్రతి క్షణాన్నీ అమూల్యంగా భావిస్తూ, శ్రమించే నిత్య సైనికుడు వదినా! అఫ్‌కోర్స్ అతనికి డబ్బు లేకపోవచ్చు కానీ-తన అవసరాలతోపాటు తనవారి అవసరాల్ని కూడా తీర్చగలిగేంత సంపాదిస్తున్నాడు. అతనికి హోదా లేకపోవచ్చు. కానీ అతని హృదయం ఎంత ఉన్నతమో నాకు తెలుసు. అందుకే వదినా ఆస్తిపాస్తులు లేకపోయినా అతని సన్నిధిలో జీవితాన్ని పరిపూర్ణంగా ఆనందించగలననే నమ్మకం నాకుంది"



ఎంతో పరిశోధించి కష్టపడి తెలుసుకున్న సత్యాన్ని ప్రవచిస్తున్నట్టు చాలా స్పష్టంగా చెప్పిందామె.

అమూల్య ఆశ్చర్యంగా చూస్తోందామెను.

అల్లరిచేస్తూ ఆడుతూ, పాడుతూ తిరిగే ఈ దీపిక జీవితాన్ని ఇన్ని కోణాల్నుంచి చూస్తుందని ఆమె ఊహించలేదు.

"అందుకే వదినా— అన్నయ్యనూ, నాన్ననూ ఒప్పించే పూచీ నీది!"

నటిస్తానమ్మా- మీ అందరికోసం నటిస్తాను.

కొండంత విషాదాన్ని గుండెల్లో దాచుకుని, గోరంత ఆనందాన్ని మీకు పంచి ఇవ్వాలని నాకూ కోరిగ్గా వుంది.

"మాట్లాడవేం వదినా?"

ఆమెనే చూస్తోంది అమూల్య.

ఆమె కలల ప్రతిరూపాలు కళ్ళలో మెరుస్తున్నాయి.

ఆమె భుజంమీద చేయివేసి అంది.

"అలాగే—కానీ ఓ షరతు!"

"ఏవిటది?" ఆశ్చర్యంగా అడిగింది దీపిక.

"ముందా అబ్బాయిని నేను చూడాలి. మాట్లాడాలి. నాకు నచ్చితే రికమెండ్ చేస్తాను" నవ్వుతూ అంది.

ఆనందంగా ఆమెను కౌగలించుకుని ఆమె చెక్కిలి ముద్దాడింది దీపిక.

"థాంక్స్ వదినా! ఒక్కసారి నువ్వతనితో మాట్లాడితే చాలు. అతను నీకు నచ్చి తీరతాడు. బెట్!" అందామె.

"ఐసీ... అయితే ఇంటర్వ్యూకి రెడీగా వుండమను" అంది అమూల్య.

"అలాగే. బైదిబై-ఇంటర్వ్యూలో ప్రశ్నలు కనీసం కొన్నయినా చెప్పవా?"

"షటప్! ఇదేం ఇంటర్మీడియెట్ క్వశ్చన్ పేపర్‌కాదు-లీకవడానికి!"

పకాల్న నవ్వింది దీపిక.

* * * *

"మార్చి 4"

డ్రాయింగ్ బోర్డ్‌మీద డ్రాయింగ్‌పేపర్ పిన్‌చేసి దానిమీద బ్రష్‌ను ఎరుపురంగులో ముంచిరాశాడు శ్రీహర్ష.

కొద్దిసేపు అలాగే ఆ తేదీని చూశాడు.

అతని అంతరంగంలో చెలరేగుతున్న కల్లోలానికి ప్రతీకగా అతని ముఖం గంభీరమయింది. నిశితంగా, నిర్వేదంగా, నిరాసక్తంగా ఎరుపు రంగుతో రాసిన ఆ తారీఖును చూస్తున్నాడతను.

దాని వెనుక తన జీవితాన్ని చదువుతున్నాడు.

జీవన గ్రంథంలో చిరిగిన పేజీల్ని చదవాలని ప్రయత్నిస్తున్నాడు.

చెదపట్టిన కాయితాల్ని దులపాలని కాంక్షిస్తున్నాడు.

ఒక్కక్షణం.

ఒకే ఒక్కక్షణంలో నలుపురంగు బాటిల్ అందుకుని బోర్డుమీదకు విసిరాడు.

ఎర్రని ఆ అక్షరాలు

నల్లరంగుతో పూడ్చివేయబడ్డాయి.

గతాన్ని వర్తమానం సమాధి చేసినట్టుగా—

"బాబూ"

వెనక్కి తిరిగి చూశాడు శ్రీహర్ష.

నాయర్ నిలబడున్నాడు.

"విల్సన్ అటబాబూ. ఆఫీస్‌నుంచి ఫోన్‌చేశారు. అర్జంటట."

"నో—నేను లేననిచెప్పు. అంతేకాదు—ఎవరు ఫోన్‌చేసినా లేనని చెప్పు. ఇంటికెవరొచ్చినా అదేచెప్పు."

నాయర్ అనుమానంగా కేలండర్‌వేపు చూశాడు.

మార్చి-4.

అతని అనుమానం నిజమయింది.



ప్రతి సంవత్సరం ఈరోజు అతను ఆ గదిలో సమాధిలోయోగిలా గడుపుతాడు. నెమ్మదిగా వెనక్కితిరిగి వెళ్ళిపోయాడు నాయర్. నిక్షేపం లాంటి కుర్రాడు. అందం, చదువు, ఆస్తి అన్నీ వున్నవాడు.

యువరాజు లాంటివాడు. పెళ్ళి చేసుకోకుండా లంకంత కొంపలో ఒంటరిగా ఎందుకుంటాడో అర్థంకాలేదు నాయర్‌కి. వంట ప్రయత్నాలు మొదలుపెడదామని కిచెన్‌లోకి వెళ్ళబోతుండగా మోగింది కాలింగ్ బెల్...

విసుగ్గావెళ్ళి తలుపుతీసాడు నాయర్.

ఎదురుగా చకిత!

"బాబుగారు లేరమ్మా" వినయంగా చెప్పాడు నాయర్.

ఆమె లోపలికొచ్చి "అలాగా! ఎక్కడికెళ్ళారు?" అంది.

"తెలీదమ్మా. ఉదయమే బయటికెళ్ళిపోయారు" అన్నాడు.

"ఐసీ...తలుపువెయ్! మీ బాబుగారు ఎక్కడుందీ నాకుతెలుసు" అంటూ హాల్లోకెళుతున్న ఆమెను భయంగా చూస్తుండిపోయాడు నాయర్.

ఆమె హాల్లోంచి మెట్లెక్కి మేడమీద కుడివేపువున్న గదిముందు నిలబడి తలుపు తట్టింది.

జవాబులేదు.

మళ్ళీ తట్టింది.

తలుపులు తెరుచుకున్నాయి.

తెల్లని పైజామా లాల్చీలో సింపుల్‌గా వున్న శ్రీహర్షను వింతగా చూసిందామె. ఎప్పుడూ ఫుల్‌సూట్‌లో వుండే అతను ఈరోజు పైజమా, లాల్చీలో మరింత అందంగా, ఆకర్షణీయంగా వున్నాడు.

"హాయ్ స్మార్టీ!" అంది చకిత.

అతనిముఖంలో ఆమెను చూడగానే లీలగా మెరిసిన విసుగును ఆమె గుర్తించలేకపోలేదు.

"ఎందుకొచ్చావ్ చకితా?" అన్నాడతను.

"నీ దగ్గరకు రావడానిక్కూడా కారణం కావాలా
అందామె.

"అసలు నేనిక్కడ వున్నట్టు నీకెవరు చెప్పారు?"

"మకరందం ఫలానచోట వుందని తుమ్మెదకెవరు చెపుతారు?"

అతను మాట్లాడలేదు.

విసుగ్గా సిగరెట్ వెలిగించాడు.

ఆమె ఆ గదిని పరిశీలించింది.

చుట్టిపడేసిన కాన్వాస్‌గుడ్డలూ, డ్రాయింగ్ స్టాండ్సు, రంగులు, గోడకు ఓ మూలగా హేంగర్‌కు వేలాడుతున్న రెండు చినిగిపోయిన ప్యాంట్లూ, చొక్కాలూ, పగిలిపోయిన ఫ్లాస్క్, రెండు కప్పులూ. ఫ్రేం కట్టిన పాత పెయింటింగులూ.

ఆమె ఆశ్చర్యంగా చూస్తోంది.

అతనికి సంబంధంలేని అతని జీవితాన్ని ఏమాత్రం ప్రతిబింబి వస్తువులున్న ఆ గది ఆమెకో పజిల్లా వుంది.

డ్రాయింగ్ బోర్డ్‌ని చూసింది.

ఎరుపు నలుపు రంగులు కలిసి–

అర్థంకాని పికాసో చిత్రంలావుంది.

"మార్చి నాలుగుకి నీ జీవితంలోవున్న ప్రాముఖ్యత గురూ?"

ఉలిక్కిపడి ఆమెను చూశాడు శ్రీహర్ష.

పసుపురంగుమీద ఎర్ర పూలున్న మిడీవేసుకుని బాబ్డుహెయి అత్యంత ఆధునికంగా, ఆకర్షణీయంగా వుందామె.

"ఏమీలేదు..." విసురుగా అని డ్రాయింగ్‌పేపర్‌లాగి పారేస్తూ–

"అయినా అది నీకనవసరం" అన్నాడతను.

"నాకు తెలుసు నాకనవసరమని. కానీ–ఓ మగాడ్ని గాఢ



ప్రేమించే ఆడదానికి అతని అనవసర విషయాలుకూడా ఆమెకు అత్యంత అవసరమయినవిగా అనిపిస్తాయి."

"చకితా–ప్లీజ్–నన్ను ఒంటరిగా వుండనీ" కిటికీదగ్గరకెళ్ళి సముద్రంలో దూరమవుతున్న షిప్‌ని చూస్తూ అన్నాడు.

"ఒంటరిగావుండి ఏం సాధించావ్?" అతని భుజంమీద చెయ్యేసి అడిగింది.

"ఏం సాధించాలి?"

"భిక్షగాడుకూడా ఆ రోజు తిండిని సాధించడానికి భార్యతోసహా తిరుగుతాడు చూశ్పేదా?"

"నాకా ఖర్మ పట్టలేదు"

"అంటే పెళ్ళిచేసుకుని భార్యలున్నవాళ్ళంతా ఖర్మపట్టే బతుకు తున్నారా?"

"ఇంతకీ ఏవిటి నువ్ మాట్లాడేది?"

"నన్ను చేసుకొమ్మని చెప్పే అర్హత, అదృష్టం నాకు లేవని తెలుసుగురూ. కానీ–హాయిగా జీవితాన్ని అనుభవించాల్సిన వయసులో ఎందుకలా గతంలోకివెళ్ళి గతాన్ని తవ్వుకుంటూ ఆ చీకటి వీధుల్లో ఒంటరిగా తిరుగుతావ్?"

"చకితా!"

"యస్‌బాస్! జీవితంలో అత్యంత దురదృష్టవంతుడెవరో తెలుసా? తన చేదుగతాన్ని మర్చిపోలేనివాడు. నీ గతమేమిటో నాకు తెలీదు. అదెంత గాయంచేసినా మాయంచేసే కాలానికి ఎదురీది ఎందుకు బ్రతుకుతావ్?"

"అది నా ఇష్టం. ప్రశ్నించే హక్కూ, అధికారం నీకేకాదు ఆ దేవుడిక్కూడాలేదు"

"అందుకే నేనెప్పుడూ నిన్నడగలేదు. కానీ ఈ రోజు—అంటే ప్రతి సంవత్సరం ఇదేరోజు మాత్రం నువ్వు భరించలేని విషాదంలో మునిగి తేలుతుంటావ్. నీకు తెలీదుగురూ! సముద్రంలో బడబానలం రగి

లితే సముద్రానికేకాదు దాన్ని నమ్ముకుని బ్రతికే చిన్నచిన్న జీవుల ప్రమాదమే."

"చకితా! నన్నేం చేయమంటావ్. ఎందుకిలా విసిగిస్తావ్?" ఆవేశంతో ఆమెవేపుతిరిగి అన్నాడతను.

పకాల్న నవ్వి అన్నది.

"ఓ జోక్ చెప్పనా? తన పిల్లలెవరికీ తనపోలికలు రాకపోవడంతో ఓ భార్య తన మొగుడి శీలాన్ని శంకించిందట. అలావుంది నువ్వడిగిన ప్రశ్న."

చిన్నగా నవ్వాడతను.

"యూ...నాటీ" అన్నాడు.

"థాంక్యూబాస్. బైదిబై...ఆ హేంగర్‌కి వేలాడుతున్న బట్టలెవరివి?"

"వర్ధనరావని నా ఫ్రెండ్‌వి"

"అతనీ రూంలో వుంటాడా?"

"కాదు. అతని జ్ఞాపకార్థం వాటిని దాచాను."

"పాపం ఏమయ్యాడతను?"

"చచ్చిపోయాడు. సరిగ్గా ఇదేనెల, ఇదే తారీఖున! అతనో గొప్ప చిత్రకారుడు. ఇక్కడున్నవన్నీ అతను గీసినవే. చిత్రాలు వేయడమే ఊపిరిగా, చిత్రకారుడిగా బ్రతకాలన్నదే ధ్యేయంగావుండి కసితో చిత్రాలు వేశాడు. అవి అమ్మగా వచ్చిన డబ్బుతో ఓ పూట తిండి దొరికేది. రెండో పూట మంచినీళ్ళతో కడుపు నింపుకునేవాడు."

అతని కళ్ళలో మెరుస్తున్న సన్నని నీటితెరను గమనించిందామె. మెల్లగా అతనిదగ్గరకొచ్చి అతని భుజంమీద చెయ్యేసి–

"అతను నీకు అంత మంచి స్నేహితుడా?" అంది.

"నా ప్రాణం. వాడే నేనూ నేనే వాడుగా బ్రతికాం"

"ఎలా చచ్చిపోయాడు?"

"చంపేశారు?"

"మైగాడ్...ఎవరు?"



"తెలీదు. నాలుగేళ్ళక్రితం ఇదేరోజు రాత్రి అతన్నెవరో హత్య చేశారు."

"పిటీ..."

"అవును. పిటీనే. ప్రపంచంలో ఏ స్నేహితుడూ ఎదుర్కోలేని విషాదాన్ని నేనారాత్రి ఎదుర్కొన్నాను."

అతనికళ్ళనుంచి రాలిపడుతున్న కన్నీటిని తుడుస్తూ ఆర్తిగా అతన్ని తన గుండెలకు హత్తుకుని మనసులో అనుకుంది చకిత.

"నన్ను ఫూల్ని చేయలేవు నేస్తం! అవును. నువ్వన్నది కరెక్ట్. వర్ధనరావుని చంపేశారు. కానీ శ్రీహర్ష బ్రతికే వున్నాడు. ఆ మాత్రం ఊహించలేననుకోకు శ్రీహర్షవర్ధనరావ్!"

* * * *

"మగాడ్ని క్షణాల్లో మట్టికరిపించే ఆటంబాంబు ఆడది"

కసిగా నాలుగో పెగ్ తాగుతూ అనుకున్నాడు సామంత్.

"ఓ వ్యక్తి నాకెదురుగా నిలబడి ఫోటో తీస్తున్నాడని తెలిస్తే నేనందుకే రెస్టులెస్‌గా ఫీలవుతాను."

అమూల్య మాటలు గుర్తొచ్చాయతనికి.

కసిగా పళ్ళు నూరాడు.

అవును. ఫోటోగ్రాఫర్‌ముందు ఓ క్షణం నిలబడడం రెస్టులెస్! అదే ఆ ఆర్టిస్టుముందు సంవత్సరాల తరబడి నగ్నంగా నిలబడి ఫోజులివ్వడం ఆనందం!

ఎంత అందంగా నాటకమాడావ్? ఎంత నమ్మించావ్–ఎంత నమ్మకంగా వంచించావ్.

"ఆమెతో ఆరుబయట వెన్నెల్లో ఎన్నో తీయని అనుభవాల్ని పంచుకున్నాను."

చిత్రహార్ మాటలు గుర్తొచ్చాయి.

ఆవేశంతో అతని అణువణువూ రగిలిపోయింది.

ఏదో చేయాలి–ఏదో చేయాలి.

రెస్టులెస్‌గా వుందతనికి.

ఓ భయంకరమయిన సమస్యను ఎదుర్కొన్నప్పుడు—

పరిష్కారంకోసం మనిషి అనుభవించే చిత్రవధను అనుభవిస్తున్నాడు.

మరో నాలుగు పెగ్‌లు తాగాడు.

ఇక అక్కడ కూర్చోవాలనిపించడం లేదతనికి. విశాలమయిన ఆ బార్ అతనికెంతో ఇరుగ్గా అనిపిస్తోంది.

బిల్ పేచేసి విసుగ్గాలేచి బయటికొచ్చి కారు స్టార్టుచేశాడు.

రాత్రి పదవుతోంది.

జనసంచారం రోడ్డుమీద పల్చబడింది.

వేగంగా డ్రైవ్ చేస్తున్న సామంత్. చీకట్లో కూర్చున్న ఇద్దరు వ్యక్తులమీద కారు హెడ్‌లైట్స్ పడడంతో వాళ్ళని చూసి ఆశ్చర్యపోతూ కారు స్లో చేశాడు.

సుబ్బారావు, చిత్రహార్!

ఇద్దరూ రోడ్డోపక్కగా ఓ పెద్దరాయిమీద చీకట్లో కూర్చుని వున్నారు. వాళ్ళకి కనబడకుండా కారాపి వాళ్ళ మాటలు వినసాగాడు సామంత్.

"మొత్తానికి నీ బుర్రే బుర్ర గురువా! భలే దెబ్బకొట్టావ్!" చిత్రహార్ అన్నాడు.

"సుబ్బారావంటే ఏమనుకున్నావ్‌రా వెధవా! మనం పథకం వేస్తే తిరుగులేదు. నాటకాలాడుతూ ఫుట్‌పాత్‌లమీద తిరిగే నిన్ను చిత్రకారుడిగా నటించమంటే గొప్పగానే నటించావ్. అఫ్‌కోర్స్ అక్కడక్కడ కొంచెం ఓవరేషన్ చేసేశావ్ అనుకో... కానీ నమ్మేశార్రా గురుడు"

"ఛాన్స్ రాకగానీ, లేకపోతే నసీరుద్దీన్ షా, ఓంపురిలెంత బాస్ నా ముందు? ఏనీ హౌ, ఐదుపైసలు కూడా లేని వాడికి ఐదువేలు ఇప్పించావ్ థాంక్స్ గురువా!"

"చంపేస్తానొరేయ్... ఏడువేలు నాకు. మూడువేలు నీకు"

"ఇదన్యాయం గురూ..."

పట్టరాని ఆవేశంతో వణికిపోయాడు సామంత్.



అంటే తనను ప్రకటన పేరుతో మోసగించి పదివేలు తిన్నారన్న మాట సుబ్బారావ్. వెళ్ళి ఇద్దర్నీ చితక బాదుదామనుకున్న కోరికను నిగ్రహించుకుని—

కారు స్టార్ట్ చేశాడు.

ఆ రాత్రి

భోజనం చేసి తన గదిలో సిగరెట్ కాలుస్తున్నాడు సామంత్.

దీపిక గదిలో వదినా మరదళ్ళిద్దరూ ఏదో మాట్లాడుకుంటున్నారు. ఆమూల్య స్వరాన్ని కూడా భరించలేకపోతున్నాడతను. ఆ ఆర్టిస్టెవరో కనుక్కోడానికి తాను చేస్తున్న ప్రయత్నాలన్నీ విఫలమవుతున్నాయి.

తనలోని ఈ బలహీనతను క్యాష్ చేసుకున్నాడు సుబ్బారావు.

యాభై వేలు!

హు! అంత ఖర్చుపెట్టినా ఫలితం దక్కలేదు.

యాభై వేలు కాదు, లక్షలయినా సరే... ఆ ఆర్టిస్టెవరో కనుక్కోంటాడు కానీ ఎలా?

ఎలా కనుక్కోవాలి?

తనకి సహాయం చేసే వాళ్ళెవరయినా వున్నారా?

తీవ్రంగా ఆలోచిస్తున్న అతను ఫోన్ మోగడంతో వెళ్ళి అందుకున్నాడు—

"హలో..." అన్నాడు.

"ఈజిట్ మిస్టర్ సామంత్?"

"యస్ ప్లీజ్."

"గుడీవినింగ్ మిస్టర్ సామంత్. నేను నీ శ్రేయోభిలాషిని!"

"ఎవరు నువ్వు"

"పేరనవసరం. ఊహా ఊర్వశి చిత్రకారుడి కోసం నువ్వు సాగిస్తున్న వేట నాకు తెలుసు. పాపం పేపర్లో ప్రకటన ఇచ్చి భంగపడ్డావ్ కదూ."

"షటప్!"

"కోప్పడకు మిస్టర్ సామంత్. ఆ చిత్రకారుడెవరో
చెప్తాను."

"ట్రాష్!"

"నో మిస్టర్ సామంత్... అమెరికా, డెట్రాయిట్‌లో
యింటికి నువ్వు డిన్నర్‌కెళ్ళినపుడు అతని గదిలో ఎరుపురంగు ము
క్లాత్ వెనుక నువు చూసిన ఊహాఊర్వశి చిత్ర..."

సామంత్ చేయి రిసీవర్ని గట్టిగా పట్టుకుంది. తనీవివరాలు
వరకూ ఎవరితోనూ చెప్పలేదు. సుబ్బారావ్‌కి కూడా కొంతే
టెన్షన్‌తో వింటున్నాడతను.

"ఆ చిత్రం వేసిన చిత్రకారుడెవరో నాకు తెలుసు."

"ఎవరు? ఎవరు వేశారా చిత్రాన్ని?"

నవ్వాడవతలి వ్యక్తి.

"ఫోన్‌లో చెప్పమంటావా?"

"పోనీ నువ్వెక్కడున్నావో చెప్పు. నేనే అక్కడికి వస్తాను"
తగా అడిగాడు.

"ఓ.కే! అయితే రేపు ఉదయం సరిగ్గా పదకొండుగంటలకు
బొంబే ఎయిర్‌పోర్ట్‌లో ఫ్లయిట్ దిగగానే నా మనిషి నిన్నొచ్చి
చేసుకుంటాడు."

"షిట్! అతన్ని నేనెలా గుర్తు పడతాను?" విసుగ్గా అన్నాడ

"కూల్ డౌన్ మిస్టర్ సామంత్. నువ్వు గుర్తుపట్టే వ్యక్తే నీ ద
కొస్తాడు. ఓ.కే."

"అలాగే రేపు మార్నింగ్ ఫ్లయిట్ కొస్తాను."

"ఆల్ ది బెస్ట్. గుడ్ లక్ అండ్ గుడ్ నైట్!"

ఫోన్ క్లిక్‌మంది.

ఓ క్షణమాలోచించి ఎయిర్‌పోర్ట్‌కు ఫోన్ చేసి బొంబే ఫ్లయి
టికెట్ రిజర్వ్ చేసుకుంటుండగా— అప్పుడొచ్చింది అమూల్య గదిలో

ఆమెను చూసి అనుకున్నాడతను.

"ఇంకెంత? మరో పన్నెండు గంటల్లో నీ ప్రియుడెవరో



నుకోబోతున్నాను. యూ హిపొక్రటిక్ బిచ్ ఐ విల్ సీ యువర్ ఎండ్!"

* * * *

బొంబే శాంతాక్రజ్ ఎయిర్‌పోర్ట్—

లాంజ్‌లోకి అడుగుపెట్టిన సామంత్. దూరంనుంచే లాంజ్‌లోని వ్యక్తుల్ని పరిశీలించసాగాడు.

తనకి తెలిసిన వ్యక్తి బొంబేలో వున్నది. శ్రీహర్ష ఒక్కడే!

అతని కళ్ళు ఆతృతగా వెదుకుతున్నాయ్.

జీవన్మరణ సమస్యతో పోరాడే మనిషి, తనకు కావలసిన వ్యక్తి కోసం అనుభవించే ఆర్తిని అతను అనుభవిస్తున్నాడు.

అతని చూపులు హఠాత్తుగా ఓ చోట ఆగిపోయాయ్.

ఐదడుగుల ఆరంగుళాల ఎత్తులో కొంచెం లావుగా, రఫ్‌గా పెరిగిన గడ్డం మీసాలతో, నేవీ బ్లూ షర్ట్‌మీద, బ్లాక్ ప్యాంట్ టక్ చేసి జేబు మీద 'పి' అన్న అక్షరం ఎంబ్రాయిడరీ చేసి...

అతన్నే చూస్తూ నడుస్తున్నాడు సామంత్.

అతను సామంత్‌వేపు వస్తున్నాడు.

అవును. అతనే... ఆ రోజు అమెరికాలో డోరతి ఇచ్చిన కవర్‌ని తను అందజేసింది ఇతనికే... ఇతని పేరు...

'పి' అంటే...

పార్కర్!

యస్... పార్కర్.

"హలో" చేయందిస్తూ అన్నాడు పార్కర్.

"హలో" చేయి కలుపుతూ అన్నాడు సామంత్.

"ఆర్యూ మిస్టర్ పార్కర్?"

"యా" అంటూ అతన్ని ఎయిర్‌పోర్ట్ బయటికి తీసుకెళ్ళి నీలి రంగు కాంటెస్సాను బయటికి తీసి సామంత్ పక్కగా ఆపాడు.

సామంత్ కారెక్కాడు.

సిగార్ వెలిగించి కారు స్టార్టు చేశాడు పార్కర్.

"నాకు ఫోన్ చేసిన వ్యక్తి మీరేనా?" అడిగాడు సామంత్.

"కాదు. మా బాస్..." అన్నాడతను.

"ఎవరతను?"

"ఇంకో ఐదునిముషాల్లో చూస్తారుగా పేరెందుకు?" అన్నాడతను తల తిప్పకుండానే.

సామంత్ మాట్లాడలేదు.

పార్కర్‌ని చూడగానే ఇదేదో ఇన్స్యూరెన్స్ కేసనే నమ్మకం కలిగిందతనికి. రిచర్డ్స్, డోరతీలకు పార్కర్‌తో సంబంధాలున్నాయి. అలాగే పార్కర్ బాస్‌తో కూడా వుండివుంటాయి. సో...జూహూ ఊర్వశి గురించి నూటికి నూరుపాళ్ళు నిజమయిన ఇన్ఫర్మేషన్ వీళ్ళదగ్గరుంటుంది.

అతని గుండెల్లో నగారాలు మోగుతున్నాయి. భరించలేని టెన్షన్‌తో అతను సతమతమవుతున్నాడు.

నిముష నిముషానికి వాచ్ చూసుకుంటున్నాడు.

ఎనభయ్ కిలోమీటర్ల వేగంతో వెళుతోన్న కాంటెస్సా అతనికి ఎడ్లబండిలా అనిపిస్తోంది.

సరిగ్గా పదిహేను నిముషాలకు హోటల్ 'జూహూ సెంటార్' ముందాగింది కారు.

సామంత్ కారు దిగాడు. డోర్ లాక్‌చేసి నడుస్తున్న పార్కర్‌ను అనుసరించాడు.

లిఫ్ట్ ఫోర్త్‌ఫ్లోర్‌లో ఆగింది.

సామంత్ ఉద్వేగాన్ని భరించలేకపోతున్నాడు.

కొన్నిక్షణాల్లో తన భార్య మాజీ ప్రియుడెవరో తాను తెలుసుకోబోతున్నాడు.

అది ఆనందించాల్సిన విషయమో—

బాధపడాల్సిన విషయమో అర్థం కాలేదతనికి.

నిర్వేదంగా నవ్వుకున్నాడు.

ఆనందానికీ, విషాదానికీ మధ్యగల సరిహద్దు రేఖ తన జీవితంలో ఏనాడో చెరిపి వేయబడింది.



ఇప్పుడేదైనా ఒకటే.

రూం నెంబర్ 402 దగ్గరాగి కాలింగ్‌బెల్ నొక్కాడు పార్కర్.

"యస్ కమిన్" గంభీరంగా వినిపించిందో కంఠం.

ఆతృతగా చూస్తున్న సామంత్‌ను లోపలికెళ్ళమన్నట్టుగా చూసి తలుపు తీశాడు పార్కర్.

అతను లోపలికి నడిచాడు.

అక్కడ సోఫాలో కూర్చుని రెండుకాళ్ళూ టీపాయ్‌మీదపెట్టి విస్కీ తాగుతున్న ఓ ముప్పైఏళ్ళ వ్యక్తి సామంత్‌ని చూడగానే చిన్నగానవ్వుతూ అన్నాడు.

"హలో మిస్టర్ సామంత్ అయాం విక్రమ్!"

ఉలిక్కిపడ్డాడు సామంత్.

విక్రమ్!

ఆ పేరెక్కడో విన్నాడు తాను. ఎక్కడ? అతని ఉలికిపాటును గమనించిన విక్రమ్ చిన్నగానవ్వి "నా పేరు బహుశా మీరు మీ స్నేహితుడు శ్రీహర్షద్వారా వినుంటారు."

అవును...విక్రమ్ తన ప్రత్యర్థి అని శ్రీహర్ష చెప్పాడు.

అయితే జూహూ ఊర్వశి గురించి తన రియాక్షన్స్ అన్నీ రిచర్డ్స్ ద్వారా తెలుసుకుని ఆ తర్వాత యాక్షన్స్ అన్నీ తెలుసుకున్నాడన్నమాట. అంత అవసరం ఇతనికేమొచ్చింది?

ముడి విప్పలేని చిక్కులా గజిబిజిగా అనిపించిందతనికి.

"ప్లీజ్ బి సీటెడ్ మిస్టర్ సామంత్" పక్కనేవున్న సోఫా చూపిస్తూ అన్నాడు.

"థాంక్యూ" అంటూ కూర్చున్నాడతను.

విక్రమ్ పార్కర్‌వేపు చూడగానే పార్కర్ అక్కణ్ణుంచి వెళ్ళిపోయాడు.

విక్రమ్ మరోగ్లాసులో విస్కీనింపి అతనికందిస్తూ—

"సో యు ఆర్ వెరీమచ్ యాంక్షస్ టు నో ఎబౌట్ ద ఆర్టిస్ట్!"

"యస్...అఫ్‌కోర్స్!"

"కరక్టే. పెళ్ళాం నగ్నచిత్రాన్ని గీసిన చిత్రకారుడ్ని [illegible] తెలుసుకోవాలని ఏ మొగుడికుండదు?" అన్నాడతను నవ్వుతూ.

షాక్ తిన్నాడు సామంత్.

ఇతనికి ఊహా ఊర్వశి తన భార్యని ఎలా తెలుసు?

"కంగారుపడకు మిస్టర్ సామంత్. నీ గురించి నాకంతా తెలు[illegible] నువ్వనుభవిస్తున్న నరకాన్ని నేనర్థం చేసుకోగలను. ప్రపంచంలో [illegible] భర్తా ఎదుర్కోని అత్యంత విషాదభరితమయిన సన్నివేశాన్ని నువ్వు [illegible] ర్కొన్నావ్. ఐ పిటీ యూ" గ్లాస్ ఖాళీ చేసి టీపాయ్‌మీద పెట్టి అన్నా డతను.

"థాంక్యూ...బైదిబై ఆ ఆర్టిస్టు..."

నవ్వాడు విక్రమ్.

మరోపెగ్ పోసుకుని సిగరెట్ వెలిగించి అన్నాడు.

"కంగారుపడకు. అంతా చెపుతాను. చెప్పేముందు ఒక్క ప్రశ్న [illegible] నీ భార్య అమూల్యకు నువ్వు ఈ పెయింటింగ్ చూసిన [illegible] తెలుసా?"

* * * *

"తెలీదు" అంది అమూల్య.

సతీష్‌చంద్ర నవ్వాడు.

ఎదురుగా కూర్చున్న చక్రవర్తిని, దీపికను చూశాడు.

ఓ క్షణమాగి అన్నాడు.

"ప్రేమకు అర్థం తెలీదన్నారు. పోనీ పెళ్ళంటే [illegible] తెలుసా?"

సతీష్‌చంద్ర ఇంటర్వ్యూకొచ్చి తానే ఎదురు ప్రశ్నలడగడం [illegible] కకు ఒళ్ళు మండింది.

"నాకు పెళ్ళయింది. ఆ విషయం తెలుసా?" అంది అమూల్య.

"తెలుసు. పెళ్ళిచేసుకోవడంవేరు. అర్థంచేసుకోవడం వేరని [illegible]



అభిప్రాయం. ఇట్సాల్‌రైట్! మీరడగాల్సిన ప్రశ్నలేమయినా వున్నాయా?"

దీపిక అమూల్యవేపు చూసింది.

ఏ ఒక్క ప్రశ్నకూ తిన్నగా జవాబివ్వకుండా తిక్కగా మాట్లాడు తున్న సతీష్‌చంద్రమీద ఆమెకు కోపం ముంచుకొస్తోంది.

"రేపు మా అమ్మాయిని చేసుకుంటావ్. నీకున్న బాధ్యతలతో సత మతమవుతూ మా అమ్మాయిని సుఖపెట్టగలవని నమ్మకం ఏమిటి?" అడి గాడు చక్రవర్తి.

"క్షమించండి. బాధ్యతలులేని వారంతా తమ భార్యల్ని సుఖపెట్ట గలరని మీ నమ్మకమా?" నవ్వుతూ అడిగాడు.

చిర్రుక్కుమంది అమూల్య మనస్సు.

పకాలున నవ్వాడు చక్రవర్తి.

"భలేవాడివోయ్. ప్రశ్నకుప్రశ్న సమాధానంగా చెపుతున్నావ్."

"చిత్తం...మీ దయ" అన్నాడు తలవంచుకుని.

"ఆటో ఎందుకు నడుపుతున్నావ్?" అడిగింది అమూల్య.

"పోస్ట్ గ్రాడ్యుయేట్‌నిగదా...చాలాగి [illegible] గ్రాడ్యుయేట్స్‌కి పోటీ రావడం ఇష్టంలేక"

దీపికకు ఆశ చచ్చిపోయింది.

ఇంత పెడసరంగా, తలతిక్కగా జవాబులిచ్చేవాడ్ని ఎవరూ ఒప్పు కోరు.

"ఉద్యోగం చేస్తున్నావ్‌కదా! ఇంకా ఈ ఆటో గొడవెందుకు?" అంది అమూల్య.

"ఉద్యోగంచేసి సంపాదిస్తున్న దానిమీద రెండింతలు ఆటోమీద సంపాదిస్తున్నాను. సంపాదించడంకూడా గొడవే అనుకుంటే అలా గొడవ పడటం నాకు చాలా ఇష్టం" అన్నాడు సతీష్‌చంద్ర.

"రేపు దీపికను చేసుకున్న తర్వాత ఆమెతో గొడవపడితే" అంది అమూల్య.

"ఏదయినా సంపాదించే వరకే గొడవమేడం. సంపాదించాక గొడవతో పనేముంది?"

"ఇప్పటికి ఏమాత్రం సంపాదించావ్?" అడిగాడు చక్రవర్తి.

"ఏమీ సంపాదించలేదు" దిగులుగా అన్నాడతను.

"అదేవిటి?" ఆశ్చర్యంగా అడిగింది అమూల్య.

"ఏదీ మీరు ఒప్పుకుంటేగదా దీపికను సంపాదించే..." అన్నాడు.

చక్రవర్తి, అమూల్య ఒకేసారి నవ్వారు.

"మేం ఒప్పుకోకపోతే" అన్నాడు చక్రవర్తి.

ఆయనకు సతీష్‌చంద్రతో మాట్లాడ్డం గొప్ప సరదాగా వుంది.

"ప్యాసింజర్లు ఒప్పుకోకపోతే ఆటోవాలాకి రెండే రెండు మా... లున్నాయి. ఒకటి వేరే గిరాకీ చూసుకోవడం. రెండు వాళ్ని ఒప్పి... డం—మొదటిది నాకిష్టంలేదు. అంచేత రెండోది ప్రయత్నిస్తాను" అన్నా... నవ్వుతూ.

"ప్యాసింజర్లు వేరే గిరాకీ చూసుకుంటే" అంది అమూల్య.

"ఆ గిరాకీని చితక్కొట్టడం నా హాబీ" అన్నాడు.

అమూల్య, చక్రవర్తితోపాటు దీపికకూడా నవ్వింది.

"హమ్మయ్య. ఈరోజుకూడా నీ నవ్వు చూశాను" అన్నా... ఆమెకే వినిపించేట్టు.

అల్లరిగా చూసింది దీపిక అతనివేపు.

ఇద్దర్నీ గమనిస్తున్న అమూల్య నవ్వుకుంది.

పనిమనిషి స్వీట్స్, కారా తెచ్చి అందరికీ యిచ్చింది.

సతీష్‌చంద్ర అందుకుంటూ—

"గతికితే అతకదంటారు?" అన్నాడు అనుమానంగా.

"గతకడానికి మనం కుక్కలం, పిల్లులం కాదుగా? ..." కోపంగా అంది దీపిక.

పక్కున నవ్వారంతా.

"మరి నాకు సెలవా?" అన్నాడు సతీష్‌చంద్ర స్వీట్ తీసుకు...



"అలాగే. ఏ విషయం దీపికతో చెప్తాం" అంది అమూల్య.

"అంటే ఇంటర్వ్యూ పూర్తయిందన్నమాటేగా? అయితే రిజల్ట్స్ త్వరగా వచ్చేలా చూడండి. రిజల్ట్స్ వచ్చేంతవరకూ మరో ఇంటర్వ్యూకి అటెండవను" అన్నాడు.

"అటెండయినా మాకేం అభ్యంతరం లేదు" అంది అమూల్య.

"నాకూ కొన్ని ఎథిక్స్ ఉన్నాయి మేడం! ఆటోలో ఒకర్ని కూర్చోబెట్టుకుని ఖాళీగా వుందిగదా అని మరో ఇద్దర్ని ఎక్కించుకోవడం నాకిష్టంలేదు."

"ఐ కంగ్రాచ్యులేట్ యువర్ ప్రిన్సిపుల్" అంది అమూల్య.

"థాంక్యూ! బై ది బై! ఇందాక ఎంత సంపాదించావ్ అని అడిగారు కదూ...

ఇదిగో చూడండి. దిసీజ్ మై పాస్‌బుక్" అని చక్రవర్తి కిచ్చాడు సతీష్‌చంద్ర.

పాస్‌బుక్ తెరిచి ఆశ్చర్యపోయాడాయన.

యాభై వేల చిల్లరుంది.

"యస్ మేడం! ఈ సంపాదన నా కుటుంబం కోసం కాదు. పెళ్ళయ్యాక ఏర్పడే నా చిన్న కుటుంబం కోసం. నన్ను నమ్మి నా జీవితంలో ప్రవేశించిన శాకుమార్ని కారుల్లో తిప్పకపోయినా కష్టాల్లేకుండా బ్రతికించాలని నా ఆశయం. అందుకే ఈ కృషి, ఈ తపన. అఫ్‌కోర్స్! ఇంటర్వ్యూలో యిది రికమెండేషన్ లెటర్ అని మీరనుకోవచ్చు. కానీ యిది నా ఎడిషనల్ క్వాలిఫికేషన్‌గా మాత్రమే మీకు చూపిస్తున్నాను. నీట ముంచినా పాల ముంచినా ఊపిరాడక చావు గ్యారంటీ అని నా నమ్మకం. అంచేత ఛాయిస్ మీకే వదిలేస్తున్నాను. వస్తాను...సెలవ్..."

పాస్‌బుక్ అందుకుని చేతులు జోడించి వెళుతున్న అతన్ని అంతా దిగ్భ్రాంతులై చూస్తుండిపోయారు.

నాలుగడుగులు వేసి ఆగి అన్నాడతను.

"బై ది బై! ఇఫ్ యు డోంట్ మైండ్ దీపూ — విష్ మి బెస్టాఫ్ లక్!"

దీపిక కళ్ళలో నీటి తెర.

తనకోసం కేవలం తనకోసం రాత్రుళ్ళు కష్టపడి యాభైవేలు సంపాదించాడీ వ్యక్తి.

భార్యకోసం తాజ్‌మహల్ కట్టించిన భర్తకన్నా ప్రేయసి కోసం నగరాలు నిర్మించిన ప్రియులకన్నా—

అతను ఆమెకు ఎంతో అపురూపంగా — ఉన్నతంగా కనిపించాడు.

"నో యంగ్‌మాన్! నాట్ ఓన్లీ ఫర్ యూ...బెస్ట్ ఆఫ్ లక్ టు బోత్ ఆఫ్ యూ" అంది అమూల్య నవ్వుతూ.

*    *    *    *

సరిగ్గా అదే సమయానికి—

శ్రీహర్ష తన యింట్లో సోఫియాకి లెటర్ డిక్టేట్ చేస్తున్నాడు.

అదే రూంలో ఓ పక్కగా కూర్చున్న విల్సన్ ఓ కలర్ ఫోటో మీద కేప్షన్ ఏ విధంగా యిన్‌సర్ట్ చేయాలా అని ఆలోచిస్తున్నాడు.

డిక్టేషన్ పూర్తయ్యాక—

సుచిత్రా టెక్స్‌టైల్ ఫైలుకోసం టేబుల్ మీద చూశాడు.

కనిపించలేదు. హడావుడిగా వెదికాడు. కనిపించలేదు.

సోఫియా "వాట్ సర్...ఏం కావాలి?" అడిగింది.

"సుచిత్రా టెక్స్‌టైల్స్ ఫైల్ ఈ టేబుల్‌మీదే పెట్టినట్టు నాకు బాగా గుర్తు మిస్ సోఫియా! కనిపించటంలేదు" అన్నాడు డ్రాయర్స్ తీసి వెదుకుతూ.

"ఆఫీస్‌లో వుందేమో సర్!" అంది సోఫియా.

"నో! నిన్న వర్మచేత ఆ ఫైల్ యింటికి తెప్పించుకున్నాను. నిన్న నేను ఆఫీస్‌కి రాలేదుగదా! రేపటికల్లా వాళ్ళ యాడ్ పూర్తి చేసివ్వాలి. వర్మ తెచ్చిన ఫైల్ని యిక్కడే టేబుల్‌మీదే పెట్టాను" అన్నాడు.

ఇంతలో విల్సన్ వచ్చి ఫోటోని అతని కందిస్తూ "ఎలా వుంది సర్?" అన్నాడు.



ఓ క్షణం పరిశీలించాడు శ్రీహర్ష. ఆ తర్వాత అన్నాడు.

"కాప్షన్ లెటర్స్ సైజు మరీ పెద్దగా వుండి ఫోటోని డామినేట్ చేయడంలేదూ? లెటర్స్‌ని యింకో రెండు మిల్లీమీటర్స్ రెడ్యూస్‌చేసి కయాచుచెయ్."

"అలాగే సర్!" అన్నాడు విల్సన్.

"సుచిత్రా టెక్స్‌టైల్స్ ఫైల్ చూశావా మిస్టర్ విల్సన్?" అడిగాడు శ్రీహర్ష.

"లేద్సార్. నేను చూళ్ళేదు."

శ్రీహర్ష పైప్ తీసి ఫ్లేక్స్ పాకెట్ ఓపెన్‌చేసి పైప్ నింపుకుని అగ్గిపుల్ల గీసి పైప్ పీల్చసాగాడు. అప్పుడడిగింది సోఫియా.

"పోనీ యింట్లో ఎక్కడయినా పెట్టివుంటారేమో చూడమంటారా సర్!"

"నో థాంక్స్! నేనే వెదుకుతాను" అంటూ లేవబోయాడు.

సరిగ్గా అప్పుడు జరిగిందా సంఘటన.

కుర్చీలోంచి లేచి నిలబడిన శ్రీహర్ష ఒక్కసారి కళ్ళు తిరిగినట్లయి టేబుల్‌మీద చేతులుంచి నిల్చున్నాడో క్షణం. అతని కళ్ళు అరమోడ్పు లవుతున్నాయి.

"సర్!" కంగారుగా లేచి అతన్ని పట్టుకుంది సోఫియా.

విల్సన్ వేగంగా వచ్చి అతన్ని పట్టుకుని "ఏమైంది సర్?" అన్నాడు.

శ్రీహర్ష బలవంతాన కళ్ళు తెరిచి నవ్వుతూ అన్నాడు.

"నథింగ్! నథింగ్ టు వర్రీ! జస్ట్ కళ్ళు తిరిగినట్లనిపిస్తేనూ..."

"ఇట్సాల్‌రైట్! నేనెళ్ళి ఆ ఫైలు తీసుకొస్తాను" అంటూ రెండడుగులు వేసి మళ్ళీ తూలాడు. వాళ్ళిద్దరూ కంగారుగా అతన్ని పట్టుకుని—

"ప్లీజ్ సర్! మీరు కొంచెంసేపు రెస్ట్ తీసుకోండి" అన్నారు.

"ఏమైంది నాకు! ఇప్పటివరకూ బాగానే వున్నానే. ఎందుకిలా జరుగుతోంది?" నవ్వుతూ ఆశ్చర్యంతో అన్నాడు శ్రీహర్ష.

"ఎనీ హౌ! పదినిముషాలు రెస్ట్ తీసుకోండి సర్. ప్లీజ్" అంది సోఫియా.

ఇద్దరూ అతన్ని నడిపించుకుంటూ వెళ్ళి అతన్ని బెడ్‌రూంలో పడుకోబెట్టారు.

"నాయర్! నాయర్! సార్‌కు టీ తీసుకురా!" పిలిచింది సోఫియా.

"నో...నాట్ నెససరీ. అయినా నాయర్ యింట్లో లేడు. మిస్ సోఫియా! ఆ ఫైల్ యింట్లో ఎక్కడయినా వుందేమో చూడండి. ప్లీజ్! మిస్టర్ విల్సన్! ఆ కాప్షన్ విషయం చూడండి" అన్నాడు శ్రీహర్ష.

"అలాగే సర్! మీరు వర్రీ కాకండి" అన్నాడు విల్సన్.

"అవున్సార్! మీరు లేచేసరికి ఆ ఫైల్ రెడీగా మీ టేబుల్‌మీద వుంచుతాను" అంది సోఫియా.

"థాంక్యూ!" అంటూ కళ్ళు మూసుకున్నాడు శ్రీహర్ష.

అంతే! వెంటనే గాఢ సుషుప్తిలోకి వెళ్ళిపోయాడు.

విల్సన్ వెళ్ళిపోయాడు.

సోఫియా ముందుగా అతని డ్రాయింగ్ రూం వెదికింది. ఆ తర్వాత అతని బెడ్‌రూం ఇలా అన్ని గదులూ... ఒక్కొక్కటీ... అంగుళం అంగుళం వెదుకుతోంది. అది కనిపించలేదు.

ఆమె నుదుటిమీద స్వేదం ధారలుగా ప్రవహిస్తోంది. అది కనిపించకపోతే ఎంత ప్రమాదమో వూహించుకుంటుంటే భయంతో వణికిపోతోంది.

మేడమీదకెళ్ళి అన్ని గదులూ చూసింది. ఓ గది మాత్రం తాళం వేసి వుంది. అయితే అక్కడెక్కడా వుండకపోవచ్చని ఆమెకి గట్టిగా అనిపిస్తోంది.

మళ్ళీ బెడ్‌రూంలోకెళ్ళింది. అంతా వెదికింది.

అలసిపోయి బెడ్‌మీద కూర్చుంది.

రెండు చేతుల్లో తలపెట్టుకుని ఆలోచించింది.

నిరాశగా బయటికి రాబోతూ డోర్ దగ్గర నిలబడి మళ్ళీ గదంతా పరిశీలించింది.



ఆమె దృష్టి బెడ్‌మీద పడింది. వెంటనే వెళ్ళి బెడ్ ఎత్తి చూసింది. ఆమె కళ్ళు ఆనందంతో పెద్దవయ్యాయి. అక్కడ ఆ బెడ్ కింద–

నల్లటి కాలికో లెదర్ మీద 1986 అని గోల్డ్‌కలర్‌తో వేసి మెరుస్తూ వుంది.

డైరీ! చకచకా పేజీలు తిరగేసింది.

మార్చి నాలుగు.

ఓ చేత్తో ఆ పేపర్‌ని పట్టుకుని మరో చేతిలో పెన్‌కి అమర్చిన మినీ కెమెరాను క్లిక్‌మనిపించింది. క్షణం భయంగా శ్రీహర్ష వేపు చూసింది.

అతను గాఢనిద్రలో వున్నాడు.

డైరీని బెడ్‌కింద యథాతథంగా పెట్టి గట్టిగా ఊపిరి పీల్చుకుంది.

మెల్లగా ఆఫీస్‌గదిలోకి వచ్చింది.

విల్సన్ ఫోటోతో బిజీగా వున్నాడు. ఆమె మెల్లగా వచ్చి గుమ్మం దగ్గర కార్పెట్ ఎత్తింది.

ఓసారి విల్సన్ వేపు చూసింది.

అతను అటు తిరిగి తన పనిలో నిమగ్నమై వున్నాడు.

కార్పెట్ కిందున్న ఫైల్‌ని తీసి టేబుల్‌మీద పెట్టింది.

అది సుచిత్రా టెక్స్‌టైల్స్ ఫైల్.

"ఫైల్ దొరికిందా సోఫియా" వెనక్కి తిరక్కుండానే అడిగాడు విల్సన్.

"బాస్ డ్రాయింగ్ రూంలో వుంది" నవ్వుతూ చెప్పింది.

"హారిబుల్! ఇంత కష్టపడే మనిషిని నేనెక్కడా చూళ్ళేదు" అని తిరిగి తన పనిలో తాను నిమగ్నమైపోయాడతను.

ఆమె నెమ్మదిగా టుబాకో ఫ్లేక్స్ వున్న ప్యాకెట్ తీసి బాగ్‌లో వేసుకుని బాగ్‌లోని ప్యాకెట్ తీసి టేబుల్‌మీద పెట్టింది. శ్రీహర్ష వదిలిన పైప్‌ని అందుకుని దాన్ని వేస్ట్ బాస్కెట్‌లో దులిపి టేబుల్‌మీదున్న ఫ్లేక్స్‌ని నింపింది.

ఆ కార్యక్రమమంతా పూర్తవడానికి ఆమెకి రెండు నిముషాలు పట్టింది.

చేతిలో వున్న పెన్ బ్యాగ్‌లో వేసుకుని—

"విల్సన్ నేనిప్పుడే ఐదు నిముషాల్లో వస్తాను. బాస్ అడిగితే చెప్పు—"

విల్సన్ వెనక్కి తిరక్కుండానే—

"ఓకే... ఓకే..." అన్నాడు.

సోఫియా రోడ్ మీదికొచ్చి రోడ్డుకవతలివేపు మెడికల్ షాపుముందు సిగార్ కాలుస్తూ నిలబడ్డ పార్కర్ దగ్గరకెళ్ళి బాగ్‌లోంచి పెన్ తీసి అతనికిచ్చింది. దాన్నందుకుని ముందుకు నడిచాడతను. సోఫియా వెనక్కి తిరిగి రోడ్ క్రాస్ చేసి శ్రీహర్ష ఇంట్లోకి నడిచి ఆఫీస్‌రూంలో తన చెయిర్‌లో కూర్చుని వాచీ చూసుకుంది.

ఆమె పెదవులమీద చిన్న నవ్వు మెరిసింది.

ఐదు నిముషాల్లో తాను అనుకున్న పని సాధించగలిగింది.

"ఫైల్ దొరికిందా మిస్ సోఫియా?"

తలెత్తి చూసిందామె.

నవ్వుతూ నిలబడి వున్నాడు.

శ్రీహర్ష!

"థాంక్యూ..."

విక్రమ్ అందించిన గ్లాసు అందుకుని అన్నాడు సామంత్.

"ఆర్టిస్టెవరో చెప్పినందువల్ల నాకేమిటి ఉపయోగం అని నువ్వనుకోవచ్చు. కానీ—"

"అక్కర్లేదు. అతనెవరో చెబితే నేను నీకు చేతనయిన సహాయం చేయగలను" అన్నాడు సామంత్.

"రియల్లీ? కానీ నా అవసరమైనప్పుడు నిన్ను సహాయం కోరినా అవసరం నీకు లేదుగనుక నువ్వు ఒప్పుకోకపోతే—"

"నో— అలా ఎప్పటికీ చేయను" ఆవేశంగా అన్నాడు సామంత్.



చిన్నగా నవ్వాడు విక్రమ్.

"దిసీజ్ బిజినెస్ మిస్టర్ సామంత్. ఇక్కడ మాటకంటే కమిట్‌మెంట్స్‌కే విలువెక్కువ."

"అయితే చెప్పు నన్నేం చేయమంటావో!"

"నేనేం చెప్తే అది చేయగలవా?"

"తప్పకుండా."

"శ్రీ హర్షను దెబ్బతీయాలి. అతని పతనాన్ని చూడాలి" అతని కళ్ళలోకి చూస్తూ నెమ్మదిగా, స్పష్టంగా అన్నాడు విక్రమ్.

పిడుగుపడ్డట్టు అదిరిపోయాడు సామంత్.

అతనూహించని పరిణామం ఇది.

ఇంత దారుణమయిన కోరిక కోరతాడని అతనే మాత్రం ఊహించలేదు.

చిన్నగా తెరలు తెరలుగా నవ్వాడు విక్రమ్.

"చూశావా? ఏం చేయమన్నా చేస్తానన్నావ్. అడిగేసరికి ఆలోచిస్తున్నావ్... సో... ఆలోచించు మిస్టర్ సామంత్. బాగా ఆలోచించు. నీక్కావలసింది నీ భార్య నగ్నచిత్రం వేసిన ఆర్టిస్టా? లేక నీ స్నేహితుడా? ఛాయిస్ ఈజ్ యువర్స్."

సామంత్ మాట్లాడలేదు.

సిగరెట్ వెలిగించుకున్నాడు.

అతని మనస్సు కల్లోలసాగరమైంది.

ఎంతో ఉత్సాహంగా ఇక్కడికొచ్చిన తను ఈ విధమైన సందిగ్ధంలో పడతాడని తాను ఊహించలేదు.

ఒక్క క్షణం ఆలోచించి—

"నువ్వు చెప్పే ఆర్టిస్టు నిజంగా ఆ పెయింటింగ్ వేసిన ఆర్టిస్టేనని నాకు నమ్మకమేమిటి?"

విక్రమ్ గ్లాస్ ఖాళీచేసి చిన్నగా నవ్వి అన్నాడు. "నేనింతకుముందే చెప్పాను మిస్టర్ సామంత్. దిసీజ్ బిజినెస్. నేను నీకు పేరు

చెప్పడం కాదు. దానిక్కావలసిన సాక్ష్యాధారాలు కూడా చూపిస్తాను. నిన్ను తృప్తి పరుస్తాను ఓ.కే."

గ్లాసెత్తి సగం ఖాళీ చేసి— సిగరెట్ పీల్చి పొగ వదిలా సామంత్.

ఐదు నిమిషాల అంతర్మథనం తర్వాత—

గాఢంగా నిట్టూర్చి అన్నాడతను.

"ఓ.కే. మిస్టర్ విక్రమ్... నీ షరతుకు నేను ఒప్పుకుం న్నాను."

మెల్లగా ముందుకు వంగి చేయి చాచాడు విక్రమ్.

ఆ చేతిని అందుకుని అన్నాడు సామంత్—"నౌ, ఇట్స్ యువ టర్న్!"

అతని చేతిని ఆప్యాయంగా నొక్కి వెనక్కి వాలి. కళ్ళు మూసు కుని అన్నాడు విక్రమ్ "నేను చెప్పే వ్యక్తి పేరు విని నువ్వు కంగు పడొచ్చు మిస్టర్ సామంత్. అయినా నేను చెప్పేది పూర్తి నిజం. సో.. బీ రెడీ."

సామంత్ ఊపిరి బిగబట్టాడు.

అతని శరీరంలోని ప్రతి అణువూ ఎలర్టు అయి ఇంతకాలం ... అనుభవించిన చిత్రవధ అంతం కాబోయే క్షణం ఆసన్నమవుతోంది ఉత్సుకతతో—

క్షణాలు లెక్కవేస్తూ.

"అమెరికా డెట్రాయిట్‌లో, రిచర్డు ఇంటిలో, నీలిరంగు షాన్డ యర్ వెలుగులో ఎరుపురంగు ముఖమల్ కర్టెన్ వెనకున్న ఊహా ఊర్వ నగ్న చిత్రాన్ని వేసిన చిత్రకారుడు...."

అతను కళ్ళుతెరిచి సామంత్ కళ్ళలోకి చూస్తూ ప్రతి అక్ష నొక్కి పలుకుతూ—

స్పష్టంగా అన్నాడు—

"శ్రీహర్ష!"

కొన్ని క్షణాలు అతను విన్నదేమిటో అతనికే అర్థంకాలేదు...



సుషుప్తి నుంచి చేతనాచేతనావస్థలో ఎవరో, ఎక్కడో, ఏదో గాలితెరలలో నెమ్మదిగా వూదినట్టనిపించి...

జాగ్రదావస్థనుంచి చైతన్యంలోకి పాదంమోపి, అనంతంలో లీన మైన గాలిలో వెదుక్కునే ప్రయత్నంలో వున్నవాడిలా అడిగాడు.

"ఎ...వ...రూ..."

చిన్నగా తెరలు తెరలుగా నవ్వి అన్నాడు విక్రమ్.

"నాకు తెలుసు! ఫ్రెండ్! నువ్ షాక్ తింటావని. అందుకే ఎలర్టుగా వుండమన్నాను. అఫ్‌కోర్స్ దిసీజ్ రియల్లీ షాకింగ్ న్యూస్! బనో ఇట్! ... మరోసారి చెపుతున్నాను జాగ్రత్తగా విను. ఆ వ్యక్తి ఎవరోకాదు. నీ స్నేహితుడు, నీ శ్రేయోభిలాషి, నీ ఆప్తుడు, ఆత్మీయుడు."

అతను వింటున్నాడు.

తాను లీలగా విన్నది అసత్యమై—

గాయపడిన గుండె గేయానికి మరో గాయం తగలకుండా, మరో ...యానికి నాంది పలకకుండా వుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ హృదయాన్ని ఆవిష్కరింప జేసుకుని—

ఆత్మలో ఆత్మగా మారి—

వింటున్నాడు.

"శ్రీహర్ష!" గంభీరంగా పలికింది విక్రమ్ కంఠం.

మనిషి తాను వూహించని సంఘటన జరిగిన వెంటనే కెవ్వున కేక ...యడు, ఆర్తనాదం చేయడు. అతనిలో అగ్నిపర్వతాలు బద్దలవవు. ...యాగరాలు హోరెత్తవు. ఆనందాన్ని అమిత వేగంతో గ్రహించే నాడీ ...ండలం విషాదాన్ని రవ్వంత ఆలస్యంగా స్వీకరించి మెదడుకందిస్తుంది. ఆలస్యం ఖరీదు ఓ క్షణం కావొచ్చు. కొన్ని క్షణాలు కావొచ్చు.

ఆ క్షణాలే—

మనిషి జీవితాన్ని—దారుణంగా మార్చే రాక్షస ఘడియలు ...వొచ్చు.

అతని జీవనగమనాన్ని ఆ క్షణాల్లోనే మార్చి—

మనిషనే నాణాన్ని మరోవేపు తిప్పగలిగే బలమయిన కావొచ్చు.

అతన్నే గమనిస్తున్నాడు విక్రమ్.

ఒక్క క్షణం——

అతనిమీద సానుభూతితో విక్రమ్ హృదయం స్పందించింది.

ప్రాణస్నేహితుడని నమ్మిన మగాడు—అర్ధాంగిని విశ్వసిం ఆడది ఇద్దరూ కలిసి గుప్పెడంత అతని మనస్సుతో ఆడుకున్న చద గంలో దిక్కుతోచని పావులా మిగిలిన అతన్ని చూస్తుంటే.

అతను లేచాడు.

లేచి భుజం తట్టాడు సానుభూతితో.

అతనిచేతులు వణుకుతున్నాయి.

పెదవులు అదురుతున్నాయి.

భుజంమీదున్న విక్రమ్ చేతిని గట్టిగా పట్టుకున్నాడు.

ప్రవాహంలో కొట్టుకుపోయే మనిషి గడ్డిపోచనయినా ఆసరా కుని గట్టెక్కాలని చూస్తాడు.

"రిలాక్స్. రిలాక్స్ మైడియర్ సామంత్" సానుభూతిగా భు తట్టుతూ అన్నాడు విక్రమ్.

హిప్నాటిజంనుంచి బయటికొచ్చిన సబ్జెక్టులా—

నెమ్మదిగా తలతిప్పి అతనివేపు చూశాడు సామంత్.

"శ్రీహర్ష?"

మెదడు పంపిన మెసేజ్ ని జీర్ణించుకుంటూ గొణిగాడు.

"యస్ మై ఫ్రెండ్—బొమ్మా యాడ్స్ శ్రీహర్ష. నీ ప్రాణస్నే తుడు శ్రీహర్ష" ఖాళీ అయిన రెండు గ్లాసులూ నింపి ఒకటతని అన్నాడు విక్రమ్.

ఒక్క గుక్కలో గ్లాస్ ఖాళీచేసి సిగరెట్ పెదవులమధ్య పె న్నాడు సామంత్.

లైటర్తో అతని సిగరెట్ వెలిగిస్తూ అన్నాడు విక్రమ్. "సా



దాయాలూ, కట్టుబాట్లూ వుండబట్టిగానీ లేకపోతే ప్రతీ ఆడదీ ఓ 'పమెల్లా బోర్డెస్' మిత్రమా."

సామంత్ మాట్లాడలేదు.

సిగరెట్ కాలుస్తున్నాడు.

అతని మనసులో చెలరేగుతున్న సంఘర్షణలా పొగ దట్టంగా వలయాలు తిరుగుతూ ఆ గదంతా వ్యాపిస్తోంది. విస్కీ సిప్చేసి గ్లాసు టీపాయ్మీద పెట్టి అన్నాడు విక్రమ్.

"బైదిబై శ్రీహర్ష అని చెప్పడమే కాదు. సాక్ష్యాధారాలతో నిరూపిస్తానన్నానుకదూ"

సామంత్ అతనివేపు చూశాడు.

"నా నంబర్వన్! వూహా వూర్వశి చిత్రం శ్రీహర్ష ఇంట్లోంచి సరిగ్గా మూడేళ్ళక్రితం మార్చి నాలుగో తారీఖున దొంగిలించబడి అదే నెలలో అమెరికా చేరుకుంది. ఆ విషయం కావాలంటే ఈక్షణం రిచర్డ్స్‌తో మాట్లాడి కన్ఫర్మ్ చేసుకోవచ్చు. అఫ్కోర్స్...అతను నీతో చెప్పే వుంటాడు."

అవునన్నట్టు తల వూపాడు సామంత్. ఆ చిత్రాన్ని గురించి చెబుతూ అది మూడేళ్ళక్రితం మార్చి పదిహేనో తేదీన తన దగ్గర కొచ్చిందని రిచర్డ్స్ చెప్పేడు తనతో...సో...విక్రమ్ ఈజ్ కరెక్టు.

"నంబర్ టూ—మార్చి నాలుగు అంటే ఆ చిత్రాన్ని శ్రీహర్ష కోల్పోయినరోజు. తాను ఎంత బాధపడిందీ అతను తన డైరీలో రాసుకున్నాడు..." అంటూ జేబులోంచి రెండు ఫోటో కాపీలు తీసి చూపించాడు.

శ్రీహర్ష ఆ రోజు తన మనోక్షోభను చాలా స్పష్టంగా రాశా అందులో.

అతని దస్తూరీ సామంత్కి బాగా తెలుసు.

"వెల్...అంతేనా? ఇంకేమీ లేవా?" అడిగాడు సామంత్.

అంత గొప్ప షాక్ తినికూడా అతి సాధారణంగా, సామాన్యంగా

ఎటువంటి ఆవేశకావేషాలు లేకుండా స్థిరంగావున్న అతని స్వరాన్ని గ
నించి రవ్వంత ఆశ్చర్యపోయాడు విక్రమ్.

"ఆఖరిదీ అత్యంత విలువయిన ఆధారం ఒక్కటుంది మిస్
సామంత్. అఫ్‌కోర్స్ ఊహా ఊర్వశి పేరుమీద ఎన్నో చిత్రాలున్నాయ
పేపర్లో ప్రకటన ఇచ్చినప్పుడే నువ్ తెలుసుకునుంటావ్. కానీ నువ్
చూసిన నీ భార్య నగ్నచిత్రం."

బెడ్ ఎత్తి దానికిందవున్న ప్లాస్టిక్ ఫోల్డర్ అందుకుని అం
లోంచి ఓ లైఫ్‌సైజులో వున్న కలర్‌ఫోటో అతనికిస్తూ "ఆ నగ్నచిత్ర
ఫోటో కాపీ ఇది. ఎందుకో ఆ చిత్రం చూడగానే ఫోటో తీయాలని
చింది" అంటూ సామంత్ కిచ్చాడు.

అదే చిత్రం!

సామంత్ గుండె భగ్గున మండింది.

"సో...శ్రీహర్షే దీని చిత్రకారుడని నమ్మకం కుదిరిందా?" అ
గాడు.

"ఎస్ నమ్ముతాను. కానీ ఓ రిక్వెస్టు"

సామంత్ చేతిలోంచి ఫోటోని తీసుకుని-

"ఈ ఫోటో కావాలంటావ్ అంతేనా?" అడిగాడు విక్రమ్.

"ఎస్. అవులు. ఎంత ఖరీదయినా ఇస్తాను."

విక్రమ్ నవ్వాడు.

సన్నగా, తెరలు తెరలుగా నవ్వాడు.

లైటర్ వెలిగించి ఆ ఫోటో కొనకి అందించాడు.

నీలిరంగు మంటతో క్షణంలో బూడిదయి పోయిందా ఫోటో.

"సారీ మై ఫ్రెండ్! నిన్ను నమ్మించడానికి మాత్రమే ఉపయో
పడాలని ఈ ఫోటో ఉద్దేశం. దాన్ని వేరే పర్పస్‌కు ఉపయోగించడం
నాకిష్టంలేదు."

సామంత్ మాట్లాడలేదు.

"సో... నువ్వు ప్రామిస్ చేసిన విధంగా శ్రీహర్షను దెబ్బతీయ



దానికి— అంటే అతని పతనానికి నువు నాతో చేతులు కలపాలి"
అన్నాడు విక్రమ్.

సామంత్ నవ్వి.

"బర్డ్స్ ఆఫ్ సేమ్ ఫెదర్! డోంట్ వర్రీ విక్రమ్. ఇద్దరం ఒకే
నావలో ప్రయాణం చేస్తున్నాం. మార్గాలు వేరయినా మన గమ్యం
ఒక్కటే. నేను నీకెలా సహాయపడతానో, అతని పతనానికి నీ సహకారం
నాక్కూడా అలాగే కావాలి!" అన్నాడు.

"ష్యూర్. ప్రాణ స్నేహితుడని నమ్మించి నీకు చెప్పరాని ద్రోహం
చేసిన అతనిమీద నీ పద్ధతిలో నువ్వు పగ తీర్చుకో. దానికి నా సంపూర్ణ
సహకారం నీ కెప్పుడూ వుంటుంది" అన్నాడు విక్రమ్ చేయి కలు
పుతూ.

* * * *

"నీ భార్య ఎలా వుంటుంది గురూ అందంగా వుంటుందా?"

"ఎమ్మే తెలుగు చదివిందా? అయితే కావ్య నాయికల రమణీయ
తను, ప్రబంధ నాయికల శృంగారాన్ని రంగరించి నీమీద కుమ్మరిస్తుం
దన్నమాట. అదృష్టవంతుడివిరా!"

విసుగ్గా బెడ్‌మీద వొర్లాడు సామంత్.

శ్రీహర్ష మాటలు అతన్ని చిత్రవధ చేస్తున్నాయి.

"బాస్టర్డ్! అంతా తెలిసే నాటకమాడాడన్న మాట, లేకపోతే
వాడు మాట్లాడిన పది మాటల్లో ఆరు మాటలు అమూల్య గురించే—"

"అమెరికా నుంచి నీకేం కావాలి?"

"ఓ ప్రేమ—"

"ఓచ్! అవును మరి. ఉన్న ప్రేమంతా ప్రియుడికి ధారపోసి
హృదయం ఖాళీ అయిపోయింటుంది. అందుకే తన ప్రేమతో నింపుకో
వాలని ప్రయత్నం!"

విసుగ్గా లేచాడతను.

క్షణం కూడా ఓచోట కూర్చోలేకపోతున్నాడు. నిల్చోలేకపోతు
న్నాడు. అలాగని పట్టుమని పది నిమిషాలు పడుకోలేకపోతున్నాడు.

శ్రీహర్ష, అమూల్య.

వాళ్ళిద్దరూ అతన్ని చిత్రవధ చేస్తున్నారు.

వాళ్ళ మాటలు— ప్రవర్తన— గుర్తొచ్చి నరకం అనుభవిస్తున్నాడతను.

"చేయాలి! ఏదో ఒకటి చేసి తన కసి తీర్చుకోవాలి.

ఇద్దర్నీ కసితీరా పొడిచి చంపేస్తే?"

విసుగ్గా తల విదిలించాడు.

"కొన్ని క్షణాలు బాధపడి హాయిగా చచ్చిపోతారు.

తర్వాత తన పరిస్థితి ఏంటి?

జైలు గోడలమధ్య బ్రతకాలి—

నో... అలాక్కాదు. బ్రతికుండగానే వాళ్ళను చిత్రవధ చేయాలి. అనుక్షణం నరకయాతన పెట్టాలి. తాననుభవిస్తున్న టార్చర్‌ని మించి కొన్నివందల రెట్లు టార్చర్ వాళ్ళనుభవించాలి."

టీపాయ్ మీదున్న విస్కీగ్లాస్ అందుకున్నాడు.

చేత్తో పట్టుకుని బంగారు రంగులో మెరుస్తున్న విస్కీని చూశాడు. ఆడదానికీ, ఆల్కహాల్‌కీ తేడా కనిపించలేదతనికి.

"రెండింటికీ కిక్ వుంది. రెండూ గుండెను మండించి మరిగించి మనిషిని బానిసను చేసుకుని నాశనం చేస్తాయి."

విస్కీలో అతనికి అమూల్య శోభనంనాటి అలంకరణలో నిలబడి వున్నట్టు కనిపించింది.

సిగ్గుపడుతూ— ముగ్ధలా— తలదించుకుని...

"ఓహ్... ఎంతందమయిన నటనా, ఎంత అద్భుతమయిన హిపోక్రసీ, మగ స్పర్శ ఎరుగని దానిలా అత్తిపత్తి ఆకులా ముడుచుకుపోతూ"

కసిగా గ్లాసెత్తి ఓ గుక్కలో తాగేశాడు.

సిగరెట్ వెలిగించి, ఆలోచించాడు.

మరో పెగ్ పోసుకుని తాగి, ఆలోచించాడు.

టీపాయ్‌మీదున్న ఫుల్‌బాటిల్ సగం ఖాళీ అయినా అతనికి కిక్ రాలేదు.



ఆవేశంతో అతని అణువణువూ రగిలిపోతోంది.

"ప్రియురాలు మరో మగవాడితో— అందునా స్నేహితుడితో పాణిగ్రహణం చేసే సన్నివేశం చూడలేక పెళ్ళికి రాలేదు శ్రీహర్ష!"

అతని మనసులో హఠాత్తుగా మెరిసిందా ఆలోచన.

"అవును.

అలా చేస్తే ఇద్దరూ తన కళ్ళముందే నరకాన్ని చూస్తారు. అంతరంగంలో ఇముడ్చుకోలేక బయటకు చెప్పుకోలేక నలిగి నలిగి, కుమిలి కుమిలి నాశనం అవుతారు."

మరోసారి జాగ్రత్తగా ఆలోచించాడు.

అతని పథకం అతనికే మహత్తరంగా అనిపించింది.

రిలీఫ్‌గా నిట్టూర్చాడు.

"మైడియర్ హర్షా! చాలా తెలివిగా నాటకమాడి నీ ప్రియురాలు నా భార్య అనే విషయం నాకు తెలీదనుకున్నావ్. వెల్. లెక్కవేసుకో— సరిగ్గా నాలుగు రోజుల్లో నీ పతనానికి మొదటి రాయి వేస్తాను. మానసికంగా, శారీరకంగా, నైతికంగా నిన్ను దిగజార్చి సమాజం నిన్నో చీడపురుగును చూసినట్టు చేయకపోతే నా పేరు సామంత్ కాదు ఫ్రెండ్! సిద్ధంగా వుండు."

అతను ముఖం కడుక్కుని రడీ అయి బయటికొచ్చి టాక్సీ ఎక్కి "జాలీ మేకర్స్ కాంప్లెక్స్" అన్నాడు.

పది నిమిషాల్లో అక్కడ దిగి లిఫ్టు ఎక్కాడు.

అతనికి నవ్వొచ్చింది.

అమెరికానుంచి వచ్చినప్పుడు— ఆ పెయింటింగ్ వేసిన ఆర్టిస్ట్ కోసం ఇదే శ్రీహర్ష దగ్గరకొచ్చాడు తను.

ఇప్పుడు ఆ ఆర్టిస్ట్ వాడే అని తెలిసి ప్రతీకారంలో ప్రథమ ఘట్టంగా దానిప్పుడు వెళ్తున్నాడు.

ఫోర్త్ ఫ్లోర్‌లో లిఫ్టు దిగి శ్రీహర్ష చాంబర్స్ వేపు నడిచి తలుపు తీసుకుని లోపలికడుగు పెట్టి—

"హాయ్—" అన్నాడు సామంత్.

ఆశ్చర్యంతో అప్రయత్నంగా నిలబడి ఆనందంగా కౌగలించుకున్నాడు శ్రీహర్ష.

"ఎప్పుడొచ్చావ్‌రా! ఏమిటీ మబ్బులు లేని వాన?" అంటూ అతన్ని కూర్చోబెట్టాడు.

"నీ మీద దిగులేసింది మిత్రమా! విరహం భరించలేక ఉన్నపళంగా వచ్చేశాను" నవ్వుతూ అన్నాడు సామంత్.

పెద్దగా నవ్వాడు శ్రీహర్ష.

"నేను నమ్మన్నా! అందమయిన భార్య పక్కనుండగా బొంబేలో వున్న ఈ మిత్రుడు గుర్తొచ్చి. నా దగ్గరకొచ్చావంటే నమ్మేంత పిచ్చివాణ్ని కాదు."

"అందమయిన భార్య!

బాస్టర్డ్. నువ్వు అనుభవించి- పలవరించిన అందమేరా అది"— అతను నవ్వాడు.

"నిజం చెబితే నువ్వెప్పుడు నమ్మావ్ గనుక. అవునూ... పెళ్ళి చేసుకోవా?" అడిగాడు సామంత్.

"మాంచి అందగత్తెను చూడు. తప్పకుండా చేసుకుంటాను."

"ఎంతందంగా వుండాలి?" నవ్వుతూ అడిగాడు సామంత్.

"ఎంతందంగా అంటే..."

"ఊహా ఊర్వశి అంత అందంగానా..."

నాలుక చివరివరకూ వచ్చిన మాటను మింగేశాడు సామంత్.

"ఎత్తుపళ్ళతో, చీకిరి కళ్ళతో, నల్లగా, పొట్టిగా, రెల్లుపోచలా పీలగా, సొట్టబుగ్గల్తో..."

పకాల్న నవ్వాడు సామంత్.

"ఏమిత్రా...ఏంటి విశేషం? కొత్త పెళ్ళాంతో రెండోసారి హనీమూనా?"

'రాస్కెల్! దాని ప్రసక్తి లేనిదే వాడికి మాట రాదు కాబోలు.'

"ఇంకా కొత్త పెళ్ళామేమిత్రా? పాతబడిపోయింది" నవ్వుతూ అన్నాడు సామంత్.



"ఈజిట్! అంత త్వరగానా?" ఆశ్చర్యం నటిస్తూ అడిగాడు శ్రీహర్ష.

"నీకు తెలీదురా ఫ్రెండూ! ఎంత అందగత్తె అయినా మూడు నెలల తర్వాత మొహం మొత్తుతుంది."

"బాప్‌రే! అయితే నా చీకిరికళ్ళ సుందరే బెస్టన్నమాట!"

పక్కున నవ్వాడు సామంత్.

రెండునిమిషాల తర్వాత అన్నాడు సామంత్ "నువ్వు నాకో సహాయం చేయాలి."

ఆశ్చర్యంగా చూశాడు శ్రీహర్ష.

"నేనా?" అన్నాడు.

"ఎస్! నువ్వే."

"రిక్వెస్టు ఏమిట్రా ఇడియట్! డిమాండ్-డిమాండ్ చెయ్" నవ్వుతూ అన్నాడు శ్రీహర్ష.

"ఏమీలేదు. అక్కడ యిండస్ట్రీ బాధ్యతనుండి తప్పుకోవాలనుకుంటున్నాను. మేనేజింగ్ డైరెక్టర్‌గా కాకుండా డైరెక్టర్స్‌లో ఓ డైరెక్టర్‌గా వుండి యిక్కడ బొంబేలో ట్రేడింగ్ బిజినెస్ చేద్దామనుకుంటున్నాను."

"ఈజిట్! కంగ్రాచ్యులేషన్స్! సో...నాకు నువ్వు దగ్గరగా వచ్చేస్తున్నావన్నమాట" ఆనందంగా అతని చేతిని నలిపేస్తూ అన్నాడు శ్రీహర్ష.

'నేనే కాదురా స్కౌండ్రల్! నీ ప్రియురాలు కూడా నీకు దగ్గరవుతుంది' కసిగా అనుకున్నాడు సామంత్.

"ఇక్కడే ఓ చిన్న ప్రాబ్లెం ఎదురయింది బాస్! మా ఆవిడకు హైదరాబాద్‌లో అంటే అక్కడ మా సిస్టర్, వాళ్ళ ఫ్రెండ్స్‌తో టైం పాసయిపోతుంది. కానీ యిక్కడ బొంబేలో మాత్రం తాను యింటిదగ్గర ఒక్కదాన్నీ కూర్చోలేనని గొడవపెడుతోంది."

"రైటే! ఎమ్మే చదివినమ్మాయికి ఖాళీగా కూర్చోవాలంటే బోరేగా!" నవ్వుతూ అన్నాడు.

"అవునవును. అంచేత నీ దగ్గరే ఏదో ఒక ఉద్యోగం యిప్పి... ఎమ్మే తెలుగు చదివింది గనుక నీకేమైనా ఉపయోగపడుతుందేమో ఆలో... చించు" అతన్నే చూస్తూ అన్నాడు సామంత్. శ్రీహర్ష మాట్లాడలే... ఆలోచిస్తున్నాడు.

'ఆలోచించరా...బాగా ఆలోచించు. నీ కన్నివిధాలా ఉపయోగ పడుతుంది. నగ్నంగా నీ ముందు నిలబడి ఫోజులిచ్చిన నీ ప్రియురాలు నీ దగ్గర ఉద్యోగం చేస్తుంటే నిజంగా ఎంత థ్రిల్ నీకు?'

"ఇట్స్ ప్లెజర్ బాస్! నీకు ఈ విధంగానయినా సహాయపడ... తున్నందుకు నాకు ఆనందంగా వుంది. కానీ..." అని ఓ క్షణమాలో... చించి—

"ఇట్సాల్‌రైట్! తెలుగు సాహిత్యంతో పరిచయముంది గనుక కాపీరైట్ డిపార్ట్‌మెంట్‌లో అప్పాయింట్ చేద్దాం" అన్నాడు.

'అవును. ఆమెమీద కాపీరైట్ నీకే వుందిగనుక అక్కడే అపా... యింట్ చేసెయ్. ఎంత ఆనందంగా, ఎంత ఎక్సయిటింగ్గా ఫీలవుతున్నా... పురా ఇడియట్!"

"థాంక్స్ మిత్రమా!" అన్నాడు ఆనందంగా సామంత్.

"చంపేస్తాను థాంక్స్ చెప్పావంటే. అన్నట్టు జీతమెంత కావాలో అడగలేదేం?" అల్లరిగా నవ్వుతూ అన్నాడు శ్రీహర్ష.

'నీ జీవితమే ఆమె జీతం. ఇంక వేరే జీతమెందుకు?'

"ఆమె నచ్చితే...ఐ మీన్ ఆమె పని నచ్చితే నీకెంత యివ్వాల... పిస్తే అంత యిచ్చెయ్" అన్నాడు సామంత్.

పెద్దగా నవ్వాడు శ్రీహర్ష. సామంత్ అతన్నే చూస్తున్నాడు.

'చిన్న గది, డయాస్‌మీద అందంగా నిలబడి, వీణ్ణి చూస్తూ, మనోహరంగా నవ్వుతూ, చీర, జాకెట్ ఒక్కోటి విడిచేస్తూ, పూర్తి నగ్నంగా నిలబడి, అందమైన సోగకళ్ళతో వీణ్ణి సమ్మోహనంగా చూస్తూ—

వీడు కన్వాస్ కెదురుగా కూర్చుని—



ఆమె శరీరంలోని ప్రతి అణువణువూ పరీక్షిస్తూ, పరిశీలిస్తూ, ఆరాధనగా ఆమె నగ్న దేహాన్ని చూస్తూ—

నెమ్మదిగా లేచి—

ఆమె శరీరాన్ని తాకుతూ, తనక్కావలసిన భంగిమలో నిల్చోపెట్టి—

'అబ్బ! కాళ్ళు నొప్పెస్తున్నాయి బాబూ...నావల్ల కాదు.'

చిరాగ్గా, గారంగా నవ్వుతూ అతని మెడచుట్టూ చేతులువేసి, వీడు నగ్నంగా వున్న ఆమె భుజాలు నిమురుతూ, సముదాయిస్తూ, సంతోషిస్తూ, స్పందిస్తూ—'

"ఒరేయ్! మీ ఆవిడ దగ్గర విహరిస్తున్నావా?"

భుజం తట్టిన శ్రీహర్షను చూసి ఉలిక్కిపడి, అతన్ని చూసి నవ్వాడు సామంత్.

"ఏమిటంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావ్?" అడిగాడు శ్రీహర్ష.

"ఏంలేదు...ఏంలేదు. అదే బిజినెస్ గురించి" అని "ఓ. కే. ఇక నేను వెళ్తాన్రా...చిన్న పనుంది. అది పూర్తిచేసుకుని ఈ రాత్రికే వెళ్ళిపోవాలి" అని లేచాడు.

"నో! ఈరోజు ఎలాగయినా మనిద్దరం కలిసి భోంచేయాలి" అన్నాడు శ్రీహర్ష.

"సారీ బాస్! ఎటూ యిక్కడికే వస్తున్నాంగదా? రోజూ అంతా కలిసే భోజనం చేయొచ్చు. నా భార్య...అయాం సారీ! కాబోయే నీ కాపీరైటర్‌తోసహా" అన్నాడు సామంత్ నవ్వుతూ. గట్టిగా నవ్వాడు శ్రీహర్ష.

"వస్తారా—థాంక్యూ వెరీమచ్!" అని చేయి అందించాడు సామంత్.

ఆప్యాయంగా అతని చేతిని నొక్కి అన్నాడు శ్రీహర్ష "ఎప్పుడొస్తున్నావ్ బోంబే?"

"రెండ్రోజుల్లో."

"వెరీగుడ్! వచ్చిన వెంటనే నీ మేరేజ్ పార్టీ యివ్వాలి దుర్మార్గుడా!"

"తప్పకుండా. నువ్వూహించని రీతిలో థ్రిల్లింగ్ పార్టీ యిస్తాను, బై" సామంత్ బయటికొచ్చాడు.

టాక్సీ తీసుకుని తిన్నగా హోటల్ కెళ్ళాడు. అతనికప్పుడు గుర్తొచ్చింది-తాను భోజనం చేయలేదన్న విషయం. రూం సర్వీస్‌కి ఫోన్‌చేసి భోజనం ఆర్డరిచ్చాడు. ఆ తర్వాత విక్రంకి ఫోన్ చేశాడు.

"నేనీ రాత్రికి వెళ్ళిపోతున్నాను" చెప్పాడు సామంత్.

"ఐసీ! ఎయిర్ టికెట్ బుక్ చేయించి పంపిస్తాను."

"థాంక్యూ! బై ది బై మిస్టర్ విక్రమ్! ఓ రిక్వెస్టు" అడిగాడు సామంత్.

"చెప్పు."

"నేను ఓ రెండు మూడు రోజుల్లో బొంబే వచ్చేస్తున్నాను."

"అంటే యు మీన్..."

"ఫామిలీతోసహా షిఫ్టు చేయాలనుకుంటున్నాను. మన ఒప్పందంలో యిదీ ఒక భాగం" చెప్పాడు.

సన్నగా తెరలు తెరలుగా నవ్వాడు విక్రమ్.

"వెరీగుడ్! అప్పుడే యాక్షన్‌లో కొచ్చావన్నమాట."

"అవును. ఇప్పుడు ప్రతిక్షణం నాకు అమూల్యమైందే."

"ఇంతకీ నీ పథకమేమిటి సామంత్. ఇక్కడకొచ్చి ఏం చేయాలనుకుంటున్నావ్?"

"అదంతా నేనిక్కడకొచ్చాక చెప్తాను. బై ది బై! నేను నీతో చేతులు కలిపినట్టు శ్రీహర్షకు ఎటువంటి పరిస్థితుల్లోనూ తెలియకూడదు."

"అలా తెలిస్తే ముందు నష్టపోయేది నేనే సామంత్."

"గుడ్. నీ పథకమేమిటి?"

నవ్వాడు విక్రమ్.

"తొందరపడకు. నువ్ బొంబే షిఫ్టయ్యాక ముఖాముఖీ మాట్లాడుకుందాం. శ్రీహర్షను కలిశావా నువ్వు!"



"ఇప్పుడక్కణ్ణించే వచ్చి నీకు ఫోన్ చేస్తున్నాను."

"ఏమంటున్నాడు?"

"మేరేజ్ పార్టీ కావాలట" నవ్వుతూ అన్నాడు సామంత్.

"అలాగా! అయితే గ్రాండ్‌గా అరేంజ్ చేద్దాం."

"నువ్వూ వస్తావా?" కంగారుగా అన్నాడు సామంత్.

"నో మై ఫ్రెండ్! నేను తెర వెనక వుండి నాటకం నడిపిస్తాను."

"ఐసీ! బై ది బై! నాకో చిన్న సహాయం చేసిపెట్టాలి నువ్వు."

"చెప్పు మిత్రమా!"

"నాకు రెండురోజుల్లో 'టు బెడ్‌రూం' ఎకామడేషన్ కావాలి. అక్కడకొచ్చి మళ్ళీ యింటికోసం వెదుక్కోవడం టైం వేస్ట్."

"అవును. అయితే రేపే నీకు ఫోన్‌లో కన్ఫర్మ్ చేసి అడ్రస్ చెప్తాను. ఓ. కే."

"థాంక్యూ! ఉంటాను."

"గుడ్! ఓ గంటలో పార్కరొచ్చి ఎయిర్ టికెట్ యిస్తాడు."

ఫోన్ పెట్టేశాడు సామంత్.

భోంచేసి బెడ్‌మీద వాలాడు.

ఐదునిమిషాల్లో గాఢ నిద్రలోకి జారిపోయాడు.

కాలింగ్‌బెల్ మోగేసరికి ఉలిక్కిపడి నిద్రలేచాడు సామంత్.

తలుపు తెరిచాడు. ఎదురుగా పార్కర్.

లోపలికి రమ్మన్నట్టు అడ్డు తొలిగాడు.

పార్కర్ లోపలికొచ్చి ఎయిర్ టికెట్ యిచ్చి వెళ్ళిపోయాడు.

టైం చూసుకున్నాడు. ఫ్లయిట్‌కింకా గంటకూడా లేదు.

సూట్‌కేస్ సర్దుకుని రూం ఖాళీచేసి బయటికొచ్చాడు సామంత్.

టాక్సీ ఎక్కి ఎయిర్‌పోర్ట్‌కి బయలుదేరాడు.

టాక్సీలో వెనక్కివాలి బొంబేలో తానీరోజు చేసిన కార్యక్రమాల్ని నెమరేసుకున్నాడు.

అతని మనస్సు అలిసిపోయింది.

జేబులోంచి విక్రం యిచ్చిన శ్రీహర్ష డైరీ పేజీలు తీశాడు.

"నా హృదయాన్ని పోగొట్టుకున్నాను.
నా ఆత్మను కోల్పోయాను.
హృదయం, ఆత్మ లేని జీవచ్ఛవాన్ని నేను.
నా ఊపిరనే కుంచెతో, రక్తాన్ని రంగులుగా మార్చి—
నిన్ను సృష్టించుకుంటే—
ఏ కిరాతకుడు నిన్ను నాకు దూరం చేశాడు నేస్తం?
ఏ రాక్షసుడు నా ఊపిరే నాకు భారం చేశాడు?
ఇకనుంచీ—
ఈరోజు నాలోని చిత్రకారుడు చచ్చిపోయాడు."

'ఊహా ఊర్వశి' పెయింటింగ్ పోగొట్టుకున్న రోజు రాసిన మాటలివి.

ఆలోచిస్తూ ఆ కాయితాన్ని చూసిన అతని కళ్ళు ఓ చోట పోయాయి.

మార్చి నాలుగు, సోమవారం—

అప్పుడు గుర్తొచ్చిందతనికి—

ఆరోజు సోమవారం అనీ, గౌతమ్ చెప్పినట్టుగా తాను కొ రెండువందల టన్నుల స్టాకునీ అమ్మడానికి ఈరోజే ఆఖరిరోజనీ.

కొన్ని టన్నుల బరువు తలమీద పడ్డట్టు అదిరిపడ్డాడు.

"సోమవారం మార్జిన్! మర్చిపోకు గురూ!"

"ఈ ఛాన్స్‌తో నీ జాతకమే మారిపోతుంది."

గాడ్! ఇప్పుడెలా? సోమవారం మార్జిన్ సంగతి తనకి గు పిచ్చివాడిలా అయిపోయి టాక్సీకి వందరూపాయలిచ్చి చిల్లర కోకుండా ఎయిర్‌పోర్ట్‌లోకి పరుగెత్తాడు.

కంగారుగా ఫోన్ దగ్గరకెళ్ళి హైదరాబాద్ తన ఆఫీస్ నంబ డయల్ చేస్తుంటే అతని చేతులు వణికాయి.

వాచీ చూసుకున్నాడు.

ఎనిమిది కావస్తోంది.



అతనిలో కంగారు, భయం, ఉద్రిక్తత అన్నీ ఒక్కసారే పెల్లుబికి క్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

అవతల ఫోన్ రింగవుతోంది.

ఎవరూ రిసీవ్ చేసుకోవడం లేదు.

పిచ్చిగా, వెర్రిగా అరిచాడు.

"హలో...హలో...హలో..."

ఫోన్ పెట్టేసి ధారలు కారుతున్న చెమటను పట్టించుకోకుండా లోచిస్తున్నాడు.

మైగాడ్!

ఈరోజు తాను ఆ స్టాక్‌ని అమ్మకపోతే...

నష్టాన్ని లెక్కవేశాడు.

అతని కాళ్ళూ చేతులూ చల్లబడ్డాయి.

రేపు డైరెక్టర్స్‌కి ఏమని చెప్పగలడు? అసలు వాళ్ళకి తన ముఖం లా...ఎలా చూపించాలి?

లక్షల్లో జరగబోతున్న నష్టాన్ని ఆపడానికి అతను శతవిధాలా లోచించాడు.

ఆఫీస్‌లో స్టాఫెవరూ లేరు.

ఏం చేయాలి?

మెరుపులా వచ్చిందతనికా ఆలోచన.

ఇంటికి డయల్ చేశాడు.

ఫోన్ రింగవుతోంది.

ఎవరూ ఎత్తడంలేదు.

అతనికో కోపం తారాస్థాయికి చేరుతుంది.

'ఎక్కడ చచ్చారు వీళ్ళంతా?' ఫోన్ పెట్టేసి రెండుక్షణాలు ఆలోచాడు.

మిత్రా ఇంటికి డయల్ చేశాడు.

నో టోన్...

మళ్ళీ చేశాడు.

ఫోన్ రింగవడంలేదు.
ప్రమోద్‌కుమార్‌కి చేశాడు.
నో రెస్పాన్స్...
మళ్ళీ చేశాడు.
నో టోన్...
ఏమైంది వీళ్ళకు?
హైదరాబాద్‌మీద ఎవరయినా బాంబు వేశారా?

క్షణాలు గడుస్తున్నకొద్దీ అతనిలో టెన్షన్ పెరిగిపోతోంది. జరగ బోతున్న నష్టాన్ని ఆపడానికి ఏం చేయాలో అర్థంకావడం లేదతనికి.

ఒక్కరు...

కనీసం ఒక్కరు కలిస్తేచాలు ఫోన్‌లో. రెండుక్షణాలు మాట్లాడితే చాలు-కొన్ని లక్షల లాభం.

ఈ కొన్ని క్షణాలూ తన జీవిత గమనాన్నే మార్చేస్తాయి.
అవును. తనను బికారిని చేసి రోడ్డుమీద నిలబెడతాయి.
'భగవంతుడా!'
బాధగా తల విదిలించాడతను.

అయినా తనెంత మూర్ఖంగా ప్రవర్తించాడు! రోజంతా పోయి ఆఖరిక్షణాల్లో ఆపాలని ప్రయత్నిస్తున్నాడు.

సెక్యూరిటీ చెక్‌కోసం ఎనౌన్స్‌మెంట్ వినిపించింది.

అంతులేని నిరాశతో అటుగా వెళ్ళబోతున్న అతనికి తట్టిందా ఆలోచన.

చివాలున వెనక్కితిరిగి ఫోనందుకుని—
తన భవిష్యత్తు—
తన జీవితం—

ఆధారపడిన ఆ నంబర్‌ను భరించలేని టెన్షన్‌తో డయల్ చేశాడు.

ఆతృతగా ఫోన్ చెవిదగ్గర పెట్టుకున్నాడు.
అవతల ఫోన్ రింగవుతోంది.



క్షణాలు గడుస్తున్నాయి.
సామంత్ వింటున్నాడు.
ఫోన్ రింగవుతోంది.

సామంత్ సర్వేంద్రియాలూ ఆ శబ్దాన్ని అత్యంత ఆతృతతో వింటున్నాడు.

ఒకటి...రెండు...మూడు...
క్షణాలు గడుస్తున్నాయి.
ఎవరూ ఫోన్ ఎత్తడంలేదు.
అతని ఆశలసౌధాలు కుప్పకూలిపోతుండగా—
భవిష్యత్ పథకాలు నేలకుట్టం కాబోతుండగా—
జీవచ్ఛవంలా ఫోన్ పెట్టేస్తున్నప్పుడు—
సరిగ్గా అప్పుడు వినిపించిందతనికి.
"హలో..."

ఉవ్వెత్తున లేచిన ఉత్సాహంతో కంగారుగా అన్నాడు సామంత్.
"హలో చిమన్‌లాల్...నేను సామంత్‌ను..."
"చిమన్‌లాల్?"
"యస్...చిమన్‌లాల్. అయాం సామంత్ ఫ్రం బాంబే."
"సారీ...రాంగ్‌నెంబర్" ఫోన్ క్లిక్‌మంది.
విసురుగా ఫోన్‌ను నేలకేసి కొట్టాలన్నంత కోపం వచ్చిందతనికి.
మరోసారి సెక్యూరిటీ చెక్ ఎనౌన్స్‌మెంట్ వినిపించింది.
ఆఖరి అవకాశంకోసం మళ్ళీ డయల్‌చేశాడతను.
ఫోన్ రింగవుతోంది.

చెమటతో అతనిషర్టు తడిసిపోయింది. ముఖం ఉద్రేకంతో ఎర్రగా కందిపోయింది. నుదుటిమీద పడిన వెంట్రుకల కొసలనుంచి బొట్టు బొట్టుగా కారుతున్న చెమట అతని టెన్షన్‌ను, యాంక్సైటీని స్పష్టంగా తెలియజేస్తోంది.

"హలో"

"హలో చిమన్‌లాల్. నేను...సామంత్‌ను" ఫోన్ గట్టిగాపట్టుకుని అన్నాడు.

"చిమన్‌లాల్ లేరు" ఓ స్త్రీ కంఠం వినిపిస్తోంది.

"అలాగా. చూడండిమేడం నా పేరు సామంత్. బొంబాయి నుంచి మాట్లాడుతున్నాను. చిమన్‌భాయ్ రాగానే...నేనుకొన్న రెండొం దల టన్నుల యల్.డి. గ్రాన్యూల్స్..." అంటున్న అతనిమాటలు పూర్తికాకుండానే—

"మాఫ్ కర్‌నా భాయ్‌సాబ్...సాబ్ కల్ ఆతే ఫిర్ ఫోన్‌కరో.." అని ఫోన్ పెట్టేసిన శబ్దం. ఆ తర్వాత అంతా నిశ్శబ్దం.

నెమ్మదిగా ఫోన్‌పెట్టి సెక్యూరిటీ చెక్‌వేపు నడిచాడతను.

సమాధిలోంచి లేచి నడుస్తున్న శవంలా వున్నాడతను.

అయిదునిముషాలు తర్వాత—

విమానం కిటికీదగ్గర తన సీట్లో కూర్చుని బయటకు చూస్తున్నాడతను.

చీకటి...కటిక చీకటి.

కింద మిణుగురు పురుగుల్లా దీపాలు.

తన జీవితంకూడా అంధకారమయిపోయింది. ఇక భవిష్యత్తు అంటూ తనకేమీ లేదు. ఎయిర్‌హోస్టెస్ అందించిన కూల్‌డ్రింక్‌ను వద్దన్నట్టుగా చెయ్యూపి సిగరెట్‌తీసి వెలిగించాడు.

అ...మూ...ల్య...

అవును...ఆమే. కేవలం ఆమె కారణంగానే తను జీవితంలోఇంత దారుణంగా దెబ్బతిన్నాడు. లేదు వంచింపబడ్డాడు. ఆమె ఆలోచనల్లోపడి ఆమె చేసిన మోసానికి ప్రతిగా తను చేయబోయే కార్యక్రమాల్లో మునిగి పోయి ఇంతటి నష్టానికి గురికాబోతున్నాడు.

దేవకన్య అనీ తనపాలిటి అదృష్టదేవత అనీ భ్రమపడ్డాడు.

తిరిగి కోలుకోలేనివిధంగా దెబ్బతిన్నాడు తను.

సీట్లో వెనక్కువాలి చీకట్లోకి చూస్తున్న అతనికి—

బిజినెస్ డెవలప్‌మెంట్‌కోసం తాను చేసిన కృషి, పడ్డ కష్టం,



తిన్న ఎదురుదెబ్బలు, అనుభవించిన టెన్షన్...పకడ్బందీగా ప్లాన్‌చేసు కున్న మనసూరీరాలను, ప్రశాంతతను పణంగాపెట్టి జీవితంలో ఒక్కోమెట్టు అధిరోహిస్తూ సక్సెస్ అంచుల్ని అందుకోబోతున్న తరుణంలో ఇలా— అరచేతుల్లో నీళ్ళు తిరిగాయ్!

ఎంతటి తపస్సు—ఎన్ని సంవత్సరాల కఠోర దీక్ష—

ప్రతి రక్తపు బిందువునూ చెమటగా మార్చి ఎంతోమనోహరంగా నిర్మించుకున్న ఆశాసౌధం.

ఒక ఆడదాని మూలంగా క్షణాల్లో కుప్పకూలి సర్వనాశనం అయి పోయింది.

"ప్లాస్టిక్ ఇండస్ట్రీ టైకూన్ సామంత్!" విషాదంగా నవ్వుకు న్నాడు.

రేపొద్దటికి తన బతుకు ఏమవుతుందో తెలీదు.

గుండెను గట్టిగా ఎవరో పిండినట్టనిపించింది.

నిర్వేదంగా కళ్ళు మూసుకున్నాడు.

కళ్ళలో నీరు రెప్పలు రెండూ కలిసేసరికి కన్నీరుగాఅతనిచెంపల మీద జారాయ్!

ఇంటిముందు నిలబడి కాలింగ్‌బెల్ నొక్కి — టైం చూసుకు న్నాడు.

"పదకొండూపది"

పనిమనిషి తలుపు తీసింది. అతను లోపలికొచ్చాడు.

హాల్లో అమూల్య, చక్రవర్తి, దీపిక ముగ్గురూ కూర్చుని మాట్లాడు కుంటున్నారు.

కంగారుగా లేచి భర్తను చూసింది అమూల్య. సరిగ్గా అతనూ అప్పుడే చూశాడామెను.

ఒకేఒక్కక్షణం ఇద్దరిచూపులూ కలుసుకున్నాయ్!

ఒక్క క్షణంలో—ఒక్క చూపులో—

మనిషి అంతటి ద్వేషాన్ని, అసహ్యాన్ని వెళ్ళగక్కగలడని అప్పుడే తెలుసుకుంది అమూల్య. భరించలేక ముఖం తిప్పేసుకుంది.

"ఏరా ఇప్పుడేనా రావడం?" అన్న తండ్రి ప్రశ్నకు "ఆ—" అని ముక్తసరిగా సమాధానమిచ్చి తన గదిలోకి వెళ్ళి ఫైనాన్స్ మేనేజర్ మిత్రాకు ఫోన్‌చేసాడు.

ఎవరూ ఫోన్ లిఫ్ట్‌చేయడంలేదు.

ప్రమోద్‌కుమార్‌కు ఫోన్‌చేశాడు.

పనిమనిషి అందుకుని వాళ్ళ బంధువు లెవరికో సీరియస్‌గా వుందని టెలిగ్రాం వస్తే పొద్దునే అందరూ కలిసి బెంగుళూర్ వెళ్ళారని చెప్పింది.

విసిరి నేలకేసి కొట్టాడు ఫోన్‌ను.

సరిగ్గా అప్పుడే గుమ్మంలో గాజుల చప్పుడయింది.

అమూల్య గుమ్మంలో నిలబడి అతన్నే చూస్తోంది భయం భయంగా.

వెంటనే వెళ్ళి ఆమె గొంతు పిసికి చంపెయ్యాలన్నంత కసి వుందతనికి.

"ఉదయంనుంచి మీ కోసం చాలామంది ఫోన్‌చేశారు. ఏదో గొడవ జరిగినట్టుంది" అందామె తలదించుకుని.

అతను మాట్లాడలేదు.

అలసటగా సోఫాలో వెనక్కివాలి కళ్ళుమూసుకున్నాడు.

రేగిపోయిన జుట్టూ—వారంరోజులు లంఖణాలు చేసినట్టు ముఖం.

బరువుగా ఊపిరి పీలుస్తున్న భర్తను చూసిందామె. హృదయం జాలితో ద్రవించింది. అలసిపోయిన అతన్ని తన గుండెలకు హత్తుకుని సేదదీర్చాలనిపించింది.

ఎందుకు? ఎందుకు? ఎందుకంత అప్‌సెట్ అయిపోతున్నట్టు?

నెమ్మదిగా అడుగులు వేస్తూ అతని దగ్గరికొచ్చిందామె.

అతను నెమ్మదిగా కళ్ళు తెరిచాడు.

ఎర్రగా, నిప్పుకణికల్లా మెరుస్తున్న ఆ కళ్ళను చూసి భయంగా అడిగింది. "ఎందుకలా వున్నారు? అసలేమైంది?"



పళ్ళు బిగించి ఆమెనే తీవ్రంగా చూస్తూ నెమ్మదిగా ప్రతి అక్షరం ఒత్తి పలుకుతూ అన్నాడతను. "గెట్ అవుట్."

* * * *

మోగుతున్న ఫోన్ శబ్దానికి—

బద్ధకంగా కళ్ళు తెరిచి విసుగ్గా వాల్‌క్లాక్ వేపు చూశాడు.

"అరున్నర"— అంటే తాను గంటసేపు పడుకున్నాడన్న మాట—

అసహనంగా లేచి ఫోనందుకుని "హలో" అన్నాడు.

"ఈజిట్ మిస్టర్ సామంత్?"

"యస్ స్పీకింగ్."

"మిస్టర్ సామంత్. కేశవ్‌నాథ్ గుప్తా హియర్."

అతని మత్తు, విసుగు ఒక్కసారి వదలిపోయాయ్.

కేశవ్‌నాథ్ గుప్తా అంటే తను కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్.

"యస్ మిస్టర్ గుప్తా..." అన్నాడు గొంతు తడారిపోతుండగా.

"వాటీజ్ రాంగ్ విత్ యూ మిస్టర్ సామంత్. మీరు చేసిన పనేవిటి?"

"వాట్ హేపెన్డ్ మిస్టర్ గుప్తా" హీనస్వరంతో అడిగాడతను.

"సామంత్. మరీ చిన్నపిల్లాడిలా మాట్లాడకండి. మీరు చేసిన పొరపాటువల్ల...కాదు, మీ స్వార్థం, నిర్లక్ష్యం మూలంగా మూడు రోజుల్లో ముప్పై లక్షలు నష్టపోయాం. ముప్పైలక్షలు మిస్టర్ సామంత్. థ...ర్టీ...లా...క్స్" అతని వెన్నులో చలి మొదలయింది.

"అయినా అసలు ఏ ధైర్యంతో ఇంత డ్రాస్టిక్ స్టెప్ తీసుకున్నారు? బోర్డ్ మీటింగ్ పెట్టే టైం లేకపోయుండొచ్చు. కనీసం నాతోనైనా ఒక్కమాట చెప్పాల్సిన బాధ్యత ఫీలవలేదా సామంత్? యూనో ఇటీజ్ టూ మచ్. ఇట్స్ క్రైమ్ లైక్ ఎనీథింగ్" ఆవేశంగా అరుస్తున్నాడు గుప్తా.

"అయాం సారీ మిస్టర్ గుప్తా. అసలేం జరిగిందంటే."

"నో మిస్టర్ సామంత్. యిప్పుడు మీరేం చెప్పినా నేను వినను.

ఒక్కమాటలో చెప్పాలంటే నేను మీకా అవకాశం ఇవ్వను. ఏనీవే... ఈ రోజు పదిగంటలకే... అంటే మరో మూడు గంటల్లో... మన కంపెనీ బోర్డ్ మీటింగ్ వుంది. మీరు చెప్పదల్చుకున్న కథలన్నీ అక్కడికొచ్చి చెప్పండి. ఓ.కే."

"బోర్డు మీటింగా? నేను లేకుండా... అసలు మీటింగ్‌కి నోటీస్ ఎవరిచ్చారు?"

"చూడండి సామంత్. మీరు లేకపోయినా జరగాల్సినవన్నీ జరిగిపోయాయి. మేనేజింగ్ డైరెక్టర్ బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తే మిగిలిన డైరెక్టర్స్ ఇరవై నాలుగ్గంటల్లో ఎక్స్‌ట్రా ఆర్డినరీ బోర్డు మీటింగ్‌ఏర్పాటు చేసుకోవచ్చు అనే విషయం మీకు తెలీదా?"

"ఐ...సీ..." సాలోచనగా అన్నాడు సామంత్.

"ఇప్పుడేం చూస్తారుగానీ బోర్డు మీటింగ్‌కు రండి. అక్కడ అందరం కలిసే చూసుకుందాం. గుడ్‌బై మిస్టర్ సామంత్."

ఫోన్ కట్ అయింది.

ముప్పై లక్షలు.

తను చేసిన చిన్న పొరపాటు ఖరీదు. నో. అమూల్య చేసిన మోసానికి తను చెల్లించాల్సిన మూల్యం ముప్పై లక్షలు.

అతని మెదడు మొద్దుబారింది. ఆలోచనా శక్తినీ, వివేచనా జ్ఞానాన్నీ కోల్పోయాడతను.

"ఒరేయ్ సామంత్."

తలెత్తి చూశాడు. తండ్రి చక్రవర్తి. ఏవిటన్నట్టు చూశాడు తండ్రి వేపు.

"రాత్రే ఈ విషయం నీతో చెప్పమని అమ్మాయికి చెప్పాను. నువ్వేదో గొడవలో వున్నావని చెప్పలేదట." ఎదురుగా సోఫాలో కూర్చుంటూ అన్నాడు చక్రవర్తి.

"ఏమిటది?" చిరాగ్గా అడిగాడు.

"అదేరా! మన దీపిక పెళ్ళి విషయం."



"సర్లే చూద్దాం! అయినా యిప్పుడు తొందరేమొచ్చింది?" చిరాగ్గా లేచి అన్నాడు.

"నీకంత శ్రమ అక్కర్లేదు. నీకంత తీరిక లేదని కూడా నాకు తెలుసురా" సోఫాలోంచి లేస్తూ అన్నాడు చక్రవర్తి.

"ఏవిటి నాన్నా నువ్వనేది? తిన్నగా చెప్పరాదూ..." విసుగ్గా కసిరాడు.

చిన్నగా నవ్వాడు చక్రవర్తి.

"ఏమీ లేదు బాబూ. దీపిక పెళ్ళి నిశ్చయించాము. పుత్రాడు పేరు 'సతీష్‌చంద్ర'."

"ఐ...సీ..." ఏదో ఫైల్ తిరగేస్తూ అన్నాడు.

"ఈ రోజే పెళ్ళి" కొడుకునే గమనిస్తూ అన్నాడు చక్రవర్తి.

"అలాగా" ఫైల్లోని ఓ కవర్ మీద ఏదో రాస్తూ అన్నాడు.

"అవును. ఈ రోజే పన్నెండు గంటలకు. అశోక్‌నగర్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లోనే పెళ్ళి. కుదుర్తుంటే వచ్చి నాలుగక్షింతలు వేసిపో."

"ఊ... అలాగే..." ఫైల్లో పేజీలు తిరగేస్తూ అన్నాడు.

రెండు నిమిషాలు కొడుకువేపు చూసి ఆ గదిలోంచి బయటికి నడిచాడు చక్రవర్తి.

* * * *

పదిగంటలు కావడానికి మరో రెండు నిమిషాల టైం వుండనగా—

మయూర్, కుషాల్ కాంప్లెక్స్ ముందుకారు దిగి లిఫ్టువేపు నడిచాడు సామంత్—

తను చేసింది తప్పే కావచ్చు— కానీ ఆ విషయంమీద ఎక్స్‌ట్రార్డినరీ బోర్డ్ మీటింగ్ పెడుతున్నారంటే అర్థం? మిగిలిన డైరెక్టర్స్ అంతా ఏదో మాస్టర్ ప్లాన్ వేశారన్న మాట. ఈ మీటింగ్‌ని ఎలా ఎదుర్కోవాలి? ఈ సమస్యను ఎలా ఛేదించాలి? ఆలోచిస్తూ లిఫ్ట్ దిగాడు.

"ప్లాస్టిక్ పాకేజింగ్ ఇండస్ట్రీ లిమిటెడ్" బోర్డువేపు ఓసారి చూసి లోపలికి ప్రవేశించాడు. ఒక్కసారి ఆఫీసంతా కలయజూశాడు.

తను ఎంతో కష్టపడి నిర్మించుకున్న సామ్రాజ్యం. తనచేతుల్లోంచి జారిపోతోందా? నో. అలా జరగడానికి వీల్లేదు. వున్న ఏడుగురు డైరెక్టర్స్‌లో తను కాక మరో ముగ్గురు డైరెక్టర్స్ తనవాళ్ళే. ఏ విషయంలో నయినా వాళ్ళు తనని తప్పకుండా సపోర్ట్ చేస్తారు.

అసలా విషయం చెప్పాలనే తను అరగంట క్రితం అరుణా శర్మకూ, రంగరావుకూ ఫోన్ చేశాడు కానీ వాళ్ళు దొరకలేదు.

అయితే— కేశవ్‌నాథ్ గుప్తా మాటల్ని బట్టి చూస్తే జరగబోయే మీటింగ్‌లో తనకేం "వాయిస్" వుండేలా కనబడ్డంలేదు, ఏది ఏమయినా వాళ్ళని ఎదుర్కోక తప్పదు అనుకుంటూ బోర్డు రూంలోకడుగు పెట్టాడు సామంత్.

అప్పటికే మీటింగ్ ప్రారంభమైంది.

ఛైర్మన్ సీట్లో కూర్చుని వున్నాడు గుప్తా.

మిసెస్ శర్మ వేసిన ఏదో జోక్‌కి విరగబడి నవ్వుతున్నారంతా.

ఎవరూ తన వునికిని గమనించినట్టే లేరు.

సర్వస్వం కోల్పోయి తన రాజ్యంలోనే బికారిలా అడుగుపెట్టిన మహారాజులా వున్నాడతను.

"వెల్‌కం మిస్టర్ సామంత్. వెల్‌కం" అంటూ కుర్చీ చూపించిన గుప్తా వేపు తీవ్రంగా చూశాడు సామంత్.

ఛైర్మన్ సీట్లో మొట్టమొదటిసారిగా కూర్చున్న ఆనందం అతని మాటల్లో స్పష్టంగా ధ్వనించింది.

"హలో. సామంత్. ఏవిటలా వున్నారు. ఆరోగ్యం బాగాలేదా?" అడిగింది అరుణాశర్మ, మిగిలిన డైరెక్టర్స్ కూడా విష్ చేశారు. వాళ్ళ పలకరింపులో ధ్వనించిన భావం సామంత్‌ని విచలితుణ్ణి చేసింది.

అంటే... అందరూ కలిసి పథకం ప్రకారమే ఈ "అసాధారణ సమావేశం" అనే నాటకానికి తెర ఎత్తారన్నమాట. కేశవ్‌నాథ్ గుప్తా... సూత్రధారి.

"అవును, గుప్తాగారూ...ఎం. డి.గారు ఊళ్ళో లేనప్పుడు ఆయన



అనుమతి లేకుండా, ఆయనకు కనీసం తెలీకుండా ఈ సమావేశం ఏర్పాటుచేయటం చట్టవిరుద్ధం కాదంటారా?" అడిగాడు రంగారావు.

"యెస్ మిస్టర్ రంగారావ్! సామంతగారిపట్ల మీ అభిమానానికి సంతోషం. మాక్కూడా ఆయనంటే అమితమైన ప్రేమ, అపారమైన గౌరవం ఉన్నాయ్. కానీ ఇది పార్ట్‌నర్‌షిప్ బిజినెస్ కాదనే విషయం మీ అందరికీ తెలుసు. పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ అన్నాక మనందరితోపాటు మనకు లక్షలు, కోట్లు అప్పులిస్తున్న ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ తరఫున పనిచేసే డైరెక్టర్స్ కూడా ఉంటారు.

సో...వాళ్ళకి మన మేనేజింగ్ డైరెక్టర్‌గారి ప్రవర్తన గురించి ఏదో అనుమానమొచ్చి వెంటనే అత్యవసర సమావేశం పెట్టమన్నారు. ఆయన లేకుండా కుదరదు అన్నాను. మొత్తం కంపెనీస్ యాక్టుని చీల్చి చెండాడి 167 సెక్షన్ కింద ఎక్స్‌ట్రార్డినరీ మీటింగ్‌కి చట్టం ఒప్పుకుంటుంది, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా మీటింగ్‌కి నోటీస్ యిమ్మన్నారు. ఇవ్వకపోతే సామంత్‌గారిమీద వాళ్ళ అనుమానం మరీ బలపడుతుందని..." అంటున్న గుప్తా మాటల్ని కట్ చేసింది మిసెస్ అరుణాశర్మ.

"అని మీరు ఈ మీటింగ్ అరేంజ్ చేశారు. ఓ. కే. మిస్టర్ గుప్తా! ఎం. డి.గారు లేకుండా మీటింగ్ పెట్టమని వాళ్ళు బలవంతం చేస్తే మీరు ఒప్పుకున్నారు. బాగానే వుంది. రేపు 297, 299 సెక్షన్‌ల ప్రకారం ఎం. డి.గారు తను చేస్తున్న ప్రతి పనినీ, తీసుకుంటున్న ప్రతి నిర్ణయాన్నీ మిగతా డైరెక్టర్స్‌తో చెప్పడంలేదు కనుక కంపెనీస్ యాక్టు 284 కింద మన మేనేజింగ్ డైరెక్టర్ సామంత్‌గారిని తీసెయ్యాలి అని కోరుకోండి వాళ్ళు. మీరు దానికి ఒప్పుకుంటారా?"

శర్మ సారథ్యంలా వున్న మిసెస్ శర్మ ఆర్గ్యుమెంట్స్‌కి నవ్వుకున్నాడు సామంత్.

"అదికాదు మిసెస్ శర్మా! నాది డెలికేట్ పరిస్థితి. సామంత్‌గారు మనలో ఎవ్వరికీ తెలీకుండా నాలుగురోజుల క్రితం ఎనభైలక్షల విలువ చేసే ఎల్. డి. పాలిథిన్ గ్రాన్యూల్స్ సరదాపడి కొన్నారు. అందులో ముప్ఫైలక్షలు మన బ్యాంక్ బాలెన్స్. మరో నలభై లక్షలు సెంట్రల్‌బ్యాంక్

మన కంపెనీ అభివృద్ధి కోసం శాంక్షన్ చేసిన అప్పు. ఇది కాక ముప్పైలక్షలు మన కంపెనీ ఫైనాన్సర్స్ దగ్గర్నుంచీ కంపెనీ తీసుకున్నారు.

గ్రాన్యూల్స్ రేటు పెరిగితే ఆ కొన్న స్టాకంతా అ అమ్మితే మరింత లాభంవస్తే ఆ లాభాల్ని మనందరికీ...ఐ మీన్ క అభివృద్ధికి ఖర్చుపెడదామనే ఆయన అనుకుని వుండొచ్చు. ఇదంతా ఆయన మనకు చెప్పకుండా చెయ్యాలనుకున్న సహాయం.

అంతవరకూ బాగానేవుంది. అయితే యివాళ ఆ గ్రాన్యూ రేటు యాభై లక్షలకు మించదు. అంటే ఆయన సరదా ఖరీదు లక్షలు...యస్ మై ఫ్రెండ్స్! ముప్పై లక్షలు. ఈ ముప్పైలక్షలూ లోగా మనం కట్టకపోతే ఫైనాన్సర్స్ కోర్టునుంచి ఎటాచ్మెంట్ రావచ్చు. ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కి చెందిన డైరెక్టర్స్ మన క నీని మూయించెయ్యొచ్చు. అంతేకాదు. మన ఎం. డి.గారిమీద క్రిమి కేస్ పెట్టి అరెస్ట్ చేయించి జైల్లో..." అంటున్న గుప్తా మాట "స్టాపిట్" అన్న సామంత్ అరుపు కట్ చేసింది.

సామంత్ అరుపుకి ఆ హాల్ ప్రతిధ్వనించింది.

జరుగుతున్నదేమిటో అర్థమైంది. జరగబోయేదేమిటో స్పష్టంగానే వుంది. ఓ నిర్ణయాని కొచ్చినవాడిలా లేచి మైక్ అం కున్నాడు.

"డియర్ ఫ్రెండ్స్! మీరందరూ నామీద ఎంతో ప్రేమతో, మానంతో ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి ఎలా కృతజ్ఞతలు చె కోవాలో అర్థంకావడంలేదు.

గుప్తాగారు చెప్పిన ముప్పైలక్షల నష్టాన్ని భర్తీ చెయ్యా నేనో నిర్ణయానికి వచ్చాను" అంటూ ఆగాడు.

డైరెక్టర్స్ అంతా 'ఎలర్ట్' అయ్యారు. ఛైర్మన్ కుర్చీలో ముందుకు వంగాడు కేశవ్‌నాథ్‌గుప్తా. బోర్డ్ హాలంతా నిశ్శబ్దం.

"ఈ కంపెనీలో నాకున్న ఇరవైలక్షల షేర్ హోల్డింగ్సూ రేటుకు గుప్తాకు అమ్మేస్తున్నాను."



"వాట్ మిస్టర్ సామంత్! మీ షేర్లు కొనుక్కోవడం..."

"మొహమాటపడకండి గుప్తా! మీకు ఈ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ కావాలనే కోరిక వుందని ఒక్కమాట చెప్పివుంటే ఆనందంగా ఆ కోరిక తీర్చేవాణ్ని. దానికి యింత నాటకం అనవసరం. ఓ. కే. ఇదంతా అప్రస్తుతం. ఆ ఇరవైలక్షలూ ఫైనాన్సర్స్‌కు కట్టేయండి. సాయంత్రంలోగా మిగిలిన పదిలక్షలూ అరేంజ్ చేస్తాను. ఈ క్షణం నుంచి ఈ కంపెనీకి, నాకు ఏ విధమైన సంబంధ బాంధవ్యాలూ లేవు" అంటూ కాయితం తీసుకుని తన రాజీనామా లెటర్ రాయసాగాడు సామంత్.

గుప్తా మెదడు కంప్యూటర్లా పనిచేస్తోంది.

నిజానికి సామంత్ షేర్లు డైరెక్టుగా తను కొనుక్కోవడం బావుండు కానీ ఇరవైరెండు లక్షల విలువచేసే షేర్లు ఇరవై లక్షలకే యిస్తానంటున్నాడు.

పైగా అతను ఆ షేర్లు వేరేవాళ్ళకు అమ్మితే —మళ్ళీ తను వాళ్ళనుంచి కొనుక్కోవడం కష్టం అవుతుంది. అందుకే అతను ఎంత నిష్ఠూరంగా మాట్లాడినా రెండునిమిషాలు కళ్ళు మూసుకుంటే సరిపోతుంది అనుకుని షేర్స్ ట్రాన్స్‌ఫర్ ఫారాలు సామంత్ ముందు పెట్టాడు గుప్తా.

ఒక్కక్షణం గుప్తావేపు చూసి ఆ ఫారాలమీద సంతకాలు పెట్టి, బోర్డ్ రూంలోంచి బయటపడ్డాడు సామంత్.

* * * *

ఎనభయ్ కిలోమీటర్ల వేగంతో గమ్యం లేకుండా దూసుకుపోతోంది సామంత్ కారు.

కష్టపడి నిర్మించుకున్న తన సామ్రాజ్యం ఈరోజు పునాదులతో సహా పెకలించబడింది. నిన్నటివరకూ యువరాజులా బతికిన తను ఈరోజు రోడ్డునపడ్డాడు.

అతనికి కసిగా వుంది. బాధగా వుంది. చెప్పలేనంత ఉద్రేకంగా వుంది.

అమూల్య... అమూల్య... అమూల్య...

తన పతనానికి మూలకారణం 'ఆమె'.

డెట్రాయిట్‌లో రిచర్డ్స్ ఇంట్లో ఆమె నగ్నచిత్రం చూసిన తన పతనానికి బీజం పడింది.

అవును. అసలప్పట్నుంచే తను తనగురించిగానీ, బిజినెస్ గురించి గానీ పట్టించుకోలేదు. ఆ నిర్లక్ష్యానికి ఈనాడు మూల్యం చెల్లించా వచ్చింది తను.

అమూల్యమైన తన జీవితానికి మూల్యం చెల్లింపజేసి అమూల్య. మనిషి తాను చేసిన తప్పును అంతరాత్మ సాక్షిగా ఒ కుంటే మనిషవుతాడు. కానీ ఆ తప్పుకు ఎవరో కారణభూతులుగా ఆ వ్యక్తిమీద ద్వేషం పెంచుకుంటే రాక్షసుడవుతాడు.

తన 'ఇగో'ని తృప్తిపర్చుకోవడానికి మనిషి చేసే మొదటి ప్ర త్నం తన తప్పుకి కారణంగా మరో వ్యక్తిని వెదుక్కోవడం.

అతనిమీద అతనికి విపరీతమైన సానుభూతి ఏర్పడింది.

'సెల్ఫ్ పిటీ'-మనిషి నిర్వీర్యుడై, అసమర్థుడిగా మారడా మొదటి మెట్టు అదే.

సామంత్ యిప్పుడు ఆ మెట్లెక్కి తన 'ఇగో'ని తృప్తిపర్చు అమూల్య, శ్రీహర్షల్ని 'టార్గెట్'గా పెట్టుకుని తిరోగమనంలో పురోగ నాన్ని సాధించడానికి శ్రమిస్తున్నాడు.

కారుతోపాటు అతని ఆలోచనలూ ఒక్కసారిగా ఆగిపోయాయి.

ఎదురుగావున్న టెలిఫోన్ బూత్‌లోకెళ్ళి ఓ నంబర్ డయల్ చేశాడు.

"హలో!" అన్నాడు అవతల్నుంచి బద్రీచంద్ అగర్వాల్.

"హల్లో సేట్‌జీ! నేను...సామంత్‌ను."

"నమస్తే సామంత్ భయ్యా! ఏమిటి విశేషాలు?"

"నా ఇల్లు అమ్మదామనుకుంటున్నాను. ఎంతకు కొంటావ్?"

"క్యాహువా సామంత్‌రాజా?" ఆశ్చర్యంగా అన్నాడు బద్రీచంద్.



"అవన్నీ తర్వాత చెప్తాన్లేగానీ, నీ రేటు చెప్పు. గంటలో మొత్తం క్యాష్ కావాలి.

"గంటలో మొత్తం క్యాష్ అంటే—పది మించి కష్టం భయ్యా."

"సేఠ్" తీవ్రంగా వుంది సామంత్ కంఠం.

"ఇదే ఇంటిని రెండేళ్ళక్రితం పదిహేను లక్షల కడిగావు గుర్తుందా?"

"నిజమే సామంత్ భయ్యా అది అప్పటి మాట. ఇప్పుడు ఇళ్ళకు గిరాకీ అంతగాలేదు. పైగా గంటలో క్యాష్ అంటున్నావు"

"పోనీ పన్నెండు చేసుకో."

"లేదు సామంత్. అంత కుదరదు. సరే! నీకోసం, నీ మాటకోసం పదకొండు లక్షలిస్తాను"

ఓ క్షణం ఆలోచించి "సరే! రిజిస్ట్రేషన్ ఎక్కడ?" అడిగాడు సామంత్.

"అశోక్‌నగర్ రిజిస్ట్రార్ ఆఫీసులో. నువ్వు మరోగంటలో అంటే పన్నెండున్నరకల్లా డాక్యుమెంట్లు తీసుకుని ఆఫీసుకొచ్చెయ్! ఠీక్ హై" బద్రీచంద్ కంఠంలో ఆనందం తొణికింది.

"సరే" ఫోన్ పెట్టేశాడు సామంత్.

* * * *

పన్నెండుగంటల ఇరవై నిముషాలు.

రిజిస్ట్రార్ ఆఫీస్ముందు కారుదిగిన సామంత్ ఆఫీస్‌బయట కనిపించిన దృశ్యాన్ని చూసి ఓ క్షణం నిశ్చేష్టుడయ్యాడు.

మెడలో పూలదండలతో దీపిక, సతీష్‌చంద్ర.

వాళ్ళ వెనక అమూల్య, చక్రవర్తి, ఇంకా ఎవరో పదిమంది వరకు వున్నారు.

అతనికప్పుడు గుర్తొచ్చింది. ఈ రోజే దీపిక పెళ్ళనే విషయం.

నెమ్మదిగా అక్కడికెళ్ళాడు.

రెండుచేతులూ జోడించి అన్నాడు సతీష్‌చంద్ర.

"నమస్తే బావగారూ! అఫ్‌కోర్స్ మీ కభ్యంతరం లేకపోతేనే అనుకోండి."

చిన్నగా నవ్వుతూ చేయి అందించాడు సామంత్.
అతనిచేతిని ఆప్యాయంగా నొక్కాడు సతీష్‌చంద్ర.
దీపికవేపు మొహమాటంగా చూస్తూ ఆమెని దగ్గరికి తీసుకున్నాడు.
అప్రయత్నంగా అతనికళ్ళు చెమ్మగిల్లాయి.
"బైదిబై నాన్నా! ఈరోజే నేను బొంబే వెళుతున్నాను. కొత్తబిజినెస్ స్టార్ట్‌చేస్తున్నాను."
అంతా అతనివేపు ఆశ్చర్యంగా చూశారు.
"ఈరోజే మన ఇల్లుకూడా అమ్మేస్తున్నాను"
అందరూ షాక్ అయ్యారు.
ముందుగా తేరుకున్న దీపిక—
"అయితే నువ్వూ, వదినా హైదరాబాద్ వదిలి వెళ్ళిపోతున్నారా అన్నయ్యా!" దిగులుగా అడిగింది దీపిక.
"అవునమ్మా!" అన్నాడు.
సామంత్‌నిచూసి దిగులుగా నవ్వుకుంది అమూల్య.
చక్రవర్తి ముఖంలో గూడుకట్టుకున్న బాధను పట్టించుకోలేదు సామంత్.

అంతలో—
"సామంత్‌భయ్యా!" అన్న బద్రీచంద్ కంఠంవిని—
సతీష్‌చంద్రనూ, దీపికనూ ఓసారి చూసి నవ్వుతూ అన్నాడు సామంత్.
"సో—విష్ యూ హేపీ మేరీడ్ లైఫ్. గుడ్‌బై"

* * * *

"నేను కోరిన కోరికేం చేశావ్?"
భయంగా, ఆశ్చర్యంగా చూసింది అమూల్య.
బొంబే ఫ్లయిట్‌లో కిటికీలోంచి మేఘాల్ని చూస్తూ ఆలోచిస్తున్న అమూల్యకు సామంత్ మాటలు కలలోలా అనిపించాయి.



"ఏమిటది?"
"అదే నా సహకారంతో నువ్వు కష్టపడి నాకో కొడుకుని ఇమ్మన్నానుకదా!"
నవ్వుతూ అంటున్న అతన్ని విభ్రాంతిగా, విచిత్రంగా చూస్తోందామె.
జరుగుతున్నది స్వప్నమో, వాస్తవమో అర్థం కాలేదామెకు.
అమెరికానుంచి వచ్చిన తర్వాత అతను—
అలా నవ్వుతూ ఆత్మీయంగా మాట్లాడ్డం ఇదే ప్రథమం.
ఆనందాశ్చర్యాలతో ఆమెకళ్ళు శ్రావణమేఘాలయ్యాయి.
ఇంతకాలం గూడుకట్టుకున్న స్తబ్దత, గడ్డకట్టిన విషాదం అతని చిరునవ్వుతో, ఆత్మీయతతో కూడిన ఒక్కమాటతో చెదరి చెదరి కరిగి కరిగి ఆమె మానసవీణా తంత్రుల్లో ఏదో తెలీని అనుభూతి మోహన రాగాన్ని మీటుతూ స్రవిస్తున్న కన్నీరు ఆనంద బాష్పాలై—
నిండు గోదారిలాంటి ఆమె మనస్సు వరద గోదారై—
అపోహలు, అపార్థాలు, అంధకారం, ఒంటరితనం, పెసిమిజమ్ అన్నీ దూదిపింజలై తేలిపోతుంటే—
అణువణువూ పులకించిపోతూ రవళిస్తున్న రాగ మాలికలా ఉందామె.
"ఏ...వం...డి..."
సమ్మెట దెబ్బల్ని సైతం కాలిన ఇనుములా భరిస్తూ మగవాడికి అనుకూలమయిన వస్తువుగా తయారయి, పట్టుకుంటే తనచేయి కాలుతుందని నీళ్ళుపోస్తున్న మగవాడి స్వార్థాన్ని సైతం తన అదృష్టంగా భావించే—
ఓ అద్భుతం—
స్త్రీ!
చిన్నగా నవ్వుకున్నాడు సామంత్.
వస్తువు తయారయింది. నీళ్ళుపోయాలి.
"అవును అమూల్యా. నా కోరికను నువ్వు మర్చిపోయినట్టు మర్చిపోవుకదూ."

ఉద్విగ్నతతో అతనిచేయి పట్టుకుందామె.

సులివెచ్చని అతని చేతిస్పర్శ—

ఓహ్—

ఆ చేతిని పట్టుకుని తన జీవన గమనాన్ని ఎన్నివిధాలుగా నిర్దే శించుకోవాలని ఎన్ని కలలు కన్నది తను.

కలలన్నీ కల్లలుగా మారాయని,

ఊహలన్నీ అపోహలుగా మిగిలాయని.

స్వప్నాలన్నీ భరించలేని చేదు వాస్తవాలయ్యాయని,

ఎంత క్షోభ! ఎంత కన్నీరు.

"పిచ్చీ—ఎందుకలా ఆశ్చర్యపోతావ్? ఆనందాన్ని అనుభవించే ముందు ఆ అనుభవాన్ని ఊహించుకునే ఊహకన్నా దుఃఖాన్ని భరించి ఆనందాన్ని అందుకోవడంలో ఎంత థ్రిల్—ఎంత హాయి."

ఆమె చేతిని మెల్లగా అందుకున్నాడతను.

నీళ్ళు పోయడం ప్రారంభమయింది.

"అవును. తనెంత మూర్ఖంగా ఆలోచించింది. ఆ రోజు కాటేజ్‌లో ముందుగా భయపెట్టి ఆ తర్వాత తన ఆత్మీయతను ఎంతగా చెప్తున్నాడు. అతని ఆలోచనా విధానాన్ని గ్రహించలేక తాను ఎంత నరకం అనుభవించింది? ఎంత ఘోరంగా అపార్థం చేసుకుంది?

సామంత్—

సామంత్—

క్షమించు నేస్తం. నీ అంత ఉన్నతంగా, ఉదాత్తంగా నేను ప్రవర్తించలేక పోతున్నాను. నీ విశాల హృదయం ముందు నా సంస్కారం అణువంతగా తేలిపోతోంది. నీ మహోన్నత సంస్కారం ముందు నా హృదయం మూగవోతోంది.

క్షమించు ప్రియతమా!

నీచంగా ఆలోచించి నిన్ను పరమదారుణంగా ఊహించుకున్న నా అల్పత్వాన్ని క్షమించు.

నిజమే!



ఆనందాన్ని అనుభవించేముందు దుఃఖాన్ని భరించి ఆ అనుభవాన్ని అనుభూతించడంలో ఎంత గొప్ప స్పందన! ఎంత థ్రిల్! స్రవిస్తున్న కన్నీటిని తుడుచుకునే ప్రయత్నంకూడా చేయలేదామె.

అతను నవ్వుతూ ఆమె కన్నీటిని తుడిచాడు.

చేజారిపోతున్న పెన్నిధిని——

ఆశగా పట్టుకున్నట్టు అతని చేతిని పట్టుకుందామె.

కళ్ళు మూసుకుని—

ఏదో స్వప్నంలో.

ఆత్మ అంతరాత్మలో ఏకమై, అనుభూతిని అందలమెక్కించి—

స్పందననే వింజామరలతో నెమ్మదిగా విసురుతూ

కలలో జారిన కన్నీటి బిందువు ముత్యమై—

తన నుదుట సింధూరమై—

ఘనీభవించిన ఆనందం, నెమ్మదిగా కదుపుతూ, అమృతపు చినుకలై తనువును స్పర్శిస్తూ, చైతన్యవంతం చేస్తుంటే, అమృతం తాగిన దేవకన్యలా—

పరవశిస్తూ, పలవరిస్తూ అందామె.

"న...న్ను...క్ష...మిం...చు...నే...స్తం..."

నీళ్ళు పోయడం పూర్తయి వస్తువును చేత్తో పట్టుకుని పరీక్షించసాగాడతను.

అతని కళ్ళు తృప్తిగా మెరిశాయి.

అవును.

దీనితో తన లక్ష్యాన్ని చాలా తేలిగ్గా సులువుగా సాధించగలడు.

ఆమె భుజంమీద చేయేసి ఆప్యాయంగా నొక్కాడు.

"వస్తువు" అతని చేతిలో ఒదిగిపోయింది.

ఇవేమీ పట్టనట్టు—

గంటకు ఏడువందల కిలోమీటర్ల వేగంతో

విమానం ఆకాశంలో దూసుకుపోతోంది.

* * * *

రాత్రి ఎనిమిదిన్నర.

బొంబే ఎయిర్‌పోర్ట్‌లో ఫ్లయిట్ దిగుతూ.

"మన కొత్తజీవితం ఈ క్షణంనుంచీ ప్రారంభం!"

అన్నాడు సామంత్ అమూల్యతో.

అతని చేయి గట్టిగా పట్టుకుంది అమూల్య.

ఆ చీకటి, నక్షత్రాలు, నెమ్మదిగా వీస్తున్న గాలి, ఇవన్నీ ఎం మనోహరంగా, మనోజ్ఞంగా అనిపించాయామెకు.

"ఏను నిద్దురవోదునో ఏమో! కరుణ
నెలవు గైకొనకేగగా వలదు– ఇన్ని
నాళ్ళ యెడలేని యెడబాటు నా నిరీక్ష
ణమ్ము బరువులు బరువులై నయన యుగళ–
మయ్యో, దిగలాగు నిద్దుర మరవులకును–"

ప్రియతమా నిను వదలుకోలేను నిదుర కదలిమె–కాటుకై కను
నదం

ప్రియతమా వీడిపోకోయి నీడలేని
నా మమత చిచ్చు కనుకునా నిన్నుబోలి!

కృష్ణశాస్త్రి కవిత గుండెల్లో ఊసులాడుతుంటే, పరవశంగా అతని భుజంమీద తలవాల్చిందామె. ఆమె భుజాలచుట్టూ చేయివేసి నడుస్తున్నాడతను.

"హలో"

పక్కకు తిరిగి చూశాడు సామంత్.

పార్కర్ నవ్వుతూ నిలబడున్నాడు.

"మిమ్మల్ని తీసుకురమ్మని బాస్ పంపించాడు" అమూల్యను చూస్తూ అన్నాడతను.

విక్రం ఆదరణకు ఆశ్చర్యపోయాడు సామంత్. తాను బయల్దేరుతున్నట్టు ఫోన్ చేశాడే గానీ యిలా ఎయిర్‌పోర్టుకు కారు పంపిస్తాడని అతనూహించలేదు.



"బాస్ ఈ రోజు మీకు డిన్నర్ అరేంజ్ చేశాడు. డిన్నర్ అయ్యాక మీరు మీ ఫ్లాట్‌కి వెళ్ళొచ్చు."

డ్రైవ్ చేస్తూ వెనక్కి తిరిగి అన్నాడు పార్కర్.

అతను అమూల్య మీద నుంచి చూపు మరల్చుకోలేక పోతున్నాడు.

"అలాగే" అన్నాడు సామంత్.

అతని కాక్షణంలో విక్రమ్‌ని మించిన స్నేహితుడు, ఆత్మీయుడు ఎవరూ కనిపించలేదు.

అరగంట తర్వాత విశాలమైన ఓ భవనం ముందాగింది కారు.

పార్కర్ దిగి వెనక డోర్ తీసి నిల్చున్నాడు. సామంత్ దిగాడు.

ఆ తర్వాత అమూల్య దిగింది.

ఆమె అందానికి పార్కర్ పిచ్చివాడైపోతున్నాడు.

విశాలమైన తోట.

నియాన్ లైట్లతో వెన్నెల కాస్తున్నట్టుంది. రకరకాల పూల మొక్కలు చెట్లు, అశోక వృక్షాలు, కొబ్బరిచెట్లతో అందంగా ఆకర్షణీయంగా వుంది.

తోట మధ్యలో పాలరాతితోవేసిన దారిమీద నడుచుకుంటూ లోపలికొచ్చారు అమూల్య, సామంత్‌లు.

"సార్ స్నానం చేస్తున్నారు. కూర్చోండి." ఓ నౌకరు వాళ్ళను హాల్లో కూర్చోబెట్టాడు.

విశాలమయిన హాల్లో ఎర్రగా నెత్తురులా వున్న సోఫాల్లో కూర్చున్నారిద్దరూ.

అమూల్య ఆ హాలును గమనించసాగింది. ప్రతి వస్తువు ఖరీదుగా, అందంగా వుంది.

ఆ హాల్లో సోఫాలు, టీపాయ్, కార్పెట్ మొదలైనవన్నీ ఎరుపు రంగులో వుండడంతోపాటు ఆ హాల్లో మూలగా ఓరాతిమీద కూర్చునున్న పులిని చూసి ఉలిక్కిపడిందామె.

ఆమె ఉలికిపాటును గ్రహించిన సామంత్ అటు చూశాడు.

పచ్చగా మెరుస్తున్న కళ్ళతో. ఎర్రటి నోరు తెరిచి తమవైపే భయంకరంగా చూస్తున్న ఆ పులిని చూసి నవ్వి–

"అది బొమ్మే డియర్! భయపడకు" అన్నాడు.

అమూల్య ఆశ్చర్యపోయింది.

ఎందుకో ఆమెకు భయంగా, రెస్ట్‌లెస్‌గా అనిపించింది.

అక్కడ్నుంచి త్వరగా తమింటికి తాము వెళ్ళిపోతే బావుండు అనిపించింది.

సామంత్ ఆ ఇంటినిబట్టి విక్రమ్ లెవెల్ని అంచనా వేస్తున్నాడు.

కేవలం ఓ యాడ్ ఏజన్సీ మీద అంతగా సంపాదించడం అతనికి ఆశ్చర్యమనిపించింది.

"హలో. వెల్‌కం టు బాంబే"

తలెత్తి చూశాడు సామంత్.

స్నఫ్ కలర్ వైట్ సూట్‌లో. హాల్లోంచి పైకి వెళ్ళే మెట్ల చివర నిలబడి వున్నాడు విక్రమ్.

సామంత్ లేచి నిలబడి "హలో" అన్నాడు.

అమూల్య కూడా లేచి నిలబడింది. విక్రమ్ మెట్లుదిగి హాల్లోకొచ్చాడు.

"అమూల్య. మై బెటర్ హాఫ్" నవ్వుతూ అన్నాడు సామంత్.

చేతులు జోడించింది అమూల్య.

"నమస్తే! అయాం విక్రం!" అన్నాడతను ఆమెను దిగ్భ్రాంతిగా చూస్తూ. అందానికి భాష్యం చెప్పేలావున్న ఆమె అతన్ని ఊపిరి తీసుకోనివ్వలేదు. సర్వం మర్చిపోయి ఆమెనే చూస్తున్నాడు.

"శ్రీహర్షా—

అదృష్టం అంటే నీదే. ఇంత గొప్ప సౌందర్యాన్ని నగ్నంగా ఆస్వాదించినందుకు నిన్ను అభినందిస్తున్నాను. నాకు శత్రువువైనా ఈ విషయంలో నీ ముందర తలొంచుతున్నాను బాస్."

అమూల్యకు అతని చూపులు ఇబ్బందిగా వుండి తలదించుకుంది.



అతని దగ్గర్నుంచి వస్తున్న ఘాటైన బ్రూట్ పరిమళానికి ఆమెకు తల తిరుగుతున్నట్లనిపించింది.

భార్యా రూపవతీ శత్రుః అన్నదెవరోగానీ, అది తన విషయంలో తిరగబడినందుకు ఆనందించాడు సామంత్. అమూల్యని చూసిన వెంటనే పార్కర్ చూపుల్లో ఆకలిని, విక్రమ్ ఆశ్చర్యాన్నీ గమనించాడు.

అందరిలా అతనికి ఆవేశం రాలేదు. కోపం రాలేదు.

తన చేతిలోని వస్తువుకి అదనపు అర్హతగా గుర్తించాడతను.

ఓ గంట తర్వాత–

అందమైన తోటలో మరింత అందంగా అరేంజ్ చేసిన కుర్చీల్లో కూర్చుని కబుర్లలో పడ్డారు సామంత్, విక్రమ్. అమూల్య సామంత్ ప్రక్కనే కూర్చుని కూల్‌డ్రింక్ సిప్ చేస్తోంది.

పార్కర్ ఎవరో మోడల్‌తో అవతలి టేబుల్‌దగ్గర కూర్చుని మాట్లాడుతూ అమూల్యని చూస్తున్నాడు.

"నిన్ను చూస్తుంటే నాకు జెలసీగా వుంది" నవ్వుతూ అన్నాడు విక్రమ్.

"ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగాడు సామంత్.

"ఇంత గొప్ప సౌందర్యాన్ని నీ సొంతం చేసుకున్నందుకు" అమూల్యని చూస్తూ అన్నాడు.

గట్టిగా నవ్వాడు సామంత్.

అమూల్యకు అతని మాటలు, చూపులు కంపరమెత్తిస్తున్నాయి.

స్నేహితుడి భార్యను అలా కామెంట్ చేయడం కల్చర్ అని ఆమె రాజీపడలేకపోతోంది.

"నిన్ను చూస్తుంటే నాకూ జెలసీగా వుంది" అన్నాడు సామంత్.

"ఈజిట్! ఎందుకో తెలుసుకోవచ్చా?" అన్నాడు విక్రమ్ ఆశ్చర్యంగా.

"పెళ్ళి, సంసారం వగైరా గొడవల్లేకుండా ఫ్రీబర్డ్‌లా హాయిగా వున్నందుకు."

"నా బాధలు, గొడవలు నాకున్నాయి ఫ్రెండ్! పీత కష్టాలు పీతవి. ఏమంటారు మేడం?" అన్నాడు విక్రమ్.

అమూల్య మాట్లాడలేదు. చిన్నగా నవ్వింది.

ఇంతలో ఇరవై—పాతిక మధ్య వయసులో వున్న ఇద్దరు యువతులు వచ్చారక్కడికి. వారినిచూసి అమూల్య మొదట విపరీతమైన ఆశ్చర్యంతో షాక్‌తిని మరుక్షణం సిగ్గుతో తలదించుకుంది.

వాళ్ళిద్దరూ—

గుండెలచుట్టూ ఎర్రరంగు గుడ్డను కట్టుకుని, నడుముకి దానికి దిగువన అదేరంగు గుడ్డ చుట్టుకుని చేతిలో ట్రేలో బాటిల్స్, సోడాలు, ఇంకా ఏవేవో ప్యాకెట్స్ పెట్టుకుని నవ్వుతూ నిలబడ్డారు.

వాళ్ళని ఆశ్చర్యంగా చూస్తున్నాడు సామంత్.

"కమాన్ డార్లింగ్!" అంటూ విక్రమ్ ఓ యువతి వీపుమీద చరిచాడు. ఆ యువతులు టేబుల్‌మీద ట్రేలు పెట్టి బాటిల్స్, చిప్స్ వగైరాలు నీట్‌గా సర్ది వెళ్ళిపోయారు.

"కావాలంటే వాళ్ళ అందాల్ని తర్వాత తాగుదువుగానీ ముందిది తాగు" నవ్వుతూ అన్నాడు విక్రమ్.

చప్పున చూపు మరల్చుకుని గ్లాసందుకున్నాడు సామంత్!

అమూల్య తన ముందు పెట్టిన గ్లాసును ఆశ్చర్యంగా చూసింది.

"తీసుకోండి మేడమ్!" నవ్వుతూ అన్నాడు విక్రమ్.

"సారీ! నాకు అలవాటులేదు" అంది.

"వాట్? సామంత్‌లాంటి డైనమిక్ పర్సనాలిటీకి భార్యయి వుండి డ్రింక్స్ అలవాటు లేదా? ఏమిటీ దారుణం మిత్రమా?"

సామంత్ నవ్వి—

"లీవిట్! బాంబేలో అడుగుపెట్టి యింకా గంటయినా కాలేదు. అప్పుడే తొందరపడి నన్ను అవమానించకు" అన్నాడు.

గట్టిగా నవ్వేశాడు విక్రమ్.

"అలాగే...అలాగే. కనీసం కూల్‌డ్రింక్ అయినా తీసుకోండి."

అమూల్య మౌనంగా అందుకుంది.



"ఛీర్స్!" గ్లాసులెత్తి అన్నారిద్దరూ.

అమూల్యకు చిరాగ్గా వుంది. అసహ్యంగా వుంది.

అసలక్కడి వాతావరణంలోనే ఏదో భయం, వెగటు ఉందనిపించింది. భర్త తాగుతాడని తెలుసు. దానికామె బాధపడలేదు.

కానీ విక్రమ్ చూపులు, మాటలు భరించలేకపోతోంది.

యథాలాపంగా తల పక్కకితిప్పి చూసింది.

అక్కడ—

తన ఒళ్ళో కూర్చోబెట్టుకున్న మోడల్‌చేత విస్కీ తాగిస్తున్నాడు పార్కర్. ఆమె అతని చెవిలో యేదో చెప్పింది. అతను పకాలున నవ్వాడు.

అసహ్యంతో వణికిపోతూ, సిగ్గుతో చచ్చిపోతూ తల తిప్పుకుంది అమూల్య. పెద్దగా నవ్వాడు సామంత్.

"ఫెంటాస్టిక్! బ్రహ్మాండమైన జోక్" అన్నాడు సామంత్ సగం గ్లాసు ఖాళీచేసి.

"ఇంకో జోక్ చెప్పనా?" అన్నాడు విక్రమ్.

"చెప్పు" అన్నాడు ఉత్సాహంగా సామంత్.

"ఓ తాగుబోతు పీకల్దాక తాగి యింటికెళ్ళి భార్య పక్కలో పడుకున్నాడు. ఓ గంటయ్యాక ఆమెను అడిగాడు అన్నం పెట్టమని. అందుకామె 'ఛాల్లే...ఏదో తాగొచ్చావని ఇప్పటిదాకా వుండనిచ్చానేగానీ భోజనం కూడా వడ్డించడానికి నేనేం నీ భార్యను కాదు. గెటౌట్!' అన్నదట......"

విరగబడి నవ్వాడు సామంత్.

ముళ్ళమీద కూర్చున్నట్టు కూర్చుంది అమూల్య.

సామంత్ అసలు భార్యను పట్టించుకోకుండా విక్రమ్‌తో ప్రపంచాన్ని మర్చిపోయాడు.

ఎఫ్ తో మొదలయి కె తో అంతమయ్యే జోకులవరకూ వాళ్ళ జోకుల్ని వినలేక సిగ్గుతో చితికిపోయి కూర్చుంది అమూల్య.

ఏమాత్రం గాలి జొరబడని చిన్న చీకటి గదిలో బంధింపబడినట్టు ఉక్కిరిబిక్కిరవుతోందామె.

శృతిమించుతోన్న వాళ్ళ మాటల్ని వినలేక—

"ఎక్స్‌క్యూజ్ మీ!" అని వాళ్ళకు కాస్త దూరంగా వెళ్ళి పూలమొక్కల్ని పరిశీలించసాగింది.

గొంతు మరింత పెంచి మాట్లాడుతున్నారు వాళ్ళు.

భరించలేని అసహ్యం ఆమెలో దుఃఖంగా పరిణామం చెందసాగింది.

ఒక్కసారిగా ఆమెకు—

అమరావతి, కృష్ణానదీతీరం, అమరలింగేశ్వరస్వామి దేవాలయం, ధ్వజ స్తంభంమీద పావురాలు, సాయం సమయాల్లో జాలర్ల పాటపదాలు—

ఇవన్నీ గుర్తొచ్చాయి.

ఆమె కళ్ళు చెమ్మగిల్లి మనసు బాధగా మూలిగింది. జారి పడబోతున్న కన్నీటి బిందువును వేలితో చిదుముతుండగా అప్పుడు వినిపించిందామెకు—

"ఎక్స్‌క్యూజ్ మీ..."

* * * *

తలెత్తి చూశాడు శ్రీహర్ష.

విల్సన్ నిలబడి వున్నాడు.

"ఆషా బ్రువరీస్ వాళ్ళ యాడ్‌కు స్టిల్ రెడీచేశాం సర్! మీరోసారి వచ్చిచూసి ఫైనలైజ్ చేస్తే..."

"ఈరోజే షూట్ చేస్తున్నారా?" అడిగాడు శ్రీహర్ష.

"యస్ సర్! మీరు ఓకే చేస్తే ఈరోజే షూట్ చేద్దామని..."

"సిద్ధార్థ లేడా?" అడిగాడు.

"ఆయన చూశారు సర్. ఎందుకయినా మంచిది. మీరూ ఒకసారి చూస్తే బావుంటుంది సర్. ఎందుకంటే ఆషా బ్రువరీస్‌కు ఇంటర్నేషనల్



మార్కెట్ వుంది. అదే యాడ్ ఫారిన్ మేగజైన్స్‌కి కూడా వెళుతుంది. అందుకే మిమ్మల్నోసారి చూడమంటున్నారు సిద్ధార్థ."

"ఇట్సాల్‌రైట్! పదండి" అంటూ లేచాడు శ్రీహర్ష.

స్టూడియోలోకి అడుగుపెట్టబోతున్న శ్రీహర్షను చూసి వినయంగా నమస్కరించాడు స్టూడియో ఇన్‌చార్జ్.

అక్కడ ఫ్లోర్‌లో—

సిద్ధార్థ, విల్సన్, నలుగురు కెమెరామెన్స్, ఫ్లోర్ మేనేజర్ అందరూ కూర్చుని ఏదో సీరియస్‌గా డిస్కస్ చేస్తున్నారు. శ్రీహర్షను చూడగానే అంతా లేచి వినయంగా నిలబడ్డారు.

శ్రీహర్ష పైప్ వెలిగించి కుర్చీలో కూర్చున్నాడు.

విల్సన్, సిద్ధార్థ అంతా మోడల్ యాంగిల్‌ని ఫిక్స్‌చేస్తున్నారు.

అలసటగా తల వెనక్కివాల్చి కళ్ళు మూసుకున్నాడు శ్రీహర్ష.

ఆ రోజు అతనెందుకో రెస్ట్‌లెస్‌గా ఫీలవుతున్నాడు.

ఉదయంనుంచీ ఏ పనిమీదా కాన్‌సన్ ట్రేట్ చేయలేకపోతున్నాడు.

మనసుకూడా అలసిపోయినట్టనిపించ సాగింది.

"సర్"

కళ్ళు తెరిచాడతను.

"ఒక్కసారి చూస్తారా?" అన్నాడు.

లేచి నిల్చున్నాడు శ్రీహర్ష.

"షాట్ రెడీ! లైట్స్ ఆన్" అన్నాడు సిద్ధార్థ.

లైట్స్ వెలిగాయి.

ఫ్లోర్‌వేపు ఆసక్తిగా చూశాడు శ్రీహర్ష!

అంతే—

వేయివోల్టుల కరెంట్ షాక్ తగిలినట్టు ఉలిక్కిపడ్డాడు.

అక్కడ—

ఎరుపు పసుపు రంగుల నేపథ్యంలో సన్నని నీలిరంగు కాంతి ఓ వేపునుంచి ప్రసరిస్తుండగా,

మరోవేపునుంచి కెంజాయ కాంతిలో——

భూగోళంమీద——

తన కుడికాలు మునివేళ్ళను మోపి ఎడమకాలును కొంచెం వంచి కుడిచేతితో విస్కీబాటిల్‌ను పట్టుకుని దాన్ని ఆకాశంవేపు చూపిస్తూ ఎడమచేతిని భూగోళంవేపు చూపిస్తూ నగ్నంగానిల్చునివుంది ఆర్తి.

మోడల్‌గా ఆమెకు ఇంటర్నేషనల్ మార్కెట్టుంది.

శ్రీహర్ష చూస్తున్నాడు.

అతని గుండె మండి, రక్తం కాగి,

అణువణువూ ఆవేశంతో నిండగా...

ఒక్కసారి అరిచాడు.

"స్టాప్ ద హెల్ ఐసే"

అతని కంఠానికి ఆ స్టుడియో ప్రతిధ్వనించింది.

అక్కడున్న ప్రతి ఒక్కరూ ఉలిక్కిపడి ఆశ్చర్యంతో వింతగా, భయంగా చూశారతన్ని.

అతనంత ఉద్రేకంగా, ఆవేశంగా ఎగ్జైటయి ప్రవర్తించడం అక్కడున్న వాళ్ళెవరూ ఇంతవరకూ చూడలేదు.

సిద్ధార్థ మెల్లగా వచ్చి—

"వాట్ హాపెన్డ్‌సర్?" అడిగాడు.

"ఎవరు...ఎవరీ స్టిల్ సెట్ చేసింది?"

నిప్పులు కురిపిస్తూ అడిగాడు శ్రీహర్ష.

"నేనే మిష్టర్ హర్షా!" ఆశ్చర్యంగా అన్నాడతను.

ప్రతి ఒక్కరికీ అమోఘంగా అత్యద్భుతంగా అనిపించిన స్టిల్ శ్రీహర్షకి ఒక్కడికేఎందుకు నచ్చలేదోఅర్థంకాలేదతనికి.నచ్చకపోతే కట్ చేయొచ్చు. ఇలా ఆవేశపడాల్సినంత పొరపాటు ఏం జరిగిందో అతనికి అంతుబట్టలేదు.

"నో మిస్టర్ సిద్ధార్థా. ఎంతో పవిత్రమయిన ఆ భంగిమను ఆ విస్కీబాటిల్‌తో నాశనం చేశారు. ఇట్స్ టూ మచ్! అన్ బేరబుల్! ది మోస్టు బార్బేరియస్ థింగ్ ఆన్ ది ఎర్త్!"



ఆవేశంతో, ఉద్రేకంతో వణికిపోతూ కుర్చీలో కూలబడిపోయాడు. అక్కడున్నవాళ్ళంతా నిశ్చేష్టులై నిలబడిపోయారు.

భయంకరమయిన నిశ్శబ్దం ఆవరించిందక్కడ.

శ్రీహర్ష కళ్ళు మూసుకున్నాడు.

విపరీతమయిన ఉద్వేగంతో వణికిపోతున్నాడతను.

తీయని స్మృతిగా, మధురమయిన అనుభూతిగా. ఎంతో పవిత్రంగా గుండె గుడిలో ప్రతిష్ఠించుకున్న ఓ అమూల్యమయిన అనుభవం. మదిరో పడి, నలిగి, అపహాస్యంపాలయి ముక్కలయినట్టు ఖాళీ అయిన విస్కీ బాటిల్‌లో మల్లెపూలు పడేసి అగ్గిపుల్ల గీసినట్లు

విలవిలలాడిపోతున్నాడతను.

ఆవేదనతో అతని హృదయం పగిలి శకలాలై తననుచూసి మవుగా రోదిస్తున్నట్టు...

కొన్నిక్షణాలు భయంకరంగా, గంభీరంగా, నిశ్శబ్దంగా దొర్లిపోయాయ్.

తలెత్తి చూశాడు శ్రీహర్ష.

అంతా కొయ్యబారిపోయినట్టు తననే భయంగా, ఆశ్చర్యంగా చూస్తున్నారు.

తల విదిలించాడు శ్రీహర్ష.

లేచి నిలబడి సిద్ధార్థ భుజంమీద చెయ్యేసి అన్నాడు.

"అయాం సారీ మిస్టర్ సిద్ధార్థా. డోంట్ థింక్ అదర్‌వైజ్. మరో స్టిల్ అరేంజ్ చేయండి."

నెమ్మదిగా బయటికొచ్చాడు.

తన ఛాంబర్‌లోకి వెళ్ళకుండా లిఫ్ట్ఎక్కి కిందకు దిగాడు.

డ్రైవర్‌ని వెళ్ళిపొమ్మనిచెప్పి కారు స్టార్టుచేశాడు.

ఏనాటి స్మృతి?

ఏనాటి గాయం?

అది ఈనాడు అనుకోని విధంగా కాకతాళీయంగా
వుండొచ్చు.

నెచ్చెలీ!

ఏ యుగసంధిలో ఆవిర్భవించిన సౌందర్యానివో-ఏ శరద్రా
మూగసైగతో ఘనీభవించిన వెన్నెలకన్నెవో, ఎన్ని వసంతాల
ధారల్ని గ్రోలిన రసఝరివో.

ఎక్కడున్నావో—

ఏ స్వర్గ ద్వారాల్ని నీ కడగంటి చూపుల తూపులతో తెరిపిం
జేస్తున్నావో, ఏ నీరవ నిశీధుల్ని నీ చిరునవ్వు విద్యుల్లతలతో వెలిగిం
జేస్తున్నావో—ఎన్ని ఎడారులను నీ పదమంజీర సరిగమలతో బృంద
వనం చేస్తున్నావో, ఎన్ని వెదురుల్ని నీ కలకూజిత స్వరంతో రవళిం
జేస్తున్నావో, ఎన్ని శిలల్ని నీ కరస్పర్శతో శిల్పాలుగా మలుస్తున్నావో
ఎక్కడున్నావ్ నేస్తం? ఏమయిపోయావ్?

నా గుండెలో నిత్యం వెలిగే జ్వాలగా మిగిలి నన్ను మధురం
దహించివేస్తున్న నీ కఠినత్వాన్ని ప్రశ్నించేహక్కు నాకులేదు. అయి
ఎందుకో—ఎందుకో-

నీ స్మృతిని చెరిచే చిన్న కుదుపునుకూడా సహించలేకపో
న్నాను.

ప్రపంచాన్ని సైతం ధైర్యంగా ఎదిరించగలనేను ఒక్క నీ ఊహ
ముందు తలవంచుతున్నాను.

తీయని నీ ఊహాజ్వాలలో అణువణువును అంకితమిచ్చుకుని
అర్పించుకుని నైవేద్యంగా నన్ను నేను నీకు సమర్పించుకుని కాలిపోవడంలో
నాకెంత తృప్తిని ప్రసాదించావ్?

అదృశ్య పర్వత సానువుల్నుంచి జారిపడే వెన్నెల జలపాతంలా
నా జీవితంలో ప్రవేశించి, నా గమ్యాన్ని నిర్దేశించి, నాగతినిమార్చి, కృప
చేసి హఠాత్తుగా అదృశ్యమయ్యావ్.

అవును.

స్వప్నం శాశ్వతం కాదని తెలుసు నాకు.



ఎవరితో చెప్పుకోలేని, పంచుకోలేని తీరని వ్యథకు నన్ను గురి
చేసి ఏ మబ్బులచాటున నిలబడి నన్ను చూసి నవ్వుకుంటున్నావ్?

ఒక్కసారి కనీసం ఒక్క క్షణం—

కలతనిద్రలో కరిగిపోయే కలగానయినా కనిపించు!

ఇన్నేళ్ళ ఈ వ్యథను ఆ క్షణం నీ వీక్షణంతో మర్చిపోయి
తృప్తిగా కన్ను మూస్తాను నేస్తం!

ఒక్కసారి కనిపించవూ...

ఒ...క్క...సారి...

చెంపలమీదుగా జారిపోతున్న కన్నీటినిసైతం అతను పట్టించు
కోడు.

ఊహ తెలిసి అతను తొలిసారిగా ఏడుస్తున్నాడు. అసలు తాను
ఏడుస్తున్న విషయం తనకే తెలీదు.

స్వాప్నికుడిలా, ఆత్మను కోల్పోయిన వాడిలా.

ఆ అర్ధరాత్రి-

గొంతు తడారిపోతుండగా ఎడారిలో గుక్కెడు నీళ్ళకోసం అలాగా
వెదికే పథికుడిలా వేగంగా పయనిస్తున్నాడు.

* * * *

తలతిప్పి చూసింది అమూల్య.

పార్కర్ నవ్వుతూ నిలబడున్నాడు.

"పాపం ఒంటరిగా బోర్ ఫీలవుతున్నట్టున్నారు.రండి. ఆ టేబుల్
దగ్గర కూర్చుందాం."

కళ్ళతో ఆమె అందాన్ని తనివితీరా తాగుతూ అన్నాడతను.

"అక్కర్లేదు. నాకు ఏకాంతం ఇష్టం" మొహమాటంగా నవ్వుతూ
అంది.

"నాకు ఏకాంతయినా ఇష్టమే" వంకరగా అన్నాడు.

చివాలున తలెత్తి చూసింది.

"రండి. అక్కడ కూర్చుందాం."

"సారీ! రాప" సీరియస్‌గా అందామె.

"హాయ్...డార్లింగ్!" వెనక్కి తిరిగి చూశాడతను.

గ్లాస్ చేత్తో పట్టుకుని తూలుతూ నిల్చుసుంది అప్పటిదాకా ఆరనిల వున్న మోడల్.

"ఇక్కడికెందుకొచ్చావ్?" కోపంగా అన్నాడు పార్కర్.

పకాల్న నవ్విందామె.

ఆమె లోనెక్ స్లీవ్‌లెస్ బ్లౌజ్‌నుంచి పైట జారిపోయి—

చప్పున తలతిప్పుకుంది అమూల్య.

"ఇక్కడి...కెందు...కొచ్చానో...తెల్...సా...? యూ...ి ...కెన్...ఎవర్...బాస్టర్డ్...నన్ను...కాద...ని...దీనితో కులుకుదా మనుకుంటున్న...నీ ధైర్యా...ని...కి..."

అమూల్య శిలాప్రతిమలా నిలబడి చూస్తోంది.

పార్కర్ విసురుగా ఆమె చేయి పట్టుకుని లాగాడు.

ఆమె తూలి బాలన్స్ తప్పి కిందపడింది.

"యూ...సన్...అఫ్...బిచ్...యూ..." అంత మత్తులోనూ తిడుతోంది.

ఆమె చీర సగం జారిపోయి, నేలంతా పరుచుకుంది.

అమూల్య విసురుగా అక్కడ్నుంచి కదిలి భర్తవేపు చూసింది.

సామంత్ టేబుల్‌మీద తలపెట్టి ఏదో గొణుగుతున్నాడు.

విక్రమ్ అతనికి యింకా తాగించాలని ప్రయత్నిస్తున్నాడు.

కంగారుగా అక్కడికొచ్చింది అమూల్య.

విక్రమ్ ఆమెను చూసి నవ్వుతూ—

"కంగారుపడకండి. కొంచెం లిమిట్ దాటాడు. అంతే!" అన్నాడు.

ఆమె అతన్ని భయంగా పట్టి కుదుపుతూ—

"ఏవండీ!" అంది.

అతను మత్తుగా, మగతగా అరమోడ్పు కళ్ళతో చూస్తూ—

"దేవేంద్రుడు పంపించాడా...ఊ...ర్వ...శీ..."



పకాల్న నవ్వాడు విక్రమ్.

"హౌ లక్కీ యార్! స్వంత పెళ్ళాం ఊర్వశిలా కనిపిస్తోందా ...డు..."

"లేవండి. వెళదాం" అంది అమూల్య.

"సువ్వెళ్ళిపో...గె...టవుట్...ఇంద్రుడు కోప్పడతాడు ఊర్వశీ ...వె...ళ్ళి...పో..."

స్రవిస్తున్న కన్నీటికి ఆనకట్ట వేసే ప్రయత్నం కూడా చేయ లేదామె.

అలాగే నిలబడి చూస్తోందతన్ని.

భుజంమీద పడిన వెచ్చని స్పర్శకు ఉలిక్కిపడి చూసిందామె.

విక్రమ్!

కాంక్ష ఎరుపుజీరలై కళ్ళలో ప్రతిబింబిస్తుండగా—

చిన్నగా నవ్వుతున్నాడు.

విసురుగా అతని చేతిని విదిలించి కొట్టింది.

అతను నవ్వుతూ—

"అపార్థం చేసుకోకు. ఇంత అందమైన రాత్రిని తాగి పడిపోయిన మొగుడితో అనుభవించలేవు. అందుకే, కమాన్ లెట్స్ ఎంజాయ్!" అతని రెండుచేతులూ ఆమె భుజాల్ని పట్టుకున్నాయి.

అతని స్పర్శ తగిలినచోట ఆమెకు నిప్పుతో కాల్చినట్టనిపించింది.

అసహ్యంతో, కోపంతో చెయ్యెత్తింది.

అతను ఒడుపుగా ఆ చేతిని పట్టుకుని నవ్వుతూ—

"ఇది సినిమాకాదు మేడం! అనవసరంగా ఆవేశపడి అల్లరిపాలు కాకు. ఇది నా సామ్రాజ్యం. ఇక్కడికొచ్చిన ఎవరయినా నా మాట వినా ల్సిందేగానీ, వారి మాట వినే అలవాటు లేదు నాకు" అన్నాడు.

ఆమె చేతిని విడిపించుకునే ప్రయత్నంతో పెనుగులాడసాగింది.

దూరంగా చీకట్లో కూర్చుని రమ్ తాగుతూ ఆ దృశ్యాన్ని ఆనం దంగా గమనిస్తున్నాడు పార్కర్.

ఇద్దరు యువతులొచ్చి తమకేమీ పట్టనట్టుగా, అక్కడసలేమీ జరగనట్టుగా ఖాళీ అయిన సీసాలు, గ్లాసులు తీసివేస్తున్నారు.

అమూల్య పెనుగులాడుతోంది.

అతను బలంగా ఆమెను తనకేసి హత్తుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు.

ఆమె ఏడుస్తోంది, బతిమాలుతోంది.

సామంత్ మధ్యలో ఏదో గొణుగుతున్నాడు.

ఆమె తన సర్వశక్తులతో పోరాడుతోంది. అతని రాక్షస బలం ముందు ఆమె ఓడిపోతోంది.

అతను నవ్వుతున్నాడు.

వికృతంగా—

పైశాచికంగా—

తెరలు తెరలుగా—

ఆమెలో తెగింపు చోటుచేసుకుంది. చావు ధైర్యంతో ఒక్కసారిగా తన శక్తులన్నీ కేంద్రీకరించి బలంగా విదిలించింది.

ఒక్కక్షణం-ఒకే ఒక్కక్షణం—

అతని పట్టు సడలింది.

ఆ క్షణాన్ని అద్భుతంగా వినియోగించుకుందామె.

ఎక్కుపెట్టి విడిచిన బాణంలా—

ఒక్క ఉదుటున బయటకు పరుగెత్తింది.

ఊహించని పరిణామానికి క్షణకాలం నిశ్చేష్టుడైపోయాడు విక్రమ్.

ఆ తర్వాత అరిచాడతను—

"పార్కర్! గెట్ దట్ బిచ్ ఇన్‌సైడ్!"

సామంత్ మత్తులో ఏదో గొణుగుతూనే వున్నాడు.

అమూల్య—

తనకేమాత్రం పరిచయంలేని ఆ నగర వీధుల్లో—

ఆ అర్ధరాత్రి చీకట్లో పిచ్చిగా పరుగెత్తసాగింది.

జనారణ్యంలో—



ప్రాణభీతితో పరుగెత్తే లేడికూనలా పరుగెత్తుతోంది అమూల్య.

ఎక్కడికెళుతుందో తనకే తెలీదు.

ఏ దేవత తనను రక్షిస్తుందో తెలీదు.

ఏ దేవుడు తన అభయ హస్తంతో ఆదరిస్తాడో అర్థంకాక—

పిచ్చిగా, గుడ్డిగా ఉన్మాదిలా—

ప్రళయ ప్రభంజనంలో కొట్టుకుపోయే మల్లెపువ్వులా పరుగెడుతోంది.

ఎన్నో వీధులు తిరిగి, మరెన్నో రోడ్లు దాటి—

వేగంగా పరుగెడుతున్న ఆమె ఒక్క క్షణం ఆగింది.

హఠాత్తుగా భరించలేని వెలుగు కిరణాలు కళ్ళను సూదుల్లా పొడుస్తూ—

వేగంగా, హఠాత్తుగా మలుపు తిరిగి ఆమె కెదురయిన ఆ కారు అదే వేగంతో ఆగిపోయింది.

ఆమె శిలాప్రతిమలా నిలబడి ఆ వెలుగును చూస్తోంది.

కోరుకున్న స్వప్నం ఎదురై నిలిచినట్టు—

గాఢ తపస్సులో నిమగ్నమైన మునికి హఠాత్తుగా దేవత ప్రత్యక్షమైనట్టు—

ఉలిక్కిపడ్డాడు శ్రీహర్ష.

ఒక్కసారి కళ్ళు నులుముకుని చూశాడు.

ఒక్కసారిగా—

అతని నరాల తీగలు ప్రచండ ఝంఝూ గీతికలు గర్జిస్తూ—

అతని రక్తం సాగర గర్భంలో విస్ఫోటన బడబానలం మింటి నంటే మహోద్వేగంతో.

మరోసారి చూశాడు.

ఆమె!?

అవును. ఆమె!

మెరుపు వేగంతో కారు దిగాడు శ్రీహర్ష.

అదే వేగంతో అదే క్షణంలో ఆమె చీకట్లో కలిసిపోయింది.

శ్రీహర్ష పరుగెత్తాడు.

ఆమె కనిపించలేదు.

వీధి లైట్లులేని ఆ ప్రదేశంలో ఆమె అంత వేగంగా ఎలా మాయమైందో అర్థం కాలేదతనికి. వీధులన్నీ పిచ్చిగా వెదికాడు. ఆమె కనిపించలేదు.

జరిగింది స్వప్నమో, వాస్తవమో అర్థం కాలేదతనికి. అయినా పట్టుదలతో యాక్సిలేటర్ బలంగా నొక్కాడు.

ఇరుగ్గా వున్న ఆ చీకటివీధిలో పరుగెడుతోంది అమూల్య.

తృటిలో తప్పిపోయిన ప్రమాదాన్ని గూర్చి ఆలోచిస్తోందామె.

ఒక్క-క్షణం ఆ కారు కెదురుగా నిలబడివుంటే ఆ కారులోని వ్యక్తి తన జీవితాన్ని నాశనం చేయడానికి ఎంతో కాలం పట్టేది కాదు. తన నోరు మూసి కారులో పడేసి... తనింటికి...ఆ వ్యక్తి...ఆమె భయంతో వణికిపోతోంది.

ఎంత దారుణం తప్పిపోయింది?

ఎంత ప్రమాదం నుంచి దేవుడు తనని రక్షించాడు?

చెమటతో తడిసిపోయి, అలసిపోయి, పరుగెత్తే ఓపిక లేక కనీసం నడిచే ఓపిక కూడా లేక షటర్ వేసిన ఓ షాపు ముందు దుఃఖాన్ని నిగ్రహించుకోలేక ఒరిగిపోయిందామె.

అమరావతిలో వున్న అమ్మ, నాన్నలు గుర్తొచ్చారు. వాళ్ళ ఆదరణ, ఆత్మీయత గుర్తొచ్చాయి. కనీసం మార్కెట్‌కి కూడా కారులో వెళ్ళమనే తండ్రి గుర్తొచ్చాడు.

ఇప్పుడు ఈ క్షణంలో.

ఈ అర్థరాత్రి చీకట్లో ఒంటరిగా ముంచుకొస్తున్న ప్రమాదాన్ని తప్పించుకోడానికి ఇలా వీధుల పాలయింది.

గుండె కరిగి నీరై, కన్నీరై, విలపిస్తోందామె.

సరిగ్గా అప్పుడు.

కారు హారన్ వినిపించింది. ఉలిక్కిపడి తలెత్తి చూసింది.



కారాగి అందులోంచి ఓ వ్యక్తి దిగి తన దగ్గరకొస్తున్నాడు. ఆమె కూలబడి లేచి నిలబడి పారిపోవడానికి సిద్ధపడుతుండగా అన్నాడా వ్యక్తి.

"కంగారు పడకండి, నేను పార్కర్‌ని. సామంత్ మిమ్మల్ని తీసుకురమ్మన్నాడు."

సామంత్!

ఆమె వేరే ఆలోచించలేదు.

అతని వెంట కారెక్కింది.

కారులో అతనేమీ మాట్లాడలేదు.

ఆగిన కారుని చూసి అక్కడి కొచ్చాడు సామంత్.

అతని వెనక విక్రమ్. కారు డోరు తీస్తూ—

"సారీ ఫ్రెండ్! జరిగిన దానికి నేను చాలా విచారిస్తున్నాను. ఏమీ అనుకోకు. ఆమెకింకా మానర్స్ తెలీదు" అంటున్న భర్తని విభ్రాంతిగా చూసి అప్రతిభురాలయింది.

"ఇక్కడంతా మనుషులే వున్నారు అమూల్యా! అనవసరంగా భయపడి పాపం విక్రమ్‌ని ఎంత టెన్షన్‌కి గురిచేసి అనుమానించావో నీకు తెలీదు."

అమూల్యలో అభిమానం పడగెత్తింది.

రోషంగా చూస్తూ అతన్నేదో అనబోయేంతలో విక్రమ్ ముందుకు వచ్చి కొద్దిగా వంగి లోపలికి చూస్తూ-

"సారీ ఫర్ ద ట్రబుల్ మేడమ్. నా వల్ల మీకేమయినా ఇబ్బంది కలిగితే క్షమించండి. నా అతిథులుగా వచ్చిన మీకు సరయిన ఆతిథ్యం ఇవ్వలేకపోతున్నాను. క్షమించండి" అన్నాడు.

"మనిషి ఎంత చక్కగా నటించగలడు?" అని ఆశ్చర్యపోతున్న అమూల్య "ఇంత జరిగినా ఇంకా నువ్వు క్షమించగలుగుతున్నావంటే అది నీ సంస్కారానికి నిదర్శనం. ఎనీహౌ. సారీ ఎగైన్! వస్తాను. గుడ్ నైట్!" అన్న సామంత్ మాటలకు కొరడా దెబ్బ తిన్న దానిలా విలవిలలాడింది. సామంత్ కారెక్కాడు.

"గుడ్‌నైట్ మేడమ్. జరిగింది మర్చిపోయి హాయిగా నిద్రపోండి" అన్నాడు విక్రమ్.

పార్కర్ కారుస్టార్టు చేశాడు.

కారు-

విక్రమ్, సామంత్ కోసం అరేంజ్ చేసిన ఫర్నిష్డ్ ఫ్లాట్స్ వేపు దూసుకుపోయింది.

* * * *

ఆ రోజు ఉదయం.

కాఫీ తాగి బయటికెళుతూ అన్నాడు సామంత్.

"నేను ఓ గంటలో వచ్చేస్తాను డియర్, వచ్చాక ఇద్దరం కలిసి శ్రీహర్ష దగ్గరకెళదాం రెడీగా వుండు."

ఆమె ముఖంలో ఏ భావమూ లేదు.

నెమ్మదిగా తలూపింది.

సామంత్ వెళ్ళిపోయాడు. సోఫాలో కూలబడిందామె.

బిజినెస్‌లో నష్టపోయాననీ, అంచేత బాంబే రావాల్సి వచ్చిందనీ, తను కూడా ఉద్యోగం చేస్తే తప్ప యిక్కడ బ్రతకడం కష్టమనీ చెప్పిన భర్తమాటలు గుర్తొచ్చాయామెకు.

ఉద్యోగం చేయమన్నప్పుడు బాధపడలేదు.

ఉద్యోగం చేయబోతున్నందుకు భయపడడం లేదు.

కానీ—

భర్త చెప్పే ఆ శ్రీహర్ష ఎలాంటి వాడో-

విక్రమ్, పార్కర్లలా అతనూ "అలాంటి" వాడే అయితే—

ఆమె తీవ్రంగా ఆలోచిస్తోంది.

రాత్రి జరిగిన సంఘటనలు ఆమె మనస్సులో బలంగా ముద్ర వేశాయి.

అన్నిటికీ మించి— ఆమెను బాధిస్తోందీ— ఆమె బాధపడుతోందీ.



రాత్రి భర్త ప్రవర్తన!

పక్కన భార్య వుందని తెలిసీ అలాంటి జోకులు వేసుకుంటూ పరాయి మగవాడు—

తన భార్యను రేప్ చేయబోతే కూడా నిమ్మకు నీరెత్తినట్టున్న అతని తీట ఆమె భరించలేకపోతోంది.

భర్తలోని కొత్త వ్యక్తిని రాత్రే చూసిందామె.

ఇంతలో బయట ఏదో గొడవ జరుగుతున్నట్టు పెద్దగా మాటలు వినిపించాయి.

ఆశ్చర్యంగా, భయంగా లేచి నిలబడింది.

ఎవరిదో స్త్రీ కంఠం తారాస్థాయిలో వినిపిస్తోంది.

నెమ్మదిగా వెళ్ళి తలుపు కొంచెం తెరిచి చూసింది.

నైటీలో వున్న ఓ యువతి, పని మనిషిలా వున్న ఓ ముప్ఫైఏళ్ళ స్త్రీని తిడుతోంది.

తలుపు తీసి చూస్తోంది అమూల్య.

"నీకెన్ని సార్లు చెప్పాను. ఆ వెధవ మొగుణ్ని వదిలేయమని. పోతే... వాడు నిన్ను తన్నడం మానడు. నువ్వు వాడి దగ్గరకు పోక మానవు. వాడు తన్నినప్పుడల్లా నువ్వు ఇక్కడ పని మానేసి, యింట్లో ముసుగుదన్ని పడుకుంటే, నీ మొగుడికోసం నేనిక్కడ కష్టపడాలా? నో గెటవుట్." ఆమె చేతిలో సిగరెట్ వెలుగుతోంది.

పనిమనిషి ఏడుస్తూ.

"ఈ ఒక్కసారికి సెమించండమ్మా... ఇంకెప్పుడూ పని ఎగ్గొట్టను. నీ కాళ్ళు పట్టుకుంటాను" అంది.

"అంతేగానీ—వాణ్ణి వదిలెయ్యనంటావ్ అంతేనా?" సిగరెట్ పీల్చి ఆమెను తీవ్రంగా చూస్తూ అన్నదా యువతి.

"సిత్తం...ఎంతయినా తాళిగట్టిన మొగుడు కదమ్మా..." నసిగింది.

"ట్రాష్! అయితే తేల్చుకో-నీకు ఆ తన్నే మొగుడు కావాలో-

నేను కావాలో - ఇద్దర్లో ఎవరో ఒకరి దగ్గరే పని చేయాలి నువ్వు! తేల్చుకో..."ఆవేశంతో అందామె.

పని మనిషి నిస్సహాయంగా చుట్టూ చూసింది.

అంతా తనవేపు ఉత్సుకతతో చూస్తుండడంతో తలొంచుకుంది.

"ఏదో తెలుగుదానివి కదా అని ఊరుకుంటుంటే...నెత్తికెక్కు తావా...చెప్పు...ఇంత చిన్న విషయానికి అంతగా ఆలోచించాలా?

ఆల్‌రైట్! రెండు నిముషాలు టైమిస్తున్నాను. ఎవరు కావాలో నిర్ణయించుకో..." వాచీ చూస్తూ అందామె.

భయంతో వణికిపోతూ ఏడుస్తోంది పని మనిషి.

ఆశ్చర్యంగా చూస్తోంది అమూల్య. తెలుగువాళ్ళు తమ ఫ్లాట్ కెదురుగా వున్నందుకు సంతోషించాలో, ఆ వున్నవాళ్ళు మరీ ఫాస్ట్‌గా వున్నందుకు బాధపడాలో అర్థం కాలేదు.

"మూడు ముళ్ళు ఏసినోణ్ణి వదులుకోడానికి రెండు నిముషాలు టైమిస్తావామ్మా..." ఏడుస్తూ అంది.

"ఎంత కావాలి? రెండేళ్ళు టైం కావాలా? షిట్! అసలీ మూడు ముళ్ళు-నాలుగు ముళ్ళు గొడవ నాకొద్దు. నేను చెప్పింది అర్థమైందిగదా! ఇంకో నిముషమే టైముంది నీకు..." సిగరెట్ పొగ పైకి వదిలింది.

"ఆణ్ణి వదులుకోలేను...మిమ్మల్ని వదులుకోలేను, నాకు ఇద్దరూ కావాలమ్మా..." బావురుమంది పని మనిషి.

"షటప్! ఏడవకు. ఏడ్చే ఆడదాన్ని-నవ్వే మగాణ్ని నమ్మకూడదని నా సిద్ధాంతం. అయితే రెండు పడవల మీద కాళ్ళు వేస్తానంటావ్. అలా వీల్లేదు. గెటౌట్!" అందామె.

పని మనిషి వణికిపోయింది. గభాల్న అమూల్య వేపు తిరిగి-

"మీరన్నా సెప్పండి తల్లీ - ఇదెక్కడన్యాయమో...కొడతాడని మొగుణ్ణి వదిలేయమంటది! కొట్టినా తిట్టినా మొగుడే కదమ్మా-అల్లా వదులుకోని పోతే ఈ పెపంచకంలో ఏ మొగుడూ-పెళ్ళాలు కలిసి కాపరం సేస్తారు తల్లీ!"



అమూల్య తడబడింది.

హఠాత్తుగా పనిమనిషి తననా సన్నివేశంలో ఇన్‌వాల్వ్ చేస్తుందని ఊహించని అమూల్యకి ఏం చెప్పాలో పాలుపోలేదు.

ఆమె సిగరెట్ పీలుస్తూ చూసింది అమూల్యని.

ఒక్క క్షణం ఆమె కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవయ్యాయి.

"మీరు...మిమ్మల్ని...ఎక్కడో చూశాన్నేను...మీ పేరు..."

"అమూల్య" ఆశ్చర్యంగా అంది.

ఆమె సిగరెట్ ఆఖరిసారి పీల్చి-నేలమీద పడేసి పొగ పైకొదిలి-"అమూల్య" అంటూ గొణిగింది.

ఓ క్షణం తర్వాత తల విదిలించింది.

"నో- మీది ఫెమిలియర్ ఫేస్...నేనెక్కడో-ఎప్పుడో మిమ్మల్ని చూశాను. చూడడం కాదు. మీతో నాకు చాలా పరిచయం కూడా వున్నట్టనిపిస్తోంది. ఎక్కడ...? మీరు నన్ను ఎక్కడయినా చూశారా?" అడిగింది.

"లేదు" అంది అమూల్య.

"ఐసీ...మేబీ...మనిషిని పోలిన మనుషులు కూడా వుండొచ్చు-ఏమంటారు?" అంది నవ్వుతూ.

"అవును..." అంది అమూల్య.

ఆమె వెనక్కి తిరిగి పని మనిషిని చూసి-

"ఏవిటింకా ఇక్కడే నిలబడ్డావ్ నేను లేచి అరగంటయింది. కాఫీ ఇవ్వాలని లేదు?" అంది కోపంగా.

పని మనిషి సంభ్రమాశ్చర్యాలతో ఆమెని చూసి నవ్వుకుంటూ లోపలికెళ్ళింది.

ఆమె చిన్నగా నవ్వి-ఆశ్చర్యంగా చూస్తున్న అమూల్యతో అంది-

"బైదిబై...అయాం చకిత!"

* * * *

జాలీమేకర్స్ కాంప్లెక్స్ ముందు కారాపాడు సామంత్. ఎత్తయిన ఆ భవనాన్ని ఆశ్చర్యంగా చూసింది అమూల్య.

"అమూల్యా డియర్. నేనర్జంటుగా వేరే పనిమీద వెళ్ళాలి. ఇప్పటికే అరగంట లేటైంది. సో...ఫోర్త్ ఫ్లోర్‌లో వుంది శ్రీహర్ష ఆఫీసు. నువ్వెళ్ళి పరిచయం చేసుకో. అతనికి నేను విషయం మొత్తం చెప్పాను" అన్నాడు సామంత్.

ఆమె ఆశ్చర్యంగా, భయంగా చూసింది.

"డోంట్ వర్రీ. నువ్వతన్ని చూడలేదు కనుక ఇలా భయపడుతున్నావ్. చూస్తే నీకే తెలుస్తుంది నువ్వెంత భ్రమపడ్డావో..." నవ్వుతూ అంటున్న భర్తని చూసి-

"పోనీ ఒక్క నిముషం వచ్చి పరిచయం చేసి వెళ్ళిపోకూడదూ?"

"సారీ డియర్. అతను నన్ను చూస్తే నిముషాలు కాదు. కొన్ని గంటల పాటు వదలడు. చెప్పానుగా అవతల అర్జంట్ పనుందని. డోంట్ వర్రీ! బైదిబై-రాత్రి మనం విక్రమ్ వాళ్ళింటికి వెళ్ళిన విషయం చెప్పకు."

"కానీ...కొత్త కదా..."

"కొత్తలో అలాగే వుంటుంది. అలవాటైతే నేనొస్తానన్నా రావు. అనుభవంమీద నీకే తెలుస్తుంది" అన్నాడు.

అమూల్య మాట్లాడలేదు.

నెమ్మదిగా కారు దిగింది.

"నేనో గంటలో వస్తాను. బై..." అన్నాడతను కారు స్టార్ట్ చేస్తూ.

తలూపింది అమూల్య.

కారు స్టార్టు చేసి-తల బయటకు పెట్టి ఆమెని చూసి నవ్వుతూ-

"కొత్త జీవితంలోకి అడుగుపెట్టబోతున్న నీకు నా శుభాకాంక్షలు—"

చిన్నగా నవ్వి-తలెత్తి పైకి చూసింది.



ఆమెకు దిగులుగా భయంగా వుంది.

అసలీ నగరంలో ఆడ - మగా తేడా లేకుండా - అంతా ఒకేలా వున్నారు.

రాత్రి పార్కర్-విక్రమ్-ఉదయం చకిత...

ఇప్పుడు తను కలుసుకోబోయే వ్యక్తి కూడా అలాంటి వాడే అయ్యుంటాడు. పైగా అతని దగ్గర తాను ఉద్యోగంకూడా చేయాలి.

వణుకుతున్న పాదాలతో నెమ్మదిగా లోపలికొచ్చి లిఫ్ట్ ఎక్కింది.

లిఫ్ట్ దిగి ఆ ఫ్లోర్‌లోకి అడుగుపెట్టిన ఆమె ఆశ్చర్యపోయింది.

ఆ ఫ్లోరంతా చాలా నీట్‌గా-అందంగా-గొప్పగా వుంది. ఎక్కడా అంగుళం మేరకూడా నేల కనిపించకుండా - కార్పెట్ వేసి - అందమైన ఇన్‌డోర్ ప్లాంట్స్‌తో చాలా అపూర్వంగా వుంది.

"ఎవరు కావాలి మేడమ్?" ఆఫీస్ బాయ్ అడిగాడు.

"మేనేజింగ్ డైరెక్టర్" అంది అమూల్య.

లోపలికెటు వెళ్ళాలో చెప్పాడతను.

ఆమె నెమ్మదిగా అన్ని డిపార్ట్‌మెంట్స్ దాటుతూ నడుస్తోంది. టైప్‌రైటర్ శబ్దం-కాయితాల రెపరెపలు-ఏవో మెషిన్స్ చేసే సున్నితమైన చప్పుళ్ళు తప్ప మనుషుల మాటలు వినిపించడం లేదు. వినిపించినా చాలా నెమ్మదిగా-గుసగుసలాడినట్లు వినిపిస్తున్నాయి.

ప్రతి డిపార్ట్‌మెంట్‌కీ ముందు బోర్డులున్నాయి.

శ్రీహర్ష-

మేనేజింగ్ డైరెక్టర్-

అని గోల్డ్ కలర్ అక్షరాలతో చెక్కివున్న డోర్‌మీద చెయ్యేసి నెట్టబోయిన అమూల్య చేయి ఎందుకో వణికింది.

మనసు ఉలిక్కిపడినట్లనిపించింది.

డోర్ నెట్టగానే గ్లాస్ ఛాంబర్స్‌లో ఎలక్ట్రానిక్ టైప్‌రైటర్ ముందు కూర్చుని వేగంగా టైప్‌చేస్తున్న సోఫియా తలెత్తిచూసిందామెను.

ఎర్రంచు తెల్ల జరీచీరెలో తలస్నానం చేసిన వత్తయిన శిరోజాల

వెనక తెల్లగులాబీ తొంగిచూస్తూ తెల్లటి ముత్యం ముక్కుమీద తళుక్కున మెరుస్తూ చాలా సింపుల్‌గా అతి సాధారణమయిన అలంకరణలో వున్న ఆమెలో మూర్తీభవించిన స్నిగ్ధత్వాన్ని, సౌందర్యాన్ని, రమణీయతను చూసి ఆమె దిగ్భ్రాంతి చెంది టైప్‌చేస్తున్న ఆమెవేళ్ళు అప్రయత్నంగా ఆగిపోయాయి.

సోఫియా రెప్పవేయడం మర్చిపోయింది.

అమూల్యకేం చేయాలో తోచలేదు. ఆమెకు చికాగ్గా అనిపించింది.

ఈ పాడుసిటీలో అందరిదీ ఒకే మనస్తత్వం.

"ఎం.డి.గార్ని కలవాలి" అంది అమూల్య.

సోఫియా ఉలిక్కిపడి——

"ఎవరు?" అంది.

"యం.డి." అంది అమూల్య.

"మీ పేరు?" అడిగింది ఇంటర్‌కమ్ అందుకుంటూ.

"మిసెస్ సామంత్!"

ఒక్కక్షణం ఆమెవేపు చూసింది సోఫియా.

సామంత్!

ఆమె పెదవులమీద చిన్న హాసరేఖ మెరిసింది.

"సర్...మిసెస్ సామంత్ మిమ్మల్ని కలవాలనుకుంటున్నారు" అని ఇంటర్‌కమ్‌లో చెప్పి ఫోన్ పెట్టేసి–

"వెళ్ళండి బాస్ పిలుస్తున్నారు" అంది సోఫియా.

అమూల్య నెమ్మదిగా కదిలి నల్లగా నిగనిగలాడుతున్న డెకొలాం డోర్‌మీద బంగారు రంగులో వున్న నాబ్‌మీద చెయ్యేసి లోపలికి నెట్టింది.

తలుపు కొంచెంగా తెరుచుకుని ఏదో వింతయిన పరిమళం ఆమెను చుట్టుముట్టింది.

తలుపునెట్టి లోపలికి అడుగుపెట్టి తలుపు వదిలింది.



ఆమె వెనకే తలుపు మూసుకుంది.

ఎదురుగా–

తెల్లటి సూట్‌లో నేవీ బ్లూ టై కట్టుకుని ఉంగరాలజుట్టు గాలికి ఎగురుతుండగా–

ట్రిమ్ చేసిన గడ్డంతో ఠీవిగా కూర్చుని ఏదో ఫైల్ తిరగేస్తున్న ఆ వ్యక్తిని చూసి–

చిన్నగా, బెరుగ్గా నవ్వి అంది.

"నమస్తే!"

తలెత్తి చూశాడతను.

"నీవు తొలిప్రొద్దు సుసుమంచు తీవ సోనవు——

నీవు వర్షాశరత్తుల నిబిడ సంగ——

మమున బొడమిన సంధ్యాకుమారి–"

నెమ్మదిగా లేచాడతను.

"నీవు తిమిర నిశ్వసముల మాసి కుములు శర్వ

రీ వియోగకపోల పాళికవు నీవె"

ఆశ్చర్యమో, ఆనందమో, విషాదమో, వియోగమో–

అనుభూతికి ఆవలి ఒడ్డున భావాతీతమయిన సమాధిలో మునిగి సప్తసముద్రాలు ఒక్కపెట్టున ఘోషిల్లినట్లు అతను చూస్తున్నాడామెను.

"నీవె నిట్టూర్పు–నీవె కన్నీరు–విశ్వ

వేదనా మూల్య భాగ్యమీవె–నిజమ్ము

నే గళమ్మర పాడుకొనిన యభాత్

శోక గతమ్ములందివె శోక గీతివి!

ఊర్వశీ! ప్రేయసీ!"

కృష్ణపక్షం అతనిగుండెల్లో గుసగుసలాడుతోంది.

స్వప్నంలో వరమివ్వ వచ్చిన దేవత హఠాత్తుగా వాస్తవంలో ప్రత్యక్షమయినట్టు——

నిలువునా చలిస్తూ–

చంచలిస్తూ, ప్రజ్వరిల్లుతూ—

నిరాశ విరిగి ముక్కలై నిబిడాంధకారం కరిగి వెన్నెల ముద్దయినట్లు అతని పెదవులు వణుకుతున్నాయి.

కళ్ళు చెమ్మగిల్లుతున్నాయి.

రెప్పవేస్తే కమ్మని కల కరిగి పోతుందన్న భయంతో–

అలాగే—

యుగాల నిరీక్షణ గడ్డకట్టిన వీక్షణాలతో—

విచలితుడై—

కాంతి తీరాన నిల్చున్న గంధర్వ కన్యలా వున్న ఆమెను చూస్తున్నాడు.

ఆమె తల దించుకుంది.

నల్లసముద్రం రెండు పాయలై మధ్యన తెల్లదారి ఇచ్చినట్టు–
ఆమె పాపిటను చూశాడు.

నల్లసముద్రంనుంచి ఉదయిస్తున్న నిండు చంద్రుడిలా వున్న ఆమె తలలోని తెల్లగులాబీని చూస్తున్నాడు.

ఆమె కనుబొమలు, కనురెప్పలు, చెక్కిళ్ళు, విల్లులా వంగిన పెదవులు అన్నీ ఎన్ని చీకటిరాత్రుల కఠోర తపస్సుతో సాధించి, స్పందించి ఇప్పటికీ చెక్కుచెదరని అమూల్య సంపదలా నిక్షిప్తం చేసుకున్న ఆ జ్ఞాపకాలు—

ఇప్పుడు ఎదురుగా నిలబడి,
సాక్షాత్కరించి, సారూప్యమై నిలిచి,
ఆమె తలెత్తి చూసింది.
అతను అలాగే చూస్తున్నాడు.

ఆమెకు విసుగనిపించింది. చికాకును బలవంతాన అణచుకుంటూ—

"సర్" అంది.



కలవెదిరి మెలకువొచ్చి భయంకరమయిన వాస్తవం తనముందు నిలబడుతుందేమోనని అనుమానంగా చూశాడామెను.

అంతలో ఫోన్ మోగింది.

ఆమెనే చూస్తూ అతను రిసీవర్‌తీసి పక్కనపెట్టాడు.

అతని ప్రవర్తన, అతని చూపులు ఆమెకు వింతగా, ఆశ్చర్యంగా వున్నాయి.

"నా పేరు అమూల్య. మిసెస్ అమూల్యా సామంత్!"

కొంచెం తీవ్రంగా అందామె.

ఉలిక్కిపడ్డాడతను.

స్పృహలోకొచ్చి చప్పున నవ్వి అన్నాడు.

"యస్....నాకు తెలుసు. సామంత్ చెప్పాడు. అరెరె...అలా నిలబడే వున్నారె...అయాం సారీ...కూర్చోండి."

హడావుడిగా ఆమెదగ్గరకొచ్చి అన్నాడు.

కూర్చోబోతున్న ఆమెను–

"ఒక్కక్షణం" అన్నాడు.

ఆమె నిలబడింది.

అతను జేబులోంచి హ్యాండ్ కర్చీఫ్‌ను బయటకుతీసి నీట్‌గా, శుభ్రంగా, తళతళ మెరుస్తున్న ఆ కుర్చీని మరోసారి తుడిచి—

"యస్. ఇప్పుడు కూర్చోండి" అన్నాడు.

ఆమె పట్టరాని ఆశ్చర్యంతో సతమతమయింది.

అతను రెస్టులెస్‌గా, కంగారుగా పచార్లుచేస్తూ–

"అన్నట్టు మీరేం తీసుకుంటారు? కాఫీ–టీ–కూల్‌డ్రింక్స్."

ఆమె జవాబు చెప్పేంతలో బజర్ నొక్కాడు.

ఆఫీస్‌బోయ్ వచ్చాడు.

"వెంటనే—చాలా అర్జంట్—కాఫీ—టీ—ఇవ్వు" అన్నాడు.

ఎప్పుడూ గంభీరంగా కూర్చుని చెప్పేబాస్ ఈరోజు హడావుడిగా తిరుగుతూ ఆర్డరిస్తుంటే రవ్వంత ఆశ్చర్యంతో బాయ్ ఫ్లాస్కులోవున్న కాఫీని—టీని రెండు కప్పుల్లోపోసి టేబుల్‌మీదపెట్టి వెళ్ళిపోయాడు.

"తీసుకోండి. యస్...మీ కోసమే. అఫ్‌కోర్స్...అలవాటు లే పోతే వన్‌మినిట్" హడావుడిగా వేగంగావెళ్ళి ఫ్రిజ్ తీసి చేతికి నాలుగు చొప్పున రెండుచేతుల్లో ఎనిమిది కూల్‌డ్రింక్స్ తీసి టేబుల్‌మీదపెట్టి కంగారుగా బాటిల్స్ ఓపెన్‌చేస్తూ–

"ఇవి తీసుకోండి ప్లీజ్. మొహమాట పడకండి" అన్నాడు.

"నో థాంక్స్. నాకేమీ వద్దు"

అతనో క్షణం ఆగి వెంటనే అన్నాడు.

"అఫ్‌కోర్స్—ఇష్టంలేకపోతే వదిలేయండి. పోనీ ఐస్‌క్రీం తీసుకుంటారా?" ఫ్రిజ్ వేపు వెళ్ళబోతున్న అతన్ని వారిస్తూ అంది.

"క్షమించండి. నాకేమీవద్దు. మీరు రిస్క్ తీసుకోవద్దు"

"రిస్కా?" నవ్వాడతను. "నో నో ఇట్సె ప్లెజర్. ఇట్సె ప్రివిలేజ్" రెండుచేతులూ రాసుకుంటూ వినయంగా అన్నాడతను.

మేనేజింగ్ డైరెక్టర్ అనగానే,

గంభీరంగా, ఆచితూచి మాట్లాడి తనను ఇంటర్వ్యూచేస్తూ ఆకలి చూపులు చూస్తాడని ఊహించిన ఆమెకు అతని ప్రవర్తన వింతగా, విచిత్రంగా అనిపించింది.

ఆమె నుదుటన మెరుస్తున్న చిరుచెమటనుచూసి విలవిల్లాడిపోయాడతను.

వెంటనే ఇంటర్‌కమ్ అందుకుని అన్నాడు.

"మిస్ సోఫియా—వాట్స్ ద హెల్ గోయింగ్ ఆన్ హియర్" తీవ్రంగా వున్న బాస్ కంఠానికి అదిరిపడి లేచి నిలబడి–ఇంటర్‌కమ్‌లో–

"వాట్ సర్" అంది సోఫియా.

"ఎ.సి. పనిచేయకపోతే ఎలక్ట్రిషియన్ని పిలిపించాల్సింది. ఎ లీస్టు వై డోంట్ యు ఇన్ ఫాం మి..."

ఆమె షాక్‌తిని ఏసీవేపు చూసింది.

"బట్‌సర్...ఏసీ పనిచేస్తూనే వుంది."

"ఈజిట్" ఆశ్చర్యంగా దానివేపు చూసి–



"ఇట్సాల్‌రైట్! రేపు నాకు గుర్తుచెయ్. ఈ ఏ.సి. మార్పించి వేరే పెట్టిద్దాం."

రెండునెలల క్రితమే జపాన్ నుంచి తెప్పించి ఇన్‌స్టాల్ చేసిన ఏ.సి.ని మార్పించాలి అంటున్న అతని అంతర్యం సోఫియాకు బోధపడలేదు.

"మీకు చెమటపడుతున్నట్టుంది. పోనీ ఫాన్ వేయనా?" అంటూ అటు వెళ్ళబోతున్న అతన్ని—

"వద్దు. అయాం ఆల్‌రైట్!" అంది అమూల్య.

"థాంక్యూ! థాంక్యూ వెరీమచ్!" అన్నాడతను ఆనందంగా.

"సర్! నేనొచ్చిన పని..." నెమ్మదిగా అంది.

అతనో క్షణం ఆమెను చూశాడు.

ఎందుకో అతని హృదయం కలుక్కుమంది.

వెన్నెల్లో మేఘాలమీద విహరిస్తూ పూల తారికలను ఏరుకుంటూ చంద్రుడితో దోబూచులాడుకోవల్సిన ఈ దేవకన్య యిలా ఈ మనుషుల మధ్య యంత్రాల నడుమ కేవలం కొన్ని కరెన్సీ నోట్లకోసం—కష్టపడాలి!!

హఠాత్తుగా సామంత్ మాటలు గుర్తొచ్చాయి.

'ఆమె ఒక్కతే ఇంట్లో కూర్చోవడం బోర్ ఫీలవుతుంది. అంచేత ఏదో కాలక్షేపం కోసం...'

హాయిగా ఊపిరి పీల్చుకున్నాడు.

"యస్! మీరేవిటి? యం. ఎ. తెలుగు కదూ!" అన్నాడు.

"అవును. ఇవిగో నా టెస్టిమోనియల్స్" బాగ్‌లోంచి తీస్తున్న కవర్‌ని చూసి కంగారుగా—

"నో...నో...నాట్ నెససరీ. మీరు కాపీరైటర్‌గా వుండండి. అంతే ఐ మీన్...అఫ్‌కోర్స్...ఇట్స్ యువర్ ఛాయిస్!"

తననే మాటలలో ఏ అక్షరం ఆమెను బాధపెడుతుందో, ఏ మాట ఆమె గుండెను గాయపరుస్తుందోనని సతమతమవుతున్నాడు.

"మీ యిష్టం. మీరే వర్క్ ఎలాట్ చేస్తే అది చేస్తాను" అందామె తల దించుకుని.

"నో! అలాగయితే సరే. ముందు అసలు డిపార్ట్‌మెంట్స్ చూపిస్తాను. రండి. మీకేది యిష్టమైతే అదే చేద్దురుగాని. ప్లీజ్!"

హడావుడిగా డోర్ దగ్గరకెళ్ళి డోర్ తీసి—

వినయంగా వంగి ఆమెకు దారిచ్చాడు.

ఇదంతా గమనిస్తున్న సోఫియా ఆశ్చర్యానికి అంతులేదు.

రాకుమారికి దారి చూపించే సేవకుడిలా అతను అతి వినయంగా ఆమె ముందు నడుస్తూ ఆమెను వెంటబెట్టుకుని కాపీరైట్ డిపార్ట్‌మెంట్‌కు తీసుకొచ్చాడు.

అతన్ని చూసి స్టాఫంతా లేచి నిలబడ్డారు.

అతనదేమీ పట్టించుకోలేదు.

"దిసీజ్ కాపీరైట్ డిపార్ట్‌మెంట్. ఇక్కడ కాప్షన్స్...అందీ ఐ మీన్ మీకు తెలిసేవుంటుంది. స్లోగన్స్ రాస్తారు. కష్టపడాల్సిన అవసరం ఏమాత్రం వుండదు. మిస్టర్ వర్మా! షి ఈజ్ అమూల్య. మన దగ్గర పని చేయడానికొచ్చారు."

బాస్ ఆమెకిస్తున్న గౌరవాన్ని చూసి అతి వినయంగా రెండు చేతులూ జోడించి ముందుకు వంగి నమస్కరించాడు కాపీరైట్ డిపార్ట్‌మెంట్ మేనేజర్ వర్మ.

ప్రధానమంత్రి హఠాత్తుగా తన ఆఫీస్‌కొచ్చి ఆఫీస్ చూస్తానంటే కంగారుపడినట్టు హడావుడి పడుతున్న బాస్‌ని స్టాఫంతా ఆశ్చర్యంగా చూస్తున్నారు.

ఓ క్షణం సెక్షన్ మధ్యలో నిలబడి మొత్తం చూశాడు.

ఆ తర్వాత కిటికీ దగ్గరున్న వర్మ సీటు దగ్గరకొచ్చి—

"మిస్టర్ వర్మా! మీరు యిక్కణ్నుంచి వేరే ఎక్కడయినా-అంటే యిదే సెక్షన్‌లో ఎక్కడయినా మీ సీట్ అరేంజ్ చేసుకోండి. మేడం! దయచేసి ఒక్కసారిలా వస్తారా?" వినయంగా పిలిచాడు.

ఆమె అక్కడికొచ్చింది.



"ఇక్కడ మీకు కన్వీనియంట్‌గా వుంటుందేమో చూడండి! తల తిప్పితే ఈ కిటికీలోంచి మంచి వ్యూ కనిపిస్తుంది. కరెంట్ పోయి ఎ. సి. పనిచేయకపోతే యిదిగో... ఈ కిటికీ గ్లాసెస్ తీస్తేచాలు. మంచి గాలి, వెలుతురు వస్తాయి. అఫ్‌కోర్స్! ఈ టేబుల్ చెయిర్‌కి బదులు వేరేవి అరేంజ్ చేయిస్తాను. మీకు... స్పెషల్‌గా మీ టేబుల్‌మీద ఫోన్ పెట్టిస్తాను. ఐ థింక్... ఈ సీటు మీకు నచ్చుతుందనుకుంటాను" అన్నాడు.

అంతమంది స్టాఫ్‌లో కేవలం అతనిదగ్గర ఉద్యోగం కోసం వచ్చిన తనకు అంత గౌరవమిచ్చి అతను ప్రవర్తిస్తుంటే ఆమెకు సిగ్గుగా వుంది.

నెమ్మదిగా తలవూపింది.

"వెల్ మిస్టర్ వర్మా! మేడంకి లైట్ వర్క్ యివ్వండి. డోంట్ సీరియస్ హర్. మరో విషయం. ఆమెకు అటెండెన్స్‌తో నిమిత్తం లేదు. తన కిష్టం వచ్చినప్పుడు వస్తుంది. లేనప్పుడు లేదు. ఓ. కే."

వింతగా వింటూ ఆశ్చర్యంతో నోరుతెరిచి అప్రయత్నంగా తలూపాడు వర్మ.

"రండి. రేపటికల్లా మీ సీటు రెడీగా వుంటుంది. అఫ్‌కోర్స్! సీటంటే మీరు సీట్లోనే కూర్చోవాలి, పనిచేయాలి అని కాదు నా ఉద్దేశం. యు ఆర్ ఎట్ లిబర్టీ. అసలీ ఆఫీస్ స్టాఫ్ అంతా మీదేననుకోండి. ఓ.కే. ప్లీజ్! వెళదాం రండి."

అనవసరంగా నవ్వుతూ, అతిగా కంగారుపడుతూ, హడావుడి చేస్తున్న అతన్ని అంతా ఓ వింతను చూసినట్టు చూడసాగారు.

ఆమె పక్కనే వినయంగా నడుస్తూ—

"సారీ! ఇప్పటికే మీకు చాలా శ్రమ కలిగించాను. అయాంసారీ!" అన్నాడతను యిబ్బందిగా నవ్వుతూ.

ఆమె నవ్వి—

"నేను మీ దగ్గర ఉద్యోగం చెయ్యడానికొచ్చానేగానీ, మీ ఆఫీస్ ఇన్‌స్పెక్ట్ చెయ్యడానికి రాలేదు. దయచేసి నన్ను మీ స్నేహితుడి భార్యలా కాకుండా మీ దగ్గర పనిచేసే ఓ మామూలు ఉద్యోగస్తురాల్లా చూడండి" అంది.

అతను మాట్లాడలేదు.

ఓ బాధావీచిక అతని ముఖంలో క్షణకాలం కదిలి మాయమైంది.

"ఇట్సాల్ రైట్! మీకు ఎలా సంతోషంగా వుంటే అలా చేస్తాను. యు నో! నాక్కావలసింది మీ ఆనందం. అంతే" అన్నాడతను డోర్ తీస్తూ.

అమూల్య మనస్ఫూర్తిగా నవ్వింది.

నవ్వుతూ లోపలికి అడుగుపెట్టింది.

అక్కడ—

కుర్చీలో కూర్చున్న సామంత్ యిద్దర్నీ చూసి నవ్వుతూ అన్నాడు.

"ఎలా వుంది బాస్ నీ కొత్త కాపీరైటర్?"

సామంత్‌ని చూసిన శ్రీహర్ష నవ్వాడు. ఆ నవ్వులోని విషాదాన్ని గమనించి ఆనందంగా, తృప్తిగా నవ్వుకున్నాడు సామంత్.

శ్రీహర్ష ముఖం ఉద్వేగంతో కందిపోయి అలసిపోయినట్టుండడం కూడా గమనించాడతను.

అమూల్య హాయిగా నవ్వుతూ వుంది.

అతను కసిగా పళ్ళు నూరాడు.

తన మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించాడు.

గెలుపు తనదే. సాధించిన విజయానికి గర్వపడాలో, దుఃఖపడాలో అర్థంకాలేదతనికి.

అయితే అతనికి తెలీదు—

తనకు తెలియకుండానే ఏదో పైశాచిక ఆనందం తన మనసులో తాండవిస్తోందనీ, దుఃఖం తాలూకు నీడలు క్రమంగా దూరమవుతూ తన లోని రాక్షసుడికి ఊపిరిపోస్తున్నాయనీ—

శాడిజం—

అవును. దాని తాలూకు తొలి బీజం ఆ క్షణంలోనే అతని మనసులో పడింది.

"ఎప్పుడొచ్చావ్?" అడిగాడు శ్రీహర్ష.



"నువ్వు నీ కాపీరైటర్ని సగౌరవంగా, సవినయంగా అత్యంత శ్రద్ధాసక్తులతో వెంటబెట్టుకుని సెక్షన్‌లోకి తీసుకెళుతున్నప్పుడు..."

నవ్వుతూ అతని ముఖాన్ని గమనిస్తూ అన్నాడతను.

శ్రీహర్ష నవ్వలేదు.

అమూల్య తలదించుకుని నిలబడే వుంది.

కూర్చోమని చెప్పాలనుకున్నాడుగానీ సామంత్ సమక్షంలో తనకా అధికారం లేదనిపించింది

సామంత్ సిగరెట్ వెలిగించాడు.

అప్పుడు గుర్తొచ్చింది శ్రీహర్షకు తానింతవరకూ పైప్ వెలిగించలేదని. సామంత్ నోట్లోని పొగ అమూల్య ముఖంమీదుగా పాకి గదంతా వ్యాపిస్తోంది.

మల్లెపూవులాంటి పసిపాపను సిగరెట్ పొగమధ్యలో నిల్చోబెట్టినట్టు బాధపడ్డాడు శ్రీహర్ష.

నెమ్మదిగా వెళ్ళి తన సీట్లో కూర్చున్నాడు.

"రేపు జాయినవమన్నాను" అన్నాడు సామంత్‌ని చూస్తూ.

గట్టిగా నవ్వాడు సామంత్.

"నాకు చెప్పొద్దురా! ఎప్పుడు జాయిన్ చేసుకుంటావో, ఎప్పుడు ఇంటికి పంపిస్తావో నీయిష్టం. ఇకనుంచి ఆమెమీద సర్వాధికారాలు నీకున్నాయి. బిజినెస్ అధికారిగా" అన్నాడు.

చిన్నగా నవ్వాడు శ్రీహర్ష.

అమూల్య భర్తకూర్చున్న కుర్చీని ఆనుకుని నిలబడింది.

శ్రీహర్ష తన మనసునెవరో ముల్లుతో గుచ్చుతున్నట్లు ఫీలయ్యాడు.

సిగరెట్ పొగ ఆమె ముఖంమీద దట్టంగా కమ్ముకుంటే చేత్తో విదిలించసాగింది. అప్పుడన్నాడు శ్రీహర్ష.

"కూర్చోండి మేడం. నిలబడే వున్నారేం?"

చప్పున తల వెనక్కితిప్పి భార్యని చూస్తూ

"అదేవిటి అమూల్యా! ఎంత నీ బాస్‌అయితే మాత్రం వీడు నా

ఫ్రెండ్. వాడిముందు నిలబడితే పాపం వాడెంత బాధపడతాడో ఆలోచించు కమాన్ కూర్చో" అన్నాడు సామంత్.

ఆమెవచ్చి అతని పక్కన కూర్చుంది.

వాళ్ళిద్దర్నీ చూస్తుంటే సామంత్‌కెందుకో ఎక్సయిటింగ్‌గా ఆనందముగా వుంది.

మిత్రుడివేపు ధైర్యంగా చూడలేకపోతున్నాడు శ్రీహర్ష.

తన ప్రాణానికి ప్రాణంగా ప్రేమించిన ప్రియురాలు–

తన ప్రాణస్నేహితుడికి భార్యపడం–

జీవితంలో ఇంతకన్నా డ్రామా ఏముంది?

"ఏంటి గురూ. కొత్తగావచ్చిన నీ అతిథికి మర్యాదలు చాలా అద్భుతంగా జరిగినట్టున్నాయి." అన్నాడు టేబుల్ మీదున్న కూల్‌డ్రింక్ బాటిల్స్ కప్పులూ చూస్తూ.

"నీకు జరగలేదని బాధగావుందా?" బలవంతంగా నవ్వాలని ప్రయత్నించాడు శ్రీహర్ష.

"ఎవరికెక్కడ ఎలా రాసిపెట్టుంటే అలా జరుగుతుంది. ఏమంటావ్?"

అతని కళ్ళలోకి చూస్తూ అన్నాడు సామంత్.

చప్పున చూపు మరల్చుకుని "అవునవును! అంతేకదా మరి" అన్నాడు శ్రీహర్ష.

'అవున్రా! అంతే ఎంత కప్పిపుచ్చుకుందామని ప్రయత్నించినా నీకళ్ళలో తడబాటును దాచుకోలేకపోతున్నావ్! పాపం ఆనందంగా నీ ప్రియురాలితో కలిసి గడుపుతున్న సమయంలో పుడకలా నేను దూరించి మీ ఆనందాన్ని దెబ్బకొట్టాను కదూ...'

"ఇంతకూ మీ కాపీరైటర్‌కు జీతమెంతిస్తున్నావ్?" అడిగాడు సామంత్.

శ్రీహర్ష ఓక్షణం ఆమెను చూశాడు. సరిగ్గా అప్పుడే ఆమె అతన్ని చూసింది.



ఎందుకో ఆ క్షణంలో అతనికి ఆమెచూపులో ఆశ, ఉత్సుకత కనిపించాయి. అప్పుడనిపించిందతనికి.

నిజంగా ఇంటిదగ్గర బోర్‌కొట్టి ఉద్యోగం చేస్తుందా లేక ఆర్థికపరమైన ఇబ్బందులవల్లా.. మరోసారి ఆమెను చూశాడు.

ఆమె కళ్ళలో ఆత్రుత, ఉద్విగ్నత, ఉత్కంఠత–

సో సామంత్ తనతో అబద్ధం చెప్పాడు.

కాలక్షేపం కోసం ఉద్యోగంచేస్తున్న వాళ్ళెవరూ జీతంవిషయంలో అంత ఆదుర్దాగా చూడరు. నిరీక్షించరు. అతను చిన్నగా నవ్వి

"ఎంతకావాలో చెప్పు" అన్నాడు.

"ఉద్యోగం చేస్తోంది నేనుకాదు. మాఆవిడ" అన్నాడు సామంత్.

"చెప్పండి. మీకెంత కావాలో." అడిగాడు నవ్వుతూ శ్రీహర్ష.

తలదించుకుని అంది అమూల్య.

"అందరికీ ఎలా ఇస్తున్నారో నాకు అలాగే ఇవ్వండి. మీఇష్టం"

ఆకాశమార్గాన మేఘాల రథంమీద వెన్నెల కన్యలా విహరిస్తూ తారల తోరణాల్ని అందుకుంటూ వుండాల్సిన ఆమె. ఏ సబ్బుల కంపెనీకో ఏ ఎరువుల ఫాక్టరీకో కాప్షన్స్‌రాసి జీతంకోసం ఆశగాచూస్తూ..

తల విదిలించాడతను.

ఫోనందుకుని ఎకౌంట్స్ మేనేజర్ అరవిందన్‌ను అడిగాడు.

"కాపీరైటర్‌కు మనమిస్తున్న జీతం ఎంతో చెప్పగలరా?"

"మూడువేల ఐదువందలు సర్! అఫ్‌కోర్స్ ఫ్రెష్ అపాయింట్‌మెంట్ అయితే రెండువేలిచ్చి గ్రాడ్యుయల్‌గా పెంచుతాం"

"ఐసీ. ఓపని చేయండి మిస్టర్ అరవిందన్. మనదగ్గర కొత్తగా ఓ కాపీరైటర్ అపాయింట్ అవుతున్నారు. పేరు మిసెస్ అమూల్య. ఆమెకు నాలుగువేలు ఫిక్స్‌చేయండి థాంక్యూ..." ఆశ్చర్యంతో చూస్తోంది అమూల్య అతన్ని.

ఆనందంగా గమనిస్తున్నాడు సామంత్ అతన్నే.

ఫోన్ పెట్టి–

"విన్నావుగా జీతమెంతో" అన్నాడు నవ్వుతూ.

"అప్సరే. అందరికీ ఎంతిస్తున్నావ్?" అడిగాడు.

"అది నీకెందుకు? నా ఆఫీస్ నా ఇష్టం" అన్నాడు నవ్వుతూ.

'యస్. నీ ప్రియురాలు...నీ ఇష్టం...నాకెందుకు?' కసిగా అను కున్నాడు.

"చూశావా అమూల్యా! నువ్వంటే వాడికెంత ప్రాణమో" నవ్వుతూ భార్యనిచూసి అన్నాడతను.

"థాంక్స్" అతన్నిచూసి నవ్వుతూ అందామె.

'నీ అపూర్వమైన అందాన్ని నగ్నంగా రోజులతరబడి ఆనుభవించి నందుకు వాడు చెప్పాలి కృతజ్ఞతలు నీకు. అసలు మరి అంతటి గొప్ప అనుభవాన్ని నీద్వారా పొందబట్టే ఎక్కువజీతమిచ్చి నీ ఋణం తీర్చు కోవాలనుకుంటున్నాడు. ఎన్ని లక్షలిచ్చినా నువ్వందించిన ఆ గొప్ప అను భవం ముందు చిల్లిగవ్వతో సమానంకదూ. థాంక్స్ అని ఎంత అందంగా ఆనందంగా చెప్పావ్. అలాచెబుతూ వాడి కళ్ళలోకి చూసినప్పుడు ఆనాడు నగ్నంగా వాడిముందు నిల్చున్న రోజులు గుర్తొచ్చాయికదూ! అలాగే నవ్వుతూ చూసేదానివికదూ...'

"సైనిబై అమూల్యా! నీకింత సహాయంచేస్తున్న నీబాస్‌కు ఆతిథ్యం ఇవ్వనా?" నవ్వుతూ ఆమె భుజంమీద చెయ్యేసి అన్నాడు సామంత్.

శ్రీహర్ష చప్పున తలదించుకున్నాడు.

"తప్పకుండా" అంది అమూల్య నవ్వుతూ.

ఉలిక్కిపడ్డాడు శ్రీహర్ష.

"విన్నావుగా అంచేత రేపురాత్రి డిన్నర్‌కు రావాలి నువ్వు"

"వద్దురా ఎందుకనవసరం.గా" అన్నాడు శ్రీహర్ష.

"షటప్! పార్టీఇవ్వమని నువ్వేగా అడిగావ్. ఇప్పుడిస్తానంటే వద్దం టున్నావ్ అంతా నీయిష్టమేనా?" అన్నాడు సామంత్.

"రేపురాత్రి తప్పకుండా రావాలి మీరు" నవ్వుతూ అంది అమూల్య.

"చూశావా అంత ప్రేమగా, ఆత్మీయంగా పిలుస్తుంటే కాదనడానికి నీ మనసెలా ఒప్పుతోందిరా?"



శ్రీహర్ష అతన్ని చూశాడు.

చాలా కేజువల్‌గా నవ్వుతూ చూస్తున్నాడు సామంత్.

"అంచేత—నువ్వు రేపు తప్పకుండా డిన్నర్‌కి రావాలి" అన్నాడు.

తలదించుకుని "అలాగే" అన్నాడు శ్రీహర్ష.

"బైదిబై పార్టీ హోటల్లో అరేంజ్ చేస్తాను. నీతోపాటు నీ స్టాఫ్ అందర్నీ పిలుస్తున్నాం."

"స్టాఫంతానా?" ఆశ్చర్యంగా అన్నాడు శ్రీహర్ష.

"యస్ మై ఫ్రెండ్-నీ స్టాఫ్‌లో కొత్త మెంబర్ చేరిన సందర్భంగా పార్టీ! ఏమంటావ్ డియర్?" ఆమె భుజాన్ని నొక్కి అన్నాడు సామంత్.

"అసలు అందరూరండి" అంది అమూల్య.

"అలాగే" అన్నాడు శ్రీహర్ష.

"వెల్...అయితే మాకు సెలవామరి?" లేచి నిల్చున్నాడు సామంత్.

అమూల్య కూడా నిలబడింది.

శ్రీహర్ష చేతిని నొక్కుతూ అన్నాడు సామంత్.

"మనం చాలా దగ్గరయిపోయాం హర్షా! అయాం సో హేపీ!"

* * * *

"మే ఐ కమిన్?"

తలెత్తి చూసింది అమూల్య.

తల లోపలికిపెట్టి నవ్వుతోంది చకిత.

"ప్లీజ్ కమిన్" అంది అమూల్య.

బ్లూ జీన్స్ ప్యాంట్‌మీద స్కై కలర్‌షర్ట్ టక్‌చేసి భుజాలమీద పడుతున్న కురుల్ని సుతారంగా సర్దుకుంటూ నవ్వుతూ వచ్చింది చకిత.

"కూర్చోండి" అందిఅమూల్య సోఫా చూపిస్తూ.

"థాంక్యూ" అంటూ కూర్చుని సిగరెట్ తీసి వెలిగించిందామె.

"ఏమంటోంది మీ పనిమనిషి" అడిగింది అమూల్య నవ్వుతూ.

ఆమె పకాల్న నవ్వింది.

"అలా గొడవపడడం మా ఇద్దరికీ అలవాటే. మా గొడవ ఎంజాయ్ చేయడం ఇక్కడి వాళ్ళకీ అలవాటే!"

ఎంత ఆధునికంగా, ఆకర్షణీయంగా తయారయినా ఆమెలో ఏదో గ్రేస్ కనిపించింది అమూల్యకు.

"బైదిబై ఎక్కణ్నుంచి వచ్చారు?" అడిగింది చకిత.

"హైదరాబాద్ నుంచి వచ్చాం."

"హైదరాబాద్?" ఆశ్చర్యంగా అడిగింది.

"అవును ఏం? ఎందుకలా అడిగారు? మీదీ హైదరాబాదేనా" అంది అమూల్య.

"నో–కానీ హైదరాబాద్‌తో నాకు ప్రత్యేకమయిన అనుబంధం వుంది" అందామె సిగరెట్ పీల్చి.

"అలాగా–అయితే వుండండి. కాఫీ తాగుతూ చెబుదురుగాని" అంటూ లోపలికి వెళ్ళబోతున్న ఆమెను వారిస్తూ,

"ప్లీజ్! నో ఫార్మాలిటీస్! నేను తాగాల్సిందేదో ఐదు నిముషాల్లో వచ్చేస్తుంది. ప్లీజ్...అలా కూర్చోండి మీతో మాట్లాడాలి నేను"

అమూల్య ఆశ్చర్యపోతూ కూర్చుంది.

"మీ పేరేవిటన్నారు ఊర్వశి కదూ"

ఆమె కళ్ళలోకి చూస్తూ అడిగింది చకిత.

ఉలిక్కిపడింది అమూల్య.

ఊర్వశి!

రాత్రి సామంత్ కూడా తాగి తనను అలాగే పిల్చాడు.

"యామై కరెక్టు?" అంది నవ్వుతూ.

"లేదు. నా పేరు అమూల్య" అని–"ఊర్వశి అని ఎందుకనుకున్నారు?" అడిగింది.

"నిజం చెప్పండి. ఊర్వశి అనే పేరు మీరెక్కడా వినలేదా?" అంది సీరియస్‌గా.



"ఊర్వశి పేరు వినని వాళ్ళెవరుంటారు? మీరే చెప్పండి" అంది.

"అలాకాదు. ఊర్వశి పేరు మీకు ఏ విధంగానూ అన్వయించదా?" అందామె.

అమూల్య ఓ క్షణమాగి అంది.

"మీరు దేనిమీద ప్రమాణం చేయమంటారో చెప్పండి చేస్తాను. అంతేగానీ ఊర్వశి పేరుకూ నాకూ ఏమాత్రమూ సంబంధంలేదు."

ఆమె ఆశ్చర్యంగా చూసింది అమూల్యను.

"ఇదెలా సంభవం?"

అమూల్యను అలాగే చూస్తూ అనుకుంది చకిత.

"మీరెందుకిలా ఆశ్చర్యపోతున్నారో నాకర్థం కావడంలేదు" అంది అమూల్య.

ఇంతలో పనిమనిషొచ్చి విస్కీ నింపిన గ్లాసు, బాటిల్ తీసుకొచ్చి చకితకిచ్చింది.

అందుకుని–

"థాంక్యూ. వెళ్ళి వంట మొదలుపెట్టు" అంది.

ఆమె వెళ్ళిపోయింది.

చకిత అమూల్యను చూస్తూ–

"మీకేం అభ్యంతరంలేదుగా?"

అమూల్య నవ్వింది.

"నో...థాంక్యూ వెరీమచ్. అండ్ ఛీర్స్" అని గ్లాసెత్తి సిప్‌చేసింది.

"శ్రీహర్ష పేరు విన్నారా మీరు?"

ఉలిక్కిపడింది అమూల్య.

శ్రీహర్ష!

ఈమెకెలా తెలుసు? అసలేమిటిదంతా?

రాత్రి విక్రమ్, పార్కర్. ఉదయం ఈమె. ఆఫీస్‌లో శ్రీహర్ష. అన్నింటా చాలా పెక్యూలియర్‌గా తనచుట్టూ సాలెగూడులా అల్లుకున్నట్టు అనిపించిందామెకు.

తనో పెద్ద వలయంలో చిక్కుకుపోయినట్టు.

వీళ్ళంతా తనచుట్టూచేరి తననుచూసి వికటాట్టహాసంచేస్తూ తా
భయంతో వణికిపోతుంటే ఆనందిస్తున్నట్టు.

"చెప్పండి. శ్రీహర్ష తెలుసుకదూ మీకు?" అంది చకిత.

"తెలుసు" అంది అమూల్య.

"దేర్ యు ఆర్...అలాంటప్పుడు ఊర్వశి పేరుతో మీకు ప
చయం లేదని ఎందుకు అబద్ధం చెప్పారు?" చిన్నగా నవ్వి అం
చకిత.

"చూడండి! నాకు అబద్ధాలు చెప్పాల్సిన అవసరం, ఖర్మ
లేదు. అదీ ఉదయం పరిచయమై మధ్యాహ్నం నాతో మాట్లాడానికొచ్చి
మీతో అంతకన్నా లేదు. నేను చెప్పేది నిజం అని నిరూపించుకోవాల్సి
అగత్యంకూడా నాకులేదు. అండర్‌స్టాండ్?"

ఒక్క క్షణం చకిత ముఖం మ్లానమయింది.

విస్కీ రెండుసార్లు సిప్‌చేసి చివరికొచ్చిన సిగరెట్‌తో మరో సి
రెట్ వెలిగించుకుని,

"సారీ-మీరు హర్టు అయినట్టున్నారు క్షమించండి. పోనీ శ్రీహ
మీకెలా తెలుసో చెపుతారా ప్లీజ్" అంది.

"అంత అవసరమా మీకు?" అంది అమూల్య.

"అఫ్‌కోర్స్! అవసరమే!"

"ఏమిటో తెలుసుకోవచ్చా?"

"తెలుసుకుని మీరు చేయగలిగిందేమీ లేదని నాకు తెలుసు. కా
పోతే ఓ హృదయాన్ని శాంతింపజేయాలనీ, ఓ జీవితాన్ని చిగురింపజేయా
లని నా ప్రయత్నం-అంతే"

అర్థంకానట్టు చూసింది అమూల్య.

"మీకర్థంకాదని నేననుకున్నాను. అఫ్‌కోర్స్ శ్రీహర్ష మీకెలా ప
చయమో చెప్పమని నేను బలవంతం చేయను. అది మీ ఇష్టం. ఏమం
టారు?"



నవ్వుతూ అంటున్న ఆమెకళ్ళలో నీటితెరను గమనించినఅమూల్య
స్థాణువైపోయింది.

ఏమిటీ మనుషులు?

ఎందుకింత వింతగా, విచిత్రంగా, విభిన్నంగా ప్రవర్తిస్తుంటారు?

అసలు వీళ్ళందరికీ తననిచూస్తే ఏమనిపిస్తోంది.

ఉదయం శ్రీహర్ష ప్రవర్తన ఆమె మర్చిపోలేదు. తననో రాకుమా
ర్తెచేసి జస్టు బఫూన్‌లా ప్రవర్తించాడు.

"పతనమైపోతున్న ఓ జీవితాన్ని నిలబెట్టడానికి పదిష్టమయిన
పునాదులు, పదిమంది సహకారం అనవసరం మేడం. ఆత్మీయతతో
పలికిన ఓ చిన్న మాట చాలు. ఏమంటారు?" అంది చకిత.

ఆశ్చర్యంగా చూసింది అమూల్య.

విస్కీ తాగుతూ, సిగరెట్ పీలుస్తున్న ఆ యువతి యింత జీవిత
విశ్లేషణ చేస్తుందని ఊహించలేదామె.

"అందుకే అడుగుతున్నాను. ప్లీజ్ చెప్పండి. శ్రీహర్షతో మీకెలా
పరిచయం?"

"అతనిదగ్గర నేను పనిచేస్తున్నాను."

ఈసారి ఆశ్చర్యపోవడం ఆమె వంతయింది.

సగం గ్లాసు ఖాళీచేసి అంది.

"మీరు అతనిదగ్గర పనిచేస్తున్నారా?"

"అవును. ఏం?"

"ఎప్పట్నుంచి?"

"ఈరోజే జాయినయాను. రేపట్నుంచి ఆఫీస్ కెళ్ళాలి" అంది.

"ఐసీ!" వింతగా ఆమెను చూస్తూ తన ఊహకందని ఏదో అసం
పూర్ణ సమస్యని పరిష్కారం చేసే ప్రయత్నంలో ఆలోచిస్తూ అంది.

"శ్రీహర్ష మీకెలా తెలుసు?" అడిగింది అమూల్య.

చిన్నగా నవ్వి—

"మీకులాగానే నాకూ అతను బాసే" అంది.

దిగ్భ్రాంతిగా చూసింది అమూల్య.

ఆమె మనస్సులో ఆది, అంతం లేని ఆలోచనలు చెల తున్నాయి. జరుగుతున్న ఒక్కో సన్నివేశం, పరిచయమవుతున్న మ షులు తన జీవితాన్ని బలవంతంగా ఏదో మలుపు తిప్పాలని ప్రయత్ని న్నట్టు అనిపించిందామెకు.

"శ్రీహర్షతో అంతకుముందు పరిచయం లేదా మీకు?" అడి దామె.

"లేదు. కేవలం ఈరోజే చూశానతన్ని. పైగా నేను బొంబే క టంకూడా యిదే ప్రథమం. శ్రీహర్ష, మావారు స్నేహితులు. అం ఆయనదగ్గర ఉద్యోగం యిప్పించారు."

"కానీ అమూల్యా! శ్రీహర్షది కూడా హైదరాబాదే."

"సో వాట్? బొంబేలో వున్న హైద్రాబాదీయులంతా నాకు యాలని రూలేం లేదుగా?" కటువుగా అంది.

"అఫ్‌కోర్స్!" అంది చకిత.

ఆమె ఆలోచిస్తోంది.

లింక్ దొరికినట్లే దొరికి అంతులేకుండా పోతోంది. అసలు ఊర్వశి విషయం డైరెక్టుగా అడిగేస్తే...

విస్కీ తాగుతూ ఆలోచిస్తోన్న ఆమెనే చూస్తోంది అమూ శ్రీహర్షదికూడా హైదరాబాదే.

"దేవేంద్రుడు పిలుస్తున్నాడు వెళ్ళు ఊర్వశీ" భర్త మాట... "నిజం చెప్పండి. ఊర్వశి పేరుతో మీకేమాత్రం సంబంధం లేదా" ప్రశ్న.

శ్రీహర్ష వింత ప్రవర్తన—

ఆమెకు తల పగిలిపోతున్నట్టనిపించింది.

ఎక్కడో, ఎప్పుడో, ఏదో జరిగింది.

ఆ జరిగినదానికి తనను కేంద్రంగా తీసుకుని వీళ్ళంతా నాట మాడుతున్నారు. తనను బలిపశువును చెయ్యాలని ఉత్సాహపడుతున్నా



"ఏమీ అనుకోకపోతే, కోపం తెచ్చుకోకపోతే ఓ విషయంసూటిగా అడుగుతాను. జవాబు చెప్తారా?" అంది చకిత.

అమూల్యకికూడా ఈ మిస్టరీ ఏదో తెలిసిపోతే హాయిగా వుంటుం దనిపించింది. కనీసం అప్పుడయినా ఈ వ్యక్తుల వింత ప్రవర్తనకు అర్థం తెలుస్తుంది.

"తప్పకుండా. అడగండి" అంది.

ఆమె గ్లాస్ ఖాళీచేసి మరో పెగ్ పోసుకుని, లేచి ఫ్రిజ్ దగ్గరకెళ్ళి ఐస్‌క్యూబ్స్ తీసి గ్లాసులో వేసుకుని అక్కడే నిలబడి అంది.

"అయితే జాగ్రత్తగా వినండి. అఫ్‌కోర్స్! మీకు హర్ట్ కావొచ్చు. నే నాకు తెలిసిన నిజాన్ని, నేను చూసిన సత్యాన్ని మీకు చెప్తున్నాను. అందుకే నేనడిగే ఈ ప్రశ్నకు సూటిగా జవాబివ్వాలి మీరు?"

"అడగండి" ఉత్కంఠతో అడిగింది.

"శ్రీహర్ష జీవితాన్ని ప్రభావితంచేసి అతన్ని ఉత్తేజపరచి, అతని జీవనాన్ని మార్చివేసిన ఒకే ఒక స్త్రీ-ఆమె అసలు పేరేంటో నాకు తెలీదు. కానీ శ్రీహర్షకు తెలిసిన పేరు ఊర్వశి...కాదు. ఊహా..."

"హలో డార్లింగ్!"

పెద్దగా వినిపించిన స్వరానికి ఇద్దరూ తలుపువేపు చూశారు.

సామంత్ నవ్వుతూ లోపలికొచ్చాడు.

"మీట్ మై హస్బెండ్ మిష్టర్ సామంత్!" అంది అమూల్య.

"హలో! అయాం చకిత!" అంటూ చేయందించింది.

ఆమె చేతిలోని విస్కీగ్లాస్‌నీ, పెదవుల మధ్య సిగరెట్‌నీ, ఆమె వేషధారణనీ అమితాశ్చర్యంతో చూస్తూ చేయందించాడు సామంత్. సరిగ్గా సందేహాన్ని నివృత్తి చేసుకునే సమయంలో హఠాత్తుగా వచ్చిన అతన్ని చూసి ఆమెకు కోపం రాలేదు.

తనను ఆశ్చర్యంగా గమనిస్తున్న అతనిమీద జాలి కలిగింది.

"ఇక్కడే మన ఎదురుగా వున్న ఫ్లాట్‌లో వుంటున్నారు" అంది అమూల్య. భార్య నగ్నచిత్రం చూడ్డం, విక్రమ్‌తో పరిచయం సామంత్ వ్యక్తిత్వాన్ని చిత్రంగా మార్చేసింది. ఒక విధమైన విచ్చలవిడితనం

అతన్ని ఆవరించింది. విక్రమ్ దగ్గర పనిచేసే అమ్మాయిల ఫ్రీ సెక్స్ ఎక్కడో దాగివున్న రాక్షసత్వాన్ని బయటికి లాగి 'ఆడది' అనగానే ఓ ఆటవస్తువనే భావం అతనిలో బలంగా ముద్రించుకుపోయింది. ఆడదాన్ని సెక్స్ సింబల్‌గా తప్ప మరోలా చూడలేకపోతున్నాడు సామంత్.

"యస్! వి ఆర్ నైబర్స్!" అంది చకిత నవ్వుతూ.

"ఈజిట్! లవ్ దై నైబర్ అన్న సూక్తంటే పడిచస్తాను నేను"

పెద్దగా నవ్వింది చకిత.

"అలాగా! అయితే మీ ఆవిడకూడా పెళ్ళి కాకముందు మీ నైబర్ అయుండాలి" అంది విస్కీ సిప్‌చేస్తూ.

"ట్రాజడీ! ఒక రెండునెలల ముందు మీరు నాకు నైబర్‌లయుండే బావుండేది" అన్నాడు ఆశగా ఆమెను చూస్తూ.

"కానీ అలాంటి నైబర్స్ పళ్ళు రాలగొట్టడం నా హాబీ" అంది నవ్వుతూ.

సామంత్ ముఖం మాడిపోయింది.

చకిత అతన్నే చూస్తోంది.

అతని చూపులు, మాటలు...

నీ స్నేహితుడెవరో చెప్తే నీ మనస్తత్వం నేను చెప్తాను అనే లాజిక్‌తో పోలిస్తే యితనేవిధంగా శ్రీహర్షకు స్నేహితుడో ఆమెకు బోధపడలేదు.

అమూల్య కాఫీ కప్పుతో వచ్చి భర్త కివ్వబోయింది.

సామంత్ నవ్వి—

"మన అతిథులు ఏం తీసుకుంటే మనం అది తీసుకోవడం మర్యాద" అన్నాడు.

"ఆవిడ కాఫీ తాగరట" అంది అమూల్య నవ్వుతూ.

"అయితే నేనూ తాగను" అంటూ ఓ పెగ్ విస్కీ ఫిక్స్‌చేసుకుని చకితను చూసి అన్నాడు.

"మన పరిచయానికి గుర్తుగా ఛీర్స్!"



"పరిచయాలకు, ప్రణయాలకు గుర్తుగా తాగటం నా కలవాటు లేదు" అందామె.

"మరి?" ఆశ్చర్యంగా అడిగాడు సామంత్.

"అయామె లోన్లీ లేడీ మిస్టర్ సామంత్. విస్కీ నా నేస్తం. బట్ ...మీరు యింత అందమైన భార్యను పెట్టుకుని విస్కీని తోడుగా చేసుకున్నారంటే...ఐ థింక్...సమ్‌థింగ్ రాంగ్ విత్ యూ..."

"స్ట్రాంగ్ నట్!" మనస్సులో కసిగా అనుకున్నాడు సామంత్.

"నథింగ్ రాంగ్ మిస్! నాకో చిన్న సందేహం. మీరు తలుచుకుంటే చేరాదిమంది మీకు దాసానుదాసులౌతారు. అలాంటప్పుడు విస్కీని నేస్తంగా ఎందుకు ఎంచుకున్నారు?"

ఆమె షర్టుకింద బ్రా వుందో లేదో అంచనావేస్తూ అన్నాడు.

"ఎందుకంటే విస్కీ మాట్లాడదు. చెత్తప్రశ్నలడగదు. మౌనంగా తన డ్యూటీ తాను చేసుకుపోతుంది గనుక" అంది చకిత.

ఖంగుతిన్నాడు సామంత్.

అమూల్య కాఫీ తాగుతూ ఇద్దర్నీ గమనిస్తోంది.

భర్త చూపుల్లోని ఆకలిని గమనించిందామె.

చకితలోని నిర్లక్ష్యాన్నీ, వ్యంగ్యాన్నీ అర్థంచేసుకుంది.

ఆమె గ్లాస్ ఖాళీచేసి అమూల్యను చూసింది.

అమాయకంగా తననే చూస్తున్న ఆమెను చూడగానే మనస్సు లోలమధ్య ఏదో చిన్న కదలిక.

భగవంతుడి మెడలో అలంకరించాల్సిన పూవు తాగుబోతు చేతికి చిక్కుకున్నట్టు.

తల విదిలించి సిగరెట్ వెలిగించుకుంది.

విస్కీ ప్రభావంవల్ల ఆమె అందమయిన, విశాలమయిన కళ్ళలోని సన్నని ఎర్రజీరను, చెక్కిళ్ళమీద పూస్తున్న కుంకుమరంగును ఆసక్తిగా గమనిస్తున్నాడు సామంత్.

"ఓకే మిస్టర్ సామంత్! బై! అమూల్యా...థాంక్యూ వెరీమచ్ ఫర్ యువర్ నైస్ కంపెనీ" అని వెళ్ళిపోయిందామె.

* * * *

"నా వొంటి నిగనిగల వంటి శయ్యను సజ్జితం చేశాను.
నా కంటి మిలమిలల వంటి మధువు పాత్రల నింపాను.
తరమాణమై ప్రభూ...నా
తనువు స్వీయ యౌవన భారాన తడబడి పోతూన్నది"

అద్దంముందు నిలబడి జడలో మల్లెచెండును తురుముకుంటూ తన రూపాన్ని చూసుకున్న అమూల్య మనసులో ఆ కవిత మెదిలి చిన్నగా నవ్వుకుంది. చాలా జాగ్రత్తగా, శ్రద్ధగా అలంకరించుకుంది. పాలపిట్ట లాంటి చీరె జాకెట్టులో ప్రబంధ నాయికల రమణీయతను నిక్షిప్తం చేసుకుని పొరపాటున దేవలోకంనుంచి ఆ గదిలో ప్రవేశించిన దేవకన్యలా వుంది.

"ఎట్టులుండునో నాయెద
ఎగిసి నాట్యమాడునో
ఇట్టె నా నాథుండు వచ్చి
ఇదె రమ్మని ఎదుట నిలువ..."

పడగల్లాంటి ఆమె పెదవులు అలవోకగా విచ్చుకుని తళుక్కున మెరిసిందో చిరునవ్వు మెరుపు తునక.

ఏవేవో ఆలోచనలు ఆమె అంతరంగ సరోవరాన్ని కదిలించి తీయని వలయాలు సృష్టిస్తూ ఆమె అణువణువునూ పులకింప చేస్తున్నాయి.

మరోసారి అద్దంలో చూసుకుంది.
మణిమయ భవనాన వరూధినిలా వుందామె.
అద్దంమీదున్న వాల్‌క్లాక్ రాత్రి తొమ్మిది చూపిస్తోంది!
ఆమె నెమ్మదిగా,
మంద గమనంతో రాజహంసలా నడుస్తోంది.



ఘల్లు ఘల్లు మంటున్న ఆమె కాలిమంజీరాలు రసలోకపు ద్వారాలు తెరిచే మంత్రాల్లా వున్నాయి

నెమ్మదిగా వచ్చి బెడ్‌రూం కర్టెన్‌దగ్గర నిల్చుని మెల్లగా కర్టెన్ తీసి చూసింది. ఒక్కక్షణం ఎందుకో ఆమె మానసవీణ శృతితప్పినట్లయింది. ఎదురుగా—

బెడ్‌మీద కూర్చుని టీపాయ్‌మీద విస్కీబాటిల్ పెట్టుకుని తాగుతున్నాడు సామంత్.

అమూల్యను చూసిన ఆ క్షణం—

అతను ప్రపంచాన్ని, పరిసరాల్నీ, సర్వాన్నీ మర్చిపోయి ఆమె అందంతప్ప ఈ భూమిమీద ఏదీ సత్యంకాదనుకున్నాడు. పెళ్ళయి ఇంతకాలమయినా ఎందుకో అలా అలంకరించుకుని భర్తముందుకు రావడం ఆమెకు సిగ్గుగా, బిడియంగా అనిపించింది.

"అ...మూ...ల్యా..."

ఆశ్చర్యం నిండిన భర్తస్వరం విని తలెత్తి చూసింది.

తనకెదురుగా నిలబడి తననే ఆరాధనగా, అపురూపంగా చూస్తున్న అతన్ని చూడగానే సిగ్గుల మొలకే అయింది.

అతను ఆమె భుజంమీద చెయ్యేసి గాఢంగా కౌగిలించుకున్నాడు. పారవశ్యంగా కళ్ళు మూసుకుందామె.

"తేలి తేలి అలల-తూలి తూలీ చదల
సోలి సోలీ పొరలనా—ప్రతి గుండెమూలలల్లీ వారలనా."

వసంత రాత్రిలో వెన్నెల జలకాలాడే చకోరమే అయింది ఆమె మనస్సు.

అతను తనచేతులు ఆమె చెక్కిళ్ళమీదుగా...అవనతమయిన ఆమె వదనాన్ని మెల్లగా ఎత్తి ఆమె కళ్ళలోకి చూశాడు. కోటి కోటి ...కర కాంతిని నింపుకున్న అవయవాలు అమృతం తాగిన అప్సరస ...లా వాలిపోయాయి.

ఆమె కెంపుల్లాంటి అధరాలమీద తన పెదవులుంచుతూ—

"ఎవడో తిని పారేసిన అన్నాన్ని ఎంగిలికూడంటావు. ఎవరో ముద్దాడిన పెదవుల్ని ఎంగిలి పెదవులంటారా?"

ట్యూబ్‌లైట్ కాంతిలో తడిగా మెరుస్తున్న ఆమె పెదవుల్ని చూస్తున్నాడతను. మెరిసే ఆ కింది పెదవి వంపును తన రెండు పెదవులతో మూసి మకరందాన్ని పీల్చే తుమ్మెదలా అధరామృతాన్ని అందుకుంటూ వుంటాడు శ్రీహర్ష!

అతనిచేతులు ఆమె చెక్కిళ్ళను బలంగా నొక్కాయి.

కసిగా కొరికాడామె పెదవుల్ని.

ఆమె కళ్ళలో కనిపించిన బాధనుచూసి అతని మనసు నొచ్చుకుంది... చేసింది.

నెమ్మదిగా "సారీ" అన్నాడు.

ఆమె మాట్లాడలేదు.

నవ్వింది. లలిత లలితంగా వెన్నెల సోనలా చల్లగా.

అతనినోటినుంచి వస్తోన్న విస్కీ వాసననిసైతం ఆమెఆనందంగా భరిస్తోంది.

ఆమె చెక్కిలి ముద్దాడి,

"ఓ చిన్న కోరిక తీరుస్తావా?" అన్నాడు.

మురిపెంగా తలూపింది.

"వలదోయి అలమునీ కలలో నిదురింతు—

ఖారమోయి నీ ప్రేమ వరమే నేటి రేయి"

"కోరిక కాదు ప్రభూ! ఆజ్ఞాపించు. నీఆనతిని ఆనందంగా శిరసావహించి ఆచరిస్తాను."

"తీర్చాలి సుమా! తర్వాత కాదనకూడదు" చూపుడు వేలితో ఆమె పెదవుల అంచులు రాస్తూ అన్నాడు.

"అడగండి" లే చిగురు వగపుతో కూసిన గండు కోయిలలా అంది. అతను కొన్ని క్షణాలు ఆమెను చూశాడు.

ఆమె ప్రతి అణువణువూ అతనికి శ్రీహర్షని గుర్తుతెస్తున్నాయి.



చప్పున ఆమెనొదిలి బెడ్‌మీద కూర్చుని గ్లాసు ఖాళీచేసి ఆమె కళ్ళలోకి చూస్తూ అన్నాడు.

"నిన్ను నువ్వే వివస్త్రని చేసుకుని నా ముందు నగ్నంగా నిలబడు" పిడుగు పడినట్టు అదిరిపోయిందామె.

ప్రళయ మారుతంలో చిగురాకు రెమ్మలా వణికిపోయిందామె.

సజీవ శిల్పంలా అతన్నే చూస్తోంది.

అతను నవ్వి—

"నాకు తెలుసు డియర్ నువ్వు ఆశ్చర్యపోతావని. ఎందుకంత ఆశ్చర్యం? నేను నీ భర్తని! సాక్షాత్తూ నీ మెడలో మూడుముళ్ళువేసి అగ్నిసాక్షిగా నీతో ఏడడుగులు వేసిన నీ భర్తను. నా కోరిక తీర్చవూ" అన్నాడు. ఆమె మాట్లాడలేదు. అలాగే చూస్తోంది.

'ఎందుకలా చూస్తావ్.

'ప్రియుడి ముందు నగ్నంగా రోజుల తరబడి నిల్చుని బొమ్మ గీయించుకున్నప్పుడు లేని సిగ్గు — మొగుడి ముందు నిల్చోడాని కొచ్చిందా?'

'యూ డర్టీ బిచ్!

అవునూ-నిన్ను వాడు నగ్నం చేసేవాడా, లేక నీకు నువ్వే నగ్నంగా తయారయేదానివా?

ఎంతయినా ప్రియుడు మొగుడు కాలేడుకదా!

నీ అందాన్ని, అంతరంగాన్ని, నీ అణువణువునూ తొలిసారిగా వాడి కర్పించినప్పటి అనుభూతి—

మన తొలిరేయిలో నీకు కలగలేదు కదూ! అవునుమరి. మొదటి సారి తేనె తాగిన అనుభూతి రెండోసారి ఎలా వుంటుంది?

'ఆనాటి సిగ్గులు—

అనాటి నవ్వులు—

ఆనాటి ఆ గుసగుసలు—

అలనాటి ఆ తీయని బాధ కలవరింతలు

అప్పటి ఆ రసోన్మాదంలో నీ పలవరింతలు—

నాతో—

మొగుడనబడే ఈ పరాయి మగాడితో ఎలా వస్తాయి-ఎలా కలుగుతాయి?'

చిన్నగా నవ్వాడతను.

"తీర్చవా ప్రియతమా—" దీనంగా బ్రతిమాలుతున్నట్టు అడిగాడు.

ఆమె చిన్నగా కదిలింది.

గాఢనిద్రలో వున్న ఏ దేవకన్యో ఉలిక్కిపడి కదిలినట్టు-

"ఊహూ! నావల్ల కాదు" తలదించుకుని అంది.

కసిగా పళ్ళు నూరాడతను.

'ఆ శ్రీహర్షపాటి చేయదా తను?

అన్ని రోజులు కాదు. ఒక్కరోజు. ఈ ఒక్క రాత్రి.'

"అన్యాయం కదూ! నన్నింతగా బాధపెట్టడం నీకు భావ్యమా!" లని ఆమె చుబుకాన్ని ఎత్తి అన్నాడు.

ఆమె అతని కళ్ళలోకి చూసింది.

ఆ కళ్ళలో కనిపిస్తున్న ఆర్తిని, ఆత్మీయతను చూస్తోంది.

అభిమానించే వ్యక్తిలోని అమానుష నైజాన్ని కూడా 'ఆత్మీయత' అని భ్రమింపజేసే మంత్రదీపం పేరు ప్రేమ!

ఆమె చలించిపోయింది.

విచలిత వదనంతో చూస్తోంది.

సంఘర్షణ ప్రారంభమైంది.

అతను ఆనందంగా చూస్తున్నాడామెను.

"ప్లీజ్! ఎందుకో చెప్పలేను. ప్రతిదానికీ సైంటిఫిక్ రీజనింగ్ ఇవ్వడం మనిషికి అసాధ్యం. అందుకే ఎందుకో నాలో కలిగిన ఈ కోరికను తీర్చకపోతే నాకు మనశ్శాంతి వుండదనిపిస్తోంది."

ఆమె చూస్తోంది.

కుష్టురోగంతో కుళ్ళిపోయిన మొగుడు సానికొంపకు తీసుకెళ్ళమని కోరినప్పుడు చూసే సుమతిలా—



మగణ్నే ఆరాధ్యదైవంగా భావించి ఆత్మను సైతం అంకితమిచ్చి ఆరాధించినప్పుడు శీలపరీక్ష కోసం అగ్నిప్రవేశం చేయమన్న రాముణ్ణి చూస్తున్న జానకిలా—

ఏ పాపమూ ఎరుగక, ఏ వ్యసనమూ తెలీక, భర్తనే భగవంతుడని ఆరాధించినప్పుడు-ఆ భర్తే నడివీధిలో తనను బహిరంగంగా వేలం వేస్తున్నప్పుడు చూస్తున్న చంద్రమతిలా—

నిండుకొలువులో వివస్త్రను చేయడానికొస్తుంటే భర్తలవేపు చూసిన ద్రౌపదిలా—

ఆమె చూస్తోందతన్ని.

ఏ ధరిత్రిని తమ చరిత్రలతో పునీతం గావించి కర్మభూమిని యుగయుగాలుగా నమ్మించి అదృశ్య సాంప్రదాయపు సంకెళ్ళతో అపూర్వమనే చెప్పే సంస్కృతీ ఖజానాలో స్త్రీ జాతిని మోసగిస్తూ, అవమానించే అపర మనువుల్ని సైతం—

ఆత్మీయంగా ఆరాధిస్తూ

కసాయివాణ్ని నమ్మే గొర్రెపిల్లలా—

చూస్తున్న ఆమెను చూసి మనసులోనే నవ్వుకున్నాడు ఆ మగాడు.

"నీ కిష్టం లేకపోతే చెప్పు నేస్తం! నాకా ప్రాప్తంలేదని రాజీపడి నా ఆశనూ, కోరికనూ చంపుకుంటాను."

ఆమె తలదించుకుంది.

మేధావుల అంచనాలను తలకిందులు చేస్తూ—

సాంప్రదాయానికి భాష్యం చెప్పిన శాస్త్రకారుడి అవగాహనను ప్రశ్నిస్తున్నట్టూ—

సంస్కృతికి సాంకేతిక అర్థంచెప్పే వేదాంతుల వెర్రి ఆలోచనల్ని సైతం అధిగమిస్తూ—

అగ్నిసాక్ష్యానికి వేరే అర్థం చెప్తూ—

ఏడడుగులను ఏమరుపాటుగానైనా మరవక—

మూడుముళ్ళను ముచ్చటగా ప్రవచించే ప్రవక్తలా—

యుగయుగాల నిస్తేజాన్ని—

తరతరాల తారతమ్యాన్ని మూడక్షరాలతో సమన్వయింపచేస్తూ-సవినయంగా అంది.

"మీ ఇష్టం!"

కసాయివాడు కత్తికి పదును పెడుతున్నాడు. మనువు మర్చిపోయిన తన నీతిసూత్రాల్ని తిరగరాస్తున్నాడు. శాస్త్రకారుడు సంస్కృతికి కొత్త భాష్యాన్ని వెదుకుతున్నాడు.

అతడు ఆమెను వదిలి విస్కీని సాంప్రదాయమనే గ్లాసులో పోసుకుని ఆనందంగా సిప్‌చేసి అన్నాడు.

"థాంక్యూ డార్లింగ్! థాంక్యూ వెరీమచ్!"

ఆమె అతన్ని చూసి నవ్వింది.

సాంప్రదాయం వర్తమానాన్ని చూసి నవ్వినట్టు—

ఆమె చేయి—

"వెనుతిరగను-విసివికోను
వేసారని అడుగులతో
మనసంతకు నా తెరువున
మసలక పరతెం..."

అన్నట్టు భుజంమీదున్న పైటకొంగును అలవోకగా తీసి-పురుషాధిక్య అహంకారపు పొరల్ని తొలగిస్తున్నట్టు—

యుగయుగాల సాంప్రదాయపు చిక్కుముడుల్ని విడదీస్తున్నట్టు-

చీరె తీసి నేలమీద నైతిక విలువల్ని ప్రశ్నిస్తున్నట్టు పడేసి—అతన్ని చూసింది.

"పోనీ మీరే తీయకూడదూ?" గోముగా అడిగింది.

అతను చూస్తుండగా నగ్నంగా తనకు తాను తయారవడం చెప్పలేనంత బాధనీ, అవమానాన్నీ కలగజేసిందామెలో.

తాను ముడుచుకుపోతుంటే అతను తనని బలవంతాన వివస్త్రను చేయడమే తెలుసు ఇంతవరకు. మరి ఈ రోజేమిటి ఈ వింత కోరిక?

"నో డియర్! ప్లీజ్!" జాలిగా అర్థించాడు.



ప్రేమనే మంత్రదీపం మరోసారి తన మంత్రాన్ని పఠించింది.

అతని కళ్ళలోని పైశాచిక ఆనందం ఆమెకు అతని ఆత్మానందంగా కనిపించి జాకెట్ హుక్స్ తప్పిస్తూ—

తప్పిపోయిన నీతిసూత్రాల్ని తపఃఫలంతో సరిచేస్తున్న తపస్వినిలా జాకెట్ తీసి—

"ఏ దారి కలదోయీ-ఇం
కే సుఖ మున్నదోయీ
ఈ దీన పథికునకో హృదయేశా-హృదయేశా-"

చేతులు రెండూ వెనక్కి మడిచి—

తెల్లని పాలరాతిలా వున్న ఆమె శరీరంమీద నల్లగా అల్లుకున్న బ్రాను తొలగిస్తున్న సమయంలో—

'చిన్నగది.

దయాన్‌మీద ఇదే భంగిమలో కాన్వాస్ కెదురుగా కూర్చున్న శ్రీహర్షముందు ఇలాగే అచ్చు ఇలాగే నిల్చుని ఆనందంగా అంతర్వాణి గొంతునొక్కి,

అంతరాత్మను
అంకితమిచ్చి,
వాడిముందు
అచ్చం ఇలాగే'

విస్కీ అతని గొంతును నిండిస్తోంది.

గుండెను కాల్చేస్తోంది.

మనసులో మంటను రేపుతోంది.

బ్రాను చేత్తో పట్టుకుని విసిరిందామె.

కళ్ళు చెదిరాయతనికి.

"నవనవ రుచ భారంబును—
సరసకళా బాస్వాదస్య చంద్రుండు..."

మరి కొంతసేపటికి ఆమె పూర్తి నగ్నంగానిలబడి,

సిగ్గుతో కుంచించుకుపోతూ-

ఆ గది గోడలన్నీ కళ్ళయి తనను రెప్పవాల్చకుండా చూస్తున్నట్టు...

రాజీ పడాలని ప్రయత్నిస్తూ,
అవనత వదనై నిలిచిన ఆమెను

ఆనందంగా, చాలా ఆనందంగా, తమకంగా, తృప్తిగా, పైశాచికంగా చూస్తున్నాడతను.

'ఎన్ని గంటలు, ఎన్ని రోజులు, ఎన్ని నెలలు ఈ అందం వాడి ముందు నగ్నంగా విందుచేసింది? ఈ శరీరంలోని ప్రతి అణువూ వాడి మనసులో ముద్రించుకుపోయి రంగుల రూపంలో, అద్భుత కళాఖండమై అమెరికా వెళ్ళిందో...'

ఆమె సిగ్గుతో, అవమానంతో దహించుకుపోతోంది.

ఆ గదిలోని నిశ్శబ్దాన్ని సైతం ఆమె భరించలేకపోతోంది.

అతని ఉచ్ఛ్వాస నిశ్వాసాలు ఆమెకు కాలసర్పం బుసల్లా వినిపిస్తున్నాయి.

అతను లేచాడు. నెమ్మదిగా ఆమెదగ్గర కొచ్చాడు.

"థాంక్యూ డార్లింగ్. మరో చిన్న కోరిక"

అతని శరీరంతో తననితాను కప్పుకోవాలనే ప్రయత్నంలో ముందుకి వంగిన అమూల్య అతన్ని భయపడుతూ చూసింది.

ఆమె రక్తం మరుగుతోంది. ఆమె గుండె బరువై, మనస్సు భారమయి, కాళ్ళలో శక్తి సన్నగిల్లిపోతుండగా ఏమిటన్నట్టు తల ఊపింది.

"మరేంలేదు...ప్లీజ్...ఇలా ఈ టీపాయ్ మీద నిల్చో."

"నో...నా వల్లకాదు. నన్ను క్షమించండి."

గొంతుపగిలేలా అరవాలనిపించింది.

దుఃఖం ఎగిసిపడుతుండగా నెమ్మదిగా తలెత్తి చూడాలనిపించి చూడలేక ఓరగా చూసి——

"ప్లీజ్...న...న్ను...క్ష...మించండి" అంది.

ఆమె భుజాలమీద చేతులువేసి అన్నాడతను.



"ఇంత చేసిన దానివి ఈ కొంచెం చేయలేవా? జస్టు రెండేనిముషాలు ప్లీజ్ డార్లింగ్."

నిలువునా కూలిపోయి భోరున ఏడవాలనిపించింది.

"ప్లీజ్ అమూల్యా! ప్రతిరోజూ ఇలాంటి కోరిక కోరను. జస్టు రెండునిముషాలంతే. ప్లీజ్. ఎందుకో నిన్నలా చూడాలనిపిస్తోంది."

కఠినం చేసుకుందామనుకున్నప్పుడల్లా అతనిస్వరం సూర్యకిరణంలా ఆమె మనస్సును నవనీతం చేస్తోంది.

అతను ఆమె చేయిపట్టుకుని టీపాయ్ మీదకు ఎక్కించాడు.

లజ్జాభారంతో ఆమె ముఖం ఎర్ర కలువలా మారింది.

ఓ చేతిని ఆకాశంవేపు ఎత్తి చూపిస్తున్నట్టు పెట్టి, రెండోచేతిని భూమివేపు చూపిస్తూ ఆమె ఓ కాలిని కొంచెం మడిచి పాతాళానికి కృంగిపోతున్న ఆమె ముఖాన్ని ఎత్తి ఆకాశంవేపు చూపిస్తున్నట్టు సరిచేసి——

అప్పుడు చూశాడతను ఆమె కళ్ళలోకి.

ఊహా ఊర్వశి!

సరిగ్గా ఇలా ఇదే భంగిమలో ఆనాడు శ్రీహర్షముందు నిలబడి,

కసి, పగ, ద్వేషం, ఆవేశం.

అన్నీ ఒక్కసారే అతని అంతరంగంలో ముప్పిరిగొని——

ఆమె కళ్ళల్లో కనిపిస్తున్న బాధవీచికలు అలనాటి ఆమె మధుర స్మృతులుగా భావించుతూ——

కొద్దిసేపు అలాగే ఆమెను చూసి,

హఠాత్తుగా ఆమె నడుము పట్టుకుని, ఆమెను అలాగే గాలిలోకి ఎత్తి బెడ్ మీదకు చేర్చాడు.

బెడ్ మీదున్న దుప్పటి తీసి కప్పుకుని హృదయం తేలికపడగా అతన్నిచూసి నవ్విందామె.

'శ్రీహర్ష!

వాడు కూడా ఇలాగే చేసివుంటాడు.

అందుకే అంత ఆనందం.'

ఆమె మీదకు వాలాడతను.

ఆమె ఆర్తిగా, ఆత్మీయంగా, అనురాగంతో చుట్టేసిందతన్ని.

ఇన్నాళ్ళ ఎడబాటులోని విరహం ఆ క్షణంలో విడిపోతూ మనస్సు మోహనరాగం ఆలపిస్తుండగా, అణువణువూ కోరిక జ్వాలాశిఖలా దహించి వేస్తుండగా,

ఇంతవరకూ ఆమె అనుభవించిన ఆవేదనంతా దూదిపింజలా తేలి పోతుంటే పరవశంగా పరితపిస్తూ పరవశిస్తోందామె మనసు.

"ప్రళయ పవన ధాటికులికి—కలత నొంది మసలి నాకు
నింగి కెగయు పలవులలు—పొంగి పొరలి పడవులెత్తి
ఇదె వచ్చుచున్న నా ప్రాణనాథా—"

ఆమె పెదవులు అతనికోసం వెదుకుతూ

అరమోడ్పు కన్నులతో అంతరంగాన్ని సైతం అతనికంకిత మివ్వాలని కాంక్షిస్తూ, ఆకాంక్షిస్తూ ఆయత్తమవుతున్నప్పుడు—

అప్పుడు మోగింది ఫోన్!

అతను చివాలున లేచి అందుకున్నాడు.

చేజారిపోతున్న అమృతభాండాన్ని చూస్తున్నట్టు చూస్తోం దామె.

"హలో...అవున్నేనే! హాయ్ స్వీట్ బేబీ హౌ ఆర్యూ" విపరీత మయిన ఉద్వేగంతో అరిచాడతను.

"వాట్ యూ నాటీ. నేను లేకపోతే విస్కీలేని సోడాలా బోర్‌గా వుందా? నో నో అలా ఎప్పటికీకాదు. అలాగే డార్లింగ్ ఎప్పుడో ఎందుకు ఇదిగో ఇప్పుడే క్షణాల్లో నీ వడిలో వాలిపోతాను. అయ్యయ్యో...ఎంత ట్రాజెడీ—నా కోసం నీ గుండె తలుపులు తెరిచి సిద్ధం చేశావా? అయితే ఇదిగో వచ్చేస్తున్నాను. బై బై తలుపులు మూయకు బేబీ."

పక్కన నవ్వి ఫోన్‌పెట్టి ఆమెను చూశాడతను.

ఆమె ముఖం తెల్లగా పాలిపోయివుంది. కళ్ళలో సన్నటి నీటి తెర—

ఆనందంగా నవ్వి, డ్రెస్‌చేసుకుని ఆశ్చర్యంగా చూస్తున్న అమూల్యను చూసి చిన్నగా నవ్వి అన్నాడు.



"సారీ డియర్! ప్రతి సుఖానికి ముందు కొంత విషాదం అనుభ వించాలన్నది నా సిద్ధాంతం! నీకు తెలుసు. అందుకే ఈ జన్మలో విషాదం అనుభవించు. వచ్చే జన్మలో సుఖాన్ని పొందుదువుగాని. గుడ్ నైట్."

* * * *

అందంగా, ఖరీదుగా—

అలంకరించిన ఆ విశాలమయిన హాల్‌ని ఆశ్చర్యంగా, బెరుగ్గా చూసింది అమూల్య. ఖరీదయిన హోటల్స్‌లో అలాంటి పార్టీలకు అటెండ్ కావడం ఆమెకు అదే మొదటిసారి.

కావాలని పట్టుబట్టి ఆమెను అపూర్వమయిన రీతిలో అలంకరింప చాడు సామంత్. అక్కడికొస్తున్న ప్రతి ఒక్కరూ ఆమెమీదనుంచి చూపు మరల్చుకోలేకపోతున్నారు.

ఆమెకదో పెద్ద ఇబ్బందిగా తయారయింది.

సామంత్ కోసం చూసింది.

అతను అప్పుడే వచ్చిన అతిథుల్ని నవ్వుతూ ఆహ్వానిస్తు న్నాడు.

అదో వేరే ప్రపంచంలా—

తనకు బొత్తిగా పరిచయంలేని సొసైటీలా అనిపించింది.

హాల్లో ఓ మూలగా నిల్చుని అందర్నీ గమనిస్తోందామె.

ఆమెకా క్షణంలో—

అమరావతి దేవాలయం, కృష్ణానదీతీరం, వెన్నెల—

ఇవన్నీ గుర్తొచ్చి—

పంజరంలో వున్నట్టు ఇరుగ్గా, వూపిరాడనట్టు ఫీలవసాగింది.

"హాయ్!" ఉలిక్కిపడి చూసింది.

చకిత!

ఆరెంజ్ కలర్ పట్టుచీరమీద ఆకుపచ్చని జరీ బార్డర్‌తో అదేరంగు

జాకెట్ వేసుకుని తలంటు పోసుకున్న కురుల్ని అలాగే భుజాలమీదుగా వదిలేసి నుదుటిన తిలకంతో, చేతులకు గాజులతో, అందంగా నిలబడి నవ్వుతున్న ఆమెను—

ఓ అద్భుతాన్ని చూసినట్టు చూసింది అమూల్య.

జీన్ ప్యాంట్స్, టీ షర్ట్సుతో ఆధునికంగా కనిపించిన ఆమెను ఇలాంటి వేషధారణలో—

ఆశ్చర్యంగా చూస్తున్న అమూల్యనుచూసి పెద్దగా నవ్వి—

"నన్నింకా గుర్తుపట్టలేకపోతున్నావు.
అన్నీ పోగొట్టుకున్నా నాలో ఆనందం తరగలేదు.
ఆకాశమంత నా ఏకాంతంలో
అనంత మానవ హృదయ స్పందనం వినడం మానలేదు
అవునా?" అంది చకిత.

సంభ్రమాశ్చర్యాలతో చూస్తోంది అమూల్య ఆమెను.

మైఖేల్ జాక్సన్, మెడోనా, డోనాసమ్మర్ లాంటి పాప్‌సంగీతం తప్ప కనీసం సరిగమలుకూడా తెలియవనుకున్న మనిషి హఠాత్తుగా తిలక్ కవిత్వాన్ని అద్భుతమయిన రీతిలో చెపుతోంటే ఆమె ఆ సత్యాన్ని నమ్మలేకపోతోంది.

"ఏవిటండీబాబూ—వచ్చిన అతిథిని కనీసం మర్యాదకోసమైనా మాట్లాడించలేరా?" ఆమె భుజంమీద చెయ్యేసి అంది చకిత.

అమూల్య నవ్వి—

"మీరు...మీరు చాలా విలక్షణమయిన వ్యక్తిలా అనిపిస్తున్నారు" అంది.

పకాల్న నవ్వింది చకిత.

"అద్సరే. ఏవిటిలా...ఒంటరిగా నిలబడ్డారు? రండి మన స్టాఫ్‌ని పరిచయం చేస్తాను" అంది చేయిపట్టుకుని.

"అవసరంలేదు. అందర్నీ నిన్ననే పరిచయం చేశారు."

"ఈజిట్? ఎవరు?" అంది ఆశ్చర్యంగా చకిత.



"అదే...శ్రీహర్ష!" అతనిపేరు చెప్పడంలో ఆమె తడబాటును ...ంచింది చకిత.

"వెరీగుడ్! అయితే వాళ్ళతో కలిసి మాట్లాడకుండా ఇలా ఒంట...ల్చోవడం మర్యాదనిపించుకోదు" అంది చకిత.

"ప్లీజ్! మీరయినా కాస్త చెప్పండి. నలుగురిలోకి రమ్మంటే ...నంటుంది" అప్పుడే అక్కడికొచ్చిన సామంత్ నవ్వుతూ ...ను.

చకిత చూస్తోందామెను.

వసంతరాత్రి వెన్నెల్లో మామిడి చెట్టుమీద లేలేత చిగురాకులు ...యిగా పాడే కోయిలనుతెచ్చి ఖరీదయిన గదిలో బంధించి కాకులతో ...మ్మని బలవంతం చేస్తున్నట్టనిపించింది. అవును. దేవుడుకూడా ...ప్పుడు పొరపాట్లు చేస్తాడు. భారంగా నిట్టూర్చిందామె.

"మీ బాస్ చూశారా? ఇంతవరకూ రాలేదు" నిష్ఠూరంగా అన్నాడు ...మంత్.

"మీకు తెలీదేమో. మా బాస్‌కి ఇలాంటిపార్టీలన్నా, డిన్నర్లన్నా ...కు" అంది చకిత.

"అలాగా! మా అమూల్యకూడా అంతే!" ఆశ్చర్యం నటిస్తూ ...న్నాడతను.

అమూల్య తలదించుకుంది.

"అయితే ఇంకేం? బర్డ్స్ ఆఫ్ సేమ్ ఫెదర్!" అంది చకిత ...వ్వుతూ.

"ఎగ్జాక్ట్‌లీ—నాకూ అదే అనిపిస్తుంది" అన్నాడు అమూల్యను ...స్తూ.

సరిగ్గా అప్పుడు ప్రవేశించాడు శ్రీహర్ష.

గ్రే కలర్ సూట్లో రెడ్ టై కట్టుకుని, పైప్ కాలుస్తూ తీవిగా, ...దాగా.

"ఇడియట్! ప్రియురాలిస్తున్న పార్టీకి ప్రత్యేకంగా ముస్తాబయి ...డు" కసిగా అనుకున్నాడు సామంత్.

ఆదరంగావెళ్ళి అతని చేయిపట్టుకుని—

"ఏమిట్రా! నువ్వు కూడా ఇంత ఆలస్యంగావస్తే ఎలా" అన్నాడు.

శ్రీహర్ష నవ్వి—

"సారీ...అర్జంట్‌గా రికార్డింగ్‌కి అటెండ్ అవాల్సొచ్చింది. అందుచేత లేటయింది" అన్నాడు.

చకిత అమూల్యను తీసుకుని అతనిదగ్గర కొచ్చింది.

అమూల్యని చూసి ఓ క్షణం నిశ్చేష్టుడయ్యాడు శ్రీహర్ష.

మెజెంటారంగు జరీబార్డర్‌కి ముదురు నీలంరంగు చీర నేపథ్యంలో మెరుస్తుంటే—వెండిపూలు తారకల్లా ప్రకాశిస్తోంటే ఆమె చంద్రబింబంలా చల్లగా, హాయిగా అనిపిస్తూ—

"నమస్తే" చిన్నగా నవ్వుతూ అంది అమూల్య.

అప్రయత్నంగా చేతులు జోడించాడు శ్రీహర్ష.

వాళ్ళిద్దర్నీ ఒక్క సామంత్, చకితలేకాదు ఆ హాల్లోవున్న అందరూ చాలా ఉత్సుకతతో, ఆసక్తితో చూస్తున్నారు.

"మేడ్‌ఫర్ ఈచ్ అదర్ కాంటెస్టుకి పంపితే ఫస్టుప్రయిజ్ కొట్టేలా వున్నారు వాళ్ళిద్దరూ" అన్నాడు విల్సన్ చిన్నగా.

"ఎక్స్‌క్యూజ్ మీ..." అంటూ సామంత్ అప్పుడే వచ్చిన వ్యక్తిని రిసీవ్‌చేసుకోడానికి వెళ్ళాడు.

అమూల్య అతను వెళ్ళినవేపు చూస్తుండిపోయింది.

ఆమెకు బెరుగ్గా, ఏదోలా వుంది.

అతనిముందు నిలబడాలంటే ఏదో ఇబ్బంది ఫీలవుతోంది.

ఏదో సత్యాన్ని తెలుసుకుని మనసులో దాచుకుని అది చెప్పకుండా తనతో వీళ్ళంతా అదృశ్య నాటకం ఆడుతున్నట్టు అనిపించిందామెకు.

తలతిప్పి చూసింది.

చకితకూడా లేదు.

తలెత్తి చూసింది.



శ్రీహర్ష తననే ఆరాధనగా, అమూల్యమయిన పెన్నిధిని చూస్తున్నట్టు శ్రద్ధగా చూస్తున్నాడు.

చెడ్డ చిరాకేసిందామెకు.

"రండి వెళదాం" శ్రీహర్ష అన్నాడు.

ఆమె కదిలింది. ఆమెతోపాటు అతను కూడా హాలుమధ్యకు నడిచాడు.

నలుగురి మధ్యలో నిలబడి విస్కీ సిప్‌చేస్తున్న చకిత వాళ్ళిద్దర్నీ చూసింది.

ఏదో జన్మలో విడిపోయిన అమరప్రేమికులు ఈ జన్మలో ఈ విధంగా కలుసుకున్నట్టు అనిపించి చిన్నగా నవ్వుకుంది.

తమ మధ్యవున్న నిశ్శబ్దాన్ని భంగంచేస్తూ—

"ఎలా వుంది ఉద్యోగం" అడిగాడు.

ఆమె తలదించుకుని నవ్వి—

"బావుంది" అంది.

దూరంగా నిలబడి చూస్తున్న సామంత్‌గుండె భగ్గుమంది.

ఎంత సిగ్గు, ఎన్ని వగలు, ఎంత వయ్యారం.

అలనాటి ఆ మధురస్మృతుల జడివానలో తడిసిపోతూ,

తన అమాయకత్వానికి నవ్వుకుంటూ,

ఓహ్.

ఆమె చూపులో ఎన్ని అర్థాలు?

అతని నవ్వులో ఎన్ని విరుపులు?

"సారీ ఫర్ ద డిస్టర్బెన్స్!"

ఇద్దరూ ఉలిక్కిపడి చూశారు.

చేతిలో గ్లాసుతో నవ్వుతూ నిలబడున్నాడు సామంత్.

"హేవిట్ మై ఫ్రెండ్" గ్లాసందిస్తూ అన్నాడు సామంత్.

శ్రీహర్ష నవ్వి,

"సారీరా! ఈరోజు నేను తాగదల్చుకోలేదు" అన్నాడు.

'అప్పుడప్పుడు ప్రియురాలి సోగకళ్ళనుంచి జాలువారే అప్ర

తాన్ని తాగితాగి కైపెక్కిపోయిన నీకు ఆఫ్టరాల్ ఈ విస్కీ ఏమ రుచిస్తుంది?'

"అదేవిటి? ఎందుకని తాగవు?" ఆశ్చర్యం నటిస్తూ అన్నా

"ప్రతిదానికీ రీజనింగ్ ఇవ్వలేం. సారీ" అన్నాడు.

ఫకాల్న నవ్వి అన్నాడు సామంత్.

"నీ రీజనింగ్ నాకర్థమయింది సోదరా! డిన్నర్‌కు పిల్చింది కాపీరైటర్. ఆమె చేతితో అందిస్తే తాగడం సాంప్రదాయం. మ నేనెవడ్ని నీకు ఆఫర్ చేయడానికి?"

శ్రీహర్ష ఇబ్బందిగా నవ్వాడు.

అమూల్యకు ఏదో అర్థమై అర్థంకానట్టు అనిపించి ధ చూసింది.

"సో మైడియర్ అమూల్యా! నీ చేతితో విషమిచ్చినా అ అయిపోతుందని నమ్మేవారు చాలామంది వున్నారని ఇప్పుడు తెలి అంచేత ఈ అమృతాన్ని నీ అధికారికి స్వయంగా అందించి అ మర్యాదను కాపాడు. నీకు తెలీదేమో-అదేదో యుగంలో అతిథిగా వ వాడికి భార్యను అప్పగించి ఆనందపడడం అతిథిమర్యాదట. అంత పోయినా,

కనీసం ఈ విస్కీని అందించయినా అతిథిని గౌరవించే సాం దాయానికి జీవం పొయ్యి" అన్నాడు నవ్వుతూ సామంత్.

దెబ్బతిన్నట్టు చూశాడు శ్రీహర్ష.

మనస్సు కలుక్కుమని అతన్ని విచిత్రంగా చూసింది అమూ

"నో—వద్దు... ప్లీజ్! ఎవరిచ్చినా నాకొకటే" కంగా అన్నాడు.

"మరయితే తీసుకో మై ఫ్రెండ్!" నవ్వుతూ అన్నా సామంత్.

అతనికి ఇద్దర్నీ చూస్తుంటే పట్టరాని ఆనందంగావుంది. అత రాక్షసుడు ఆనంద తాండవం చేస్తున్నాడు.



"వద్దు సామంత్. చెప్పానుగా ఈ రోజు...ఈ రోజెందుకోమూడ్ లేదు."

"ఐసీ...ఇట్సాల్‌రైట్. కానీనన్ను నిరుత్సాహపరిచావ్ శ్రీహర్షా!" బాధగా అన్నాడు.

"సారీ బ్రదర్—ఏమీ అనుకోకు" నవ్వుతూ అన్నాడు శ్రీహర్ష.

"హలో. గుడీవినింగ్‌సర్!" తలతిప్పి చూశాడు శ్రీహర్ష.

విల్సన్!

వాళ్ళిద్దరూ మాటల్లో పడిపోయారు.

డ్రింక్స్ సర్వ్ చేస్తున్నారు.

అంతా ఉత్సాహంగా కబుర్లు చెప్పుకుంటూ డ్రింక్స్ తీసుకుంటున్నారు.

"ఎక్స్‌క్యూజ్ మి మేడం"

అమూల్య చూసింది.

సోఫియా మత్తుగా వాలిపోతున్న కళ్ళను బలవంతంగా తెరవాలని ప్రయత్నిస్తూ చేతిలో గ్లాసుని గట్టిగా పట్టుకుని,

"మీరు...మీ...రు...మా...బాస్ కేమవుతారు?" అంది.

అమూల్య నివ్వెరపోయింది.

పకాల్న నవ్వి అంది సోఫియా.

"ఐనో...ఐ...నో...ఓ అందమయిన ఆడది అందగాడయిన మగాడికి ఏమవుతుందో అదే అవుతుంది. యా...మై...కరెక్ట్?" చనువుగా ఆమె భుజంమీద చెయ్యేసి అంది.

విసురుగా ఆమె చేతిని నెట్టివేసి-

"మీరేం అవుతారో నేనూ అదే అవుతాను. ప్లీజ్ ...డోంట్ లూజ్ యువర్ టంగ్" అంది అమూల్య కోపంగా.

"ట్రాష్! ఇట్స్ నథింగ్ బట్ హిపోక్రసీ. మనసులోని మాటను ధైర్యంగా చెప్పే సత్తా వుండాలిమేడం. యస్"

గ్లాసెత్తి సగం ఖాళీచేసి అందామె.

గ్లాసులోని విస్కీ ఒలికి ఆమె పెదవుల మీదుగా జారి ఆమెషర్ట్‌ని తడిపేసింది.

అమూల్య చిరాగ్గా అక్కడినుంచి వెళ్ళిపోయింది.

వెనక సోఫియా నవ్వు తెరలు తెరలుగా వినిపిస్తోంది.

"అమూల్యా!" వెనక్కి తిరిగి చూసింది.

సామంత్ ఓ కూల్‌డ్రింక్ బాటిల్ ఆమెకిస్తూ,

"ఇది శ్రీహర్షకివ్వు. నేను వేరే గెస్ట్సును అటెండ్ అవ్వాలి" అన్నాడు.

ఆమె అందుకుంది.

అప్పుడామెకు తెలీదు ఆ క్షణం ఆమె జీవితంలో రాక్షస ఘడియ కాబోతుందని!

శ్రీహర్ష తన స్టాఫ్ మెంబర్స్‌తో ఏదో సీరియస్‌గా మాట్లాడుతున్నాడు.

అమూల్య నెమ్మదిగా అక్కడికెళ్ళి—

"ఎక్స్‌క్యూజ్ మి" అంది.

శ్రీహర్ష వెనక్కి తిరిగి ఆశ్చర్యంగా "యస్ ప్లీజ్" అన్నాడు.

"ప్లీజ్. ఇదన్నా తీసుకోండి" అంది బాటిల్ అందిస్తూ.

"థాంక్యూ" అని అందుకున్నాడు.

"రండి. అలా ఎంతసేపు నిల్చుంటారు?"

అలసటగా వున్న ఆమె ముఖాన్ని చూస్తూ ఆప్యాయంగా అన్నాడు శ్రీహర్ష.

ఆమెకూ అలాగే అనిపించింది. పార్టీకొచ్చిన దగ్గర్నుంచి ఆమె కూర్చోలేదు.

ఇద్దరూ ఓ టేబుల్ దగ్గర రిలాక్సయ్యారు.

బేరర్ అందించిన కూల్‌డ్రింక్ సిప్ చేస్తోంది.

అమూల్యని చూస్తోన్న శ్రీహర్ష ఏవో నవ్వులు వినిపించేసరికి సామంత్‌కోసం చుట్టూ చూశాడు. ఎక్కడా కనబడలేదు.



ఒంటరిగా ఓ టేబుల్‌దగ్గర కూర్చొని తననే తదేకంగా చూస్తోంది చకిత.

ఇలాంటి పార్టీల్లో ఆమెని కంట్రోల్ చేయడం చాలా కష్టం. విపరీతంగా తాగి గొడవచేసే చకిత మౌనంగా తననేచూడ్డం వింతగా అనిపించింది శ్రీహర్షకు.

అమూల్యవేపు చూశాడు.

తలదించుకుని కూల్‌డ్రింక్ సిప్‌చేస్తోందామె.

ఆమెతో ఎంతో మాట్లాడాలనివుంది.

కానీ—ఏమీ మాట్లాడలేకపోతున్నాడు.

సోఫియా 'డాడీ కూల్' సాంగ్‌ను డాన్స్‌చేస్తూ పాడుతోంది. ఆమె చుట్టూచేరిన ఆఫీస్‌స్టాఫ్ లయబద్ధంగా క్లాప్స్ కొడుతున్నారు. ఆఫీసులో కనీసం మాట్లాడుకోవడానికి వీలుపడక, బయట కలవడం కుదరక బాధపడుతున్న ప్రేమపక్షులు ఈ పార్టీలో ఆనందంగా ఎంజాయ్‌చేస్తున్నారు. స్వీట్ నథింగ్స్ గుసగుసలాడుకుంటున్నారు.

"అమూల్యా!"

కొంచెం దూరంలో నిలబడి పిలిచిన భర్తనిచూసి లేచి అతనిదగ్గర కెళ్ళింది.

అతను మరో రెండు కూల్‌డ్రింక్స్‌ను ఆమెకిస్తూ,

"ప్లీజ్ డియర్! శ్రీహర్షకు కంపెనీ యివ్వు, ఇక్కడ పార్టీ ఏర్పాట్లలో బిజీగా వున్నాను" అన్నాడు.

ఆమె అతన్ని చూసింది. చిరుచెమటతో అలిసిపోయినవాడిలా వున్నాడు.

"అలాగే" అని శ్రీహర్ష దగ్గరకొచ్చి కూల్‌డ్రింక్స్ అందించింది.

ఆమె యిస్తుంటే అతను కాదనలేకపోయాడు.

"థాంక్స్!" అంటూ అందుకుని సిప్ చేయసాగాడు.

సరిగ్గా అప్పుడొచ్చింది చకిత.

"ఎదలో వాలి—ఎదలు, నెమ్మదిలో
జీవిత రహస్య మార్గమ్ములలో వదలని కోరికవై—నా

బ్రతుకు బరువులెల్ల పాట పాడింతు సఖీ"
కృష్ణశాస్త్రి కవితను నవ్వుతూ చెప్పింది.

"మనసు బాగోలేదా చకితా?" అన్నాడు శ్రీహర్ష.

"యస్ మాన్! నాదో చిన్న కోరిక. తీరుస్తావ్ కదూ!" అంది.

"చెప్పు."

"నువ్వుకూడా విను అమూల్యా! మీరిద్దరూ కలిసి డాన్స్ చే... చూడాలని వుంది" అంది.

"చకితా!" ఆశ్చర్యం, కోపం కలగలిపి అన్నాడు శ్రీహర్ష.

అమూల్య నివ్వెరపోయింది.

"యస్! ఇట్స్ మై రిక్వెస్ట్. ప్లీజ్ గురూ!"

అప్పుడే అక్కడికొచ్చిన సామంత్ ఖాళీ అయిన కూల్‌డ్రి... సీసాల్ని చూసి "కంగ్రాట్స్ అమూల్యా! మొత్తానికి మీ బాస్... బాటిల్స్ ఖాళీ చేయించావ్" అన్నాడు.

"నో! అప్పుడే చెప్పకండి మిస్టర్ సామంత్! ఇంకో చిన్నకోరి..." అంది చకిత నవ్వుతూ.

ఏమిటన్నట్టు చూశాడు సామంత్.

"మా బాస్, మీ ఆవిడ కలిసి డాన్స్ చేయాలి" అంది.

సామంత్ వెంటనే చప్పట్లు కొట్టి—

"ఫెంటాస్టిక్! అమూల్యా! ప్లీజ్!" అన్నాడు.

అమూల్యకి ప్రాణం పోయినట్లనిపించింది.

"సారీ! నావల్ల కాదు" చిరాగ్గా అన్నాడు శ్రీహర్ష.

అయిదునిమిషాలపాటు యిద్దర్నీ తినేసి చివరికి ఒప్పించా... సామంత్, చకిత.

సామంత్, చకితలు చూస్తున్నారు.

వీధిన పోయే భిక్షగాడు తళతళ మెరుస్తున్న కాందెస్సా కా... పట్టుకున్నట్టు అపురూపంగా ఆమె చేతిని పట్టుకున్నాడు శ్రీహర్ష.

అతని స్పర్శ ఆమెకి ఇబ్బందిగా వుంది.



సరిగ్గా అప్పుడు శ్రీహర్ష తూలాడు. తూలి ఆమె భుజంమీద తల వాల్చాడు. కంగారుగా తలతిప్పి భర్త నిల్చున్న వేపు చూసింది.

అక్కడ సామంత్ లేడు. చకితకూడా లేదు.

ఆమె అతన్ని విడిపించుకోవాలని ప్రయత్నించింది.

కానీ అతను బలవంతాన కళ్ళు తెరుస్తూ—

"సారీ...నా...కే...దో...లా...వుంది...నన్ను...క్ష...మిం...చండి."

ఆమె కంగారుగా అతని ముఖంలోకి జూసింది.

చిరుచెమటలు పట్టి కళ్ళు మూసుకుపోతూ...

"నన్ను క్షమించండి...ఏదో...జరిగింది..." అన్నాడతను.

చుట్టూ చూసింది. ఎవరి గొడవలో వాళ్ళున్నారు. అతన్ని మెల్లగా నడిపించుకుని పక్కనున్న రూంలోకి తీసుకెళ్ళి పడుకోబెట్టి లైనాట్ పడులు చేసింది.

జరుగుతున్న సన్నివేశంలో ఆమె పాత్ర ఏమిటో ఆమె కర్థం కాలేదు, కనీసం ఆలోచించే వ్యవధి, ఓపికకూడా ఆమెకి లేదు.

"ఊ...ర్వ...శీ..."

ఉలిక్కిపడి జూసింది. అతను కళ్ళుమూసుకుని కలవరిస్తున్నాడు.

"నన్ను గుర్తుపట్టవు. నా ఉనికిని...గుర్తించవు...అయినా చాలు నేస్తం...నాకీ...అదృష్టం...చాలు... కొండంత...విషాదాన్ని గుప్పెడంత నా గుండెలో...మిగిల్చి...ఎక్కడికో వెళ్ళిపోయి...ఇన్నాళ్ళకు...ఇన్నేళ్ళకు...తిరిగి...నాకు కనిపించావ్...నీ రుణమెలా తీర్చుకోను నేస్తం...?"

ఆమె ఆశ్చర్యంగా చూస్తోందతన్ని.

చెమటతో అతని శరీరం ముద్దయిపోయింది. ఇక ఆమె వేరే ఆలోచించలేదు. మెల్లగా అతని కోటు విప్పింది. షర్ట్ బటన్స్ విప్పి, తల్లి ఒడి కోల్పోయిన పసివాడిలా విలపిస్తున్న అతన్ని చూస్తోంది. అతని కనురెప్పల మధ్యనుంచి స్రవిస్తున్న కన్నీటిని చూసి ఆమెలో స్త్రీత్వం మేలుకొని పైటకొంగుతో అతని ముఖాన అవరించిన నీటిని అద్దుతోంది.

"ఏనాటి జ్ఞాపకాలు...ఏనాటి ఆరాధన...ఎప్పటి అనుభూతులు, ఈ క్షణాన చచ్చిపోవడానికయినా నేను సిద్ధమే...ఊర్వశీ...మరణాన్ని సైతం...చిరునవ్వుతో ఎదుర్కొంటాను...నిజం ప్రియబాంధవీ!"

అతను పలవరిస్తున్నాడు. ఆశ్చర్యంతో అతన్నే చూస్తోందామె.

"వెల్...కంగ్రాట్స్ బేబీ! తాగి పడిపోయిన ప్రియుడికి తాళికట్టిన పెళ్ళాంలా సేవలు చేస్తున్న నీ పవిత్ర ప్రేమకు జోహార్లు."

వెనక్కి తిరిగి చూసిందామె.

పైశాచికంగా నవ్వుతూ నిలబడి వున్నాడు సామంత్.

అతని వెనుక—

చకిత!

*   *   *   *

"ఎందుకు నేనంటే నీకంతసహ్యం?"

శ్రీహర్ష మాట్లాడలేదు.

గౌతమి అతని భుజంమీద చెయ్యేసి అతన్ని తనవేపుకు తిప్పుకుంటూ అడిగింది.

"చెప్పు హర్షా! నీ కోసం నా ప్రాణాన్ని కూడా ఇవ్వటానికి సిద్ధంగా వున్నాను."

"ప్లీజ్! నన్ను విసిగించకు."

విసురుగా ఆమె చేతిని నెట్టి సోఫాలో కూర్చున్నాడు శ్రీహర్ష. ఆమె దెబ్బతిన్నట్టు చూసింది. ఆమెలో రోషం పడగ విప్పింది.

"హర్షా! నా విషయం నీకు తెలుసు. నా కడగంటి చూపుకోసం తపించేవాళ్ళు చాలా మందున్నారు. నా చిరునవ్వు కోసం తపస్సు చేసే వాళ్ళున్నారు. అయినా నేను నిన్ను ప్రేమిస్తున్నానంటే అది నా గొప్పతనమని అనకుగానీ అంత చులకనగా చూడకు" ఆవేశంగా అంది గౌతమి.

"ఒక్కసారి కాదు, పందసార్లు చెప్పాను—నా జోలికి రావొద్దని, నన్ను మర్చిపొమ్మని. అయినా ఎందుకిలా నన్ను వేధిస్తావో నా కర్థం కావటంలేదు" అన్నాడతను.



"నీ మనసు మారుతుందన్న ఆశతో హర్షా!"

"మారదు...మారదు. ఇప్పటికయినా నీ నిర్ణయం మార్చుకుని నన్ను వదిలెయ్."

ఆమె కళ్ళలో నీళ్ళు తిరిగాయి. అతన్నే చూస్తోందామె. కన్నీటి తెరలమధ్య మసగ్గా కనిపిస్తున్నాడతను—దూరమౌతున్న ఆశాదీపంలా. అతను లేచి బయటికి వెళ్ళబోతూ ఆగి అన్నాడు—

"భోంచేసి వెళ్ళు. నేను ఆఫీస్ కెళుతున్నాను."

ఆమె మాట్లాడలేదు. అతను వెళ్ళిపోయాడు.

ఆమె మనసులో మెరుపులాంటి ఆలోచన!

నాయర్ కోసం చూసింది.

అతను వంటగదిలో వంట ప్రయత్నంలో వున్నాడు. ఆమె నెమ్మదిగా పైకివెళ్ళి బాల్కనీ పక్కనేవున్న గదిని చూసింది. తలుపులు వేసి వున్నాయి. తాళంలేదు.

ఆమె నెమ్మదిగా తలుపులు నెట్టింది.

శ్రీహర్ష ఎప్పుడూ ఈ గదిలో గంటలతరబడి గడుపుతుంటాడు. అసలేముంది గదిలో! ఉత్సుకతతో లోపలికొచ్చిందామె.

ఆ గది వాతావరణం ఆమెకు అత్యంత ఆశ్చర్యం కలిగించింది. పాత ప్యాంటు, షర్టు, పగిలిపోయిన కప్పు. ప్లాస్క్—

ఆశ్చర్యంగా చూస్తున్న ఆమె దృష్టి ఎదురుగా గోడమీద కర్టెన్ వేసి వున్న పెయింటింగ్ మీద పడింది. నెమ్మదిగా వెళ్ళి కర్టెన్ తొలగించింది.

అంతే—

ఆమె ఆశ్చర్యానికి అంతులేదు.

సర్వం మరిచిపోయినదానిలా సర్వం కోల్పోయిన దానిలా ఆమె ఆ చిత్రాన్ని చూస్తోంది.

"ఊహా ఊర్వశి"

పైన రాసివున్న పేరు చదివింది.

ఆమెకు క్రమంగా శ్రీహర్ష అర్థమవసాగాడు. అతని నిర్లిప్తత, నిరాదరణ, నిరాసక్తత–

అంటే ఈఅమ్మాయిని ప్రేమించి ఆరాధించిన శ్రీహర్ష. ఏ కారణాలవల్లనో ఆమెకు దూరమయి, ఆమె జ్ఞాపకాలతో జీవితం గడుపుతున్నాడు. ఆమె మరోసారి ఆ చిత్రాన్ని చూసింది.

అవును మరి–

ఇంతటి అద్భుతసౌందర్యాన్ని ఆరాధిస్తున్న శ్రీహర్ష తన పట్ల ఆకర్షితుడు కాకపోవడంలో ఆశ్చర్యంలేదు. తాను బాధపడాల్సిన అవసరం అంతకన్నా లేదు. అప్పుడొచ్చిందామె మనస్సులో ఆ ఆలోచన.

ఆమె ఓసారి బయటకు చూసింది.

ఎవరూలేరు. నెమ్మదిగా ఆ పెయింటింగ్‌ని తీసి అక్కడే వున్న పేపర్‌లోచుట్టి ప్యాక్‌చేసింది.

ఈ చిత్రాన్ని అతనికి దూరంచేస్తే అతను అప్పుడన్నా తనకి దగ్గరయ్యే అవకాశం వుంది. బాధపడనీ కొంతకాలం...అంతే ఆతర్వాత కాసే ఆ గాయాన్ని మాన్పుతుంది.

ఎవరో దొంగిలించారనుకుంటాడు అంతేగానీ తనమీద అనుమానం రాకుండా చేసుకోవాలి.

ఆమె ఆ చిత్రాన్ని చేత్తోపట్టుకుని నెమ్మదిగా మెట్లుదిగింది.నాయర్ కనిపిస్తాడన్న భయంతో హాల్లోనిలబడి చుట్టూచూసింది. నాయర్ లేడు. నెమ్మదిగా అడుగులో అడుగువేసుకుంటూ బయటికొచ్చింది. కారు డోర్ తీసి పెయింటింగ్‌ని వెనకసీట్లో పడేసి కారు స్టార్ట్‌చేసింది. మరుక్షణం బుల్లెట్‌లా దూసుకుపోయింది కారు.

ఆమె వూహల్లో తేలిపోతోంది. ఇంక శ్రీహర్ష తనవాడే. అతనికి, తనకూ మధ్య అడ్డుగా నిల్చిన ఏకైక ప్రతిబంధకాన్ని ఈరోజు తాను అతనికి శాశ్వతంగా దూరంచేస్తుంది. అఫ్‌కోర్స్ పెళ్ళయ్యాక అంతగా అయితే ఈ చిత్రాన్ని తిరిగి అతనికివ్వొచ్చు. అతన్ని మాత్రం చిత్రం పోయిందన్న బాధనుంచి సాధ్యమైనంత త్వరగా మరిపించాలి. ఆ తర్వాత



వంపుసోయగాలతో మురిపించాలి. తీయని వూహలలో ఆకాశంలో తేలి
న్న ఆమె అప్పుడు చూసింది.
ఎదురుగా వస్తున్న సిటీబస్‌ని.
ఆమె వూపిరి బిగపట్టి ఆలోచించుకునే వ్యవధికూడా లేక ఒకేఒక్క–
స్టీరింగ్‌ను బలంగా ఎడంవేపుకి తిప్పింది.
"ఢన్."
చెవులు చిల్లులుపడేలా వినిపించిన శబ్దానికి రోడ్డుమీద ట్రాఫిక్
స్తంభించిపోయింది. అందరూ గుమికూడారు.
కారు కుడివేపంతా సిటీబస్‌కు గుద్దుకుని తునాతునకలై పోయింది.
ఎగిరి రోడ్డుమీద పడిపోయింది గౌతమి. జనం గుమికూడారు.
హాస్పటల్లో జాయిన్‌చేశారు.
ఓ గంట తర్వాత స్పృహవచ్చింది గౌతమికి.
అదృష్టవశాత్తు ఆమెకి దెబ్బలెక్కువ తగల్లేదు.
ఆమె తన కారువిషయం ఎంక్వయిరీ చేసింది. పోలీస్‌స్టేషన్‌లో
తెలిసింది. దానిలోవున్న పెయింటింగ్ విషయం అడిగింది.
పెయింటింగ్‌కాదు. అసలే వస్తువులూలేవు. సీట్లుతప్ప మరేం మిగ
చెప్పారు.
ఆమె హతాశురాలైంది.
అందే పెయింటింగ్‌ను యాక్సిడెంట్ అయినప్పుడు ఎవరో తీసు
న్నారు. క్షమించరాని తప్పుచేసిన దానిలా బాధపడింది గౌతమి...
చెప్పడం ఆపి అమూల్యను చూసింది చకిత.
ఆసక్తిగా వింటున్న అమూల్య భారంగా నిట్టూర్చిలంది.
"ఇంతకీ ఆ పెయింటింగ్ ఎక్కడుంది?"
చకిత బాధగా నవ్వి—
"తెలీదు. ఇప్పటివరకూ తెలీదు. అప్పట్నుంచి శ్రీహర్ష మరీ పిచ్చి
యిపోయాడు" అంది.
"మరి గౌతమి ఏమైంది?"
"ఏమీకాలేదు. అతనికి దగ్గరవ్వాలన్న తన ప్రయత్నం ఎండ

బాపుల వెంట పరుగెత్తడమేననుకుని కేవలం అతని సన్నిధిలో గడపడమే తన అదృష్టంగా రాజీపడింది."

"గౌతమి ఎక్కడుంది?"

"ఇక్కడే. నీముందే! ఆ దురదృష్టవంతురాల్ని నేనే అమూల్యా!"

దిగ్భ్రాంతితో చూసింది అమూల్య.

చిన్నగా నవ్వి అంది చకిత.

"ఆశ్చర్యపోతున్నావ్ కదూ! అందుకే నిన్ను చూసిన మొదటిక్షణమే నాకు నువ్వు పరిచితురాలిగా అనిపించావ్. ఆ చిత్రాన్ని నేను ఎప్పటికీ మర్చిపోలేను. అందుకే అమూల్యా శ్రీహర్ష నీకు తెలుసా అని మరోసారి అడిగే ధైర్యం చేస్తున్నాను."

అమూల్య రవ్వంత విసుగుతో అంది—

"ప్లీజ్! నిజం చెపుతున్నాను. అసలు శ్రీహర్ష పేరువిన్నది నేను బొంబేవచ్చిన తర్వాతే. అతన్ని చూసింది కూడా ఇక్కడికొచ్చాకే. మిమ్మల్ని ఎలా నమ్మించాలో నాకర్థం కావడంలేదు."

"ఇదెలా సంభవమో నాకూ అర్థంకావడం లేదు." అంది చకిత.

"అఫ్‌కోర్స్- మనిషినిపోలిన మనుషులుండొచ్చు కదా!" అంది అమూల్య.

"అవును. అదికూడ సంభవమే కానీ..."

చిరాగ్గా లేచి అంది అమూల్య—

"దయచేసి ఈ ప్రసక్తి మరోసారి నాముందు లేకండి. అబద్ధం చెప్పి శ్రీహర్షనూ, మిమ్మల్ని మోసంచేయాల్సిన అవసరం అగత్యంనాకు లేదు. నాకు సంబంధంలేని విషయానికి నన్ను బాధ్యురాల్నిచేసి అవమానించకండి. ఆ పూర్వశి ఎవరో కనుక్కునిచెపితే సంతోషిస్తాను. ఈ విషయం మీ శ్రీహర్షకికూడా చెప్పండి వస్తాను" అంటూ లేచింది అమూల్య.

* * * *

"పెళ్ళయిన దగ్గర్నుంచి కాఫీ టీలు మానేశాను సిస్టర్!" అన్నాడు సతీష్‌చంద్ర.

"ఏం? ఎందుకని?" అడిగింది అమూల్య.



"నా అందం వుండగా వేరే కాఫీ టీలు ఎందుకని మానిపించేసింది మా ఆవిడ."

ఫట్‌మని అతని తలమీద కొట్టి కోపంగా అంది దీపిక—

"ఎందుకలా అబద్ధాలాడతావ్? ఉద్యోగం వచ్చేంతవరకూ తాగనని నువ్వేగా చెప్పావ్?"

"చూశారా సిస్టర్. నాతలనిండా ఎన్ని బొప్పులో. ఎవడైనా తెలుగు రచయిత నన్నుచూస్తే భార్యాబాధితుడనని ఇట్టే గ్రహించేస్తాడు కదూ" తల నిమురుకుంటూ అన్నాడు.

కిలకిలా నవ్వింది అమూల్య.

సాయంత్రం ఆరుగంటలకొచ్చారు దీపిక, సతీష్‌చంద్రలు.

వాళ్ళను చూడగానే అమూల్య మనస్సు ఆనందంతో ఉప్పొంగింది.

ఇంతవరకూ ఆమె అనుభవించిన టెన్షన్, ఎదురయిన సంఘటనలు అన్నీ వారి సమక్షంలో మర్చిపోయి హాయిగా ఫీలవుతోంది.

"ఉద్యోగం రాబోతోందిగా తీసుకో" అంది టీ కప్పు అందిస్తూ అమూల్య.

దీపికవేపు ఓసారి భయంగా చూసి అందుకుంటూ "ప్చ్. ఈ ఉద్యోగమయినా వస్తే ఇలా భయపడుతూ, కంగారుగా టీ తాగే ఖర్మ తప్పుతుంది" అన్నాడు.

"ఇంటర్వ్యూ ఎప్పుడు?" అడిగింది అమూల్య.

"రేపే సిస్టర్! అఫ్‌కోర్స్. పెళ్ళికిముందు మీరు పెట్టిన ఇంటర్వ్యూకంటే చాలా ఈజీగానే వుంటుందని నా నమ్మకం—" అన్నాడు.

"అప్పటిలా తిక్కగా జవాబులివ్వకు" అంది దీపిక.

"తిక్క ప్రశ్నలకు తలతిక్కగా జవాబులివ్వటం నా హాబీ" అన్నాడు.

"అన్నట్టొదినా. ఇండియన్ ఎయిర్‌లైన్స్‌లో అన్నయ్యకు తెలిసినవాళ్ళెవరూ లేరా?" అంది దీపిక.

"ఏమో దీపూ వచ్చాక అడుగుదాం" అంది అమూల్య.

"అటెన్షన్ సిస్టర్! వెధవ ఉద్యోగం రాకపోతే తిరిగి హైదరాబాద్‌లో ఆటోనన్నా నడుపుకుంటానుగానీ ఇలా రికమండేషన్లు మాత్రం నాకు నచ్చవు" అన్నాడు.

"అయితే నీ ఖర్మ!" అంది దీపిక.

"తప్పు. కర్తవునువ్వు, క్రియనునేను. ఖర్మ మనిద్దరిదీ!" అన్నాడు నవ్వుతూ.

"సిగ్గులేకపోతే సరి" వస్తున్న నవ్వును ఆపుకుంటూ అంది దీపిక.

"అన్నట్టు పుట్టుమచ్చ రహస్యం చెప్పేశాడా?" అడిగింది అమూల్య.

"హుఁ!" అని కోపంగా అతన్ని చూసింది దీపిక.

పకాల్న నవ్వాడు సతీష్‌చంద్ర.

"అంతా మోసం వదినా! ఏదో కాజువల్‌గా అక్కడ పుట్టుమచ్చ వుందని చెప్పాడట. నా ఖర్మ. సరిగ్గా అక్కడే ఏడిసిందది! అప్పట్నుంచీ ఈయనేదో పెద్ద సూపర్ నేచురల్ పవరున్న హీరోలా భ్రమించి మోసపోయాను" అంది ఉక్రోషంగా.

"అసలంత మాత్రం కూడా ఆలోచించకుండా గుడ్డిగా అలా నమ్మేసే తెలివి తక్కువ దద్దమ్మని తెలీక నేనూ మోసపోయాను" అన్నాడు.

మళ్ళీ ఫట్‌మని అతని తలమీద కొట్టింది దీపిక.

"తెలుగు కార్టూనిస్ట్‌కు మరో అమూల్య అవకాశం" అన్నాడు దిగులుగా.

దీపిక, అమూల్య ఫక్కున నవ్వేశారు.

డోర్‌బెల్ మోగింది.

"కార్టూనిస్టేమో!" కంగారుగా అన్నాడు సతీష్‌చంద్ర.



నవ్వుతూవెళ్ళి తలుపు తీసింది అమూల్య.

ఆశ్చర్యంతో ఆమె కళ్ళు పెద్దవయి అలాగే చూస్తుండిపోయింది.

శ్రీహర్ష!

"సామంత్ వున్నాడా?" నవ్వుతూ అడిగాడు.

చప్పున తేరుకుని తప్పుకుంటూ—

"లేడు రండి లోపలికి" అంది.

అతను లోపలికొచ్చాడు.

ఆమెకు చెడ్డ చిరాగ్గావుంది. సతీష్‌చంద్ర, దీపిక వచ్చినదగ్గర్నుంచీ ఆమె శ్రీహర్ష, సామంత్, విక్రమ్ వాళ్ళందర్నీ మర్చిపోయి గొప్ప రిలీఫ్‌గా ఫీలవుతోంది. హఠాత్తుగా అతన్ని చూడగానే తిరిగి ఆమెలో ఏదో కసలు, నైరాశ్యం చోటుచేసుకున్నాయి.

సతీష్‌చంద్రనీ, దీపికనీ పరిచయంచేసింది అమూల్య.

"కొంపతీసి మీరు ఇండియన్ ఎయిర్‌లైన్స్‌లో పనిచేస్తారా?"

భయంగా అడిగాడు సతీష్‌చంద్ర.

"లేదు. అయినా ఎయిర్‌లైన్స్‌లో పనిచేసేవాళ్ళంతా కొంపలు తీసేవాళ్ళనా మీ ఉద్దేశ్యం?" అడిగాడు శ్రీహర్ష.

"ఎగ్జాక్ట్‌లీ! ప్రతిరోజూ ఎక్కడో ఓ చోట దాదాపు రెండువందల మంది ప్రాణాల్ని ఎయిర్‌లో కలిపేయడానికి లైన్‌వేసే ఎయిర్‌లైన్స్‌వాళ్ళు కొంపలుతీసేవాళ్ళు కారంటారా!" అన్నాడు.

పకాల్న నవ్వాడు శ్రీహర్ష.

"అయితే నువ్వు కొంపలుకూల్చేవాడివి కాబోతున్నావన్నమాట" అంది అమూల్య.

"కంగ్రాచ్యులేషన్స్!" అన్నాడు శ్రీహర్ష.

"థాంక్యూ! బై దిబై—బస్‌కీ, ఎయిర్ బస్‌కీ తేడా ఏమిటో చెప్పండి."

"తెలీదు" అన్నాడు శ్రీహర్ష.

"సింపుల్ సర్. బస్‌కులాగా ఎయిర్‌బస్ ఆగిపోతే దిగి తొయ్యాల్సిన అవసరం వుండదు. ఎంతో హాయికదా!" అన్నాడు.

అమూల్య టీ తెచ్చి ఇచ్చింది శ్రీహర్షకు.

"రేపు ఇంటర్వ్యూలో కూడా ఇలాగే చెపుతావా?" కోపంగా అడిగింది దీపిక.

"పోనీ ఇద్దరం వెళదాంపద. నువ్వు చెప్పొచ్చు నా బదులు" నవ్వుతూ అన్నాడు.

"రేపేనా ఇంటర్వ్యూ" అడిగాడు శ్రీహర్ష.

"అవునుసర్! అఫ్‌కోర్స్ ఇంతకంటే పెద్దపెద్ద ఇంటర్వ్యూలే ఫేస్ చేసి సక్సెస్ అయ్యానులెండి" అన్నాడు అమూల్యనుచూసి నవ్వుతూ.

"అయితే రేపోసారి మా ఆఫీస్‌కి రండి" అని తన విజిటింగ్ కార్డిచ్చి లేచి అమూల్యని చూసి,

"సామంత్ రాగానే రేపోసారి ఆఫీస్‌కొచ్చి కలవమనండి. ఓ ముఖ్యమయిన విషయం మాట్లాడాలి" అన్నాడు.

"అలాగే"

"అదేవిటి! వెళుతున్నారా? మీరు కాస్సేపు కూర్చుంటే మీ పేర చెప్పుకుని మరో టీ తాగేవాడ్నే" అన్న సతీష్‌చంద్ర మాటంకు తలపేక కొట్టబోయి మానుకుని భుజం గిల్లిండి దీపిక.

"చూశారా? టీ అనగానే ఇలా నా శరీరాన్ని అందినచోటల్లా చిత్రవధ చేయడం మా ఆవిడ హాబీ" అన్నాడు దిగులుగా.

హాయిగా నవ్వాడు శ్రీహర్ష.

అమూల్యతో మరోసారిచెప్పి వెళ్ళిపోయాడు.

"మనకు కొత్తా పాతా ఏమీలేదా? ఇంటికెవరొస్తే వాళ్ళతో ఇష్టమొచ్చినట్లు వాగడమేనా?" కోపంగా అంది దీపిక.

సతీష్‌చంద్ర భారంగా నిట్టూర్చి,

"ఏంచేయను దీపూ! ఐదేళ్ళ ఆటో అనుభవం అలవాటయిపోయింది" అన్నాడు.

"నీకు తెలీదోదినా. హైదరాబాద్‌నుంచి ఇక్కడికి ఆటోలో వద్దామని గొడవ" కంప్లెయింట్ ఇస్తున్నట్టుగా చెప్పింది.

"తప్పేమిటి సిస్టర్? సైకిల్‌మీద ప్రపంచ యాత్రలు చేస్తు



న్నప్పుడు ఆటోలో ఇక్కడికి రావడంలో ఇబ్బందేముంది?" అన్నాడు సతీష్‌చంద్ర.

అమూల్య నవ్వుతూ కప్పులు తీసుకుని లోపలికెళ్ళింది.

"ఈరోజు నీ నవ్వు చూడలేదు తెలుసా?" నెమ్మదిగా అన్నాడు సతీష్‌చంద్ర.

"షటప్" అంది కోపంగా దీపిక.

"షట్ అప్‌కి వ్యతిరేకపదం ఏమిటో తెలుసా?"

మింగేసేలా చూసిందతన్ని.

"నీకు తెలీదులే! నేను చెప్తాను. ఓపెన్ డౌన్!"

ఫకాల్న నవ్వింది దీపిక.

* * * *

రాత్రి పదకొండు—

అప్పటివరకూ కబుర్లు చెప్పి—ఇంకా తనకు కంపెనీ ఇవ్వాలని ప్రయత్నిస్తున్న సతీష్‌చంద్ర-దీపికలను వాళ్ళ గదిలోకి పంపి సామంత్ కోసం ఎదురు చూడసాగింది అమూల్య.

సతీష్ చంద్రను—దీపికనూ చూస్తుంటే ఆమెకు తృప్తిగావుంది.

ఎంత ఆనందం—ఎంత సంతృప్తి.

ఒకర్ని విడిచి మరొకరు క్షణం కూడా వుండలేనట్టు - అనుక్షణం ఎంత ఆనందంగా గడుపుతున్నారు? ఈ క్షణాలే వారికి భవిష్యత్‌లో మధుర స్మృతులుగా మిగిలి-పరిపూర్ణ దాంపత్యానికి పరిమళంలా తోడ్పడతాయి.

ఒక్క క్షణం ఆమె ఉలిక్కిపడింది.

అవునూ—తన పెళ్ళయి మాత్రం ఎంతకాలం అవుతోంది? మరి తన జీవితానికీ-వాళ్ళకీ ఎందుకంత తేడా? ఎందుకంత అగాధం? ప్రేమనే పదార్థాన్ని టాబ్లెట్స్‌లా - కాప్స్యూల్స్‌లా తయారుచేసి అమ్మితే ఈ ప్రపంచంలో కన్నీటికి స్థానం వుండదేమో!

బెల్ మోగింది. తలుపు తీసింది అమూల్య.

తూలుతూ నిలబడున్నాడు సామంత్.

విస్కీ వాసన గుప్పుమంది.

ఎర్రటి కళ్ళను–అతి కష్టంమీద తెరుస్తూ చూశాడామెను.

"ఎలా ఉన్నావు ఊర్వశీ—"

కొరడా దెబ్బలా చెళ్ళున తగిలిందామెకు.

నందనవనంలో విహరిస్తూ–హఠాత్తుగా బొమ్మజెముళ్ళ నిండిన చీకటి అరణ్యంలో నిలబడినట్లనిపించింది.

పక్కకు తప్పుకుంది–లోపలికొచ్చాడతను.

తూలుతూ వచ్చి సోఫాలో కూలబడ్డాడు.

"భోంచేద్దురు...రండి..." అంది అమూల్య.

"నిన్ను చూస్తుంటే కడుపు నిండిపోతోంది. వేరే భోజనం ఎందుకు?" అదోలా నవ్వుతూ అన్నాడు.

"ప్లీజ్...రండి..." అతని చేయి పట్టుకుని అంది.

ఆమె చేతిని విసిరికొట్టి లేచి బెడ్‌రూంలోకి వెళ్ళాడతను.

అతన్ని అనుసరించిందామె.

బెడ్‌మీద వాలిపోయాడతను అలాగే—ఆమె అతని షూస్ విప్పి- "భోంచేయరా?" అంది.

విసుగ్గా లేచాడతను.

"ఈ పతివ్రత నాటకాలు అవొద్దని నీకు లక్షసార్లు చెప్పాను. ఎందర్ని—ఎంత కాలం మోసగిస్తావ్?"

"ఎవర్నీ మోసగించాల్సిన అవసరం లేదు నాకు" విసుగ్గా అందామె.

ఆమెలో సహనం చచ్చిపోయింది. విషయం చెప్పకుండా, తప్పేవిటో తెలియనివ్వకుండా చిత్రవధ చేయడం అమానుషమనిపించింది.

"యస్! నీకా అవసరం లేదు. నీ అవసరాలన్నీ ఏనాడో తీరిపోయాయి. అవసరానికో మొగుడు కావాల్సి – నన్ను చేసుకుని – వాడుకుంటున్నావ్–"

ఆమె నిర్ఘాంతపోయి చూస్తోందతన్ని.



"పరాయి మగాడి ముందు బట్టలిప్పి – బొమ్మ గీయించుకున్న నువ్వు...యూ బిచ్...నా కెదురు చెప్తావా?"

"ఆగండి. ఏ మగాడి ముందు నిల్చున్నానో–నిల్చుని ఏ బొమ్మ గీయించుకున్నానో...ఏదీ... చూపించండి. ఆ బొమ్మేదో చూపెట్టినప్పుడు మాట్లాడండి..." సహనం కోల్పోయిన ఆమెలో అభిమానం ఎదురు తిరిగింది.

అతనో క్షణం నిరుత్తరుడయ్యాడు. ఆ తర్వాత చిన్నగా నవ్వి అన్నాడు—

"చూపిస్తాను అమూల్యా! తప్పకుండా చూపిస్తాను. నా అర్థాంగి అంగాంగాల్ని అందరికీ విందు చేయడానికి – అమెరికా నుంచి తెప్పిస్తున్నాను–"

"అమెరికా నుంచా?"

"అవును. నీ నగ్న సౌందర్యం ఖండాంతరాలు దాటి అమెరికా వెళ్ళింది ప్రియతమా! అది తెప్పించి–ఎగ్జిబిషన్ పెట్టి నీ పరువు తీయకపోతే..." నవ్వాడతను.

ఆ నవ్వులోని క్రౌర్యాన్ని – ద్వేషాన్ని గమనించిన అమూల్య ఎండుటాకులా వణికిపోయింది.

"భయపడుతున్నావా! ఏం? దిసమొలతో వాడి ముందు నిలబడినప్పుడు లేని భయం ఇప్పుడెందుకు నేస్తం? నీ అందాలతో వాడికి విందు చేసినప్పుడు లేని భయం ఇప్పుడెందుకు డియర్? వాడి పొందులో నీ జన్మ సార్థకమైందనుకున్నప్పుడు లేని భయం ఇప్పుడెందుకు మై స్వీట్ హార్ట్..." వ్యంగ్యంగా అన్నాడు.

ఆమె ప్రాణం చచ్చిపోయింది. విసుగ్గా అతని దగ్గరకెళ్ళి మెల్లగా అంది—

"ప్లీజ్ మెల్లగా మాట్లాడండి. అవతల గదిలో మీ చెల్లెలు–సతీష్ చంద్ర వున్నారు."

పెద్దగా నవ్వాడు సామంత్.

"నాకు చెల్లెలా–షిట్! నా కెవరూ లేరు. ఈ ప్రపంచంలో నేనొ

క్కాణ్ణే. ఎవరో ఆవారాగాణ్ణి చేసుకుని తన అదృష్టాన్ని నాకు చూపించా లని వచ్చిందా నా చెల్లెలు? బొంబేలో ఫుట్‌పాతలు చాలా పెద్దవి. వెళ్ళ మను. గెట్ దెమ్ అవుట్—" అరిచాడతను.

"మీకేమయినా మతిపోయిందా?" గొంతు తగ్గించి అంది.

"యస్...నిన్ను చేసుకున్న మరుక్షణమే పోయిందే, నా మతి-ఇంకొక్క విషయం జాగ్రత్తగా విను" ఆమె కళ్ళలోకి సూటిగా చూస్తూ, ఆమె రెండు భుజాల మీద చేతులు వేసి చిన్నగా నవ్వుతూ అన్నాడతను-

"రేపు విక్రమ్ మనింటికొస్తాడు. అతనితో నువ్వో పదినిముషాలు గడపాలి!!"

"ఏ...మం...డీ"

"ఎందుకే ఆ పోజు! ఆ శ్రీహర్ష గాడితో ఇష్టమొచ్చినట్టు కులికి పతివ్రతలా నా బతుకును నాశనం చేసిన కులటా! మతిపోయింది నాకు కాదు. కామంతో కళ్ళు మూసుకుపోయిన నీకు పోయిందే మతి—"

అమూల్య మనసు మొద్దుబారి—శిలా ప్రతిమలా నిలబడి చూస్తోందతన్ని. రేగిపోయిన జుట్టు—నలిగిపోయిన బట్టలు ఎర్రగా చింతనిప్పుల్లా మెరుస్తున్న కళ్ళు...

ఏదో భయంకరమైన క్రూరమృగం తనను కబళించడానికి ఆయత్తమవుతున్నట్టు భయపడిందామె.

"విక్రమ్—ది గ్రేట్! యస్! ఈ లోకంలో నాకున్నది అతనొక్కడే! సీ దిస్—" అంటూ బ్రీఫ్‌కేస్ తెరిచి చూపించాడు. దాని నిండా కొత్త కరెన్సీ నోట్లు-

"యాభై వేలు! ఒక్క ఐదు నిముషాలు అతను చెప్పిన పని చేసినందుకు అతనిచ్చిన ప్రతిఫలం ఇది. నిజమైన స్నేహితుడంటే విక్రమ్. దట్ సన్నాఫే బిచ్. శ్రీహర్ష...వాడు స్నేహితుడా? వాడు తినిపారేసిన ఎంగిలి విస్తరాకును నాకు అప్పగించి తమాషా చూసే బాస్టర్డ్! వాడు నా స్నేహితుడా?"

ఆవేశంతో బ్రీఫ్‌కేస్‌ను విసిరేశాడు.

నోట్లన్నీ చెదిరి-గదంతా పరుచుకున్నాయి.



ఆమె ఎన్నెన్నో చెప్పాలనుంది. ఆ శ్రీహర్ష ఎవరో తనకి తెలీదని-ఎక్కడో ఏదో పొరపాటు జరిగిందని చెప్పాలనుంది. కానీ—అతను వినే స్థితిలో లేడు.—పైగా తాను నోరు తెరిస్తే—పెద్ద బీభత్సం సృష్టించేలా వున్నాడు. అవతల దీపిక—సతీష్‌చంద్ర వింటారేమోననే భయం ఆమెని నోరు తెరవనివ్వలేదు.

"అతన్తో నువ్వు పది నిముషాలు గడిపితే—ఇలాంటివి మరో యాభై వేలొస్తాయి—"

"ఏ...మం...డీ" ఆశ్చర్యంగా అంది.

"యస్! నీకు విక్రమ్ సంగతి తెలీదు. అతనసలు ఆడవాళ్ళంటే ఆమడదూరంలో వుంటాడు. అలాంటిది నీ అదృష్టం...నువ్వు నచ్చావతనికి. నాకెంత సహాయం చేసిన ఆప్తమిత్రుడి కోరికను తీర్చకపోతే నన్నో మిత్రద్రోహి అంటారు. ఏమంటావ్?"

"మీరు... మీరేం మాట్లాడుతున్నారు?"

"అదుగో, ఆ పతివ్రత వేషాలే వద్దంటున్నాను. ఏం? ఆ వెధవ శ్రీహర్షపాటి చేయడా విక్రమ్? ఎంత? జస్ట్! కాస్సేపు. దట్సాల్! ఫిఫ్టీ థౌజెండ్ రూపీస్! యు నో! మన ఆర్థిక పరిస్థితి దారుణంగా వుంది. ఇలాంటి సమయంలో భర్తను ఆదుకోవలసిన నైతిక ధర్మం నీకుంది. పైగా నువ్వు భర్తతప్ప మరో మగవాణ్ని ఎరగని ముగ్ధవు కాదు. ఇలాంటివి నీకు కొత్తకాదు. అందుకే ...రేపతనొస్తాడు. రెడీగా వుండు."

ఉన్నపళంగా భూమిలోకి కుంగిపోయి, భర్తనబడే ఆ మగాడి సన్నిధినుంచి తప్పించుకోవాలనిపించిందామెకు. నేలంతా పరుచుకున్న నోట్లమీద నిలబడి తూలుతూ మాట్లాడుతున్న అతను తన జీవితాన్ని ఆ కరెన్సీ నోట్లకే తాకట్టుపెట్టే రాక్షసుడిలా అనిపించాడు.

"మాట్లాడవేం?" ఆమె దగ్గరకొచ్చి అడిగాడు.

"నో! నావల్ల కాదు" స్థిరంగా అంది.

అంతే!

ఛళ్ళుమంది ఆమె చెంప.

"ఏం? ఎందుక్కాదు? శ్రీహర్షయినా, నేనయినా, విక్రమయినా.

మరొకడయినా నీకొకటే. పరాయి మగాడి నీడకూడా పడని పతివ్రతలా మాట్లాడకు. రేపు విక్రమ్‌తో నువ్వు గడపాలి. దట్సాల్!"

"నేను గడపను. మీరు చంపినాసరే" భగ్గుమన్న చెంపను నిమురుకుంటూ అంది.

అతను రాక్షసుడయ్యాడు.

బెల్టుతీసి కసితీరా తన అసహ్యాన్ని, ద్వేషాన్ని తీర్చుకుంటూ కొడుతున్నాడు.

ఆమె ఆర్తనాదం చేయలేదు. కేకలు వేయలేదు. పళ్ళబిగువున బాధను భరిస్తూ నిశ్శబ్దంగా కళ్ళు మూసుకుంది.

ఆమె మౌనం అతన్ని మరింత రెచ్చగొట్టింది.

ఓ పదినిముషాలనంతరం అలసిపోయి బెడ్‌మీద అడ్డంగా పడి నిద్రపోయాడు సామంత్.

తిరుగుతున్న ఫాన్ గాలికి, ఎగురుతున్న నోట్లమధ్య వెల్లకిలా పడి, అస్తవ్యస్తమైన చీరెతో శరీరమంతా ఎర్రగా కందిపోయి, తెల్లటి నేలమీద నల్లటి ఆమె కురులు విశాలంగా పరుచుకుని, ఆ గదిలో, ఆ కరెన్సీ నోట్లమధ్య తరతరాల పురుషాహంకారానికీ, దౌర్జన్యానికీ బలయిపోతున్న స్త్రీ జాతికి ప్రతినిధిలా స్పృహతప్పి పడివుంది అమూల్య.

* * * *

ఉదయం తొమ్మిదిగంటలు. హాల్లో కూర్చునివున్న సతీష్‌చంద్ర, దీపిక కాఫీ అందిస్తున్న అమూల్యని చూశారు. ఆమె ముఖం కందిపోయి, కళ్ళు వాచి ఎర్రగా వున్నాయి.

ఆమె ధైర్యంగా వారికేసి చూడలేకపోతోంది. రాత్రి జరిగిన సంఘటన వారు విన్నారేమోనన్న అనుమానం వారి ముందు ఆమె పరిస్థితి డెలికేట్ చేస్తోంది. సతీష్‌చంద్ర తన ధోరణిలో తాను మాట్లాడుతున్నాడు. దీపిక మౌనంగా వింటోంది.

"నాన్సెన్స్! కాలేజీ రోజుల్లో ప్రాక్టీస్ చేసిన ఏకపాత్రాభినయం యిప్పుడు బాగా పనిచేస్తున్నట్టుంది" చిరాగ్గా అన్నాడు సతీష్‌చంద్ర.

అమూల్య ఆశ్చర్యంగా చూసిందతన్ని.



"అవును సిస్టర్! దాదాపు అరగంటనుంచి నేనొక్కణ్ణే ఏకధాటిగా మీ ప్రశ్నలూ, జవాబుల్ని కూడా నేనే వేసుకుంటూ మాట్లాడేస్తున్నాను.

ఒక్కరన్నా నా బాధ అర్థం చేసుకున్నారా?"

నవ్వింది అమూల్య.

అప్పుడొచ్చాడు సామంత్.

తన గదిలోంచి బ్రీఫ్‌కేస్ పట్టుకుని హాల్లోకొచ్చాడు.

అమూల్య లేచి నిలబడింది.

సతీష్‌చంద్ర నిలబడి "గుడ్‌మార్నింగ్ బావగారూ!" అన్నాడు.

సామంత్ చిన్నగా నవ్వి "గుడ్‌మార్నింగ్! ఎప్పుడొచ్చారు?" అన్నాడు.

"నిన్న సాయంత్రం వచ్చాం బావగారూ! ఇంకో గంటలో వెళ్ళిపోతున్నాం" అన్నాడు సతీష్‌చంద్ర.

అమూల్య ఆశ్చర్యంగా చూసిందతన్ని.

నిన్న సాయంత్రం వచ్చినప్పుడు ఇంటర్వ్యూ అయిపోయి, యిల్లు దొరికేంతవరకూ యిక్కడే వుంటామని చెప్పాడు సతీష్‌చంద్ర.

"అదేమిటి? అంత తొందరెందుకు? ఉండండి" అన్నాడు సామంత్ గోడల్ని చూస్తూ—

చిన్నగా నవ్వి అన్నాడు సతీష్‌చంద్ర.

"థాంక్స్ బావగారూ! బొంబేలో ఫుట్‌పాత్‌లు చాలా పెద్దవి. ఎక్కడో ఓ చోట అడ్జస్ట్ అయిపోతాం. మీకెందుకు యిబ్బంది?"

సామంత్ పరుగ్గా చూశాడతన్ని.

అమూల్య తల దించుకుంది.

దీపిక సామంత్‌వేపే చూస్తోంది.

"ఇట్సాల్‌రైట్! నేను వెళుతున్నాను" అన్నాడు సామంత్.

"అన్నయ్యా!"

తలుపు తీసుబోతున్న సామంత్ ఆగి వెనక్కి తిరిగి చూశాడు.

దీపిక అతని దగ్గరకొచ్చి అంది—

"అతను ఆవారానే కావొచ్చు. మాలాంటి వాళ్ళకోసమే ఫుట్‌పాత్‌లు కట్టివుండొచ్చు. అయినా మొదటిసారి ఇంటికొచ్చిన ఆడపడుచుని ఆదరించమని నేనను కానీ కనీసం సాటి మనిషికిచ్చే గౌరవమయినా చూపిస్తావని ఆశపడ్డాను. ఫుట్‌పాత్‌లమీద కాపురం వుండాల్సిన అవసరం, అగత్యం మాకు లేదు. అందుకే మనిషిక్కావల్సిన కనీస మర్యాదనైనా నేర్చుకోమని చిన్నదానినైనా చెప్పడానికి ధైర్యం చేస్తున్నాను."

అతను మాట్లాడలేదు.

రెండే రెండు క్షణాలు ఆమెను చూసి—

విసురుగా బయటికెళ్ళి తలుపు వేశాడు.

భుజంమీద చేయిపడడంతో వెనక్కి తిరిగింది దీపిక.

అమూల్య!

ఆప్యాయంగా దీపికను అక్కున చేర్చుకుంది.

"వదినా!"

ఆమె కన్నీటితో అమూల్య ఎద తడిసిపోతుంది. అమూల్య మాట్లాడలేదు. నెమ్మదిగా ఆమె తల నిమురుతోంది.

సతీష్‌చంద్ర ఆ దృశ్యాన్ని నిశ్శబ్దంగా చూస్తున్నాడు.

అయినవాళ్ళ ముందు తొలిసారిగా అవమానింపబడింది.

"మా అన్నయ్య తరఫున నేను క్షమాపణ కోరుతున్నాను. క్షమించు దీపూ!" నెమ్మదిగా అంది అమూల్య.

దీపిక తలెత్తి ఆమెని చూసింది.

ఆమె కళ్ళనుంచి జారిపడుతున్న కన్నీటిని చూసి ఆమె మనసు అర్థమైంది.

"క్షమించాల్సింది నేను కాదొదినా! నువ్వు. అన్నయ్య సంగతి తెలిసికూడా యిక్కడికొచ్చి నిన్ను యిబ్బందిపెట్టిన మమ్మల్ని నువ్వు క్షమించాలి."

"అబ్బ! తెలుగు సినిమా డైలాగుల్లా ఏమిటి దీపూ ఆ క్షమాపణలు. నేను భరించలేకపోతున్నాను..."



నవ్వుతూ అంటున్న సతీష్‌చంద్రను చూసి ఆశ్చర్యపోయింది అమూల్య.

జరిగిన అవమానానికి ఏమాత్రం చలించకుండా, వాతావరణాన్ని తేలిక చేయాలని ప్రయత్నిస్తున్న అతని సంస్కారాన్ని మనసులోనే మెచ్చుకుంది అమూల్య.

"ఓకే సిస్టర్! డోంట్ వర్రీ! మేము వెళుతున్నాం" అన్నాడు సతీష్‌చంద్ర.

"ఎక్కడికెళ్తారు?" అంది అమూల్య.

"ఏదైనా చిన్న హోటల్లో రూం తీసుకుని వుంటాం. మీ మరదలిని ఫుట్‌పాత్‌ల పాలుచేస్తానని మాత్రం భయపడకండి" అన్నాడు నవ్వుతూ.

"భోంచేసి వెళ్ళండి."

"వద్దు సిస్టర్! అదృష్టం బావుండి నాకు ఇక్కడే ఉద్యోగమొస్తే మీరే వద్దురుగాని మా గృహప్రవేశానికి" అన్నాడు.

దీపిక సూట్‌కేస్ తీసుకొచ్చింది.

"సిస్టర్ ప్రపంచంలో మీరొక్కరే వున్నారనీ, మీ బాధల్ని పంచుకునే వాళ్ళెవరూ లేరని బాధపడకండి. ఎవరున్నా,లేకపోయినా మేమున్నామని మర్చిపోకండి."

అమూల్య కళ్ళలో సన్నని నీటితెర.

"అవునొదినా! నీకేకష్టమొచ్చినా ఆదుకోవడానికి మేమున్నాం. నాకు తెలిసిపోయిందని బాధపడేకన్నా ఆత్మీయులకి నీకష్టాలు తెలిశాయని సంతోషించమంటున్నాను."

వాళ్ళ ఆప్యాయతకు, ఆదరణకు ఆమె చలించిపోయింది.

కొద్దిసేపటి తర్వాత—

ఆ హాల్లో

పంజరంలో పక్షిలా—

ఒంటరిగా నిలబడుంది అమూల్య.

* * * *

"మేడం—"

తలెత్తి చూసింది అమూల్య.

వర్మ వినయంగా నిలబడి చూస్తున్నాడామెను.

"ఏమిటి?"

"ఈ కాప్షన్ మరోసారి రాస్తే బావుంటుందేమో! ప్లీజ్...శ్రమను కోకుండా మరోసారి ప్రయత్నించండి."

చేతిలోని ఫైల్ని ఆమె ముందుంచి వెళ్ళిపోయాడతను.

అది ఆషా బ్రువరీస్ వాళ్ళ ఫైల్.

ఓ అరగంట క్రితమే కాప్షన్‌రాసి పంపించిందామె. కంగారుగా ఫైలుతెరిచి తానురాసిన కాప్షన్ చదివింది.

"మగవాడిలో రాక్షసత్వాన్ని రగిలించి రెచ్చగొట్టి ఆడదాని పాలిట విషంగా పరిణమించే మహత్తర పానీయం"

ఉలిక్కిపడిందామె.

రాత్రి జరిగిన సన్నివేశాన్ని గూర్చి ఆలోచిస్తూ అన్యమనస్కంగా ఏదో రాసింది.

ఆఫీస్‌బాయ్ వచ్చి ఆ ఫైలు అర్జెంట్‌గా ఇమ్మన్నారని తీసుకెళ్ళాడు.

సిగ్గుతో చితికిపోయిందామె.

వర్మ వేపు చూసింది.

తలదించుకుని ఏదో రాస్తున్నట్టు రాస్తూ తన వేపు దొంగచూపులు చూస్తున్నాడు. విసురుగా దాన్నిచించి వేస్టుబాస్కెట్‌లో పడేసింది.

ఆమె మనసులో శ్రీహర్ష మెదిలాడు.

పట్టరాని ఆవేశం ఆగ్రహంతో ఉడికిపోయిందామె.

'యస్! అతని మూలంగానే తన బ్రతుకీవిధంగా తగలడిపోయింది. కేవలం అతనువేసిన ఆ పెయింటింగ్ వల్లనే తన జీవితం ఇన్ని మలుపులు తిరిగి ఈదశకు చేరుకుంది. ఇంత జరిగి ఇన్ని అవమానాల్ని ఎదుర్కొన్న తర్వాతకూడా అతన్ని ఉదాసీనంగా వదిలేయడం తన పొరపాటు.'



గబాలున లేచిందామె. విసురుగా శ్రీహర్ష చాంబర్స్ వేపు వేగంగా వెళ్ళింది.

డోర్ తెరిచి లోపలికిచూసి హతాసురాలైంది.

అక్కడ శ్రీహర్షతో మాట్లాడుతూ కూర్చున్నాడు సతీష్‌చంద్ర.

"యస్ మేడమ్!" నవ్వుతూ అన్నాడు శ్రీహర్ష.

అమూల్యకేం చెప్పాలో అర్థంకాలేదు.

ఏమీలేదని చెప్పి వెనక్కువస్తే ఏదో మాట్లాడానికని వచ్చి తన మూలంగా చెప్పలేకపోయిందని సతీష్‌చంద్ర అనుకోవచ్చు.

ఏం చెప్పాలి?

ఏం చెప్పాలి??

తను చాలా అసహ్యాకరమైన పరిస్థితుల్లో చిక్కుకుపోయినట్టనిపించింది.

సతీష్‌చంద్ర కూడా తనను ఆశ్చర్యంగా చూస్తున్నాడు.

"నేను...నేను ఇకమీదట ఆల్కహాల్‌కు సంబంధించిన కాప్షన్స్ రాయలేను. నాకివ్వకండి"

తటాలున అనేసింది.

శ్రీహర్ష ముఖంలో రంగులుమారాయి.

కొంతసేపు అతనేమీ మాట్లాడలేదు.

ఆ తర్వాత ఫోనందుకుని అన్నాడు–

"కనెక్ట్ మీటు మిస్టర్ వర్మ!"

అమూల్య ఉలిక్కిపడింది.

అనాలోచితంగా– తాను చెప్పిన మాటతో– ఇప్పుడు వర్మను పిలుస్తున్నాడు.

తనమీద తనకే అసహ్యం కలిగింది.

"మిస్టర్ వర్మా! మీకు పెళ్ళయింది కదూ!"

అతన్ని ఆశ్చర్యంగా గమనిస్తోందామె. శ్రీహర్ష మాట్లాడుతున్నాడు.

"విస్కీమీద రెండువాక్యాలు చెప్పమని మీఆవిణ్ని అడిగితే ఏం

చెపుతుందో ఆలోచించండి. టు హెల్ విత్ యువర్ నాన్సెన్సికల్ స్టేట్‌మెంట్?" ఆవేశంతో వణికిపోతూ అరిచాడతను.

"మీ ఆవిడలాంటి ఆడకూతురే ఆమెకూడా. అసలామెకు ఆల్కహాల్ మీద కాప్షన్ రాయమని ఇవ్వడానికి మీకు మనసెలా ఒప్పింది. కొంచెం ఎట్‌లీస్టు ఆన్ హ్యూమానిటేరియన్ గ్రౌండ్స్ కొంచెంకూడా ఆలోచించలేదా మీరు? నో నాకింకేం చెప్పకండి. ఇకనుంచి ఆల్కహాల్ సిగరెట్స్ మొదలైన ట్రాష్‌నంతా ఆమెకిస్తే నా సంగతి మీకు బాగా తెలుసు యస్! దిసీజ్ ఫస్టు అండ్ లాస్టు వార్నింగ్!"

విసురుగా ఫోన్‌పెట్టి ఆమెవేపు గిల్టీగాచూస్తూ అన్నాడు.

"సారీ మేడం! అయాం ఎక్స్‌ట్రీమ్‌లీ సారీ అసలు నేనే విషయం అతనికి ముందుగానే చెప్పాల్సింది. తప్పునాదే క్షమించండి"

ఆమె నిరుత్తరురాలై నిలబడిపోయింది.

అసలు తనిక్కడికి వచ్చిన కారణానికీ జరిగిన సన్నివేశానికీ పొత్తు కుదరలేదు.

"ప్లీజ్ మేడం! క్షమించమని మరోసారి అడుగుతున్నాను. మీకు అలసట అనిపిస్తే ఇంటికెళ్ళి రెస్టుతీసుకోండి."

ప్రాధేయపడుతూ అంటున్న అతన్నిచూసి—

"వద్దు...వస్తాను." అని బయటికొచ్చింది.

ఇప్పుడు వర్మకు ముఖమెలా చూపించాలి? ఎంత ఫూలిష్‌గా చైల్డిష్‌గా ప్రవర్తించింది తను. సెక్షన్‌లోకి వచ్చి వర్మవేపు చూసింది తెల్లగా పాలిపోయి వుందతని ముఖం.

ఆమెను చూడగానే లేచి

"దయచేసి నేను చేసిన పొరపాటును క్షమించండి మేడం. అసలంతదూరం నేను ఆలోచించలేదు. కొన్నిసార్లు నామెదడు ఎందుకంత దుర్మార్గంగా పనిచేస్తుందో నాకర్థంకాదు...అసలు...నాకు"

ఏడుపుముఖంతో తనను కన్విన్స్‌చేయాలని చూస్తున్న అతన్ని చూసి అంది.

"ప్లీజ్ వర్రీకాకండి. జరిగింది మర్చిపోండి"



శ్రీహర్ష కిటికీదగ్గర నిలబడి కింద ట్రాఫిక్‌ను చూస్తున్నాడు.

సతీష్‌చంద్ర వెళ్ళిపోయిన దగ్గర్నుంచి అతను అమూల్య గురించే ఆలోచిస్తున్నాడు.

నిజంగా ఆమె ఎంత హ్యూమిలియేషన్‌కి గురయితే తన దగ్గరకొచ్చి కంప్లయింటిస్తుంది? తనదగ్గర పనిచేస్తుంది గదాని ఇష్టమొచ్చినపని చేయిస్తున్నారని తనని ఎంత అపార్థం చేసుకుంటుంది? కిందికి చూస్తూ ఆలోచిస్తున్న అతనిదృష్టి ఫుట్‌పాత్ మీద కనిపించిన దృశ్యాన్ని చూసి—

ఏదో అదృశ్యశక్తి కొరడాతో చెళ్ళున చరిచినట్లనిపించి అలాగే చూస్తుండిపోయాడు.

అక్కడ ఫుట్‌పాత్ మీద—

ఓ ఇరవైఏళ్ళ కుర్రాడు రంగు చాక్‌పీస్‌లతో లక్ష్మీదేవి బొమ్మని గీస్తున్నాడు. అతనిచుట్టూ దాదాపు ఇరవైమంది పోగై చూస్తున్నారు. సన్నటి అతనివేళ్ళు చాకచక్యంగా అతి నైపుణ్యంగా ఆ చిత్రాన్ని గీస్తున్నాయి.

శ్రీహర్ష ఆ చిత్రాన్ని చూడ్డంలేదు. ఆ కుర్రాడ్ని చూస్తున్నాడు.

బాగా మాసి చిరిగిపోయిన నల్లటి ప్యాంటుమీద నల్లగా మారిన తెల్ల చొక్కా వేసుకుని, పెరిగిన గడ్డంతో, కళ్ళలో జీవం నింపుకుని గీసే ప్రతి గీతలో తన ఆకలి తీరేమార్గం వెదుక్కుంటూ ఆ బొమ్మమీద పడే చిల్లర నాణాల్ని ఏరుకుంటున్న ఆ కుర్రాడ్ని తన్మయంగా చూస్తున్నాడు శ్రీహర్ష.

వేగంగా వచ్చి కాంప్లెక్స్ ముందాగిన మెర్సిడస్ బెంజికారు నెంబరు చూసి షాక్ తిన్నాడు.

ఆ కారు విక్రమ్‌ది!

ఆశ్చర్యంతో చూస్తున్న శ్రీహర్ష అందులోంచి దిగిన సామంత్‌ను చూసి మరింత ఆశ్చర్యపోయాడు.

తాను చూస్తున్నది కలో నిజమో అనిపించిందతనికి.

విక్రమ్-సామంత్!

ఆ పరిచయాన్ని ఊహించడం అతనికి అసాధ్యమనిపించింది. ఆలోచిస్తూ తన సీట్లో కూర్చున్నాడు.

విసురుగా తెరుచుకున్న డోర్‌నుంచి తూలుతూ ప్రవేశించాడు సామంత్.

"వెల్‌కం మై ఫ్రెండ్! నిన్నసాయంత్రం మీ ఇంటికొచ్చాను. అప్పటికి నువ్వింకా రాలేదు" అన్నాడు శ్రీహర్ష.

సామంత్ చిన్నగా నవ్వుతూవచ్చి శ్రీహర్ష భుజంమీద చెయ్యేసి "ఇంతకీ నువ్వొచ్చింది నా కోసమా? నీ ఊర్వశికోసమా?" అన్నాడు.

"సామంత్!" ఆశ్చర్యంగా లేచి నిల్చున్నాడు శ్రీహర్ష.

"ఏం? మీ రహస్యం తెలిసిపోయిందని ఆశ్చర్యపోతున్నావా! యు సన్నాఫె బిచ్-ఐనో...ఎవ్రీథింగ్. నాకంతా తెలుసురా...స్నేహితుడిలా నటిస్తూ నువ్వు చేసినద్రోహం నేనీజన్మలో మర్చిపోలేన్రా" అతని పై పట్టుకుని అరిచాడు సామంత్.

"నేను...నేను ద్రోహంచేశానా?" అడిగాడతను.

"యస్—నువ్వే. ఏ స్నేహితుడూ చేయని ద్రోహం చేశావ్. నువ్వు మనసారా ఆస్వాదించి, ఆనందించిన నీ ప్రియురాల్ని నాకు భార్యగాచేసి తమాషా చూస్తున్న రాక్షసుడివి నువ్వు."

"సా...మం...త్..."

"ఎందుకలా ఆశ్చర్యపోతావ్. ఏం? నేనన్నది నిజంకాదా? చెప్పరా? నీ గుండెలమీద చెయ్యేసుకుని చెప్పు. స్కౌండ్రల్! ఎంతనాటకమాడావ్? నా పెళ్ళాన్ని కొన్ని నెలలతరబడి నగ్నంగా నిలబెట్టి, దాని బొమ్మగీసి...ఛీ...ఛీ...ఇప్పుడర్థమౌతోందిరా! ఎవరికీ ఇవ్వనంత జీతం దానికిచ్చి, ఎవరికీ ఇవ్వని సౌకర్యాలు కల్పించి దాన్నో దేవతలా ఎందుకు చేశావో—ఇప్పుడర్థమయిందిరా బాస్టర్డ్! ఛీ! నిన్ను స్నేహితుడని చెప్పుకోడానికి నాకు సిగ్గుగావుంది" ఆవేశంతో వణికిపోతూ అరుస్తున్నాడతను.

శ్రీహర్ష మాటలురానివాడిలా నిలబడిపోయాడు.



ఊహించని ఈ సన్నివేశం అతన్ని నిరుత్తరుడ్ని చేసింది.

సరిగ్గా అప్పుడే అమూల్య తలుపు తీసుకుని లోపలికొచ్చింది.

ఎదురుగా జరుగుతున్న సన్నివేశాన్నిచూసి ఆమె కొయ్యబారిపోయింది.

సామంత్ అతన్ని వదిలి అమూల్యని చూశాడు.

"స్వాగతం భార్యమణీ! సుస్వాగతం. ప్రపంచంలో ఏ భర్తా ఎదుర్కోని సన్నివేశాన్ని సృష్టిస్తున్న మీరిద్దరూ నిజంగా చరిత్రలో చిరస్థాయిగా నిలబడిపోతారు. తులసి వనంలాంటి నా జీవితంలో గంజాయి మొక్కల్లా ప్రవేశించారు. యు బిచ్" ఆవేశంతో ఆమె కంఠం పట్టుకుని అన్నాడు.

"అణువంతయినా సిగ్గులేదే నీకు. పెళ్ళిచేసుకుని, మాజీ ప్రియుడి దగ్గర ఉద్యోగంచేస్తూ, వాడితో సరసాలాడుతూ కులికే ముండవి...నువ్వు పెళ్ళెందుకు చేసుకున్నావే. ప్రేమ ఒకడితో, పెళ్ళిఒకడితో అనేసిద్ధాంతం ఉన్నప్పుడు నేనే దొరికానా నీ గాలానికి? నేనేంపాపంచేశానని నన్నిలా హింసిస్తున్నారు మీరు"

కంఠంచుట్టూ బిగుసుకుంటున్న అతని చేతులకు ఊపిరాడక ఉక్కిరిబిక్కిరవుతోంది అమూల్య.

అది చూసిన శ్రీహర్ష క్షణంకూడా ఆలోచించలేదు.

విసురుగావెళ్ళి అతనిచేతుల్ని లాగేసి అన్నాడు.

"సామంత్ ప్లీజ్! కంట్రోల్ యువర్ సెల్ఫ్! నువ్వేం మాట్లాడుతున్నావో, ఏం చేస్తున్నావో నీకు తెలియడంలేదు ప్లీజ్ మనిషిలా ప్రవర్తించు."

పకాల్న నవ్వాడు సామంత్.

"అంటే నువ్వు వాడుకుని వదిలేసిన నీ ప్రియురాలు నాకు పెళ్ళామయినప్పుడు ఆనందం పట్టలేక మనిషిలా ప్రవర్తించమంటావా?"

"సామంత్!" కటువుగా పలికింది శ్రీహర్ష కంఠం.

"నిజానిజాలు తెలుసుకోకుండా ఇష్టమొచ్చినట్లు మాట్లాడక."

"బస్! నువ్వుచెప్పే నిజానిజాలేవిటో నువుకాదురా నీస్టాఫ్‌చేత చెప్పిస్తాను" మెరుపులా బయటికి నడిచాడు సామంత్.

తన క్యాబిన్‌లోనుంచి బయటికొచ్చిన సోఫియా ఆశ్చర్యంగా చూస్తోంది.

స్టాఫంతా అప్రయత్నంగా అతన్ని చూస్తున్నారు ఆశ్చర్యంగా.

"లేడీస్ అండ్ జంటిల్మెన్! నా భార్యెవరో మీకు తెలుసు. మీకు తెలీని నిజాన్ని ఇప్పుడు మీకు చెప్పబోతున్నాను. మీ బాస్ అంటే దట్ బాస్టర్డ్ శ్రీహర్ష, నా భార్య ప్రేయసీ ప్రియులు. వాడు...దట్ సన్నాఫ్ బిచ్ నా భార్యను నగ్నంగా నిలబెట్టి పెయింటింగ్ వేశాడు. ఇప్పుడు తన దగ్గర ఉద్యోగమిచ్చి నాకు తెలియకుండా సరసాలాడుతున్నాడు. అది.. అంటే అమూల్య అమాయకురాల్లా నటిస్తూ నా కన్నుగప్పి మాజీ ప్రియుడితో సుఖాల్లో తేలిపోతోంది.

చెప్పండి. ఇందులో తప్పెవరిది? ఎవరు పెద్దమనుషులు...మీరే చెప్పండి ఫ్రెండ్స్?"

స్టాఫంతా అవాక్కయి చూస్తున్నారు.

వర్మ కళ్ళలో ఏదో తెలియని మెరుపు.

సోఫియా విక్రమ్‌కి ఫోన్‌చేసి విషయం చెప్పింది.

"డోంట్‌వర్రీ బేబీ! ఈ దెబ్బతో శ్రీహర్ష పతనం ఖాయం. నేనే ఆ సామంత్‌ని ఉసిగొల్పి పంపాను. వాడెంత రభసచేస్తున్నాడో ఊహించగలను."

"ఇప్పుడేం చేయమంటారు బాస్?" అడిగింది సోఫియా.

"పోలీస్ కంప్లెయింటివ్వు. కథ రక్తికడుతుంది."

ఫోన్ పెట్టేశాడు విక్రమ్.

సోఫియా పోలీస్‌స్టేషన్‌కి ఫోన్ చేసింది.

శ్రీహర్ష, అమూల్య బొమ్మల్లా నిలబడిపోయారు. శ్రీహర్ష మనసు మొద్దుబారి ఆలోచించే శక్తిని కోల్పోయింది. తనసామ్రాజ్యాన్ని సామంత్ నేలమట్టం చేస్తున్నాడు. తనని గౌరవించి, అభిమానించి, తమ ప్రాణాల్ని సైతం ధారపోయడానికి సిద్ధంగావున్న తన స్టాఫ్ముందు తనని నీచాతి



నీచంగా చిత్రీకరిస్తున్నాడు. అతనేం చేస్తున్నాడో, ఏంమాట్లాడుతున్నాడో తెలుసుకోవాలని వేగంగా బయటికొచ్చిన శ్రీహర్ష.

అక్కడ జరుగుతున్న సన్నివేశాన్ని చూసి-

స్థాణువై శిలలా నిలబడిపోయాడు!

తన స్టాఫంతా ఎక్కడివాళ్ళక్కడ నిలబడిపోయి సామంత్ చెప్పే మాటల్ని శ్రద్ధగా వింటున్నారు.

శ్రీహర్షను చూడగానే ఆవేశంతో అరిచాడు సామంత్.

"చూశారుగా! ఇంత జరుగుతున్నా వాడి చాంబర్‌లో నాపెళ్ళాంతో సరసాలాడుతున్నాడు ఇడియట్. కావాలంటే వెళ్ళి చూసుకోండి. వాడి ఒళ్లో నా పెళ్ళాం—అదే వాడి ప్రియురాలుంటుంది."

శ్రీహర్ష అతని చేయిపట్టుకుని అన్నాడు.

"ప్లీజ్ సామంత్! ఇంక మాట్లాడకు పద వెళదాం!"

పెద్దగా నవ్వాడు సామంత్.

"నో మైడియర్ కాసనోవా! నువ్వేంచెప్పినా వినేస్థితిలో నేనుకాదు, నీ స్టాఫ్‌కూడాలేరు. అండర్‌స్టాండ్? నీ జాతకం మొత్తం చెప్పేశాను. ఏదైనా దాగుతుందేమోగానీ, రంకుతనం దాగదురా నీచుడా!

ఇంకెంత కాలం మేకపోతులా గాంభీర్యాన్ని వీళ్ళముందు ప్రదర్శిస్తావ్? చూశారా ఫ్రెండ్స్! గుట్టు రట్టయిందని ఎంత బాధ పడుతున్నాడో..."

"సామంత్ ప్లీజ్!" బతిమాలుతున్నట్లుగా అన్నాడు శ్రీహర్ష.

"నో...నా కళ్ళు కప్పగలవేమో గానీ లోకం కళ్ళు కప్పలేవురా! నువ్వు నీ ప్రియురాలికిస్తున్న గౌరవం, ప్రదర్శిస్తున్న ప్రేమ నాకే కాదు-వీళ్ళకి కూడా తెలుసు."

"సామంత్" బాధగా అన్నాడు శ్రీహర్ష.

"యస్...నీ సామ్రాజ్యానికి మకుటంలేని మహారాజువే నువ్వు. కానీ ఈ సామంతుడి పెళ్ళాన్ని ఉంచుకోవడం ఎంత దారుణమో ఆలోచించు" జరుగుతున్న సన్నివేశం తాలూకు వివరాలు అన్ని సెక్షన్లకూ వ్యాపించి దాదాపు అందరూ బయటికొచ్చి వింతగా చూడసాగారు.

శ్రీహర్ష పేరు వింటేనే ఎవరి సీట్లలో వాళ్ళు కదలకుండా కూర్చునే స్టాఫ్ మెంబర్స్ డిసిప్లిన్ మర్చిపోయి, ఆ ఆఫీస్ చరిత్రలోనే ప్రప్రథమంగా ఆ సెక్షన్‌లోకి వచ్చి ఉత్సుకతతో చూస్తున్నారు.

శ్రీహర్షకి వాళ్ళమీద కోపం రాలేదు.

అవును. తప్పు వాళ్ళది కాదు. మానవ నైజమే అంత.

ఎదుటివాడు హింసింపబడుతుంటే మనిషి థ్రిల్ ఫీలవుతాడు. సింహం నోట్లో పెట్టిన సర్కస్‌వాడి తల అది కొరికేస్తే!!??

తాడు మీద నడిచే పదహారేళ్ళ అమ్మాయి బ్యాలన్స్ తప్పి పడిపోతే...! మనిషిలో తనకు తెలీకుండా అంతర్లీనంగా వున్న మరో మనిషి కోరుకునే కోరికలివి.

అప్పుడు చూశాడు శ్రీహర్ష—

సెక్షన్‌లోకి వస్తున్న పోలీసుల్ని.

ఆశ్చర్యంగా చూశాడు వాళ్ళవేపు.

వాళ్ళని చూడగానే నవ్విన సామంత్—

"చూశారుగా ఫ్రెండ్స్! తన ప్రియురాలితో సరసాలాడుతుంటే నేను అడ్డొచ్చానన్న ఉక్రోషంతో పోలీసుల్ని పిలిపించి నన్ను అరెస్ట్ చేయించాలని చూస్తున్నాడు వీడు. నెవర్ మైండ్ ఫ్రెండ్స్! ఇలాంటి స్నేహితుడి చేతిలో మోసగింపబడి—అలాంటి పెళ్ళాం ద్వారా వంచింపబడి – ఈ సమాజంలో బతికేకన్నా ఆ నాలుగు గోడలమధ్య ఖైదీగా బతకడం బెటర్!" అన్నాడు.

పోలీసులు విషయమేమిటని శ్రీహర్ష నడిగారు.

"నో...ఇట్స్ ప్యూర్లీ ఇంటర్నల్ ఎఫైర్. అసలు మిమ్మల్నెవరు రమ్మన్నారు" అన్నాడు శ్రీహర్ష.

"మీ ఆఫీస్‌నుంచే వచ్చింది ఫోన్. అరెస్టు చెయ్యమంటారా?"

"వద్దు. అతనెవరో కాదు. నా ఫ్రెండ్. ఇట్స్ నథింగ్ బట్ ఫన్! ప్లీజ్...మీరెళ్ళిపొండి" అన్నాడు శ్రీహర్ష ఈజీగా.

పోలీసులు వెళ్ళిపోయారు.

"అవును. వాళ్ళు లోపలికెళ్ళి నీ ప్రియురాల్ని చూస్తే నీ పరువు



కరేబియా సముద్రంలో కలిసిపోతుందన్న భయంతో కంగారుగా వాళ్ళను వంచించేశావ్. నాకు తెలుసురా బాస్టర్డ్ నీ ఎత్తులు..."

వికృతంగా నవ్వుతూ అన్నాడు సామంత్.

"సామంత్!" ఆవేశంగా అన్నాడు శ్రీహర్ష.

"ఏం కోపం వచ్చిందా? నీకే అంత కోపం వస్తే, నా విషయం ఏమిటో ఆలోచించు. రేయ్...బికారి నా కొడకా—ఏ ఆస్తి, ఏ పరువుని, ఏ హోదాని చూసుకుని విర్రవీగుతున్నావో అవన్నీ పోగొట్టుకుని మళ్ళీ ఫుట్‌పాత్‌ల మీద చాక్‌పీస్‌లతో బొమ్మ లేసుకునే స్థితికి నిన్ను తీసుకురాకపోతే—మైండిట్—" విసురుగా నాలుగడుగులు వేసి, అగి వెనక్కి తిరిగి అన్నాడు.

"అవును హర్షా! ఇట్స్ మై ఛాలెంజ్! నీ స్టాఫ్ ముందు అవమానించానని బాధపడుతున్నావేమో! స్టాఫ్ కాదురా—మొత్తం ప్రపంచానికి నీ బతుకును చెప్పి, నిన్ను పతనం చెయ్యకపోతే నా పేరు సామంత్ కాదు. వస్తాను" తూలుతూ వెళ్తున్న అతన్ని—

ఏ భావమూ లేక నిల్చుని చూస్తుండిపోయాడు శ్రీహర్ష.

* * * *

"అయితే ఈ దెబ్బతో శ్రీహర్ష తిరిగి ఆఫీస్‌కొచ్చే అవకాశం లేదంటావా?"

పట్టులా మెత్తగా నున్నగా జారిపోతున్నట్టున్న ఆమె నడుము మీద చేయివేసి నిమురుతూ అన్నాడు విక్రమ్.

అతని కంఠానికి రెండు చేతులూ పెనవేసి అంది సోఫియా—

"ఇంక సీకా బెంగలేదు బాస్. ఆ సన్నివేశం జరుగుతున్నప్పుడు శ్రీహర్ష ముఖం చూస్తే అసలు బాంబేకాదు, ఈ దేశాన్ని వదిలి పారిపోయేవాడిలా కనిపించాడు."

బలమైన చేతుల్తో ఆమె నడుమును పట్టి దగ్గరకు హత్తుకున్నాడతను.

కిలకిల నవ్వుతూ అతని చేతుల మధ్య కళింగ నాగులా మెలికలు తిరుగుతోంది సోఫియా.

ఇద్దరి మధ్యా గాలి కూడా జొరలేనంత గాఢంగా హత్తుకుపోయారు.

తెల్లటి ఆమె శరీరంమీద టైట్‌గా వున్న గులాబీ రంగు టీషర్ట్‌ను నెమ్మదిగా పైకి జరుపుతున్నాడతను.

ఆమె అతనికి సహకరిస్తూ రెండు చేతులూ పైకెత్తి-

ఆమె నగ్న శరీరాన్ని తమకంతో చూస్తూ—

టైట్ బ్లాక్ జీన్ ప్యాంట్‌మీద నిష్ణాతుడైన శిల్పి చెక్కిన శిల్పంలా వున్న ఆమెను తదేకంగా చూస్తూ—

"నిన్ను స్టెనోగా కాకుండా మోడల్‌గా ఉపయోగించుకోలేని ఆ శ్రీహర్షగాడి తెలివితక్కువ తనానికి జాలివేస్తోంది నాకు" అన్నాడతను.

ఆమె చిన్నగా నవ్వి—

"అంత అందంగా వున్నానా?" అంది.

"అందానికి మారు పేరులా వున్నావు" గాఢంగా ఆమెను హత్తుకుంటూ అన్నాడతను.

"అమూల్యకంటే అందంగా వున్నానా?"

అంతే—

ఆమె శరీరంమీద అతని చేతులు పట్టుతప్పి జారిపోయాయి.

అతని రియాక్షన్స్ గమనించిన ఆమె చప్పున అతని ముఖంలోకి చూసింది.

ఆవేశం, కసీ, ఆగ్రహాలతో-

అతని ముఖం కంది, పెదవులు వణుకుతున్నాయి.

"ఏమైంది బాస్" విచిత్రంగా చూస్తూ అతని భుజంమీద చేయి వేసి అంది సోఫియా.

అతను మాట్లాడలేదు.

చివాలున లేచి టేబుల్ మీదున్న విస్కీ గ్లాస్ అందుకుని సగం ఖాళీచేసి సిగరెట్ వెలిగించుకున్నాడు.

"అసలు ఆ అమూల్యంటే నీకెందుకంత క్రేజ్?"

ఉత్సుకతతో అడిగింది సోఫియా.



ఒక్క క్షణం ఆమె కళ్ళలోకి చూసి సిగరెట్ పొగ పైకి వదిలి-

"అమూల్య గనుక" అన్నాడు.

ఒక్క క్షణం స్త్రీ సహజమైన అసూయతో ఆమె గుండె భగ్గుమంది.

చిన్నగా నవ్వుతూ అతని భుజంమీద తన గడ్డం ఆన్చి—

"జీవితంలో ఇంతవరకూ నువ్వు కోరుకున్న ప్రతి ఆడదీ నీకు దాసోహమంది. అలాంటిది ఆ అమూల్య నీకు దక్కలేదంటే నాకు చాలా వింతగా వుంది బాస్" అంది.

అతను రోషంగా తల విదిల్చాడు.

గతం తాలూకు నీడలు అతని కళ్ళలో కదలాడుతున్నాయి.

ఆ నీడలు సృష్టించే ఘర్షణ అతని ముఖంలో స్పష్టంగా కనిపిస్తోంది.

అతని మనస్సు గతంలోకి—

గతం మిగిల్చిన అనుభవాల దొంతరల మధ్య స్మృతిశకలాలను ఏరుక్కునే ప్రయత్నంలో...

* * * *

"ఉమెన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్‌గారి ఏకైక పుత్రరత్నానివి. ఆఫ్టరాల్ ఓ అమ్మాయి కోసం యింతగా బాధపడడం అబ్సర్డ్ బాస్!"

కరణ్‌రాజ్ సిగరెట్ ఆఖరి దమ్ము లాగి కింద పడేసి అన్నాడు.

విక్రమ్ తలెత్తలేదు.

టేబుల్ మీదున్న ఖాళీ టీ కప్పును సాసర్‌లో తిప్పుతూ ఆలోచిస్తున్నాడు.

"కలెక్టర్‌గారి అమ్మాయిని, యస్. పి. మేనకోడల్ని, మినిస్టర్‌గారి మనవరాల్ని సైతం లొంగదీసుకున్న నీకు ఆఫ్టరాల్ ఓ బిజినెస్‌మాన్ కూతురి ముందు తలవంచాల్సి వచ్చిందంటే ఇన్సల్టే గురూ" కసిగా అన్నాడు రాజిరెడ్డి.

విక్రమ్ చెయ్యి టీ కప్పును బలంగా పట్టుకుంది.

కోఠీ ఉమెన్స్ కాలేజ్ ముందున్న ఇరానీ హోటల్లో కూర్చున్న

విక్రమ్ తన ముగ్గురి స్నేహితులవేపు తలెత్తి చూశాడు. వాటి చూసుకుని చిన్నగా నవ్వి అన్నాడు.

"ఇప్పుడు సరిగ్గా ఆరున్నర అయింది. ఇంకో అరగంటలో అమూల్య ఇక్కడ కాలేజ్ దగ్గరకొచ్చి కార్లో ఇంటికి వెళుతుంది."

"కాలేజ్ ఎప్పుడో అయిపోయింది బాస్! ఏడుగంటలకు కాలేజ్ దగ్గరకొచ్చి ఇంటికెళ్ళాల్సిన అవసరం ఏమిటి?" అడిగాడు జిమ్మి.

"కాలేజ్ అయిపోయిన వెంటనే తన ఫ్రెండ్స్‌తో షాపింగ్‌కి వెళ్ళింది అమూల్య. అందుకే కారును ఏడింటికి కాలేజ్ దగ్గరకు పంపమని ఇంటికి ఫోన్‌చేసి చెప్పింది. అంచేత..."

చిన్నగా నవ్వాడు విక్రమ్.

ఆ నవ్వుకర్థం అతని కెదురుగా కూర్చున్న ఆ ముగ్గురికి తెలుసు.

ఆ నవ్వులో కనిపించే ఇన్‌స్పిరేషన్‌తో వారిలాంటి ఎడ్వంచర్స్ ఎన్నో చేశారు.

"సరిగ్గా ఇంకో పదినిమిషాల్లో బాపిరాజు కార్లో ఇక్కడికి వస్తాడు. వాడితో కలిసి మనం అయిదుగురం."

"ఓ అమ్మాయి, అయిదుగురు అబ్బాయిలు. ఫెంటాస్టిక్!" ఉత్సాహంగా విజిల్ వేశాడు జిమ్మీ.

"తప్పించుకోవడం అసంభవం కదూ!" రాజిరెడ్డి అన్నాడు.

"తప్పలేదు రెడ్డీ! నా శాయశక్తులా దాన్ని లొంగదీసుకోవాలని ప్రయత్నించాను. అదసలు నావేపు కన్నెత్తికూడా చూడలేదు. అంతకూ ఓరోజు చెయ్యి పట్టుకున్నాను" ఆవేశంగా ఆగాడు విక్రమ్.

"చెప్పొద్దు బాస్! ఆ బిచ్ చెప్పుతో నీ చెంపమీద కొట్టిందంటే అది మా అందరికీ అవమానమే" కసిగా అన్నాడు కరణ్‌రాజ్!

"అందుకే ఫ్రెండ్స్! బలవంతంగా దాన్ని కిడ్నాప్‌చేసి నా కోరిక తీర్చుకుంటాను.

దాని పొగరుకు గుణపాఠం చెప్పి, నా పగ చల్లార్చుకుంటాను" పిడికిలి బిగించి అన్నాడు విక్రమ్.

* * * *



ఆరూ సలభయ్ అయిదు.

"ఇకనుంచీ దీనివెంట షాపింగ్‌కు కాదుగదా అసలు బయటికే రాను" రోషంగా అంది జ్యోతిర్మయి.

"అంత దారుణమైన పాపం నేనేం చేశాను?" ఆశ్చర్యంగా అంది అమూల్య.

"లేకపోతే ప్రతి అడ్డగాడిదా నిన్ను చూసేవాడేగానీ, ఒక్క గాడిదయినా నీ వెంట వున్న మమ్మల్ని చూడడు" కసిగా అందామె.

పకాలున నవ్వింది అమూల్య.

"అందులో అమూల్య తప్పేముంది? దాన్ని ఆడిపోసుకుంటావెందుకు?"

సీరియస్‌గా అంది పావని.

"ఓ పని చెయ్యి" జ్యోతిర్మయి చెయ్యి పట్టుకుని అంది రేవతి.

"ఏమిటది?" ఉత్సుకతతో అడిగింది జ్యోతిర్మయి.

"నీ షర్టు బటన్స్ నాలుగు విప్పి తలెత్తి నడువు. అప్పుడంతా నిన్నే చూస్తారు."

ఆమె భుజంమీద గట్టిగా గిల్లింది జ్యోతిర్మయి.

కెవ్వున అరిచింది రేవతి.

"నేను వెళుతున్నాను" బస్ స్టాప్‌వేపు నడుస్తూ అంది జ్యోతిర్మయి.

"అదేమిటి?" ఆశ్చర్యంగా అంది అమూల్య.

"అదంతే. నేను బస్‌లో వెళతాను" అంది జ్యోతిర్మయి.

"అయితే నేనూ బస్‌లో వెళతాను. ఇద్దరిదీ ఒకే రూట్ కదా" అంది రేవతి.

"అయితే చావండి" కసిగా అంది పావని.

అంతలో నాంపల్లి నుంచి వస్తున్న బస్సు చూసి చెయ్యెత్తింది జ్యోతిర్మయి.

బస్ ఆగకుండా వెళ్ళిపోయింది.

"అందుకే నేను చెప్పినట్టు కనీసం రెండు గుండీలన్నా తీసేయి. ఐస్క్రీం ఖర్మ కార్లే ఆగుతాయి" అంది రేవతి.

పక్కన నవ్వారు పావని, అమూల్య.

అందర్నీ మింగేసేలా చూసి అటుగా వెళుతున్న ఆటో ఆపి ఎక్కింది జ్యోతిర్మయి.

ఆమె వెనుకే ఎగిరి ఆటోలో కూచ్చుంది రేవతి.

ఆటో వేగంగా దూసుకుపోయింది.

కోఠీ చౌరాస్తా కోలాహలంగా వుంది. సుల్తాన్‌బజార్ షాపులవాళ్ళ అరుపులు బీభత్సంగా వినిపిస్తున్నాయి.

"కారింకా రాలేదేమిటి?" కాలేజ్ గేటు ముందుకొచ్చి చూసి అంది అమూల్య.

"వస్తుందిలే. కంగారుపడకు" తాపీగా అంది పావని.

"ఏయ్ పావనీ! ఓసారి అలా చూడు" ఉత్సాహంగా అంది అమూల్య.

ఆమె చూపించినవేపు చూసింది పావని.

సరిగ్గా అప్పుడు—

ఇరానీ హోటల్ ముందు ఆగివున్న నల్లరంగు అంబాసిడర్ కారు డ్రైవింగ్ సీట్లో కూర్చున్న విక్రమ్ కారు స్టార్టుచేసి యాక్సిలేటర్ బలంగా తొక్కాడు.

అమూల్య చూపించినవేపు చూసింది పావని.

అక్కడ—

కాలేజీ గేటు పక్కన ఫుట్‌పాత్‌మీద చిన్న కిరోసిన్ దీపం వెలుగులో రంగు చాక్‌పీసుల్తో సరస్వతీదేవి బొమ్మను అత్యద్భుతంగా చిత్రిస్తున్న ఓ యువకుడు.

"అయినా నీకిదేం పిచ్చి అమూల్యా? అంతగా పెయింటింగ్స్ చూడాలనుకుంటే కళాభవన్ కెళ్ళు లేదా సాలార్‌జంగ్ మ్యూజియం కెళ్ళు. ఈ ఫుట్‌పాత్ బొమ్మల్ని ఎందుకంత ఆనందంగా చూస్తావ్" చిరాగ్గా అంది పావని.



అప్పటికే అమూల్య అక్కడికెళ్ళి అతను చిత్రిస్తున్న బొమ్మను ఆసక్తితో చూడసాగింది.

పావని అసహనంగా తలవిదిల్చి కారుకోసం చూడసాగింది.

సరిగ్గా అప్పుడు జరిగిందా సంఘటన.

వాయువేగంతో వచ్చి అమూల్య ప్రక్కన ఆగింది ఓ నల్లరంగు అంబాసిడర్. మెరుపు వేగంతో ఇద్దరు వ్యక్తులు కారులోంచి దిగి, అమూల్య చేయి పట్టుకుని విసురుగా లోపలికి లాగారు. క్షణంలో జరిగిన ఆ హఠాత్పరిణామానికి నిశ్చేష్టురాలైంది అమూల్య. అప్పటికే ఆమెను కార్లోకి ఎక్కించే ప్రయత్నంలో వున్నారు వారు. పెనుతుఫాన్లో చిగురుటాకులా వణికిపోయిందామె. పెనుగులాడుతోంది. వారి బలమైన చేతుల్లోంచి తప్పించుకోడానికి విశ్వప్రయత్నం చేస్తోంది.

సరిగ్గా అప్పుడు—

తమ ముఖాలమీద ఒకేసారి విసురుగా బలంగా పడిన ముష్టి ఘాతానికి ఓ క్షణం నివ్వెరపోయారు వారు. క్షణంలో తేరుకున్నాడు విక్రమ్.

అంతే మెరుపువేగంతో పిడికిలి బిగించి కొట్టాడు ఆ వ్యక్తిని. ఒడుపుగా తప్పుకుని కుడికాలితో బలంగా అతని కడుపుమీద తన్నాడా వ్యక్తి. బాధగా మూలిగి వెనక్కి విరుచుకుపడ్డాడు విక్రమ్. అదే వేగంతో మిగిలిన వ్యక్తుల్ని కూడా మట్టికరిపించాడు. వారి చేతుల్లోంచి తప్పుకున్న అమూల్య వేగంగా కాలేజ్ గేటుదగ్గరకు పరుగెత్తింది.

జనం హాహాకారాలుచేస్తూ ఆ కారును చుట్టుముట్టారు. చౌరస్తాలో వున్న డ్యూటీ కానిస్టేబుల్స్ విజిల్స్‌వేస్తూ అక్కడికి పరుగెత్తుకొచ్చారు. క్షణంలో వారందరూ చూస్తుండగానే–

కారు కదిలి మెరుపువేగంతో దూసుకుపోయింది. అప్పుడే వచ్చిన తమ కారులోకి అమూల్యని ఎక్కించింది పావని. అమూల్య షాక్ నుంచి తేరుకోలేదు. ఏంజరిగిందో అర్థంకాని స్థితిలో అయోమయంగా రోదిస్తోందామె. పావని ఆమెని ఓదార్చసాగింది.

"బాస్టర్డ్ వాడెవడో రేపీపాటికి వాడి శవంకావాలి నాకు" అన్నాడు కసిగా విక్రమ్.

వేగంగా డ్రైవ్‌చేస్తున్న బాపిరాజ్ తలతిప్పి అతన్ని చూస్తూ అన్నాడు "ఆ విషయం నాకొదిలేయ్ బాస్ వాడెవడో నేను గుర్తుపట్ట గలను."

* * * *

"ఒక్కసారి విఫలమయినంత మాత్రాన కుంగిపోయే వాడివి కాదు బాస్ నువ్వు. ఆ తర్వాతెప్పుడూ ఆమెను ఎటాక్ చేయడానికి ప్రయ త్నించలేదా?"

గ్లాసులో విస్కీ ఫిక్స్‌చేసి అతనికందిస్తూ అంది సోఫియా.

చిన్నగా నవ్వాడు విక్రమ్.

"ఆ అవకాశం నాకురాలేదు. ఆరాత్రే బొంబేనించి ఫోనొచ్చింది. డాడీ హార్ట్‌ఎటాక్‌తో పోయారని, అదేరోజు రాత్రి మమ్మీ నేనూ బొంబే వెళ్ళిపోయాం. అక్కడ డాడీకున్న యాడ్‌ఏజన్సీని చూసుకుంటూ అక్కడే వుండిపొమ్మని చెప్పింది మమ్మీ. ఏళ్ళు గడిచాయి. అయినా అమూల్యను మర్చిపోవడం నాతరం కాలేదు.

ఓరోజు అమెరికానుంచి రిచర్డ్స్ ఫోన్‌చేసి 'ఊహా ఊర్వశి' అనే అద్భుతమైన పెయింటింగ్ తానుకొన్నాననీ వెంటనే వచ్చి చూసివెళ్ళమని చెప్పాడు. అయితే పనుల వత్తిడివల్ల నేను అమెరికా వెళ్ళలేకపోయాను.

"నా కోరికమేరకు రిచర్డ్స్ 'ఊహా ఊర్వశి' పెయింటింగ్ ఫోటో పంపాడు. షాకయాను. అది అమూల్య నగ్నచిత్రం. కొన్ని రోజుల తర్వాత ఇండియానుంచి వచ్చిన సామంత్ ఆ పెయింటింగ్ చూసి షాక య్యాడని చెప్పాడు. అప్పుడు ఎంక్వయిరీచేస్తే తెలిసింది సామంత్ అమూల్య భర్తని పథకం వేశాను. సామంత్‌ను ట్రాప్‌చేస్తే అమూల్యను పొందడం పెద్ద కష్టమేమీకాదు. నాపథకం విజయవంతమైంది. సామంత్‌కి నేను గాడ్‌ఫాదర్ని అయ్యాను. వాడి బలహీనతను చాలా జాగ్రత్తగా ఎక్స్‌ప్లాయిట్‌చేసి చివరకు వాడిచేతనే వాడి భార్యను నాకు అప్పగించే స్థితికి తీసుకొచ్చాను."



తృప్తిగా ఆనందంగా నవ్వుతూ అన్నాడు విక్రమ్.

అతనిలోని పట్టుదలను ఆశ్చర్యంగా ఆరాధనగా చూసింది సోఫియా.

"ఇంకొక్క విషయం" గ్లాసు ఖాళీచేసి సిగరెట్ వెలిగించుకుని అన్నాడు విక్రమ్.

"ఏమిటది?" ఉత్సుకతతో అడిగింది సోఫియా.

సరిగ్గా అప్పుడు మోగింది ఫోన్.

రిసీవరందుకుని అన్నాడు విక్రమ్.

"యస్. విక్రమ్ స్పీకింగ్ గాడ్...ఎలా జరిగింది?

శిల్పాలుకూడా దొరికాయా. షిట్. ఇప్పుడే బయలేరుతున్నాను. ఓ పది నిముషాల్లో అక్కడుంటాను. నువ్వు అక్కడేవుండు." ఫోన్‌పెట్టి సోఫియావేపు కూడా చూడకుండా వేగంగావెళ్ళి కారులో కూర్చుని స్టార్ట్ చేశాడు.

అమితాశ్చర్యంతో అతన్నే చూస్తుండిపోయింది సోఫియా!

* * * *

కసితో పళ్ళునూరింది అమూల్య.

ఏ క్షణాన ఆ చిత్రం గీసాడోగాని అది తన జీవితాన్ని ఈ విధ ంగా శాసిస్తుందనుకోలేదు. హాయిగా నల్లేరుమీద బండిలాసాగిపోవాల్సిన తన జీవితం ఇలా ముళ్ళదారై అడుగువేయడమే దుర్లభమై అనుక్షణం ఇంత చిత్రవధకు గురి చేస్తుందనుకోలేదు. ఎదురవుతున్న సన్నివేశాలు, అనుభవాలు సామంత్‌కి దగ్గరవాలని తాను చేస్తున్న ప్రయత్నాల్ని విఘ్నం చేస్తున్నాయి. నిజంగా తననిచూసే ఆ చిత్రం అతను వేశాదని అనుకుంటే అదెలా సంభవం?

కనీసం అతని ముఖంకూడా తాను గతంలో చూసిన గుర్తులేదు. తనకతనెవరో తెలీకుండా అతను తనను ప్రేమిస్తే అర్థముంది. కానీ తన చిత్రాన్ని అదీ నగ్నంగా తనకు తెలియకుండా చిత్రీకరించడం ఎంత వరకూ సాధ్యం?

నిన్న ఆఫీస్‌లో జరిగిన సన్నివేశం గుర్తుతెచ్చుకోడానిక్కూడా ఆమెకు మనస్కరించలేదు.

తాను ఈమధ్యే వచ్చి అక్కడ జాయినయింది గనుక ఆ ఉద్యోగం మానేయడం అక్కడి స్టాఫ్‌కి ముఖం చూపించకుండా వుండటంఅంత కష్టమైనపనికాదు.

మరి శ్రీహర్ష?

అంచెలంచెలుగా కృషిచేసి కష్టపడి నిర్మించుకున్న తన సామ్రాజ్యంలోనే అతనూహించని రీతిలో అవమానం జరిగింది.

మరుక్షణం ఆమె అంతరాత్మ ఎదురు తిరిగింది.

అతను మగాడు. ఇక్కడ కాకపోతే వేరే ఎక్కడైనా హాయిగా నిశ్చింతగా జరిగినదాన్ని మర్చిపోయి బ్రతకొచ్చు. కాని తన విషయం ఏమిటి? ఏ మచ్చా లేని వాళ్ళనే అదోలా చూసే లోకం తనను సజావుగా బ్రతకనిస్తుందా? స్వయాన తాళి కట్టిన భర్తే అందరికీ తనగురించి అంత దారుణంగా చెప్పినప్పుడు నమ్మకేం చేస్తుందీలోకం? "అనాటి ఆ సీత కాబట్టి పరాయి మగాడినీడన పథ్నాలుగేళ్ళు పవిత్రంగా వుండగలిగింది. ఈనాటి ఈ సీతలు మొగుడినొదిలి రావణాసురులతో కలకాలం కాపురం చేస్తున్నారు" రాత్రి సామంత్ అన్నమాటలు గుర్తొచ్చాయామెకు.

ఇలాంటి అభిప్రాయాలున్న ఈ సమాజం తనను బ్రతకనివ్వదు చావనివ్వదు.

అవును...

దీనికంతటికి కారణం శ్రీహర్ష!

అడగాలి! ఏదోఒకటి తేల్చుకోవాలి. తన ప్రమేయంలేకుండా తన జీవితంలోకి ప్రవేశించి కలుషితంచేసే అధికారం అతనికెవరిచ్చారని నిలదీయాలి.

ఆవేశంతో లేచి శ్రీహర్ష ఆఫీస్‌కి ఫోన్‌చేసింది.

"సారీ మేడమ్! ఆయనీరోజు ఆఫీస్‌కి రాలేదు. ఇంటిదగ్గర్నుంచే వర్క్ ఇన్‌స్ట్రక్షన్స్ ఫోన్‌చేసి చెప్పారు" సోఫియా చెప్పింది.

ఆమె చిరాగ్గా ఫోన్ పెట్టేసింది.



తానీవిషయం అడగాలనుకున్న ప్రతిసారీ ఏదో ఒక ఆటంకం! విసుగ్గా బెడ్‌మీద వాలి కళ్ళుమూసుకుంది అమూల్య.

* * * *

కళ్ళు తెరిచాడు శ్రీహర్ష. నాయర్ నిలబడున్నాడు.

"ఎవరో అమూల్యట బాబూ! మిమ్మల్ని చూడాలంటున్నారు!"

టగ్గున లేచినిల్చున్నాడు. ఎదురుగా వాల్‌క్లాక్ మూడుగంటలు చూపిస్తోంది అంటే తాను సరిగ్గా ఎనిమిదిగంటలు నిద్రపోయాడు. నిద్రలో అదిఅతని ఒప్పు.

"ఎవరూ?" అనుమానంగా అడిగాడు.

"అమూల్యట బాబూ!"

లేచి బాత్‌రూంవేపు వెళ్తూ అన్నాడు.

"హాల్లో కూర్చోమని చెప్పు. ఇప్పుడే వస్తాను. బైదిబై ఆమెకేం కావాలో చూడు"

ఐదునిముషాల్లో హాల్లోకొచ్చాడు శ్రీహర్ష.

అతన్ని చూడగానే లేచినిల్చుంది అమూల్య.

"కూర్చోండి...ఏమిటిలా వచ్చారు?" నవ్వుతూ అన్నాడు.

ఆమె కూర్చోలేదు.

"నేను రాలేదు మిష్టర్ శ్రీహర్షా! మీరే రప్పించారు."

తీవ్రమయిన ఆమె కంఠస్వరానికి ఉలిక్కిపడి చూశాడు.

"అవును. ఎందుకు...ఎందుకు నా జీవితంతో ఇలా చెలగాట మాడుతున్నారు? నా ప్రమేయం లేకుండా నా జీవితంలోకి ప్రవేశించి నన్నెందుకిలా హింసిస్తున్నారు?"

ఆవేశంతో అడుగుతున్న ఆమెను ఆశ్చర్యంగా చూస్తూ,

"మేడం—" అంటూ ఏదో చెప్పబోయాడు శ్రీహర్ష.

"నో...మీరు మాట్లాడకండి. నేను అతి సాధారణమయిన ఆడపిల్లను శ్రీహర్షా! జీవితంలో నాకు పెద్ద కోరికలేవీలేవు. భర్తతో హాయిగా

కాపురం చేసుకోవాలనీ, నా కుటుంబాన్ని దిద్దుకుంటూ దానికే అంకిత మయిపోవాలన్న అతి చిన్న కోరికనాది. చెప్పండి నా కోరికలో అత్యాశ వుందా? ఫాంటసీ వుందా? చెప్పండి శ్రీహర్షా. కానీ...కానీ...ఆ అతి చిన్న కోరికకూడా తీర్చుకునే అవకాశంలేని దౌర్భాగ్యురాల్ని చేశారు నన్ను. నన్నెందుకిలా వేటాడుతూ వేధిస్తున్నారో అంతకన్నా తెలీదు.

భర్త ఆదరణలో ఆప్యాయతలో అనురాగంలో సర్వం మర్చిపోవా లని ఎన్నో కలలుకన్న నాకు వర్తమానంమిగిల్చిందేమిటి? మీరు చేసిందే మిటి? నాచిత్రంగీసి నన్ను బజారుపాలుచేసే అధికారం మీకెవరిచ్చారు?అసలు నాబ్రతుకుదారికి అడ్డురావాల్సిన అవసరం మీకేమొచ్చింది? చెప్పండి... చెప్పండి...చెప్పండి..."

ఆవేశంతో అరుస్తూ అది దుఃఖంగా మారి రెండు చేతులలో ముఖం కప్పుకుని రోదిస్తోందామె.

శ్రీహర్ష మాట్లాడలేదు. నిశ్శబ్దంగా చూస్తున్నాడామెను.

ఆమె హఠాత్తుగా తలెత్తి–

"యస్. దీనికంతటికీ కారణం నువ్వే! కేవలం నువ్వు వేసిన ఆ చిత్రమే నా జీవితాన్ని విచిత్రమయిన మలుపులు తిప్పింది. అసలు ఓ పరాయి ఆడదాన్ని నగ్నంగా చిత్రించడానికి నీకు మనసెలా ఒప్పింది? ఆమాత్రం సంస్కారంకూడా లేని నువ్వు మనిషివా? ఇప్పుడు–ఇప్పుడు ఆనందించు శ్రీహర్షా! ఆనందంతో కేరింతలు కొట్టు. నా చిత్రం వేయడంలో నీ ఉద్దేశం యిదే అయితే అది నెరవేరినందుకు పండగ చేసుకో."

అతను మాట్లాడలేదు.

ఏడుస్తూ ఆవేశంతో తనను ప్రశ్నిస్తున్న ఆమెనుకాదు అతను చూస్తోంది. మనస్సు పొరలమధ్య నిక్షిప్తమైన గతాన్ని చూస్తున్నాడు. స్వగతాన్ని మర్చిపోయాడు.

"నా కలలన్నీ కల్లలుచేసిన దుర్మార్గుడివి. నా బ్రతుకులో సుఖాన్నంతా హరించివేసిన రాక్షసుడివి ఇంత దారుణం చేసే



కన్నా ఒక్కసారి–ఒక్కసారే గొంతునులిమి చంపివుండే ఈ నరకం, ఈ చిత్రవధ నాకు తప్పివుండేవి."

ఆవేశంతో అరుస్తున్న ఆమెనుచూస్తూ అతను నవ్వాడు. నవ్వి ఆమెచేయి పట్టుకున్నాడు.

ఆమె ఆశ్చర్యపోయింది. విభ్రాంతితో చూసిందతన్ని.

"మీ ప్రశ్నలన్నిటికీ జవాబిస్తాను ఇలా రండి."

అంటూ ఆమెను దాదాపు లాక్కుని వెళుతున్నట్టు మేడమీదకు తీసుకువెళ్ళి బాల్కనీ పక్కనేవున్న గదిలోకి నడిపించాడు.

ఆమె ఆ గదిని ఆశ్చర్యంగా చూసింది.

అక్కడ గోడకు వేలాడుతున్న మాసిపోయిన ప్యాంటు, షర్టును చూపించి "ఈ బట్టలు మీరు గుర్తుపట్టగలరా?" అన్నాడు.

ఆమె తల అడ్డంగా ఊపింది.

"అయితే ఒక్కసారి–ఒక్కసారి మీరు కోఠీ ఉమెన్స్ కాలేజీలో చదివే రోజుల్ని గుర్తుతెచ్చుకోండి."

ఆమె వింతగా చూస్తోందతన్ని.

"అప్పట్లో మీరు రోజూ కారులో కాలేజీకొచ్చేవారు. మీ కాలేజ్ గేట్కి ఎడమవేపు కాంపౌండ్‌వాల్ పక్కన ఫుట్‌పాత్‌మీద ఓ కుర్రాడు రంగు చాక్‌పీసుల్తో బొమ్మలు గీస్తుండేవాడు. మీరు కాలేజీ గేటుముందు కారుదిగి ప్రతిరోజూ ఆ కుర్రాడు గీసిన బొమ్మని పదినిముషాలు చూసి లోపలికి వెళ్ళేవారు. అలాగే కాలేజ్ అయిపోయిన తర్వాత కారుకోసం వెయిట్‌చేస్తూ ఆ బొమ్మలు చూస్తూ గడిపేవారు గుర్తుందా?" ఆమె ఆలోచిస్తోంది.

ఘనీభవించిన గతం నెమ్మదిగా కరుగుతూ ఒక్కో దృశ్యాన్ని ఆమె మనస్సు తెరమీద ఆవిష్కరింప జేస్తూ...

*          *          *          *

ఉలిక్కిపడి కళ్ళుతెరిచాడు వర్ధనరావు. వంతెనమీద రైలు కూత వేస్తూ వెళుతోంది.

బయటికొచ్చి చూశాడు.

ఇంకా చీకటి విడిపోలేదు. పొగ మంచు దట్టంగా వ్యాపించివుంది. రైలు వంతెనమీదుగా ఆకాశం తొలిపొద్దు ఆగమనానికి సూచనగా తెల్లబడుతోంది. చెట్టుమీద కాకి అప్పుడప్పుడూ అరుస్తోంది. నెమ్మదిగా నడుచుకుంటూ మూసీనది ఒడ్డుకెళ్ళాడు.

అక్కడో రాయిమీద కూర్చుని తూర్పుదిక్కుగా చూస్తున్నాడతను. రైలు మిగిల్చివెళ్ళిన నల్లనిపొగ ఆకాశంలో పలచబడుతోంది.

వేగుచుక్క మెరుస్తోంది.

ఆగమించబోయే ఉషః కన్యకోసం ఆతృతగా చూస్తున్నాడతను. ఆ వేకువఝామున తూరుపుదిక్కును చూస్తుంటే అతనికి ఆమె గుర్తొచ్చింది.

అసలామె కోసమే అతనా సమయంలో ఉషోదయానికి నిశ్శబ్ద సాక్షిలా ప్రతిరోజూ అక్కడ కూర్చుంటాడు.

నల్లని ఆకాశం అతనికామె కురులను గుర్తుకుతెస్తోంది. నక్షత్రాలు ఆమె సిగలో మల్లెపూల్లా వున్నాయి.

తూర్పుదిక్కున ఎర్రబడుతున్న ఆకాశం ఆమె వదనంలావుంది. అప్పుడే ఉదయిస్తున్న ఎర్రటి సూరీడు ఆమె నుదుటిమీద తిలకంలా—

చాదర్ ఘాట్ కింద వున్న ఆ మురికివాడ మేలుకొంది.

వర్ధనరావు కాలకృత్యాలు తీర్చుకుని అరుగుమీదున్న తన చిన్న గదిని చేరుకున్నాడు. రెండు గదులతోవున్న ఆ ఇంటి వసారాలో ఆరడుగుల పొడవు, నాలుగడుగుల వెడల్పువున్న ఆ అరుగు అతనిగది. అరుగుచుట్టూ తడికలుపెట్టి అదే తన గదిగా ఉపయోగించుకుంటున్నాడు. దానికి నెలకు పదిరూపాయల అద్దె.

రంగు చాక్‌పీసులు, కిరోసిన్ దీపం, ఫ్రేం కట్టిన పెయింటింగ్స్ పాతగుడ్డలు అన్నీ ఓ గోనె సంచిలో వేసుకుని దాన్ని భుజానికితగిలించుకుని, నడుస్తున్నాడతను.

చాదర్‌ఘాట్ బ్రిడ్జి మొదట్లో చిన్న బండిదగ్గర ఆగాడతను. అర్ధరూపాయిచ్చి బ్రెడ్—మరో అర్ధరూపాయితో టీ తీసుకున్నాడు. బ్రెడ్‌తిని టీ తాగి నడుచుకుంటూ అతను కోఠీ వుమెన్స్ కాలేజ్ గేటుదగ్గరకొచ్చే



సరికి ఎనిమిదయింది. వుమెన్స్ కాలేజ్ గేటుపక్కన ఫుట్‌పాత్ మీద కూర్చుని పెయింటింగ్స్ అన్నీ వరుసగా పేర్చి రోడ్డుమీద రంగు చాక్ పీస్‌లతో లక్ష్మీదేవి బొమ్మను గీస్తున్నాడతను. రోడ్డుమీద పోయేవారు కొందరది చాలా సామాన్య దృశ్యంగాభావించి చూడకుండా వెళుతున్నారు. కొందరు ఆగి ఆశ్చర్యంగా చూస్తున్నారు. మరికొందరు ఏవో కామెంట్స్ చేస్తున్నారు.

వర్ధనరావు అవేమీ పట్టించుకోవడంలేదు.

దీక్షగా బొమ్మ గీస్తున్నాడు. చిల్లరనాణాలు ఆ బొమ్మమీద పడుతున్నాయి. అపురూపంగా వాటిని అందుకుంటూ చిన్న గుడ్డసంచిలో వేస్తూ బొమ్మ గీస్తున్నాడు.

తొమ్మిదయింది. అతనిలో టెన్షన్ ప్రారంభమయింది. తలెత్తి రోడ్డుమీదకి చూస్తూ బొమ్మ గీస్తున్నాడు. సరిగ్గా తొమ్మిదిన్నరకు—

తెల్లటి అంబాసిడర్‌వచ్చి ఆ కాలేజ్ గేటుముందాగింది. అతను బొమ్మ గీయడం ఆపి అటే చూస్తున్నాడు. అతని శరీరంలోని ప్రతి అణువూ ఆ కారులోంచి దిగే ఆమె కోసం ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తోంది.

వెనుక డోర్‌తీసుకుని దిగిందామె.

ఓ అపురూప దృశ్యాన్ని ఆదమరచిచూసే స్వాప్నికుడిలా చూస్తున్నాడతను. నల్లటి అంచువున్న ఆరెంజ్‌కలర్ చీరెమీద అదేరంగు జాకెట్‌తో తలలో కనకాంబరాలు పెట్టుకుని మనోహరంగా, మనోజ్ఞంగా అద్వితీయమయిన అందంతో అలరారుతున్న ఆమె ఓ చేతితో బుక్స్ పట్టుకుని కాలేజీకి వెళుతూ—

అతని గుండె వేగం పెరిగి—ఏ క్షణాలకోసం తాను రోజంతా తపస్సు చేస్తూ నిరీక్షిస్తున్నాడో ఆ క్షణాలు దగ్గరై—

ఆమె అతని దగ్గర ఆగింది.

అతను బొమ్మను గీస్తూనే ఆమెను చూస్తున్నాడు.

ఎర్రటి వెల్వెట్ చెప్పుల్లోంచి—నల్లటి చీరె బార్డర్‌లోంచి తెల్లగా కనిపిస్తున్న ఆమె పాదాలను చూస్తున్నాడతను.

ఆమె అతను గీస్తున్న బొమ్మను చూస్తోంది. ఫుట్‌పాత్ మీద వరుసగా పేర్చిన వాటర్ పెయింటింగ్స్‌ని చూస్తోంది.

మాసిపోయి నల్లగా మారిన తెల్లచొక్కా—అతుకులు వేసిన నల్ల పాంటూ వేసుకుని పెరిగిన జుట్టు—గడ్డంతో సమాజం బహిష్కరించిన జీవిలావున్న ఆ ఇరవై ఏళ్ళ యువకుడు తనను తదేకంగా చూస్తున్న విషయం ఆమెకు తెలీదు. అసలామె అతన్ని పట్టించుకోలేదు.

అతను చూస్తున్నాడు.

లావుగా ప్రారంభమై సన్నగా మారి—నూనూగు వెంట్రుకలతో—తెల్లగా సాగి ఎర్రటి నెయిల్ పెయింట్‌తో తళుక్కున మెరుస్తున్న ఆమె చేతి వేళ్ళను...

ఆమె చేతి వ్రేళ్ళను...అతను మనసులో పూర్తిగా ముద్రించుకున్నాడు. మెరుస్తున్న వజ్రపుటుంగరంతో సహా...

రెప్ప వేస్తే కాలం వ్యర్థం అవుతుందన్న భయంతో—అలాగే చూస్తున్నాడతను ఆమె చేతి వ్రేళ్ళను...

అయిదు నిమిషాలు గడిచాయి. ఆమె వెళ్ళిపోయింది.

భారంగా నిట్టూర్చాడు వర్ధనరావు.

రోజూ కాలేజ్ అయిపోయాక—కారు కోసం వెయిట్ చేస్తూ తన బొమ్మలుచూసే 'ఆమె' ఆ రోజు మధ్యాహ్నమే కాలేజీనుంచి బయటికొచ్చి ఆటోలో వెళ్ళిపోయింది.

నిరాశతో కృంగిపోయాడు వర్ధనరావు.

రాత్రి ఎనిమిది గంటలకు గోనె సంచి భుజానికి తగిలించుకుని తన రూం వైపు నడుస్తుండగా—టీ బండి అతను అడిగాడు.

"ఏం బాబూ—బ్రెడ్—టీ మానేశావేం?"

వర్ధనరావు మాట్లాడలేదు. చిన్నగా నవ్వి తన గదిలోకి వెళ్ళాడు.

గోడకు కట్టిన పెయింటింగ్ మీదున్న గుడ్డను తీసి చూశాడు.

చిత్రం మొత్తం దాదాపు పూర్తయింది.

రంగులు చూశాడు, ఈ రోజు చేతి వేళ్ళని వేయడానికి సరిపోలాయి. గుడ్డసంచి తీసి చిల్లర లెక్కపెట్టాడు. ఆ తరువాత తాను టీ—



బ్రెడ్ మానేసి పొదుపుచేసిన డబ్బు తీసి లెక్కపెట్టాడు. రెండు క్షణాలు ఆలోచించాడు!

అవును!

ఈ డబ్బుతో మళ్ళీ రంగులు కొనాలి. కూజాలో నీళ్ళు తాగి దీపం వెలిగించాడు. ఆ ఇంటి ముందున్న వీధి లైటు కాంతి సరిగ్గా ఆ పెయింటింగ్ మీద పడుతోంది. అతను బ్రష్ తీసి రంగులు కలుపుకుని ఆ చిత్రంలోవున్న ఆమె చేతి వ్రేళ్ళను చిత్రించసాగాడు.

మరుక్షణం—అతను బాహ్య ప్రపంచాన్ని మర్చిపోయి—

ఆ చిత్రమే తన ప్రపంచమై—ఆమే తన సర్వస్వమై—దేవతను ఉపాసించే భక్తుడిలా ఆరాధకుడిలా—ఏకాగ్రతతో—దీక్షగా—పరిసరాల్ని మర్చిపోయి

అవును! నాకెవ్వరూ లేరు. ఈ ప్రపంచంలో ఏకాకిని నేను. ఏ క్షణాన ఏ సుముహూర్తాన నిన్ను చూశానో గానీ—ఆ నాటి నుంచి—నాకు ప్రియబాంధవి వయిపోయావు. నా కష్టాల్ని—కన్నీటిని—ఏ ఒక్కరితోనూ పంచుకోని నేను—అవకాశంలేని నేను-నిన్ను ఊహించుకుంటూ—నీ ఊహల్తో నా బాధల్ని పంచుకుంటూ ఉండగలను. అందుకే—ఈ ప్రపంచం ప్రకృతి—సృష్టి సర్వంలోనూ నాకు నువ్వే కనిపిస్తున్నావు. ఆకాశం—నక్షత్రాలు—చంద్రుడు — సూర్యుడు— వెన్నెల మేఘాలు—ఎండ—వాన—ఒక్కటేమిటి అన్నింటిలోనూ నాకు నువ్వే సాక్షాత్కరిస్తావు.

మలయమారుతానికి రూపం వస్తే అది నీలాగే వుంటుందనిపిస్తోంది. మల్లెపూలు—సన్నజాజుల పరిమళానికి స్వరూపం వస్తే అది నీ రూపమే అవుతుంది. ఆత్మీయత—అనురాగం—అన్న పదాలకు అర్థం తెలీని నా జీవితంలో ఏ దేవతలో నామీద జాలిపడి నిన్ను పంపించారు కదూ! అవును—నీ కళ్ళలోకి ధైర్యంగా చూసే అర్హతకూడా లేని అభాగ్యుణ్ణి. నీ సన్నిధిలో గడ్డి పూవుకున్న అదృష్టం లేని పేదవాణ్ణి. అసలు నీ గురించి ఆలోచించే కనీస అర్హతకూడా లేని చిత్తు కాగితాన్ని. అయినా ధైర్యంచేసి నీ చిత్రాన్ని చిత్రించుకుంటున్నాను. అమ్మ అనురాగం

కోసం తల్లడిల్లే పసివాడికి అమ్మ బొమ్మ చూపిస్తే సేదదీరినట్టు—అను రాగ సాహిత్యంతో బాధపడుతున్న నాకు—నీ చిత్రం నా బ్రతుకు ఎడారిలో ఒయాసిస్సులా అనిపిస్తుంది.

నేను బ్రతికేది నీ కోసం. నేను ఊపిరి పీలుస్తోంది నీ కోసం—

అవును. సమాజంలో నీ వేపు కన్నెత్తి చూడడానికి కూడా అన ర్హుణ్ణి. కానీ నా మనసులో నీ మీద పెంచుకున్న ఆరాధనను ఏ సమాజం ఖండిస్తుంది? ఏ సభ్యత అభ్యంతర పెడుతుంది?

రంగులయిపోతే—నీకు తెలీదు—నా రక్తాన్ని రంగులుగా మార్చి నా నరాల కుంచెల్ని ముంచి నీ చిత్రం పూర్తి చేస్తాను.

నాలుగు గంటల లోకల్ ట్రెయిన్ కూత వేసుకుంటూ బ్రిడ్జిమీద వెళ్తున్న సమయానికి—

ఆమె చేతి వ్రేళ్ళు చిత్రించడం పూర్తి చేశాడతను.

తృప్తిగా చూసుకున్నాడు.

షర్టు జేబులో నిన్న రాత్రి సగం కాల్చి భద్రపరచిన చార్మినార్ సిగరెట్ తీసి వెలిగించాడు.

ఇంకా పాదాలు చిత్రించాలి. అవి వేస్తే చిత్రం పూర్తయిపోతుంది. తన ఆత్మను ఆ చిత్రంలో ప్రతిష్ఠించుకున్నట్టు ఆ చిత్రాన్ని ఆరాధనగా చూస్తున్నాడు.

ఇంకెంత? ఓ వారం కష్టపడితే—నువ్వు నా గదిలో—నా సన్ని ధిలో—శాశ్వతంగా బందీవవుతావు. నా ప్రాణంపోసి నీకు జీవం తెప్పించ గల శక్తే నాకుంటే...

నవ్వుకున్నాడతను.

బ్రష్ తీసి గుడ్డకు తుడవ బోతుండగా—

అప్పుడు జరిగిందా సంఘటన—

బ్రష్ కున్న నీలిరంగు పొరపాటున చింది మోకాలుపై భాగాన కటి ప్రదేశానికి నాలుగంగుళాల దూరంలో చిన్న మచ్చలా పడింది.

విలవిల్లాడాడతను.



వెంటనే తుడిచెయ్యాలని చేతిలోకి గుడ్డ తీసుకుని ఎందుకో క్షణ ఆగాడు.

తదేకంగా చూశాడా చిత్రాన్ని—

ఆ మచ్చవల్ల ఆమె నగ్న సౌందర్యం ద్విగుణీకృతమైనట్టు అని పించింది. చాలా సహజంగా పుట్టు మచ్చలా పడిన ఆ నీలిరంగు చుక్కను ఆశ్చర్యంగా చూస్తూ—దానిని చెరిపివేసే ఉద్దేశం మానుకుని—సిగరెట్ పారేసి—

బయటికొచ్చి—మూసీనదివైపు నడిచాడు గోవర్ధనరావు.

ఆకాశంలో అప్పుడే విచ్చుకుంటున్న వెలుగురేఖలు అతన్ని చూసి నవ్వాయి..."

భారంగా నిట్టూర్చి—అమూల్యను చూశాడు శ్రీహర్ష.

ఆమె ఆశ్చర్యంగా వింటోంది. చిన్నగా నవ్వి అన్నాడు శ్రీహర్ష- "ఇలా చూడండి. ఈ పాంటూ—షర్టూ — ఆ గోనె సంచీ— ఆ చాక్ పీసులు, రంగులు—బ్రష్‌లు...ఇవన్నీ చూస్తూంటే మీకు వర్ధనరావు గుర్తుకు రావడం లేదూ?" ఆమె ఆలోచిస్తోంది.

తాను కాలేజీ పక్కన బొమ్మలు చూసినట్టు గుర్తుంది గానీ—ఆ బొమ్మలు వేసే వ్యక్తి తనకే మాత్రం గుర్తు లేదు.

"అవును మీకు గుర్తుండదు. ఎందుకంటే వర్ధనరావుని గుర్తు పెట్టుకోవల్సిన అవసరం—అగత్యం మీకు లేదు. సమాజం గీసిన పరి ధుల్లో చాలా అట్టడుగున ఎక్కడోవున్న వర్ధనరావు—సమాజపు ఉపరి తలం మీదున్న మీలాంటి వారు గుర్తుంచుకోవల్సిన జీవి కాదతను"

"మరొక విషయం—

బహుశా ఈ సన్నివేశంతోనైనా మీకు వర్ధనరావు గుర్తొస్తాడు... ఆ రోజు—

మీరు కాలేజీనుంచి మీ ఫ్రెండ్స్‌తో కలిసి ఎక్కడికో వెళ్ళారు. ఆరోజు ఉదయం మీరు అతని బొమ్మలు చూడడానికి వచ్చినప్పుడు మీ కళ్ళను చూశాడతను. ఆ రాత్రి మీ కళ్ళను చిత్రించడానికి మీ కళ్ళను తన మనస్సులో ముద్రించుకున్నాడు. కానీ ఆ సాయంత్రం వరమివ్వ

దానికి వచ్చిన వెలువులా మీరు అతనూహించని విధంగా కాలేజీ దగ్గర కొచ్చినప్పుడు బొమ్మలు చూడటానికి అతని దగ్గరకొచ్చారు. అతన్ని ఏమాత్రం గమనించకుండా అతను గీసే బొమ్మ చూస్తున్న మిమ్మల్ని అతను మరోసారి చూసి మీ కళ్ళను చూడగలిగిన అదృష్టానికి పొంగి పోతున్న సమయంలో-అప్పుడు మీమీద ఎటాక్ జరిగింది. ఓ కారులో కొందరు వ్యక్తులు వచ్చి మిమ్మల్ని కిడ్నాప్ చేయాలని ప్రయత్నించారు. వర్ధనరావు ఆవేశంతో పిచ్చివాడయ్యాడు. స్వర్గంలో విహరించే ఓ అప్సర కన్యను రాక్షసులు ఎత్తుకుపోతున్న భావం కలిగి వారిని ఎటాక్‌చేసి మిమ్మల్ని కాపాడాడతను."

ఆమె మనసులో చిన్న కుదుపు. రవ్వంత ఉలికిపాటు

అవును. తనకా సన్నివేశం ఇంకా గుర్తుంది. ఆ కారులో వ్యక్తు లెవరో తెలీదు. తనను అలా కిడ్నాప్ చెయ్యాల్సిన అవసరమేమిటో తెలీదు. తరువాత ఆలోచిస్తే-తన వెంటపడి టీజ్ చేసే ఓ వ్యక్తిని తను చెప్పుతో కొట్టినట్టు గుర్తొచ్చి, అతనే కసితో ఆ దారుణానికి ఒడిగట్టి వుంటాడని ఊహించింది. అసలా వ్యక్తి ఎలా వుండేవాడో కూడా తనకి గుర్తులేదు. నిశ్శబ్దంగా తనను గమనించి, కేవలం కాలక్షేపం కోసం కొన్ని క్షణాలు అక్కడ నిల్చున్న తనను-ఆ క్షణాల్నే అపురూపంగా అద్భుతంగా వినియోగించుకుని ఓ గొప్ప కళాఖండాన్ని సృష్టించిన ఆ వర్ధనరావుని అభినందించకుండా వుండలేకపోయిందామె.

"క్షమించండి. గుర్తుపెట్టుకోలేకపోవడం నా తప్పే. కాని...కానీ ఇప్పుడా వర్ధనరావు ఎక్కడున్నాడు? ఏం చేస్తున్నాడు? అదయినా చెప్పండి. జీవితంలో అతన్నెప్పుడైనా కలిసే అవకాశం, అదృష్టం నాకొస్తే అది తప్పకుండా వినియోగించుకుంటాను" మనస్ఫూర్తిగా అందామె.

శ్రీహర్ష ఆమెను చూశాడు.

అతని కళ్ళలో చివ్వున చిమ్మిన కన్నీటిని ఆశ్చర్యంగా చూస్తోందామె.



"మరి ... మరి ... అందరూ ఆ చిత్రాన్ని మీరు వేశారని చెప్పారే..."

అర్ధంకానట్టు అడిగింది.

చెంపలమీదుగా స్రవిస్తున్న కన్నీటిని ముంజేతితో తుడుచుకుంటూ అన్నాడతను.

"నా పేరు శ్రీహర్ష వర్ధనరావ్ అమూల్యా!"

* * * *

"నీ పేరేదైనా నా కనవసరం డార్లింగ్! నాక్కావల్సింది మగాడు. దట్సాల్!"

అరమోడ్పులవుతున్న కళ్ళతో మత్తుగా నవ్వుతూ సామంత్ చెంపను ముద్దాడి అంది సోఫియా. పక్కన నవ్వాడు విక్రమ్.

"నవ్వకు బాస్! సృష్టిలో వున్నవి రెండే రెండు జాతులు. ఆడ మగ. ఆ యిద్దరికీ మధ్య వున్న సంబంధాలు మూడే మూడు. ఒకటి సెక్స్. రెండు సెక్స్. మూడు సెక్స్" అందంగా నవ్వుతూ సామంత్ ఒడిలో వాలిపోతూ అంది సోఫియా.

"యు ఆర్ కరెక్ట్ డార్లింగ్! పవిత్ర స్నేహాలూ, ఆరాధనలూ, పరిచయాలూ యివన్నీ సెక్స్ ముసుగులో ఆడ, మగా ఆడుకునే హిపో క్రసీ నాటకాలు, పరెగ్జాంపుల్! నా పెళ్ళాన్ని ఈరోజు శ్రీహర్షతో నీ సంబంధం ఏమిటని అడిగితే ఏం చెప్తుందో తెలుసా? మా యిద్దరిదీ పవిత్ర స్నేహం అని."

విరగబడి నవ్వాడు విక్రమ్.

"జోక్ ఆఫ్ ద సెంచరీ బాస్! స్నేహితుడి ముందు రోజుల తరబడి నగ్నంగా నిలబడ్డం కూడా పవిత్ర స్నేహమే అయితే ఈ లోకంలో పవిత్రత అన్న పదాన్ని మించిన అపవిత్రమైంది మరోటి వుండదు. ఏమంటావ్?" అన్నాడు విక్రమ్.

సోఫియా భుజాల మీదున్న సామంత్ చేతులు బిగుసుకున్నాయి.

'బిచ్!' అసహనంగా తల విదిల్చాడు సామంత్.

అవును. ఓ ఆడది ఏడిస్తే రామాయణ యుద్ధం జరిగింది. మరో

ఆడది నవ్వితే కురుక్షేత్ర సంగ్రామం జరిగింది. చరిత్రలో రక్తంతో తడిసిన ఏ పుటను తిరగేసినా దానిక్కారణం ఆడది!

'ఆ ఆడదాన్ని దేవతగా ఆరాధించి, ప్రేమించి, అభిమానిస్తే చివరకు తనకు అది మిగిల్చిన అనుభవం?' కసిగా పళ్ళు నూరాడు సామంత్.

"నాకో చిన్న డౌట్" సామంత్ మెడచుట్టూ చేతులువేసి ఊగిస్తూ అంది సోఫియా.

"ఏమిటది?" వాళ్ళిద్దర్నీ నవ్వుతూ చూస్తూ అన్నాడు విక్రమ్.

"కొన్ని నిముషాల ఆనందం కోసం అవసరమైన పనిముట్టు ఆడది. ఆ పనిముట్టు పేరు ఓ అమూల్య కావొచ్చు. ఓ సోఫియా కావొచ్చు. అలాంటిది ఒకరు ద్వేషించిన ఆడదాన్ని మరొకరు కోరుకోవ డంలోని అంతరార్థం నాకు అంతుబట్టడంలేదు" అంది సోఫియా సామంత్ పెదవుల మధ్యనున్న సిగరెట్ తీసుకుని పీల్చి పొగ వదుల్తూ.

ఓ క్షణం సామంత్, విక్రమ్ చూపులు కలుసుకుని విడిపోయాయి.

చిన్నగా నవ్వి అన్నాడు సామంత్.

"అది నీకిప్పుడు అర్థంకాదు డాలింగ్! నీకు పెళ్ళయి ఓ మగాడికి పెళ్ళాంగా వెళ్ళినప్పుడు అప్పుడర్థమౌతుంది."

"ఈజిట్?" అతని పెదవులు సుతారంగా ముద్దాడి—

"అప్పుడు నిన్ను ఓ పవిత్ర స్నేహితుడిగా ఆ మగాడికి పరి చయం చేస్తాను" అంటూ లేచి టీపాయ్ మీదున్న టీషర్టు అందుకుని, వేసుకుని గ్లాసులో మిగిలిన విస్కీని ఖాళీచేసి—

"ఓకే బాస్! నా ఫ్లాట్‌లో నీ కోసం వెయిట్ చేస్తుంటాను. డోంట్ డిసప్పాయింట్ మీ!" కన్నుగీటి అంది సోఫియా.

"ఈ టైంలో నువ్వెళ్ళిపోతే నేను డిసప్పాయింట్ అవుతాను డాళింగ్! ప్లీజ్! కాసేపుండు" అన్నాడు సామంత్.

"అవునవును. వాళ్ళావిడతో నేను బెడ్‌రూంలో కెళితే పాపం సామంత్‌కి కంపెనీ యిచ్చేవాళ్ళెవరూ వుండరు. ఉండు సోఫియా" అన్నాడు విక్రమ్.

చిన్నగా నవ్వి అన్నాడు సామంత్.



"మా ఆవిడలో అందమంతా ఎక్కడుందో చెప్పనా?"

విస్కీ సిప్‌చేసి, గ్లాసు టీపాయ్‌మీద పెట్టి చెప్పమన్నట్టు చూశాడు విక్రమ్.

"ఆమె కుడి మోకాలుకు సరిగ్గా పదంగుళాల పైనున్న పుట్టుమచ్చ చూస్తే...ఓహ్!" కసిగా నవ్వాడు సామంత్.

"నీకు తెలీదు బాస్! శయనేషు రంభకు అక్షర నిర్వచనం మా ఆవిడ" అన్నాడు సామంత్.

"ప్చ్! ఏం లాభం బాస్?" అన్నాడు విక్రమ్.

అప్పుడు చూశాడు సామంత్ అతన్ని.

అతని కళ్ళలో కోరికను గ్రహించి చిన్నగా నవ్వి అన్నాడు.

"డోంట్ వర్రీ మిత్రమా! నా పెళ్ళాం ఈ యింటి గడప తొక్కిన మరుక్షణం అది నీకు స్వంతం అవుతుంది. ఓ.కే." అన్నాడు.

"స్నేహానికి ప్రత్యక్షసాక్షివి మిత్రమా నువ్వు" ఆనందంగా అన్నాడు విక్రమ్.

సరిగ్గా అదే సమయంలో—

జరిగిన సన్నివేశానికి ప్రత్యక్ష సాక్షులెవరూ లేరు. అయినా నిజం తెలితే సామంత్ తప్పకుండా అర్థంచేసుకుని తన తప్పు తెలుసుకుంటాడు.

ఆ క్షణంలో అమూల్య శ్రీహర్షను చూస్తూ ఆలోచిస్తోంది.

ఒక్కక్షణం ఆగి చెప్పసాగాడు శ్రీహర్ష.

"అవును, ఆ వర్ధనరావుని నేనే. కేవలం నా కోసం, నా తృప్తి కోసం వేసిన ఆ చిత్రం మీ జీవితాన్ని యిన్ని మలుపులు తిప్పుతుందని నేను ఆనాడే ఊహించివుంటే అసలా ప్రయత్నమే చేసేవాడిని కాను. చెప్పండి. మీ అనుమతి లేకుండా మీ చిత్రం వేయడం తప్పే. కానీ...కానీ మీ జీవితాన్ని నాశనం చేయాలనికాని, అభాసుపాలు చేయా లనికాని నేనేనాడూ ఆలోచించలేదు. అసలా ఊహే నేను భరించలేను. మీకెలా చెప్పాలో, ఎలా చెబితే మీరు నమ్ముతారో అర్థంకావడం లేదు. దయచేసి నన్నర్థం చేసుకోండి"

భరించలేని ఉద్వేగంతో వేగంగావెళ్ళి ఆమె చేతులు పట్టుకుని అన్నాడు.

ఆమె చేతులు వెనక్కి తీసుకోలేదు.

అతని కళ్ళనుంచి జాలువారుతున్న కన్నీటిని చూస్తోంది.

అతని నిజాయితీకి, ఆరాధనకూ అద్దంపట్టే నిశ్శబ్ద సాక్షులుగా స్రవిస్తున్నాయి.

"మిమ్మల్ని నగ్నంగా ఊహించుకోడానికి చాలా చాలా కష్టపడ్డాను. ఊహించి ఊహించి నా ఆలోచనలు నెత్తుర కారేవి. అయినా అలసిపోలేదు. ప్రతిరోజూ మీరు నాకు కనిపించే ఆ పదినిముషాలు నా జీవితంలో అత్యంత అమూల్యమయిన క్షణాలు. కొన్నిసార్లు మీరు కాలేజీకి వచ్చేవారు కాదు. సెలవులొచ్చేవి. అయినా మీ రూపాన్ని మనసులో చిత్రించుకున్నాను. నిరుత్సాహపడకుండా కఠోర తపస్సులా మీ చిత్రాన్ని వేసేవాడిని."

అమూల్య అతన్నే చూస్తోంది.

అతనిలో ఆమెకు నిజమయిన ప్రేమికుడు కనిపించాడు. నిజమైన ఆత్మీయుడు కనిపించాడు. నిజమయిన ఆరాధకుడు కనిపించాడు. నిజమైన పురుషుడు కన్పించాడు.

ఆమె కళ్ళకున్న తెరలు తొలగి మనస్సులో అపోహలు చెరిగి అపార్థాలు కరిగి అతని కళ్ళలోకి చూస్తూ మనస్ఫూర్తిగా అంది.

"నన్ను క్షమించండి—తొందరపడి ఏదో అన్నాను"

హఠాత్తుగా ఆమె ఊహించని రీతిలో చప్పున ఆమచేతుల్ని కళ్ళకు అద్దుకుని కన్నీటిని తుడుచుకుంటూ నవ్వాడతను. పసివాడిలా నవ్వి అన్నాడు.

"అంతమాటనకండి. మీ కాలేజి చదువయిపోయిన తర్వాత ఇక మీరు కనిపించరని తెలిసి విలవిల్లాడిపోయాను. కనీసం మీ పేరుకూడా తెలీదునాకు. పేరయినా తెలుసుకోలేకపోయినందుకు నన్ను నేను తిట్టుకున్నాను. ఆ తర్వాత ఎంతో ప్రయత్నించానుగాని నా వేషం, నా ఫుట్ పాత్ జీవితం నాకు సరయిన సమాధానం సంపాదించలేకపోయాయి. ఆ



ర్వాత నా బొమ్మల్ని చూసి ఇంప్రెస్ అయిన ఓ మహానుభావుడు నన్ను ంచి, నా చేత చిత్రాలు వేయించి, ఎగ్జిబిషన్ పెట్టి నన్నో ప్రముఖ కారుడిగా తీర్చిదిద్దాడు. ఇదంతా ఒక్క సంవత్సరంలోనే జరిగిపో ంది.

అలా ఓ ఎగ్జిబిషన్‌లో పరిచయమయ్యాడు సామంత్ నాకు. చాలా కాలంలోనే ఆప్తమిత్రుడిగా మారిపోయాడు

మీకింకో విషయం చెపుతాను. ఆరోజు మిమ్మల్ని కారులో కిడ్నాప్ మాలని ప్రయత్నించిన ఆ వ్యక్తి ఎవరో తెలుసా మీకు?"

తెలీదన్నట్టు తలూపింది అమూల్య.

చిన్నగా నవ్వి అన్నాడు శ్రీహర్ష.

"అతనే విక్రమ్!"

షాక్‌తో స్థాణువై అతన్ని విభ్రాంతిగా చూస్తోంది అమూల్య.

"అవును. అప్పట్నుంచీ మీమీద పగబట్టాడువాడు. బొంబేవచ్చినా గురించి ఆలోచనలు వాడిని నిద్రపోనివ్వలేదు. అందుకే సామంత్ హీనతను ఆసరాగా తీసుకుని ఆ చిత్రం గీసిన చిత్రకారుడ్ని నేనేనని మంత్‌తో చెప్పి అతన్ని దగ్గరకుతీసి అతనిద్వారా మిమ్మల్ని కాటే ని సమయంకోసం చూస్తున్నాడు వాడు. మా ప్రొఫెషన్‌లో నేను ప్రథమశత్రువుగా మారాను. క్రియేటివిటీ లేకుండా కేవలం యల్ వాల్యూస్‌మీద ఆధారపడి బిజినెస్ చేస్తున్నాడు. ఈ ంలో నాతో పోటీపడలేకపోయాడు. అందుకే నన్ను ఏ విధంగా నా దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్న వాడికి అద్భుతమయిన అవ ం లభించింది.

ఊహా ఊర్వశి చిత్రంద్వారా సామంత్‌ను తనవాడిగా చేసుకుని దగ్గరవాలని ప్రయత్నిస్తూ అదే చిత్రాన్ని నేను వేశానని లోకానికి నా ఇమేజ్‌ను నాశనం చేయాలన్నది వాడి పథకం."

అమూల్య ఆలోచిస్తోంది.

కోఠీ ఉమెన్స్ కాలేజ్! అక్కడ తాను ఇంటర్మీడియట్ రెండేళ్ళు, మొదటిసంవత్సరంవరకు చదువుకుంది. ఆ తర్వాత తండ్రి బిజి

నెస్‌లో నష్టపోయి, స్వగ్రామమయిన అమరావతివెళ్ళి టొబాకో బిజినెస్ స్టార్టు చేయడంతో తాను కోఠీ ఉమెన్స్‌కాలేజీ వదిలిపెట్టాల్సి వచ్చింది. మిగిలిన చదువంతా విజయవాడలో చదివింది.

అమాయకంగా పెయింటింగ్స్ చూస్తున్నతనని అతనెంత గాఢంగా ఆరాధించాడు? కేవలం ఐదేళ్ళ వ్యవధిలో అతనో యాడ్ వరల్డ్‌కింగ్‌గా మారి బొంబేలో తన భర్త స్నేహితుడిగా తారసపడడం యాదృచ్ఛికమే అయినా ఎంత డ్రమటిగ్గావుంది.

శ్రీహర్ష చెపుతున్నాడు.

"పొరపాటునకూడా మీ చిత్రాన్ని రెండోకంటికి చూపించలేదు తర్వాత నా జీవితం ఎన్నో మలుపులు తిరిగి చివరకు ఇలా యాడ్ ఏజెంట్‌గా మారాను. కానీ దురదృష్టం—మీ చిత్రాన్ని ఎవరో దొంగిలించి—"

"నాకు తెలుసు...నాకు తెలుసు..." ఉద్విగ్నతతో అంది అమూల్య.

"హాట్సాఫ్ బాస్!" చప్పట్లు కొడుతూ నిల్చునివుంది చకిత.

"నేను విన్నానుగురూ—అంతా విన్నాను. ఎప్పట్నుంచో నా మనస్సులో మెదులుతున్న సమస్యలు, అనుమానాలూ ఈ రోజుతో తీరిపోయాయి. కానీ గురూ యు ఆర్ గ్రేట్! నిజమయిన ప్రేమికుడివిసువ్వు. ఫెంటాస్టిక్ హర్షా! రియల్లీ ఫెంటాస్టిక్. పేరు తెలుసుకోకుండా ఆరాధించిన నీ నిజాయితీ, నీ సిన్సియారిటీ ఓహో కంగ్రాట్స్!" అమూల్య చూస్తోందన్న విషయంకూడా మర్చిపోయి చివాలున అతనిచెంపను ముద్దాడింది చకిత.

అమూల్య ఆ గదిని చూస్తోంది. అందులోని ఆ పాతవస్తువులు తన గతానికీ అతని ఆరాధనకు ప్రతీకలుగా నిలబడినట్టు ఓ విచిత్రమయిన అనుభూతిని పొందింది. ఇంతకాలం తనకు అందకుండా తనకు అర్థంకాకుండా మిగిలిపోయిన సమస్య పరిష్కారమయినట్టు గొప్ప రిలీఫ్ ఫీలయిదిది.

అప్పుడు గుర్తొచ్చాడు సామంత్!



అవును. ఈ విషయం సామంత్‌తో చెబితే ఇంతకాలం అతనెంత మూర్ఖంగా అపార్థం చేసుకుందీ తెలుస్తుంది. ఈ నిజం తెలిసినప్పుడు అతనికన్నా ఎక్కువ ఆనందపడేవ్యక్తి ఈ ప్రపంచంలో మరెవ్వరూ వుండదు. ఈ రోజుతో తమ జీవితాలకు పట్టినగ్రహణం వీడిపోతుంది. ముళ్ళులు తొలిగి సరికొత్త జీవితంలో తొలిపాదం మోపబోతున్నారు. అవునుమరి...ఆ స్థానంలోవున్న ఏ మగాడయినా అలాగే అపార్థం చేసుకుంటాడు. సామంత్ కూడా మనిషే! మనిషికున్న అన్ని బలహీనతలు అతనికీ వుంటాయి. అంతమాత్రాన అతన్ని తాను ద్వేషిస్తే భార్య అనే పదానికి అర్థం ఎక్కడుంది? వెళ్ళాలి! సాధ్యమయినంత త్వరగా వెళ్ళి సామంత్‌తో ఈ విషయం చెప్పాలి.

"వెళ్ళొస్తాను—"

"పదండి...మేము కూడా వచ్చి డ్రాప్‌చేస్తాం" అన్నాడు శ్రీహర్ష.

"వద్దు. టాక్సీలో వెళతాను" అంది అమూల్య.

"అయితే పదండి. టాక్సీ ఎక్కించి వస్తాను" అంది చకిత.

అమూల్య శ్రీహర్షను చూసింది.

కొత్తగా ఆత్మీయంగా కనిపించాడామెకు.

చేతులు జోడించి అంది "వెళ్ళొస్తాను"

* * * *

శ్రీహర్ష ఒంటరిగా మిగిలాడు ఇంట్లో.

తాను గీసిన ఆ చిత్రం ఆమె జీవితాన్ని ఎంత అల్లకల్లోలం చేసిందో ఊహిస్తుంటే అతనిహృదయం విలవిలలాడింది. అందుకే తాను ఏదయినాచేసి కూలిపోతున్న ఆమె సంసారాన్ని నిలబెట్టాలి. వెళ్ళి సామంత్‌తో అసలు విషయం చెప్పి క్షమాపణ కోరాలి. యస్...తాని క్కడ ఇక వుండలేడుకూడా ... దూరంగా చాలా దూరంగా వెళ్ళిపోవాలి.

సామంత్ తన తప్పును క్షమించి అమూల్యను స్వీకరిస్తే ఈ బిజినెస్ అతనికే అప్పగించి వెళ్ళిపోతాడు తను. ఇకప్పుడు అమూల్యకి ఉద్యోగం చేయాల్సిన అవసరం వుండదు. మహారాణిలా బ్రతుకుతుంది. అతను హాయిగా నిట్టూర్చాడు.

అవును—తనేమయిపోయినా—తనకోసం ఏడ్చేవాళ్ళెవరున్నారు?

ఒక్క చకిత... అవును. ఇన్నాళ్ళుగా తనని ప్రేమించిన చకితకు ఈ ఇంటినీ, ఫిక్సెడ్ డిపాజిట్స్‌నీ ఇచ్చేస్తే తనబాధ్యత కొంత తీరుతుంది. ఆమె జీవితానికో ఆలంబన ఏర్పడుతుంది.

ఫుట్‌పాత్ మీదనుంచి ఇంత ఎత్తుకు ఎదుగుతాడని తను కలలో కూడా ఊహించలేదు. అలాగే తిరిగి ఫుట్‌పాత్ మీద బ్రతకడానికి తనకే మాత్రం అభ్యంతరంలేదు.

అసలయినా ఎవరికోసం బ్రతకాలి తను?

"నాకోసం బ్రతుకు హర్షా!"

తలెత్తి చూశాడతను. చకిత ఆర్తిగా చూస్తోంది.

"చినిగిన స్వప్నపు సంచీలో
చితికిన బాష్పం నిలవదు.
అందుకే నేస్తం-జీవితమే ఒక జూదం-
ఖేదానికీ-మోదానికీ లేదసలే భేదం"

తిలక్ కవితను మెల్లగా వినిపించి అతని భుజంమీద చెయ్యేసి అందామె.

"ఇంక నేనెవరికోసం బ్రతకాలి అని అనుకుంటున్నావని నాకు తెలుసు. అలాగే నేనూ అనుకుంటే ఈ చకిత ఇంతకాలం బ్రతికుండేది కాదు హర్షా! గడ్డిపూవు ఎవరికోసం బ్రతుకుతుంది? ఉషోదయపు తొలి కిరణంలో తళుక్కున మెరిసే తుషార బిందువు జీవితకాలమెంత? వేదాంతం చెబుతున్నాననుకోకు."

"చకితా!" గొణిగాడతను.

"అవునునేస్తం! నువ్వన్నది నిజం. బ్రతుకుతాను. నీమీద నాకు అనురాగం లేదని తెలిసినా నా నీడలా నన్ను ఆరాధిస్తూ ప్రేమిస్తు



న్నావు. నా జీవితంలో నన్నాదుకునే చల్లని నేస్తంలామిగిలావు. అందుకే నేను సంపాదించిన ఈ ఇంటిని, బ్యాంకు బ్యాలన్స్‌నూ నీకిస్తాను. హృదయాన్ని ఇచ్చుకోలేని దురదృష్టవంతుణ్ని, నన్ను కాపాడుకుంటూ, నా కోసం నీ జీవితం అంకితం చేసిననువ్వు నేను వెళ్ళిపోయాక మరెవరి ముందూ మోడల్‌గా నిలబడాల్సిన అవసరం వుండదు చకితా."

"హర్షా!"

ఆమెనే కన్నార్పకుండా చూస్తున్న అతన్ని కదిలించిందామె.

అతను తేరుకుని నవ్వి అన్నాడు.

"వెళదాం చకితా...సామంత్ దగ్గరకెళ్ళి ఆ నగ్న చిత్రాన్ని నేనేవిధంగా వేసిందీ అతనికిచెప్పి, అతనికున్న అపోహలు తొలగించడం నా ధర్మం"

"అతను—అతను నమ్ముతాడా హర్షా?" ఆశ్చర్యంగా అంది చకిత.

"ఎందుకు నమ్మడు? మనం చెప్పేది అసత్యం కాదుగా!" అన్నాడు.

"అతను నమ్ముతాడని నీకు నమ్మకముంటే అలాగే వెళదాం" అంది చకిత.

అతను ఒక్కక్షణం ఆగాడు. ఆగిన ఆక్షణం ఎంత విలువయిందో అతనికప్పుడు తెలీదు!

* * * *

"కన్ను తెరిస్తే జననం కన్నుమూస్తే మరణం రెప్పపాటే గదా జీవితం!"

ఎక్కడో చదివిన కవిత గుర్తొచ్చి చిన్నగానవ్వుకుంది అమూల్య. టాక్సీ వేగంగా పోతోంది ఆమె ఆలోచనల్లా. ఏదో తెలియని ఉద్వేగం ఆమె ఊపిరాడనివ్వడంలేదు.

ఊహా ఊర్వశి చిత్రాన్ని శ్రీహర్ష ఏ విధంగా చిత్రించిందీ సామంత్‌కు చెబితే?

అతని రియాక్షన్ ఎలా వుంటుంది?

ఆ చిత్రానికీ, తనకీ ఏ విధమైన సంబంధం లేదనీ, శ్రీహర్షను కేవలం తనకు సామంత్ పరిచయం చేసినప్పుడే చూశానని చెబితే?

అతనింతకాలం తనని ఎంత దారుణంగా అపార్థం చేసుకుందీ తెలుసుకుని పశ్చాత్తాపంతో రగిలిపోతూ, కరిగిపోయి—

"నన్ను క్షమించు అమూల్యా!" అంటూ —నిలువునా పులకించి పోయింది అమూల్య.

ఈ రోజుతో తన జీవితంలోని విషాదానికి తెరబడి, సరికొత్త జీవితాన్ని తను ఊహించని రీతిలో మలుచుకునే అవకాశానికి ఇంకా కొన్ని నిముషాల వ్యవధి మాత్రమే వుంది.

*        *        *        *

"సో! రేపు సరిగ్గా మూడుగంటలకు శ్రీహర్ష పతనం పరాకాష్ఠకు చేరుకునే ముహూర్తం అన్నమాట" అన్నాడు సామంత్.

"అలాగే అమూల్యమైన నీ భార్య పరువుకూడా బజారునపడి తలెత్తుకోకుండా చేసే శుభలగ్నం కూడా అదే."

నవ్వుతూ అన్నాడు విక్రమ్.

"అసలు రేపు ఉదయం పేపర్‌లో వచ్చే న్యూస్ చదివే మతిపోతుంది" అన్నాడు సామంత్ సిగరెట్ వెలిగించుకుని.

"అన్నట్టు రేపు అమెరికానుంచి వస్తున్న రిచర్డ్సను రిసీవ్ చేసుకోవలసిన బాధ్యత నీదే. మర్చిపోకు" అన్నాడు విక్రమ్.

"ఓ. కే. 'ఊహా ఊర్వశి' పెయింటింగ్‌తోపాటు మరికొన్ని పెయింటింగ్స్ కూడా తెమ్మన్నాను. ఆ విషయం బయల్దేరే ముందు ఫోన్ చేస్తానన్నాడు."

"మరి ప్రెస్ మీట్ విషయం..." అన్నాడు సామంత్.

"ఆ అరేంజ్‌మెంట్స్ అన్నీ నేను చూసుకుంటాను. రిచర్డ్స్ ప్రెస్ మీట్‌లో తన అనుభవాల్ని చెప్తాడు" అన్నాడు విక్రమ్.

"వెరీగుడ్! అసలు రేపు జరగబోయే ఆ సన్నివేశాన్ని గుర్తు తెచ్చుకుంటేనే మెంతో థ్రిల్లింగ్‌గా వుంది" ఆనందంగా అన్నాడు సామంత్.



విక్రమ్ గ్లాసు ఖాళీచేసి—

"అవునూ! ఇంతకీ అమూల్యేది? ఇంకా రాలేదేం?"

"అదే అర్థంకావడంలేదు. ఎక్కడికెళ్ళిందో?"

"ఇంకెక్కడికి వెళుతుంది? ఆ శ్రీహర్షగాడి దగ్గరకే వెళ్ళివుంటుంది. ఎంతయినా పాత ప్రియుడు కదా!" అన్నాడు విక్రమ్.

"అవునవును" కసిగా పళ్ళు నూరాడు సామంత్.

సరిగ్గా అప్పుడే—

లిఫ్ట్ దిగి తమ ఫ్లాట్ దగ్గరకొస్తూ అనుకుంది అమూల్య.

'సామంత్! నీ అపోహలు తొలగించే ఓ అమూల్యమైన వర్తమానాన్ని తెస్తున్నాను నేస్తం! సిద్ధంగా వుండు.'

తలుపుమీద చెయ్యేసి—

'నా కొత్త జీవితంలోకి ఆనందలోకపు గవాక్షాలు తెరవబోతున్నాను' అనుకుంటూ తలుపునెట్టి లోపలికొచ్చి చూసింది.

ఎదురుగా సామంత్, విక్రమ్ విస్కీ తాగుతూ, వెకిలిగా తననే చూస్తూ—

ఓ మనిషి పరిచయం మరో మనిషిని ప్రభావితం చేయడమే కాకుండా, ఆ మనిషి చుట్టూవున్న వ్యక్తుల జీవితాల్ని సైతం ఎంతగా కలుషితం చేస్తుందో వారిద్దర్నీ చూస్తున్న అమూల్యకు అర్థమైంది.

"ఎక్కడికెళ్ళావ్?" అడిగాడు సామంత్.

అమూల్య మాట్లాడలేదు.

తనను ఆకలిగా చూస్తున్న విక్రమ్ చూపులు ఆమెకు కంపరమెత్తించాయి.

భర్తను చూసి—

"మీతో ఓ ముఖ్యమైన విషయం మాట్లాడాలి. ఓసారిలా వస్తారా లోపలికి?" అడిగింది అమూల్య.

పకాల్న నవ్వాడు విక్రమ్.

"శ్రీహర్షగాడేదో మెసేజ్ పంపించినట్టున్నాడు. వెళ్ళు గురూ! వెళ్ళి విను ఆ వర్తమానమేంటో?"

'నో మ్మయ్!' గొంతువరకూ వచ్చిన మాటను అతికష్టంమీద మింగి అతన్ని చూడకుండా సామంత్‌ని చూస్తూ—

"ప్లీజ్! ఓసారిలా రండి" అంది.

"ముందెక్కడికెళ్ళావో చెప్పు?"

"అదేం ప్రశ్న బ్రదర్! నువ్వు లేనప్పుడు, నీకు తెలీకుండా ఎక్కడికెళుతుంది? ఆ మాత్రం ఊహించలేవా?" మరో పెగ్ పోసుకుంటూ అన్నాడు విక్రమ్.

"చెప్పు. వాడి దగ్గరకే వెళ్ళావా?"

"అవును."

"అయితే అప్పుడే వచ్చేశావేం? రాత్రికూడా వుండి, రేపు ఉదయం రాకపోయావా?"

సిగ్గు, అవమానాలతో చితికిపోతూ తలదించుకుంది.

'వద్దు. అలా మాట్లాడకు. నిజమే! అసలు విషయం నీకు తెలీదు. నీ తప్పులేదు. కానీ...కానీ...నీకు నిజం చెప్పడానికి కొన్ని క్షణాలు అవకాశం ఇవ్వు. ప్లీజ్!'

"అది నువ్వు వేరే చెప్పాలా బ్రదర్! రాత్రి వలపుకూడా ఇప్పుడే కుమ్మరించుకుని పంపించి వుంటాడు" సిగరెట్ పొగ ఆమెమీదికి ఊదుతూ అన్నాడు విక్రమ్.

'సామంత్! దయచేసి ఆ కుక్కని మొరగనీకు. అయినా నీ అమూల్యని, నీ భార్యని వాడంత దారుణంగా మాట్లాడుతుంటే వాడి గొంతు నులిమివేయవేం? వాడిని చిత్రవధ చేసి చంపవేం?'

"ప్లీజ్! ఓసారిలా రండి."

క్షమయాధరిత్రిలా నిశ్చలంగా పలికిందామె.

"వెళ్ళు మిత్రమా! నేను వినగూడని రహస్యమేదో వాడు నీకు పంపించివుంటాడు. వెళ్ళు" నవ్వుతూ అన్నాడు విక్రమ్.

సామంత్ లేచి నిలబడి—

"పద. వెళ్ళేముందు ఒక్క విషయం. కల్లబొల్లి కథలు చెప్పి నన్ను కన్విన్స్ చేయాలని మాత్రం చూడకు" అన్నాడు.



అమూల్య బెడ్ రూంలోకి నడిచింది. ఆమె వెంట నడిచాడు సామంత్.

విక్రమ్ గ్లాసు ఖాళీచేసి మరో పెగ్ పోసుకుని సిగరెట్ వెలిగించాడు.

సిగరెట్‌తోపాటు గ్లాసు ఖాళీచేసి మరో పెగ్ పంపుకున్నాడు.

అప్పుడు విన్పించింది సామంత్ నవ్వు పెద్దగా.

"రంకు నేర్చిన ఆడది బొంకు నేరుస్తుందని వూరికే అనలేదు పెద్దలు. వెరీగుడ్! ఇంతసేపూ యిద్దరూ కూర్చుని చాలా అందమైన కథ అల్లి నన్ను నమ్మించాలని చూశారన్నమాట! హేట్సాఫ్ డియర్! అద్భుతమైన నీ సృజనాత్మకశక్తికి, వాడి మేధస్సుకూ నా జోహార్లు" అన్నాడు.

"అంటే...అంటే...నేను చెప్పింది అబద్ధమంటారా?" విచలిత కంఠంతో అంది.

"నేనే కాదు. ఈ కథ విన్న ఎవరైనా అదే అంటారు."

"ప్లీజ్! నన్ను నమ్మండి. మీ కంతగా అనుమానంగా వుంటే వెళ్ళి అతన్ని అడగండి" అతని చేతులు పట్టుకుని అందామె.

ఏ నిజం చెప్పి భర్తను ఒప్పించగలనని, తన జీవితం పూల రథంలా సాగిపోతుందని ఊహించుకుందో, ఆ నిజాన్ని నమ్మకపోగా, తనను అవమానిస్తున్న అతన్ని దిగ్భ్రాంతితో చూస్తోంది.

"షటప్! కట్టుకున్న మొగుణ్ని, ఉంచుకున్న మగాడి దగ్గరకు పంపించడానికి సిగ్గులేదూ?" ఆవేశంతో అరిచాడతను.

ఆమె నవనాడులూ క్రుంగిపోయాయి.

శరీరంలోని రక్తమంతా యింకిపోతున్నట్టు నిస్తేజంగా అతన్ని చూస్తోందామె.

అయిపోయింది. అతన్ని ఒప్పించడానికి తనకున్న ఒకే ఒక ఆధారంకూడా నిరుపయోగమై, చెలరేగిన తుఫానులో ఆదుకుంటుందన్న ఒకే ఒక్క ఆధారంకూడా దూరమై నడిసంద్రంలో నిలువునా మునిగిపోవడం తప్ప వేరే గత్యంతరం లేనట్టు.

"అయినా అసలు నీకెంత ధైర్యం? వాడిదగ్గర కెళ్ళొచ్చానని

పవిత్రంగా చెప్తూ పైగా కట్టుకథలతో నా కళ్ళు మూయించాలనుకునే నువ్వు... ఛీ...ఛీ ఆడజాతికే అవమానం" ఆమెమీదికొస్తూ ఆవేశంగా అరిచాడు.

"నేను తప్పు చేయలేదని నా ఆత్మకు తెలుసు. పైనున్న ఆదేవుడికి తెలుసు. అసలు నాకు తెలియని విషయానికి నన్ను బాధ్యురాల్ని చేయడం అన్యాయం, అమానుషం." రోషంగా అంది.

అంతే—

మరుక్షణం ఆమె చెంపమీద అతని చేతివేళ్ళు ఎర్రగా తేలాయి.

"యూ బిచ్- అంగడి బొమ్మవి. నీకు ఆత్మ కూడానా? దేవుడనే భయమూ భక్తీవుంటే ఇలాంటి పనులు చేయగలవా? సిగ్గులేదూ?"

"అవును సిగ్గు పడుతున్నాను. అణువంతయినా సంస్కారం లేకుండా భార్యమీద చేయి చేసుకునే నీలాంటి రాక్షసుడు నా భర్తయినందుకు నిజంగా సిగ్గుపడుతున్నాను."

నాలుగు గోడలమధ్య పిల్లి పులిగా మారింది.

ఆత్మాభిమానం ముందు ఆమె ఆడతనం ఓడిపోయింది. ఎగిసిపడుతున్న అంతరాత్మ వేదనను కాదనలేకపోయింది. అందుకే మొదటిసారిగా అతన్ని ఎదిరించింది. అతను ఒకే ఒక్క క్షణం చూశాడామెను.

పంజా దెబ్బతిన్న లేడికూన ఊహించని విధంగా పడగెత్తుతున్నప్పుడు మేన్ ఈటర్ చూసే చూపు అది. అతనిలో అహంకారం ఉవ్వెత్తున ఉప్పొంగి—

"ఏం కూశావే..." అంటూ ఆమె జుట్టుపట్టుకుని లాగి కిందపడేసి కాళ్ళతో తన్నసాగాడు. ఆమె పళ్ళ బిగువున భరించింది

అరిచి గొడవ చేస్తే జరిగే పరిణామాన్ని కూడా ఆమె వూహించింది.

బయటవున్న విక్రమ్‌కూడా లోపలికొచ్చి సామంత్‌ని రెచ్చగొట్టి వాడిముందు తన వ్యక్తిత్వం సంస్కారం అభిమానం అన్నీ నేలపాలై.

ఆవేశంతో రొప్పుతూ ఆగాడతను. అతనికి కాళ్ళూ చేతులూ నొప్పి పుట్టాయి.



నేలమీద బోర్లాపడిపోయి, మూసిన కనురెప్పల కిందుగా కన్నీరు నేలను తడుపుతూ, జుట్టువీడి ఆమె వీపును భుజాల్ని కప్పుతూ—

"ఇంకోసారిలా ఎదురుతిరిగితే నిన్ను... నిన్ను... చంపేస్తాను. బాండిట్!" ఆఖరిసారిగా ఆమె వీపుమీద కుడికాలితో బలంగా తన్ని ...న్నాడు.

ఆమె లేచికూర్చుంది. తలెత్తి చూసిందతన్ని.

స్పందించే హృదయమే అతనికుంటే ఒక్క క్షణం ఒకే ఒక్క క్షణం మానవతాదృష్టితో అతనామెను చూసుంటే ఆమె చూపుకి అతని పాషాణ హృదయం బద్దలై ఆ చూపులోని సౌజన్యానికి, సౌశీల్యానికి సుగుణానికిఅతని మనస్సు నీరై వరదై ఉప్పెనై పసిపాపలా ఆమె ఒడిలో తలపెట్టుకుని విలపించేవాడు.

"ఏమిటలా చూస్తావ్. చూపుల్తో మనుషుల్ని బూడిదచేసే పతివ్రతల కాలంకాదే ఇది. అయినా నువ్వు పతివ్రతవని నన్ను వెధవనుచేసి నమ్మించాలని ఇంకా నువ్వు చూస్తున్నావ్‌కదూ! ఆల్‌రైట్ రెడీగా వుండు. నీ పాతివ్రత్య మహిమతో ఎలా బయటపడతావో చూద్దాం." ఆమె ఆశ్చర్యంగా చూస్తోందతన్ని.

"విక్రమ్ నీ దగ్గరకొస్తాడిప్పుడు. నువ్వు పతివ్రతవే అయితే అతన్ని కాల్చి బూడిదచెయ్. లేదా నీ కౌగిలిలో కరిగించు" పిడుగు పడినట్టు అదిరిపడిందామె.

నెమ్మదిగా తూలుకుంటూ లేచి నిలబడింది. మంచాన్ని పట్టుకుని నీరసంగా చూస్తూ అంది.

"మీరు...మీరేం మాట్లాడుతున్నారో తెలుసా మీకు?"

పెద్దగా విరగబడి నవ్వాడు సామంత్.

"శభాష్! అమూల్యమైన నీ నటనకు నా జోహార్లు. ప్రియుడిదగ్గరకొచ్చి గంటకాలేదు. పరాయి మగవాణ్ని ఎరగనట్టు ఎంతఆశ్చర్యంగా మాట్లాడుతున్నావ్. నీ మైడియర్ స్వీట్ హార్ట్! ఈ నాటకాలు నా దగ్గర పనిచేయవని నీకు చాలాసార్లు చెప్పాను. అంచేత విక్రమ్‌తో ఏ మాత్రం గొడవ పెట్టుకోకుండా అతనితో సహకరించు. యు నో. విక్రమ్ ఈజ్

అవర్ గాడ్‌ఫాదర్ అతనికి మనమెంత చేసినా తక్కువే. పాపం నోట తెరిచి మరీ అడిగాడు. ఈకోరికను కాదంటే మనకి పంచ మహాపాతకాలు చుట్టుకుంటాయ్. అంచేత సినిమాటిగ్గా రెసిస్టు చేయాలని ప్రయత్నించకు. నేచురల్‌గా లొంగిపోయి లొంగదీసుకో దట్సాల్" అన్నాడు.

"నాకంఠంలో ప్రాణం వుండగా అలా జరగదు" ఖండితంగా నిక్కచ్చిగా చెప్పింది.

"ఐసీ! ప్రాణంకంటే శీలమే గొప్పదని అనుకునేదానివి మరి రంకు మొగుడి దగ్గరకెందుకెళ్ళావమ్మా! చెప్పమ్మా! చెప్పు."

వికృతంగా నవ్వుతూ ఆమె గడ్డాన్ని వేలితో పైకెత్తి అన్నాడు.

"రంకు నేర్చింది నువ్వు మిస్టర్ సామంత్! నిజానిజాలు చెప్పినా వినకుండా రాక్షసుడిలా ప్రవర్తిస్తోంది నువ్వు. అగ్నిసాక్షిగా పెళ్ళాడిన భార్యను పరాయిమగాడికి తాకట్టుపెట్టే నువ్వు...నువ్వా ఓ మగాడివేనా? ఛీ...సిగ్గులేదూ."

ఆవేశం, ఉద్రేకం, ఆగ్రహం ఆమెను ముట్టుముట్టగా విసురుగా అంది. అతను పట్టరాని ఆగ్రహంతో చెయ్యి పైకెత్తాడు.

"ఆగు!" గర్జించిందామె.

అప్రయత్నంగా ఆగిపోయిందతని చేయి.

"నీ స్థానంలోవున్న ఏ మగాడైనా నిజం తెలీనప్పుడు నీలాగే ప్రవర్తిస్తాడని కొద్దిక్షణాల క్రితమే నీగురించి జాలిపడ్డాను. ఇప్పుడు సిగ్గు పడుతున్నాను. నీ స్టుపిడిటీని అమాయకత్వమనుకున్నాను. నీ శాడిజాన్ని ఆవేశమనుకున్నాను, నా కళ్ళు తెరిపించి నీ నిజస్వరూపాన్ని చాలాతొందరగా చూపించావ్. నీ గాడ్‌ఫాదర్ నువ్వు కట్టగట్టుకుని గంగలోదూకండి. నా జోలికొస్తే మాత్రం మర్యాదగా వుండదు."

ఆవేశంతో నిలువునా వణికిపోతూ అంది.

"వెల్! గంగలో దూకుతామో గంగలో ముంచుతామో నువ్వే చూద్దువుగాని" మెరుపువేగంతో బయటకి వెళ్ళి తలుపు మూశాడతను.

వూహించని ఆ పరిణామానికి ఆమె దిగ్భ్రాంతి చెందింది.

బయటకొచ్చిన సామంత్‌ని చూసి—



"రహస్యసమావేశం పూర్తయిందా మిత్రమా?" అన్నాడువిక్రమ్.

"రహస్యంలేదు ఏమీలేదు. నన్ను ట్రాప్‌చేయాలని ఇద్దరూకలిసి టకమాడబోయారు. నేను నమ్మకపోయేసరికి షాక్‌తిని కాళ్ళ బేరాని ్చారంతే!" గ్లాసులో పెగ్ పోసుకుని ఖాళీచేసి నవ్వి అన్నాడతను.

"ఇంతకూ మన నాటకానికి అంతా రెడీనా?" కన్నుగీటి అన్నాడు క్రమ్.

"ఎవ్రీథింగ్ ఈజ్ రెడీబాస్! నువ్వెళ్ళగానే కర్టెన్‌తీసి నటించ డమే!" లేచి చేయికలిపి అన్నాడు సామంత్.

"థాంక్యూ మిత్రమా! నీలాంటి మిత్రుడున్నందుకు నిజంగా గర్వ డుతున్నాను"

"ఇట్సాల్‌రైట్! నేను బయటనుంచి తలుపు తాళంవేసి వెళతాను. ల్ ద బెస్టు!"

నిశ్చేష్టరాలై నిలబడిన అమూల్య కొద్దిసేపట్లో ముంచుకు రాబో న్న ప్రమాదాన్ని గ్రహించి వేగంగా వెళ్ళి తలుపులాగింది.

తలుపు రాలేదు.

బయట బోల్టువేశారని గ్రహించి హతాశురాలైంది. ఏంచెయ్యాలో లీలేదామెకు. భర్తలా కాకపోయినా కనీసం మనిషిలా ప్రవర్తించని మంత్‌ని తలచుకుంటే అసహ్యంతో ఆమె శరీరం జలదరించింది. లుపు బోల్టు తీస్తున్న శబ్దం వినిపించింది.

చెమటతో ఆమె శరీరం ముద్దయిపోతోంది. ఓసారి గదంతా కలియ ూసింది. తనను తాను రక్షించుకోవడానికి ఏ వస్తువూ ఆమెకు కనిపించ లేదు.

అప్పుడు ఆమె దృష్టి—రాక్‌లోవున్న గాజు గ్లాసులమీద పడింది. గ్లాసుని పగలగొట్టి వాణ్ణి పొడిచి చంపేస్తే.

కానీ తనకిప్పుడు ఆ వ్యవధి కూడా లేదు.

అప్పుడొచ్చిందామెకా ఆలోచన. మెరుపు వేగంతోవెళ్ళి తలుపు బోల్టు పెట్టబోయింది. కానీ అప్పటికే ఆలస్యమైంది. తలుపు విసురుగా తెరుచుకుంది.

విక్రమ్ నవ్వుతూ లోపలికొచ్చాడు.

మరు క్షణం—

బెడ్‌రూం తలుపు బయటనుంచి బోల్టువేసి-మెయిన్ డోర్ లాక్ చేసి తాళాన్ని జేబులో వేసుకుని లిఫ్ట్‌వేపు నడిచాడు సామంత్.

* * * *

"ఏవిటాలోచిస్తున్నావ్?" అంది చకిత.

"ఏమీ లేదు. నువ్వన్నట్టు నేను చెప్పేది సామంత్ నిజంగా నమ్ముతాడా?" అన్నాడు శ్రీహర్ష.

"నమ్మకపోతే-అది అతని ఖర్మ గురూ—కానీ చెప్పడం మన ధర్మం! ఏమంటావ్?"

"నా ఉద్దేశం ప్రకారమైతే ఈ పాటికి అమూల్య అతనికీ విషయం చెప్పివుండాలి. లేదా అతను ఇంటిదగ్గర లేకపోతే-అతని కోసం వెయిట్ చేస్తుండాలి. సో-ముందు నువ్వు ఫోన్‌చేసి విషయం కనుక్కో."

"నేనా?" ఆశ్చర్యంగా అంది చకిత.

"అవును. సామంత్ వుంటే నేనే మాట్లాడుతాను. అమూల్యవుంటే ఏ విషయం నువ్వే మాట్లాడి కనుక్కో" అన్నాడు శ్రీహర్ష.

చకిత వెళ్ళి ఫోనందుకుని డయల్ చేసింది. రింగ్ అవుతోంది.

చకిత అలాగే వింటోంది.

అదే సమయానికి—

రింగ్ అవుతోన్న ఫోన్‌వేపు విసుగ్గా చూశాడు విక్రమ్. అమూల్య ఆశగా చూసింది. బలమైన అతని చేతుల్లోంచి ఒక్క క్షణం తప్పించుకోగలిగితే—పక్కనేవున్న ఫోనందుకుని తన పరిస్థితి చెప్పుకోగలదు. అవతలి వారెవరైనా సరే—మనుషులు గనుక తనకు తప్పకుండా సహాయపడతారు—ఒక్క సామంత్ అయితే తప్ప!!

ఒకవేళ విక్రమ్ ఫోనందుకుంటే-తాను తలుపు తీసుకుని ఈ గదిలోంచి బయట పడటానికి ఆ సమయం చాలు.

ఆమె తన సర్వశక్తులూ ధారపోసి ప్రయత్నిస్తోంది.



అతను ఫోనందుకునే ప్రయత్నం చేయలేదు. తన బలాన్ని ఉపయోగించి ఆమెను లొంగదీసుకోవాలని చూస్తున్నాడు.

ఫోన్ రింగవకుండా ఆగిపోతే—తనకున్న ఒకే ఒక్క అవకాశం జారిపోయినట్టే-

ఎంత? ఒక్క క్షణం—

ఫోనందుకుని 'నన్ను రక్షించండి' అంటే చాలు.

ఆమె భుజాల మీదున్న అతని చేతులు గట్టిగా బిగుసుకుంటున్నాయి.

ఆమె బాధతో గింజుకుంటూ—తనను హత్తుకోవాలని ప్రయత్నిస్తున్న అతన్ని ప్రతిఘటిస్తూ—పెనుగులాడుతూ—

అప్పుడు— అతను ఊహించని విధంగా హఠాత్తుగా అతని చేతిని కసికా కొరికింది.

"అబ్బా..." బాధగా అంటూ వదిలాడామెను.

మెరుపు వేగంతో పక్కనే వున్న ఫోనందుకోబోయింది.

ఆ క్షణంలో...సరిగ్గా ఆమె ఫోనందుకోబోయే సమయానికి—

ఫోన్ రింగవడం ఆగిపోయింది. అక్కడ చకిత ఫోన్ పెట్టెయ్యడం ఇక్కడ అమూల్య ఫోనెత్తడం ఒకేసారి జరిగింది. హతాశురాలైంది-

క్షణం కూడా ఆలోచించలేదామె. ఫోన్ వదిలేసి—తలుపు వేపుకు అడుగులు పరుగెత్తేసరికి—

ఆమె మణికట్టు మీద అతని చేయి బలంగా పడింది.

చేతికున్న గాజులు 'ఫట్'మని పగిలి—ఆ పెంకులు ఆమె చేతికి గుచ్చుకుని రక్తం చిమ్ముతూ...

మనిషి రక్తాన్ని రుచి మరిగిన 'మేన్ ఈటర్'లా ఆమె మీదకు లంఘించాడు విక్రమ్.

* * * *

"ఏమిటి—ఫోన్ పెట్టేశావ్?" ఆశ్చర్యంగా అడిగాడు శ్రీహర్ష.

"ఏంటో గురూ ఎవరూ ఎత్తడం లేదు. ఇంట్లో ఎవరూ లేరేమో..."

"అదేవిటి? అమూల్య వెళ్ళి చాలా సేపయిందిగా?"

ఆలోచిస్తూ అన్నాడు శ్రీహర్ష.

అప్పుడంది చకిత.

"నిజమే గురూ ఆమెను నేను టాక్సీ ఎక్కించే అరగంట పైన అవుతోంది. ఇక్కడినుంచి టాక్సీలో ఆమె ఇంటికెళ్ళడానికి పదిహేను నిముషాలు మించి పట్టదు. అలాంటప్పుడు ఫోనెందుకు రిసీవ్ చేసుకోలేదు?"

"ఇక ఆలోచించి టైం వేస్టు చేయొద్దు. పద వెళ్దాం" అన్నాడు శ్రీహర్ష.

ఇద్దరూ బయటకొస్తుండగా—నాయర్ వచ్చి చెప్పాడు.

"మి ఆఫీస్ వాళ్ళంట బాబూ—మిమ్మల్ని చూడ్డానికొచ్చారు-"

శ్రీహర్ష ఆశ్చర్యపోయాడు.

క్రితం రోజు జరిగిన సంఘటన తర్వాత—ఆఫీస్‌కు వెళ్ళి స్టాఫ్‌కు ముఖం చూపించడానికి మనసొప్పలేదతనికి—తన తప్పు లేకపోయినా స్టాఫ్ ముందు సామంత్ క్రియేట్ చేసిన సీన్ అతన్ని బాగా హర్ట్ చేసింది.

చకిత వేపు చూశాడు.

చకిత చిన్నగా నవ్వింది.

ఇద్దరూ బయటికొచ్చారు, హాల్లో కూర్చున్న దాదాపు ఇరవై మంది స్టాఫ్ అతన్ని చూడగానే లేచి నిల్చుని చేతులు జోడించారు.

జనరల్ మేనేజర్ సిద్ధార్థ ముందుకొచ్చి—శ్రీహర్షతో చేయి కలిపి అన్నాడు.

"సారీ మిస్టర్ హర్షా—నిన్న జరిగిన ఇన్సిడెంట్‌కు మేమెంతో బాధపడుతున్నాం. అప్పుడే ఆ రాస్కెల్ని బయటకు గెంటివేద్దామనుకున్నాను గానీ అతను మీ ఫ్రెండని తెలిసి ఏమీ చేయలేకపోయాం. అఫ్‌కోర్స్ వీనో యువర్ పర్సనాలిటీ అండ్ ఇండివిడ్యువాలిటీ. దయచేసి ఏ మాత్రం బాధపడకుండా ఆఫీస్‌కి రండి—"

శ్రీహర్ష మాట్లాడలేదు. ఆశ్చర్యంగా చూస్తున్నాడతను.



విల్సన్-వర్మ-స్వప్న—ఇంకా మిగిలిన వాళ్ళంతా తన వేపు గౌరవంతో భయభక్తులతో రవ్వంత సానుభూతిని కలిపి చూస్తుండడంతో అతని హృదయం ఆనందమో—విషాదమో తెలీని ఉద్విగ్నతతో నిండిపోయింది.

"ఈ రోజు మీరు ఆఫీస్‌కు రాకపోతే జరిగిన విషయానికి మీరు బాధపడుతున్నారని గ్రహించి ఇలా వచ్చాం సర్. ఇంకా మిగిలిన స్టాఫంతా వస్తామన్నారు. నేనే వద్దన్నాను. ప్లీజ్ మీకు చెప్పేంత వాళ్ళం కాదుగానీ మా కోసం సర్—మా తృప్తికోసమైనా మీరు బాధ పడకుండా ఆఫీస్‌కు రండి—" వర్మ వినయంగా అన్నాడు.

శ్రీహర్ష కళ్ళలో సన్నని నీటి తెర—

ఊహించని వారి అభిమానానికి నిలువునా కదిలిపోతూ అన్నాడతను.

"థాంక్యూ!—థాంక్యూ ఫ్రెండ్స్! నా మీద మీకున్న అభిమానానికి, ఆత్మీయతకు మీకెలా కృతజ్ఞతలు చెప్పాలో నా కర్థం కావడంలేదు. చాలు...ఈ మాత్రం ఉత్సాహాన్ని—ప్రోత్సాహాన్ని నా కందజేస్తే ప్రపంచంలో ఎవరికీ భయపడను నేను..."

మనస్ఫూర్తిగా అంటున్న యజమానిని చూసి—అక్కడివాళ్ళంతా తృప్తిగా నిట్టూర్చారు.

చకిత కూల్‌డ్రింక్స్ తెచ్చి అందరికీ ఇచ్చింది.

ఓ ఐదు నిముషాల్లో వాతావరణం తేలికపడి—తేలికపడ్డ హృదయాలతో తిరిగి వెళ్ళిపోయారు.

వెళ్తున్న తన స్టాఫ్ మెంబర్స్‌ని అలాగే నిలబడి చూస్తున్న శ్రీహర్ష భుజంమీద చెయ్యేసి అంది చకిత—"ఒక ఫలితం ఆశించి మనం నిజాయితీగా కష్టపడితే—ఆ కృషి న్ని ఫలాల్ని అందిస్తుందో ఇప్పుడు చూశాను హర్షా..."

శ్రీహర్ష ఆమెను చూశాడు.

ఆమె నవ్వుతూ—

"అమూల్య దగ్గర కెళ్దాం పద..." అంది.

* * * *

అమూల్యలో ప్రతిఘటించే శక్తి సన్నగిల్లిపోయింది.

అలసటతో ప్రాధేయపడుతోంది.

"నీకు దండం పెడతాను. నన్నొదులు ప్లీజ్-"

అతనిలో రాక్షసత్వం పరాకాష్టను చేరుకుంది. వికృతంగానవ్వుతూ అన్నాడు.

"జీవితంలో రెండుసార్లు వదిలేశాను నిన్ను. ఒకసారి కాలేజీ ముందు, రెండోసారి నా ఇంట్లో. మళ్ళీ వదిలి ఇలాంటి అపూర్వ అవకాశాన్ని జారవిడుచుకునేంత చవటనుకాదునేను" విసురుగాఆమెను బెడ్‌మీదకు విసిరి తానూ బెడ్‌మీదకు దూకాడు.

ఆమె పక్కకు తప్పుకుని,

వేగంగా లేచి బయటకు పరుగెత్తబోయింది. ఆమె పైటకొంగు పట్టుకుని బలంగా వెనక్కి లాగాడతను.

బ్యాలన్స్ తప్పి కిందపడింది.

సరిగ్గా అప్పుడే శ్రీహర్ష, చకిత—ఆ ఇంటి తలుపు నెట్టారు. రాలేదు.

చకిత తలుపుచూసి అంది.

"లాక్ చేశారు గురూ! అంటే—అమూల్య ఇంకా ఇంటికి రాలేదు-"

కిందపడిన అమూల్య చెంపమీద బలంగా కొట్టాడు విక్రమ్.

"తప్పించుకోవాలని ప్రయత్నిస్తే-నిన్నిక్కడే చంపి సమాధి చేస్తాను."

"అమ్మా!" బాధగా అందామె.

శ్రీహర్ష ఉలిక్కిపడ్డాడు.

"చకితా! లోపల్నుంచి మాటలు వినిపించడంలేదూ?" కంగారుగా అన్నాడు.

"అవును నిజమే హర్షా!" ఆశ్చర్యంగా అంది చకిత.



శ్రీహర్ష డోర్‌బెల్ నొక్కాడు.

"రక్షించండి" పెద్దగా తన శక్తినంతా ధారపోసి అరవాలనుకున్న ఆమెనోరు బలంగా నొక్కాడు విక్రమ్. విడిపించుకోడానికి విఫల ప్రయత్నం చేస్తోంది.

"మన భ్రమేమో గురూ!" అనుమానంగా అంది చకిత.

"కాదు—నేను విన్నాను చకితా—" తీవ్రంగా అన్నాడు శ్రీహర్ష.

"అయితే ఏం చేద్దాం?" అంది.

శ్రీహర్ష జవాబు చెప్పలేదు.

వేగంగా వెనక్కివెళ్ళి ఎదురుగా తన భుజంతో ఆ తలుపును ఢీకొట్టాడు.

మూడంగుళాల మందంతో చేయబడిన ఆ టేక్‌ఉడ్ తలుపు ఏమాత్రం కదల్లేదు.

అతను మళ్ళీ అంతేవేగంతో ఢీ కొట్టాడు.

చకిత ఆశ్చర్యంగా చూస్తోంది.

రెండు-మూడు-నాలుగు-అయిదు.

చెమటతో తడిసి ముద్దయిపోతున్నాడతను. తలుపుకున్న స్క్రూ అతని భుజానికి గుచ్చుకుని తెల్లటి అతని షర్ట్ ఎర్రగా మారిపోతోంది. అయినా అతను పట్టువిడవలేదు. దృఢ నిశ్చయంతో ఆ తలుపును ఢీ కొంటున్నాడు.

పన్నెండూ-పదిహేనూ-పదహారూ.

ఢణేల్‌మన్న చప్పుడుతో తలుపువిరిగి అవతలపడింది.

వేగంగా లోపలికొచ్చాడు శ్రీహర్ష.

ఎదురుగా బోల్ట్ వేసివున్న బెడ్‌రూం తలుపుకనిపించి క్షణంకూడా ఆలస్యం చేయకుండా ఒక్క ఉదుటున వెళ్ళి బోల్ట్‌తీసి తలుపుల్ని బలంగా తన్నాడు.

పెద్ద శబ్దంతో తెరుచుకున్నాయి తలుపులు.

లోపల బెడ్ మీద విక్రమ్ కౌగిలిలో పెనుగులాడుతున్న అమూల్య!

తన ఆత్మ, తన నేస్తం, తన హృదయం, తనదేవత, తనమనస్సు తన సర్వస్వం అయిన అమూల్య.

జీవితంలో తన ప్రథమ శత్రువయిన విక్రమ్ చేతుల్లో అశక్తురాలయి అతి దీనమయిన స్థితిలో...

తలతిప్పి చూశాడు విక్రమ్.

జుట్టు చెదిరి, చెమటతో తడిసి, కుడిభుజం రక్తసిక్తమయి ప్రళయరుద్రుడిలా నిలబడున్న శ్రీహర్షను చూసి షాక్ తిన్నాడు. వాళ్ళిద్దరూ ముఖాముఖి కలుసుకుంది—ఈ అయిదేళ్ళలోనూ ఇదే ప్రథమం!

ఓ క్షణం చూశాడు శ్రీహర్ష అతన్ని.

మరుక్షణం అతని బూటుకాలు విక్రం గడ్డంకింద బలంగా తగిలి 'ఫట్' మన్న శబ్దంతో కుప్పకూలిపోయాడు.

విసురుగా అతన్ని లేపి బలంగా కడుపులో పిడికిలి బిగించి కొట్టాడు.

"హ...మ్...మ్...మ్మా..."

బాధతో మెలికలు తిరిగిపోతూ కడుపు పట్టుకుని వెనక్కి పడ్డాడు.

అమూల్య భయంతో చకిత చేతులు పట్టుకుంది.

శ్రీహర్ష వేగంగా వెళ్ళి అతని గుండెలమీద తన్నడానికి కాలెత్తాడు.

ఆ క్షణాన్ని వినియోగించుకున్నాడు విక్రమ్.

రెండుచేతులతో అతని కాలుపట్టుకుని మెలితిప్పాడు. బాలన్స్ తప్పిన శ్రీహర్ష కిందపడబోయి మంచాన్ని పట్టుకున్నాడు. మెరుపు వేగంతో లేచిన విక్రమ్ అదే వేగంతో అతని చెంపమీద పిడికిలితో కొట్టబోతుండగా లాఘవంగా పక్కకు తప్పుకున్నాడు శ్రీహర్ష.



వేగాన్ని కంట్రోల్ చేసుకోలేక తూలి బెడ్‌మీద పడ్డాడు విక్రమ్.

శ్రీహర్ష రాక్షసుడే అయ్యాడు.

విక్రమ్‌ని ఓ చేతితోలేపి అందినచోటల్లా కసితో, ద్వేషంతో తన శక్తినంతా కూడదీసుకుని కొడుతున్నాడు. విక్రమ్‌కు ఊపిరి తీసుకునే వ్యవధికూడా ఇవ్వలేదు. శరీరంలో శక్తినంతా కోల్పోయి నరాలు పట్టు తప్పుతుండగా నీరసంగా నేలమీద పడిపోయిన అతని గుండెలమీద కూర్చుని అతని కంఠాన్ని నులుముతున్న సమయంలో-

అప్పుడు ప్రవేశించారు సతీష్‌చంద్ర, దీపికలు.

జరిగిన సన్నివేశాన్ని వెంటనే ఊహించారు వాళ్ళు.

సతీష్‌చంద్ర శ్రీహర్ష భుజంపట్టుకుని-

"సర్! వదలండి చచ్చిపోతాడు" అన్నాడు.

'అవును వీడు చావాలి. అమూల్యను ఆ దృష్టితో చూసిన వీడి కళ్ళు శాశ్వతంగా మూతపడాలి. ఆమె శరీరాన్ని అపవిత్రం చేయాలని చూసిన వీడి చేతులకు చలనం లేకుండాపోవాలి. వీడ్ని చంపాలి... చంపాలి...' మనసులో అనుకుంటూ ఇంకా బలంగా అతని కంఠాన్ని నులమసాగాడు.

చకిత భయంతో వణికిపోతూ అతన్ని బలంగా పట్టుకుని "హర్షా. ప్లీజ్ కంట్రోల్ యువర్‌సెల్ఫ్...హర్షా" అంది.

అతను వినలేదు...కాదు...అతనికి వినిపించలేదు.

అమూల్య-

ఆమె సన్నిధే ఎన్నో జన్మల సుకృతంగా, పవిత్రంగా భావించే తను ఆమె జీవితాన్ని నాశనం చేయాలని చూస్తున్న ఈ దుర్మార్గుడ్ని అంతంచేయడమే తన ధ్యేయం.

బలంగా బిగుసుకుంటున్న శ్రీహర్ష వేళ్ళను తప్పించుకునే ప్రయత్నం కూడా చేసేశక్తిలేక చావుభయంతో చూస్తున్నాడు విక్రమ్. ఊపిరందక అతనిముఖం ఎర్రగా మారిపోయింది.

"ప్లీజ్ అతన్ని వదలండి."

భుజంమీద పడిన మెత్తటి స్పర్శకు-
చల్లని స్వరాన్ని విని తలెత్తి చూశాడతను.
అమూల్య "ప్లీజ్" అంది.
అతనిచేతులు అప్రయత్నంగా అతన్ని వదిలేశాయి.
నెమ్మదిగా లేచి నిల్చుని ఆమె దగ్గరకొచ్చి—
"ఆర్యూ ఆల్‌రైట్?" అడిగాడు.

అమూల్యే కాదు, అక్కడున్న వాళ్ళంతా ఓ క్షణం ఆశ్చర్యపోయారు.

భుజం నుంచి స్రవిస్తున్న రక్తం, విపరీతమైన ఆయాసం, అంతకు మించిన టెన్షన్‌ని ఆ క్షణంవరకూ అనుభవించిన అతను ఆమెను ఆత్మీయంగా పలకరిస్తున్న తీరు వారికి ఓ అద్భుతంలా అనిపించింది.

అమూల్య తల దించుకుంది. విక్రమ్ బాధగా మూలుగుతున్నాడు.

"ఏమిటి? ఏం జరిగింది?" అన్న మాటలు విన్పించినవేపు అందరూ చూశారు. సామంత్ కంగారుగా, జరిగిన సంఘటనను అర్థం చేసుకోవాలని ప్రయత్నిస్తున్నాడు. ఎవరూ మాట్లాడలేదు.

"యూ బాస్టర్డ్! ఇప్పుడు తెలిసింది. స్నేహితుడివని నమ్మి ఇంటికి రానిస్తే యింత ద్రోహానికి తలపడతావా? నిన్నూ...నిన్నేం చేస్తానో చూడు" ఆవేశంగా అంటూ తన షర్టు పట్టుకుని పైకి లేపుతున్న సామంత్‌ని ఆశ్చర్యంగా చూశాడు విక్రమ్.

"ఇక్కడ కాదురా! పదిమంది ముందు నీ పరువు తీయకపోతే నా పేరు సామంతే కాదు" అతన్ని దాదాపు ఈడ్చుకుంటూ వెళ్ళిపోయాడు సామంత్.

"అసలేం జరిగింది అమూల్యా?" చకిత అడిగింది.

"ఒంటరిగా వున్న నన్ను ఆ దుర్మార్గుడు..."

అక్కడున్నవారికి ఆమె ఎంత పచ్చిగా అబద్ధం చెప్తోందో అర్థమైంది.

ఆమె ఒంటరిగా వుంటే తలుపుకు తాళం ఎందుకుంది? అనే



ప్రశ్న ఆమెనెవరూ అడగలేదు. ఇంత జరిగినా భర్తను నలుగురి ముందు పలచన చేయడం యిష్టంలేని ఆమె వ్యక్తిత్వానికి ఆశ్చర్యపోయారు.

"ఇట్సాల్‌రైట్ సిస్టర్! రాత్రి మీ యిద్దరిమధ్యా జరిగిన గొడవ మేము విన్నాం. వదిలేయండి. పోతే, మీరిక్కడ ఒక్క క్షణంకూడా వుండటానికి వీల్లేదు. పదండి మా హోటల్‌కెళదాం" అన్నాడు సతీష్ చంద్ర.

"అవును. అదే మంచిది. వెంటనే అక్కడికి తీసుకెళ్ళండి" అన్నాడు శ్రీహర్ష.

"పోనీ నా దగ్గరుండు అమూల్యా!" అంది చకిత.

"వద్దు చకితా! ఇక్కడ రిస్కు ఎక్కువ. సతీష్‌చంద్ర వాళ్ళ దగ్గరుంటేనే సేఫ్టీ" అని అమూల్యవేపు తిరిగి "ప్లీజ్! మీరింకేమీ ఆలోచించకండి. మీకేం భయంలేదు. ఏ దిగులూ లేకుండా హాయిగా హోటల్‌కెళ్ళి విశ్రాంతి తీసుకోండి" అన్నాడు శ్రీహర్ష.

అమూల్య మాట్లాడలేదు.

ఎన్ని కలలు, ఎన్ని కోరికలు, ఎన్ని ఆశలతో, ఎన్ని ఊహలతో ఈ ఇంట్లో కాలుపెట్టింది తను. ఇప్పుడు సర్వం కోల్పోయి, భర్తకు దూరంగా ఎవరి నీడనో తలదాచుకోబోతోంది.

"రా వదినా...యింకేమీ ఆలోచించకు—" దీపిక చేయి పట్టుకుని అంది.

సరిగ్గా అప్పుడు మోగింది ఫోన్.

దీపిక వెళ్ళి అందుకుని "హలో" అంది.

"హలో! అయాం రిచర్డ్స్ ఫ్రం అమెరికా! కెన్ ఐ స్పీక్ టు మిస్టర్ సామంత్?"

"సారీ! సామంత్ ఇప్పుడే బయటికెళ్ళారు. నేనాయన సిస్టర్ని. ఏమైనా మెసేజ్ వుంటే చెప్పండి వచ్చాక చెప్తాను."

"ఐసీ...అయితే 'ఊహా ఊర్వశి' పెయింటింగ్ మాత్రం తీసుకొస్తున్నాను. వేరే పెయింటింగ్ దొరకలేదని చెప్పండి. రేపు మా

గంటలకు అక్కడ ప్రెస్ కాన్ఫరెన్స్‌కు తప్పకుండా అటెండ్ అవుతా నని చెప్పండి."

"అలాగే. ఎనీథింగ్ రాంగ్?"

"నథింగ్ మేడమ్! థాంక్యూ!"

ఫోన్ పెట్టి విషయం చెప్పింది దీపిక.

అంతా ఆశ్చర్యపోయారు. అమూల్య ముఖం తెల్లగా పాలి పోయింది.

అది గమనించి శ్రీహర్ష అన్నాడు—

"ఇట్సాల్‌రైట్! డోంట్ వర్రీ అమూల్యా! ఆ పెయింటింగ్ విషయం నేను చూసుకుంటాను. మీరు నిశ్చింతగా వుండండి. సతీష్ చంద్రా! అమూల్యను తీసుకెళ్ళు."

"రా వదినా!" అంది దీపిక ఆమె చేయి పట్టుకుని. అమూల్య కదిలింది.

తన కారులో వాళ్ళని హోటల్ దగ్గర దింపి, చకితతోపాటు తన యింటికి వెళుతున్న శ్రీహర్ష అనుకున్నాడు—'నా ప్రాణం ధారపోసైనా సరే ఆ పెయింటింగ్‌ను నేను సంపాదిస్తాను.'

*　　*　　*　　*

ఉదయం తొమ్మిదిగంటల ముప్పైఅయిదు నిముషాలు.

"ఓ అజ్ఞాత చిత్రకారుడు తన సర్వశక్తులూ ధారపోసి చిత్రించిన 'ఊహా ఊర్వశి' చిత్రం ఈరోజు అమెరికాలోని డెట్రాయిట్ నుంచి రిచర్డ్స్ అనే కళాభిమాని ఇండియాకు తీసుకొస్తున్నాడు. చిత్రమేమిటంటే ఇంతవరకూ ఈ చిత్రాన్ని భారతదేశంలో ఎప్పుడూ, ఎవరూ చూడలేదు. చూసే అవకాశమూ కలగలేదు. అలాంటి ఈ అద్భుత చిత్రరాజాన్ని ఈరోజు హోటల్ 'తాజ్ కోరమాండల్'లో నాలుగు గంటలకు జరిగే ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించి వేలం వేయబోతున్నారు. కళాభిమానులు, కళా కారులు ఈ అమూల్య సువర్ణావకాశాన్ని వినియోగించుకోగలరని ఎగ్జి బిషన్ నిర్వాహకులు ఆశాభావాన్ని వెలిబుచ్చారు."



"ప్లీజ్ చకితా! ఇప్పటికి పదిసార్లు చదివావది" చిరాగ్గా అన్నాడు శ్రీహర్ష.

పేపర్ టేబుల్‌మీద పెట్టి అతన్ని చూసిందామె.

విపరీతమైన టెన్షన్‌కు లోనైనవాడిలా రెస్ట్‌లెస్‌గా పచార్లు చేస్తున్నా డతను.

అందే—

ఈరోజు మూడు గంటల్నుంచి ప్రెస్ కాన్ఫరెన్స్, నాలుగునుంచి ఐదువరకూ ఎగ్జిబిషన్. ఐదునుంచి ఆరువరకు ఆక్షన్. నాలుగునుంచి ఐదు వరకూ—

సరిగ్గా యింకా ఏడున్నర గంటలలో అమూల్య నగ్నచిత్రం ప్రజల ముందు ప్రదర్శింపబడబోతోంది. తాను తెలియక చేసిన ఓ చిన్న పొరపాటుకు ఓ ఆడకూతురి పరువు, ప్రతిష్ఠ, గౌరవం, అన్నీ మంట గలవబోతున్నాయి. కాదు. మంటగలపడానికి ప్రయత్నిస్తున్నారు.

ఆవేశంతో అతని పిడికిళ్ళు బిగుసుకున్నాయి.

"చకితా! ఎయిర్‌పోర్టుకి ఫోన్‌చేసి అమెరికా నుంచి ఫ్లయిట్ ఎన్ని గంటలకొస్తుందో అడుగు" అన్నాడు.

చకిత రెండునిమిషాల తర్వాత చెప్పింది.

"సరిగ్గా ఒంటిగంట నలభైఐదు నిముషాల కొస్తుందట గురూ!"

పైప్ కాలుస్తూ రెండుక్షణాలు ఆలోచించాడు. తర్వాత ఫోనందు కుని విల్సన్‌ను పిలిచాడు. మరుక్షణం విల్సన్ వచ్చాడు.

"సీ మిస్టర్ విల్సన్! నేను చెప్పింది మనవాళ్ళందరికీ ఇన్‌ఫాం చేశావా?" అన్నాడు.

"చేశాన్సార్! మన స్టాఫ్‌లో నమ్మకస్తులైన యిరవైమందిని సెలక్ట్ చేసి యెక్కడికీ వెళ్ళొద్దని యిన్‌స్ట్రక్షన్స్ కూడా యిచ్చాను" అన్నాడు విల్సన్.

"వెరీగుడ్! మనదగ్గర వెహికల్స్ మొత్తం ఎన్ని వున్నాయి?" అడిగాడు శ్రీహర్ష.

"నాలుగు కార్లు...ఓ వ్యాన్ వున్నాయి సర్..." అన్నాడు విల్సన్

"ఐసీ!" అని కొన్ని క్షణాలు ఆలోచించి—

"వెంటనే గ్లోబ్ ట్రావెలింగ్ ఏజన్సీకి ఫోన్‌చేసి పది కార్లు బుక్ చెయ్. నాకు నాలుగుకార్లు పంపి, మిగిలినవాటిలో మన స్టాఫ్‌ని తాజ్ కోరమాండల్‌కి చేర్చండి. అక్కడ సూట్ నెంబర్ 176 నుండి 216 వరకూ బుక్ చేశాను. మన వాళ్ళంతా అక్కడ వుండి ప్రతి నిముషం అక్కడేం జరిగేదీ నాకు తెలియజేయాలి...ఇక్కడినుంచి నేనిచ్చే ప్రతి ఇన్‌స్ట్రక్షన్ ఫాలో అయ్యేలా చూసే పూచీ మాత్రం నీది."

"అలాగే సర్!" ఉత్సాహంగా అని వెళ్ళిపోయాడు విల్సన్.

"గురూ గారూ—మీ ఆపరేషన్‌లో నేను కూడా భాగం పంచుకునే అదృష్టం ఇవ్వండి—" అన్నాడు సతీష్‌చంద్ర—అప్పటి వరకూ నిశ్శబ్దంగా అతన్నే గమనిస్తున్నాడతను.

శ్రీహర్ష చిన్నగా నవ్వి—

"అమూల్య ఎలా ఉంది?" అడిగాడు.

"కంగారు పడుతోంది, ఉదయం నుంచీ పచ్చి మంచినీళ్ళు కూడా ముట్టుకోలేదు."

"వెల్. ఆమెని కంగారుపడొద్దని చెప్పు. నా కంఠంలో ప్రాణముండగా ఆ చిత్రం ప్రదర్శించబడదు. నా ఆఖరి రక్తపు బొట్టున్నంత వరకూ ఆమె గౌరవాన్ని కాపాడడానికి ప్రయత్నిస్తాను" ఆవేశంతో అన్నాడతను.

చకిత అతన్ని చూసింది.

అతని పట్టుదల—సామర్థ్యం ఆమెకు తెలుసు.

"చకితా! రాబిన్ డిటెక్టివ్ ఏజెన్సీకి ఫోన్ చెయ్" అన్నాడు.

చకిత ఫోనందుకుని డయల్ చేస్తూ—

"సోఫియా లీవ్‌లో వుందా?" అనడిగింది.

"లేదు. ఆమె విక్రమ్ మనిషని తెలిసి సస్పెండ్ చేశాను. లీవిట్ చకితా..." విసుగ్గా అన్నాడు.



డయల్ చేయడం ఆపి—

"ఎందుకు గురూ! డిటెక్టివ్ ఏజెన్సీ ఎందుకు?" అడిగింది చకిత.

ఓ క్షణం ఆమె వేపు చూసి—

"ఐ వాంట్ ఫుల్ డిటైల్స్ ఎబౌట్ రిచర్డ్స్ చకితా. అతను ఫ్లయిట్ దిగిన దగ్గర్నుంచి అతన్నెవరు రిసీవ్ చేసుకుంటీ, అతనే హోటల్లో వుందీ—విక్రమ్ మనుషులెంతమంది?

ఎంతమందిని సెక్యూరిటీగా పెట్టుకున్నారు — పెయింటింగ్ రిచర్డ్స్ వెంట వుంటుందా లేక వేరే కార్లో వస్తోందా—ఇలా ప్రతి విషయం—చాలా చిన్న పర్టిక్యులర్ కూడా—చాలా క్లీన్‌గా అబ్జర్వ్ చేసి నాకు చెప్పాలి. అందుకే..."

చకిత అంతా విని నవ్వింది.

"వదిలెయ్ గురూ—ఏ డిటెక్టివ్ ఏజెన్సీ వద్దు. నీక్కావాల్సిన సమాచారమంతా ఎప్పటికప్పుడు నిముషాలమీద నీకు అందజేసే పూచీ నాది. సరేనా?" అంది.

ఆశ్చర్యంగా చూశాడు శ్రీహర్ష.

"నువ్వా" అన్నాడు.

"నన్నంతా తక్కువగా అంచనా వేయకు గురూ—చకితని నీవు కొంతే చూశావ్. పూర్తిగా తెలుసుకొనే అవకాశం—అదృష్టం కూడా నా నవ్వు" అంది నవ్వుతూ.

"ఇట్సాల్ రైట్-అయితే నువ్వు వెంటనే చెయ్యాల్సిన పనేమిటో తెలుసా? విక్రమ్—సామంత్-రిచర్డ్స్-పార్కర్ వీళ్ళ నలుగురి ఫోటోలు నాకు సరిగ్గా పన్నెండు కొట్టేసరికల్లా కావాలి. సాధ్యపడుతుందా?" అన్నాడు.

అతని నుదుటిమీద ధారలు కడుతున్న స్వేదాన్ని చూస్తూ అంది చకిత—

"డన్!"

* * * *

మధ్యాహ్నం పన్నెండు గంటల ముప్పై నిముషాలు. విక్రమ్ ఇంట్లో—

"ఛీర్స్—" అన్నాడు గ్లాసెత్తి సామంత్.

"ఛీర్స్!" నవ్వుతూ అన్నాడు విక్రమ్.

"ఎదురు చూసిన రోజు వచ్చేసింది మిత్రమా!" సామంత్ అన్నాడు.

"అవును. కానీ, మనం ఏ మాత్రం ఏమరుపాటుగా వున్నా మన పథకం మొత్తం తలకిందులయే ప్రమాదం వుంది. అందుకే ప్రతి అడుగూ చాలా జాగ్రత్తగా ఆలోచించి మరీ వేయాలి" అన్నాడు విక్రమ్.

"నాకు తెలుసు ఫ్రెండ్ – శ్రీహర్షగాడి నక్కజిత్తులన్నీ నాకు తెలుసు. ఆ చిత్రాన్ని స్వాధీనపరుచుకోడానికి వాడు తన ప్రాణాల్ని సైతం ధారపోయగలడని నాకు తెలుసు" అన్నాడు సామంత్.

"అందుకే సామంత్—మనం ప్రతి క్షణం ఎలర్ట్‌గా వుండాలి. అణువంతైనా నిర్లక్ష్యం పనికిరాదు. మనవాళ్ళు ఎవరెక్కడ వుండాలో—అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయి. పోతే. రిచర్డ్స్ ప్రాణంకన్నా అతను తెచ్చే పెయింటింగ్ ముఖ్యం మనకు. అది మర్చిపోకు. ఆ పెయింటింగ్ మిస్సయితే మన శ్రమంతా వృథానే—"

చాలా జాగ్రత్తగా—నెమ్మదిగా చెప్తున్న విక్రమ్‌ని ఆశ్చర్యంగా గమనిస్తున్నాడు సామంత్. వేసే ప్రతి అడుగూ—ఆలోచించి వేస్తున్న అతని వ్యూహాన్ని మనసులోనే మెచ్చుకున్నాడతను.

"అన్నట్టు అమూల్య ఎక్కడుందో తెలిసిందా?" అడిగాడు విక్రమ్.

"మనం అనుకున్నట్టు శ్రీహర్ష దగ్గరలేదు. మా సిస్టర్ దగ్గరుంది" చెప్పాడు సామంత్.

"మీ సిస్టర్ దగ్గర కాదు సామంత్–ఈ ప్రపంచంలో ఎక్కడున్నా, ట్రేస్‌చేసి ఆమెతో అనుభవాన్ని పంచుకునే వరకూ ఈ విక్రమ్ నిద్రపోడు..."

"అవునవును..." అన్నాడు సామంత్ ఆనందంగా.



కొన్ని క్షణాల తర్వాత–

"స్వీటీ!" అని పిల్చాడు విక్రమ్.

అందంగా వున్న ఓ యువతి నవ్వుతూ వచ్చింది.

"శంభు వున్నాడా?" అన్నాడు విక్రమ్.

"ఉన్నాడు పిలవమంటారా?" అడిగింది–

ఓ క్షణం ఆలోచించి"

"వద్దు–నువ్వెళ్ళు..." అన్నాడు. ఆమె వెళ్ళిపోయింది.

* * * *

"విక్రమ్, సామంత్, పార్కర్, వీళ్ళ ఫోటోలయితే సంపాదించొచ్చుగానీ రిచర్డ్సుదెలా సంపాదించాలి? ఇట్సాల్‌రైట్... డోంట్ వర్రీ. సరిగ్గా పన్నెండుగంటలకు ఆ ఫోటోలు పంపిస్తాను..."

"వన్ మినిట్!" అని ఫోన్ డయల్‌చేసి అన్నాడు.

"ఈజిట్ నవభారత్ టైమ్స్?... కెన్ ఐ స్పీక్ విత్ మిస్టర్ అశ్వనీపటేల్ చీఫ్ ఎడిటర్...హలో అశ్వనీ, అయాం శ్రీహర్ష... నమస్తే...నాకో హెల్ప్ చేయాలి బ్రదర్...ఏమీ లేదు. ఈ రోజు 'ఊహాఊర్వశి' పెయింటింగ్ విషయమై ప్రెస్ నోటిచ్చారు కదా. ఆమె దగ్గరనుంచి వస్తున్న ఆ రిచర్డ్సు ఫోటో కావాలి...అలాగా...మీకు ఫోటో దొరకలేదా? ఇట్సాల్‌రైట్! ఎనీహౌ...థాంక్యూ వెరీమచ్..."

మరో నంబర్ డయల్ చేసి అడిగాడు.

"టైమ్స్ ఆఫ్ ఇండియా?...ఎడిటర్ ఆషా శ్రీవాత్సవ్ ప్లీజ్... హలో గుడ్‌మార్నింగ్ మేడం......అయాం శ్రీహర్ష...ఫైన్ మేడమ్ థాంక్యూ...బైదిబై...మీరు నాకో చిన్న సహాయం చేయాలి. ఈ రోజు పేపర్లో వచ్చిన 'ఊహాఊర్వశి' ప్రెస్ కాన్ఫరెన్స్ నోట్‌కు సంబంధించిన రిచర్డ్సు ఫోటో కావాలి మేడమ్...ఏవిటి? పది నిముషాలు పడుతుందా? అలాగే మేడమ్...నా మనిషొచ్చి కలెక్ట్ చేసుకుంటాడు. థాంక్యూ వెరీమచ్..." ఫోన్ పెట్టి తననే ఆశ్చర్యంగా గమనిస్తున్న చకితనుచూసి అన్నాడు.

"రిచర్డ్స్ ఫోటో నేను కలెక్ట్ చేసుకుంటాను. ఆ ముగ్గురి ఫోటోలు మాత్రం పన్నెండు గంటలకల్లా నువ్వు పంపించాలి చకితా..."

"అలాగే. వస్తాను–" చకిత వెళ్ళిపోయింది.

"మిస్టర్ సతీష్‌చంద్రా? నువ్వు అర్జంట్‌గా నా కార్లో టైమ్స్ ఆఫ్ ఇండియా ఆఫీస్‌కెళ్ళి ఆషా శ్రీవాత్సవ్, ఎడిటర్‌ని కలిస్తే–ఆమె రిచర్డ్స్ ఫోటో ఇస్తుంది. తీసుకురా. ప్లీజ్ హరియప్..." సతీష్ చంద్ర వెళ్ళిపోయాడు.

* * * *

"రిచర్డ్స్‌ని రిసీవ్ చేసుకోడానికి–నీతోపాటు నేనూ వస్తున్నాను సామంత్–" అన్నాడు విక్రమ్. సామంత్ ఆశ్చర్యంగా చూశాడు.

"అవును మిత్రమా! అసలు మనం జాగ్రత్త పడాల్సింది ఎయిర్‌పోర్టులోనే. ఏమైనా ఎటాక్ లాంటిది జరిగితే–నీవొక్కడికే సాధ్యపడదు. అందుకే నేనూ వస్తాను" అన్నాడు.

"అయితే–ఇక సమస్యే లేదు" ఆనందంగా నవ్వి అన్నాడు సామంత్.

విక్రమ్ వాచీ చూసుకుని–

"ఈ బాస్టర్డ్ ఇంకా ఫోన్ చేయలేదేం?" అన్నాడు విసుగ్గా.

"ఎవరు?"

"పార్కర్! శ్రీహర్ష మీద అబ్జర్వేషన్ పెట్టాను. వాడి ప్లాన్స్ ఏమిటో తెలుసుకుని సరిగ్గా పన్నెండుపావుకి ఫోన్ చేయమన్నాను–"

"అదెలా సాధ్యం? ఆశ్చర్యంగా అన్నాడు సామంత్.

పసివాడ్ని చూసి నవ్వినట్టు నవ్వి–

"మనం తలుచుకుంటే అన్నిసాధ్యమే బ్రదర్–వాడితోపాటు సోఫియానుకూడా పంపించాను. అఫ్‌కోర్స్—సోఫియాను శ్రీహర్ష తీసేసినా వాడి జాతకమంతా సోఫియాకు తెలుసు...అందుకే."

ఫోన్ మోగింది. సామంత్‌వేపు చూసి నవ్వుతూ ఫోనందుకుని అన్నాడు.



"హలో విక్రమ్ హియర్"

* * * *

వాచీ చూసుకున్నాడు శ్రీహర్ష. పన్నెండు ముప్ఫయ్‌అయిదు.

అరగంటక్రితమే చకిత పంపించిన ఫోటోలతోపాటు సతీష్‌చంద్ర తెచ్చిన రిచర్డ్స్ ఫోటోను ఒక్కొక్కటి ఇరవై చొప్పున కాపీలు చేయించి అందులోంచి నాలుగు ఫోటోలుతీసి ఒక కవర్‌లోపెట్టి ఫోనందుకున్నాడు.

సతీష్‌చంద్ర ఆసక్తిగా చూస్తున్నాడతన్ని.

"హలో...రాబిన్ డిటెక్టివ్ ఏజన్సీ–ఛీఫ్ డిటెక్టివ్ మహేంద్ర కావాలి. నో ప్రాబ్లెమ్–మీటింగ్‌లోవున్నా శ్రీహర్ష అని చెప్పండి. అర్జంట్ అలాగే వెయిట్ చేస్తాను" రెండు క్షణాలతర్వాత అన్నాడు.

"హలో మహేంద్ర గుడ్మార్నింగ్. నీతో పనిపడింది మిత్రమా. ఏంలేదు. ఈరోజు 1-45కి అమెరికానుంచి రిచర్డ్స్ అనే వ్యక్తి పానమ్ ఎయిర్‌లైన్స్‌లో వస్తున్నాడు. యస్-1-45 ఫ్లయిట్‌కు. అతని ప్రతి కదలిక నాక్కావాలి. అంటే ఐమీన్...అతనే హోటల్లో దిగుతాండీ, అతని రూం నెంబరు, అతనిచుట్టూ ఎంతమంది వ్యక్తులున్నారు. వారి పొజిషన్స్ ఏవిటి. ఇలా అన్ని వివరాలు కావాలి. అతనితోపాటు సామంత్, విక్రమ్, పార్కర్ అనే ముగ్గురువ్యక్తుల ఫోటోలు కూడా నీకు పంపిస్తున్నాను. వారి వివరాలుకూడా నాక్కావాలి. అవును చాలా అర్జెంట్–ఇట్స్ ఎ లైఫ్ అండ్ డెత్ ప్రాబ్లెమ్ ప్లీజ్. నీ ఫీజ్‌కు డబుల్‌కాదు త్రిబుల్ ఇస్తాను. బట్ ఐ వాంట్ ఫుల్ డిటైల్స్. అలాగే–ఓకే–" ఫోన్‌పెట్టి కవర్ సతీష్‌చంద్రకిచ్చి అన్నాడు.

"వెంటనే నువ్వు రాబిన్ డిటెక్టివ్ ఏజన్సీకెళ్ళి ఈ ఫోటో అందచెయ్యి. వాళ్ళవి తీసుకుని ఎయిర్‌పోర్టుకెళ్ళాలి.

ప్లీజ్ బి క్విక్."

సతీష్‌చంద్ర కవరందుకుని వెళ్ళిపోయాడు. వెంటనే విల్సన్ని పిలిచాడు శ్రీహర్ష.

"ఈ ఫోటోలు మనవాళ్ళకివ్వు. ఫోటోలకింద వాళ్ళ ఇనీషియల్స్

రాశాను. వాళ్ళు హోటల్లో ఎక్కడుండీ, ఏం చేస్తుందీ అలాంటి అన్ని వివరాలతో చిన్న మూమెంట్‌కూడా మిస్ చేయకుండా ప్రతి నిముషం అబ్జర్వ్‌చేసి నాకు తెలియజేయాలి" అన్నాడు.

"అలాగేసర్!" ఫోటోలు అందుకున్నాడు విల్సన్.

"ఇక వెంటనే మీరు బయలుదేరి నేను చెప్పినచోటికి వెళ్ళండి. మిస్టర్ విల్సన్ చాలా జాగ్రత్తగా వుండాలి! వాళ్ళేమాత్రం పసికట్టినా మన ప్లానంతా తలక్రిందులవుతుంది. ఎవరికీ అనుమానం రానివిధంగా ప్రవర్తించండి ప్లీజ్" అన్నాడు.

"అలాగేసర్"

"విల్సన్!"

అతను వెనక్కి తిరిగాడు.

లేచి నిల్చుని చేయి అందిస్తూ అన్నాడు శ్రీహర్ష.

"మీరు నాకోసం లైఫ్‌రిస్క్ తీసుకుంటున్నారు. మీ మేలు ఎప్పటికీ మర్చిపోలేను. థాంక్యూ వెరీమచ్,"

విల్సన్ అతనిచేతిని ఆప్యాయంగా నొక్కి అన్నాడు.

"యు ఆర్ వెల్‌కంసర్-ఇట్స్ అవర్ ప్రివిలేజ్"

"థాంక్స్ ఎగైన్"

విల్సన్ వెళ్ళిపోయాడు.

సరిగ్గా అప్పుడు మోగింది ఫోన్. రిసీవరందుకుని "హలో" అన్నాడు.

"గురూ...నేను"

"చెప్పు ఏమయింది?"

"విక్రమ్, సామంత్‌లిద్దరూ చెరి మూడుపెగ్గులు రాయల్‌సెల్యూట్ తాగి ఇప్పుడే ఎయిర్‌పోర్టుకొచ్చారు. ఎయిర్‌పోర్టు లాంజ్‌లో పదినిముషాలు నిలబడి దాదాపు ఇరవైమందికి ఏవేవో ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి కౌంటర్ వేపు వెళ్ళారు. విక్రమ్ తన మనుషుల్ని దాదాపు వందమందిని ఎయిర్‌పోర్టులో పెట్టినట్టు నాకనుమానం. అంతా చాలా ఎలర్టుగా, పకడ్బందీగా వున్నారు. ఎయిర్‌పోర్టునుంచి సిటీ వరకూ రిచర్డ్స్ కారును సుమారు పది కార్లు రెండు జీపులూఫాలో అవుతాయి" ఆమె చెప్పే ప్రతిఅక్షరం అతిజాగ్రత్తగా వింటున్నాడు శ్రీహర్ష.



"ఇంకో విషయం. రిచర్డ్స్ తాజ్ కోరమాండల్‌లోనే సూట్‌నెంబర్ 305లో దిగబోతున్నారు. పెయింటింగ్ హోటల్‌కే తెస్తాడో, మరెక్కడ పెడతాడో మాత్రం తెలీదు."

"మరి పార్కర్ వాడెక్కడున్నాడు?" అడిగాడు శ్రీహర్ష.

"వాడింతవరకూ నాక్కనిపించలేదు. వాడేకాదు సోఫియాకూడా" అంది చకిత.

"నువ్వెక్కడినుంచి మాట్లాడుతున్నావ్?" అన్నాడు శ్రీహర్ష.

చకిత నవ్వింది.

"అది సస్పెన్స్ బాస్! చెప్పను. మన ప్లాన్ సక్సెస్ అయ్యాక నాతో డిన్నర్‌కొస్తానని ప్రామిస్‌చేస్తే చెపుతాను" అంది.

అంత టెన్షన్‌లోనూ నవ్వొచ్చిందతనికి.

"ప్రామిస్! చెప్పయితే" అన్నాడు.

"థాంక్యూ. అయితే డిన్నర్‌చేస్తూ చెపుతాను ఓకే!"

అని ఫోన్ పెట్టేసింది.

నవ్వుకుంటూ ఆలోచించాడతను.

తాజ్ కోరమాండల్ సూట్‌నెంబర్ 305! తాను 176 నుంచి 216 వరకూ బుక్ చేయించాడు.

పేపర్ తీసుకుని 305 రూం నెంబర్‌కి అటు ఇటూ వున్న గదుల స్కెచ్ గీశాడు.

301 నుంచి ప్రారంభమై 305 తర్వాత ఇంకా నలభయ్‌నాలుగు రూమ్సున్నాయి.

తాజ్ కోరమాండల్‌కు ఫోన్‌చేసి ఆ ఫ్లోర్‌లో గదులేమయినా ఖాళీ వున్నాయా అని అడిగాడు.

మిగిలిన రూమ్స్ మొత్తం "ఈ రోజు ఉదయం" బుక్ అయ్యాయని చెప్పారు.

ఆ గదులన్నీ విక్రమ్ బుక్‌చేసి వుంటాడని తెలుసు శ్రీహర్షకి.

రిచర్డ్స్ సేఫ్టీకోసం ఎయిర్‌పోర్టులోనే అంత బందోబస్తు చేసిన వాడు హోటల్‌లో మాత్రం ఎందుకు చేయడు?

పది కారులూ, రెండు జీపుల ఎస్కార్టుతో వెళుతున్న రిచర్డ్స్‌ను ఎటాక్‌చేయడం రిస్క్!

శ్రీహర్ష తీవ్రంగా ఆలోచిస్తున్నాడు.

అవతల రిచర్డ్స్ వచ్చే సమయం దగ్గరపడుతోంది.

తానిప్పుడు ఉన్నపళంగా బయలుదేరి సహారాకు వెళ్ళినా ఫ్లయిట్ టైంకి చేరుకోవడం కష్టం. సరిగ్గా అప్పుడు మోగింది ఫోన్.

అతృతగా అందుకున్నాడు శ్రీహర్ష.

"సర్...నేను స్వప్నను"

తన కాపీరైటర్స్‌లో ఒకరయిన స్వప్నను రిసెప్షన్ దగ్గరవుండి అబ్జర్వ్‌చేయమని చెప్పాడు శ్రీహర్ష.

"యస్ మిస్ స్వప్నా!"

"ఇప్పుడే ఓ వ్యక్తి రిసెప్షన్‌లోకి వచ్చి మీరు ఏ రూంలో వున్నారని అడిగాడు."

"ఐసీ...ఎవరతను? ఎలా వున్నాడు?"

"సన్నగా, ఎత్తుగా వున్నాడు. రిసెప్షనిస్ట్ ఆ పేరుగలవాళ్ళెవరూ ఈ హోటల్లో లేరని చెప్పగానే వెళ్ళి సెకండ్ గేట్‌దగ్గరున్న ఓ లావాటి వ్యక్తితో ఈ విషయం చెప్పాడు. ఆ వ్యక్తి వెంటనే కారెక్కి వెళ్ళిపోయాడ్సార్!"

"నేనిచ్చిన ఫోటోల్లోని వ్యక్తులెవరూకాదా?" అడిగాడు అతను.

"నో సర్! వాళ్ళెవరూ కాదు" అంది స్వప్న.

"వెల్! థాంక్యూ మిస్ స్వప్నా! అలాగే అబ్జర్వ్ చేస్తూ నాకు ఇన్‌ఫాం చేస్తూండు."

ఫోన్ పెట్టేసి పైప్ వెలిగించి వాచీ చూసుకున్నాడు. పన్నెండూ యాభై!

* * * *

మధ్యాహ్నం ఒంటిగంట ఇరవై నిమిషాలు...



సహారా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో—

విక్రమ్ పబ్లిక్ టెలిఫోన్ బూత్ దగ్గరకెళ్ళి ఓ నంబర్ డయల్ ...సి—

"పార్కర్?" అడిగాడు.

"అవును బాస్! నేనే. మీ కాల్ కోసమే వెయిట్ చేస్తున్నాను. ...ంప మునిగింది బాస్!"

"ఏం జరిగింది?" కంగారుగా అడిగాడు.

"దట్ బిచ్! మన వివరాలన్నీ శ్రీహర్షకు చెప్పేసింది."

"ఎవరు?" ఆవేశంగా అన్నాడు.

"చకిత" భయంగా వినిపించిందతని కంఠం.

"యూ చికెన్ లివర్ బాస్టర్డు! నువ్వేం చేస్తున్నావ్! ఆ సోఫియాతో ...సి కులుకుతున్నావా?"

"లేదు బాస్! మేము ఎలర్టుగానే వున్నాం. అసలు పొరపాటు ...క్కడ జరిగిందో అర్థంకావడంలేదు."

పార్కర్ ఎదురుగా వుంటే అతని శరీరాన్ని బుల్లెట్స్‌తో ...ల్లెడగా మార్చాలన్నంత కసిగా వుందతనికి. ఆలోచించాలి...ఆలోచిం...లి.

"ఆల్‌రైట్! ఆ చకిత ఎక్కడున్నా కాల్చిపారెయి. ఎంతమందిలో ...న్నా వెనుకాడకు. రిచర్డ్స్ వచ్చేలోపు దాని శవం కావాలి నాకు. అర్థ...ందా?"

"అర్థమైంది బాస్! అలాగే...అలాగే చేస్తాను."

"ఈసారి పొరపాటు జరిగితే నీ శవంకూడా నీకు దక్కదు. ఇడి...ట్! బీ కేర్‌ఫుల్!" అని అతనికివ్వాల్సిన ఇన్‌స్ట్రక్షన్స్ అతనికిచ్చి ...దుకో తలెత్తి లాంజ్‌లోకి చూశాడు.

అప్పుడే అక్కడికి ప్రవేశించిన వ్యక్తిని చూసి అతని కళ్ళు ఆశ్చ...ంతో పెద్దవయ్యాయి. అతన్ని గమనిస్తూ పార్కర్‌కి ఏం చెయ్యాలో

చెప్పి ఫోన్ క్రెడిల్‌చేసి బయటికొచ్చాడు. ఎంక్వయిరీ నుంచి వస్తున్న సామంత్ దగ్గరకెళ్ళాడు.

"ఫ్లయిట్ ఐదునిముషాలు ఆలస్యంగా వస్తోందట" అన్నాడు సామంత్.

"షిట్!" చిరాగ్గా, అసహనంగా తలకొట్టుకున్నాడు విక్రమ్.

"ఇంతలోనే ఏమైంది విక్రమ్?" ఆశ్చర్యంగా అడిగాడు.

"ఆలస్యమయేకొద్దీ మన ప్లాన్ బలహీనమవుతుంది సామంత్. మన పథకాన్ని దెబ్బతీయడానికి అప్పుడే ఓ వ్యక్తి ఇక్కడకు ప్రవేశించాడు" అన్నాడు విక్రమ్.

"ఎవరతను?"

సామంత్ మీదనుంచి తన దృష్టిని ఆ వ్యక్తివైపు కేంద్రీకరించబోయాడు. ఆ వ్యక్తి లేడు.

కంగారుగా అంతా వెతికాడు. కనిపించలేదు. 'ఆవేశం, కోపం, కసితో వణికిపోతూ సెక్యూరిటీ చెక్ దగ్గరవున్న ఓ వ్యక్తి దగ్గరకెళ్ళి ఏదో చెప్పాడు.

అతను హడావుడిగా, కంగారుగా గేట్‌వేపు నడిచాడు.

సామంత్ ఆశ్చర్యంతో గమనిస్తున్నాడు.

ఇదంతా చాలా సహజంగా ఫ్లయిట్‌లో రాబోయే తన మనుషుల్ని రిసీవ్ చేసుకోవడానికి వచ్చినవాడిలా ఎవరికీ ఏ మాత్రం అనుమానం రాకుండా చేస్తున్న విక్రమ్‌ని చూసి సామంత్‌కి అతనిమీద గౌరవం రెట్టింపయింది.

* * * *

"ఏమిటి? ఫ్లయిట్ ఐదునిముషాలు లేటా?" కంగారుగా అడిగాడు శ్రీహర్ష.

"అవును గురూ! డోంట్ వర్రీ! విక్రమ్ సైన్యంలో అప్పుడే కలకలం రేగింది.

ఆలస్యానికి తగిన ఏర్పాట్లు నేను చేశాను. కానీ ఒక్క విషయం మాత్రం అర్థంకావడంలేదు."



"ఏమిటది?"

"పార్కర్, సోఫియాలు ఏమైపోయారో తెలీడంలేదు."

"అవును. హోటల్ దగ్గరకూడా వాళ్ళు కనిపించటంలేదని చెప్పారు."

"వాళ్ళిద్దర్నీ ట్రేస్ చేయగలిగితే మనం సక్సెస్ అయినట్టే."

"డోంట్ వర్రీ చకితా! నువు మాత్రం జాగ్రత్త!" ఫోన్ పెట్టేశాడు.

రెండుక్షణాలు ఆలోచించి ఓ నంబర్ డయల్‌చేసి అన్నాడు—

"విల్సన్!"

"యస్ సర్!"

"ఎలా వుంది పరిస్థితి?"

"ఎవ్రీ థింగ్ ఈజ్ ఓకే సర్! కాన్ఫరెన్స్ హాల్‌దగ్గర మాత్రం విక్రమ్ చాలా పకడ్బందీగా, అప్రమత్తంగా ఏర్పాట్లు చేశాడు. అఫ్‌కోర్స్—మనవాళ్ళు ఎవరూ అతనికి అనుమానం వచ్చే రీతిలో ప్రవర్తించడం లేదు."

"వెరీగుడ్! పార్కర్, సోఫియాలు కనిపించారా?"

"లేదాసర్! వాళ్ళిద్దరీ హోటల్లోనే లేరు."

"ఐసీ! డోంట్ బాదర్ ఎబౌట్ దెమ్! అన్నట్టు ఫ్లయిట్ ఐదు నిమిషాలు ఆలస్యంగా వస్తోంది. అంచేత రిచర్డ్స్ హోటల్‌కి రావడం కూడా ఆలస్యం అవుతుంది."

"అలాగే సర్!"

ఫోన్ క్రెడిల్‌చేసి వాచీ చూసుకున్నాడు.

ఒకటీ ముప్పై ఎనిమిది!

ఇంకా పదమూడు నిమిషాలలో 'ఊహా ఊర్వశి' ఇండియా రాబోతుంది.

భరించరాని ఉద్విగ్నత!

మళ్ళీ ఫోనందుకున్నాడు శ్రీహర్ష.

* * * *

సరిగ్గా మధ్యాహ్నం ఒకటి యాభైఅయిదు నిమిషాలకు సహారా ఎయిర్‌పోర్టులో అప్పుడే ఆగిన అమెరికన్ ఎయిర్‌లైన్స్ విమానంలోంచి డార్క్ కలర్ సూట్‌లో ఠీవిగా దిగాడు రిచర్డ్స్.

కుడిచేత్తో సూట్‌కేస్, ఎడమచేత్తో పెద్ద లెదర్ కవర్‌లో వున్న పార్సిల్ పట్టుకుని వస్తున్న అతన్ని చూసి—

విక్రమ్, సామంత్‌లు చేతులూపారు దగ్గరకొచ్చాక సామంత్‌తో చేయి కలిపి అన్నాడు రిచర్డ్స్.

"హౌ ఆర్యూ మై ఫ్రెండ్?"

"ఫైన్! థాంక్యూ! హౌ ఈజ్ డోరతీ?" అడిగాడు సామంత్.

ఆ సమయంలో—

పబ్లిక్ టెలిఫోన్ బూత్‌నుంచి ఫోన్ చేస్తున్న వ్యక్తిని గమనించాడు విక్రమ్. ఇంతకుముందు కనిపించినట్టే కనిపించి మాయమైన వ్యక్తి తను. విక్రమ్ అనుమానం బలపడింది. చుట్టూ చూశాడు. తను కనుకొసల్తో ఆజ్ఞాపిస్తే ప్రాణాలు తీయడానికి కూడా వెనుకాడని తన మనుషులు తనవేపే చూస్తున్నారు.

రిచర్డ్స్‌తోపాటు బయటికొస్తూ అన్నాడు విక్రమ్.

"అక్కడ ఫోన్ చేస్తున్న వ్యక్తిని ఓసారి చూడు సామంత్."

"ఎవరతను?" ఆశ్చర్యంగా అడిగాడు సామంత్.

"రాబిన్ డిటెక్టివ్ ఏజన్సీలో ఎ గ్రేడ్ డిటెక్టివ్ ప్రబోధ కుమార్."

"మైగాడ్!"

మెర్సిడెస్ బెంజ్‌లో సామంత్‌నీ, రిచర్డ్స్‌నీ కూర్చోబెట్టి తన వ్యాన్‌లో అతనుతెచ్చిన లెదర్‌కవర్‌ని పెట్టుకుని స్టీరింగ్‌ముందు కూర్చుని హారన్ మ్రోగించాడు విక్రమ్. ముందు ఓ జీప్ బయలుదేరింది. దాని వెనుక ఐదుకార్లు. ఆ తర్వాత మెర్సిడెస్ బెంజ్, దానివెనక మరో ఐదు కార్లు, వాటివెనక మరోజీప్. డ్రైవ్ చేస్తూ పరిసరాలను గమనిస్తున్నాడు విక్రమ్.



ప్యాంటుజేబులో పెట్టుకున్న రివాల్వర్ని ఓసారి తడిమి చూసుకున్నాడు. తన వెహికల్స్ అన్నింటిలోనూ లోడ్‌చేసిపెట్టిన రివాల్వర్స్, రైఫిల్స్, మెషిన్‌గన్స్‌తో తాను అన్నిటికీ సిద్ధపడి వున్నాడు. శ్రీహర్ష ఎయిర్‌పోర్టుకి రాలేదంటే తానూహించని వేరే పథకం వేస్తున్నారన్నమాట. చకిత చెప్పిన మీదట తన పథకం మార్చుకుని వుండొచ్చు. తన ఊహ ప్రకారం ఎయిర్‌పోర్టులో ఎటాక్ జరగాలి.

అది తప్పితే మార్గమధ్యంలో ఎక్కడయినా జరగొచ్చు.

రిచర్డ్స్ వచ్చిన విషయం డిటెక్టివ్‌ద్వారా ఈ పాటికి శ్రీహర్షకు తెలిసిపోయుంటుంది.

వెనక్కితిరిగి చూశాడతను.

లెదర్ కవర్‌లోవున్న ఊహా ఊర్వశిని చూసి తృప్తిగా నిట్టూర్చాడు.

విజయగర్వంతో నవ్వుకున్నాడు.

శ్రీహర్ష!

అమూల్య!

ఇద్దరి జీవితాలు కొన్నిగంటల్లో వీధిన పడబోతున్నాయి.

నెమ్మదిగా తలెత్తి చూసింది చకిత.

లెదర్ కవర్ పార్సిల్ ఎదురుగా సీటుమీద కనిపిస్తూంది.

ఆమెకేంచేయాలో అర్థంకాలేదు.

విక్రమ్ కారుడిక్కీలో కూర్చోవాలనుకుంది. కానీ అది లాక్‌చేసి వుండడంతో దానిపక్కనేవున్న దీనిలో సీటుకింద కూర్చుంది. ఇది ఖచ్చితంగా విక్రమ్‌దేనని ఊహించిందిగానీ విక్రమ్ పెయింటింగ్‌తోసహా ఇందులో ఎక్కుతాడని అనుకోలేదు. చెయ్యిచాపితే అందుతుంది పెయింటింగ్.

అందుకుని?

విక్రమ్‌దగ్గర రివాల్వరుంది. తానునిరాయుధురాలు. ప్రాణంపోతుందన్న భయం తనకి లేదుగానీ తానంటూ బయటపడితే అనవసరంగా శ్రీహర్ష ప్లానంతా నాశనమవుతుంది.

ఆ పెయింటింగ్‌ని నాశనం చేయాలి.

కనీసం తనదగ్గర అగ్గిపెట్టెకూడాలేదు. ఉంటే ఆ పెయింటింగ్ ఇక్కడే ఈ క్షణమే కాల్చిపారేస్తుంది. ఆ తర్వాత విక్రమ్ తననేంచేసినా బాధలేదు.

ఆమె తీవ్రంగా ఆలోచిస్తోంది.

సరిగ్గా అప్పుడే-

ఫోనెత్తి "హలో" అన్నాడు శ్రీహర్ష.

"నేను సర్ ప్రబోధ్‌ను"

ఓ నిముషంపాటు ప్రబోధ్ చెప్పిన విషయాలు విని-

"అంటే పెయింటింగ్ విక్రమ్ దగ్గరుందన్నమాట!" అన్నాడతను.

"అవును. ఆ లెదర్‌పార్శిల్ పెయింటింగే అయితే అది విక్రమ్ తీసుకెళుతున్నాడు" అన్నాడు ప్రబోధ్.

"ఓకె. థాంక్యూ వెరీమచ్"

"మరో పదినిముషాల్లో ఫోన్‌చేసి మిగతా వివరాలు చెపుతాను."

ఫోన్ పెట్టేశాడు శ్రీహర్ష.

చకితదగ్గర్నుంచి ఫోనొచ్చి అరగంట అవుతోంది.

ప్రతి పదినిమిషాలకూ ఫోన్ చేస్తున్న ఆమెకి అరగంట ఆలస్యం ఎందుకయిందో!

వాచీ చూసుకున్నాడు.

సరిగ్గా రెండుగంటలు.

అంటే మరోగంటలో ప్రెస్ కాన్ఫరెన్స్ ప్రారంభమవుతుంది.

ఫోనెత్తి డయల్‌చేసాడు.

"హలో విల్సన్?"

"యస్ సర్"

"మరో ఐదునిమిషాల్లో నేనొస్తున్నాను అక్కడికి"

"సార్" ఆశ్చర్యంతో అన్నాడు విల్సన్.

"యస్ మిస్టర్ విల్సన్. మనవాళ్ళందర్నీ ఎక్కడికీ వెళ్ళకుండా రూమ్స్‌లోనే ఉండమను!"



"కానీసర్-ఈ పరిస్థితుల్లో మీరు రావడం అంత శ్రేయస్కరం ...డు. ఎందుకంటే ఇక్కడ ప్రతి పదినిముషాలకూ ఎవరోఒకరొచ్చి ...సెప్షన్‌లో మీగురించి ఎంక్వయిరీ చేస్తున్నారు. వాళ్ళేదో డేంజరస్ ప్లాన్ ...దున్నారు...అంచేత..."

"ఇట్సాల్‌రైట్. మాటలతో మనం టైం వేస్ట్‌చేసుకోవడం భావ్యం ...డు. నేనొచ్చేసరికి నేను చెప్పినట్టు అన్నిఏర్పాట్లూ చూడు."

ఫోన్‌పెట్టి పైప్ వెలిగించుకున్నాడు.

టేబుల్ లాకర్‌తీసి చూశాడు. నల్లగా మెరుస్తోంది రివాల్వర్.

దాన్నితీసి జేబులో పెట్టుకుని లిఫ్ట్‌వేపు నడిచాడు శ్రీహర్ష.

* * * *

వ్యాన్ ఆగింది.

ఊపిరి బిగబట్టింది చకిత.

అతను డ్రయివింగ్ సీట్లోంచి పెయింటింగ్ అందుకుంటే తాను ...నిపించదు. అలా కాకుండా వ్యాన్‌దిగి సైడ్‌డోర్‌తీసి పెయింటింగ్ ...ందుకోవాలనుకుంటే తాను తప్పక కనిపిస్తుంది.

పెయింటింగ్‌నే చూస్తోందామె.

చెమటతో ఆమె శరీరం తడిసిపోతోంది.

క్షణాలు లెక్కపెడుతోంది.

విక్రమ్ వ్యాన్ దిగాడు. పెయింటింగ్ అందుకోలేదు.

ఆమె గుండెచప్పుడు ఆమెకే స్పష్టంగా వినిపిస్తోంది.

సీటుకిందికి జరిగి పడుకుంది.

క్షణాలు గడుస్తున్నాయి.

విక్రమ్ డోర్ తియ్యలేదు.

ఆమె ఆశ్చర్యంతో తల మునకలవుతోంది.

పెయింటింగ్ కారులోనేపెట్టి ఇంట్లోకి వెళ్ళాడేమో! అలా ...స్తాడా?

అసలిది విక్రమ్ ఇల్లేనా?

ఉత్కంఠతో క్షణాలు లెక్కడుతోంది చకిత. ఇక ఉద్వేగాన్ని

భరించలేక నెమ్మదిగా చాలా నెమ్మదిగా సీటుకిందనుంచి బయటికొచ్చి ఊపిరి బిగబట్టి విండోలోంచి చూసింది. విక్రమ్‌లేడు. ఆనందంతో తబ్బిబ్బయిపోయింది. విక్రమ్ పెయింటింగ్ ఇందులోనే వుంచి ఇంట్లోకి వెళితాను క్షణంకూడా ఆలస్యం చెయ్యకుండా ఇదేవ్యాన్‌లో పెయింటింగ్‌తో సహా వెళ్ళిపోవచ్చు.

ఆమెలేచి డ్రయివింగ్ సీట్లోకి రాబోతుండగా సరిగ్గా అప్పుడు జరిగిందా సంఘటన!

కారు పార్క్ చేసి రెసెప్షన్ వేపు నడిచాడు శ్రీహర్ష.

స్వప్న అతన్నిచూసి కళ్ళతోనే నవ్వింది అరనా క్షణం ఆమెను చూసి రిసెప్షన్‌లో అడిగాడు.

"శ్రీహర్ష ఏ రూంలో వున్నాడో చెప్తారా?"

రిసెప్షనిస్ట్ ముఖంలో చిరాకు స్పష్టంగా కనిపించింది.

"సారీ జంటిల్మన్...ఆ పేరుగల వారెవరూ ఈ హోటల్లో లేరు."

"ఐసీ థాంక్యూ"—అంటూ లిఫ్ట్ దగ్గరకు వెళ్ళకుండా మెట్లవేపు వెళ్తున్న అతన్ని చూస్తూ అంది రిసెప్షనిస్ట్—

"ఎవరీ శ్రీహర్ష? ఉదయంనుంచి నా ప్రాణాలు తీస్తున్నారు!"

స్వప్న నవ్వుకుంది.

గ్రౌండ్ ఫ్లోర్ లిఫ్ట్ దగ్గర కూర్చుని లైఫ్ మేగజైన్ తిరగేస్తున్న ప్రబోధ్‌కుమార్‌ని చూసి కనుబొమలెత్తి చిన్నగా నవ్వాడు శ్రీహర్ష. ప్రతి ఫ్లోర్‌లో కారిడార్ దగ్గర తన మనుషులు అప్రమత్తంగా నిలబడున్నారు.

కొందరు- మాట్లాడుకుంటున్నట్టు నటిస్తూ, చుట్టూవున్న మనుమల్ని జాగ్రత్తగా గమనిస్తున్నారు.

సూట్ నెంబర్ 215 దగ్గరికెళ్ళి నెమ్మదిగా తలుపు కొట్టాడు.

సరిగ్గా అప్పుడే-ఓ వ్యక్తి అటుగా రాబోయి, అతన్ని చూసి, చప్పున వెనక్కి తిరిగి మెట్ల మీదుగా వేగంగా వెళ్ళడం అతను గమనించలేదు. తలుపు తెరుచుకుంది.

విల్సన్ వినయంగా నవ్వుతూ విష్ చేశాడు.

"మిమ్మల్నెవరూ గుర్తుపట్టలేదు కదా సర్?" ఆదుర్దాగా అడిగాడు.



"పట్టినా పట్టకపోయినా నో ప్రాబ్లెమ్ మిస్టర్ విల్సన్! లీవిటీ పెయింటింగ్‌ని విక్రమ్ తీసుకెళ్ళాడు. సామంత్, రిచర్డ్సులు ఎయిర్‌పోర్ట్ నుంచి బయల్దేరారు. బహుశా పెయింటింగ్‌ను ప్రెస్ కాన్ఫరెన్స్‌కి కరెక్టుగా టైంకి విక్రమ్ తేవచ్చు. అందుకే విక్రమ్ పెయింటింగ్‌తో కాన్ఫరెన్స్ హాల్లోకి వస్తే, ఆ పెయింటింగ్‌ని మనం స్వాధీనపరచుకోవడం కష్టం సో—"

"అలాగే సర్!" అన్నాడు విల్సన్.

"మన వాళ్ళని, ప్రతి గేటుదగ్గర పదిమంది చొప్పున వుండేలా చూడు. విక్రమ్ ఏ గేట్‌లోంచి వస్తాడో తెలీదు. లాంజ్‌లో ఓ పదిహేను మందిని వుంచు. మిగతావాళ్ళని లిఫ్ట్ దగ్గర, స్టెయిర్ కేస్ దగ్గర వుంచు. గేట్ దగ్గర మన ఎటాక్ విఫలమైతే, లాంజ్‌లో ప్రయత్నిద్దాం. అక్కడ వీలుకాకపోతే లిఫ్ట్‌దగ్గర, లేదా, స్టెయిర్‌కేస్ దగ్గర...ఇన్ని చోట్లనుంచి అతను తప్పుకుని కాన్ఫరెన్స్‌హాల్లోకి వెళ్ళడం అసంభవమని నా ఉద్దేశం."

"కానీ సర్..."

"ఏవిటి చెప్పు విల్సన్?"

"నేనెక్కడుండాలో చెప్పలేదు మీరు..."

"నా పక్కనే వుండాలి నువ్వు—" నవ్వుతూ చెప్పాడు.

ఆనందంతో అతని కళ్ళు మెరిశాయి.

"థాంక్యూసర్, థాంక్యూ వెరీమచ్" అన్నాడు విల్సన్ ఉత్సాహంగా.

* * * *

"రంభా"

అన్న కేక వినిపించి ఉలిక్కిపడి పక్కకు చూసింది చకిత.

గేట్‌కి ఇవతల నిలబడి కేకేస్తున్నాడు విక్రమ్, మెరుపు వేగంతో కూర్చుంది చకిత.

అదృష్టం...అతను అటు తిరిగి నిలబడి వున్నాడు-

ఆమె గుండె వేగంగా కొట్టుకుంది.

"ఏమైంది గురూ!" మొరటుగావున్న కంఠం వినిపించింది.

"సక్సెస్ శంభూ-ఊర్వశిని తీసుకొచ్చాను" ఆనందంగా అన్నాడు విక్రమ్.

"ఏదీ చూడనివ్వు..." ఆదుర్దాగా అడిగాడు శంభు.

చకిత ఊపిరి బిగపట్టింది.

"తొందరపడకు, పార్కర్ ఫోన్ చేశాడా?" అడిగాడు విక్రమ్.

"లేదు గురూ, ఎందుకు?"

"ఆ చకితను చంపి దాని శవాన్ని నాకు పంపించమని చెప్పాను. బాస్టర్డ్! ఏం చేశాడో-"

అంటూ పక్క డోర్ లాగాడు.

ఒదిగి, ఒదిగి కూర్చుని, టెన్షన్‌తో వణికిపోతూ భయంగా చూస్తోంది చకిత.

విక్రమ్ వ్యాన్ ఎక్కకుండా చెయ్యి సాచి పెయింటింగ్ అందుకున్నాడు.

హాయిగా నిట్టూర్చింది చకిత.

డోర్ లాగాడు విక్రమ్.

ఇద్దరూ లోపలికి వెళ్తున్నట్టు దూరమవుతున్న వారి మాటల్ని బట్టి గ్రహించిందామె.

కొద్దిసేపటికి-నెమ్మదిగా లేచి-డోర్ లాగింది.

రాలేదు—

మళ్ళీ ప్రయత్నించింది. రాలేదు.

విపరీతమైన టెన్షన్‌తో, ఉత్కంఠతో, ఉద్వేగంతో ప్రయత్నించింది. ఫలితం లేదు.

ఆ డోర్ లాక్ చేశారని గ్రహించి, మిగిలిన డోర్స్ ప్రయత్నించింది. అన్నీ లాక్ చేసున్నాయి. సర్వశక్తులూ హరించుకుపోయిన దానిలా నీరసంగా కూలబడింది.

తనను చంపమని పార్కర్‌తో చెప్పాడంటే, తను వాడి రహస్యాల్ని శ్రీహర్షకు చెప్పిందని తెలిసిపోయుంటుంది.

వాచీ చూసుకుంది-రెండూ ఇరవై ఐదు.



నిస్సత్తువగా వెనక్కి వాలి కళ్ళు మూసుకుంది.

శ్రీహర్షకు దాదాపు గంటనుంచి తాను ఫోన్ చేయలేదు. అతనెంత కంగారు పడుతున్నాడో! తన మీద తాను ఇవ్వబోయే ఇన్ఫర్మేషన్ మీద ఆధారపడి అతను తన పథకాన్ని ప్లాన్ చేసుకుంటాడు. ఇప్పుడు తన దగ్గర్నుంచి సమాచారం అందకపోవడంతో, తెగించి ఏ నిర్ణయమైనా తీసుకునే ప్రమాదముంది.

తానేమయినా ఫర్వాలేదు. శ్రీహర్ష కేమీ కాకుండా చూడాలి. అతన్ని రక్షించుకోవాలి. అతనితోపాటు ఆ పెయింటింగ్‌ను స్వాధీనపరచుకోవాలి. చెయ్యవలసింది ఎంతో కళ్ళముందు కనిపిస్తుండగా ఏమీ చెయ్యలేని స్థితితో నిస్సహాయంగా వ్యాన్‌లో కూర్చోవడం భరించలేక పోతోందామె. వాచీ చూసుకుంది.

రెండున్నర!!

ఇంకో అరగంటలో కాన్ఫరెన్స్ ప్రారంభమవుతుంది.

"బుల్‌షిట్-"

అసహనంగా నుదుటి మీద కొట్టుకుంది చకిత-

* * * *

"ఫ్రెండ్స్!

పేరు తెలీని ఓ అద్భుత చిత్రకారుడు చిత్రించిన చిత్రం మన ఎవ్వరూ చూడటానికి నోచుకోకుండా విదేశాలకు వెళ్ళి, అక్కడ ప్రజల్ని ఆకర్షించి, వేనోళ్ళ కొనియాడబడడమే కాకుండా అత్యంత ప్రతిష్ఠాత్మకమైన మైఖేల్ అవార్డును కూడా అందుకున్నదంటే ఆ చిత్రం ఎంత అద్భుతమైందో, ఎంత విలువైందో మనం ఊహించాలి.

"కోహినూర్ వజ్రం మనది. కానీ అది విక్టోరియా మహారాణి కిరీటంలో అలంకరించబడి ప్రపంచంలోనే ప్రఖ్యాతి చెందింది. అలాగే నెమలి సింహాసనం, ఇలా చరిత్ర కెక్కకుండా విదేశాలకు వెళ్ళి దేశదేశాల్లో కొనియాడబడుతున్న కళాఖండాలు ఎన్నో వున్నాయి. అయితే మన అదృష్టం. అలాంటి కళాఖండాల్లో ఈ ఊహా ఊర్వశి ఒకటైనా దాన్ని పది

లంగా మా కోరిక మేరకు తిరిగి మన దేశానికి అప్పగించడాని కొచ్చిన ది గ్రేట్ ఆర్ట్ లవర్, కళాతపస్వి మిస్టర్ రిచర్డ్స్. మిస్టర్ రిచర్డ్స్!"

రిచర్డ్స్‌ను గౌరవంగా పిలిచాడు సామంత్.

ఎవరో వచ్చి నిలువెత్తు పూలమాలను రిచర్డ్స్‌కు వేసి నమస్కరించి వెళ్ళిపోయారు.

"హి ఈజ్ మిస్టర్ రిచర్డ్స్! అమెరికాలో వుంటున్నా భారత దేశమన్నా, భారతీయ సాంప్రదాయాలన్నా విపరీతమైన అభిమానం వీరికి. ఒకవిధంగా చెప్పాలంటే-మన దేశం చేసుకున్న అదృష్టం ఇతను."

కిక్కిరిసి నిండిన ఆ కాన్ఫరెన్స్ హాల్ కరతాళధ్వనులతో మారుమోగింది. రిచర్డ్స్ పదినిముషాలు మాట్లాడాడు.

తదనంతరం విలేఖర్లతో ఇష్టాగోష్టి ప్రారంభమైంది.

వాచీ చూసుకున్నాడు సామంత్.

మూడు నలభయ్ ఐదు.

ఇంకో పదిహేను నిమిషాల్లో ఎగ్జిబిషన్ ప్రారంభం కావాలి. విక్రం ఇంతవరకూ పెయింటింగ్ తీసుకురాలేదు. మూడున్నరకు పెయింటింగ్ తీసుకొస్తానని చెప్పాడు.

శ్రీహర్ష అడ్డుతగిలి పెయింటింగ్ స్వాధీనపర్చుకున్నాడేమో?

తల విదిలించాడు సామంత్.

అసంభవం!

ప్రతి అడుగూ ఆచి తూచి వేసే విక్రమ్ అంత తేలిగ్గా ఓటమిని పొందడు. ఎగ్జిబిషన్ ప్రారంభించబోయే ముందు ఆ ఊహా ఊర్వశి తన భార్యనీ, అది వేసిన చిత్రకారుడు శ్రీహర్షనీ చెప్పి అక్కడున్న వాళ్ళందర్నీ సర్‌ప్రైజ్ చేయాలనుకున్నాడు.

విలేఖరులు ఉత్సాహంగా ప్రశ్నలడుగుతున్నారు.

రిచర్డ్స్ సమాధానాలు చెపుతున్నాడు.

సరిగ్గా అప్పుడు—హోటల్ తాజ్ కోరమాండల్ రెండో గేట్ దగ్గర...

శ్రీహర్ష మనుషులు అప్రమత్తంగా ఎవరికోసమో వెయిట్ చేస్తు



...ట్టు కాజువల్‌గా మాట్లాడుకుంటూ వున్నారు. అక్కడున్న బుక్‌స్టాల్లో ...చ్చుని లోపలికొస్తున్న కార్లను జాగ్రత్తగా గమనిస్తున్నాడు శ్రీహర్ష. ...స్ గేట్ దగ్గరకూడా పదిమంది మనుషులు మూడు గ్రూపులుగా నిలబడి ...స్తున్న కార్లను గమనిస్తున్నారు.

టైం చూశాడు శ్రీహర్ష. మూడూ యాభై!

ఏ క్షణాన్నయినా విక్రమ్ పెయింటింగ్‌తో ఆ హోటల్లో ప్రవే...ంచవచ్చు. లాంజ్‌లో కూడా శ్రీహర్ష మనుషులు ఎలర్ట్‌గా వున్నారు.

సరిగ్గా అప్పుడు—

విక్రమ్ మాటలు వినిపించి ఉలిక్కిపడింది చకిత.

శంభు, విక్రమ్‌లు మాట్లాడుకుంటూ వస్తున్నారు.

విక్రమ్ డ్రైవ్‌చేస్తూ, శంభు వెనకసీట్లో కూర్చుంటే? లేదా ...డ్రయివింగ్ శంభుకిచ్చి విక్రమ్ వెనక సీటుకొస్తే? తన పథకం సర్వ...నాశనమౌతుంది.

క్షణాలు గడుస్తున్నాయి...

డోర్ లాక్ తీస్తున్న శబ్దం...

డోర్ లాగి—పెయింటింగ్ సరిగ్గా తన సీటు కానించి పెట్టాడు.

భయంగా చూస్తోంది చకిత.

బయటనుంచి ఓ కాలు లోపలికి వచ్చింది. ఆమె గుండె లయ ...ప్పింది.

మరో కాలు వచ్చి మనిషి మొత్తం లోపలికొస్తే? సరిగ్గా అప్పుడు ...నిపించాయి విక్రమ్ మాటలు.

"పద్దు శంభూ...కార్లో వెళ్దాం పద...క్విక్...టైమైపోతోంది."

పెయింటింగ్ అందుకుని డోర్ లాగి వెళ్ళిపోయాడు శంభు.

నిట్టూర్చింది చకిత. మెల్లగా తలెత్తి చూసింది. ఎదుపురంగ...ంటెన్సా ఎక్కుతున్నారు. కారు స్టార్టుచేసి, ఆ తర్వాత వేగంగా ...సుకుపోయిన శబ్దం విని—చివాలున లేచి డోర్ లాగింది చకిత. అదృ...ం!

హడావుడిలో లాక్ చేయడం మర్చిపోయినట్టున్నారు. కిందికి దిగి చూసింది.

పదడుగుల దూరంలో ఆగి వుంది జీప్. మెరుపు వేగంతో వెళ్ళి చూసింది. జీప్‌కూడా తాళంవేసి లేదు.

క్షణంకూడా ఆలస్యం చెయ్యకుండా డ్రైవింగ్ సీట్లోకి దూకి స్టార్టు చేసి బుల్లెట్‌లా దూకించింది చకిత.

మెరైన్ డ్రైన్స్ రోడ్‌మీద దాదాపు కిలోమీటర్ దూరంలో కనిపించింది విక్రమ్ కాంటెస్సా. బలంగా ఏక్సిలేటర్ తొక్కింది.

మేఘాలమీద తేలిపోతున్నట్టు వాయువేగంతో దూసుకుపోతోంది జీప్.

* * * *

"ఫ్రెండ్స్!

ఇంకా కొన్ని నిముషాల్లో మీరెంతో ఉత్సాహంతో ఎదురు చూస్తున్న 'ఊహా ఊర్వశి' చిత్రం ప్రదర్శించబడుతుంది. ప్రదర్శింపబోయే ముందు మిమ్మల్ని అత్యంత ఆశ్చర్యచకితుల్ని చేసే కొన్ని నిజాలు మీకు చెప్పాలనుకుంటున్నాను."

ఉత్సాహంగా చెప్తోన్న సామంత్ చేయి పట్టుకుని చెవిలో అన్నాడు రిచర్డ్స్.

"వాట్ హేపెండ్ మిస్టర్ సామంత్—పెయింటింగ్ యింకా రాలేదే?"

"డోంట్ వర్రీ! విక్రమ్ తప్పకుండా తీసుకొస్తాడు. హి మేబి ఆన్ హిజ్ వే!" అన్నాడు సామంత్.

టెన్షన్ తగ్గక ధారలు కడుతున్న చెమటను కర్చీఫ్‌తో అద్దుకుంటున్నాడు రిచర్డ్స్.

హాల్లో కిక్కిరిసిన జనాన్ని చూస్తూ అన్నాడు సామంత్.

"యస్—అది నిజంగా మీకు షాకింగ్ న్యూస్ కావచ్చు ఫ్రెండ్స్! కొన్ని క్షణాల్లో మీ ముందు ప్రదర్శింపబడుతున్న ఊహా ఊర్వశి ఎవరో కాదు..."



"నేనే!"

అన్న అమూల్య కంఠం విని ఉలిక్కిపడ్డాడు.

హాల్లో కలకలం చెలరేగింది.

రిచర్డ్స్ విభ్రాంతితో చూస్తున్నాడు.

వేదికమీదకు గంభీరంగా నడుచుకుంటూ వస్తోంది అమూల్య.

సామంత్ అవాక్కయి, నిశ్చేష్టుడై చూస్తుండిపోయాడు. హాల్లో జనమంతా ఆమెను ఓ అద్భుతం చూసినట్టు చూస్తున్నారు.

కాన్ఫరెన్స్ హాల్ ఎంట్రెన్స్ దగ్గర సతీష్‌చంద్ర, దీపికలు నిలబడి అమూల్యను చూస్తున్నారు.

రోమూల్య వేదికమీద కొచ్చి, మైక్ ముందు నిలబడి, హాలంతా ఓసారి చూసి చేతులు జోడించింది.

ఊహించని ఈ హఠాత్పరిణామానికి ఆ హాల్లో దారుణమయిన నిశ్శబ్దం ఏర్పడింది.

అమూల్య ఓసారి జనాన్ని చూసి—స్థిరంగా—ధైర్యంగా అంది.

"నమస్కారం! నా పేరు అమూల్య! ఇప్పుడు మీరెంతో ఉత్సాహంగా, ఉత్కంఠతో ఎదురుచూస్తున్న ఊహా ఊర్వశి నగ్న చిత్రానికి మోడల్‌ని నేనే."

ఒక్క క్షణం నిశ్శబ్దం తర్వాత హాలు దద్దరిల్లేలా వినిపించాయి చప్పట్లు.

అమూల్య చిన్నగా నవ్వి స్వచ్ఛమైన ఇంగ్లీష్‌లో అంది.

"నామీద మీరు చూపుతున్న ఈ అభిమానానికి, ఆదరణకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. కానీ నగ్నత్వాన్ని పవిత్రంగా భావించే సాంప్రదాయం మనదికాదని నా ఉద్దేశం. అయినా పరాయి ఆడదాని నగ్నత్వాన్ని ఆశగా చూడాలనుకునే మగవాళ్ళు మనకి తెలుసుగానీ స్వంత భార్య నగ్నత్వాన్ని పదిమందికి చూపించడానికి ఉత్సాహపడే భర్తను మీరు ఊహించగలరా?"

హాల్లో గుసగుసలు ప్రారంభమై, కలకలంగా మారుతున్న సమయంలో—

"నాకు తెలుసు. మన సంస్కృతీ, సాంప్రదాయాలు మీ రక్తంలో జీర్ణించుకుపోయి కనీసం అలాంటి ఊహనుకూడా భరించలేరని, అలాంటి వ్యక్తులుంటే వారిని క్షమించలేరని తెలుసు. కానీ ఏ జాతికయినా చీడపురుగులు తప్పవు. ఎంతో పవిత్రంగా భావించే భార్యాభర్తల సంబంధానికే మచ్చతెస్తూ జాతి జీవనాడిగా మిగిలిన సాంప్రదాయానికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్న ఓ చరిత్ర హీనుడ్ని ఇప్పుడు మీకు పరిచయం చేస్తాను."

సామంత్‌కేం చేయాలో పాలుపోలేదు. పిచ్చెక్కినవాడిలా చూస్తుండిపోయాడు. రిచర్డ్స్‌కు ఆమె ఏం చెప్తోందో అర్థంకాలేదు. కానీ ఊహాఊర్వశి చిత్రంలోని స్త్రీ ఆమేనని గ్రహించి ఆశ్చర్యంగా చూస్తున్నాడు.

"అతను...అతనెవరో కాదు. అగ్నిసాక్షిగా నా మెడలో తాళి కట్టి నాతిచరామి అన్న వేదమంత్రాలతో నా జీవితంలో ప్రవేశించి ఎట్టి పరిస్థితుల్లోనూ కష్టసుఖాల్లో నన్ను రక్షించుకుంటూ, నా పవిత్రతను కాపాడతానని ప్రమాణం చేసిన నా భర్త...అతనే ఇప్పుడు మీముందు నిలబడ్డ ఈ సామంత్!"

ఒక్క క్షణం సూదిపడినా వినిపించేంత నిశ్శబ్దం ఆవరించిందక్కడ.

సామంత్‌కేంచేయాలో అర్థంకాలేదు.

ఒక్కసారిగావెళ్ళి ఆమె గొంతునులిమి చంపాలన్నంత కసిగా వుంది సామంత్‌కు.

హాల్లోని జనమంతా తనని చూపులతో చిత్రవధ చేస్తుంటే ఇబ్బందిగా ఫీలయి వేగంగావెళ్ళి ఆమె ముందున్న మైక్‌ని లాగేయడానికి ప్రయత్నించాడు.

"స్టాపిట్ జంటిల్మన్! ఆమెను మాట్లాడనివ్వు" ఎవరో పెద్దగా అరిచారు.

మరుక్షణం హాలంతా మార్మోగేలా వినిపించాయా మాటలు.

"అవును ఆమె మాట్లాడాలి...మాట్లాడాలి."



అవమానంతో వేదిక దిగి వెళ్ళిపోబోతున్న అతన్ని ఎవరో జర్నలిస్టు లిద్దరు బలవంతంగా కుర్చీలో కూర్చోబెట్టారు.

అమూల్య, సామంత్‌లమీద కెమెరా ఫ్లాష్‌లు ఎడతెరిపి లేకుండా పడుతున్నాయి.

అమూల్య నవ్వింది.

"సాంప్రదాయమన్నా, పవిత్రతన్నా మీకున్న గౌరవానికి నా కృతజ్ఞతలు. నా ప్రమేయం లేకుండా కేవలం నన్ను ఊహించి వేసిన ఆ నగ్నచిత్రాన్ని ఎంతో ఉత్సాహంగా, అపూర్వ కళాఖండంగా భావించి ఆ చిత్రం మనదేశం రావడమే మన అదృష్టమని మీరంతా భావిస్తున్న తరుణంలో నేనిలా అడ్డురావడం మీకు తీవ్ర ఆశాభంగం కలిగించివుంటే నన్ను క్షమించండి.

"అఫ్‌కోర్స్! స్వంతభర్తే భార్య నగ్నత్వాన్ని పదిమందికీ ప్రదర్శించాలని ఉత్సాహపడుతున్నప్పుడు ఇక ఆ భార్యకు మీరిచ్చేగౌరవం, విలువ ఏ పాటిదో నేను అర్థం చేసుకోగలను. అందుకే మీరు ఆశాభంగం చెందకుండా భర్త అభీష్టాన్ని తీర్చడమే పవిత్ర భారత స్త్రీ ధర్మమని నమ్మే మేధావులు, శాస్త్రకారుల 'ఇగో' చల్లార్చడానికి నేనో నిర్ణయం తీసుకున్నాను."

ఓ క్షణం ఆగి హాలంతా చూసింది.

అంతా అత్యంత శ్రద్ధాసక్తులతో ఆమెను చూస్తూ వింటున్నారు.

"కుష్టురోగంతో కుళ్ళిపోయిన భర్త సానికొంపకు తీసుకెళ్ళమంటే అతన్ని తలమీద పెట్టుకుని మోస్తూ అక్కడికి తీసుకెళ్ళిన పతివ్రతల చరిత్రతో పునీతమయిన ఈ పవిత్ర ధరిత్రిమీద భార్య నగ్నచిత్రాన్ని మీ అందరికీ చూపించాలన్న నా భర్త కోరికను నేను కాదంటే శాస్త్రాలు ఘోషిస్తాయి. వేదాలు విలపిస్తాయి. సాంప్రదాయం కన్నీరు కారుస్తుంది. సంస్కృతి గుండెలు బాదుకుంటుంది. మేధావులు ఈ దేశ పవిత్రత మట్టికలిసిపోతుందని బాధపడతారు. అందుకే ఫ్రెండ్స్-రూప్‌కన్వార్

మూగవేదనతో పులకించిపోయిన ఈ పవిత్ర దేశంలో ఓ స్త్రీగా పుట్టిన నేను భర్త కోరికను కాదనేధైర్యం చేయలేనుగనుక నా నగ్నచిత్రంకాదు నేనే మీముందు నగ్నంగా నిలబడి—నా నగ్నత్వాన్ని నా భర్త పవిత్రమయిన కోరికమేరకు మీకు ప్రదర్శించాలని నిశ్చయించుకుని ఇక్కడికొచ్చాను."

హాల్లో హాహాకారాలు చెలరేగాయి.

సామంత్ తలదించుకుని కూర్చున్నాడు.

సరిగ్గా ఆ సమయంలో—

కాంటెస్సాలో కూర్చుని డ్రయివ్‌చేస్తున్న శంభు రియర్ వ్యూ మిర్రర్‌లో వేగంగా వస్తున్న జీప్‌నుచూసి అన్నాడు.

"ఎవరుగురూ జీప్‌లో అంత స్పీడ్‌గా వస్తున్నారు?"

విక్రమ్ ఉలిక్కిపడి వెనక్కితిరిగి చూశాడు.

చకితను గుర్తుపట్టేంత దూరంలో లేదు జీప్. అందుకే అన్నాడు: "ఎవరయినాగానీ అంత వేగంగా వస్తున్నారంటే తప్పకుండా మనమీద ఎటాక్ అయ్యుంటుంది. ఇంకా ఆలోచిస్తావేం? స్పీడ్ పెంచు" కోపంగా అన్నాడు విక్రమ్.

కసిగా ఏక్సిలేటర్ నొక్కాడు శంభు.

అతను ఎక్స్‌పర్ట్ డ్రయివర్. ఎన్నోసార్లు పోలీస్‌జీప్స్‌ని క్షణంలో తప్పించుకుని వారి బుల్లెట్లకూడా అందనంత వేగంగా కారును నడిపిన విక్రమ్ పర్సనల్ డ్రయివర్ అతను. వాయువేగంతో దూసుకుపోతోంది కాంటెస్సా.

చకిత అసహనంగా తల విదిలించింది.

అందినట్టే అంది దూరమవుతున్నారు. అంటే తనను పసిగట్టి వేగం పెంచారన్నమాట.

ఆమెలో పట్టుదల పెరిగింది.

జీప్ వేగం మరింత పెంచింది.



ఆ రోడ్‌మీద అంత ట్రాఫిక్‌లో బులెట్స్‌లా దూసుకుపోతున్న కారు, జీప్‌లను భయభ్రాంతులై చూస్తున్నారు జనం.

* * * *

సరిగ్గా సాయంత్రం నాలుగు గంటలయింది. తాజ్ కోరమం కాన్ఫరెన్స్ హాల్లో కూర్చున్న రిచర్డ్స్ అసహనంగా తల విదిల్చాడు.

అసలక్కడ ఏం జరుగుతోందో అతనికి అర్థం కావడం మొత్తానికి పెయింటింగ్ విషయం ఏదో గొడవ జరుగుతున్నట్టు గ్ర చాడు.

"చెప్పండి...మిమ్మల్ని నిరాశపర్చడం నాఅభిమతంకాదు. అతో వేసిన నా నగ్నచిత్రాన్ని చూడడానికొచ్చిన మీముందు మాంసాలున్న నా సజీవ నగ్నత్వాన్ని ప్రదర్శించి సంతృప్తి చేస్తాను. పరాయి మగవాడిముందు నిలబడడమే స్త్రీకి తప్పు అని మేధావులకు నాదో చిన్న మనవి.

అదే తప్పయినప్పుడు అగ్నిసాక్షిగా పెళ్ళాడిన భార్య చిత్రాన్ని మీ అందరికీ ప్రదర్శించి, వేలంవేసి లాభం పొందాలన ఈ కలియుగ హరిశ్చంద్రుడికి ఏంశిక్ష విధిస్తారో చెప్పండి" ఆవే అడుగుతున్న అమూల్యని దిగ్భ్రాంతితో చూస్తున్నారంతా. తలదించ అవమాన భారంతో కూర్చున్న సామంత్‌ని ఓ పురుగును చూసి చూస్తున్నారందరూ.

సరిగ్గా అప్పుడే—

హోటల్‌బాయ్‌వచ్చి సామంత్‌తో చెప్పాడు.

"సర్...మీకు ఫోన్."

బ్రతుకుజీవుడా అనుకుంటూ ఫోన్‌దగ్గరకెళ్ళి అందుకుని—

"హలో" అన్నాడు.

"ఎవరూ? సామంత్?"

"అవును"

"నేను పార్కర్‌ని. విక్రమ్ ఎక్కడున్నాడు?"

"ఎయిర్‌పోర్టునుంచి తిన్నగా ఇంటికెళ్ళాడు. ఇక్కడికింకారాలేదు. పెయింటింగ్ కూడా అతనిదగ్గరేవుంది. అతనికోసమే ఎదురు చూస్తు న్నాను"

"కొంపమునిగింది సామంత్! మన యాక్టివిటీస్ పోలీసులకి తెలిసి పోయాయి. బొంబేనుంచి గోవా వెళుతున్న మన హెరాయిన్ కారుని పోలీసులు పట్టుకొని డ్రయివర్ని ఇంటరాగేట్‌చేసి మనపేర్లు, వివరాలు తెలుసుకున్నారు. విక్రమ్ హోటల్‌కొచ్చే విషయంకూడా పోలీసులకి తెలిసిపోయింది. అందుకే విక్రమ్‌కి ఫోన్‌చేసి హోటల్‌కి రావొద్దనిచెప్పు. వీలయితే ఎక్కడికయినా పారిపొమ్మని చెప్పు."

సామంత్‌కి చిరుచెమటలు పట్టాయి.

"హలో...వింటున్నావా?" అడిగాడు పార్కర్.

"వింటున్నాను చెప్పు."

"అంచేత అక్కడ మనవాళ్ళందరికీ చెప్పు. ఎలర్టుగా వుండ మను–"

"అలాగే అలాగే."

ఫోన్ పెట్టేసిన సామంత్ వెంటనే విక్రమ్ ఇంటికి ఫోన్‌చేశాడు. అతను బయలుదేరి చాలాసేపయిందని చెప్పారు.

హతాశుడయ్యాడు సామంత్.

సరిగ్గా అప్పుడు–

రివాల్వర్ తీసి వెనకొస్తున్న జీప్ టైర్‌ను షూట్‌చేద్దామనుకున్న విక్రమ్ అంత ట్రాఫిక్‌లో అదిసాధ్యపడదని గ్రహించి అసహనంగా పళ్ళు కొరికాడు.

శంభు వేగాన్ని పెంచాడు.

అతని అనుభవంలో అంత వేగంగా కారు నడపడం అదే ప్రథమం.

చకితలో పట్టుదల హెచ్చింది.

ఇంకో నాలుగు కిలోమీటర్లుపోతే తాజ్ కోరమాండల్ హోటల్ వచ్చేస్తుంది. హోటల్‌కి వెళ్ళకముందే తనపని పూర్తవాలి.



పళ్ళు బిగించి కసిగా ఏక్సిలేటర్ నొక్కింది.

క్షణాలు గడిచేకొద్దీ రెండింటిమధ్యా దూరం తరుగుతోంది. శంభు వేగాన్ని మరింత పెంచాడు.

జీప్‌కీ కారుకీమధ్య రెండేరెండు ఫర్లాంగులదూరం వుంది.

హోటల్‌కి కేవలం కిలోమీటర్ దూరం వుందనగా–

"హోటల్లోపలికెళితే ఎవరూ ఏమీచేయలేరు. క్విక్...త్వరగాపోని అంటూ సిగరెట్ వెలిగించి వెనక్కితిరిగి చూశాడు విక్రమ్.

జీప్ కనిపించలేదు.

ఆశ్చర్యంగా అన్నాడు.

"జీప్ లేదుశంభూ! డోంట్‌వర్రీ స్పీడ్ తగ్గించు."

కారువేగం ఎనభయ్ కిలోమీటర్లకి తగ్గింది.

హోటల్ ఇంకా అరకిలోమీటర్ దూరంమాత్రమేవుంది.

బుక్‌స్టాల్‌లో నిలబడివున్న శ్రీహర్ష బాణంలా వస్తున్న కాంటెస్సానిచూసి విల్సన్‌తో చెప్పాడు.

విల్సన్ వేగంగావెళ్ళి మిగతావాళ్ళకా విషయం చెప్పాడు.

క్షణాల్లో అంతా ఎలర్టయారు.

కాంటెస్సా అరవై కిలోమీటర్ల వేగంతో మొదటిగేట్‌లోకి ప్రవే శించింది.

శ్రీహర్ష రివాల్వర్ తీశాడు.

విల్సన్ అతని అనుచరులు ఆ కారువేపు వేగంగా పరుగె త్తారు.

అప్పుడు జరిగిందా సంఘటన.

తాజ్ కోరమాండల్ హోటల్ రెండవ గేట్లోంచి మెరుపువేగంతో ప్రవేశించిన చకితజీప్ అప్పుడే లోపలికి వచ్చిన విక్రమ్ కాంటెస్సాని ఎదురుగావచ్చి ఢీకొట్టింది.

"ధన్‌ధన్"

చెవులు చిల్లులుపడేలా వినిపించిన శబ్దానికి హోటల్‌గదుల్లో వున్న వాళ్ళంతా కంగారుగా, భయంగా బయటికొచ్చారు.

కాన్ఫరెన్స్ హాల్లో వున్నవాళ్ళంతా హడావుడిగా బయటికొచ్చి చూశారు.

అమూల్య, సతీష్‌చంద్ర, దీపికలు ఆశ్చర్యంతో చూస్తున్నారు. సామంత్ కంగారుగా లిప్టువేపు పరుగెత్తాడు.

అసలేం జరిగిందో అర్థంకాలేదు శ్రీహర్షకు.

కారు పెట్రోలు టాంక్ పగిలిపోయి బ్రహ్మాండమయిన విస్ఫోటం!

ఆకాశాన్నంటుతూ ఒక్కసారిగా అగ్నిజ్వాలలు పైకెగశాయి.

నల్లటిపొగ దట్టంగా ఆ ఆవరణంతా వ్యాపించింది.

తలమీదనుంచి ధారలు కడుతున్న రక్తంతో ముఖం తడిసిఎర్రగా మారిపోయి శరీరంనిండా గాయాలతో జీప్‌లోంచి దిగింది చకిత! వేగంగా వెళ్ళి ఆమెను పట్టుకున్నాడు శ్రీహర్ష.

ఒక్కక్షణం చకిత శ్రీహర్షను చూసింది.

చూసి నవ్వింది.

అంతే. మరుక్షణం తనకి చేరువగావున్న శ్రీహర్షను నెట్టివేసి విసురుగా కారులోంచి బయటపడిన ఊహాఊర్వశి పెయింటింగ్ అందుకుని తగలబడుతున్న మంటల్లోకి విసిరింది.

అప్పుడొచ్చాడు సామంత్.

కంగారుగా, వేగంగావచ్చి మంటల్లోవున్న పెయింటింగ్‌ను బయటికి తీయాలని ప్రయత్నిస్తున్న సామంత్‌ని చూసిన చకిత క్షణంకూడా ఆలోచించలేదు, కింద పడున్న పగిలిన కారు విండో గ్లాస్‌ముక్క కనిపించింది.

కత్తిలా మొనదేలి అడుగు పొడవున్న ఆ గాజుపెంకును అందుకుని వేగంగావెళ్ళి సామంత్ వీపుమీద కసితీరా పొడిచింది.

బాధతో విలవిల్లాడుతూ కుప్పలా కూలిపోయాడు సామంత్.

అప్పుడొచ్చింది అమూల్య అక్కడికి.

వీపుమీద దిగబడిన గాజుపెంకుతో నేలమీద బోర్లా, నిర్జీవంగా పడున్న భర్తను చూసింది.

ఆమెలో ఏ భావమూలేదు. ఏ అనుభూతీలేదు. మనస్సు మొద్దుబారి



ట్టు, శరీరం కొయ్యబారినట్టు, కాంతిలేని కళ్ళతో అలాగే చూస్తుండిపో యింది.

తూలిపడిపోబోతున్న చకితను వేగంగావెళ్ళి పట్టుకున్నాడు శ్రీహర్ష.

అరమోడ్పులవుతున్న కళ్ళను బలవంతంగా తెరిచి అతన్ని చూసింది.

రక్తంతో తడిసిపోయిన తల, ముఖం, చిరిగినచీరె, ముఖంమీద రీరంమీద గాయాలై రక్తం స్రవిస్తూ,

"చకితా!" బాధగా, ఆర్తిగా అన్నాడు శ్రీహర్ష.

సరిగ్గా ఆ క్షణంలో అప్పుడు జరిగిందా సంఘటన.

తెల్లటి చకిత కంఠంమీద—

హఠాత్తుగా నల్లగా చిన్న మచ్చపడి—

మరుక్షణం—

ఆ మచ్చనుంచి చివ్వున చిమ్ముతున్న రక్తాన్ని విభ్రాంతితో చూసి తలెత్తాడు శ్రీహర్ష.

నల్లగా కాలిపోయిన ముఖంతో చేతిలో సైలెన్సర్ అమర్చిన రివాల్వర్ పట్టుకుని నిలబడున్నాడు విక్రమ్.

శ్రీహర్ష ఆవేశంతో వణికిపోతూ రివాల్వర్ అతనికి గురిపెట్టి ట్రిగ్గర్ నొక్కబోయాడు.

సరిగ్గా అప్పుడే రిచర్డ్స్—

మెరుపులా అతనిపక్కన కారాపి "కమాన్ విక్రమ్ హరియప్" అనడం, విక్రమ్ కారులో దూకడం, శ్రీహర్ష రివాల్వర్ పేల్చడం, అది విక్రమ్ చేతికి తగలడం అంతా క్షణంలో జరిగిపోయింది.

శ్రీహర్ష మరోసారి రివాల్వర్ పేల్చబోయేంతలో—

గేట్‌లోంచి వేగంగా వచ్చిన మూడు పోలీస్ జీప్‌లు రిచర్డ్స్, విక్రమ్‌లు కారుని చుట్టుముట్టాయి.

కాలిపోయిన శరీరంతో నేలమీద అచేతనంగా, నిర్జీవంగా పడున్నాడు శంఖ.

"చకితా!" కంగారుగా ఆమెను పొదవి పట్టుకుని అన్నాడు శ్రీహర్ష.

అరమోడ్పు కన్నులలో చూసింది చకిత.

చిన్నగా నవ్వింది.

రక్తపుముద్దలా కనిపిస్తున్న ఆమెను బాధగా చూస్తున్నాడు శ్రీహర్ష. అతని కన్నులనుంచి స్రవిస్తున్న కన్నీటిని తుడుస్తున్న ఆమె చేతిని పట్టుకుని అన్నాడు శ్రీహర్ష-"వద్దు నేస్తం! ఈ ప్రపంచంలో నన్ను ఒంటరిగా వదిలి వెళ్ళకు. ఇంకెవ్వరు నన్ను ఆత్మీయతతో ఆదరించి, అనురాగంతో అలరించేది? ఇంకెవ్వరు నేస్తం-నా కోసం ఊపిరి తీస్తూ, ఇప్పుడు నా కోసం ఊపిరి వదిలే నిన్ను రక్షించుకోలేకపోతున్నాను. నన్ను క్షమించు" ధారాపాతంగా ఆమె ముఖంమీద వర్షిస్తున్న అతని కన్నీటిని చూస్తూ అనుకుంది చకిత.

"ఆఖరిశ్వాస తీస్తూ మరణశయ్యపై మృత్యుదేవత ఆవేదనా గీతికను వింటున్నప్పుడు నా కోసం రెండు కన్నీటిబొట్లు ఖర్చుచేసే హృదయాన్ని సంపాదించుకోలేని నిర్భాగ్యురాల్ని అనుకున్నాను. ఇంత కన్నీటిని నా కోసం వెచ్చించే నిన్ను చూస్తుంటే నేనెంత అదృష్టవంతురాల్నో తెలిసింది గురూ! చిన్నప్పుడే అమ్మా, నాన్నలకు దూరమయి, అనాథలా పెరిగి, గాలికి కొట్టుకుపోయే రెల్లుపూవులా నీ పాదాల చెంత నేను చేరినప్పుడు నన్ను ఆదరించి, నా ఉనికికి ఉత్తేజాన్ని కలిగించి, రెల్లుపూవు అనుకున్న నా జీవితానికి మల్లెపూవు సుగంధాన్ని ఆపాదించి నన్ను మనిషిగా చేసిన మనిషివి నువ్వు. నీ కోసం బ్రతికి, నీ సన్నిధే నా పెన్నిధిగా భావించిన నేను నీ చేతుల్లో అంతిమశ్వాస తీస్తున్నానంటే...యిప్పుడనిపిస్తుంది గురూ! భగవంతుడున్నాడు. వద్దు. అలా దుఃఖపడకు...నా మజిలీ తీరిపోయి...ఎన్నో మలుపులు తిరిగి ఆగిపోతోంది...వస్తాను నేస్తం...నీ కోసం...అర్పించే అదృష్టాన్ని...నా ప్రాణానికిచ్చిన అవకాశానికి నీకు కృతజ్ఞతలు మిత్రమా! వస్తాను... రా...ం...వ్..."



నిర్జీవంగా మారిపోయిన ఆమె శరీరాన్ని నిర్వేదంగా చూస్తూ—

తలెత్తి చూశాడు.

మంటల్లో కాలిపోతూ, బూడిదగా మారిపోతోంది—

ఊహా ఊర్వశి!

*        *        *        *

అస్తమిస్తున్న సూరీడుతో—

పోటీ పడుతున్నట్టు ఉవ్వెత్తున లేస్తున్న చితిమంటల్ని చూస్తున్నాడు శ్రీహర్ష.

"వెళ్ళిపోయే చీకటిని వదలలేక వదిలే తార-

కాలుజారి పడిన కాలపు పాడు సుయ్యిలో కనబడిన శూన్యం

కాలు కదిపిన చలువరాల సౌధంలో వినబడిన గానం—

ఏమిటని ప్రశ్నిస్తే-ఏమో అని పలికిన నిశ్శబ్దం—

అప్పుడే నీ నవ్వు నా గుండె కింద వినబడింది."

చకిత చెప్పే తిలక్ కవిత గుర్తొచ్చిందతనికి.

కోట్లాది ప్రజల్ని తన సౌందర్యంతో ఉర్రూత లూగించిన ఆమె అందం బూడిదగా మారిపోతోంది.

ఆ సంధ్యా సమయంలో మానవాళికి అర్థంకాని ఏవో అతీతశక్తులు ఆమె ఆత్మను అగ్నికీలలలోంచి తమలోకి ఆవాహన చేసుకుంటున్నట్లూ—

సృష్టి రహస్యం అర్థంకాని తత్వవేత్తలా, కమ్ముతున్న చీకటి రేఖల మధ్య, అంతరిస్తున్న వెలుగుకిరణాల నడుమ—

సర్వం కోల్పోయినవాడిలా—

ఏకాంతంగా నిలబడి చూస్తున్నాడు శ్రీహర్ష.

ఓ అరగంట తర్వాత—

చీకట్లో నెమ్మదిగా ఆ మహాశ్మశానంలో ఏకాకిగా నడుస్తూ, కాళ్ళ కింద ఎండుటాకుల పెళపెళలు వింటూ, రివ్వున వీస్తున్న గాలిలో, చకిత స్వరం వినిపిస్తుందేమోనన్న ఆశతో ఆలకిస్తూ ఆ నీరవ నిశీథిలో ఈ దిక్కునుంచి ఆ దిక్కుకు అల్లనల్లన జారిపోతున్న చిరుతెమ్మెరను అనుభవిస్తూ—

యోగిలా, విరాగిలా—

జీవితసత్యం తెలుసుకున్న సిద్ధార్థుడిలా—

నడుస్తూ కారెక్కి స్టార్ట్ చేసింతర్వాత అప్పుడు గుర్తొచ్చిందతనికి అమూల్య.

ఉలిక్కిపడ్డాడు.

సాయంత్రం నుంచి ఆమె కనిపించలేదతనికి. పోలీస్‌స్టేషన్‌కెళ్ళి రిపోర్టురాసిచ్చి, పోస్టుమార్టం చేసిన చకితను తీసుకుని, ఈ హడావుడిలో అతను ఆమెను పట్టించుకోలేదు.

భర్తమీద పడి హృదయవిదారకంగా విలపిస్తున్న ఆమె రూపం అతని మనసులో కదిలి బాధగా నిట్టూర్చాడు. అవును. ఎంతయినా స్త్రీ.

అతనెంత దుర్మార్గుడయినా అగ్నిసాక్షిగా పెళ్ళాడిన భర్త.

ఆ సెంటిమెంటే లేకపోతే ఈ దేశం ఏనాడో ఎడారిలా మారిపోయేది.

చిన్నగా నవ్వుకున్నాడు. కారుని వేగంగా సతీష్‌చంద్ర హోటల్ వేపు పోనిచ్చాడు.

పదినిముషాల్లో అక్కడికి చేరుకున్నాడు.

రిసెప్షన్‌లో—

గంట క్రితమే సతీష్‌చంద్ర, దీపిక రూం ఖాళీచేసి, వ్యాన్‌లో ...



...మంత్ శవాన్ని హైదరాబాద్ తీసుకెళ్ళారనీ, అయితే అమూల్య ...లో లేదని చెప్పారు.

అంతే! క్షణమాగలేదతను.

రివ్వున కారెక్కి సామంత్ ఫ్లాట్ దగ్గర కెళ్ళాడు. అది తాళంవేసి ...ంది.

చకిత ఫ్లాట్ చూశాడు. దానికీ తాళంవేసి వుంది.

అతనిలో కంగారు చోటు చేసుకుంది...వెన్నులోంచి చలి మొద...ంది.

భర్త మరణాన్ని భరించలేక ఏదయినా అఘాయిత్యం చేసుకుం...మో!

తాజ్ కోరమాండల్ కెళ్ళి ఎంక్వయిరీ చేశాడు.

ఎవరూ చెప్పలేకపోయారు.

అతనికి పిచ్చెక్కేలా వుంది.

హోటలంతా పరుగెడుతూ చూశాడు. కనిపించిన ప్రతి ఒక్కర్నీ ...డిగాడు. కంగారుగా, భయంగా, ఉన్మాదిలా తిరుగుతున్న అతన్ని ...క్కడివాళ్ళంతా వింతగా, ఆశ్చర్యంగా చూడసాగారు.

ఓ గంట తర్వాత—

వచ్చి కార్లో కూర్చుని స్టార్టు చేశాడు.

ఎక్కడ వెదకాలో, ఎవర్ని అడగాలో అర్థంకాలేదతనికి.

పిచ్చిగా రోడ్లు తిరుగుతూ వెదుకుతున్న అతనికి—

అప్పుడొచ్చిందా ఆలోచన—

వెంటనే కారుని తన ఆఫీస్‌వేపు దూకించాడు.

ఆమె అక్కడకూడా లేదు.

భరించలేని నిరాశతో, ఉద్వేగంతో, ఉత్కంఠతతో మళ్ళీ కారెక్కి ...ర్టు చేశాడు. ఒకవేళ విక్రమ్ మనుషులు ప్రతీకారంగా ఆమెను కిడ్నాప్ ...

ఆవేశంతో అతని పిడికిళ్ళు బిగుసుకున్నాయి.
ఆ తర్వాత ఇంకేమీ ఆలోచించలేదతను.
అమూల్యను రక్షించాలి.
రక్షించుకోవాలి...
అతని కళ్ళముందు...అతని మనస్సులో...
అమూల్య!
విక్రం ఇంటికి కొద్దిదూరంలో కారు ఆపాడు.

గేట్ ముందు టార్చ్‌లైట్ పట్టుకుని తిరుగుతున్న కానిస్టేబుల్ని చూడగానే అర్థమైపోయిందతనికి.

పోలీసులు విక్రమ్ ఇంటిని సీల్ చేశారు.
అంటే... అమూల్య ఇక్కడ లేదన్నమాట.
వాచీ చూసుకున్నాడు.
పదకొండూ పదీ!
అతను పూర్తిగా అలసిపోయాడు.
అయినా అతను రాజీపడలేదు.
రాత్రి మూడు గంటలవరకూ బొంబే నగర వీధులన్నీ తిరిగాడు
ఒంటరిగా వెళుతున్న స్త్రీలను కారాపి మరీ చూశాడు.
బీచ్‌లో వెదికాడు.
అతనిలో శక్తి పూర్తిగా హరించుకుపోగా—
పోలీస్ కంప్లెయింట్ ఇచ్చి—
నాలుగు గంటల పదిహేను నిమిషాలకు—
స్వరం కోల్పోయిన వాడిలా యింట్లోకి అడుగు పెట్టాడు.
డోర్ బెల్ నొక్కాడు.
ఎదురుగా నాయర్—
తన గదిలోకి వెళ్ళి సోఫాలో కూలబడ్డాడు.
అతనిలో దుఃఖం ఉప్పెనలా ఎగిసిపడుతోంది.



తనవాళ్ళు అనుకున్నవాళ్ళంతా తనకు దూరమయ్యారు.
తగలబడి బూడిదగా మారుతున్న ఊహోఊర్వశి చిత్రం గుర్తొచ్చిం
నికి.

విషాదంగా నవ్వుకున్నాడు.

ఎవరికోసం తనింత శ్రమపడి, ఇన్ని ప్రాణాలు పోవడానికి కార
య్యాడో ఆమె కనిపించలేదు.

అవును... ఇంక తనకి ఇంటితో, ఆఫీసుతో, ఈ నగరంతో
బం తీరిపోయింది.

వీటన్నిటికీ దూరంగా- చాలా దూరంగా-వెళ్ళిపోయి వర్ధనరావులా
తకాలి.

ఇదే ఈ యింటిలో ఆఖరి రోజు కావాలి!
దృఢ నిశ్చయంతో లేచి నిల్చున్నాడతను.
నెమ్మదిగా వెళ్ళి బాల్కనీకి అటు వేపున వున్న తలుపు నెట్టాడు.
చీకటి!
ఎదురుగా కనిపిస్తున్న కిటికీ లోంచి—
తూర్పున ఉషోదయపు వేకువ కాంతులు కనిపిస్తున్నాయి.
ఆకాశంలో వేగుచుక్క ప్రకాశవంతంగా మెరుస్తోంది.
సముద్రం గంభీరంగా కాలగమనంతో తనకి నిమిత్తం లేనట్టు
షుల జీవితాలతో తనకు ప్రమేయం లేనట్టు— నిశ్శబ్దంగా కని
ంది.

ఆ కిటికీ మేర- అక్కడ ఓ కాన్వాస్‌లా—

ఆ కాన్వాస్ మీద బయట తొలి సంజె వెలుగుల దృశ్యం ఏదో
ృశ్య శక్తి వేసిన చిత్రంలా అద్భుతంగా వుంది.

అంకిత భావంతో నిమగ్నమై- నిశ్శబ్దంగా చూస్తున్న అతను—
సారి ఉలిక్కిపడ్డాడు.
కాన్వాస్‌మీద ఓ స్త్రీ మూర్తి ప్రత్యక్షమైంది.

ఎక్కడో కోకిల- అగమిస్తున్న ప్రభాతానికి వైతాళిక గీతం పాడుతోంది.

ఆమె తల మీదుగా మెరుస్తున్న నక్షత్రం-

ఆమె నక్షత్రలోకం నుంచి వచ్చిన నక్షత్ర కన్యలా కనిపిస్తోంది.

స్వప్నమో, వాస్తవమో, అర్థంగాని- సంధిగ్ధంలో- అయోమయంలో స్విచ్ వేశాడతను.

తెల్లని వెలుగు గదంతా పరుచుకుంది.

ఆ వెలుగులో—

ఎదురుగా నిలబడున్న ఆమెను చూసి—

అతను ఒక్కక్షణం- విచలితుడయ్యాడు.

ఉషోదయపు తొలి వెలుగు కిరణం గగనాన్ని తాకింది.

గతంలాంటి నిన్నను సమాధి చేసి—

క్రొంగొత్త జీవితానికి-స్వాగత గీతం పాడే నవోదయంలా వున్న ఆ ప్రభాత సమయాన—

తననే ఆశ్చర్యంగా చూస్తున్న అతన్ని చూసి—

వెన్నెల తోటలో విరబూసిన తారకలా—

**అమూల్య నవ్వింది.**

[సమాప్తం]